"పై వానిలోఁ జారిత్రము గలవఱకు నీ కవిజీవితములోఁ జొప్పించుచు. మిగిలినవారివిశేషములు కవికావ్యప్రశంసాచంద్రికలోఁ జూడఁదగును." (పుట (719).

కవిజీవితములే కాక, కవులచరిత్ర కుపయోగించు గ్రంథములు 1. సోమదేవరాజీయము (కూచిమంచి జగ్గకవిది) 2. శ్రీకృష్ణవిజయము (పూసపాటితమ్మభూపాలునికృతి). ఇందు పూసపాటి రాజవంశీయుల వృత్తాంతము సమగ్రముగాగలదు. 3. ఇందులూరివారి వంశావళి (ఇది కొలని గణపతిదేవకృత శివయోగసారము కృత్యవతరణిక) మున్నగునవి పీఠికలలోఁ బ్రకటించిరి. మఱియు, రావువంశచరిత్రము, రాయన భాస్కరమంత్రిచరిత్రము, తిమ్మరసుచరిత్రము, బెండపూడి అన్నమంత్రి చరిత్రము మున్నగు చారిత్రకగ్రంథములను రచియించి, చరిత్రపరిశోధనకుఁ దోడ్పడిరి. వీరితరువాత వీరేశలింగముగారు రచించిన కవిచరిత్రలలో కాలనిర్ణయచర్చయేగాని కావ్యప్రశంసలేదు. శ్రీరామమూర్తిగారి చరిత్రమున రెండునుగలవు. మఱియుఁ గొన్ని విషయములు శ్రీరామమూర్తిగారు సేకరించినవి నేఁ డెందును సూచింపఁబడలేదు. వారు సంప్రదాయదృష్టిని (Traditional view) చారిత్రకదృష్టిని (Historical view) సమన్వయించుచునే రచనము గావించిరి. కావున నీ కవిజీవితములును చారిత్రక ప్రమాణముగఁ గొనఁదగినవియే.

4. క్రీ. శ. 1886 సం॥లో బొద్దికూరపాటి వేంకటరంగకవియను నాతఁడు 'నానాకవిచరిత్ర' అనుపేరితో నొకగ్రంథమును రచియించియున్నాఁడు. ఇది చారిత్రకవిషయమున నంత ప్రమాణముగాదు.

5. వేంకటరంగకవి చరిత్రవెనుక శ్రీయుత కందుకూరి వీరేశలింగముపంతులవారు, 'ఆంధ్రకవులచరిత్ర' అనుపేర గ్రంథమును రచియించి, అందులో ప్రథమభాగమును నన్నగా క్రీ.శ. 1050 నన్నయ నుండి 1500 వఱకుగల కవులచరిత్రముఁ బ్రకటించియుండిరి. వీరు దీనిని (8-5-1887) నాఁటికి ముగించిరి. అప్పటికిందులో 21 కవులచరిత్రలుండెడివి. ఆపైని క్రమముగా 1894-1895 ప్రాంతములో రెండవభాగమును, 1897 ప్రాంతములలో మూఁడవభాగమును రచియించి ప్రకటించిరి. ఇందులో రెండవభాగము 1500, మొదలుగ నన్నగా కృష్ణ

దేవరాయల నుండి 16[illegible] అప్పకవి వఱకు 60మంది కవులచరిత్రయు మూఁడవభాగమున క్రీ. శ. 1656 నుండి 1897 వఱకును అనఁగా ప్రౌఢ భట్టు మొదలు గోపీనాథము వేంకటకవి వఱకును 148గురు కవులచరిత్ర మును వ్రాసి ప్రకటించిరి.

కాఁబట్టి కాలక్రమమున నొకవిధమున సంపూర్ణముగ రచియించుట కుపక్రమించినవారిలో శ్రీ వీరేశలింగముపంతులవారు ప్రథములు. వారు తమ కవిచరిత్రగ్రంథమును నెప్పటికప్పు డుపలబ్ధములైన విషయములతోఁగూడ సరిచూచెడివారు. క్రీ. శ. 1919 నాఁటికి తమ డెబ్బదవయేట శ్రీ పంతులుగారు కవిజీవితములను తిరిగి వ్రాయనుపక్రమించి, ఆసంవత్సరముననే ప్రథమభాగమును ప్రకటించియున్నారు. 1. ఇందులో నప్పటి కుపలబ్ధములగు చారిత్రక సారస్వతవిశేషములు సంపూర్ణముగఁ జర్చింపఁబడియున్నవి. ఈగ్రంథము శ్రీ పీఠికాపురాధీశ్వరులు శ్రీ సూర్యరాయవిద్వత్ప్రభువర్యుల కంకితమైనది.

నేఁడు కవులచరిత్రకు శ్రీ వీరేశలింగముపంతులవారి గ్రంథములే ప్రథానాధారములు. 1917 లో వారు ప్రకటించినగ్రంథమే నేఁటి యీరచనమునకు ముఖ్యాధారగ్రంథము. ఈగ్రంథము తిరిగి 1984 లో ముద్రితమైనది.

6. క్రీ. శ. 1926 లో కీర్తిశేషులు వంగూరి సుబ్బారావుగారు 300 కవులనుగూర్చి "శతకకవులచరిత్ర" యనుపేర వెలయించిరి. ఇది యాంధ్రగ్రంథమాలలో ప్రకటితము. కొంతమంది పూర్వకవులను గుర్తించుట కీగ్రంథ మెంతయుఁదోడ్పడును.

7 ప్రత్యేకముగ కవులచరిత్రలు వ్రాయకపోయినను, నట్టి చారిత్రక రచనకు కావలసిన సాధనసామగ్రినంతయు సమకూర్చిన మహానీయులు- శ్రీ మానవల్లి రామకృష్ణకవిగారు, శ్రీ వేటూరిప్రభాకరశాస్త్రి గారు. ఈనాఁడు ప్రాచీనాంధ్ర వాఙ్మయమున నింతమంది కవులు గుర్తింపబడుటకు వాఙ్మయపరిణామక్రమ మెఱుంగుటకు నీ యిద్దరు విద్వాం

---

1. వీరేశలింగముపంతులవారు మృతిచెందుటకు నటఁగా 27-5-1919 న కీర్తిశేషులగుటచే మిగిలినభాగములు వారు సరిచూచి ప్రకటించుభాగ్యము గలుగలేదు. దానిని తిరిగి పరిష్కరించి ప్రకటించుట పరిశోధకుల శ్రద్ధావహకర్తవ్యమై యున్నది.

ధుల యఖండపరిశ్రమయే కారణము. ఆంధ్రవాఙ్మయేతిహాస ప్రపంచమునకు వీరిరువురును పెన్నిధులు - కేవలము భాషాభిమానమే పరమార్థముగా నెంచి, ప్రాచీనగ్రంథముల బ్రకటించియు, గ్రంథపీఠికలు, ప్రత్యేకవ్యాసములు వ్రాసియు, తమ యమూల్యపరిశోధన ఫలితముల నాంధ్రవిద్వల్లోకమున కందించినారు. శ్రీ రామకృష్ణకవిగారు 'విస్మృతకవుల గ్రంథము'లను పేర నీ క్రిందివానిని ప్రకటించి యా పీఠికలలో పెక్కుమంది కవుల నెఱుకపఱచినారు.

1) నన్నెచోడకవి - కుమారసంభవము - రెండుభాగములు.
2) బద్దెన - (భద్రభూపాలుడు) - నీతిశాస్త్రముక్తావళి.
3) త్రిపురాంతకోదాహరణము - రావిపాటి త్రిపురాంతకుడు.
4) క్రీడాభిరామము - వినుకొండవల్లభరాయడు.
5) శ్రీరంగమాహాత్మ్యము - భైరవకవి.

మఱియు, (1) ప్రబంధమణిభూషణము (2) సకలనీతిసమ్మతము అను రెండు ప్రశస్త సంకలన గ్రంథములను ప్రకటించి, యా గ్రంథపీఠికల నెన్నో నూతన విషయముల దెలిపిరి. శ్రీ వీరేశలింగము పంతులవారికి ప్రాచీనగ్రంథముల సంపాదించి, ముద్రణకొసగినది శ్రీ రామకృష్ణకవిగారే.

శ్రీ ప్రభాకరశాస్త్రిగారు, 'ప్రబంధరత్నావళి' యను పేర ప్రాచీనాంధ్రకృతుల సంకలన గ్రంథమును ప్రకటించుటయేగాక, చాటుపద్యమణిమంజరి, శృంగార శ్రీనాథము మూలమున నెన్నియో గ్రంథములను కవులను నెఱుకపఱచిరి. మదరాసు ప్రాచ్యలిఖిత పుస్తకభాండాగారమున వెలువడిన 19 సంపుటముల గ్రంథసూచికలు, వివరణములును నీ విద్వాంసునిచేతనే వ్రాయబడినవి - అందు నపూర్వవిషయములెన్నో తెలుపబడినవి - ఇవికాక, - 1, 2 మంత్రియప్రెగడ చారుచర్య

1. తెనాలి రామలింగకవి - ఉద్భటారాధ్యచరిత్ర

2. దగుపల్లి దుగ్గన - నాసికేతూపాఖ్యానము.

3. శ్రీరామకృష్ణకవిగారు, సంస్కృత వాఙ్మయ పరిశోధకులలో, భారతవర్షమందంతట ప్రసిద్ధికెక్కిన పరిశోధక శిఖామణి. ఈనాటి పరిశోధకులలో నింత మేధాశాలి లేడనుట సత్యోక్తియే గాని యతిశయోక్తి కాదు.

శ్రీ ప్రభాకరశాస్త్రిగారిప్పుడు యశశ్శరీరులైరి.

తొలుత పీఠికలలో వెలయించిరి. ప్రభాకరశాస్త్రిగారి పాండిత్యము నకు నికషోపలములని చెప్పఁదగిన, క్రీడాభిరామ బసవపురాణగ్రంథ పీఠికలలో కవులగూర్చిన క్రొత్తవిషయములు గలవు - శ్రీ తిరుపతి వేంకటేశ్వర విద్యాలయమున వారు, రంగనాథుని శివకవిత్వము, అన్నమాచార్య చరిత్రమును వెలయించి వాఙ్మయచరిత్రకులను శాశ్వత కృతజ్ఞతాబద్ధులనుగావించి యున్నారు - సారస్వత చారిత్రక గవేషణకు జగాదివ్వటీలగు నీ యిరువురకు జేజేలు!

నేటికాలమున నాంధ్రకవుల చరిత్రమును సంపూర్ణముగ వ్రాయుట కుద్యమించి యిప్పటి కాఱు సంపుటములను 'నాంధ్రకవితరంగిణి' యనుపేర శ్రీ చాగంటి శేషయ్యగారు ప్రకటించియున్నారు. ఇందులో క్రీ. శ. 1500 వఱకును విలసిల్లిన 95 కవి జీవితములు కలవు. అసాధారణ పరిశ్రమచేసి యాంధ్రకవుల చరిత్రలను నామూలాగ్రముగ రచియించుచున్న శ్రీ శేషయ్యగారాంధ్రలోకమున కెంతయు నభివందనీయులు. ఈగ్రంథమునుండి పలసినయెడల కొన్ని విషయములను గ్రహించితిని గాన కృతాజ్ఞతాపూర్వకముగ వారి నిందు పేర్కొనుచున్నాను.

ఈ గ్రంథమున నూతనముగ గ్రహింపబడిన శాసనములను వెలువఱించి వాని విశిష్టతను, భాషాసారస్వత పరిణామమున వాని స్థానమును నిరూపించిన, ప్రఖ్యాత చారిత్రక పరిశోధకులై, కీర్తిశేషులైన విద్వత్త్రయము, జయంతిరామయ, గిడుగు వేంకట రామమూర్తి, కొమర్రాజు వేంకట లక్ష్మణరావుగారలకు నాభక్త్యంజలి - నేటి కాలమున చారిత్రక పీఠమున కాచార్యులైన శ్రీ మల్లంపల్లి సోమశేఖరశర్మగారి రచనలనుండి యిందనేక విషయములు సంగృహీతములైనవి - వారికి నామనఃపూర్వక కృతజ్ఞత

# ప్రథమఖండము - ఉపలబ్ధసారస్వతము

## (క్రీ. శ. 800 - 1000 వఱకు.)

### నన్నయపూర్వయుగము - తూర్పుచాళుక్యయుగము.

ఈ యుగమునందు కావ్యములు మనకు లభింపలేదు. పద్యమయ శాసనములుమాత్రమే లభించుచున్నవి. ఆ శాసనరచయితల నామములు మనకుఁ దెలియరాలేదు, నామములు గుర్తింపఁబడినపట్టున నా కవిపే రుదాహరింపఁబడినది. లేనిచోట పద్యమయశాసనరచయితయు, కవికంటె నన్యుఁడు కాఁజాలఁడు కావున 'శాసనకవి' యని పేర్కొంటిని.

గుణక విజయాదిత్యుని శాసనములు

| | క్రీ. శ. | శాసనకవి. |
|---|---|---|
| 1. అద్దంకి<br>2. కందుకూరు<br>3. ధర్మవరము. | 849 | ఆజ్ఞప్తి పండరంగు |
| 4. యుద్ధమల్లుని బెజవాడ శిలాశాసనము | 898 - | శ్రీపతిపండితుఁడు. |
| 5. పద్మకవి | | |
| 6 గుణాంకుశుఁడు. | 945 | కావ్యకవి. |
| 7. సర్వదేవుఁడు | 960 | ,, |
| 8. అయ్యనభట్టు. | క్రీ. శ. 978 - 990. | శాసనకవి. |
| 9. కామసాని గూడూరి శాసనము | క్రీ. శ. 1000 ప్రాంతము | |

# అద్దంకి శాసనము

## పండరంగఁడు.

నేఁడు మన కుపలబ్ధములైన పద్యమయశాసనములలో నీ యద్దంకిశాసనమే మొదటిది. దీని యందైన నొక్క తరువోజయు, నాలుగు పంక్తులు గద్యభాగమును గలవు. శాసనప్రతిబింబము ననుసరించిచూడఁ, మరిం దింకను గొంత పద్యభాగ మున్నట్లు కనుపట్టుచున్నది. తొలిపంక్తిలో 'భూపాలకుణ్డు' అను పదమునుబట్టి యిదియును తరువోజ యని యూహింపదగును.

ఈశాసనము తూర్పుచాళుక్యవంశీయుఁడును ప్రసిద్ధుఁడును నగు గుణగవిజయాదిత్యుని ప్రథమరాజ్య సంవత్సరమునాఁటిది. ఈతఁడు క్రీ. శ. 848 నుండి 892 వఱకు పరిపాలించుటచే నీ శాసనమును క్రీ. శ. 848 నాఁటిది యని చెప్పనొప్పును. ఈతని రాజధాని బెజవాడ.

ఇందులో పరమ మాహేశ్వరుండగు పండరంగఁడు ప్రస్తుతమైన వాఁడు. ఈతఁడు తనభూపాలకుఁడు పట్టాభిషిక్తుఁడైన సంవత్సరముననే తానును సైన్యాధిపతియయ్యెననియు, సామంతసైన్యములతో బోయ రాజులకోటలు పండ్రెండు పట్టుకొని, వేంగిరాజ్యమును విజృంభింపజేసి త్రిభువనాంకుశుల (అనగా త్రిభువనాంకుశ బిరుదముగల వేంగిచాళుక్య భూపతుల) పతాకమును నిలిపెననియు కట్టెపుదుర్గమును పాడువఱచి కందుకూరును మెచ్చి, బెజవాడయంత పట్టణముగాఁ జేసెననియు, ధర్మపరమున నాదిత్యభట్టారనికి కొంతభూదానముచేసెననియు నీ శాసనమున దెలుపఁబడినది.

పండరంగఁడు మహాపరాక్రమశాలియై, గుణగవిజయాదిత్యుని యాజ్ఞప్తిగానుండి యాతనిశాసనములఁ బెక్కింటిని వెలయించినాఁడు.

1. ఆజ్ఞప్తిరస్య ధర్మస్య పాండరంగో మహాగుణః.
   సోసిధారా సముచ్ఛిన్న విద్విడ్బృందోపవన్దితః.

—సాతలూరిశాసనము.(2)

2. ఆజ్ఞప్తిరస్య ధర్మస్య పండరంగో గుణాధికః.
   విజయాదిత్యభూపాల పాదపద్మశిలీముఖః.

—ఈరుటూరిశాసనము.(3)

3. ఆజ్ఞప్తిరస్య ధర్మస్య విక్రమాక్రాంతశాత్రవః.
   ద్వితీయ ఇవ భీభత్సు పాండరంగప్రతాపవాన్.

—మచిలీపట్నముశాసనము.(4)

4. నూనః కడెయరాజస్య పాండరంగోగుణాధికః.
   విజయాదిత్యభూపాల పాదపద్మశిలీముఖః.

—పోణంగిశాసనము.(5)

విజయాదిత్యుని యాజ్ఞప్తి యగుటయేగాక పండరంగడు సైన్యాధిపతియై తనరాజున కనేకవిజయములను చేకూర్చెను. ఈతఁడు భట్టశాలిని ప్రపౌత్రుఁడు, కడియరాజు కుమారుఁడు. పండరంగని మనుమఁడు. కడియరాజు గుణకవిజయాదిత్యుని తరువాత రాజ్యమునకు వచ్చిన చాళుక్యభీముని యాజ్ఞప్తి యగుటచే వీరు కులక్రమాగతముగ నచ్చుచున్నవంశీయులని యూహింపనగును.

ఈ పండరంగని సంపూర్ణవంశవృతము నిచట యిచ్చుచున్నాఁడను.

భట్టశాలిఁడు
|
పండరంగఁడు
|
కడియరాజు
|
పండరంగఁడు (గుణక విజయాదిత్యుని కాలములోనున్న ప్రస్తుత శాసనకర్త.)
|
నిరవద్యధవళుఁడు ఈతఁడును కటకాధిపతి
|
విజయాదిత్యుఁడు ,,
|
దుర్గరాజు ,,

---

(1) ఆజ్ఞప్తియనఁగా రాజుగారి యాజ్ఞలను శాసనమూలకముగా నమలుజరుపువాఁడు. "An executor of Royal Command".

(2) భారతి. సం. I. సంచిక I (3) ఆ. సా. ప. ప. సం. I. సంచిక 2.

(4) I. A. Vol 8. Page. 73 (5) I. A. Vol. 13. Page 248.

ఈ కడపటిదుర్గరాజు రెండవ అమ్మరాజు మలియంపూండి దాన శాసనమున, నాజ్ఞప్తిగా నున్నవాఁడు. (చూ. ఎపిగ్రాఫికాఇండికా 9 వ సంపుటము 6 వ సంఖ్య, 49 పుట)

ఈశాసనము నెవరు రచియించినదియు తెలుపఁబడలేదు. ఇందులో ప్రస్తుతుఁడగు పండరంగఁడు 'విద్వద్వందోపవందితుఁ'డని కలదు. శాసన లేఖకునిపేరు కన్పట్టుచున్న గుణగ విజయాదిత్యునిశాసనములలో పండ రంగఁ డాజ్ఞప్తిగానే యున్నాఁడు. తెలుఁగుపద్యమయశాసనములలో నేమి, ఆవెనుక కావ్యములయందేమి కృతికర్తలు ప్రథమపురుషమున తమసంగతి తెలుపుటయే సంప్రదాయసిద్ధముగ నున్నది. ప్రథమపురు షలో చెప్పుకొనుటచే కవులు వారివారి విద్యావిశేషముల నెంతవర్ణించు కొన్నను, నాత్మస్తుతిదోషము తగులదు. అట్లుకానిచో నన్నయభట్టు 'మత్యమరాధిపాచార్యు' అని ప్రశంసించుకొనుటఆత్మస్తుతిపరాయణత్వ మునకుఁ బ్రథమోదాహరణమగునుకదా! కావున పండరంగఁడే యీ శాసనరచయితయని యూహించుట యసమంజసముకాదు. మంత్రులు, దండనాథులు, సంధివిగ్రహులు మొదలగువారే కవులుగా నుండుటయు వారే శాసన రచయితలుగ నుండుటయు పైయూహను బలపఱచు చున్నది. ఇది సరియగునెడల మనకుఁ దెలిసిన మొదటి తెలుఁగుకవి పండ రంగఁడని చెప్పనొప్పును.

ఇంతేకాక, పండరంగఁ డాజ్ఞప్తిగానున్న గుణగ విజయాదిత్యుని సాతలూరిశాసనమున నీక్రిందిశ్లోకము ప్రాసముగల చంపకమాల. శాసన మంతయు సంస్కృతశ్లోకమయమైనను, నందు సంస్కృతమునకు విలక్షణ మగు చంపకమాలికావృత్తము నుపయోగించుటయు, తెలుఁగు కవితకు ముఖ్యలక్షణమగు ప్రాసను పాటించుటయు, నీ శాసనమునకుపండరంగ డాజ్ఞప్తియగుటయు సమన్వయించి చూడ పండరంగఁడె శాసనకవి యని నిశ్చయింపదగును.

[1]అరినృపవాజివారణపదాతిమహాభ్రవిరామమారుతః.
వరకరికాతనుస్థితసిభారుచిప్రవినాశతభానుసన్నిభః.

1. సాతలూరిశాసనము. భారతి. 1 సం. 1 సంచిక. పుటలు 90—110 కీ. శే. కొమఱ్ఱాజు లక్ష్మణరావుగారు తెలుఁగులోఁ బ్రకటించిరి.

గురుతరదీనభాగవతమానవమానితకల్పపాదపః.1
వరకరిగల్లభూమిపభుజాసిరిపూజభువిప్రవహాసతే.2

చంపకమాలావృత్తము సంస్కృతమునకు సంబంధించినదికాదు. సంస్కృతమున దీని కంతగా ప్రచారములేదు. కన్నడభాషయందును తెలుఁగుభాషయందును దీనికి ప్రచారమెక్కువ. తెలుఁగునందుకంటె కన్నడమున ముందుగా కవిత్వము ప్రారంభమగుటచేతను తెలుఁగున క్రీ. శ. 1050 కి ముందు నన్నెచోడ నన్నయభట్టారకునికంటె ముందుపలబ్ధములైన శాసనములలో నీవృత్త మొకసారిమాత్రము కానవచ్చుటయు నా వెనుక భారతమున నుపయుక్తమై, క్రీ. శ. 1108 నాఁటి పద్యమయశాసనములోనిది ప్రయుక్తమగుటయుఁ జూడగా నీ వృత్తమును కన్నడమువారినుండి తెలుఁగువారు గ్రహించిరని చెప్పనొప్పును. మొత్తముమీఁద యీవృత్తము దాక్షిణాత్యవాఙ్మయములలోనే ప్రచారముగలది యని చెప్పనొప్పును. సంస్కృతమున ప్రాచీనకవులెవ్వరును దీని నుపయోగింపకుండుటయు, నా వెనుక చారిత్రకముగ నెనిమిదితొమ్మిది శతాబ్దములయందలి సంస్కృతకవులు రాజశేఖరుఁడు మొదలగువారు దీని నుపయోగించుటయు చూడగా, నీవృత్తము దాక్షిణాత్యసారస్వతము నుండియే సంస్కృతమున కెక్కియుండునని తలంచుట కవకాశమున్నది.3

పండరంగఁడును, తెలుఁగున తన కాలములో పరిపాటిగానున్న తరువోజ, సీసమును, తెలుఁగుశాసనములో రచియించి సంస్కృతశాసనములో నీచంపకమాల రచించుట చూడగా నప్పటికి తెలుఁగుకవితలో మాత్రాగణప్రధానములగు తరువోజ,సీసము, మధ్యాక్కర మొదలైనవి

1 The Sataluri Copper plate grant of Gunaga Vijayaditya by B. V. Krishnarao, (Andhra Historical Research Society. Vol. V, Part II, 100-116 Pages.

2. ప్రభాసతే యని యుండదగును. ప్రహాసతే యని యుండదు.

3. దీనిఁగూర్చి "సంస్కృతమున రెండు పూర్వవృత్తములు" అను వ్యాసమును చూడఁదగును. వ్యాసరచయిత ప్రసిద్ధపరిశోధకులు. శ్రీ ఈయుణ్ణి వేంకటవీరరాఘవాచార్యులవారు, ఆంధ్రసాహిత్యపరిషత్పత్రిక సం. 28, సం. 2 పుటలు 105—114

వెలయుచుండెననియు, చతురగణప్రధానములగు చంపకమాలికాది వృత్తము లింకను కవివ్యవహారములోనికి రాలేదనియు నందుచే సంస్కృతమున తెలుగులక్షణములలో నీ వృత్తమును పండరంగఁడు రచియించె ననియు నూహింపఁదగియున్నది. మఱియు సంస్కృతమున వృత్తములను తెలుఁగులోనికిఁ దెచ్చుటకుఁగూడ పండరంగఁడే మార్గదర్శకుఁడని చెప్ప నగును. ఈ వృత్తమున ప్రాస పాటింపఁబడినదికదా! సంస్కృతమున వృత్తములకు ప్రాసనియతముకాదు. యతి కేవలము విశ్రమస్థానమే కాని సజాతీయమగువర్ణ ముండ నక్కరలేదు. సంస్కృతమునందలి వృత్త లను తరువాతికవులు గ్రహించునప్పుడు, వానికి తెలుఁగునకు సహజము లైన యతిప్రాసలను పాటించియేకదా కవితయం దుపయోగించిరి. పండ రంగడు ప్రాచీనుఁడగుటచే సంస్కృతములో తొలుత నొక తెలుఁగులక్ష ణమును ప్రవేశపెట్టి వ్రాసినవాఁడనియు, నావెనుక తక్కినలక్షణములను వానికి పట్టించి క్రమక్రమముగా కవులు వాడఁజొచ్చిరనియు నన్నయ భట్టారకుఁడుకూడ నీ పద్ధతిలోనే కొన్ని సంస్కృతవృత్తములను గ్రహించెననియు చెప్పనగును.

తరువోజవృత్తము, ధ్రువాపదమునుండి నిష్పన్నమైనది. ధ్రువ పద, దరువద, తరువద, తరువోజ అని దీనిరూపాంతరములు. ధ్రువా పదము కొఱవి గోపరాజు సింహాసనద్వాత్రింశికయందు ధ్రువాపద ప్రబంధములను చెప్పినాఁడు. నన్నిచోడ మహాకవి తరువద నుపయో గించియున్నాఁడు. తరువోజను 'దంపుడుపాట' యని కావ్యాలంకార చూడామణిలో పెద్దన యిట్లు చెప్పియున్నాఁడు.

“తలఁగొని తలఁబ్రాలు దంపెడుచోటఁ, దరుణులచే సొంపుదవరుఁ దర్వోజ (అష్టమోల్లాసము). ప్రాచీనకవు లీ తరువోజ నుపయో గించినను, తరువాతి ప్రబంధకవు లెవ్వరును నీ వృత్తము వాడలేదు. ఆంధ్ర చ్ఛందస్సులలో వృత్తముల చారిత్రకపరిణామము తెలుఁగుటకు తరువోజ తోడ్పడును.

## అ ద్దం కి శా స న ము

### మూ ల ము

౧ ..............................[పుర ?]

౨ ..........................భూపాలకుణ్డు [।]

౩ పట్టంబుగట్టిన ప్రథమంబు నేణ్డు బలగర్వం బొ

౪ ప్పగ కైశేచినేన [।] పట్టంబుగట్టిచ్చి ప్రభుం

౫ బణ్డరంగు [ం] బ [ణ్చి] న సామ [ం] త్త పదువతో బోయ

౬ కొట్టంబుల్వణ్డ్రెణ్డుగొని వేంగినాణ్టిం గొలిల్చియ

౭ త్రిభువనాంకుశ బాణ నిల్పి [।] కట్టెపుదుర్గంబు గడు

౮ బయల్సేసి కణ్డుకూర్చ్బవాడ గావిళ్చె మెచ్చి [॥]

౯ పణ్డరంగు పరమమహేశ్వరుణ్డు[1] ఆదిత్యబటరని[2]

౧౦ కి ఇచ్చినభూమి ఎనుబొదివుడ్లు[3] అడ్లు పట్టనేల [।] ద

౧౧ మ్మ్మపురంబున[4] దమ్మ్మపులు[5] [।] విని రక్షిచ్చినవారికి అస్వ

౧౨ మేదం [బు] నపలం [బు] [అ] గు

---

1. 'మహేశ్వరుణ్డు' అని చదువవలెను.
2. 'ఆదిత్యభట్టారని' „
3. 'అడ్లు' „
4. 'ధర్మపురంబున' „
5. 'ధర్మపులు' „
6. 'అశ్వమేధంబున' „
7. 'ఫలంబు'

## పండరంగుని అద్దంకిశాసనము



## అద్దంకిశాసనము క్రీ. శ. 848

(నేఁటి వర్ణక్రమము ననుసరించినది)

తరువోజ—

పట్టంబుగట్టిన ప్రథమంబు నేఁడు - బలగర్వ మొప్పఁగ బైలేచి సేన
పట్టంబు గట్టించి ప్రభుఁ బండరంగుఁ - బంచినసామంత పదువతో బోయ
కొట్టము ల్వండ్రెండు గొని వేంగినాఁటి - గొఱల్చియ త్రిభువనాంకుశ
[బాణ నిల్చి
కట్టెపుదుర్గంబు గడుబయల్సేసి - కందుకూర్బెజవాడ గావించె మెచ్చి.

గద్యము—

పండరంగు పరమమహేశ్వరుండు ఆదిత్యభట్టారనికి ఇచ్చినభూమి ఎనుబొదివుట్లఅళ్లు పట్టునేల ధర్మపురంబున ధర్మువులు వీనిరక్షించిన వారికి అశ్వమేధంబునఫలంబు అగు.

## Bibliography గ్రంథసూచి - అద్దంకిశాసనము.

1905. Nellore Inscriptions-Butterworth and Venugopal Chetty Vol. II, Ongole 3, Pages 896 897. (Facsimile)

1928—ఆంధ్రపరిశోధకమహామండలి పంచమవార్షికాధ్యక్షోపన్యాసము. కీ. శే॥ శ్రీ కొమఱ్ఱాజు వేంకటలక్ష్మణరావుగారు. వార్షికోత్సవసంచిక, చిత్రాడ.

1923. Report on South Indian Epigraphy. Pages 7898 No. 838-840, Para 9. (1922-23)
Eastern Chalukyas.

1926—గుణగ విజయాదిత్యుని నాఁటి అద్దంకిశిలాశాసనము (పారము శాసన ప్రతిబింబముమాత్రమే.)
సం. 15. సం. 1, 20-22 పుటలు. ఆంధ్రసాహిత్యపరిషత్పత్రిక కీ. శే॥ జయంతి రామయ్య.

1928—నన్నయ్యకు పూర్వపు తెలుగుశిలాశాసనములు. (శ్రీ మల్లంపల్లి సోమశేఖరశర్మ. భారతి సం. 5, సంచిక 3, మార్చి 1928) 478-484 పుటలు. ప్రతిబింబము వ్యాఖ్యానవివరణములతో ప్రకటితము. ధర్మవరశాసనములు. సంచిక. 4, 618—620 పుటలు.)

(ప్రతిబింబముతోకూడినవి)

1932. The Addanki Stone Inscription of Panduranga. Mr. K. V. Lakshmana Rao Epigraphica Indica No 47, Vol. XIX-1927-28 Pages 271-275.
No. 48. A note on the Addanki Inscription of Panduranga, the late J. Ramayya.

కందుకూరి శాసనములు

1



2



కందుకూరి శాసనము

3



# కందుకూరి శాసనము.

ఈ శాసనశిల కందుకూరిలో లభ్యమగుటచే నిది కందుకూరి శాసన మనఁబడినది. ఇదిశిలకుమూఁడుప్రక్కలును చెక్కఁబడియున్నది. ఇందలి లిపి తూర్పుచాళుక్యలిపి. అక్షరము లెంతయు పొంకముగ నున్నవిగాని శాసనము పూర్తిగాలేదు. ఉన్నంతవఱకు నిది పద్యమయ శాసనమనియు, నది తెలుగుభాషకు ప్రత్యేకవిశిష్టతగడించిన సీసపద్య మనియు పరిశోధకులు తెలిపియున్నారు.

1. తొలుత శాసనమును కనుగొనిన వేణుగోపాలచెట్టిగారి పాఠము.

'శ్రీనిరవద్యుణ్డు సి త్త...సముణ్డ
శివపదవర.. పవిత్రుణ్డ

ఖలుడ్డాన్పృతరిపుబలుణ్డాహవ } మొదటిప్రక్క

రాద్యుణ్డ (రాముద్ద) మోద్య
సింహాసనుణ్డ గణితదాన
మాన్యుణ్డుగ॥

రెండవప్రక్క

లయుణ్డ

త్యసణ్డ—

నపండరంగుంవ్వ. చ్ఛణీయుగాని
కోలడిలేని కోట్టబుం లోవ్వడి [చి]
గోణకేనల్లాతని పతుపాతి
సలలిత...పదగ...న

మూఁడవప్రక్క

తాశామ్నవిదళగోకవ—

(Nellore Inscriptions (Kandukur) 1905, No. 31 & 32
Vol II Pages 544-545.)

**

2. కీ. శే॥ కొమఱ్ఱాజు లక్ష్మణరావుగారు ఆంధ్రపరిశోధక మండలి పంచమవార్షికోత్సవాధ్యక్షోపన్యాసమున నిచ్చిన పాఠము. (1924)—

సీ. శ్రీనిరవద్యుణ్డు - సిత్త [జాత సహుణ్డు
  శివపదవ [ర] రాజ్య - సేవితుణ్డ
ఖలుదు నన్పృతరిపు - బలుదు నాహవరావ
  రణ్డమోద్యసిఘాస - నుణ్డ గణిత
దానమాన్యుణ్డు [దయానిల]యుణ్డు [ను]
  [భణ్డన] సణ్డన - పణ్డురంగు

క ం దు కూ రి శా స న ము

......కొలడిలేని
కొట్టములోవ్వడిచి గొణక నల్ల

గీ. తనిపట్టపాతి......
...   ...   ...   ...   ...
...   ...   ...   ...   ...
...   ...   విభవ గారవేంద్ర.

3. శ్రీ మల్లంపల్లి సోమశేఖరశర్మగారు "నెల్లూరుమండల యాత్ర" అనువ్యాసమున నిచ్చినపాఠము.

శ్రీనిరవద్యుండు సిత్త...సమణ్డ
శివపదవర... సేవితుణ్డ
ఖలుణ్డ్రనతరిపుబలుణ్డాహవరా
ధరణ్డమోగ్యసిఘుసమణ్డగణిత
ద ? [దా] నా ? సనణ్డుగ ? జ
లయుణ్డు...పాసండ నపండరం గువ్వి
...ణియుగాన్చి కొలదిలేని కొ [ట్ట] ంబు
లొవ్వడి ? (డి) చి గొణికొలాతపట్టపాతి
సలలిత [ద] గణ.

(భారతి 5 సం. 11 వ సంచిక (1928 నవంబరు) పుట 792.

ప్రస్తుత శిలాశాసనమున సీసపద్యమని తొలుత గుర్తించిన కీర్తి శ్రీ లక్ష్మణరావుగారిదే యని చెప్పనొప్పును. వారిందులో కొన్ని సవరణలు గావించి దీనిని సీసపద్యముగాఁ జెప్పియున్నారు.

పై పద్యములోని "గుణకెల్లాతని" అనునది గుణకాంకెయఁ డను దానికి కన్నడభాషలో ప్రయుక్తము. ఇది గుణగ విజయాదిత్యుని బిరుదులలో నొకటి. ఈ గుణగాంకుఁడు ఛందస్సు నొకదానిని రచియించినట్లు యాప్పిరంగల్ కారికై అను అరవచ్ఛందోగ్రంథమున చెప్పఁబడినది. చూ. వాంఛియాల్ వడగు ఛందవు. (రేచన తెనుఁగు ఛందస్సు) గుణగాంకియ కన్నడ ఛందస్సు (గుణగవిజయాదిత్యుని ఛందస్సు) అందుగలవు. గుణగ విజయాదిత్యుఁడు తెనుఁగుభాషాపోషకులలో తొలివాఁడు - అతఁడు స్వయముగ కవియై యుండవచ్చును. యాప్పిరంగల్ కారికలు పదునొకొండవశతాబ్దికి ముందు వెలసినవిగాన నీఛందఃకర్తృత్వము నిశ్చితమౌనని చెప్పనగును.

# ధర్మవరము శాసనము

## మూలము

### చాళుక్యభీమమహారాజు శాసనము

౧ స్వస్తి సర్వలోకాశ్రయ—[క్య] భీమమహారా[జులవి]

౨ జయరాజ్యస[ం]వత్సరంబు—[యే?]నగునే(ణ్డే)ఱ్త్[రా]
యనస[ంక్రా]

౩ [న్తి]స్థితి ధర్మ్మవురమ్మున—]స్వస్త్య]నేక గు[ణ]గణాలంకృ
(కృ)త[స]

౪ [మ]స్తమహీ[హీ]మణ్డలప్రకాశితకీర్త్తి శ్రీమా[మ]త్పణ్డరంగుల..నె

౫ న్నెలు నలరామనిభుతోడి నెడతి[నెబో]యలనడవిసా[న్వ]
లోహస[నం]

౬ బెక్కిరాహను నొడిచినవల్లభుకొల్పున నెల్ల నెఱుంగ
కన్నరాభూ[పతి]

౭ వెన్నాజిలోంజూపె సంకిలా[ల]ద్దను [తే]ని[బి] [ంక]ముడి[చె]దణ్డు
వైవచ్చిన [బెడ్డ]

౮ [న] చోడనిం జేకొని కాచె భూ[లోకం] బెఱుంగ కిరవపురము
దహాల ని

౯ రుతంబు దతెనాండు [1] నచలపురము [సా]చ్చె నచలితుణ్డు

౧౦ వల్లభుణ్డు గుణకెనలుణ్డు [వన్చి]వం[ ]బణ్డంరగచూరె పణ్డరంగు.
[నాబ] ర [గి]

౧౧ నరెయమఱవా నాన్ని నల్గాత్తణ్టయ్య అయ్యపరాజుతమ్ముణ్డుబెజెయ

౧౨ రాజు ఈపురము నీశాసంబున గుడి నిల్పె నడియు? సేయకున్న సే

ఇందలి పద్యము సీసపద్యము.

సీ. 1. ——————————నరరామనిభుతోడ
నెడ[1]తినబోయుల నడవిజొన్ప
2. లోహాసనం బెక్కి రాహాను నొడిచిన
వల్లభుకొల్పున నెల్ల నెఱుఁగ
3. కన్నరాభూపతి వెన్నాజిలోఁ జూపె[2]
సంకిలాండను జేని బంశ ముడిచె
4. దండుబై వచ్చిన బెండైన చోడని
చేకొని కాచె భూలోక మెఱుఁగ

ఆ. వె. కిరణపురము డహాల నిరుతంబు దతెనాఁడు
నచలపురము సొచ్చె నచలితుండు
వల్లభుండు గుణకె నల్లుండు పంచిన
పండరంగు చూరె పండరంగు.

---

1. ఎడఱు=మీఱె - అతిక్రమించు - అరవములో ఇదర్, కన్నడమున ఎడఱు

2. కన్నరాభూపతి వెన్నాజిలోఁ జూచె అని యుండఁదగును. పైపద్యమున పండరంగుకర్త కన్నరాభూపతి తన వెన్ను ఆజిలో పండరంగనికిచూపె నని, యర్థము వచ్చును. అది తక్కినయన్వయమునకు సరిపోదు ఉడిచె, కాచె, అను తక్కినక్రియల వలె నిదియును చూచె అని యుండఁదగును

ఈ శాసనములయందలి చారిత్రకవిషయములకు వివరణము:—

గుణగ విజయాదిత్యుఁడు వేంగిని పాలించిన పూర్వచాళుక్యరాజులలో విజయాదిత్యనామము ధరించినవారిలో మూఁడవవాఁడు. ఈతఁడు పట్టాభిషిక్తుఁడైన మొదటివర్షమున పండరంగనికి సైన్యాధిపట్టము గట్టెను. అతఁడీ క్రింది విజయములను గాంచెను.

1. బోయకొట్టములు పండ్రెండింటిని జయించెను.
2. కట్టెపుదుర్గమును పట్టుకొనెను.
3. కందుకూరును బెజవాడ గావించెను.
4. కన్నరభూపతి నోడించి యాతని వెన్నుఁజూచెను.
5. సంకిలుని గర్వభంగము గావించెను.
6. చోడ (అని) సంరక్షించెను.
7. కిరణపురము, దహాల, నిరుతము, తెనాడు, అచలపురము మున్నగుస్థలములను జొచ్చెను.

1. బోయకొట్టములు పండ్రెండును నెల్లూరిజిల్లా కందుకూరినుండి చిత్తూరిజిల్లా నారాయణవనము వఱకు వ్యాపించియుండెడిది. ఈ కొట్టముల కధిపతులగు బోయవారి నీతఁడు జయించెను. కోట్టమనగా దేశవిభాగమని అరవమున యర్థము. కోట యనుపదమునుండి కొట్టము వచ్చియుండునని, కోటయే ఒక భూభాగపరిపాలనకు కేంద్రమగుటచేత నాకోటక్రిందనుండు భూభాగమునకంతకు నాపేరే వచ్చియుండునని, విద్వాంసులయభిప్రాయము. తెనుగుదేశమున ధరణికోట (అమరావతి) ప్రదేశమునకు 'కోటభూమి' యని వ్యవహారము కలదు. భూసారమగు 'కోటభూమి' అని మడిసింగన వాడియున్నాఁడు.

2. కట్టెపుదుర్గము. ఇదియు పై బోయకొట్టములలో చేరిన బలిష్ఠదుర్గము. 'కంటెపు' అను గ్రామముకలదు. అది యీదుర్గసంబంధమై యుండఁదగును.

3. కందుకూరును బెజవాడనుగావించెననగా గుణగ విజయాదిత్యుఁడు పండరంగడు జయించినప్రదేశముల కాతని యధిపతి గావించెను. అతఁడు కందుకూరును, రాజునకు రాజధానియగు బెజవాడవలె తనరాజధానిగా చేసికొనెను.

4. కన్నరభూపతి యనగా రాష్ట్రకూటచక్రవర్తియగు ఇమ్మడి కృష్ణరాజు. కృష్ణశబ్దభవము-కన్నర-ఈతఁడు క్రీ. శ. 878 నుండి 914 వఱకు రాజ్యముచేసినవాఁడు. నృపతుంగుఁడను అమోఘవర్ష చక్రవర్తి కొమారుఁడు (814-877).

5. సంకిలుఁడు. ఈతడు డాహళ దేశ డాహలపురాధీశ్వరుఁడు. ఈ డాహలమను రాజ్యము పూర్వము చేదిమండలము అను పేర బరగుచు ప్రస్తుతము, మధ్యపరగణాలలోని బుందేలుఖండప్రాంతముగల దేశవిభాగముగలదై యున్నది.

6. చోళుఁడు అనగా చోళుఁడు. ఈతఁడు కేవలము దాక్షిణాత్య ద్రవిడచోళుడుకాక, కరికాలాన్వయుఁడై, రేనాటిని పరిపాలించిన చోళ ఈరాజనుట సమంజసము.

7. కిరణపురము. ఇది మధ్యపరగణాలయందలి బాలెఘాటుజిల్లా యందు 'కిరన్‌పూరు' అనుపట్టణము. డహల-ముందు చెప్పబడినమండలము. నిరుతంబు-దీనిని చరిత్రకారులు గుర్తింపలేదు.
తటినాడు.

అచలపురము ఇది బీరారుదేశమున 'ఎలిచ్‌పూర్' అను పేరఁ బరగుచున్నది.

చాళుక్యభీముని శాసనమున "లోహాసనం వెక్కి రాహను నొడిచిన వల్లభు కొల్వున" అనువాక్యములోని రాహనుఁ డెవరో గుర్తు లేదు.

పైవిషయములుగూర్చి విజయాదిత్యుని శాసనములు, అను వ్యాసములనుండి గ్రహింపఁబడినవి. చూడుఁడు.—భారతి 13 సంపుటము. సం. 10 పుటలు. 367 - 372
14 ,, సంచిక. 8 141 - 151
,, 11 493 - 505

వ్యాసరచయిత-ప్రఖ్యాతచారిత్రకపరిశోధకులు డాక్టరు. శ్రీ నేలటూరి వేంకటరమణయ్యగారు.

# యుద్ధమల్లుని బెజవాడ శిలాశాసనము

మూలము: యథ మాతృకము.

మొదటి ప్రక్క

౧. స్వస్తి నృపాంకుశాత్యవత్స
౨. లసత్యత్రినేత్ర । విస్తర శ్రీ యుద్ధ
౩. మల్లుణ్డనవద్యవిఖ్యాతకీర్తి
౪. ప్రస్తుతరాజాశ్రయుణ్డు త్రిభు
౫. వనాభరణుణ్డు సకల । వస్తుస
౬. మేతుణ్డురాజసల్కి భూవల్లభు
౭. ణ్డొర్తి॥ పరగంగ బెజవాడం గొమ
౮. రుస్వామికి భక్తుణ్డై గుడియు । ని
౯. రుపమమతి నృపధాముణ్డై తీర్చె
౧౦. నెగిడీర్త్తి మఠంబు । గొరగల్ల కొఱ
౧౧. లిందువిడిసి బృందదంబుగొనియు
౧౨. ణ్డువారు।...రిగాన యబ్బార
౧౩. నాసివచ్చినపాపంబు గొ
౧౪. ణ్డు॥ వెలయంగ నియ్యోట్టు దస్సి
౧౫. మనిసురై విడిసిన బ్రో
౧౬. ల।గలతానపతులును రా
౧౭. జుపట్టంబు గట్టినపతి

రెండవ ప్రక్క

(మాతృకలోఁ గ్రిందినుండి పైకిఁ జదువవలయును ।

౧౮. యు । సలియుంబయ్యారల
౧౯. వెల్వఱించిన నశ్వమేథంబు
౨౦. ఫలం బుపేక్షించి నాలింగబ
౨౧. డిసినపాపంబు దమకు॥ ॥
౨౨. ననుత చేజ్జోలనుణ్డ బెజ

## యుద్ధమల్లుని బెజవాడ శిలాశాసనము

### మూలము.

(ఇప్పటి వర్ణక్రమము ననుసరించి పాదమొక్కపఙ్క్తిగా వ్రాసినది:—)

౧. స్వస్తి నృపాంకుశాత్యంతవత్సల - సత్యత్రినేత్ర
విస్తరశ్రీయుద్ధమల్లుఁ డనవద్య - విఖ్యాతకీర్తి
ప్రస్తుతరాజాశ్రయుండు త్రిభువనా - భరణుండు సకల
వస్తుసమేతుండు రాజసల్కిభూ-వల్లభుం డర్థి.

౨. పరగంగ బెజవాడఁ గొమరుసామికి - భక్తుఁడై గుడియు
నిరుపమమతి నృపధాముఁ డెత్తించె-నెగిదీర్చి మఠము
గొరగల్గాకొరులిందు విడిసి బృందంబు - గొనియుండువారు
గరిగాక యవ్వారణాసివ్రచ్చిన - పాపంబుగొంద్రు.

3. వెలయంగ నియ్యొట్టు దస్సి మలినుఁడై - విడిసినఁ బ్రోలఁ
గలశానవతులును రాజు పట్టంబు - గట్టినపతియు
నలియఁ బైవారల వెల్వరించిన - నశ్వమేధంబు
ఫల ముపేక్షించిన లింగమడిసిన - పాపంబు దమకు.

౪. జననుత చేఁబ్రోలనుండి బెజవాడ - జాత్రకువచ్చి
త్రినయనపుతుఁ డొందు సోటు మిచ్చక - తివిరి యున్నెలవ
యనఘుండు నేకొని యుండు ప్రత్యక్షమై-యున్న నిచ్చ
గవి మల్లఁ డెత్తించె గుడియు మఠమును-గార్తికేయునకు.

౨౩. వాడజాత్రికువచ్చి । త్రిగ
౨౪. యమునుతఁడ్డొఁబు పోటుబెం
౨౫. చ్చకరిబిలి యున్నెలవ । యునఘు
౨౬. డుపేకొని యుద్ధప్రత్యక్షు
౨౭. బయున్న నిచ్చి । గనిమల్లడ్డె
౨౮. త్రించ్చు గుడియు మఠంబు
౨౯. సంగాతిఁడ కేయునకు । దీనిం జేంత్రిలో
౩౦. లుదేమెలెడురతిరబేలు
౩౧. రొఁడుపోటిగోరగ
౩౨. నుచెట్టవేరుగనుజ
౩౩. యి స్త్రితినేకొణికాచు
౩౪. రదీనిన్దారు నిల్పినవారు
౩౫. తిదప్పియుడిపుటవా
౩౬. బుగాగ

మూఁ డ వ ప్ర క ర

౩౭. రమనతోడ బెజవాడకెల్ల
౩౮. బెదంగును రక్షయుంగాను
౩౯. న్దమకాతమల్లపరాజువే
౪౦. రదుదానుంగట్టించె । ంగ్రమ
౪౧. ంబునదానికకలశ బిడ్డ
౪౨. ట్లుగాగబెుగమూపు । వమ
౪౩. రంగ శ్రీయుద్ధమల్లుకెత్తి
౪౪. ంచెనదింత కేజణ్డు । తన
౪౫. ధర్మా వొడంబడికామన్నఘ
౪౬. లకుద్ద

రమణతో బెజవాడ కెల్ల వెడంగుదు - రక్షయుంగాను
న్దము తాత మల్లపరాజు వేతెలు - దానుంగట్టించెం
గ్రమంబున దానికి కలకబిడ్డట్లు - గా కొంగదూాడు
నమరంగ శ్రీయుద్ధమల్లుండొత్తించె - నమిత తేజుండు -
తనదమ్ము వాడబడికాచు నృపతులకున్ద—

ఈ శాసనము కృష్ణామండలములోని బెజవాడలో నున్న శ్రీమల్లేశ్వరస్వామి యాలయములో భద్రపఱుపఁబడియున్న యొకనాఁప శాతి (పాలశాతి) మీఁదఁ జెక్కఁబడియున్నది. ఈశాతిని 1892-వ సంవత్సరమున శాసనాధికారులు (Govenment Epigraphist) కనిపెట్టిరి. అప్పు డది యాలయ ప్రాకారమధ్యమున నున్నవంటసాలముందు వసారా యడుగున నితరములగు శాతిపలకలతోఁ బాటు స్థాపింపఁబడి యుండినది. పిదప దాని నచ్చటనుండి తీసి యాయాలయప్రాకారమధ్య మునసే యొకగదిలో భద్రపఱచియున్నారు.

శాసనము స్తంభముయొక్క యెదుటిప్రక్కను, ఎడమ ప్రక్కను, కుడిప్రక్కను గొంతవఱకును జెక్కఁబడియున్నది. ఎడమ ప్రక్కమాత్ర మడుగునుండి పైకిఁ జదువవలయును. ఇట్లు క్రిందనుండి మీఁదికిఁ జెక్కఁబడినవి ప్రాచీనశాసనములు మఱికొన్ని గూడఁ గలవు. ఎడమవైపు 2-4-5-6 పంక్తులలో మొదటియక్షరములు మాత్రము పోయినవి. మిగిలినశాసన మంతయు సురక్షితముగా నున్నది. అక్షరము లించుమించు చదరపుటంగుళము ప్రమాణము గలిగి సువ్యక్తములుగా నున్నవి. పంక్తికిఁ బంక్తికి నడుమ నొకటియు నరయంగుళ మెడము కలదు. కుడిప్రక్కశాసన మొకపద్యపాదమధ్యమున నిలిచిపోయినది. దీనియడుగున 1087-వశకసంవత్సరమునం దుత్తరాయణసంక్రాంతి నిమి త్తమున మహామండలిక బంగయనాయఁకుని గురువును గుముదూరు వాస్తవ్యుఁడు నగు నీశ్వరభట్టసోమయాజులు బెజవాడ శ్రీమల్లేశ్వర స్వామికి నఖండదీపమునకుఁగాను 55 గోవుల నర్పించి నట్లొక తెలుఁగు శాసనమును, వెనుకప్రక్కను ప్రథమకులోత్తుంగచోళుని రాజ్యకాలము 41-వ సంవత్సరములో "రాజేంద్రచోళతెంకరై నాట్టు మూవేంద వేటాళ" అను నామాంతరముగల "అరైసూరుడైయాళ వేళాళ కావేరీవల్లవాళ" అనునతఁడు రాజేంద్రసోళపురమను రెండవపేరుగల విజయవాడలో వేంచేసియున్న "శ్రీమల్లేశ్వరముడైయ మహాదేవర" యాలయములో నఖండదీప మాచంద్రార్కముగా నుంచుటకై దొడ్డయ్య యనువానిపరముగా 50 గొఱ్ఱెల నిచ్చినట్టులు మఱియొక శాసనమును గలవు.

ఈ శాసనములోఁ జేర్కొనఁబడిన యుద్ధమల్లునినాఁటి శాసనము లిదివఱకేవియుఁ బ్రకటింపఁబడి యుండలేదు. కాని, యాసమీపకాలము లోని వాఁడైన ప్రథమచాళుక్యభీమరాజునాఁటి శాసన మొకటి Epigraphica Indica పత్రికలోఁ (సం. 5. పు. 127) బ్రకటింపఁబడి యున్నది. అశాసనపు లిపియు, నీబెజవాడ శాసనపు లిపియు నొకరూప ముగానే యున్నవి. కావున, నీరెండు శాసనములు నించుమించుగా నేకకాలమునందుఁ బుట్టినవియే యని యూహింపఁదగును. భాషవలెనే లిపియుఁ గాలక్రమమున మాఱినది. కనుకఁ బూర్వశాసనములకాలము నిర్ణయించుట కాశాసనముల లిపి యొక్క ముఖ్య సాధన మగుచున్నది.

## లి పి.

ఇప్పటిలిపికిని బ్రస్తుత శాసనలిపికిని భేదమధికముగా నున్నట్టులు స్థూలదృష్టికే గోచరమగుచున్నది. ఎట్లన:—

## అ చ్చు లు.

తలకట్టుగీత యిప్పటిగీతకంటె వెడలుపుగను హ్రస్వముగను నున్నది. ఇది అకారచిహ్నము. అక్షరములతలకుగట్టఁబడును, అనఁగాఁ దగిలింపఁబడును గానఁ దలకట్టనుపేరు వచ్చినది. ఈ తలకట్టు, కుడి వైపునకుఁ బొడిగించి కొన క్రిందికి వంచివేసినయెడల నది ఆకారచిహ్న మగును. ఆధునిక లిపిలో నీవంపు నున్నగా మాఱినది. ఒకానొకప్పు డీవంపు నక్షరము క్రిందికి సాఁగఁదీసి యెడమవైపుగాఁ బొడిగించుటయుఁ గలదు. హల్లులమీఁదవచ్చు ఇకారమునకుఁ దెలుఁగులో గుడి యని పేరు. ఈ నామమున కనుగుణముగా శాసనములోని యికారచిహ్నము కేవల చక్రాకారముగా నున్నది. ఈనాఁటి యికారచిహ్నమునకు గుడి యను సంజ్ఞ చెల్లదు. ఎడమవైపున నారంభించి గుడి చుట్టునపుడు కొనల రెంటినిఁ గలపవలసి వచ్చినప్పు డట్టులు కలపక మీఁదికొన కొంచెము లోపలకు వంచినయెడల నది ఈకారమగును. దీనికే గుడిలో దీర్ఘమని పేరు. ఈచిహ్నము మన మిప్పుడు హ్రస్వేకారచిహ్నముగా గ్రహించి దీర్ఘేకారము సూచించుటకు దానిపై నింకొకగీటు గీయు చున్నారము. ఇది గుడిమీఁద దీర్ఘ మగును, గాని, గుడిలోదీర్ఘము

కాదు. ఉకారచిహ్నమునకుఁ దెలుఁగులోఁ గొమ్మని పేరు. ఆ పేరునకు దగినట్లు శాసనములోని యుకారచిహ్నమావు కొమ్మువలె యున్నది. ఇప్పటికొమ్ములోఁ గుడివైపుగీటు పొడవుగాను నెడమవైపుగీటు పొట్టిగాను నుండుటకు మాఱుగ సాధారణముగ రెండును సమానములుగా నుండును. కొమ్మునకు దీర్ఘమీయవలసినపు డాకారచిహ్నమును మన మిప్పుడు చేర్చుచున్నారము. పూర్వ మట్లు కాదు. కుడిగీటుకొన కుడివైపునకు వంచుటచే దీర్ఘమగుచుండెను. పూర్వము సాధారణముగ హ్రస్వరేఖలకు వంపుపెట్టుటచేత దీర్ఘములగుచుండెనని చెప్పవచ్చును. ఎకారముయొక్కయు, ఒకారముయొక్కయు రూపములలో హ్రస్వదీర్ఘభేదము లేదు. సంస్కృతభాషలో నీయక్షరములకు దీర్ఘోచ్చారణమే కాని హ్రస్వోచ్చారణము లేదు. తెలుఁగులోనికి వచ్చినపిదప నా రూపములకే హ్రస్వోచ్చారణముకూడ సందర్భోచితముగఁ గల్పింపఁబడినది. రానురాను మొదటి దీర్ఘరూపములను హ్రస్వములుగా గ్రహించి, దీర్ఘోచ్చారణముం దెల్పుటకై నెత్తిమీఁద వేఱొక గీటును గల్పించినారు. ఈ కల్పన ప్రస్తుతశాసనకాలమువఱకుఁ గాని, యిటీవల మఱి కొంతకాలమువఱకుఁ గాని పుట్టియుండలేదు. కేవలాధునికముగాఁ గనఁబడుచున్నది. ఒకానొకపు డెత్వరేఖ యక్షరమున కడుగునఁ జేర్పఁబడును. (పం. 22 చె) ఒకారరేఖకుమాఱుగా నొకానొకప్పు డెకారరేఖయుఁ గొమ్మును మనమిప్పుడు వ్రాయుచున్నారము. పూర్వము కొమ్మునకు మాఱుగా దీర్ఘాకారరేఖ వాడుచుండిరి. (పం. 10. గొ. కొ.) ఆధునికలిపియం దనుస్వారరేఖయగు సున్న యక్షరము కుడివైపునఁ బ్రత్యేకముగఁ గన్పట్టుచున్నది. పూర్వ మట్లుగాక కుడివైపు వర్ణము తలమీఁద నెడమప్రక్కను వ్రాయుచుండెడివారు.

## హల్లులు.

ట, డ లరూపములలో భేద మంతగా లేదు. ణ యను నక్షరము కారముతోఁ గూడిన నకారమును బోలియుండును. త యను నక్షరమునకు నెడమవైపున గుడి లేదు. తకారమునకును కాయొత్తునకును గొంకట్టు తప్ప వేఱేమియు భేదము లేదు. ధ యిప్పటి దను బోలి యున్నది. కుడివైపుగీటులోఁ గొంచెము మొత్తి యున్న మొదల నది ద

యగును. బ, భలకు రూపభేద మధికముగా నున్నది. ఒత్తక్షరము యడుగున నిలువుగ గీటు గీయు నాచార మీశాసనములోఁ గనఁబడదు. శకటరేఫము తఱుచుగఁ గనఁబట్టుచున్నది. ఒకానొకప్పుడు ఱకారమునకు మాఱుగ శకటరేఫమే ప్రయోగింపఁబడియున్నది. (పం. 14 గొంగ్రు. పం. 24 చేంబ్రోల). శవర్ణరూపములో నిప్పటికి నప్పటికి భేద మత్యధికముగా నున్నది.

## అనుస్వారము.

అనుస్వారపుఁ బ్రయోగము నిప్పటికి నప్పటికి భేద మెక్కువగా నున్నది. అర్ధానుస్వార ముండవలసినచోటఁ గూడఁ బూర్ణానుస్వారమే ప్రయోగింపఁబడినది. ఈయాచారము ప్రాచీన శాసనములందేమి తాటియాకుఁబుస్తకములందేమి యధికముగాఁగనఁబడుచున్నది. ఈశాసనమం దింకొక్కవిశేషము. డ, దలకుఁబూర్వ మనుస్వారము వచ్చినప్పు డది పూర్ణానుస్వారమైనను నర్ధానుస్వారమైనను సరే యా యుచ్చారణముం దెలుపుటకు బిందువును బ్రయోగించుటకు బదులుగా వర్గాంత్యానునాసికాక్షరము ప్రయోగింపఁబడియున్నది. ఇంకొకచిత్రము. పది, యిరువదియొనిమిది పంక్తులలో మఠంబు, ఇరువదియవపంక్తిలో ఫలంబు, లింగంబు అను నీశబ్దములలో మధ్యాక్షరములు లఘువులుగా నుండవలయును. లేనిచో ఛందోభంగము గలుగును. ఆయక్షరములు లఘువులు కావలసినచో శబ్దములు మఠము, ఫలము, లింగమునని యుండవలయును. వీని నన్నింటిని బట్టిచూడఁ దెలుఁగునం దనుస్వారము వర్గాంత్యానునాసికోచ్చారణము గలదనియు, నది యూఁదిపలికినప్పుడు పూర్ణానుస్వారమనియుఁ దేల్చిపలికినప్పు డర్ధానుస్వారమనియు, సంజ్ఞలు గలిగెననియుఁ, బూర్ణోచ్చారణము స్వతసిద్ధ మనియు, సౌలభ్యము కొఱ కర్ధోచ్చారణ మంగీకరింపఁబడిన దనియు, వికల్పముగా ననుస్వారమునకు రెండురూపములున్నశబ్దములలో నర్ధానుస్వారరూపమె సిద్ధము, పూర్ణానుస్వారరూపము సాధ్యము నని చెప్ప నాధునికలాక్షణికుల మతము సరికాదనియు, లేఖనసౌకర్యాపేక్షచే ననునాసికాక్షరమునకు మాఱుగ బిందువు గ్రహింపఁబడిన దనియు, (౧) నిప్పుడు సర్వసాధారణముగాఁ బ్రయోగింపఁబడు నర్ధబిందురేఖ యిటీవలఁ గల్పింప

బడినది గాని పూర్వము లేదనియుఁ దేలుచున్నది. మఱియు ఫలము మొదలగు శబ్దములకు మూఁడురూపము లున్నవి. అవియేవి యన:— ఫలము, ఫలమ్ము, ఫలంబు. ఫల మనురూపము స్వతస్సిద్ధ మనియు, మకారము ద్విగుణించుటవలన ఫలమ్మను రూపమును రెండవమకారము బకారముగా నుచ్చరించుటచే ఫలంబు అనురూపమును గల్గినవనియు నిప్పటి యాంధ్రలాక్షణికుల మతము. ఇది సరియనితోఁపదు. రూపభేద ములుగల శబ్దముల రూపములలో నిందురూపమే ప్రథమరూపమనియు, నలసతచే స్పష్టముగా నుచ్చరింపక పోవుటచే వర్ణవ్యత్యయ వర్ణలోప ములు గలిగి క్రమముగా భిన్నరూపములు పుట్టిననియు శబ్దశాస్త్రజ్ఞుల మతము. ప్రస్తుతశాసనముగూడ నీమతమునే స్థిరపఱుచుచున్నది. "ఫలంబు" అనియుండఁగా ననుస్వారోచ్చారణమున కనుగుణముగ బకా రము మకారముగ నుచ్చరించుటచే "ఫలమ్ము" అనురూపమును, దానినే తేల్చిపలుకుటచే "ఫలము" అనురూపమును బుట్టినవి. కావు ననే, "ఫలము" అనిపలుకుచు "ఫలంబు" అనివ్రాసినాఁడు. దీనింబట్టి యుచ్చారణమున కనుగుణముగ వర్ణక్రమము శాసనకాలమువఱకు మాఱలేదని తేలుచున్నది. ఫల మనురూపమే ప్రథమరూపమైనచో లేఖకుఁ డారూపమునే వ్రాసియుండును. ఉచ్చారణవర్ణక్రమములకు భేద మిప్పుడు తెలుఁగులో నంతగా లేదు. ఈ భేద ముండుట శాసన ప్రాచీనత కొకప్రమాణము కాకమానదు.

## ఱ య ను వ క్ష ర ము

ఈశాసనమున ఱయక్షరము మూఁడుచోట్ల గానఁబడుచున్నది. 14వ పంక్తిలో "ఱస్సి" అనియు, 21 వ పంక్తిలో "అఱిపిన" అనియు, 35-వ పంక్తిలో "యఱవుట" నియు గలదు. శాసనములో మూఁడు చోట్లను డకారము లున్నట్లుగ ముద్రితమైనను, డకారము నిశ్చయ ముగ చెప్పుటకు వీలుగలయక్షర మింకొకటి యిందు నెన్నిసారులు వచ్చినది. ఇది స్వతంత్రములుగను సంయుక్తాక్షరములుగను 28 సారు లీశాసనమున వచ్చినవి. పై 'ఱ' స్వరూపము తొలుత రెండునున్న లొకదాని ప్రక్క రొకటి జోడించిన నెట్లుండునో అట్లుండెడిది. దానిలో నడ్డుగీతగీసిన బండి ఱ అయినది (లు - ఱఱ - ఱ.)

1



2



## యుద్ధమల్లుని బెజవాడ శిలాశాసనము.

౩



| స్వతంత్రముగ వచ్చినస్థలములు. | సంయుక్తాక్షరములలో వచ్చినవి. |
|---|---|
| పం౹క్తి ౭, ౨౮ తెలవాడ | పం౹క్తి 3 మల్లణ్డ |
| ౮, ౩౦ గుడి | ౪ యణ్డు |
| ౧౧, ౧౫ విడిసి | ౫ నణ్డు |
| ౩౦ ఏలెడు | ౬ తణ్డు |
| ౪౧ బిడ్డ | ౭ ణ్డిన్ |
| ౪౨ మూడు | ౮ భకుణ్డై |
| ౪౫ ఒడంబడి | ౯ ధామణ్డె |
| | ౧౨ ణ్డువారు |
| | ౧౪ గణ్డు) |
| | ౨౨ నణ్డె |
| | ౨౪ సుతణ్డొణ్డు |
| | ౨౭ మల్లణ్డె |
| | ౩౧ రొణ్డు |
| కావున పై వానిలో 'డ' కారమును | ౪౩ ణ్డె |
| దస్సిలోని 'డ' కారమును వేఱని యెన్నవలెను.) | ౪౪ తెజణ్డు |

అఱవమున అడి ధాతువునకు నాశనముచేయుట, పాడుచేయుట ధ్వంసముచేయుట అనునర్థములు గలవు. ఇది అకర్మకముగను సకర్మకముగను నుపయుక్తమగును. కన్నడమున నీధాతువు అడిగాయూడి, ... గున 'అడి' అయినది. 'అడుచు' అను క్రియ యీ ధాతువునకు సంబంధించినది. ఇది యఱవకన్నడములకు సన్నిహితసంబంధముగల శుద్ధద్రావిడవర్ణమని చెప్పనొప్పును. 11 వ శతాబ్ది పూర్వపుశాసనములలో నీవర్ణము పెక్కుచోట్ల గానవచ్చుచున్నది.

1. చో, జ యనామా, ఏడూరిశాసనము Epi Vol. V, P. 118

2. చో, ఐ, ఏఱు (చోళ, ఏకు) మాలపాడుశాసనము. Epi. Vol. XI, P. 345.

3. పది 'ఏఱ'గు ఇంద్రకీలపర్వతముపై నిశాసనము. Epi Coll. 883 of 1917.

4. వేలాంబా. రెండవ చాళుక్యభీముని తామ్రశాసనము. Epi Vol. V, P. 124.

5. శ్రీపర్వతంబు. అచ్చిన - తాలుకోడుకు నలజనం పాదు శాసనము. Nel. Ka.25, Vol. I, Page 677.

6. పలకివిషయము. ప్రథమవిష్ణువర్ధనుని తిమ్మాపురశాసనము.

ఆంధ్రకర్ణాటలిపి అశోకలిపినుండి పుట్టినదని పండితుల యభిప్రాయము. కాని ఉత్తరదేశభాషలలో ఱ, ళ లేకపోవుటచే ఆంధ్రకర్ణాటకు లీయక్షరము కల్పించుకొనిరి.

ఛందస్సు - మధ్యాక్కరలు.

29-వ పంక్తిలోఁ గడపటి నాలుగక్షరములు, 30-36 పంక్తులును గాక తక్కినశాసనమంతయుఁ బద్యరూపముగా నున్నది. ఈ పద్యములు మధ్యాక్కరలు. మొదటి రెండుప్రక్కలను గలసి నాలుగుపద్యములును, మూఁడవప్రక్క నొకపద్యము నింకొకపద్యములోని ప్రథమ పాదములో విశ్రమస్థానము వఱకున్నవి.

పద్యములు, వృత్తములు జాతులు నని రెండువిధములు. జాతులు సాంస్కృతికములు దేశ్యములు నని రెండు విధములు. అక్కరలు దేశ్యజాతులలోనివి. ఇవి యైదువిధములు. శాసనపుఁబద్యములకుఁ దెలుఁగులో మధ్యాక్కరలని పేరు. దీనినే కన్నడములో "దొరెయక్కరలు," అనఁగా, సమానాక్కర లందురు. పాదమున కాఱేసి గణము లుండును. రెండింద్రగణములు నొకసూర్యగణమునుఁ గూడిన యర్ధపాద మగును. ద్వితీయార్ధముగూడ నట్లే. ఉదాహరణము :—

(ఇ) (ర) (సూ) (ఇ) (ఇ) (సూ)
స్వస్తినృ-పాంకుశా-త్యంత । వత్సల - సత్యాశ్రి - తేశ్ర

పాదమును రెండు సమానభాగములుగా విభజింపవచ్చును. గాన, నీపద్యమునకు సమానాక్కర యను పేరే యన్వర్థముగా నున్నది. యతి ప్రాసము లున్నవి. ఆధునికలాక్షణికుల మతముప్రకారము యతి చతుర్థ గణాది నుండవలయును, గాని, శాసనములో నైదవగణము మొదట నున్నది. నన్నయభట్టారకుని మతముగూడ నిదియే.

ఇందుదహృతములైన అక్కరలు దేశ్యజాతులలో చేరినవి. ఇవి కన్నడమునుండి తెనుఁగునకు వచ్చినవి. అక్కరలతో యుద్ధమల్ల శాసనము తప్ప వేఱొకటి కానరాలేదు. తెనుఁగున నన్నయభట్టారకుఁడు భారత భాగమందును, ఎఱ్ఱాప్రెగ్గడ భారతశేష రచనమునందుమాత్రమే యివి కన్పట్టుచున్నవి. అయినను ప్రాచీనమగు కవిజనాశ్రయమునుండి లాక్షణికులందఱు నీయక్కరల లక్షణమును దెలిపియున్నారు.

మాత్రాగణ ప్రధానములగు నీయక్కరలు తెనుఁగుకన్నడభాషలలో నైదువిధములుగా నున్నవి. వాని వివర మిది :—

| (సం.) తెనుఁగుపేరు. | లక్షణము. | | కన్నడపుపేరు. |
|---|---|---|---|
| 1. మహాక్కర | సూర్య ఇంద్ర చంద్ర | | పిరియక్కర |
| | 1+ 5+1 | = 7 గణములొక్కొక్క పాదము. | |
| 2. మధ్యాక్కర | ఇంద్ర సూర్య ఇంద్ర సూర్య | | |
| | 2+ 1 2+ 1 | =6 | దొరెయక్కర |
| 3. మధురాక్కర | సూ. ఇం. చం. | | |
| | 1+ 3+ 1 | =5 | నడువణక్కర |
| 4. అంతరాక్కర | సూ. ఇం. చం. | | |
| | 1+ 2+ 1 | =4 | ఎడెయక్కర |
| 5. అల్పాక్కర | ఇం. చం. | =3 | కిరియక్కర |
| | 2+ 1 | | |

పై విభేదములలో మధ్యాక్కర, మధురాక్కరలు మాత్రమే తెలుఁగుకవులు వాడినారు. "నన్నయలో 39 మధ్యాక్కరలు 1 మధురాక్కరమాత్రమే గలవు. మధ్యాక్కరలలో నన్నయభట్టు నాల్గవగణము మొదటియక్షరముపై యతిని వాడియున్నాఁడు. యుద్ధమల్లునిశాసనమునం దట్లే కలదు. కాఁబట్టి యిదియే ప్రాచీనసంప్రదాయమని చెప్పనొప్పును. అయితే ఎఱ్ఱాప్రెగ్గడ మూఁడవగణము మొదటియక్షరముపై యతి పాటించినాఁడు. ఎఱ్ఱాప్రెగ్గడవెనుక లాక్షణికులందఱు మూఁడవ గణముపైని యతినే చెప్పినారు. ఒక్కకవిజనాశ్రయకారుఁడు 5-వగణముపైని యతి చెప్పియున్నాఁడు. కావుననే యాఛందస్సు ప్రాచీనత కిది గొప్ప లక్షణముగా నెన్నఁబడుచున్నది."

ఈ మధ్యాక్కరలు తరువాతి కవులు వాడకపోయినను, దీని దేశీయగేయ రచనారీతిని గుర్తించి తెనుగునమహాకావ్యమున నుపయోగించిన యశస్సునన్నయభట్టారకునిదే. ఈ మధ్యాక్కర, సాధారణముగా స్త్రీలు పాడే పాటలలో ప్రసిద్ధముగా నున్న రామ కథలోని పాట వరుస ననుసరించినది.

"అంతట రాములవారూ అంగన సీతనుగూడి
నంతసమందుచువేగా స్వపురమునకు చనుదెంచి
తమ్ములతోడనుగలసి నెమ్మది రాజ్యము లేలే
ధర్మముతో ప్రజలెల్లా తామర తంపరలైరీ.

ఇది పాట కాబట్టి స్త్రీ బాలపామరాదులు పాడే రీతినిబట్టి కొన్ని దీర్ఘములు, విఱుపులు ప్రవర్తిల్లిను - ఇందు పాదమునకు మధ్యాక్కర వలె, రెండింద్రగణములు, ఒక సూర్యగణము, తిరిగి రెండింద్రగణ ములు, ఒక సూర్యగణము నున్నవి.

| (భ) | (భ) | (గల) | (భ) | (భ) | (గల) |
|---|---|---|---|---|---|
| అంతట | రాముల | వారు | అంగన | సీతను | గూడి |

ఈ శాసనమున

| (భ) | (ర) | (గల) | (భ) | (భ) | (గల) |
|---|---|---|---|---|---|
| స్వస్తినృ | పాంకుశా | త్యంత | వత్సల | సత్యాశ్రి | నేత్ర |

అయిన పై పాటలో మూడు గణములైన వెనుక విశ్రమస్థానమున్నది. అ. అం. రెండవ పాదములో సం. స్వ. కాని శాసనమున మధ్యాక్క రలో ౫-వ గణముపై యతి గలదు. నన్నయభట్టును నిట్లే ౫-వ గణ ముపై యతి వాడియున్నాడు.

| (భ) | (భ) | (గల) | (జగ) | (భ) | (న) |
|---|---|---|---|---|---|
| భూపాల | నీకుని | క్రోమ | లియందు | బుట్టిన | సుతుండు |
| (1) | (2) | (3) | (4) | (5) | (6) |

(ఆది: 4-176.)

('లియందు' ముద్రితము. అట్లయిన జగణము. జగణము, ఇంద్రగణములలోనిది కాదు.)

నన్నయవెనుక మధ్యాక్కరల నుపయోగించిన ఎఱ్ఱాప్రెగ్గడ ౪-వ గణముపై యతినిల్పినాఁడు.

అనఘాత్మ లేఁడు బ్రహ్మ నారద సహితుండై కదలి
(అరణ్య: 7-310.)

ప్రాచీన లాక్షణికులలో కవిజనాశ్రయకారుడొక్కడే 5-వ గణముపై యతి చెప్పినవాడు. తరువాతి లాక్షణికులు ఎఱ్ఱాప్రెగ్గడ ననుసరించి 4-వ గణముపైని యతి చెప్పియున్నారు.

మధ్యాక్కరలు కన్నడమున నున్నవని ముందు చెప్పియుంటిని. కాని యా భాషలో యతినియమము లేదుగదా: దేశీయమైన యీ ఛందస్సులో సహజముగా విఱుపుగలిగి, విశ్రమస్థానమైన, 4-వ గణముపై యతిని నన్నయభట్టారకునికంటె ముందు కవు లెందుకు 5-వ గణముపై యుంచిరని సందేహము కలుగక మానదు.

కాని యిదియే, సంస్కృతాంధ్ర ఛందస్సుల పరిణామములోని యొక ముఖ్యఘట్టమును దెలుపును. మధ్యాక్కర దేశి రచనగాన ద్విపదములకువలె పాదనియతి లేదు. ఇంక సంస్కృత ఛందస్సులోని నాలుగు పాదములుగల వృత్తముగా నిరూపించునప్పటికి మధ్యాక్కర, పృథ్వీవృత్తముతో సమానమైనది. ఒకటి రెండు మాత్రలు హెచ్చుగా రెండును సమానమే. ఇదియైన యక్షరగణముల మూలమున నేర్పడినది. కావున నక్షర విశ్రమము ప్రధానమైనది.

అమూల్య మణిభూషణంబులఁగ-జాశ్వబృందంబులున్ (ఆది:5-62)

12 అక్షరము యతి.

మధ్యాక్కరలోఁగూడ నక్షరయతి చూచిన యిట్లే యుండును.

వ్యస్తినృపాంకుశాత్యంతవత్సల - సత్యత్రినేత్ర

ఇచ్చట 12 అక్షరము యతి.

ముందుచూపిన నన్నయ-మధ్యాక్కరలలో 12 అక్షరము యతి.

దేశివృత్తములకు సంస్కృత వృత్తములతో సమానప్రతిపత్తి కల్పించుటకు, దేశిరచనలకు ప్రాధాన్యమొసంగుటకు నన్నయ సంస్కృత విశ్రమస్థానములను మార్చియున్నాఁడు. పృథ్వీవృత్తమునకు సంస్కృత సంప్రదాయ ప్రకారము విశ్రమస్థానము 9-వ యక్షరము. (నన్నయ ఛందోరచనావిశేషములను గురించి, ద్వితీయభాగమున నన్నయ చరిత్రమున చూడనగును.) ఆదికాలమునాటి ముడిసరకు భాష, దేశి ఛందోరచనకే కావ్యనిర్మాణమున కాధారములైనవని తొలుత చూపినవారు కీర్తిశేషులు వేటూరి ప్రభాకరశాస్త్రిగారు. (చూడుఁడు తెనుఁగు తేటదనము. భారతి 1941 ఫిబ్రవరి. 154-156 పుటలు.)

ఈ శాసనమునందు ప్రయోగింపబడిన శబ్దముల వివరణము.

1 అర్థి - కోరిక - అభిలాష - ఈ యర్థమున నన్నయ నన్నిచోడులు వాడియున్నారు. నీయర్థికారణముగనని యొద బల(కు.నం.6-10.)

ఇదియే అ_ర్థియను తద్భవరూపమున నున్నది. రేఫ సంశ్లిష్టలిపి ననుసరించి అ_ర్థి అను రూపముతో స్త్రీపర్వము(238)లో. "కుత్తుకలబంటియగునెత్తురులు...మాంసం బ_ర్థి తినుటన్ వికటవృత్తులగు రాక్షసుల మొ_త్తము" అని కలదు.

2. సల్కి - చాళుక్యశబ్ద భవముకాదు - దేశ్యము - (చూ. లక్ష్మణ రాయవ్యాసావళి. చాళుక్యులు దాక్షిణాత్యులే.

3. నెగిదీర్చి - నెగియదీర్చి - నెగయు - ఎగయు తీర్చు - ఏర్పఱచు కట్టించెనని భావము.

ఒగి, మొగి మొదలగువానివలె నెగి యవ్యయమని కొందఱి యభిప్రాయము.

వెల్వఱించు - శకటరేఫము ప్రాచీనము (చూ. గణపవరపు వేంకటకవి శకటరేఫ నిర్ణయము. సర్వలక్షణశిరోమణి.

---

గొరగల్గాక . శైవముతాతలంబులగు బిక్షువులు,

గొరగలుచుగాక (శి.సం,7-89.) గొరగయోకాశిఖండము. ౨౩౦ ఇచట'గల్గాక' అనుచో గకారము గురువైనను ల్గా తేల్చిపలుకుటచేత గురువుకాలేదు. ఇది కన్నడ సంప్రదాయమును శిథిల ద్విత్వము ననుసరించినది.

బృందంబుగొనియుండు - సమూహమైయుండు - కూడియుండు ఈ కాలంబున 'బ్రిందంబు' అను నుచ్చారణలేదు.

వారణాసి - వారణాసి ప్రాకృతరూపము.

గొండ్డు - క్రియంచివర శకట రేఫమే పూర్వము తెలియుచుండెను.

ఒట్టుడప్పి - శాసనమును బోఁద్రోసి: - పరిగణింపక

మలిపురై - మలిపులు అని 'లు' బహువచన ప్రత్యయము లేదు. ఇట్టిది మనర కొరాపిలి పెద్ది - ఓపిలిసిద్ధి శాసనము.

శానపతులు - స్థానపతులు - కార్యకర్తలు - ఇది వ్యవహారమున 'స్థానాపతి' అయినది. విశ్వనాథనాయకుని స్థానాపతి. ఈయింటిపేరుగలవారు నేఁడు కలరు. స్థాన శబ్దభవము శానము. ఇట్లే స్థానదీపికలు శానదివియలు (శి. సం. 8-44) తెలుగుపెత్తిన శానదివియలు కొరె.

నలియంబరయ్యారం - నలియంబైవారం వి-అయ్- ఈ లిపి క్రమమును నన్నయ దాల్చియున్నాడు. (చూ. ఆదిపర్వము ద్వితీయాశ్వాసము.)

అశ్వమేధ ఫలం బుపేక్షించిన, లింగంబచేసిన అను రెండు విశేషణములును 'పాపము' అను పదముతో నన్వయించును.

తివిటి - శకటరేఫము ప్రాచీనము - దీని కృదంతరూపము తివుట

జాత్ర - యాత్రాశబ్దభవము - జాతరరూపాంతరము.

నెలవ - ఇది నిలవగా చదువవలెను.

పేరకు - పెరడు - ప్రహారీశబ్దభవమని

పేరటు - పెద్దధర్మమని లక్షణరాయ వ్యాసావళి.

కలశబిడ్డట్లు - కలశబు - కలశము రూపాంతరము.

ఇడ్డట్లు - ఇడినట్లు - ఇచ్చినట్లు - దానము చేసినట్లు.

ఇట్లే, పడు-పడ్డ. అనువానికి రూపాంతరము లగువచుచున్నవి.

ముఖహార్మము. మొగమాసవు.

ఇదియే ముఖశాల-మొగసాలగా వాడుకలోనున్నది

వింజమాకిడు-వింధ్య

మాజ్ఞాపత్రము నిచ్చినట్లు

ధర్మవు - ధర్మము - ప్రాచీనకాలమున ధర్మవురూపమే విరళము.

(చూ. అద్దంకి శాసనము) - ధర్మవురంబున ధర్మవులు.

భాషావిశేషములు:—

1. దకారముగా మారిన 'ఱ'యను వింత యక్షరము వాడుకలో నుండుట.

2. రేఫసంయుక్తములకు శకటరేఫమే యుండుట

గొంఱ్డు - గొఱ్ఱు - చేంఱ్బోలు - చేఱ్బోలు.

3. బిందువునకు బదులు అనునాసికాక్షరములు వ్రాయుట.

భక్తుణ్డై - ఇన్దు

4. శకటరేఫలు సరిగా వాడుట - వెల్యాఱించి తివిఱ

5. సరళాదేశము సరిగా పాటించుట. బెజవాడం గొమరుస్వామికి మఠంబునకు గార్తికేయునకు.

6. గసడవాదేశము నియతముగా పాటించుట.

సంఖ్యావాచకములపై - బిందులోపు.

అవ్యయములపై - ఇందు ప్రత్యేకమై.

---

పై విశేషములు - యుద్ధమల్లుని శాసనము - లక్ష్మణరాయ వ్యాసావళి - ఆంధ్ర భాషా చరిత్ర - 2-వ సంపుటము 1318 - 1319 పుటలు - వీనినుండి గ్రహింపబడినవి.

## — శాసనవిషయము —

"మొదటిపద్య మంతయు యుద్ధమల్లుఁ డను చాళుక్యరాజ ప్రశంసతో నిండినది. ఈ యుద్ధమల్లుఁడు బెజవాడలోఁ గుమారస్వామికి గుడియు దానికిఁ జేర్చి యొక మఠమును గట్టించె ననియు, నీమఠములో శైవులే కాని యితరులు నివసింపఁ గూడదనియు, నివసించినచోఁ గాశిలో హత్యచేసినపాపముం బొందుదు రనియు రెండవపద్యములో నున్నది. ఈయొట్టును మన్నించక శైవేతరులు మఠములో బసచేసిన యెడల, దేవస్థానాధికారులును, రాజును వారల వెడలఁగొట్టవలయు ననియు, నట్లు వెడలగొట్టుటవలన నశ్వమేధము చేసిన ఫలమును నుపేక్షచేయుటవలన లింగముం బగులఁగొట్టినపాపమును గలుగుననియు మూఁడవపద్యము భాగము. కుమారస్వామి చేబ్రోలను గ్రామము నుండి యొకానొకసమయమందు బెజవాడజాతర చూచుటకు వచ్చె ననియు, నాప్రకారము వచ్చినప్పు డెల్లచోటులకంటె బెజవాడ యధిక నివాసయోగ్య మని తోఁచి స్వామి యచ్చట నావిర్భవించెననియు,నిది తెలిసి యుద్ధమల్లుఁడు గుడియు మఠమును గట్టించె ననియు నాలుగవ పద్యమునందు రెండవపద్యములోఁ జెప్పఁబడినదానికే వివరణముగాఁ జెప్పఁబడియున్నది. ఈ పద్యముతరువాత నేఁబదినిమిదిపంక్తుల గ్రంథమున్నది. వీనిలో 31 మొదలు 36 వఱకుఁగల పంక్తుల మొదటి యక్షరములు పోవుటంబట్టియు, మిగిలిన యక్షరములలోఁగూడఁ గొన్ని స్పష్టముగా లేకపోవుటం బట్టియు గ్రంథము స్పష్టముగాలేదు. ఈభాగము పద్యమో గద్యమో కూడఁ దెలియకున్నది. వీనితో నెదుటిప్రక్క (రెండవవైపు) గ్రంథము పూర్ణమైనది. మూఁడవ ప్రక్కనున్న మొదటి పద్యములో బెజవాడ కలంకారముగాను, రక్షగాను దనతాత మల్లపరాజు కట్టించిన (గుడికి) కలశ మెత్తించినట్లు యుద్ధమల్లుఁడు మఠమునకు మండపమో లేక గోపురమో కట్టించెననియున్నది. ఈ ధర్మమును బరిపాలించు వారికిఁ బుణ్యమును, జెఱచువారికిఁ బాపమును వచ్చునని చెప్పఁ దలఁచిగాఁబోలు "తనధర్మ మొడఁబడి కాచునృపులకు" అని యుంత నుండక నొక్క యంతట నేహేతువుననో గాని లేఖకుఁడు విడిచిపెట్టినాఁడు.

ఈ గ్రంథమంతయు సమన్వయము చేసి చూడఁగాఁ దొలుత చేబ్రోలను గ్రామమునందుఁ గుమారస్వామి యాలయ మొకటి యుండెననియు, నా దేవుఁడే పిదప బెజవాడలోఁ బ్రత్యక్షము కాఁగా యుద్ధమల్లుఁడను చాళుక్యరాజా స్వామికి గుడియు, దానిని చేరి భక్తులు దిగుట కొక మఠమును గట్టించె ననియు, నీగుడికే యాయుద్ధమల్లుని మనుమఁ డగు మఱియొక యుద్ధమల్లుఁడు ముఖమండపమో గోపురమో కట్టించె ననియుఁ దెలుచున్నది.

ఇదియంతయు నొక్క శాసనమా లేక రెండా యని యాలోచించిచూడ మొదటి ముప్పదియాఱుపంక్తులు నొక్క శాసన మనియు, మూఁడవప్రక్కను జెక్కఁబడియున్న పదిపంక్తులు నింకొక శాసన మనియుఁ బొడకట్టుచున్నది. ఏల యన:—యుద్ధమల్లుఁడు బెజవాడలో షణ్ముఖున కాలయమును దానికిఁ జేర్చి మఠమును గట్టించె ననియు, మఠములో శివభక్తులుతప్ప నితరులు దిగఁగూడ దనియుఁ జెప్పుటయే శాసనముయొక్క ప్రయోజనము. ఈ కార్యము మొదటి ముప్పది యాఱుపంక్తులలోనే నెఱవేఱినది. సర్వసాధారణముగా శాసనములు ఫలశ్రుతితో నంతమందును. ఈ శాసనమునం దట్టి ఫలశ్రుతిగూడఁ గలదు. మఱియు, రెండవప్రక్క చివరపంక్తిలో మరికొన్ని యక్షరములు చెక్కుట కవకాశ మున్నది. ఐదవపద్యము పూర్వశాసనశేషమే యైనచో లేఖకుఁ డాపద్యమును రెండవప్రక్కనే యారంభించి యుండును, గాని యది విడిచి మఱియొకవైపున నారంభించియుండఁడు. ఈ హేతువులనుబట్టి మొదటి రెండువైపుల నున్నది సమాప్త శాసనమే యని యూహింపఁ దగియున్నది.

యుద్ధమల్లుఁ డనురాజు తనతాత మల్లపరాజు కట్టించిన గుడికి గోపురము కట్టించె నని రెండవశాసనమునందుఁ జెప్పఁబడినది. మల్లపరాజనునది యుద్ధమల్లునకు వాడుకపేరై యుండవచ్చును. ఈ మల్లపరాజే కార్తికేయునకు గుడికట్టించిన యుద్ధమల్లుఁ డనియు, నాగుడికే యతని మనుమఁడగు నింకొక యుద్ధమల్లుఁడు గోపురముకట్టించె ననియు నూహించుట యసమంజసము కాదు.

మొదటి మూఁడుపద్యములు నొకశాసన మనియు, నాల్గవ పద్యమును దరువాతి గద్యమును నింకొక శాసనమనియు రావుసాహెబు కృష్ణశాస్త్రిగా రభిప్రాయపడుచున్నారు, గాని, యది సరి కాదని నామతము. కవి చెప్పఁదలఁచిన ముఖ్యవిషయము సంగ్రహముగా మొదటి మూఁడుపద్యములలోనే చెప్పివేసినను, దానికే వివరణముగ నాల్గవ పద్యముఁ జెప్పవలసివచ్చెను. అట్లు కాదేని, యిద్దఱు యుద్ధమల్లులు రెండు కార్తికేయాలయముల నేకకాలమున నేకగ్రామమునఁ గట్టించిరని చెప్పవలసివచ్చును. అట్టి యన్వయము సమంజసముగ నుండదు. మఱియు, నాల్గవపద్యము మొదటిశాసనములోఁ జేరినది కాని యెడల లేఖకుఁడు దానిని దృతీయపద్యశేషముగ లిఖించియుండఁడు. కావున, మొదటి ముప్పదియాఱుపంక్తులు నొకశాసన మనియుఁ, దరువాతి పదిపంక్తులు నింకొకశాసన మనియుఁ జెప్పవలసియున్నది.

## కాలనిర్ణయము

శాసన మెప్పుడు పుట్టినదియు నిర్ణయించుటకు ముఖ్యాధారములు రెండు కలవు. అక్షరములపోలిక యొకటి, శాసనమునందుఁ జేర్కొనఁబడిన యుద్ధమల్లు లెవ్వరైనదియు, నిరూపించుట యొకటి. ముందుగా నీయుద్ధమల్లు లెవరో చూతము. మొదటిశాసనములోని యుద్ధమల్లుఁడు చళుక్యరాజని (రాజసల్కి-భూవల్లభుండు) చెప్పఁబడినది. చళుక్యరాజైనయెడలఁ బూర్వచాళుక్య రాజవంశములోనివాఁడు గావలయును. ఈ వంశములో నిద్దరు యుద్ధమల్లులున్నట్లితరశాసనములవలనఁ గన్పట్టుచున్నది. 766-వ శకసంవత్సరము మొదలు 810-వ సంవత్సరము వఱకు రాజ్యముచేసిన గుణగ విజయాదిత్యుని తమ్ముఁడగు యుద్ధమల్లుఁడొకఁడు కలఁడు. (1) ఈతని కొడుకు తాడరాజు. ఈతాడరాజుకొడుకు యుద్ధమల్లుఁడు. ఈ యుద్ధమల్లుఁడు విక్రమాదిత్యుని కుమారుఁడగు రాజభీముని నిర్జించి 849-వ శకాబ్దము మొదలు 855-వ సంవత్సరమువఱకు నేడు వత్సరములు వేంగీదేశమును బాలించెను. చాళుక్యవంశములో కాతా మనుమలిద్దఱు యుద్ధమల్లులను వారగపడు

(1) చూ. కలుచుంబఱ్ఱుశాసనము. Epigraphia Indica Vol. 7. pp. 177.off.
మల్లియపూండిశాసనము, Epigraphia Indica Vol. 9. pp. 47. off.

చున్నారు. వీరే శాసనములోఁ జెప్పఁబడిన యుద్ధమల్లు లని నామతము. దీని కొకయాక్షేపము తోఁపవచ్చును. అది యేది యన:—మొదటి శాసనములో యుద్ధమల్లుఁడు చళుక్యరాజ్యము పరిపాలించిన ప్రభు వయినట్లున్నది. కాదరాజు తండ్రియైన యుద్ధమల్లుఁడు స్వతంత్రముగా రాజ్యము చేసియుండలేదు, గావున మొదటి యుద్ధమల్లుఁ డాతఁడై యుండఁ డని కొందఱనవచ్చును. కాని, యిదియొక యాక్షేపము గాదు. ప్రథమయుద్ధమల్లుఁడు పేరునకు రాజు కాకపోయినను, అన్న యగు గుణగ విజయాదిత్యునితో సమానముగ రాజ్యభారము వహించినట్లుగ నగుచున్నది. కావున నానాశాసనములలో గుణగ విజయాదిత్యుఁడు తమ్మునితోఁగూడి ప్రజాపరిపాలనము చేసినట్లు వ్రాయఁబడియున్నది. (1) ఈ హేతువుచేతనే ప్రస్తుత శాసనమున నీ యుద్ధమల్లుని వర్ణించుటలో రాజవిశేషణములు కవి ప్రయోగించియుండును. రెండవయుద్ధమల్లుఁడే గుడికట్టించినవాఁ డనియు, గోపురము కట్టించినది యాతని మనుమఁడగు మఱియొక యుద్ధమల్లుఁడయియుండవచ్చుననియు నూహించిన నూహింపవచ్చును, గాని, రెండవ యుద్ధమల్లునకు యుద్ధమల్లుఁడను పౌత్రుఁ డున్నట్లు మనకుఁ దెలియదు, గావున మొదటిశాసనము ప్రథమ యుద్ధమల్లునికాలమునందును, రెండవది ద్వితీయ యుద్ధమల్లునికాలము నందును, బుట్టియుండు ననుటయే సిద్ధాంతముగాఁ గనఁబడుచున్నది. అట్లయినచో మొదటిశాసనము గుణగ విజయాదిత్యుని రాజ్యకాలావసానదశయందు, అనఁగా 890 క్రీస్తవాబ్ద ప్రాంతమునందును, రెండవది దీనికి నలువది యేఁబది సంవత్సరములకుఁ బిదపను బుట్టి యుండవలయును. నన్నయభట్టారకుఁడు 1022 వ క్రీస్తవాబ్దమునఁ బట్టాభిషిక్తుఁడైన రాజరాజు నాస్థానకవి గాన నీ శాసనములు వాగనుశాసనుకాలమునకంటెఁ బూర్వము పుట్టినవియే యగును.

శాసనకాలము నిర్ణయించుట కక్షరస్వరూప మింకొకసాధన మని పైని జెప్పియుంటినిగదా. దానివలన నేమి తెలునో విమర్శింతము. లిపి కాలక్రమమున మాఱునని పూర్వ శాసనములం బరిశీలించినవారికిఁ దెలిసినవిషయమే. ఈ మార్పు లెట్లు గలుగునో యది Burnell's South Indian Palaeography అను గ్రంథములోఁ గొంతవఱకు వివరింపఁ

(1) చూ. శక్తివర్మ ప్రథమశాసనము. ఆం. సా. ప. పత్రిక సం. ౧. ౨

బడినది. లిపినిబట్టి యీశాసన మేకాలమునఁబుట్టినదో యించుమించుగాఁ జెప్పవచ్చును. ఆంధ్రదేశమందలి పూర్వశాసనముల లిపిలో సామాన్య దృష్టికి రెండురీతులు (కత్తులు) పొడగట్టుచున్నవి. అడ్డ కత్తొకటియు, గుండ్ర కత్తొకటియు. మొదటిది రాజరాజకాలమునకుఁ బూర్వము పుట్టిన శాసనములోఁ గనఁబడుచున్నది. రాజరాజనాఁడియక్షరముల పోలిక యేహేతువుచేతనో గాని మారినది. ఆంధ్రసాహిత్య పరిషత్పత్రికప్రథమసంపుటములోఁ బ్రకటింపఁబడినవనంతపురాదిశాసనములో నీరెండుపోలిక లున్నవి. శక్తివర్మరాజకాలమునకుఁ గల వృత్తాంతము చెప్పిన పూర్వభాగము లిపి వేఱు. తరువాతిభాగము లిపి వేఱు. మొదటి దానిలోనియక్షరములు నాగరలిపినిఁబోలి కొంచె మడ్డముగా నున్నవి. రెండవదానిలోని యక్షరము లిప్పటి తెలుఁగులిపినిఁబోలి కొంతవఱకు వట్రువులై యున్నవి. పూర్వభాగము శక్తివర్మకాలములోఁ జెక్కి నిలువచేసిన ట్లగపడుచున్నది. ఉత్తరభాగము కవిత్వము నన్నయభట్టారకుని దని శాసనమునందే యున్నది ఈభాగము రాజరాజకాలములోఁ జెక్కియుండవలయును. రాజరాజకాలమునందుఁ గాని, దానిపిదప నేటివఱకుఁ గాని పుట్టిన శాసనములలోఁ బూర్వలిపి యెక్కడను నాకుఁ గనఁబడలేదు. క్రమక్రమముగా గుండ్రన హెచ్చినది. (1) ప్రస్తుత శాసనములిపి పూర్వోక్తపూర్వలిపినిఁ బోలియున్నది. కావున, లిపినిఁ బట్టి చూచినను ప్రస్తుతశాసనము నన్నయభట్టారకుని కాలమునకుఁ బూర్వమే పుట్టినట్లు తేలుచున్నది.

ఈ వాదమున కొక యాక్షేపము పుట్టినది. అది యెట్టి దనఁగా: అక్కరఛందస్సు పూర్వము కన్నడమునందే యుండెననియుఁ బ్రబంధ మువున నాఛందస్సును తెనుఁగులోనికి దెచ్చినవాఁడు నన్నయభట్టారకుఁ డనియుఁ, గావున మధ్యాక్కరలలో రచింపఁబడిన యీశాసనము నన్నయభట్టునకుఁ దరువాతిదై యుండవలయు ననియుఁ గొంద ఱందురు. కర్ణాటకఛందోంబుధిలోని యాదిగుణవర్మపద్య మీయాక్షేపమున కంతకు నాధారము.

---

(1) [illegible]

అర్ణవజాతాననా సం, పూర్ణముగా సకలవిషయభాషాదికళల్
నిర్ణయముగాఁగ నెఱిఁగితిఁ, గర్ణాటకభాష యందమున చెప్పెదనున్.

దీనికి సరియైన తెనుఁగు:

"అర్ణవజాతాననా! సంపూర్ణముగా సకలవిషయభాషాదులను నిర్ణయముగానే నెఱింగించితిని. కర్ణాటకభాష యందము విను చెప్పెదను."

వృత్తములు జాతులు నని ఛందములు రెండువిధము లనియు, వృత్తములు సంస్కృతభాషయందుఁ బుట్టినవియు, జాతులలోఁ గొన్ని సాంస్కృతికములుఁ గొన్ని దేశ్యములు ననియు నిదివఱలోఁ జెప్పియున్నారము. వృత్తలక్షణములును సాంస్కృతిక జాతిలక్షణములును జెప్పి దేశ్యజాతులం జెప్పఁబోవుచు నాగవర్మ పైపద్యములోని ప్రతిజ్ఞ చేసెను. సందర్భమునుబట్టి చూడ "సకలవిషయభాషాదు" లనఁగా (భరతఖండమునందలి) సకలదేశములందుఁ బ్రచారము గల సంస్కృతచ్ఛందస్సు లనియుఁ, "గర్ణాటకభాషయంద" మనఁగా దేశ్యచ్ఛందస్సు లనియుఁ గవిహృదయమైనట్లు తోఁచకమానదు. కవిత్వవిషయములో సాంస్కృతికపద్ధతి యనియు, దేశ్యపద్ధతి యనియు రెండువిధములున్నవి. వీనినే పూర్వకవులు కొందఱు మార్గపద్ధతియనియు, దేశిపద్ధతి యనియు వ్యవహరించిరి. ఈసంప్రదాయమునే యనుసరించి ముందుగ మార్గపద్ధతిం జెప్పి పిదప దేశిపద్ధతిం జెప్పఁదలఁచి నాగవర్మ పైపద్యమును జెప్పెను. అతనియుద్దేశము, తాను జెప్పఁబోవు ఛందస్సులు సంస్కృతమునుండి గ్రహింపఁబడినవి కావని చెప్పుటయే గాని, యాఛందస్సు లితరదేశభాషలలో లేవని చెప్పవలయు నని కాదు. ఈమార్గమునే యవలంబించి వృత్తములు సాంస్కృతికజాతులును జెప్పి దేశ్యజాతులఁ జెప్పఁదలఁచి కవిజనాశ్రయకర్త—

1. క. వెలయంగఁ దెనుఁగుబాసను, దలకొల్పెద వీసములును దశగ్రహముల గీ
తులు నక్కరలును ద్విపదలుఁ, గొలుపొందఁగ రేచఁ డిట్టిదని నొసరించున్.

అని ప్రతిజ్ఞ చేసెను. దీనినిబట్టి యక్కరలు కర్ణాటకభాషయందు లేవని వాదింపవచ్చునా?

---

1 దీని సరియగు పాఠమిది:

క. వెలయంగఁ దెనుఁగుబాసను దలకొల్పెద వీసములు మొదలుగా దశతో
జల గీతులును నక్కరములు ద్విపదలు రేచఁ డిట్టిదని తొడరించున్.
కవిజనాశ్రయము. జాత్యధికారము. సాహిత్యపరిషత్ప్రతి 1:61.

చాళుక్యవంశ రాజులలో నొక శాఖవారు పిఠాపుర ప్రాంతమున రాజ్యము చేసినట్లును, వారిలో మల్లప యను పేరు గలవా రిరువురు కాలము ముందు వెనుక నుండి రనియు, రెండవమల్లప 1202-వ క్రీస్తు వాబ్దము జూనునెల 16 వ తేది పట్టాభిషిక్తుఁ డయ్యెననియుఁ బిఠాపురము కుంతిమాధవస్వామియాలయములో నున్న యొకశాసనములో నున్నది. (1) ఈమల్లపయే ప్రస్తుతశాసనములోఁ జెప్పఁబడిన మల్లపరాజును యుద్ధమల్లుఁడు నయియు నుండవచ్చు నని కొందఱకుఁ దోఁపవచ్చును. కాని, ఈ పిఠాపురపుశాసనలిపికిని, బెజవాడశాసనలిపికిని భేద మధికముగా నున్నది. కావున, రెండు నేకకాలమునందుఁ బుట్టియుండుట పొసఁగదు. కాఁబట్టి, యేవిధమునఁ జూచినను బెజవాడశాసనము నన్నయభట్టారకుని కాలముకంటెఁ బూర్వమే పుట్టియుండు ననువాదమే సిద్ధాంతముగాఁ గనఁబడుచున్నది. దీనిని బూర్వపక్షముచేయఁజాలు నాధారము లింక ముందు లభించిన లభింపఁగాక!

పద్యములలోని యతిస్థానముకూడ శాసనము ప్రాచీన మని తెలుపుచున్నది. యతి మైదవగణము మొదట నున్నది. నన్నయభట్టు భారతములోఁ గూడ నిట్లేయున్నది. తిక్కనసోమయాజి కవిత్వములో మధ్యాక్కరలు నాకుఁ గనబడలేదు. ఎఱ్ఱాప్రెగ్గడ రచియించిన యారణ్యపర్వశేషమునం దున్నవి. వానిలో యతి నాల్గవగణము మొదట నున్నది. ఆధునిక లాక్షణికులమతముకూడ నిదియె. ఈమూడు నన్నయభట్టుకాలమునకుఁ బిదపను, శంభుదాసునికాలమునకుఁ బూర్వమునను బుట్టియుండవలయును. ఈ విషయముగూడ శాసనము ప్రాచీనమయిన దని సూచించుచున్నది.

## కార్తికేయాలయము

శాసనమునకు సంబంధించిన కార్తికేయాలయ మిప్పుడు బెజవాడలోఁ గనఁబడదు. ఆనకట్టకుఁ బైని నదీతీరమున నొక ప్రాచీనదేవాలయ మున్నది. అదియే పూర్వము కుమారస్వామిగుడిగా నుండె నని కొంద ఱందురు. అం దిప్పు డాగ్రహము లేదు. శాసనస్తంభ మేమో మల్లేశ్వరస్వామి యాలయములో నున్నది. అదియే ప్రథమమునఁ

---

(1) చూ. Epigraphia Indica. Vol. IV, pp 326.

కుమారస్వామి గుడిగ నుండెననియు, నిటీవల శివలింగ మందుఁ బ్రతిష్ఠింప బడెననియు, యుద్ధమల్లునిచే బ్రతిష్ఠింపఁబడుటచే మల్లేశ్వరస్వామి యను పేరు వచ్చిన దనియుఁ గొంద ఱందురు. మల్లేశ్వరప్రతిష్ఠ యుద్ధమల్లునిచే జేయఁబడియుండిన నుండవచ్చును, గాని, కుమారస్వామియాలయమె మల్లేశ్వరాలయముగ మారినదనుటకుఁ దగినసాధనములు లేవు.

పూర్వ మర్జునుఁ డిచ్చటి శివునితో మల్లయుద్ధముచేసి యాదేవుని వలనఁ బాశుపతాస్త్రము వడసెననియు, నా యుద్ధసమయమందు శివుని విగ్రహాకారముగఁ బూజించెననియు, మల్లయుద్ధకాలమునఁ బ్రతిష్ఠింపఁ బడినది. కాన యుద్ధమల్లుఁ డను పేరు దేవునకు వచ్చె ననియు మల్లేశ్వరాలయములో నున్న యొకశాసనములోఁ జెప్పఁబడియున్నది. కాని, ఈ వ్యుత్పత్తి యంత విశ్వసనీయముగాదు. బెజవాడకుఁ జేరి యింద్రకీలపర్వత మను నొక కొండ గలదు. దానిమీఁద శాసనస్తంభ మొకటి యున్నది. అర్జునునకును శివునకును జరిగిన మల్లయుద్ధ మిందు సంస్కృతభాషలో వర్ణింపఁబడినది. ఆ యుద్ధక్రమమును దెలుపు విగ్రహములు కూడఁ జెక్కఁబడియున్నవి. ఈశాసనపు లిపియు యుద్ధమల్లుని శాసనపు లిపియు నొక్కవిధముగ నున్నది. అర్జునుఁడు పాశుపతాస్త్రము సంపాదించినచోటు బెజవాడయే యను ప్రతీతి ఈనాఁటికొక వేయి సంవత్సరములకు మునుపుగూడ నుండె నని ఈ శాసనమువలనఁ దెలియవచ్చుచున్నది.

చేఁబ్రోలునం దున్న కుమారస్వామియే బెజవాడలో వెలసె నని శాసనమునం దున్నది. ఈచేఁబ్రోలు గుంటూరునకుఁ దొమ్మిది మైళ్ల దూరమున బాపట్లతాలూకాలో నున్నది. అచ్చట నుండు శాసనములంబట్టి పూర్వ మాగ్రామమునందు సుప్రసిద్ధమైన షణ్ముఖాలయ ముండిన ట్లగపడుచున్నది. ఈ యాలయమునుబట్టియే గ్రామమునకు షణ్ముఖపుర మను నామాంతరము గూడఁ గలిగెను. ఇప్పు డా గుడి లేదు, కాని, కాకతీయగణపతిదేవరాజ రాజ్యకాలమునందు, అనఁగా 1135-వ శకసంవత్సరమందు గుడియున్న ట్లొకశాసనమువలనఁ దెలియుచున్నది. అంతకుఁబూర్వమె చాళుక్యరాజైన యుద్ధమల్లుఁ డాగ్రహారముగ దీని

కొనిపోయి బెజవాడలోఁ బ్రతిష్ఠించినచోఁ దదనంతర కాలమందుఁ క్షేత్రాలలో నిట్లుండు నని కొంత తోఁచకమానదు. దీనికి రెండువిధము లగు సమాధానము చెప్పవచ్చును. క్షేత్రాలలోని విగ్రహమునె యుద్ధమల్లుఁడు బెజవాడలోఁ బ్రతిష్ఠించె ననియుఁ, క్షేత్రాలనివాసులు దానిని మఱికొంత కాలమునకుఁ దిరిగి తమగ్రామమునకుఁ గొనిపోయి రనియుఁ జెప్పవచ్చును. లేదా, యుద్ధమల్లుఁడు ప్రతిష్ఠించినది నూతన విగ్రహ మనియు, దానియందు జనులకు భక్తి హెచ్చుటకై సుప్రసిద్ధ మైన చేబ్రోలు దేవుని సత్యమే యీ నూతనవిగ్రహమందుఁ బ్రవేశించె నని చెప్పుటయే శాసనోద్దేశ మనియుఁ జెప్పవచ్చును. ఇదియే సత్యమని తోఁచుచున్నది. ఏదైన నొకయూరి విగ్రహమునందు జనులకు భక్తి విశ్వాసములు గాఢమైనచో నావిగ్రహమును బోలినవిగ్రహము లా పేరుననే యితరగ్రామములయందుఁ బ్రతిష్ఠించుట యిప్పటికిని వాడుక కలదు. తిరుపతి వేంకటేశ్వరస్వామినిబట్టి యనేకులు వేంకటేశ్వరులు దేశమందు వెలసినారు. అన్నవరపు (తుని సమీపమునందున్నది) సత్యనారాయణస్వామికిఁ బ్రతిగా ననేకసత్యనారాయణులు గోదావరిమండలమునందు వెలయుచున్నారు. కాశీవిశ్వనాథునిఁబోలిన విశ్వనాథు లనేకులు భరతఖండమందుఁ గలరు.

## వ్యాకరణవిషయము

శాసనపులిపికి నాఁటి కాంధ్రలిపికిని భేద మధికముగా నున్నది. వర్ణక్రమములోఁ గూడ నప్పటికి నిప్పటికిని వ్యత్యాస మున్నది. కాని, భాషాలక్షణమందు, అనఁగా వ్యాకరణవిషయములో భేద మంతగా లేదు. యతిస్థాన విషయములోఁ దప్ప ఛందస్సునందుఁ గూడ నభేదమే. దీనినిబట్టి యాంధ్రభాషాలక్షణము, ఛందస్సు నప్పటికే చాలవఱకు స్థిరపడినట్లు కనఁబడుచున్నది. ఇవి యెప్పటికప్పుడు పుట్టి వెంటనే గాఢమగునవి కావు. కాలక్రమమున మాటిమాటికి చిట్టచివరకు సత్కవులచేఁ మహాగ్రంథములందుఁ బ్రయోగింపఁబడినప్పుడు స్థిరపడును. ఇది భాషాస్వభావము. మనకుఁ దెలిసినంతవఱకు నన్నయభట్టారకుఁడే యిట్టి ప్రథమాంధ్రసత్కవి. అంతకుఁబూర్వము పుట్టినగ్రంథ మేదియు నింతవఱకుఁ దొరకలేదు, గాని, కవిత్వము మాత్రము లేక యుండదని

ప్రాకృతశాసనమే తెల్పుచున్నది. ఆంధ్రదేశము పరిపాలించిన సుప్రసిద్ధ రాజులలో నాంధ్రవంశ్యులే ప్రథములు. వీరు క్రీస్తుపుట్టుక కించు మించుగా రెండువందల సంవత్సరములకుఁ బూర్వము, అనఁగా నిప్పటికి రెండువేలయేండ్లకుముం దారంభించి రమారమి నాల్గువందలయేం డ్లీ తెలుఁగుదేశమేగాక మగధ, కర్ణాట, మహారాష్ట్రదేశములుకూడ నేక చ్ఛత్రముగా నేలిరి. వీరిది బౌద్ధమతము. బౌద్ధులకుఁ బ్రాకృతభాష ముఖ్యము. ఆంధ్రవంశ్యరాజులశాసనము లెప్పటను బ్రాకృతమునందే యున్నవి. ఆంధ్రులపిదపఁ బల్లవు లీదేశమును బాలించిరి. పల్లవులు బౌద్ధులు కాకపోయినను బ్రాకృత మపుడు రాజభాషగా నేర్పడి యుండుటంబట్టి కాఁబోలు వారిశాసనము లనేకము లాభాషలోనే యున్నవి. ఇటీవలి శాసనములు కొన్ని సంస్కృతభాషలోనున్నవి. ఆ సంస్కృతమైనను దుష్టముగాను, బ్రాకృతపద భూయిష్ఠముగాను నుండును. ఆంధ్రులకాలమందుఁ గాని పల్లవులకాలమందుఁగాని తెలుఁగు భాషలో రచింపఁబడిన శాసనము లింతవఱకు బైటఁబడలేదు, కాఁబట్టి యాకాలమం దాంధ్రభాష యేరూపముగానుండెనో తెలిసికొనుట కాధారములు లేవు. పల్లవులయనంతరము చాళుక్యులు రాజ్యమునకు వచ్చిరి. వీరి యేలుబడి 6-వ శతాబ్దమం దారంభమై రమారమి యాఱు వందల సంవత్సరములు గడచినది. చాళుక్యులు వైదికమార్గానువర్తులు. వీరి శాసనము లనేకములు సంస్కృతభాషలో నున్నవి. ఇటీవలఁ బుట్టి నవి కొన్ని తెలుఁగులోనున్నవి. రాజరాజకాలమునకుఁ బూర్వము పుట్టిన శాసనములలోఁ దెలుఁగులో నున్నది యీ యుద్ధమల్లుని శాసనము తప్ప మఱియొకటి యింతవఱకుఁ గనఁబడలేదు, కాని, సంస్కృతశాస నములు కొన్నిటిలో గ్రామసీమాదులు వివరించునప్పుడు తెలుఁగు మాటలు ప్రయోగింపఁబడినవి. రాజరాజ కాలమునుండియుఁ దెలుఁగు శాసనము లనేకములు పుట్టినవి. దీనినంతను బట్టిచూడ నాంధ్రరాజుల కాలమందును, పల్లవులకాలమందును బ్రాకృతమే రాజాశ్రయము గలిగి యుండినట్లు తెలియుచున్నది. తెలుఁగులో నున్న తద్భవశబ్దము లనేకములు ప్రాకృతద్వారమున వచ్చినవి. అవి యీ కాలమునందే వచ్చియుండును.

చాళుక్యరాజులకాలములో సంస్కృతముతోఁబాటు దేశభాషలకుఁ గూడ గౌరవము హెచ్చినది.

1. క. మును మార్గకవిత లోకం, బున వెలయఁగ దేశికవితఁ బుట్టించి తెనుం
గున నిలిపి రంధ్రవిషయమునఁ' జనచత్య్రాశ్రయుని కొల్చి చాళుక్యనృపుల్

అని నన్నెచోడుఁడు చెప్పినది సత్యమే. చాళుక్యరాజ్యముతోడ నాంధ్రభాషయు దినదిన ప్రవర్ధమానమై రాజరాజనాఁటికున్నతి స్థితికి వచ్చినది. కవికులతిలకుం డగునన్నయభట్టారకుఁడు భారతరచనయందుఁ బ్రయోగించుటచే నీభాష పావనమై భావికవులకుఁ బరమ ప్రమాణమైనది. ఆ మహాకవిని "వాగనుశాసనుఁ" డనుట కిది యొక్కటి చాలును.

—ఆంధ్రసాహిత్యపరిషత్పత్రిక. 1917. సంపుటి 6. 50-68 పుటలు.

---

1. దీని సరియగు పాఠమిది:

క. మునుమార్గకవితలోకం
బున వెలయఁగ దేశికవితఁ బుట్టించి తెనుం
గు నిలిపి రంధ్రవిషయం
బున చాళుక్యరాజు మొదలుగఁ బల్వుర్.

ఈశాసనముపై పరిశోధకుల వ్యాఖ్యలు:—

మధ్యగలభాగమును శ్రీ సి. ఆర్. కృష్ణమాచార్యులవారిట్లు నవరణగావించినారు.

శాసనపాఠము - పూర్వలిపిరీతి.

దీనిం శేబ్రోలుయేలెడు [వారతిరం] చేలు [వా] రొండుసోంటి గొరగ (లు) ను బెట్టువెరుగాను ఇ [ను] [I.] y ఈస్థితి నేకొణికాచు వార దీనిం దారునిల్పినవారు [స్థి] తిదప్పి యడిపుటపాపంబుగాన [I]

శాసనపాఠము - నవీనలిపిరీతి.

దీనిని చేబ్రోలు యేలెడువారె తిరంబేలువారు ఒండుసోటి గొరగలును బెట్టు వేఱుగాను ఇను స్థితిదప్పియడిపుట పాపంబు గాన, యీస్థితి నేకొని కాచువారె దీనిని దారు (-తారు, వారు) నిల్పినవారు.

The above may be translated thus:—

"Those same (people) that rule over Chebrolu shall permanently manage this (Charity). And the mendicant of another place shall know (i.e. not disregard) authority (Bettuvu or Bettu since (it) is a sin to destroy (a charity) violating (its original) institution (stiti those who, recognising this provision, protect this Charity will be (as good as) those that founded it. (nilpinavaru.)

Here the expression (vereru) hasbeen misread as (Veraru) though the C sign of re the first letter in 140 is clearly visible below. (nda) the first letter in 1'39. So the reading veraru (per-aru) and the translation of it into big charity suggested by Mr. Lakshmana Rao are out of question. On the other hand, the expression has to be taken as Mallaparaju ber-eru (Mallaparaju veru-Mallaparaju peru-eru (eru means completely—kittel). The verse must be understood to state that the highly glorious Yuddha. malla with pleasure (originally) caused the (temple) to be built with elegance completely (eru) in the name of his grandfather Mallaparju, as an ornament and protection to the whole of Bezwada, 'and in course of time suitably

raised (to it) a front tower mogamadu, as though (he) placed a pinnacle on the same. (temple)" 1

దీనితరువాతి పజ్తులు పద్యపాదము కాదని శ్రీకృష్ణమాచార్యుల వారి అభిప్రాయము:—

"Here I think Mr. Ramayya Panthulu is correct in his surmise that verse 5 and the passage coming after it form a separate inscription. But I do not believe with him that what follows this verse is the fragment of a sixth verse. It is extremely improbable that a verse shouldhavebeen left unfinished as soon as it had been begun. On the contrary it is a prose passage conveying a message of the donor to later kings. It says : (This) pillar (kuna) (is meant) for kings that recognise (odambadi) and maintain this (ta na via Yuddhamalla's charity.)"

శ్రీలక్ష్మణరావుగారి పాఠము.

29\. ............... (4) దీనిం తేంబ్రో
30\. లు తోలెదు [వారతిరం] చేలు
31\. [వా] రొండుసోటి గొరగ
32\. [లు] ను (బె)ట్టు వేలుగాను జ
33\. (ని) యాస్థితి నేకొని కాచు
34\. [వా] ర దీనిందారు నిల్పినవారు
35\. [సి] రి దప్పి యుడవుట వా
36\. [పం] బు గాన

In this passage, the word *tiram* must be read as Tiram and means thesea coast; *bettu* means glory,fame and *veru* i.e. *per* which means a name; bettu *veruganu* therefore means with name and fame with glory. Stiti is Sanskri sttiti which means a residence;a decree, an ordinance (Apte)

E.P. Vol. XV No 26. A note. Bezwada Pillar Inscription of Yuddamalla. Sri C.R. Krishnamachari, BA; Madras. (Page 364-365)

If the first meaning is to be taken, *yi stiti sekom* would mean the taking over the charge of this residence, rest house; if the second meaning is to be taken this clause would mean followning this ordinance (of the king) is the order contained in this inscription. I prefer the second interpretation. The passage on the whole may be translated as follows:—Let the rulers of Chebrolu the rulers of the sea coast, and the Saivamendicant of other places maintain (this institution) with glory following this ordinance. (It they do so) they are the real founders (of it and not those who actually founded it). As it is an act of sin to destory (thisinstitution) transgressing the duties of a ruler (*nitidappi.*) The passage is incomplete; it seems to contain a request to the contemporary and future rulers to protect the charity."

BIBLIOGRAPHY

1.Epigraphical Collection No. 328 of 1892-93
2. Epigraphical Report 1910. Page 82.

3. యుద్ధమల్లుని బెజవాడ శిలాశాసనము.
ఆంధ్రసాహిత్యపరిషత్పత్రిక. సం. 6. పుట 49-68.

4. యుద్ధమల్లుని బెజవాడ శిలాశాసనము.
ఇది ప్రత్యేకపుస్తకరూపమున వెలువడినది. (1917.)
(కీ. శే॥ శ్రీ జయంతి రామయ్యపంతులుగారిచే సంపాదితము.)

5. The Bezwada Piller Inscription of Yuddhamalla Edited by J. Ramayya. B.A.B.L. Epigraphica Indica. Vol. 15. No. 9. Pages 150-159

6. A note on the above by
Sri C. R. Krishnamacharyulu do. Page 364-366

7. A note on the above by
Sri K. V. Lakshmana Rao do Page 366-367

8. యుద్ధమల్లుని బెజవాడశిలాశాసనము - ఆంధ్రసాహిత్యపరిషత్పత్రిక. అఱవమునందలి ழ ధ్వని తెలుగుననుండుట సం. 8.సంచిక 4.
కీ. శే॥ శ్రీ కొమఱ్ఱాజు లక్ష్మణరావుగారు. 256-268 పుటలు.

# శ్రీపతిపండితుఁడు

## యుద్ధమల్లుని బెజవాడ శిలాశాసనము

మధ్యాక్కరలతో నున్న పై శిలా శాసనమునకు రచయిత యెవ్వరో నేఁటికిని యెఱుఁగఁబడలేదు. ఈశాసనమును రచియించినకవి తెలుఁగుదేశమున వీరశైవపండితత్రయములోఁ దొలివాఁడగు శ్రీపతి పండితుఁడని1 యిప్పటికి రమారమి యర్ధశతాబ్దముక్రింద, "కవికావ్య ప్రశంసాచంద్రిక" లో కీర్తిశేషులు ఆంధ్రగ్రంథాలయోద్యమపితామహులు నిడుదవోలు సుందరముపండితులవారిట్లు వ్రాసియున్నారు. శివకవులలో2.

"క. అతులిత శివభక్తునితోఁ
బ్రతి సేయఁగరారు కోటిబ్రాహ్మణులని శ్రీ
పతి పండితయ్య నిప్పుల
కుతుకమతిన్మూటఁగట్టె కొంగునను శివా!

క. అల యుద్ధమల్లుఁ బనుపునఁ
దెలుఁగున మధ్యాక్కరలను దెలిపెను దొలి దా
నిల శ్రీపతి పండితకవి
లలితగతి న్విజయనగర రామయలింగా!

క. అక్కరలఁ జెప్పఁ దాఁదెలుఁ
గక్కరముల యుద్ధమల్లుఁ డవిఁ జెక్కించెన్
నిక్క మతఁ డొక్క శివకవి
రక్కొన నుతియింతు విజయరామయలింగా!"

1. "పండితత్రయము" అను నా వ్యాసమున నిప్పటికి 21 యేండ్ల నాఁడు శ్రీపతి పండితునిఁగూర్చి వ్రాసినపుడు దీనిని విద్వల్లోకమునకుఁ దెలిపితిని. (చూ. భారతి. సం. 3. సంచిక. 3. (క్రోధన - ఫాల్గున) (మార్చి 1926). 28 - 33 పుటలు.

2. ఆంధ్రపత్రిక సంవత్సరాదిసంచిక. శివకవులు. పండిత నిడుదవోలు సుందరము పంతులుగారు.

ఈ శ్రీపతిపండితునిఁగూర్చి తెలిపియున్నారు. శాసనమునందు తెలుపును శ్రీపతిపండితుఁడే దీనిరచయిత యని యీ క్రిందియాధారములచే నూహింపఁదగును.

1. ఈశాసనము బెజవాడయందు నెలకొల్పఁబడుట, శ్రీపతిపండితుఁడు బెజవాడ వాస్తవ్యుఁడగుట.

2. ఇది మల్లేశ్వరస్వామియాలయమున నెలకొల్పఁబడుట-శ్రీపతిపండితుఁడు శైవమతప్రాశస్త్యమునిరూపించుటకు కొంగున నిప్పులు మూటగట్టి, శివభక్తిమహిమను ప్రదర్శించుట మల్లేశ్వరస్వామియాలయమున జరుగుట.

3. ఈశాసనమున గొరగలనుగూర్చిన ప్రశంసయుండుటచే వీరశైవ మతమునకు సంబంధించినదియగుట - శ్రీపతిపండితుఁడు తెలుఁగుదేశపు వీరశైవపండితత్రయములో మొదటివాఁడుగనుండుట.

4. ఇందులోనున్న మధ్యాక్కరలు మాత్రాచ్ఛందస్సునుండి యేర్పడిన దేశివృత్తములగుట. ఈరచన తెలుఁగుకవితాపరిణామప్రారంభదశను సూచించుట. శివకవులు దేశియచ్ఛందస్సులో మతవ్యాపనకు కవితారచన నుపయోగించుట.

5. శ్రీపతిపండితుఁడు కవిగామన కెఱుకపడుట.

పైనుదాహరించినవాని వివరణమువలన శ్రీపతిపండితుని కర్తృత్వము నిరూపించుటకు దేశకాలపాత్రము లనుకూలించుననియే చెప్పనగును.

### శ్రీపతిపండితుని నివాసస్థానము.

ఈతఁడు విజయవాటిక (బెజవాడ)వాస్తవ్యుఁడని, పండితత్రయమునఁ ద్వితీయుఁడును క్రీ. శ. 1150 ప్రాంతమువాఁడును నగు మల్లికార్జునపండితుఁడు తనశివతత్త్వసారములోఁ జెప్పియున్నాఁడు.

క. ఒక్కఁడ దైవము శివుఁ డని
నిక్కము సేయుటకు ముడిచె నిప్పులు చీరన్
ప్రుక్కక శ్రీపతిపండితుఁ
డక్కజముగ విజయవాడ నలజమ్ము శివా!

శైవాచార్యుఁడగు పాల్కురికి సోమనాథుఁడు బసవపురాణ
ములో నిట్లు చెప్పియున్నాఁడు.

ద్వి. భక్తుండు శ్రీపతిపండితుఁ డను
భక్తున కిలఁగోటి బ్రాహ్మణులైన
వెనయన్న నాలుకనేఁ గోసి వైతు
ననుచు ననంతపాలుని సభాస్థలిని
నెక్కొనఁగాఁ జండ్ర నిప్పులుగాఁడె
చక్కన పొత్తివచ్చడమున ముడిచె. 7 అ. 210 పుట.

పైనిపేర్కొనబడిన అనంతపాలుఁడు, కొండపల్లి, బెజవాడ ప్రాంతములను పశ్చిమచాళుక్యులదండనాయకుఁడై, క్రీ. శ. 1104 ప్రాంతముల నేలినవాఁడు. కావున నిదియును శ్రీపతిపండితుని బెజవాడ వాస్తవ్యతను స్థిరపఱచుచున్నది.

శ్రీపతిపండితునివంశమువాఁడైన కాశీనాథుని వీరారాధ్యుఁడు [1]తనధర్మగుప్తాభ్యుదయమున నీకథను వివరించుచు

క. ధీరుఁడు శ్రీపతి పండితుఁ
డారయఁ బ్రాచీనదేశికాహ్వాయుఁడు మహో
దారశివాద్వయ మార్గ
స్ఫారధురంధరుఁడు లోకపావనుఁ డన్నన్.

క. ఆగురుఁడు విజయవాటిని
భోగోజ్జ్వలమందిరమున...

బెజవాడ మల్లేశ్వరస్వామిదేవాలయములో చాళుక్యవంశకాది మహామండలేశ్వర పల్లకేతుని శాసనములో

ఆరాధ్యమల్లయుద్దేవ ఫల్గునేన కృతాభిధః
మల్లేశ్వర ఇతిఖ్యాతః సన్నిధత్తే మహేశ్వరః
శ్రీమద్విజయ వాటాఖ్యపురే కృష్ణావిభూషణే
... ... ... ... ...

1. ధర్మగుప్తాభ్యుదయము అముద్రితము. ఈకథాభాగము బసవపురాణము.(ఆంధ్ర గ్రంథమాల)లో పీఠిక 64 పుటలో గలదు. శ్రీపతి పండితునివంశమువారు తరువాత కాశీనాథునివారైనారు. వీరారాధ్యుఁడీగ్రంథమేగాక భద్రాయుశ్చరిత్రమను మఱియొక పద్యకావ్యముఁగూడ రచియించియున్నాఁడు. అందులో ప్రథమాశ్వాసములో కొంత భాగము 1897 లో మల్లంపల్లి వీరభద్రశాస్త్రిగారిచే బందరులో వీరశైవప్రచారక కాలంలో వెలువడు "రత్నాకరము" అను పత్రికలోఁ బ్రకటితమైనది.

తతః శ్రీపండితారాధ్యనామ్నా భక్తోత్తమేన చ
శివభక్తి ప్రవణానాం దేవర్షిభ్యోఽధికద్యుతిః;
చీనాంబరేఽగ్నిం సంస్థాప్య శమీశోమలశాఖయా
బద్ధే మల్లేశ్వర ప్రీతః ప్రత్యక్షస్సమజాయత.

(పండితారాధ్యచరిత్ర. (ఆంధ్రగ్రంథమాల) ఉపోద్ఘాతము పుట 27.) పల్లకేతుని శాసనము M. E. R. 1910. No 536 of 1909. See also paras 889 of Part II of the report.

పై వానివలన శ్రీపతి పండితనివాసస్థానము బెజవాడ యని నిశ్చితముగదా!

2. శ్రీపతి పండితుని శివభక్తిమాహాత్మ్య ప్రదర్శనము.

ఈతఁడు విజయవాడలో శివభక్తిని నిరూపించుటకు కొంగున నిప్పులు మూటగట్టెనని మల్లికార్జున పండితుఁడు శివతత్త్వసారములో నిట్లు చెప్పియున్నాఁడు.

క. ఒక్కఁడె దైవము శివుఁడని
నిక్కము సేయుటకు ముడిచె నిప్పులు చీరన్
ప్రక్కక శ్రీపతి పండితుఁ
డక్కజముగ విజయవాడ నలఘమ్మశివా! 406 పద్యము.

పాల్కురికి సోమనాథుఁడీ విషయము బసవపురాణమున తెలిపి నది ముందుదాహరించియే యున్నాను. పండితారాధ్య చరిత్రలో పురాతన ప్రకరణమున పర్వత ప్రకరణమున శ్రీపతి పండితుని ప్రశంసగలదు.

కుమారపాల ఘూర్జరుని కథలో

ద్వి. పెండిరు శ్రీపతి పండితుల్ భువిన
ఖండితైశ్వర్య విశిస్వరలీల
నర్తింపుచును పరవాదులకెల్లఁ
గర్తలు భర్తలుగాఁ బ్రతిష్ఠించి
తోడఁగి పైపొత్తి పచ్చడమునవిప్పు
లడరంగముడిచిన నద్దియేమిచేసె. పుట 408. 1 భాగము.

గణసహస్రనామములో 'శ్రీపతి పండితుల్' సింధుభల్లవాఁడు అనియు 'ఆంధ్రదేశ వరుసలో' పండితారాధ్యు శ్రీపతి పండితయ్య యనియు నీతని ప్రశంసించియున్నాఁడు.

కాశీనాథుని వీరారాధ్యుడు రచించిన భద్రాయుశ్చరిత్రమున నిట్లు గలదు.

వ. అప్పండితేంద్రుండు జయవాటికా మల్లికార్జును నాగ్నేయ భాగంబున నున్న శమీశాఖ సమీపంబునకు నరిగి యద్దేవు నభివందనంబును బ్రమథగణస్తోత్రంబును గావించి వీతిహోత్రు నాకర్షింపుచుఁ దనమీఁది పట్టువచ్చడంబునంగట్టి యిట్లనియె."

(బసవపురాణ పీఠిక. 65 పుట.)

* శివభక్తవిజయమున నిట్లుగలదు.

క. అతులిత శివభక్తునితోఁ
బ్రతిసేయఁగరాదు కోటి బ్రాహ్మణులని శ్రీ
పతి పండితయ్య నిప్పుల
కుతుకమతి న్మూటఁగట్టె కొంగునను శివా.

శ్రీపతిపండితుఁడు శివభక్తిమహాత్మ్యమును నిరూపించిన పై కథ తెలుఁగువారినుండి వీరశైవము విశేషముగ వ్యాపించిన కన్నడదేశమునఁ బ్రసిద్ధమైనది.

"ప్రసాదః పావన యితి ప్రతిజ్ఞాయాగ్నిమాంశుకే
బధ్వాబబంధియశ్శమ్యాం జీయాచ్ఛ్రీపతి పండితః
అని శంకరారాధ్యులు తన బసవేశవిజయమునఁ జెప్పియున్నాఁడు.
గుబ్బిమల్లనార్యుఁడు తనభావచింతారత్నమున (క్రీ. శ. 1518.)

హరి యన భవంగె వందనెగెయిసి శిఖ యనం
బరదల్లి కట్టి మూర్ధాత్తిగల పడదుని
ష్ఠురవక్రమందతీవుదదుర్గుణగళవైష్ణవవిప్రజైనరెంబ
వీరవాత పిత్తదుశ్శ్లేష్మమంకిడిసిశం
కరలెంకమంచన్న శ్రీపతీశ్వరదేవ
నురుమల్లికార్జునం పండి తత్రయవాదరెమ్మ భవరోగగలిగె.

ఈ పండితత్రయప్రశంసను పాల్కురికి సోమనాథుఁడేఁ (క్రీ. శ. 1230) పండితారాధ్యచరిత్ర కృత్యవతరణికలో నిట్లు చేసియున్నాఁడు.

---

* ఇది హాతంత్రిగారకు కీ. శే. సుందరము పంతులవారిచే రచితమైనది. శివభక్తుల చరిత్రములను దెలుపు కందపద్యములకృతి. అముద్రితము.

ద్వి. కమలాబ్ధి మర్త్యత్రికర్త నాబ్రహ్మ
పతి బ్రహ్మమను బ్రహ్మవాదులఁ ద్రుంచి
హరుభక్తియుత్పత్తి కధిపతినాఁగ
బరగఁ దాఁ దొల్లి శ్రీపతిపండితయ్య
సితికర్త హరి నుమాపతికిఁ ద్రొక్కించి
క్షితి విష్ణువాదుల గీఁటడగించి
చెనసి భక్తి క్రియాస్థితికర్త యనఁగ
జనియెను తెంకమంచనపండితయ్య
గాఢమై సంహారకర్తయ యనుచు
సాధారణముగ నీశ్వరు భక్తిఁ బల్కు
దూరాన్యసమయసంహారుఁడై చవిమె
శూరుండు మల్లికార్జునపండితయ్య
ఖ్యాపితభక్తికిఁ గారణపురుషుఁ
డై పండితత్రయం బన భువి జనిరి.

కావున మల్లనార్యుని ప్రశంస పాల్కురికి సోమనాథుని ప్రసాదమే యని చెప్పనగును.

## శ్రీపతి పండితుని కాలము.

క్రీ. శ॥ 1100-1170 మధ్యకాలమున విలసిల్లిన మల్లికార్జున పండితుఁడు శివతత్త్వసారమున నీతనిఁ బేర్కొనుటచేఁ శ్రీపతి పండితుఁడు. క్రీ. శ.॥ 1100 లకుఁ బూర్వుఁడగుట నిర్వివాదముగా నేర్పడుచున్నది. పండితుని వెనుక పాల్కురికి సోమనాథుఁడును పండితత్రయములో నీతని తొలివానిగఁ బ్రశంసించినాఁడు. ముందు నే నుదాహరించిన బెజవాడమల్లేశ్వరాలయమునందలి వల్లికేతని శాసనమున కాలము తెలుపఁబడియుండలేదుగాని యది 11వ శతాబ్దినాఁటిదని శాసనపరిశోధకులు దెలుపుచున్నారు. కాఁబట్టి యీతఁ డంతకుముందువాఁ డగుట నిశ్చయమే.

వాస్తవికస్థితి యిట్లుండ, ఆంగ్లేయభాషలో శ్రీపతిపండితవిరచితమగు శ్రీకరభాష్యమునుఁ బ్రకటించి, దానిని 876 పుటల బృహత్పీఠికతో నలంకరించిన శ్రీ సి. హయవదనరావుగారు పై తెలుఁగుగ్రంథ

ములలోని విషయములేవియు గ్రహింపక, శ్రీపతి పండితుఁడు క్రీ. శ॥ 1400 ప్రాంతమువాఁడని వ్రాసిరి. వారు శ్రీపతినిఁగూర్చి చర్చించి, చర్చించి తుదకు సారాంశము నిట్లు దెలిపిరి:

1. That Sripati Panditha was a person of great fame as a Virasaiva teacher and was not improbably the guru of the ruling King of Vengi at that time.

2. That he lived about 1400. A. D.
Introduction to Srikara Bhashya, Vol I. Page 28. about Sripati Page 7-24.

గ్రంథ ప్రకటనకర్తలు శ్రీహయవదనరావుగారు! తెలుఁగుభాషలో శ్రీపతిపండితునిఁగూర్చిన గ్రంథములు పరిశీలించియు, ప్రమాణముగ గ్రహింపఁదగినవానిని విడిచి పరిశీలించినవానిలోని విషయములను సమన్వయింపకయే ఇట్లు వ్రాయుట విచారకరము.

శ్రీకరభాష్యమున మతత్రయాచార్యులలో మూఁడవవారైన శ్రీమధ్వాచార్యులవారు ప్రతిపాదించిన ద్వైతమతము ఖండింపఁబడుట చేతను, మధ్వాచార్యులవారు క్రీ. శ॥ 13-వ శతాబ్దమువారు కావునను, శ్రీపతి పండితుఁడు మధ్వాచార్యులవారికి తరువాతివాఁడని హయవదనరావుగారియొక్క ముఖ్యమైన యాధారము. కాని ఈ విషయము నాధారముగాఁ గొనుటచే శ్రీహయవదనరావుగారి అజ్ఞతయే మఱింత వెల్లడియగుచున్నది. అజ్ఞతయేగాదు సాహసమనికూడ చెప్పనగును. ఏలవనఁగా శ్రీ హయవదనరావుగారు ప్రకటించినగ్రంథమునకు మాతృకలో నీద్వైతమతప్రసక్తియే కానరాదు. తమవాదమును నిలువఁబెట్టుకొనుటకు వారు తాము ప్రకటించిన గ్రంథములో నీ విషయము చేర్చిరని స్పష్టముగదా! ఈవిషయమును ఖండింపుచు మాధ్వశేయుఁడు డాక్టరు శ్రీ చిలుకూరి నారాయణరావుగారు వ్రాసిన వాక్యముల నిందుదాహరించుచున్నాను.

"ఈ రీతిగా పల్లికేతనకాలము నిర్ణయముకానప్పుడు తత్పూర్వుఁడై యెప్పుడో యుండిన అతనిశాసనములో ఉదాహృతుఁడయిన శ్రీపతి పండితునికాలమునుకూడా నిర్ణయింప వీలులేదుగదా. ఇట్లుండగా ఈమధ్య శ్రీపతిపండితారాధ్యవిరచితమని చెప్పబడే శ్రీకరభాష్యమును బెంగుళూరు వాస్తవ్యులైన శ్రీసి. హయవదనరావుగారు దేవాంగ

220139

సంఘమువారు [illegible] గ్రంథమంత పెద్దదయిన ఒకసంపుటము నింగ్లీషుభాషలో తీవ్రముగ వ్రాసి ప్రచురించినారు. దానిలో శ్రీపతి పండితుడు క్రీ. శ. ౧౪౦౦ సం.ర ప్రాంతమువాడని నిశ్చయించినారు. కాని, తొలుత ఈ నిశ్చయమును ముందుగ మనస్సులో చేసుకొని, తరువాత దానికి ప్రమాణములకోసము వారు తంటాలుపడినట్లు వారి వ్రాతధోరణివలన కనుగొనవచ్చును. ఇది శాస్త్రీయమైనపరిశోధనపద్ధతి కాదు. తమ నిశ్చయమును సమర్థించుకొనడానికి ఏవేవో పోలుపొందులు లేనిశాసనముల నుదాహరించి, వాటికి అర్థములు కుదురనప్పుడు మాటలను తారుమారుచేసి ఏవేవో అవస్థలుపడినారు. వారుచూపిన ముఖ్యమైన ప్రమాణ మొక్కటి కనబడుచున్నది. శ్రీకరభాష్యములో మధ్వాచార్యోపదిష్టమయిన ద్వైతమతఖండనమున్నది! కాబట్టి, శ్రీపతి పండితుడానందతీర్థులవారికి తరువాతివాడు కావలసివుంటాడు. ఆనంద తీర్థులకాలము పదుమూడవశతాబ్దము కాబట్టి శ్రీపతిపండితుడు పద్నాలుగో శతాబ్దాంతమువాడు కావలెనని ఏరివాదము. వాయువదన రావుగా రచ్చువేయించిన శ్రీకరభాష్యములో 'మధ్వద్వైతక్షపణక తార్కికాదమోఘవాదానాం విభుత్వాంగీకారాత్' అని ఒకచోటను, "భాగవతపాంచరాత్రమధ్వాదివైష్ణవానాం జగత్కారణేశ్వరస్య శరీరత్వ పరిగ్రహాత్" అని చోటను రెండువాక్యము లున్నవి. మొదటి వాక్యములో మధ్వద్వైతమంటే ఏమిటో దుర్గ్రాహ్యముగా ఉన్నది. మధ్వోపదిష్టద్వైతము ప్రత్యేకముగా తత్పూర్వద్వైతమునకు భిన్నమైన దున్నదా?

శ్రీపతిపండితుడు ద్వైతమును ఖండించిన పట్టులు:—

1. సదాఘటపటవన్నాత్యంతభేదవాదినః

అధ్యాయము 1. పాదము, 2. సూత్రము 1.

2. ద్వైతభాగవతపాంచరాత్రాదివైష్ణవమత

అధ్యాయము 2. పాదము, 2. సూత్రము 39

3. కించైతత్ మాత్రే ప్రత్యేకదేశ ప్రామాణ్యాద్ద్వైతనిరాసా ద్ద్వైతనిరాసాచ వ్యవహ్రియతే. భాగవతపాంచరాత్రమధ్వాదివైష్ణవానాం జగత్కారణేశ్వరస్య.

అధ్యాయము 2, పాదము 2, సూత్రము. 41.

4. గుణత్వేన సర్వశ్రుతిసమన్వయో నిర్దిష్టః తార్కికమధ్వాది కేవలాభేదవాదినాం శాబ్దాదివత్ సర్వశ్రుతి - సమన్వయాభావాత్ తన్మతం సుతరామసంగతం ఇది సూచితసూత్రార్థః

అధ్యాయము. 2. పాదము 3 సూత్రము. 40.

5. మధ్వాద్వైతకుపఠకతార్కికాదయోజీవానాం విభుత్వాంగీకారాత్ - తన్నిరసనార్థమ్. ఏతదధికరణప్రారంభః.

అధ్యాయము. 2. పాదము 3 సూత్రము. 18.

"ఆ వాక్యములో మధ్వశబ్దము లేకుండానే సరిపోతుందే! రెండో వాక్యములో భాగవతపాంచరాత్రములనే మతవాచకశబ్దములతో మధ్వాచార్యుడనే వ్యక్తిపేరు శ్రీపతిపండితుఁడు చేర్చి ఉండడు. మధ్వ అనేది భాగవతపాంచరాత్రములవలె ఒక మతము కాదు. ఆ వాక్యములలో మధ్వశబ్దమప్రస్తుతము, అసంబద్ధమునని తలంచి శ్రీహయవదనరావుగారు రచ్చువేయడమునకు మూలప్రతి నిచ్చిన దేవిడీ జమీందారుసారికి జాబు వ్రాయగా వారు మూలమును చూచి, అందులో అస్థలములో 'మధ్వ' శబ్దము లేదని వ్రాసినారు. కాబట్టి శ్రీపతిపండితునికాలము క్రీ. శ. 1400 అని నిర్ణయించడానికి సాధకముగా ఉంటుందని కాబోలు పరిష్కర్త ఆపదమును చేర్చి యుంటారని నిశ్చయించుకొన్నాను. శ్రీకరభాష్యములో ద్వైతమతఖండనము లేకపోలేదు. ద్వైతము ఆనందతీర్థోపజ్ఞము కాదు. ఆనందతీర్థుడు ద్వైతమతపునఃప్రతిష్ఠాపకుడు మాత్రము.

... ... ... ...

శ్రీకరభాష్యమును శ్రీపతిపండితుడే రచించి ఉంటాడని నానమ్మకము. అతఁడు రామానుజుడికి పూర్వుడని నేననుకొంటున్నాను. పన్నెండో శతాబ్దమువాడు మాత్రము కాడని నానమ్మకము."

(పండితారాధ్యచరిత్ర ఉపోద్ఘాతము. పుట. 31 ఆంధ్రగ్రంథమాల)

పైనియుదాహరించిన భాగమునుబట్టి శ్రీహయవదనరావుగారొనర్చిన విపరీతకల్పనమును నప్రామాణ్యనిర్ణయమును స్పష్టమగుచున్నవి గదా! కాబట్టి శ్రీపతిపండితుఁడు 14-వ శతాబ్దివాఁడు కాఁడనియు, శ్రీ నారాయణరావుగారివాక్యములనుబట్టి పన్నెండవశతాబ్దికి పూర్వుఁడనియు తెలియుచున్నది.

శ్రీహయవదనరావుగారి రెండవయభిప్రాయము - "ఖండకపాలాఖ్యానము" అను నామాంతరముగల మనువంశపురాణమున పోచిరాజు వీరనకవి శ్రీపతిపండితునిఁగూర్చిన విశేషములు. ఈ విశేషములను సమర్థించుటలోను తమవాదమున కనుకూలముగా వాని నెట్లు సవరించిరో ఇక్కడ వివరించుచున్నాఁడను:

—"We may refer to some Telugu works in wnich Sripati Pandita is mentioned ; the first of these is Manuvamsapuranamu, a work in 5 Asvas M, O. Mss, Library Telugu D. C. I. No. 160 The author of the work Pochiraju Viranamatya " After narrating the introduction and content of the work Mr. C. Hayavadana Rao, writes ; The following three points emerge from the above narration of the poet Viranamatya: 1. that Sripati Psndita was not only the Guru of the Telikas of Bezwada, 2. but also that of the then reigning king whose name he gives as Chalukya Vishnu Vardhana Maharaja Deva-bhallana Vira Perumal Pratapa Chola, 3. that both Sripati Pandita and the king lived in Saka 1109—A. D. 1927, and that the Telikas of Bezwada and round about separated into two sections, etc.

1 పోచిరాజు వీరనామాత్యుఁడు లేక వీరనయనుకవి నేఁటికి 150 యేండ్లక్రిందటివాఁడు. ఈతఁడు బహుగ్రంథరచయిత. ఈతఁడు తెలిక

---

1. వీరేశలింగముపంతులుగారి ఆంధ్రకవులచరిత్ర 3-వ భాగమున 96-97 పుటలలో నితని చరిత్ర కలదు. మఱియు శ్రీ వావిళ్ల వారి కవికవుల చరిత్రము 3-వ భాగమున 288-289 పుటలలో గలదు. ఈతడు తన 14-వ యేట కృష్ణార్జున సంవాదము, 18-వ యేట పంచకావ్యములు (తెలుఁగు), 22-వ యేట విభూతిమాహాత్మ్యము (ద్విపద) 26-వ యేట మార్కండేయచరిత్ర 30-వ యేట మనువంశపురాణము, 36-వ యేట ముక్తదేవచరిత్రము, ఆప్తైని, ఆనందలహరి, సౌందర్యలహరి భర్తృహరి సుభాషితముల నాంధ్రీకరణము, భల్లాణచరిత్ర పద్యకావ్యమును రచించెను. మనువంశపురాణమునకే ఖండకపాలాఖ్యానమని పేరు. ఇది తెలికరాజ మల్లేశ్వరస్వామికంకితము.

తెలికలుఁగవులచరిత్ర యొక్కని యీతని తెనుఁగు మాఘకావ్యము అదయారు దివ్యజ్ఞానసమాజమువారి పుస్తకభాండాగారమునఁగలదు. మాఘకావ్యమునకు భాషాంతరీకరణములు చాలగలవు. ఇదివరకు శ్రీగోపీనాథము వెంకటకవిది అచ్చులోనున్నది. సంస్కృతి (చంపూ) ముద్రింపఁబడినది.

కొలకలూరి పేటవాస్తవ్యుఁడై యా వెనుక కొన్నాళ్లు 'ఉమని' యందుండి, అతరువాత బందరులో కాపురముండి, బందరు బెజవాడ ప్రాంతములఁ బ్రసిద్ధుఁడై యున్నవాఁడు. ఈతఁడు వ్రాసిన మనువంశపురాణమునకు వ్రాఁత ప్రతియే గాక అచ్చు కలదు. కావున నందుండి శ్రీపతిపండితునిఁ గూర్చిన వాక్యముల నిందుదాహరింపలేదు.

ఇఁక పాల్కురికి సోమనాథుఁడు బసవపురాణమున చెప్పిన అనంతపాలుని వృత్తాంతము. శ్రీపతిపండితు డనంతపాలుని సభాస్థలిని కదా తాను కొంగున నిప్పులు మూటఁగట్టి శివభక్తి ప్రదర్శించెనని చెప్పినది. ఆ యనంతపాలుఁడు త్రిభువనమల్లవిక్రమాదిత్యుని దండనాయకుఁడు. ఈతఁడు పశ్చిమచాళుక్యుల దండనాయకుడుగా నుండి, బెజవాడలో కొండపల్లి నాఁడునకు, క్రీ. శ. 1095 - 1118 మధ్య యధికారిగానుండి శాసనములను వేయించెను కాని ఆ శాసనములో నెచ్చటను శ్రీపతిపండితుని ప్రశంస లేదు. ఈవిషయమును విమర్శించుచు శ్రీ డాక్టరు చిలుకూరి నారాయణరావుగా రిట్లు వ్రాసియున్నారు:

"అనంతపాలదండనాయకుఁడు త్రిభువనమల్లుని కొలువులో నున్నవాఁడు. అతఁడు ద్రాక్షారామములోను చేబ్రోలులోను నాదెండ్లలోను శాసనములు వేయించినాఁడు. త్రిపురాంతకములోని ఒకశాసనములో కూడ నీతనిపే రున్నది. అతఁడు క్రీ. శ. ౧౧౨౬ - ౨౭ ప్రాంతమువాఁడు. కాని ఈతని శాసనములో శ్రీపతిపండితునిగూర్చిన ప్రస్తావన లేదు. శ్రీపతిపండితుఁడు తనమహిమ చూపిన దీ అనంతపాలుని ఆస్థానములోనే. అయితే శ్రీపతిపండితుని కాలముకూడ క్రీ. శ. ౧౧౨౬ - ౧౧౨౭ ప్రాంతమని నిర్ణయింపవచ్చును. కాని పాల్కురికి సోమనాథుఁ డనంతపాలునిగురించి తెలిసి వ్రాయలేదని నావిశ్వాసము" (ఉపోద్ఘాతము) 39 పుట.

పై వాక్యము లెంతయు సమంజసము లనుటకు సందేహము లేదు. సోమనాథుఁడు వ్రాసినది చరిత్రమే యైనను నది వింతతీరులు గలది. అతఁడు వ్రాసినవియన్నియు సత్యమైన చరిత్రక్రింద పరిగణింపరాదు. ఉదాహరణముగ బసవపురాణమున, కల్యాణకటకమును పాలించిన బిజ్జలునివంశము వారు కాలచుర్యులు. వారిని సోమనాథుఁడు చాళుక్యులని చెప్పినాఁడు.

ఇది చరిత్రకు విరుద్ధముగదా! కావున శ్రీపతిపండితుఁ డనంతపాలుని కాలమునకు ముందువాఁడనియే చెప్పనగును.

మఱియుఁ బై యుపోద్ఘాతము 28 పుటలోఁ గొంత చర్చింపఁ బడినది. అందు శ్రీపతిపండితుఁడు పండితారాధ్యునకుఁ గొంచెము ముందుగా జీవించియున్నట్లు సూచింపఁబడినది. కావున శ్రీపతిపండితుఁడు పదియవశతాబ్దినాఁటివాఁడని చెప్పఁదగును. యుద్ధమల్లునిశాసనసంబంధమునుబట్టి క్రీ. శ. 980 ప్రాంతమువాఁడని నిశ్చయింపఁదగును.

## శ్రీపతిపండితుఁడు - కవి

ఈతఁడు కవి యని పాల్కురికిసోమనాథుఁడు బసవపురాణములో సంగమేశ్వరుఁడు బసవని మూఁడవ కన్నడుగుకథయం దిట్లు చెప్పి యున్నాఁడు:

ద్వి. మలహరసామవేదులు పురోహితులు
వెలయఁ బౌరాణికుం డిలమా యిభట్టు
కోరి మాపరిహాసకులు గళియంబ
నారు వాగీశనైనారు పాఠకుఁడు
శ్రీపతిపండితుల్ శివుడ! మాకవులు[1]

నాపండితయ్యగా రనుఁగుఁబండితులు
ఆదిమీ నెలవాడు మాదిరాజయ్య
నాదరసజ్ఞుఁడు నలిశంకరయ్య."

పై కథలో శివుని సకలనియోగమువారలు అనగా 72 నియోగములవారలు చెప్పఁబడినారు. (ఈ 72 నియోగములకే బాహత్తరి నియోగమని పేరు). ఇచట శ్రీపతిపండితుఁడు కవిస్థానమునఁ జెప్పఁబడుటయు, పండితుఁడే కాక కవియు నగు మల్లికార్జునపండితుఁడు పండితుఁడుగాఁ జెప్పఁబడుటయు విశేషము. శ్రీపతిపండితుఁడు కవిగా ప్రసిద్ధ

1. శివుఁడు మాకావ్యుఁ డాపండితయ్యగారు-ఇచ్చట కవికి కావ్యశబ్దము వాఁడఁబడినది. 'కావ్యుఁడు' అనునది కవిపరముగా వాడుట గలదు. చిత్రకవి పెద్దన, అప్పకవి లివిని ప్రయోగించినారు. "గాథలు చెప్పుకొనువాఁడె కావ్యుఁడు సుమతీ". అని సుమతి శతకము,

వచయుటచేతను సోమనాథుఁ డిట్లు వ్రాసినాఁడు. శివకవులు మతవ్యాప్తి కొఱకు దేశభాషలలో గ్రంథములు వ్రాయుట సహజమే. శ్రీపతి పండితుఁ డేయేగ్రంథములు తెలుఁగున రచియించెనో తెలియరాలేదు. శ్రీపతిపండితుఁడు బ్రహ్మసూత్రములకు "శివదీపిక" అని వ్యాఖ్యానము తెలుఁగున రచియించెనని "శివకవులలో" నిట్లు గలదు.

క. శ్రీపతిపండితకవి శివ
దీపిక విరచించి శైవదీక్షాగురుఁడై
చేపట్టె ముక్తి పేరిటి
రావట్టిని విజయనగరరామయలింగా!

మఱియు నీసందర్భమున బెజవాడశాసనమునుగుఱించి, ప్రభుత్వ శిలాశాసనపరిశోధకులు కీర్తిశేషులు హెచ్. కృష్ణశాస్త్రిగారు వ్రాసిన వాక్యములుగూడ కొంత తోడుపడుచున్నవి.

"It cannot be ascertained if the pillar which bears the record (Yudhmalla Inscription) does actually belong to the Temple of Malleswara or was imported into it from some other temple at Bezwada which could not now be traced. In the absence of any difinite information on this point the natural presumption is that the pillar belongs to the temple of Malleswara and the events registered there refer to the building of the temple in which the pillar has been discorved. Consequently the historical origin of the modern name Mallesvaramay have to be traced to the founder Yuddha-Mallundu alias Nripadhamundu.

కాని యీతనికృతు లేమియు లభ్యముకాలేదు. కాలనిర్ణయము ననుసరించి, పోచిరాజు వీరన చెప్పినట్లు విష్ణువర్ధనునకు గురువుగానున్న శ్రీపతిపండితుఁడు యుద్ధమల్లుని కాలమున నుండఁదగును. శ్రీపతిపండితుఁడు విజయవాడవాస్తవ్యుఁడే కావునను నీశాసన మక్కడిదే కావునను, నీతఁడే ఈశాసనమును రచియించెనని యూహించుట కవకాశము లున్నవి. శ్రీపతిపండితుఁడు కవియగుటయు, నతఁడు పదునొకొండవశతాబ్దమున విలసిల్లిన పండితారాధ్యునికన్నఁ బూర్వుఁ డగుటయు నిశ్చయముని చెప్పవగును.

not to the epic hero Arjuna the puranic wrestler (Malla) still it remains unexplained how a temple dedicated to Kumara (Skanda) who is generally worshipped in the form of an image came to be the shrine of a formless linga. Perhaps the subsequent history of the temple as given in the mutilated record under discussion which reveals how in a later age a Saiva Aradhya established the superiority of the Saiva over the (Brahmana) sages may give a clue as to the period when the Kartikeya temple at Bezwada was converted into the modern temple of Siva Malleswara.

Para 9, Madras Epigraphical Report, Page 82. (1910)

యుద్ధమల్లుని శాసనములలో కార్తికేయునకు గుడియు మఠమును గట్టించినట్లు చెప్పఁబడియుండుటచే నది కార్తికేయాలయమని చెప్పవలసియుండును. కార్తికేయాలయములలో విగ్రహములే యుండును గాని లింగరూపమున నుండవు. కావున శ్రీ కృష్ణశాస్త్రిగా రూహించినట్లుగ నీ కార్తికేయునిగుడియు మఠమును నొకానొక శైవాచార్యుఁడు మల్లేశ్వరుఁడను పేర లింగమును స్థాపించి మల్లేశ్వరాలయముగా వెలయింపఁజేసియుండఁదగును. తాతయగు యుద్ధమల్లుఁడు తొలుతగుడియు మఠమునుగట్టించినవాఁడగుటచేత, మనుమఁడగు రెండవయుద్ధమల్లుఁడు, దానికి ముఖమండపమును కలశమును గట్టించెను. మొదటి యుద్ధమల్లుఁడు గుణగ విజయాదిత్యుని సోదరుఁడు. ఇతఁడు రాజ్యముచేయలేదు. అగ్రసోదరుఁడును బహుప్రసిద్ధుఁడు నగు గుణగ విజయాదిత్యునికి రాజ్యకార్యములోఁ చేదోడువాదోడుగా నున్నవాఁడు, మనుమఁడు యుద్ధమల్లుఁడు తాళపరాజు కొమారుఁడు. కావున నీతనిని రెండవ యుద్ధమల్లుఁడందురు. ఇతఁడు క్రీ.శ॥ 927 - 933 వఱకుఁ బరిపాలించినవాఁడు. ఇతఁడే తన తాతకట్టించిన కార్తికేయాలయమును తనతాతపేర మల్లేశ్వరాలయముగా దానిని వెలయించియుండును. శ్రీపతి పండితుఁడీ కార్యమున నాతనికి తోడై యుండును. ఇంకొక విశేషమేమన, మల్లనామధేయముగలిగిన రాజులు తాతమనుమలగువీరిద్దరును తప్ప నితరులెవ్వరును తూర్పుచాళుక్యరాజులలో లేరు. కావున రెండవ

యుద్ధమల్లుఁడు తన తాత పేర దీనిని మల్లేశ్వరాలయముగాఁ గట్టించె ననుట సమంజసమైయున్నది.

శ్రీపతిపండితుఁడు కవిగా పాల్కురికి సోమనాథుఁడు పేర్కొనిన సంగతి యీవఱకుఁ దెల్పితిని. కావున శైవభక్తిని నిరూపించుచు, తాను భక్తిమహిమను ప్రదర్శించుటయేగాక శివకవి కావున నీమధ్యాక్కరలు గల శాసనమునుగూడ రచియించియుండుట యసంభావ్యము కానేరదు. ఎట్లయిన మల్లేశ్వరాలయముతోడ శ్రీపతిపండితునకు సంబంధము నిశ్చయమైనది: నిర్వివాదమైనది. భావిపరిశోధనమువలన నింతకన్న నెక్కువగ విచారణ సేయుట కవకాశము లభింపఁగలదు.

మల్లికార్జునపండితునికన్న మున్ను శ్రీపతిపండితుఁడు కవిగాఁ బరిగణింపఁబడుటచే నన్నయ్యకు మున్నున్న తెలుఁగుకవులలో శ్రీపతి పండితుఁ డొకఁడని నిశ్చయింపఁదగును.

# పద్మకవి క్రీ. శ. 941

(జినేంద్రపురాణము)

పద్మకవి జినేంద్రపురాణమునుండి యీ క్రింది పద్యము ప్రబంధ రత్నావళి 81 పుటలో నుదాహృతమైనది.

సీ. హరినిలయంబును హరినిలయంబును
విషధరాఢ్యంబును విషధరాఢ్య
మప్సరోమయమును నప్సరోమయమును
వనవిలాసమును పావనవిలాస
మున్నత కరిశృంగ మున్నతకరిశృంగ
మిందుకాంత స్రవమిందుకాంత
మురుకలనకులంబు నురుకలనకులంబు
నంశుకాంతద్యోతి నాంశుకాంత

గీ. మొనరునశత సాహస్రయోజనోన్న
తమును పదివేలయోజన లమరువలము
గలిగికనకాద్రికిన్నాటఁ గలిగితనరి
ప్రథితమైయొప్పు మందరపర్వతంబు

ఈ పద్మకవి కన్నడవాఙ్మయమున నాది కవియని, కన్నడకవి సార్వభౌముఁడని కీర్తింపఁబడిన పంపమహాకవియే. పంపకవి విక్రమార్జునవిజయమను నామాంతరముగల భారతమును వేములవాడ చాళుక్యరాజైన యరికేసరికి కృతినిచ్చుటయు, నాతఁడు వేంగిపట్టు వాస్తవ్యుఁడగుటయు పరిశోధకుల కిదివఱకు విదితములై యున్నవి. పంపభారతమును నన్నయభట్టారకుఁడెట్లనుసరించినదియు, నన్నయభట్టు చరిత్రమున చూడనగును. పంపకవి లౌకిక సాహిత్యమునకు సంబంధించిన భారతమేకాక జినాగమమునకు సంబంధించిన మొదటి తీర్థంకరుని చరిత్రము. 'ఆదిపురాణము' అను పేర కన్నడమున రచియించెను

పంపకవి, యాంధ్రదేశస్థమగు వేంగీపుర వాస్తవ్యుఁడగుటచే నాతడు తెనుఁగుకృతులు రచియించుట యసంభావ్యముకాదు. ఆనాఁటి తెనుఁగువారు తెనుఁగు, కన్నడములు రెండింటియందు కవితారచనచేయు సామర్థ్యముగలవారు. పంపమహాకవి యాంధ్రబ్రాహ్మణుఁడనియే చారిత్రక పరిశోధకుల యభిప్రాయము. కన్నడవాఙ్మయమున ప్రసిద్ధికెక్కిన రత్నత్రయము, (పంప, పొన్న, రన్న)లలో, పొన్నకవి సర్వదేవుఁడను పేర తెనుఁగున యాదిపురాణము రచించియున్నాఁడు. వీరు మువ్వురును వేంగీదేశ వాస్తవ్యులే కావున పంపనవి తెనుఁగున కవితచెప్పుట చారిత్రకానుకూలముగను, సాహిత్క్రమ పరిణామానుకూలముగను నున్నది.

పంపకవియే పద్మకవియని 'నాడోజపంప' అను గ్రంథమున తిమ్మప్పయ్య యను విద్వాంసులు నిర్వివాదముగా నిరూపించినారు.[2] పంపనామము, పద్మప్రభయను నాఱవ జైనతీర్థంకరుని పేరునకు తద్భవరూపము. పద్మప్రభ, పద్మప్ప. పద్దప్ప, పమ్మప్ప-పంప అని యీ శబ్దరూపావతారము. తెనుగున పమ్మిసెట్టి, పామక్క, పామూరు యీ శబ్దభవములే, పద్మశ్రేష్టి, పద్మక్క, పద్మపురము, అని వీని సంస్కృత నామములు. 'పమ్మి' యింటిపేరుగలవారు వైశ్యులలో గలరు. ౩. ఈ పద్మప్రభయను పేరు, జైనమతసంబంధమని తెలుసుకొనినచో వైశ్యులలోనే, యీ యింటిపేరుగలవారుండుటకు కారణము సులభముగ గ్రహింపఁగలుగుదుము. సంస్కృత జైననామమగు 'పద్మ' నామమే కన్నడము 'పమ్మ'యై తెనుగున పెమ్మయైనది. పెమ్మసాని-పెమ్మరాజువారు. భావన పెమ్మన యని తెలుఁగుకవి కలఁడుకదా!

Journal of the Andhra Historical Research Society Vol. VI, part 3&4 Arikesari Inscriptions of (V) Vemalavada page 183. "Pampa an Andhra Brahmin of Vengipura migrated to the court of Chalukya chief Arikesari II.

2. దీనిని తొలుత నా కెఱుకపఱచినవారు, కన్నడభాషయందు సాధారణపండితులును, మహావిద్వాంసులును, మదరాసు విశ్వవిద్యాలయయమున కన్నడశాఖలో సహాయోపన్యాసకులుగా పనిచేసి, ప్రస్తుత మ్మువకృతి గ్రకొనుచున్న శ్రీమాన్ హెచ్. శేషయ్యంగారు. వారికి నేనెంతయుఁ గృతజ్ఞుఁడను.

నాడోజ పంపపుటలు 76, 77, 78. మరియు తిమ్మప్పయ సెంటు అయిలియస్ కాలేజి పంచికలు. మంగుళూరు-1988 ఇది పంపవిషయిక వివాద గ్రంథ పరంపరలో చెందినది. పంపకవి, అతని భారతకృతినిగూర్చి యత్యద్భుతములైన విషయము లిందు గలవు. తెనుఁగులో నన్నయనుగూర్చి యాతని భారతమునుగూర్చి యొక గ్రంథమైన దీని బోలినది వెలువడలేదు.

(8) చెన్నపురిలో నేఁటను వైశ్యులు పద్మవారు గ్రంథ విక్రేతలు గలరు.

---

ఈ జినేంద్రపురాణమను గ్రంథము, పంపమహాకవికి గురువైన జినేంద్రముని చరిత్రము - ఈ జినేంద్రముని యాకాలమునఁ నున్న జైనసమయాచార్యులలో మహా ప్రసిద్ధుఁడు-ఈతడు పంపకవికే కాక పొన్నకవికిఁగూడ గురువుగా నిలిచినవాఁడు. ఈ విషయము వ్యక్తముచేయుటకు వారి గ్రంథాద్యంత గద్యల నుదాహరించుచున్నాను.

పంపకవి: ఆదిపురాణము—

ఇందు దేవేంద్రమునీంద్ర వంద్య పరమజినేంద్ర ముఖచంద్ర వాక్చంద్రికా ప్రసరప్రవాహోదీర్ణ సూక్తికల్లోలమాలాకీర్ణ కవితా గుణార్ణవ ప్రణీతమప్పాది పురాణదోళ్.

పొన్నకవి : శాంతిపురాణము—

ఇదు జినేంద్రచరణసరసీరుహ శిలీముఖాయమాన శ్రీమదుభయకవి చక్రవర్తివిరచితమం అమ్మనదత్తాభిదాన . విద్యావిధాతమల్ల పార్యతిదనుజాతాభిజాత సారస్వత పొన్నపార్యకారితమ మప్పపురాణచూడామణియోళ్.

ఈ జినేంద్రుఁడు కానూరు గచ్ఛమునకు సంబంధించిన జైనాచార్యుఁడు - అర్హద్బలి - అరహనంది - వీరనంది - రామనంది - చంద్రినంది యాతని గురుపరంపర . పూజ్యపాద చరిత్రమున నీతఁడు ప్రస్తుతుఁడైనవాఁడు.

జినేంద్రపురాణము నన్నయకు ముందుపుట్టిన యాంధ్రదేశ జైనకావ్యమని చెప్పుటకు సందేహములేదు. తక్కిన జైన కావ్యములతోపాటిదియు నశించియుండవచ్చును. మన యదృష్టవశమున పై పద్యమొకటియైన మిగిలియున్నది. తొలుత దీని నెలుకవఱచిన కీ. శే. వేటూరి ప్రభాకరశాస్త్రిలవారి గ్రంథములగూర్చి యిట్లు వ్రాసిరి.

"ద్రవిడ కర్ణాట భాషలలో జైనకృతులు పెక్కులున్నవి. ఇందు జినేంద్రపురాణమనియు నాదిపురాణమనియు రెండు జైన ప్రబంధములుదాహరింపఁబడినవి - కాని వానియందలి పద్యము లెక్కువగాఁ గేఁకొనఁబడనయ్యెను. ఉన్న పద్యములంజూడఁగాఁ బ్రాచీనతర రచనముగాఁ దోపకున్నది." పీఠిక - 27 పుట.

ఇది తెనుఁగుభాషలో వెలసిన జైనకావ్యమనుటకు పై యుద్ధృతాంశమునుబట్టి విశదమేగదా : ఇక దీని ప్రాచీనతకు సందేహమునకు గారణమిందలి 'విషధరనిలయంబు విషధరనిలయంబు' అను శ్లేషయే - ఇది చిత్రకవితలో చేరినది. క్రీ. శ. 16 వ శతాబ్ది వఱకును తెనుగులో నిట్టి రచనలు లేకపోవుటచే వారట్లూహించిరి. కాని క్రీ. శ. 11వ శతాబ్ది ప్రథమపాదమున నన్నెచోడకవి యిట్టి చిత్రబంధకవితల నుపయోగించుటయు క్రీ. శ. 814-877 ప్రాంతముల విలసిల్లిన నృపతుంగుఁడు తన కవిరాజమార్గమున నిట్టిరచనలు పేర్కొనుటయు సమన్వయింపఁగా, పై రచన ప్రాచీనత నిరాఘాటముగా నిలువఁగలదు. కాఁగా నన్నయకు మున్ను వెలసిన యాంధ్రజైన కావ్యములలో పంపకవి జినేంద్రపురాణమొకటియని చెప్పనొప్పును.

# గజాంకుశుఁడు. క్రీ. శ. 945

ప్రాచీనులైన తెలుఁగుకవులలో గజాంకుశుఁ డనుకవి యున్నట్లు మడికిసింగన (క్రీ. శ. 1400) తన సకలనీతిసమ్మతము[1] అనుసంకలనగ్రంథమున నిట్లు చెప్పియున్నాఁడు.

"ఆంధ్రభాషాకోవిదులైన సుకవీంద్రవిరచితంబైన ముద్రామాత్య పంచతంత్రీ, బద్దెభూపాల, చాణక్య, ధౌమ్య, విదుర, ధృతరాష్ట్ర, బలభద్రకామందక, గజాంకుశ, నీతిసార, నీతిభూషణ, క్షేమేంద్ర, భోజరాజవిభూషణ పురుషార్థసార భారతరామాయణాది మహాకావ్యంబులు, పురాణేతిహాసంబులు, కందనామాత్యుని నీతితారావళిలోనౌక్తి చాటుప్రబంధంబులయందుగలనీతివిశేషంబులూహించి, తత్తత్సారాంశంబుల నైవిధంబుల నర్గసంగతంబు గావించి సకలనీతిసమ్మతం బను పేరనొక్క ప్రబంధంబు రచింపుదు." (గ్రంథావతారిక తొలిపుట.)

సింగన తనగ్రంథమున పైనిపేర్కొనిన కవులనుండియు, కావ్యములనుండియు పద్యముల గ్రహించి, వానిని యుదాహరించినాఁడు. అతఁడే కొన్నిపద్యముల 'కజ్ఞాతము' అని యుదాహరించినాఁడు. అయినను, నాతఁడుదహరించిన మహాభారత, కుమారసంభవ, మార్కండేయపురాణాదికావ్యములే కాక, బద్దెభూపాల క్షేమేంద్ర భోజరాజాదికవులు నేఁడు మన కెఱుకపడకుండుటచే 'గజాంకుశుఁడ'ను తెనుగుకవి ప్రాచీనకాలమున నున్నట్లు మనము గ్రహింపవచ్చును.

ఇఁక గజాంకుశుఁ డేకాలమువాఁడో తెలిసికొందము. మడికిసింగన క్రీ. శ. 1400 ప్రాంతమువాఁడుగాన, నాతఁడు పేర్కొనిన వారంత

1. సకలనీతిసమ్మతమనగా రాజ్యాంగములలో సకలవర్గంబులవారును పరస్పరము ప్రవర్తింపవలసిన నీతిమార్గములు సకలగ్రంథసమ్మతములనట్టిదిగా చేర్చి 'సమకూర్చినది.' మడికిసింగన మొదట తెలుఁగులో నిట్టి గ్రంథములనుండి పద్యముల నమకూర్చెను. ఇంతెంత గ్రంథము కలదో మనకుఁ దెలియదు. 3 ఆశ్వాసములు (రమారమి) నేఁడు పద్యములు)గల గ్రంథము విద్వద్వరేణ్యులు శ్రీమానవల్లి రామకృష్ణకవిగారు పీఠికతో గూడ ప్రకటించిరి. (ఆంధ్రగ్రంథమాల 1921)

అంతకు పూర్వులగుట నిర్వివాదము. కావున గజాంకుశుఁడు క్రీ. శ. 1400 లకు పూర్వుఁడు.

తెలుఁగునఁ నేగాక కన్నడకవిచరిత్రమునఁగూడ నీగజాంకుశుని ప్రశంసగలదు. అందులో గజాంకుశుఁడు క్రీ. శ. 1000 ప్రాంతము వాఁడని యిట్లు వ్రాయఁబడియున్నది.

### గజాంకుశ. సు. 1000.

మల్లికార్జునను (సు. 1245) సూక్తిసుధార్ణవదల్లి "గజాంకుశ రాజనచిత్రవృత్తి" ఎందు ఈతనన్ను స్తుతిసి ఈతనగ్రంథగళింద పద్యగళన్ను ఉద్ధరిసువంతె హేళిరువుదరింద ఈతను కన్నడదల్లి గ్రంథగళన్ను బరదిరబేకు. నయసేనను (1112) ధర్మామృతదల్లి "గజాంకుశనోళ్పువత్తు రంజిసువసదర్థదృష్టి" ఎందు యీకవియన్ను స్తుతిసిద్దాన. దుర్గసింహను (1145) ఈసనన్ను స్తుతిసువ.

త్రిజగన్నుత వాగ్విభవది। నజంగనోర్మడియనిప్పపంపకళిందం
విజితారిదండనాయక। గజాంకుశం కుశలవాంఛితప్రియశౌర్యం॥

ఎంబపద్యదింద ఈతను దండనాయకనాగియూ దొడ్డ కవియాగియూ ఇద్దంతె తిళియుత్తద. ఈతనిగ గజగఎంబహెసరుడంటు శ్రీధరాచార్యను (1049) తన్న జాతకతిలకదల్లి ఇవనహెసరన్ను హేళిరువుదరింద ఈతను 1049 క్కె హిందయిద్దిరబేకు. సుమారు 1000 దల్లి ఇద్దిరబహుదందు ఊహిస్తేవ. ఇన్నూ హింద ఇద్దిద్దరూ ఇరబహుదు. ఈకవియన్ను హిందహేళిదవరల్లద- రుద్రభట్ట అండయ్య, కేశిరాజ, కుముదేందు వాణీవల్లభ మొదలాద కవిగళూ హొగళిరువుదరింద ఈతను ప్రౌఢకవియాగిద్దరబేకు ఇవనగ్రంథగళు అవుపూదురదిల్ల. శబ్దమణిదర్పణదల్లి ఉదాహృతవాద కెలవు పద్యగళల్లి బందరుకడ [1]గజగఎంబ హెసరుదూరయుత్తద. ఈపద్యగళు యివనగ్రంథదింద ఉద్ధృతవాదువో ఎనోతిళియదు. (కన్నడకవిచరిత్రము, ప్రథమభాగము, 72 పుట.)

---

1. జనార్దనశబ్దమునకు జన్నిగ, సాగరశబ్దమునకు, సాగిక - భాస్కరశబ్దమునకు బాచిగవలె గజాంకుశశబ్దమునకు గజగ [illegible]

కర్ణాటకకవిచరిత్రకారులు శ్రీధరాచార్యుఁడు క్రీ. శ. 1049 లోఁ బ్రశంసించినదానినిబట్టి గజాంకుశుఁడు క్రీ. శ. 1000 ప్రాంతమువాఁడని యూహించినారు. కాని యీతనికాల మింతకంటె స్పష్టముగా మనకు తెలియుటకు శాసనాధారమే కలదు.

గజాంకుశుఁడనునది బిరుదమే కాని స్వతస్సిద్ధమగు పేరుకాదు. ఈతనిపేరు నారాయణుఁడు. ఈతఁడు రాష్ట్రకూటరాజగు మూఁడవ కృష్ణచక్రవర్తికాలమున నాతని ప్రధానియై ప్రసిద్ధికెక్కెను. మూఁడవ కృష్ణచక్రవర్తి క్రీ. శ. 939 నుండి 965 వఱకును 29 యేండ్లు పరిపాలించినవాఁడు. ఈతఁడు అమోఘవర్షునికుమారుఁడు. అకాలవర్ష దేవుఁడని యీచక్రవర్తి నామాంతరము, ఈతనికి మాల్యఖేటము రాజధాని. ఈతఁడు క్రీ. శ. 945 లో నెలకొల్పిన శాలోద్గిగ్రామశాసనమున[1] గజాంకుశుని విషయ మిట్లు వర్ణితమైనది.

"శ్రీమతిమహిషవిషయే కాంచనముదువోలితి ప్రసిద్ధగ్రామే
వాస్తవ్యః కౌండిన్యో వాజసేయస్తు కణ్వశాఖాధ్యయనః
దామపార్యసుతశ్శ్రీమాన్ వదాన్యో యః ప్రతాపవాన్
నారాయణాభిధానేన నారాయణ ఇవాపరః
విఖ్యాతో భువి విద్యావాన్ యో గజాంకుశసంజ్ఞయా
ప్రధానః కృష్ణరాజస్య మంత్రీసన్ సంధివిగ్రహా
తస్య యః ప్రతిహస్తోభూత్ ప్రియోదత్తేనహస్తవత్
నియుక్తస్తేన తేజస్వీ సంధివిగ్రహకర్మణి
పారగో రాజవిద్యానామ్ కవిముఖాః ప్రియంవదాః
యస్తు ధర్మరతో భాతి ధర్మో విగ్రహవానివ."

పై దానివలన నీతఁడు, మహిష విషయమున కాంచనముదువోలుగ్రామ వాస్తవ్యుఁడనియు, కౌండిన్యగోత్రుఁడనియు, దామపార్యసుతుఁడనియు

1. Solotgi Pillar Inscriptions. Epigraphia Indica Vol. IV No. 6, Pages 57 to 60. Edited by Kielhorn & Krishnasastry.

నారాయణుఁడను పేరుగలవాఁడనియు గజాంకుశుఁడనుసంజ్ఞచే ప్రసిద్ధుఁడనియు, కృష్ణరాజునకు మంత్రి సంధివిగ్రహియై మహితప్రతాపశాలియై కవియై రాజవిద్యాపారగుఁడై విలసిల్లెననియు తెలియుచున్నది. ఈకవి కాలము క్రీ. శ. 945.

కన్నడకవులు గజాంకుశునిగూర్చి చేసినప్రశంసలకన్నింటికినిందు సంవాదము గన్పట్టుచునేయున్నది. కన్నడకవులలో నీతఁడుచాల ప్రసిద్ధుఁడని వారిస్తుతులే తెలుపుచున్నవి. కాని కన్నడమునను, తెలుగునను నీతఁడు రచించినగ్రంథము లేవియు కానరాలేదు. తెలుగున నీతఁడు కవియనియు, నీతడు నన్నయకంటె నూఱేండ్లు ముందున్నవాఁడనియు మనము నిశ్చయముగఁ జెప్పనొప్పును.

# సర్వదేవుఁడు క్రీ. శ. 953

ప్రాచీనులగు తెలుఁగుకవులలో సర్వదేవుఁడను కవియున్నట్లు ప్రబంధరత్నావళి[1]లో నీక్రిందియుదాహృతులు గలవు.

సర్వదేవుఁడు - ఆదిపురాణము.

మ. సరసీజాతవియోగకారిపురరోపావక్త్రిహృద్ద్యాతి సుం
దరకాంతిం దఱిగించు బో యని మదిందరిక్కించి దోషాకరుఁ
పురముద్దండకరంబు లెత్తి చఱచం బోత్తయిన యట్లొప్పె ను
ద్ధురసౌధాగ్రనిబద్ధకేతువు మహోదోలాభిరామంబుగన్.

క. హరినీలమణివిరాజిత
సురుచిరగోపురముఁ దగిలి చూచి తమిస్రా
కరుఁడు విధుంతుదమండల
పరిశంకం జేసి పురముపై జన నోడున్.

సర్వదేవుఁడు - విరాటము

సీ. ఇక్షురసాబ్ధి నీ కెట్టిదో యని మది
నూహించి యువ్విళులూరకుండ
విరసంపుముదిమికి పరిహారం బగురసా
యనముమీఁదికి చిత్త మరుగకుండ
తివిరి దేహంబు సాధించు సిద్ధరసంబు
గందువ యచ్చోటి కందకుండ
నాయువు చిరతరస్థాయిగాఁ జేయు సు
ధారసంబున వేడ్కఁ దగులకుండ

---

1. ప్రబంధరత్నావళి (1918) బ్రహ్మశ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిసంపాదితము పుట 136 - 137 ఇందు పెదపాటి జగ్గనప్రబంధరత్నాకరమునను, ఆంధ్రసాహిత్యపరిషత్కార్యాలయమున గల "ఉదాహరణపద్యములు" అని పేర్కొనబడిన గ్రంథమునుండిపద్యములిందుసమకూర్పబడినవి. సర్వదేవునిపద్యమాంధ్రసాహిత్యపరిషద్గ్రంథమునుండి యుదాహరించెను. పైరెండుగ్రంథములు అముద్రితములు.

గీ. సకలజనులకుఁ బంకేరుహాసనుండు
పేర్చి యన్నింటిరుచు లొనగూర్చి తెచ్చి
సంచితంబులుగా సంగ్రహించెననఁగ
భరితజలములై పురసరోవరము నొప్పు.

పై పద్యము లుదాహరించిన గ్రంథసంధాత క్రీ. శ. 1580 ప్రాంతముల ముందున్న కవులనే పేర్కొనుటచేత నంతకుముందు సర్వదేవుఁడని కవియున్నట్లును, నాతఁ డాదిపురాణము విరాటము (భారతవిరాటపర్వము) తెలుఁగులోఁ వ్రాసెననియు స్పష్టమగుచున్నది.

సర్వదేవుఁడని కవి యున్నట్టి ప్రమాణమేకాక, కవిస్తుతులలోఁ గూడ మఱియొక ప్రమాణముగలదు. కృష్ణదేవరాయలకాలమువాఁడగు ఎడపాటి ఎఱ్ఱన తన మల్హణచరిత్రలో:—

చ. వినుతు నొనర్తు నంధ్రసుకవిప్రభు నన్నయభట్టు తిక్కయ
జ్వను శివదేవు భాస్కరుని జక్కన నాచనసోము సర్వదే
వుని భనదూరు వేము నలపోతన పిల్లలమఱ్ఱి వీరభ
ద్రుని శరభాంకు వీరకవి ధూర్జటి కేతన భట్టుబాణుసిన్.

అని యితని స్తుతించియున్నాఁడు. కృష్ణరాయనికాలము క్రీ. శ. 1509-30 కావున పై విషయము నిది ధ్రువపఱచుచున్నది.

పైనిపేర్కొనిన గ్రంథములలో 'ఆదిపురాణము' జైనకావ్యము. జైనతీర్థంకరులలోఁ బ్రథముఁడగు పురుదేవునిచరిత్రమును తెలుపునది. ఈగ్రంథమును నాదిపురాణమను పేర క్రీ. శ. 783 లో జినసేనుఁడనుకవి సంస్కృతమునరచియుంచెను. మహాప్రసిద్ధుఁడగు పంపకవి దీనిని కన్నడభాషలోఁ రచించెను. ప్రాచీనకాలమున తెలుఁగులోఁ జైనకావ్యములు వెలసినవి. తెలుగులో నాదిపురాణమును వెలసినది. కాని ముందు చెప్పినట్లుగా ప్రబంధరత్నావళిపీఠికలలో నీగ్రంథప్రాచీనతనుగూర్చి వ్రాయఁబడినది. (పుట. 27).

ఉన్న పద్యములం జూడఁగాఁ బ్రాచీనతర రచనముగా దోఁపకున్నది." పై యభిప్రాయమును విమర్శించుచు, మనకు దొరికిన రెండుమూఁడుపద్యములతోడనే కావ్యకవితా ప్రాచీనతానవీనతలను నిర్ణయింపరాదనియు, కన్నడభాషలో పొన్నకవి, సర్వదేవుఁడని పేరువహించినవాఁడనియు నాతఁ డీగ్రంథమును తెలుగులో రచియించి యుండదగుననియు డాక్టరు నేలటూరి వేంకటరమణయ్యగారు లోకవ్యాసమున[1] సమర్థించిరి. ఇదియెంతయు సమంజసమైయున్నది.

కన్నడభాషలో రత్నత్రయమను పేరన్నికఁగన్న పంప, పొన్న, రన్నలనువారిలో పంప పొన్న లిద్దఱును తెనుఁగువారు. పొన్నఁడు తన శాంతిపురాణములో తన్నుగూర్చి, తనయునికినిగూర్చి యిట్లు చెప్పి యున్నాఁడు.

క. అతండెయ భక్తన వి
ద్యాతిశయమహానిధానసన్వయమువమా
తీతమదంపేఱ్వం వి
ఖ్యాత మదెం తెందొడుంట వేంగీవిషయం. (1 41)

క. వేంగీవిషయవత్రైభువ
నంగళొళగ్గళదవిషయ ముపమాతీతం
నంగత సమస్త మత్యు
త్తుంగఫలద్రుమ మమూల్యవస్తువిదానర్. (1-42)

ఉ. ఆధరణీవధూతిలక మాధరణీలలనాముఖాబ్జమం
తాధరణీరమైక నవహారావనమాధరణీప్రియాకటా
క్షాదరవిభ్రమభ్రమణ మగ్గళవగ్గదెకమ్మనాడువి
ద్యాధరలోకమేనదట పోల్వెగ బర్కు-మె పోలదిర్కు మే.(1-43)

మ. అతివిఖ్యాతియకమ్మనాడిదనుదాత్తంకావసీ వంద్విజో
న్నత విద్యానిధి గళ్ళనూవ నువమానాతీతధైర్యంబవా
శ్రుతనాజ్ఞానిధి యాజ్ఞవల్క్యసద్వృశం కౌండిన్యగోత్రంనిరా
కృతదోషస్థితినాగమయ్యానఘం శ్రీభూమిదేవోత్తమం.(1-44)

---

1 ఉదయని సం. 1 సంచిక. మేనెల 1936. పుటలు 395 - 398. ఈ రెండు తామ్రశాసనములు. శ్రీ. శ. కొండ[illegible] జనార్దనరావుచే ప్రకటితము. ప్రస్తుత మీ శాసన ప్రకాశకుఁడు వీరు.

వ. అల్లియుం

క. పుట్టిదుదుపుంగనూరొడ
పుట్టిదుదపరిమిత పురుషగుణగణమదఱయోళ్
పుట్టిదుదు జనమతంగుడి
గట్టిదు దిళిపుట్టి నాగమయ్యనజయ్యం (1-45)

గ్రంథాంతమున ద్వాదశాశ్వాసము:

మ. సకలజ్ఞం కవిచక్రవర్తి జినచంద్రేంద్రంగ సద్భక్తి పూ
ర్వక దింపమ్మనభక్తనుంత దనుజాతంపొన్ననుం పేళ్వుదం
దుకర్ప్రార్థిన శాంతినాథకథయుం వేళ్వుదం వేనప్పిసంసర్వదే
వకవీంద్రం బరదంబుధర్ పొగళ్వెనంతన్నంమహోత్సాహదిం.2

పై యుదాహృతులవలన నీతఁడు తెలుఁగువాఁడనియు వేంగి దేశములోని కమ్మనాఁటిలోని పుంగనూరునివాసియనియు, సర్వదేవకవి యని యాతని నామమనియు స్పష్టమగుచున్నది. ఈతఁడు రాష్ట్రకూట రాజగు మూఁడవకృష్ణచక్రవర్తిని తనకవితావిభవముచే మెప్పించి ఉభయ కవిచక్రవర్తి బిరుదము బడసెను. ఈతఁడు క్రీ. శ. 939 నుండి 968వఱకు రాజ్యముచేసియుండుటచే పొన్నఁడా కాలమున నుండుట నిశ్చయము.

పంపకవియు, పొన్నకవియు జైనులే. కావున నాదిపురాణమును పంపకవి కన్నడమున రచియింపగాఁ తెలుగున పొన్నఁడు దీనిని రచియించి యుండునని యూహింపఁదగియున్నది. పంపకవి కన్నడములోని యాది పురాణమునకు, తెలుగుగ్రంథమునకు పదసామ్యము భావసామ్యమును గన్పట్టుచున్నది. మఱియు, పొన్నకవి తెలుఁగున రచింపఁగా, తరువాతి యర్వాచీనులగువారు దానిని యనుసరించి యనువదించినట్లు మనకూహిం చుట కవకాశముగలదు. ఈక్రిందియుదాహృతులు పై యూహను బల పఱుపఁగలవు.

2. Santhipurana by Ponna. Edited by grate A. Venkata Rao and H. Seshayyangar. Madras University Publication, 1929

కన్నడము.

క. శాలిహారినీలమణికిర
ణాళిపొదర్దిసెమెరావాలుగె త్తగిదిర్ద
టాలిగెగళల్లి నాడెయు
మాళోచం తెరసు తడెదు నడెవం దివసం.   ఆది పు. ౫.౫.

తెలుఁగు.

క. హరినీలమణివిరాజిత
సురచిరగోపురముదగిలి చూచి తమిస్రా
కరుఁడు విధుం తుదమండల
పరికంఠంచేసి పురము జననోడున్.

హరినీలమణి, విధుంతద (రాహు) మొదలైన శబ్దములసామ్యముతో భావసామ్యమును గమనించునది.

ఇంకొక పద్యము. పంపకవి—

క. కరికరి శీకర మదజల
తురంగలాలాంబు సేకదిందఱదుఱది
ర్దరజం నరేంద్రచామర
మరుదళిహతి యం తెరద్దు తూర్దత్తాగళ్.   ఆది పు. ౫. ౫.

నన్నెచోడకవి—

కరిమదహయలాలాజల
పరిపూర్ణంబగు పదాతిపదహతి దొగి జె
చ్చెరదూళి నెగయు భువిఁ బొరి
పొర్రిబోవిడుపుర్మయుగము పోరాత్మ్రియన్.

కుమారసంభవము. 11. ఆ. 694. పద్యము.

ఇందు మొదటి రెండుపాదముల పదసామ్యముగలదు.
ఇంతకన్న దీనికి దగ్గఱగనుండు తిక్కనపద్యమును గనుఁడు.

క. కరికర శీకరతుషార
త్కారలాలాజాలరక్తధారాపటలీ
పరిషిక్తంబై సంగర
ధరణీరజ మడఁగె నద్భుతం బెలరారన్. భీష్మపర్వము 1 - 345 -

తిక్కనము—

క. తరళతరంగతురంగం
కరిమకరకరీంద్ర మఖిలశఫరపదాత్యు
త్కర ముగ్రగ్రాహరథం
భరతం గిత్తుదుపయానిబళవిశసనమం. ఆది. పు,

క. అరదములు దీవులున్నత
కరులు గిరులు హరులు వీచికలు సుభటసము
త్కర ముగ్రసత్త్వములుగా
శరనిధిగతి పాండుపుత్రసైన్యం బొప్పెన్. భీష్మ 1 - 181.

ఈక్రిందిపద్యము సర్వదేవుని యాదిపురాణమునుండి లక్షణసార మను[1] నొకఛందోగ్రంథమున నున్నది.

ఉ. శాలివనాళిగ్రాలి, జలజాతపరాగము దూలి, పద్మినీ
కూలలతాంతసౌరభము గ్రోలి మధూలికపక్షజాతవా
తూలము నేలి వాకణము దోలి మదేభమదాంబుధారలన్
దేలి వనాంతరాళముల గ్రిమ్మరు గాలి ప్రమోదశాలియై.

---

[1] ఈగ్రంథము ముద్రితము. వేటూరి వేంకటాచార్యులు సంపాదించినది. మదరాసు ప్రాచ్యలిఖితపుస్తకాలలో గలదు సంఖ్య.

పైపద్యము శ్రీ మానవల్లి రామకృష్ణకవిగారు ప్రకటించిన ప్రబంధరత్నాకరము (1910) అను సంకలనగ్రంథమున 160 పద్యముగా నున్నది. (పుట. 92.)

# అయ్యనభట్టు క్రీ. శ. 980 ప్రాంతము

తూర్పుచాళుక్యవంశీయులలో దానార్ణవుని పరిపాలనకాలమునకును (970 - 973) శక్తివర్మ పరిపాలనమునకును నడుమగా క్రీ. శ. 1000-1011 నడుమను 27 సంవత్సరము లరాజకముగ వేంగీదేశమున్నదని చరిత్రజ్ఞులు నిర్ణయించినారు. కాని క్రీ. శ. (927-933) నడుమ పరిపాలించిన రెండవయుద్ధమల్లుని కొమారుండగు విజయాదిత్యనామాంతరముగల బాదపమహారాజు 'అరుంబాక' యను గ్రామమున వ్రాసగిన తామ్రశాసనమునుబట్టి, ఈమధ్యకాలమున నీతఁడు వేంగీరాజ్యము పాలించెననియు, రాజ్యము కేవల మరాజకముగ నుండలేదనియు, కీర్తిశేషులు లక్ష్మణరావుగారు చెప్పియున్నారు. ఈతఁడు క్రీ. శ. 973 - 1000 మధ్యనున్న వాఁడని నిశ్చయించియున్నారు.

ఈ అరుంబాక శాసనమంతయు సంస్కృత మయమైనను, నిందొక చిత్ర మేమనఁగా, సంస్కృతశ్లోకములనడుమ తెలుఁగునకు గల సహజలక్షణములగు యతిప్రాసలతోఁగూడిన కందపద్యము గలదు. కందముకూడ సంస్కృతమున లేదు. కాబట్టి తెలుఁగుపద్యమే సంస్కృతభాషలో వ్రాయఁబడినదని యూహింపనగును. ఆ కంద పద్య మిది.

1. కం. ధవళగుణో ధవళయశో
ధవళిత దిఙ్మండలో వ - దమితారాతిః
భవభక్తో భవకరుణో
ద్భవభవభోగాన్వితో వి - భాతిమకీర్తిః (22).

ఈ శాసనరచయిత అయ్యనభట్టు గ్రంథములు మనకు లభ్యములు కాకపోయినను, పైరచనమువలన అయ్యనభట్టు నిస్సందేహ

(1) ఆంధ్రపత్రిక సంవత్సరాదిసంచిక. 12. 1921. తెలుఁగులో ప్రకటితము, సంపాదకులు లక్ష్మణరావుగారు.

ముగా తెలుఁగువాఁడని యని చెప్పనగును. నన్నయకు ముందువాఁడని యాతని కాలము తెలుపుచున్నది.

(a) Two Copper plate inscriptions of Eastern Chalukyan Princes. Late K. V. Lakshmana Rao, M.A. Epigraphica Indica Vol. 19, No. 24 A. The Arumbaka plates of Badapa.

(b) Annual Report on Epigraphy 1920-21.

(c) ఉదయినిపత్రిక—శ్రీమల్లంపల్లి సోమశేఖరశర్మగారు.

# విరియాల కామసాని గూడూరు శాసనము

## క్రీ. శ. 1000 ప్రాంతము

1. అనువమ దుర్జ్జయాన్వయ ను
2. ధాబ్ధి శశేకులు రాజనందనుల్ వని
3. న బొరంటి వెన్నండను సంభవుండయ్యోవతి
4. ప్రసిద్ధుండై। వినుత వినోధిమండలిక
5. వెన్నండు వెన్నండవోలె వానికింఘను
6. డగునెఱ్ఱభూపతి జగన్విపితుండు ద
7. యించె గీర్త్తిలోను। భావితకీర్త్తి నాతనికి
8. పాండవమధ్యమ భీముండోయనం గావి
9. రియాల భేమన్నృవ ఘస్మరుండై యు
10. నయించె వానికిని భూవినుతుండు
11. మండలిక భూషణుండెట్టి నరేంద్రుండు త్త
12. మక్ష్మి వినుతుండు బంధు జనసేవ్యుండు
13. దానుదయించె నున్నతిని। అతండనిబా
14. ట్ట చేతవసుధాధి వుండేకొని వారివైరి
15. నుద్ధృతముగ జంపి యాకొరవి దేశ
16. మునందు ప్రతిష్ఠ సేసి తత్తనయురు
17. పేరుపోడగల దాయము బి
18. ట్టరగద్య నంబున ప్రతిముదువాని
19. కొంగుదువల్లియు వంద్రదుసేలు
20. నిప్పుడు। కి। అరుదగునట్టి యొల్లనృపు

21. సంగన గామునసాని రొయొక్క మే

22. ల్గరుడని శేతభూవిభుని గాక

23. తివల్లభు బిన్న వాని కాబరగంగ శేత

24. బట్టి ఘనుబల్లర రాయని రో...

25. నిజాబ్జ భాస్కరవిభు చక్రవర్తి

26. గవిశాకతి నిల్పుట గోటినేయదే।

27. కారక కాలుండై వడనెగాడయ

28. నాయకు జంపి సూరండశ్యేలువు

29. గొండరువ్వన్నృవు వెలువుదొండ

30. ననిల్పివానిచే మేలుగమూడ

31. ముప్పయివి మేలుగ నేరెదు

32. జోతిపాదునుం మేలుగ శే

33. కుమావిదులు మేలుగ రెండయ

34. రాజసంగతుల్ సూత్రధారి

35. కొమ్మోజన బరహం ఆశ్రీశ్రీ

36. అడవగట్టు దేవరకు। జను

## క్రీ. శ. 1000 ప్రాంతము.

### విరియాల కామసాని గూడూరి శాసనము

ఉ. అనుపమ దుర్జయాన్వయ సుధాబ్ధి అనేకులు రాజనందనుల్
గనినఁబోరంటి వెన్నఁడను పంథపుఁడయ్యె నతిప్రసిద్ధుఁడై
వినుతవిరోధి మండలిక వెన్నఁడు వెన్నఁడువోలె వానికిన్
ఘనుఁడగు నెఱ్ఱభూపతి జగద్విదితుం డుదయించె గీర్తితోన్ ।

ఉ. భావితకీర్తినాతనికిఁ బాండవమధ్యమ భీముఁబోయనం
గా విరియాల భీమనృపఘస్మరుఁడై జనియించె వానికిన్
భూవినుతుండు మండలిక భీముఁడు డెఱ్ఱ నరేంద్రుఁడుత్తమ
శ్రీవినుతుండు బంధుజనసేవ్యుఁడు దావినుతించె నున్నతిన్ ।

చ. అతఁడని బొట్టబేత వసుధాధిపుఁ గాంచె, వానివైరినది
ధ్ధీతముగఁ జంపి యూరొరవి దేశమునందు ప్రతిష్ఠ చేసి తద్యా
త తనయుఁ బేరు పోడగలదాయము బిట్టర గద్యవంబున
ప్రతిముఁడు వాని [దా] మొగదుపల్లియు పంౘ్రెను నేలునివ్వఁడే ।

చ. అరుదగునట్టి యెఱ్ఱనృపునంగన కామమసానియొక్క మే
ల్గరుదని బేతభూవిభునిఁగా గతివల్లభు బిన్నవానిఁదాఁ
బరగఁగఁ జేతఁబట్టి ఘనుబల్లవరాయని [1] యన్వయాబ్జ, భా
స్కరవిభు చక్రవర్తిగని కాకతినిల్పుట కోతి సేయదే ।

ఉ. కాల(ర)కకాలుఁడై పడపె కాదయ నాయకుఁ జంపినూరఁడ
వ్వేలుపుఁగొండ రవ్వ నృపువేలువుగొండన నిల్చివానిచే
మేలుగమూడముప్పయిని మేలుగ నేరెడు బోదిపాడునుం
మేలుగ టుమామావిడులు మేలుగ రెండెడయ రాజసంగడై

సూత్రధారి కొమ్మోజబరహ శ్రీశ్రీశ్రీ.
అడపగట్టు దేవరకు శేను.

---

1. యాఁచిబోశ్చు. 2. మా...............శిబాప్త యంగతుల్.

ఈ శాసనమున పేర్కొనబడిన బేతరాజు కాకతీయ ప్రథమ రాజులలో తొలివాడు. ఖాజీపేటశాసనమున కాకతీయ వంశక్రమమును చర్చించుచు వ్యాసకర్త ఈక్రింది వంశక్రమము నిచ్చియున్నారు:

1. మొదటి బేతరాజు.

శా. శ. 950. చలమర్తిగండఁడు (కాకతిపురాధీశ్వరుఁడు చోళులను జయించి రాజ్యలక్ష్మిని పొందెను.)

మొదటి[1] ప్రోలరాజు శా. శ. 975.

త్రైలోక్య మల్లరాజువద్ద నుండి అనుమకొండ విషయము పొందెను. చక్రకూటము, కొంకణదేశమును, కొండవర్తి దుర్గము, గుణసాగరపురము మొదలగువానిని జయించెను.

రెండవ[1] బేతరాజు (విక్రమచక్రి.)

శా. శ. 1001 - 1012 చోళులను, మాళవులను జయించెను.
దుర్గ[1] నృపతి కేకత్రిభువనమల్లుఁడు.

శా. శ. 1019 - 20 చలమర్తి గండదారిద్ర్య విద్రావణ బిరుదాంకితుఁడు. (1097 - 1117).

రెండవ[1] ప్రోలరాజు (చలమర్తిగండ శా. శ. 1039, 1043), రుద్ర[1] దేవుఁడు. శా. శ. 1081. (1117 - 1158.)

---

1. భారతి వృషస్రావణము - శ్రీ మట్లూరి వెంకటరామయ్యగారు. (ఆగష్టు 1941) 189 - 195 పుటలు.

ఈ శాసనము శా. శ. 1012 సరియగు క్రీ. శ. 1090 నాటిది. ఇది బైరంపల్లి గ్రామమున నాడ్లికవాడను దుర్గనృపతి శేక త్రిభువనమల్లుడు వేయించినది.

శాసనముల మూలమున నెఱుఁగవచ్చుచున్న కాకతి రాజుల కాలముగూర్చి వివాదము లేకుండుటచేతను బేతరాజునకు నాల్గవ తరము వాఁడగు దుర్గనృపతి క్రీ. శ. 1090 ప్రాంతమున నుండుటచేతను, నీ శాసనమున ప్రస్తుతుఁడగు బేతరాజు క్రీ. శ. 1028 (శా. శ. 950) ప్రాంతమున నున్నవాఁ డనుటకు సందియము లేదు. బేతభూపతి రాజ్యారంభ కాలమున బేతరాజరాజ్య మితరరాజుల యాక్రమణ సందర్భమున విరియాల కామసాని, తన కొమారుఁడగు సూరభూపతి సహాయమున నాతని తిరిగి పునఃప్రతిష్ఠితుని చేసియుండవచ్చును. కావున నీ శాసనకాలము క్రీ. శ. 1000 ప్రాంతము కావచ్చును.

ఈ శాసనమున మూఁడు చంపక మాలలును, ఉత్పలమాలికలు రెండును గలవు. శాసనమునందలి ముఖ్యాంశము స్పష్టముగా తెలియుచున్నను, సగము భాగమున గల యర్థము స్పష్టమగుటలేదు.* ఆ శాసన ప్రతిబింబముకూడ నిందుతో ప్రకటించుచున్నాను. ఈ శాసన విషయమును సవిమర్శనముగా నెఱుంగుటకు నాంధ్ర కవితరంగిణిలో చేసిన పరిశ్రమ ప్రశంసనీయమై యున్నది. ఎట్లయిన నీ శాసనము నన్నయకు ముందునాఁటిదనియే చెప్పవగును.

---

* ఈ శాసనశిలను ప్రత్యక్షముగా బరిశీలించి ప్రతిబింబమును తీసిన ప్రసిద్ధాంధ్ర దేశీయ చారిత్రకాచార్యులు శ్రీమల్లంపల్లి సోమశేఖర శర్మగారుని యభిప్రాయమునే తెలిపియున్నారు. అందుచేత శాసనమునందలి శబ్దార్థవివరణ మీయలేదు.

# తెనుఁగుకవుల చరిత్ర

## ద్వితీయ ఖండము.

### నన్నయ యుగము—క్రీ. శ. 1000 - 1100.

1. వేతన భట్టు - క్రీ. శ. 1022. కోరుమిల్లి శాసనపు రగడ.
2. నన్నయ భట్టు - క్రీ. శ. 1054. } మహాభారతము. ఆది, సభా,
3. నారాయణ భట్టు } అరణ్య పర్వ భాగములు.
4. భీమన భట్టు క్రీ. శ. 1065 సోమలదేవి శాసనము.
5. పవపతి లేక శ్రీనాథుఁడు క్రీ. శ. 1075. దీర్ఘాసి శాసనము.
6. శాసనకవి—రావిపెంట్ల శాసనము.

### ఉపోద్ఘాతము.

తెనుఁగు భాషాసాహితీవిశిష్టతను, సక్రమమగు చారిత్రకపరిణామమును తెలిసికొనుటకు మనము తొలుత కన్నడభాషా సాహితీచరిత్రమును, సాహిత్యపథకమును గూర్చి తెలిసికొనుట యావశ్యకము. దీనికి ముందుగా తెనుఁగుసాహితీపరిణామతత్త్వము నెఱుంగుట యావశ్యకము. తెనుగుసాహిత్యము రెండు విధములగు విశిష్టసంప్రదాయములు గలది: (1) దేశిసంప్రదాయము, లేక దాక్షిణాత్యసంప్రదాయము. (2) మార్గము, లేక సంస్కృతలక్షణ సంప్రదాయము. సాహితీసంప్రదాయము లిట్లు రెండువిధములగుటకు తెలుఁగు దాక్షిణాత్యభాషయగుటయే కారణము. దాక్షిణాత్యభాషలను తమిళము, తెలుఁగు, కన్నడము, మలయాళము, తుళు—వీనిలో తెలుగుకన్నడములు రెండును నన్నెచోడుని కి రెండు సంప్రదాయములతో వెలసినవి. [illegible] కారణములు—(2) తెలుఁగు కన్నడములు మాటలాడు ప్రదేశ

ములు నైసర్గికముగ నొకే భూభాగమునకు చెందియుండుట. (2) భాషా తత్త్వము ననుసరించి యొకే భాషాకుటుంబమునకు చెందుట. (3) భాషకు స్థిరత్వము కలుగజేయు లిపి యేకరీతిగ నుండుట. (4) సాహిత్యరూపమునకు శాశ్వతత్త్వము గలుగజేయు వ్యాకరణచ్ఛంద స్సంప్రదాయము లొకటి యగుట. (5) రాజకీయముగ గొంతకాల మొక యేలుబడిలో నుండుట. (6) సాంఘికముగ, మతవిషయముగ పరస్పరసంబంధము దృఢమగుట, అనునవి యని చెప్పనొప్పును.

కన్నడవాఙ్మయముయొక్కయు, తెనుఁగువాఙ్మయముయొక్కయు చారిత్రకక్రమపరిణామమును గమనించిన రెండింటికినిగల పరస్పరసంబంధము, ప్రత్యేకతయు మనకు స్పష్టము కాగలదు. చారిత్రకము సారస్వతమున గ్రంథరచన తెలుఁగుకన్న మున్నే కన్నడమున ప్రారంభమైనది. అత్యంతసన్నిహితత్వముచేత తెలుఁగువారు కన్నడమునుండి పద్ధతులను గ్రహించినను, వానిని తెనుఁగుభాషకు, తెనుఁగుజాతికి నైసర్గికములగు సంప్రదాయములతోడను, సంస్కారముతోడను మేళగింపజేసి, గీతిసాహితీ కవితలలో తెలుఁగునకు దాక్షిణాత్యవాఙ్మయప్రపంచమున ప్రత్యేక శాశ్వతస్థానము గడించిరి.

తెలుఁగున నన్నయనాటినుండి తిక్కన వఱకు వెలసిన వాఙ్మయశాఖలలో ప్రచురముగనున్న చంపూకావ్యములును, శతకములును, శాస్త్రీయ గ్రంథములును కన్నడ వాఙ్మయము ననుసరించి వెలసినవి.

చంపూశబ్దము దండి కావ్యాదర్శమున నున్నను నది ద్రవిడ భాషాపదమని చెప్పనొప్పును. సంపూ - చంపూశబ్దమునకు కన్నడమున, తెలుఁగుభాషలోను 'కలయిక, మనోహరము' అను నర్థములు గలవు. దీనికి 'చంబూ' అని రూపాంతరము. జంబూ, అని ప్రావలో జైమినిభారతము 1-107 లో గలదు. చంపూకావ్యము గద్యపద్యకావ్యములకలయికయే గావునను, నిట్టి కలయికగల గ్రంథములు సంస్కృతభాషలో దండికన్న ముందు, అనగా క్రీ. శ. 7-వ శతా

ద్దియుండు ప్రాచీనసంస్కృతమున కానరాలేదు కావునను నీశబ్దము దాక్షిణాత్యసాహిత్యమునందు రూఢమైనది. దండి దాక్షిణాత్యుఁడే గావున, నాతనికి లక్ష్యములప్పటికి కన్నడమున వెలసిన చంపూకావ్యములని చెప్పనగును.

## కావ్యరచన - చంపూపద్ధతి

| కన్నడము : | తెలుఁగు : |
|---|---|
| ఆదిపంపమహాకవి. పంపభారతము లేక విక్రమార్జున విజయము. క్రీ. శ. 941. | క్రీ.శ. 1054. నన్నయభట్టు. తెలుగు మహాభారతము (ఆది, సభా, అరణ్యపర్వభాగము.) |
| ఆదిపురాణము | 960. సర్వదేవుఁడు. గ్రంథము పూర్తిగ లభ్యము కాలేదు. లక్షణ గ్రంథములలో నుదాహృతము. |
| గుణవర్మ — శూద్రకము క్రీ. శ. 900. (కన్నడమున పూర్తిగా లభ్యము కాలేదు.) | 1100. శూద్రకరాజ చరిత్రము. లక్షణగ్రంథోదాహృతము. |
| అభినవపంపఁడు, లేక నాగచంద్రుఁడు. పంపరామాయణము. క్రీ. శ. 1105 | 1200. మంత్రి భాస్కరుఁడు రామాయణము. |
| నాగవర్మ. కాదంబరి. క్రీ. శ. 984 | 1100. కేతన. కాదంబరి. (గ్రంథము పూర్తిగా లభ్యము కాలేదు. లక్షణసంకలన గ్రంథములలో నుదాహృతము.) |

| | |
|---|---|
| దుర్గసింహుడు. పంచతంత్రము క్రీ. శ. 1025 | 1230. పంచతంత్రము. మడికి సింగన సకలనీతి సమ్మతములో నుదాహృతము. గ్రంథము పూర్తిగా లభ్యము కాలేదు. |
| పొందరసు అభినవ దశకుమార చరిత్ర. | అభినవదండి కేతన—దశకుమార చరిత్ర |

శ త క ము లు

| | |
|---|---|
| చంద్రచూడామణి శతకము 1079 క్రీ. శ. నాగవర్మాచార్యుడు | 1160 క్రీ. శ. శ్రీగిరిమల్లికార్జున శతకము. మల్లికార్జున పండితారాధ్యుడు. |
| హరీశ్వరుడు. పంపాశతకము. 1165 | 1200. దీనిననుసరించి పాల్కురికి సోమన వృషాధిపశతకము, అన్నమయ్య సర్వేశ్వరస్తుతి (క్రీ. శ. 1242.) |

శాస్త్రీయగ్రంథములు - ఛందస్సు

| | |
|---|---|
| నాగవర్మ ఛందోంబుధి. 984. | 1100. మల్లియ రేచన. కవిజనాశ్రయము. |

వ్యా క ర ణ ము

| | |
|---|---|
| రెండవనాగవర్మ కర్ణాట భాషాభూషణము 1145 1 | 1260 కేతన ఆంధ్రభాషాభూషణము. |

1. కన్నడ కవుల కాలనిర్ణయములు కర్ణాటక కవి చరిత్రమునుండి గైకొనబడినవి.

## కేవలశాస్త్రగ్రంథములు

కీర్తివర్మ - గోవైద్యము 1100

రాజాదిత్యుఁడు-గణితశాస్త్రము 1190

రట్టకవి 1300 రట్టమతము[2]

అభినవచంద్రుఁడు - అశ్వశాస్త్రము 1400

1400 నారనమంత్రి-పశువైద్యము

1280 పావులూరి మల్లన - సారసంగ్రహగణితము.

1356. దోనయామాత్యుఁడు - సస్యానందము.

1430. మనుమంచి భట్టారకుఁడు- అశ్వశాస్త్రము.

## చేతనభట్టు - క్రీ. శ. 1022

రాజరాజనరేంద్రుని రాజ్యకాలమున తొలిదినములలో నీతఁడు శాసనరచయిత. ఈతడు రచించిన "కోరుమిల్లి" శాసనము క్రీ. శ. 1022 లో రాజనరేంద్రుఁడు పట్టాభిషిక్తుఁ డైనపుడు చంద్రగ్రహణకాలమున చీడమార్యుఁ డను బ్రాహ్మణునికి కోరుమిల్లిగ్రామ మగ్రహారముగా నొసర్చి దానము చేసిన విషయము తెలుపుచున్నది. (ఈ గ్రామము ప్రస్తుతము తూర్పుగోదావరిజిల్లాలోని రామచంద్రపురము తాలూకాలో నున్నది.)

2. దీనిని అయ్యలరాజు, అయ్యల భాస్కరకవులు "రట్టమతము" అను పేర క్రీ. శ. 1769 లో తెనిగించిరి.

ఈ శాసనము తెనుఁగువారికి పుణ్యదినమగు రాజరాజేంద్రుని పట్టాభిషేకము (19-7-1022) తెలుపుటయేగాక నన్నయకు ముందు తెనుఁగుకవు లుండిరని తెలుపుచున్నది. ఈ శాసనమున సంస్కృత శ్లోకములు, సంస్కృతగద్యభాగమైన వెనుక సంస్కృతచ్ఛందస్సునకు విలక్షణమగు నొక దేశీయచ్ఛందస్సులో సంస్కృతభాషలో నొక ఛందోభేదము కలదు. అది యిది:

| | | |
|---|---|---|
| తస్మై సమస్తజనతావిశేషగుణాయ | ... | 1 |
| రైనుతశ్రితమహీదేవదేవగణాయ | ... | 2 |
| విప్రాన్వయాబ్ధిశశిభృత్ ప్రతిచ్ఛందాయ | ... | 3 |
| విద్వజ్జనాధికృతవిశ్రుతానందాయ | ... | 4 |
| జన్మప్రభృతిగీతవేదాంతతత్త్వాయ | ... | 5 |
| సన్మనోనసతివాస్తవ్యాత్మసత్త్వాయ | ... | 6 |
| లంభితగురుత్వపరిలాలితచరిత్రాయ | ... | 7 |
| నుంభితమతిస్థగితజీవభృగుపుత్రాయ | ... | 8 |
| సిద్ధనిజనాథకృతసేవితమనీషాయ | ... | 9 |
| శుద్ధమతిదూషితసమస్తజనదోషాయ | ... | 10 |
| సంతతారాధితనిజస్వామిపాదాయ | ... | 11 |
| చింతితమనస్థసుఖదాభూతపాదాయ | ... | 12 |
| హోమధూమవినిర్గతామితకలంకాయ | .. | 13 |
| ధీమత్ ప్రగీతరుచిరస్వనామాంకాయ | ... | 14 |
| సకలమునిగణానుతావస్తంభసూత్రాయ | ... | 15 |
| తత్ర సంగీతభారద్వాజగోత్రాయ | ... | 16 |
| సప్తతంతుకృతయూపస్తంభశోభాయ | ... | 17 |
| సప్తాశ్వరూపసదృశాత్మతనులాభాయ | ... | 18 |
| నిత్యజనతోచితనుసత్యగుణయుక్తాయ | ... | 19 |
| సత్యభిలషితకార్యసంపత్తిసక్తాయ | ... | 20 |
| పరమపురుషార్థసంపాదనపటిష్ఠాయ | ... | 21 |

పరమేశ్వర్యాశ్రయణపాలనపరిష్ఠాయ ... 22
సకలార్థశాస్త్రపరినిష్ఠితవినోదాయ ... 23
సుకుమారతాధికవరోజనిత పాదాయ ... 24
భారాకరేణాగ్రహారీకృతః శ్రీరు
మిల్లినామ్నగ్రామమిందూపరాగేణ
దత్తో మహామాచంద్రతారం పరిష్కృత
తస్యానధిన్యా త్రిరేపోచ్య తేరాద్య.

ఆ పిమ్మట పరిహార్దులు గలవు. తరువాత 'అష్ట వి కటకేశో రాచయ పెద్దేరితనూజకర్తా కేశవభట్టః కావ్యానాం లేఖకోస్య గండాచార్యః' అని శాసనరచయిత, శాసనోత్కీర్ణకుని పేరు తెలుప బడినవి.

పై భాగమున 24 పాదములలో అంత్యానుప్రాస కలదు. మఱియు 2, 3, 4, 16 పాదములలో ఆదిప్రాస లేకున్నను తక్కిన వానియందీ నియమము పాటింపబడినది (అన్న - సన్న - లంభిత - సంభిత...) 1, 4, 6, 7, 9, 11, 18, 20, 21, 22—వీనియందు యతినియమము, అనగా తుల్యాక్షరము వచ్చుట పాటింపబడినది. 12 పాదములో 'హోమ-అమిత' అని ప్రాసయతి కలదు. ఇది 24 పాదములు గల రగడభేదము. ఈ రగడలు సంస్కృతభాషలో లేవు. కన్నడభాషయందు, తెనుఁగునందు కలవు. సంస్కృతభాషలో నింతకు ముందు, క్రీ. శ. 940 ప్రాంతమున సోమదేవసూరి 'యశ స్తిలక' చంపువున రచించిన 'రగడ' నీవఱకే విద్వల్లోకమున కెఱుక పఱచినాఁడను.

పై రగడ మాత్రాచ్ఛందస్సులలో విజయభద్రరగడ యను పేరు గలది. ఇది 5 మాత్రలకు విఱుగును. గాన ఖండగతి గలది. దీనికి జంపెతాళము - నియతము.

తస్మైశ్రీన-మస్తకన, శాదిశే-వగుణాయ. ఈ గణములలో గురు లఘువు లన్నియు లఘువులుగా పరిగణించిన మన 10 రెట్లు 5 మాత్రలుగా విఱుగునో తెలియగలదు.

తస్మైశ్రీన-2 + 2 + 1; మస్తకన-2 + 1 + 1 + 1; శాదిశే-2 + 1 + 2; వగుణాయ-1 + 1 + 2 + 1.

కాబట్టి పైరగడ రచించినయాతఁడు తెనుఁగుకవి యగుట స్పష్టము. భాష సంస్కృతమైనను తెనుఁగుకవి కాలక్షణము లిందుం డుటచేత, రచయిత తెనుఁగుకవి యని నిశ్చయముగ చెప్పవచ్చును. వేతనభట్టు నన్నయకు ముందున్న యొక తెనుఁగుకవి.

ఇతని పేరు "చేతనభట్టు" అని యీ తరువాతివారు వ్రాయు చున్నారు. కాని యీ శాసనప్రతిబింబములో 'వే' స్పష్టముగా కాన వచ్చుచున్నది. మొట్టమొదట దీనిని ప్రకటించిన ఫ్లీటుదొరవారు లిపిని సరిగ పరిశీలింపకపోవుటచేతను, వారు వ్రాసినదానినే యితరు లనుసరించుటచేతను నిట్టి విపర్యాస మేర్పడినది. రాజనరేంద్రుని కాలమునాటి యితరశాసనములనుబట్టి యీతని పేరు "వేతనభట్టు" అని తెలియుచున్నది.

## 2. నన్నయభట్టు - క్రీ. శ. 1050.

చారిత్రకముగ నిర్వివాదముగ మనకు తెలిసిన తొలికవి నన్నయభట్టు. నన్నయకు ముందుకాలమునను, సమకాలికముగను తెలుఁగుకవులు వెలసినను, వారిగ్రంథములు మనకు లభ్యము కాక పోవుటచేతను, నన్నయరచిత మహాభారతభాగమే తరువాతి సాహితీ పథకమున కాధార మగుటచేతను, దేశి మార్గకవితారీతులచే, రెండు విధములైన యాంధ్రసాహితీప్రపంచమున, నన్నయామాపన్నమై, తిక్కన మహాకవిచే పునర్నిర్మాణము గావింపబడిన మార్గకవితారీతియే ప్రధానమై, పరంపరాయాతముగ నాదరణీయ మగుటచేతను, నన్నయనే

యాదికవిగను, ఆంధ్రకవితావతార ప్రథమతీర్థముగను, నాంధ్రకవితా సృష్టికర్తగను, వాగనుశాసనునిగను తరువాతి కవులందఱును గీర్తించినారు. కాని యుపలబ్ధములగు సాధనసామగ్రి ననుసరించి చూడగా నన్నయను గూర్చి మనకు సత్యమగు చరిత్రకన్న, నితరులచే నారోపితమైన చరిత్రయే హెచ్చుగా నిలిచిన దని చెప్పనొప్పును. క్రీ. శ. 1656 సంవత్సరమున అప్పకవీయము రచితమైన కాలమునుండి, నన్నయ చరిత్ర మఱుగుపడి పెక్కు వివాదముల కాస్పదమై, ఒక ప్రత్యేక వాఙ్మయమ్ముగా బరిణమించినది.

కాని నిష్పక్షపాత మగు చారిత్రకదృష్టితో బరిశీలించిన మనకు నన్నయను గూర్చియే గాక, ప్రాచీనాంధ్ర భాషాసాహితీ సంప్రదాయములే గాక, రాజకీయ, మతసాంఘికాది వ్యవస్థల విశేషములుగూడ నెఱుకపడు ననుటకు సందియము లేదు.

1. కాలము—నన్నయ తూర్పు చాళుక్యరాజశ్రేష్ఠుఁడును రాజమహేంద్రబిరుదాభిరాముఁడు నగు రాజరాజనరేంద్రుని కాలమున (క్రీ. శ. 1022-1061) విలసిల్లినవాఁడు. సంస్కృత మహాభారతము ఆది సభాపర్వములును, ఆరణ్యపర్వమున కొంతభాగమును (4-132) రాజరాజనరేంద్రు నాదేశానుసారముగ తెనుఁగున వ్రాయుటయే గాక, శాసనకర్తయై నందమపూఁడి, మంచశాసనములను లిఖయించినాఁడు. ఇవి చారిత్రకముగ నిరూపితములు.

2. నన్నయభట్టు - శబ్దోత్పత్తి:—భారతములో నన్నయభట్టు 'నన్నపార్యు' (ఆది 1-9) అనియు, 'నన్నయభట్టు' (ఆది 1-25) అనియు, నాశ్వాసాంతగద్యలలో 'నన్నయభట్టు' అనియు తన్ను పేర్కొనినాఁడు. అతఁడు వ్రాసిన శాసనములలో "కావ్యానాం కర్తా నన్నయభట్టో" అనియు, "నన్నియభట్టో" అనియు లిఖంచినాడు. దీనినిబట్టి నన్నయభట్టు వేఱు, నన్నియభట్టు వేఱు అను నొక విమర్శకాభిప్రాయము వెలువడినది. ఇది కొంతయును ప్రామాదిక మను

టకు సందేహము లేదు.[1] వ్రాత ప్రతులకన్న శిలాశాసనము లెక్కువ ప్రామాణికములు. కావున నన్నియభట్టశబ్దము గ్రాహ్యమే. మఱియు శబ్దవ్యుత్పత్తి ననుసరించి, ప్రాచీననామసామ్యమును బట్టి నన్నియ రూపముకూడ సరియైనది. కల్లియ, ఐక్కియ, నన్నియ, మల్లియ, బొద్దియ, దామియ, పేరియ అను తత్సమేతరపదములలో 'ఇయాం'త రూపములు ప్రాచీనకాలములో విరివిగా వాడుకలో నుండెను. ఇవి క్రమముగా కల్లయ, ఐక్కయ, నన్నయ, మల్లయ, బొద్దయ, దామయ, పేరయ అను అయాంతరూపములుగా మాఱినవి. తత్సమములగు రామ, భీమ, సోమ మొదలగునవి రామియ, భీమియ, సోమియ అను రూపములై వెనుక రామయ, భీమయ, సోమయగా మాఱినవి.[2] ప్రాచీన సంప్రదాయము ననుసరించి ఇయాంతరూపములు సరియైనవి. నన్నచోడపదమట్లే - నన్నిచోడ అని వ్రాతలలో ప్రయుక్తమైనది. కావున నన్నయ, నన్నియలు వేఱుకారని స్పష్టమగుచున్నది.

నన్నయభట్టు అను సమాసపదములో నన్ని + అయ + భట్టు అను మూఁడుపదములు గలవు. ఇందు నన్ని అనునది దేశ్యము; 'అయ' అనునది తద్భవము. భట్టు శబ్దము అదంతమైన సంస్కృత పుల్లింగశబ్దము తత్సమము. కాబట్టి నన్నయభట్టు పేరు తెనుఁగు పేరనియు, తెనుఁగు అనగా నన్నయభట్టు కాలమున, తత్సమ తద్భవ దేశ్యయుక్తమైన భాషయనియు గ్రహింప నగును.

నన్ని-నన్ని పదము ద్రవిడకర్ణాటకభాషలో గలదు. నణ్ణి-తమిళము; నన్న-కన్నడము. ఆయా భాషలలో దీనికి మంచితనము, శీలము, ప్రియము, సత్యము మున్నగు నర్థములు గలవు. తెనుఁగున నన్ని పదము

టీకా వివరణము :

1. ఆంధ్రమహాభారతరచనాకాలము. భారతి, సంపుటము 18, సంచిక 11, (1941-నవంబరు) పుట 440. "నందంపూడి శాసనకర్త వేఱు భారతాంధ్రీకర్త వేఱు".

2. ఇయ, అయ, అన, అనునవియే తెలుఁగులో పురుషనామవాచకములుగ నెక్కుడు ప్రయుక్తమగుచున్నవి.

ప్రత్యేకముగ నీ యర్థమున లేకున్నను, 'ననుపుకాదు' మొదలగు పదములలో నిందులో ప్రియము అనునర్థము గలిగియే యున్నది. నన్నయభట్టు సహాధ్యాయి నారాయణభట్టు నన్నినారాయణు డని నందమపూడి శాసనమున గలదు. నన్ననగంధవారణము అను బిరుదమున నన్నవకూడ నిట్టిదియే. కాని నేను ప్రత్యేకముగ నన్నయ పేరుతో నీశబ్దము కానరాకుండుటచే నిది కన్నడమునుండి తెలుగులోని కొంతకాలమున వ్యాప్తిలోనికి వచ్చిన శబ్దమని చెప్పనొప్పను.

అయ:—ఇది ఆర్యశబ్ద తద్భవము - తెలుగున గల 'వలవల గిలకో' పలుకుబడిచే 'ఆయ్యా' అయ్య అయినది. అదియే 'అయ' అయినది.

భట్టు:—ఇది భట్టః అను సంస్కృత పుల్లింగ రూపము. ఇది నన్నయకు లాంఛనపదమని యొక విమర్శకాభిప్రాయము.3 'కాళిదాసునకు దీపకాళిదాసు, శ్రీకంఠునికి భవభూతి, దండికి దండ శబ్దోపయోగము, మాఘునికి ఘంటామాఘుఁడు లాంఛనపదములైనట్లు ఇదియును కాదగును. దీనికి కారణము లేకపోలేదు. నన్నయభట్టీ శబ్దమును పెక్కుసారులు ప్రయోగించినాఁడు.4

---

3. నన్నయభట్టారకుడు-భారతి ధాతుపువ్యయము సంపుటము 14. సంచిక, 1 93, 94 పుటలు.)

అగ్ని భట్టారకుడు (ఆది. 1, 2, 3, 6 ఆశ్వాసములు సభా. 1)

| | | |
|---|---|---|
| బ్రహ్మ | ... | (ఆది. 7. ఆ) |
| విష్ణు | ... | ( — 8 ఆ.) |
| ,, | ... | (అర. 3 ఆ.) |
| భర్గ | ... | (1 — 1 ఆ.) |
| వాయు | ... | ( ,, 23 ఆ.) |
| వ్యాస | ... | (ఆది. 3, 4, 7.) |

4. నన్నయ ననుసరించి శ్రీనాథుఁడు నీశబ్దమును పలుమారులువాడియున్నాఁడు. తాను శ్రీనాథభట్టసుకవి నని చెప్పికొన్నాఁడు.

నారాయణభట్టుకూడ భట్టశబ్దము లేక నన్నినారాయణుఁడని పేర్కొనబడినవాఁడు. కావున నిది లాంఛనపదముగనే యున్నట్లు తోఁచుచున్నది. నవీనమార్గనిర్మాత యగువానికి 'భట్టారక' బిరుదము గలదని సంప్రదాయము. తెనుఁగున దేశభాషాకవిత్వమున నూతన మార్గోపదేశకుఁడగుటచే, నన్నయకు భట్టారకబిరుద మొప్పియుండు ననుట సమంజసమే యగుచున్నది. ఇది క్రమక్రమముగా నామములకు నుపపదముగా చేర్పబడియుండును. మల్లికార్జునభట్టు-హరిభట్టు-ఫణిభట్టు-మనుమంచి-భట్టు జయంతిరామభట్టు-కాతమభట్టు.

పూర్వచాళుక్య రాజ్యకాలమున శాసనకర్తలలో కేశవభట్టు, అయ్యనభట్టు, భీమనభట్టు మొదలగు భట్టోపనామాంకితు లుండుట చేత నీభట్టపద మాకాలమున నొక విశేషవిశిష్టతా సూచకమని చెప్పనొప్పును.

నన్నయకులము :—నన్నయ తన్నుగూర్చి భారతావతారికలో ప్రథమపురుషములో—

సీ. తనకులబ్రాహ్మణు ననురక్తు నవిరత
జపహోమతత్పరు విపులశబ్ద
శాసను సంహితాభ్యాసు బ్రహ్మాండాది
నానాపురాణ విజ్ఞాననిరతు
పాత్రు నాపస్తంబసూత్రు, ముద్గలగోత్ర
జాతు, సద్వినుతావదాతచరితు
లోకజ్ఞు నుభయభాషాకావ్యరచనాభి
శోభితు సత్ప్రతిభాభియోగ్యు
నిత్యసత్యవచను, మత్యమరాధిపా
చార్యు సుజను నన్నపార్యుఁ జూచి
పరమధర్మవిదుఁడు వరచాళుక్యాన్వయా
భరణుఁ డిట్టు లనియె కరుణతోడ.

పై కాలిలో కులబ్రాహ్మణశబ్దము పెక్కువాదముల కాస్పద మైనది. మఱియు నన్నయ నియోగియా, వైదికుఁడా యను చర్చకు నిదియే మూలమైనది. నన్నయకాలమున బ్రాహ్మణులలో నియోగి వైదికవిభేద మున్నట్లు కానరాదు. నేఁడిరువదియవ శతాబ్దమున గల నియోగివైదికవిభేదములు, కక్షలు, పాక్షికాభిప్రాయములను పుర స్కరించుకొని, 9 శతాబ్దములక్రిందట నున్న సాంఘికవ్యవస్థలను నవీన దృష్టితో విమర్శించుట యసమంజసము, అన్యాయము. ఇది సరియగు చారిత్రకపద్ధతి కాదు. మఱియు, తరువాతి కవులలో మహాప్రసిద్ధులైన తిక్కన, ఎఱ్ఱన, శ్రీనాథుఁడు, పోతన మొదలైన వారిలో నెవ్వరును తాము నియోగులమని కాని, వైదికులమని కాని చెప్పుకొనలేదు ఇట్లు చెప్పుకొనుట నవీనకాలమున నేర్పడినది. ఇంకొక విశేషముకూడ నీసందర్భమున గమనించవలసియున్నది. ఆయాకాలములందు ప్రయు క్తములైన పదములకు నప్పటి యర్థములనే చెప్పి సమన్వయింపవలెను గాని యాపదములకు కాలక్రమమున మార్పుచెందిన యర్థములను సమన్వయింప జేయుటవలన నిట్టి చిక్కులేర్పడుచున్నవి మన విమర్శ కులు గ్రహింపలేదు. 'కులబ్రాహ్మణుఁ' అనగా కులక్రమాగతముగా నా యా రాజకుటుంబముల నాశ్రయించిన బ్రాహ్మణవంశీయుఁడని యర్థము. ఇది డెబ్బదిరెండు నియోగములలో నొకటి. కావున నా కాలమున నిది యొక నియోగవృత్తియే. కులబ్రాహ్మణుఁడనగా పురోహితుఁడని యర్థ ముగ మారుటయు, నియోగులనగా కేవలము లౌకికవ్యవహారములు చేయువారే యను నర్థమున నియత మగుటయు, పురోహితవృత్తి కొంచెము హీనముగను, లౌకిక వృత్తి కొంచె మున్నతస్థితిగను నేఁడు రూఢియగుటయు నీచర్చకు గారణమైనది. తెలుఁగున చారిత్రక సార స్వతచర్చలలో వాదబలముకన్న వాదిబలమే ప్రస్ఫుట మగును. కాబట్టి నియోగులు నన్నయ తమ శాఖకు చెందినవాఁడని యుపపత్తులు జూప, వైదికులు నన్నయ తమ శాఖకు చెందినవాఁడే యని యుపపత్తులు చూపి తమతమ పంతములను నెగ్గించుకొనిరి. ఇట్టి పట్టుదలచే సత్యము వెల్లడి కాదయ్యెను.

నన్నయ యాంధ్రబ్రాహ్మణుఁడు గావున కులమును గూర్చి యిట్టి వివాదములు, చిక్కులు వచ్చిన వని కొందరు విమర్శకులు నన్నయ యాంధ్రుఁడుగాఁడని, కర్ణాటకుఁడని వ్రాసి యీ సమస్య నొక్క త్రుటిలో విడఁగొట్టిరి.

## నన్నయ్య భారతభాగము - ఛందస్సు

నన్నయరచిత భారతభాగమున నీక్రింది వివరించినరీతి గద్య పద్యములు గలవు—

| పర్వము | ఆశ్వాస సంఖ్య. | గద్యపద్య సంఖ్య |
|---|---|---|
| 1. ఆదిపర్వము | 8 ఆశ్వాసములు | 2091 |
| 2. సభాపర్వము | 2 ,, | 618 |
| 3. అరణ్యపర్వము | 4 ఆశ్వాసములు<br>142 పద్యములు | 1300 |
| | | 4009 |

పై వానిలో నాశ్వాసాంతగద్యములు 13 ను, ప్రక్షిప్తములు 12 గద్యపద్యములును, కృత్యాది సంస్కృతశ్లోకము పోగా మిగిలినవి—

4009—26 = 3983.

| | |
|---|---|
| ఇందులో పద్యములు | 2487 |
| గద్యములు | 1496 |
| | 3983 |

---

"నన్నయ పేరుకూడా అనాంధ్రమేను. నన్న అంటే అరవంలోను, కన్నడం లోను తండ్రి అని అర్థం. ఇది తెలుగులో లేనేలేదు. ఇతడు (నన్నయ) తమిళుడో, చాళుక్యుల ప్రధాననగరమైన కల్యాణపురి ప్రాంతాలనుండి వచ్చిన కర్ణాటకుడో అయివుంటాడని వ్యక్తమవుతున్నది" (పల్నాటి వీరచరిత్ర, ద్వితీయభూమిక 1940.)

పద్యములలో సాంస్కృతికములు — అక్షరచ్ఛందస్సులు — వృత్తములు.

| | |
|---|---|
| శార్దూలము | 18 |
| మత్తేభము | 61 |
| ఉత్పలము | 184 |
| చంపకము | 240 |
| మత్తకోకిల | 26 |
| తరల | 25 |
| స్రగ్ధర | 1 |
| మహాస్రగ్ధర | 2 |
| మానిని | 2 |
| కవిరాజవిరాజితము | 2 |
| మాలిని | 7 |
| పృథివి | 5 |
| వసంతతిలకము | 3 |
| స్వాగతము | 2 |
| తోటకము | 1 |
| పద్మకము | 1 |
| ద్రుతవిలంబితము | 1 |
| వనమయూరము | 1 |
| అంబురుహము | 1 |
| రథోద్ధతము | 1 |
| మణిభూషణము | 1 |
| లయగ్రాహి | 3 |
| దండకము | 1 |
| | 589 |

దేశీయచ్ఛందస్సు—మాత్రాచ్ఛందస్సు—జాత్యుపజాతులు.

| | |
|---|---|
| కందములు | 1219 |
| ఆటవెలదులు | 195 |
| ఉత్సాహ | 4 |
| మధ్యాక్కరలు | 39 |
| సీసములు | 251 |
| తేటగీతి | 177 |
| తరువోజ | 12 |
| మధురాక్కర | 1 |
| | 1898 |
| | 1898 |
| | 589 |
| పద్యములు | 2487 |

నన్నయ వాడిన వృత్తములో చంపకములు హెచ్చు. జాతులలో కందములు హెచ్చు.

గద్యములు—

నన్నయవచనభాగములలో నొక విశేషము గలదు. 'పద్యభాగవద్వృత్తగంధి' అను వామనుని సూత్రవృత్తి ననుసరించి నన్నయ వచనమును ప్రారంభించుపట్టుల పద్యమువలెనే నడిపించును.

ఆదిపర్వము—

1—88. వ. అని యడిగి వాని యనుమతంబున సౌమ్యశ్రవసు.

ఇది

క. అని యడిగి వానియనుమత

మున సౌమ్యశ్రవసు......

అని కందపద్యపాదములుగా నగును.

2-83 వ. ఇట్టి మహోత్పాతంబులు పుట్టిన సురపతి...

ఇది

క. ఇట్టి మహోత్పాతంబులు
పుట్టిన సురపతి......

అని కందపద్యపాదములుగా నగును.

4—14 వ. ఇట్లు పెక్కు మృగంబుల నెగచి చంపెను వేడుక.

ఇది—

తే. గీ. ఇట్లు పెక్కుమృగంబుల నెగచి చంపె...

అను గీతపద్యపాదము.

5—61 వ. అని నిశ్చయించి గొంతిని మాద్రిని జూచి మీర లిందుండి వనయుత హాస్తిపురంబునకుం జని.

ఇది

సీ. అని నిశ్చయించి గొంతిని మాద్రిని జూచి
మీర లిందుండి వనయుత హాస్తి...

అను సీసపద్యపాదము.

సాధారణముగ నాశ్వాసప్రారంభమున వచనములు సీసపద్య పాదములుగానే వ్రాసినాడు.

వ. అక్కథకుండు శౌనకాదిమహామునులకుం జెప్పె నట్లు జనమేజయుండు.

అక్కథకుడు శౌనకాదిమహామునులకు జెప్పె నట్లు జను.
(ఆది. తృతీయాశ్వాసము)

అక్కథకుడు శౌనకాదిమహామునులకు జెప్పెనట్లు యయాతిచరి
(ఆది. చతుర్థ)

ఇట్లే ప్రతియాశ్వాసాది నున్నను దీనిని గమనింపక ద్వితీయాశ్వాసప్రారంభమున—"అక్కథకుండు శౌనకాది మహామునులకుం జెప్పె నాది యుగంబునం," అని ముద్రించిపుటయడుగున—క. ఖ. గ. 'నట్లాదియుగమునం' అని పాఠభేదము చూపబడినది. పాఠభేదమే మూలమున నున్న యెడల ఇది 'అక్కథకుడు శౌనకాది మహామునులకు జెప్పిన ట్లాది యుగము...న.' అని సీసపద్యపాదముగానే యుండి నన్నయ కవితాలక్షణమునకు సరిపోవును. మఱియు నన్నయ భారతభాగ ముద్రణపరిష్కరణమున కిది యొక ముఖ్యసూత్రము, నేఁడు మనము నన్నయభారతము నన్నయ్యనాటి వ్రాఁతతీరునగాక మనకు నేటి కలవడిన వ్రాఁతతీరున కదా ముద్రించుచున్నాము. అరసున్నలు ప్రాచీన కాలమున లేక పోయినను నేఁడు వానిని పూర్వగ్రంథముల యందు నియతముగా చూపించుచున్నాము. నేఁడు గద్యపద్యముల యందు వీనిని పాటించుచున్నాము. కాని నన్నయ భారతములో పద్యములయం దీనియమము పాటించి గద్యముల పాటింపలేదు. ఉదా:

"అక్కథకుండు శౌనకాదిమహామునులకుం జెప్పె నాది యుగంబునం......కశ్యపప్రజాపతి భార్యలైన కద్రువయు, వినతయు నను వారలు పుత్త్రార్థినులై యనేక సహస్రవర్షంబులు కశ్యపు నారాధించిన కశ్యపుండును బ్రసన్నుండై మీకోరిన వరంబు లిచ్చెద వేఁడుం డనిన"— (ఆది. 2-2)

పై వచనమున 'వేఁడు'లో నరసున్న యుంచి తక్కుంగలచోట్ల నిండుసున్న లుంచి ముద్రించుట సరికాదు. 'వేఁడులోవలె, కథకుఁడు, కశ్యపుఁడును ప్రసన్నుఁడై, వేఁడుడనిన' అని ముద్రింపఁదగును. మఱియును పూర్ణబిందుహీనములతోనున్న వర్షంబులు వరంబులు మొదలగునవి వర్షములు, వరములు నని ముద్రితము కావలెను. పద్యములలో ఛందోభంగ మగును గాన నచ్చట నుండవలసినచోట్ల పూర్ణబిందువు నుంచి ముద్రింపకతప్పదు. కాని గద్యములలో నట్టిది పరిపాటింప నక్కఱలేదుగదా! ఇంతమాత్రము మనము నన్నయనాటి లిపి

రీతిని, నుచ్ఛారణరీతిని ముద్రించిన నిట్టి సందేహముల కెడములేకనే యుండును. నవీనపద్ధతులలో ముద్రితమైనప్పు డా క్రమమే యనుస రింపవలయునుగదా. నన్నయభారతము పూర్ణపరిష్కరణ మపేక్షించు చున్నదని తెలుపుట కిది వివరింపబడినది.

## అక్షరచ్ఛందస్సు - వృత్తములు

నన్నయనాటికిని నేటికిని వృత్తముల యతిస్థానములలో భేదములు గానవచ్చుచున్నవి. వాని నీక్రింది వివరించుచున్నాఁడను.

1. పృథ్వీవృత్తము—|∪| జ, ||∪ స, |∪| జ, ||∪ స, |∪∪ య, |∪ వ-12 యతి.

"అమిత్రమదభేది యొక్కరుఁడయమ్మృగాన్వేషణా
భ్రమాకలితచిత్తుఁడై." (ఆది. 2-166)

ఇందు యతి 12 వ యక్షరము. సంస్కృతమున 9. (వసుగ్రహ యతిశ్చ పృథ్వీ).

నన్నయ వెనుక శ్రీనాథుఁడు-పెద్దన సంస్కృతయతి నియమమును పాటించిరి.

కవిజనాశ్రయ, కావ్యాలంకారచూడామణి, అనంతచ్ఛందస్సు లలో 12 అక్షరము యతి. కవిచింతామణిలో 13 యతి.

నన్నయ సంస్కృతయతిని మార్చుట పృథ్వీవృత్తము 'మధ్యాక్కర' అను దేశవృత్తముతో సమానము చేయుటకని తెలియదగినది.

2. మానిని (∪|| భ-7 భకారములు ∪ గ-1 గకారము.) 13 యతి.

"ఏచినవచ్చి తలిర్చిన కోవుల-నిమ్ముగ రాముల జొంపములన్
జూచిన మంచి యశోకములన్"—(ఆది. 4-20)

ఇందు యతి యొక్క చోటన పాటింపబడినది. ఇది వృషభ గతి రగడతో సరిచేయుటకు చేసినది. లాక్షణికులు కవిజనాశ్రయము నుండియు ౩ యతులు పేర్కొనిరి.

"కారకముల్ క్రియ గన్గొన నేడు భ
కారము లొక్క గకారముతో
గారవమై చనగా యతి వర్ణిెట
గల్గిన మానిని కామినిభా."

అనంతుడు—

"క్రొన్నెలవువ్వను గోటలపాగయు
గూర్చిన కెంజడకొప్పునకుర
నన్నె యొనర్చిన వాహిని యీతని
వామపదంబున వ్రాలె నరా."

నన్నెచోడకవి కుమారసంభవమున నొక్క యతియే వాడి నాడు—(7-840 ప్రథమ భాగము)

"మానినిరూపచరిత్ర లుదారసమంబగుచున్న విచిత్రగతిా."

తిక్కన నన్నయమతము ననుసరించి యొకయతిని, మతాంతరము ననుసరించి యతిత్రయమును పాటించినాఁడు.

1. జాదము నప్పుడు సర్వజనంబులు - చూచి భయంపడి యిప్పనిరా.

2. కంతియు గాంతియుగుర్పగ దేజము సుందరవహ్నులు ప్రూరకిభా.

భారతమున మానినివృత్తమునకు రెండు తెలుగుల యతియుండగా నప్పకవి యొక్కయతియే విధించుట సరికాదు.

"రాజులు స ప్తక్షముల్లను విశ్వవి-రామము మానినియందు భర" (అ. అశ్వ-4. పు. 248)

3. కవిరాజవిరాజితము (III న. IUI జ (6 గణములు) IU వ- 14 యతి.)

"చనిచని ముందట నాజ్యహవిర్ధృతి - సౌరభధూమలతా తతులం" (ఆది. 4-21)

ఇచట పాదమున కొక్క యతిమాత్రమే. లాక్షణికు లంద ఱును పాదమునకు మూఁడుచోట్ల యతి (8-14-20) విధించినారు.

తిక్కన పై రెండు పద్ధతుల ననుసరించి కవిరాజవిరాజితము వ్రాసియున్నాఁడు.

ఏక యతికి—

"అనయము లోలతమై విషయప్రచ - యంబును దుస్తరపంకముగం" (స్త్రీపర్వము 1-55)

యతిత్రయమునకు—

"అనవుడు నిట్లను - నన్నరపాలున—
కాతఁడు మోహము - నర్థిజగ" (స్త్రీపర్వము, 1-51)

అప్పకవి మానినీవృత్తమున కొక్కయతి విధించి, కవిరాజ విరాజితమునకు మూఁడుయతులు విధించుట సరికాదు.

"కలయగ నొక్కన - కారము నాలుజ
కారములు న్వయ - గాటముగా" (అప్ప. 40-249 పుట.)

పై రెండు వృషభగతిరగడకు సరిపోవును.

4. పద్మకము (III న, UII భ, IUI జ, IUI, జ, IUI, జ-U గ- 8 యతి)

"కొడుకుపల్కు విని - కూడదు నాకదురాత్ముఁడై" (ఆది. 6-227.)

తిక్కన—(మేదినీవృత్తము)

"వినుమిటు శేటికిం జనిన - వృత్త మహాది యల్లగ." (స్త్రీపర్వము 1-152.)

పద్మమునకు కావ్యాలంకారచూడామణి, అనంతచ్ఛందస్సు, అప్పకవీయము 11 అక్షరము యతి చెప్పుచున్నవి.

నభజజాగగణయు_క్తిని-నాకినివిరామక. (అ. 4 ఆ-289)

తిక్కన పద్మకమునకు బదులు మేదినీవృత్తము నుపయోగించి నాడు. పై రెండువృత్తములును అష్టిచ్ఛందమునుండి పుట్టినవి. యతి స్థానమొకటిగా లాక్షణికులు పేర్కొనిరి. పద్మకమునకు నన్నయ భట్టువద్యమును లాక్షణికులు, నందులో నప్పకవియు చూచి తనకు ముందువారి ననుసరించి 11-వ యక్షరము యతి చెప్పెనని యూహింప దగును.

జాత్యుపజాతులు

| | |
|---|---|
| సీసములు :-నన్నయ సీసములు 251 లో | |
| అటవెలఁదులు గలవి— | 124 |
| తేటగీతులు గలవి— | 27 |
| | 251 |

నన్నయకు బూర్వమున గల చాళుక్యగుణగవిజయాదిత్యుని శాసనమున, నాతనికి కొంచెము వెనుక సోమలదేవి దీర్ఘాసి శాసనమున గల సీసముల కాటవెలఁదులే కలవు. నన్నయయే తొలుత తేటగీతులను సీసముల కతికించెనని చెప్పనగును. ప్రాచీనములగు కవిజనాశ్రయ కావ్యాలంకార చూడామణులలో అటవెలఁదియు, తేటగీతియు కూడ చెప్పుటయే దీనికి ప్రమాణము. క్రీ. శ. 1132 నిడుబ్రోలు శాసన సీసమునకు గీతపద్యము కలదు.

కావున నన్నయ ననుసరించి లాక్షణికులు రెండింటిని (అట వెలఁది, తేటగీతులను) సీసమునకు విధించిరి. సీసము ప్రాచీనకాల మున నాలుగుపంక్తులుగానే వ్రాసెడివారు. అనగా నేటివలె 8 పాద ములు లేవు. అటవెలఁది మాత్రా చ్ఛందస్సులోనిది. తేటగీతి

యుత్పన్న మైనది. సీసపద్యపాదమునకు నాటవెలఁది 2 పాదములకు నొండు రెండు లఘువుల హెచ్చుతగ్గుగా సమత్వము కలదు. పన్నాయ సంస్కృత ఛ్ఛందస్సునకు సంబంధించిన గీతి గీతికలను నాటవెలఁదికి బదులుగ నుపయోగించెను. గీతి, గీతికనుండి గీది గీదియ అను తద్భవము లేర్పడినవి. ఇవి 4 పాదములుగ వ్రాయువారని కవి జనాశ్రయకారుడు నిరూపించినాడు.

శ్రీదయితాధిపాన
రోదయనలినమిత్ర
రోదితమై మొత్తు
గీదియ యొవ్వ గృతుల (జాత్యధికారము)

తొలుత నాలుపాదములే సీసపద్యమున కున్నను, ఎత్తుగీతి నాలుఁగుపాదములుగా వ్రాయుట నియమిత మగుటచేత, గీతములు సీసములకు చేర్చునపుడు పైలక్షణము ననుసరించి, చేర్చి, సీసమున నాలుఁగు పాదముల కెత్తు పెట్టుటచే నెత్తుగీతి యయ్యె నని యూహింపజనును.

## 1. సీసముల ప్రస్తారము

| | | | |
|---|---|---|---|
| 1. సీ. య తి<br>గీ. య తి | 2. సీ. య తి<br>గీ. ప్రాస | 3. సీ. య తి<br>గీ. య. ప్రా | 4. సీ. య తి<br>గీ. ప్రా. య. |
| 5. సీ. ప్రా స<br>గీ. య తి | 6. సీ. ప్రా స<br>గీ. ప్రా స | 7. సీ. ప్రా స<br>గీ. య ప్రా | 8. సీ. ప్రా స<br>గీ. ప్రా. య |
| 9. సీ. య ప్రా<br>గీ. య తి | 10. సీ. య. ప్రా<br>గీ. ప్రా స | 11. సీ. య ప్రా<br>గీ. య. ప్రా | 12. సీ. య. ప్రా<br>గీ. ప్రా. య |
| 13. సీ. ప్రా. య<br>గీ. య తి | 14. సీ. ప్రా య<br>గీ. ప్రా స | 15. సీ. ప్రా, య<br>గీ. య. ప్రా | 6. సీ. ప్రా. య<br>గీ. ప్రా. య |

ఇందు 13, 14, 15 సంఖ్యగల సీసభేదములు లేవు. తక్కినవి (1) 158 (ఆది. 1 - 27 మొ,) (2) 3 (ఆది. 2 _ 31 మొ),

(3) 2 (ఆది 3-; 32 - అర 2 - 344), (4) 3 (సభా 1-46, 137,) (5) 3 (ఆది 1-33 మొ) (6) 33 (ఆది 1-7) (7) 1 ఆది 3-115 (8) 4 ఆది 3-115 మొదలు (9) 16 (ఆది 1-30 మొ) (10) 5 ఆది 3-14 (11) 1 (అర 1-191) (13) 21 (ఆది 3-50) (16) 2. (అరణ్య 2-26, 94) మొత్తము 251.

ఇట్లే గీతములలో సర్వయతిసీసములు - యతిప్రాస నియమములు కలవు.

అరణ్య. (1-49) (2-156) (4-119) సభా 2-242. ఇవి వ్రాతప్రతులతో చూడవలెను.

సీసములు. అరణ్య. (2-230) అరణ్య (3-162) ఇవియును వ్రాతప్రతులతో చూడఁదగినవి.

ప్రాదియతులు—

సమున్నత - (ఆది. 3-159) నిరర్థక (ఆది 3-31) నిరాగసుంద (సభా. 1-134) ఇవియును వ్రాతప్రతులతో చూడవలెను.

నిత్యసమాసవిశ్రాంతులు—

నారాయణ (ఆది. 2-24) విశ్వామిత్ర (ఆది. 4-36; 7-94) సాంబు (అర. 1-159) ద్వార (ఆది. 6-302) (సభా. 1-176, ఏకాంత (ఆది. 3-74) (సాంగ) ఆది. 4-167.

"ఈ సమాసములలో వ్యంజనమునకేగాని స్వరమునకు వడి పాటించలేదు. 'నారాయణ అనే శబ్దము మాత్రము' పాయకపాకశాసని" (ఆది. 1-24) లో సర్వమునకు 2 వ చరణములోను, వ్యంజనమునకు మూఁడవచరణములోను వడి నిలిచేటట్టు ఉపయుక్తమైయున్నది. అయితే కొన్ని ప్రతులలో ఈ పద్యమే కనబడలేదు. అది కనబడ్డ ప్రతులలో దానును అనుటకు మారుగా వాసవ, శాణుఁ అనే శబ్దము కనబడుతున్నది. ఈ పద్యము నన్నయ రచించినది కాదని కొందరంటూయున్నారు".

## నన్నయ భారతమందలి ఛందో విశేషములు :—

తెలుఁగున సంస్కృతవృత్త పరిణామ మెఱుంగుటకు నన్నయ భారతభాగము చాల ముఖ్యమైనది. నన్నయకు మున్నుగా కన్నడమున సంస్కృత వృత్తప్రచార మధికముగ నుండుటయు, వర్ణయతి నిర్బంధము లేకుండుటచే, కన్నడమున వ్యాప్తియగు సంస్కృత వృత్తములను తెలుఁగుకవులు తెలుఁగుభాషకు సహజమగు యతినియమము చేర్పఱచి గ్రహించుటలో వింతలేదు. అయిన నన్నయకు మున్నుగాఁ బద్యమయశాసనములయందు గూడ సంస్కృతవృత్తములు లేకుండుటయు, నన్నయ వెనుక గొంతకాలమునకే, అనగా క్రీ.శ. 1130 నాఁటికే సంస్కృతవృత్తములు ప్రచారములోనికి వచ్చుటయుఁ జూడగా నన్నయ కన్నడమునుండి యీ సంస్కృతవృత్త సంప్రదాయమును గ్రహించి యుండవచ్చునని తోఁచుచున్నది. సంస్కృతమున ప్రసిద్ధములగు (1) పృథ్వి (2) శిఖరిణి (3) శార్దూలవిక్రీడితము (4) పంచచామరము (5) స్రగ్ధర (6) మాలిని (7) తరళ (8) క్రౌంచపదము ఇవి కన్నడమున తెలుఁగున నొకేనామములతో నున్నవి. తెలుఁగులో—

| | | |
|---|---|---|
| (1) అంబురుహవృత్తమునకు | కన్నడము | నాగరంజిత |
| (2) మత్తకోకిలకు | ,, | మల్లికామాల |
| (3) మానినికి | ,, | వనమంజరి |
| (4) కవిరాజవిరాజితమునకు | ,, | హంసగతి |

అని వేఱునామము లొప్పుచున్నవి. కన్నడకవిత్వము వెనుకనే తెనుఁగుకవిత్వము వెలసినది గనుక, నీ సంస్కృతవృత్తములను కన్నడమునుండి గ్రహించునపుడు, నన్నయ కొన్నింటికి సంస్కృతమున నున్న పూర్వనామములనే వాడియుండెననియు, వదియే లక్ష్య గ్రంథమై

నప్పుడు తెలుఁగు ఛందస్సులలో నిట్లే ప్రయుక్తమయ్యె ననియు నూహింపఁదగును. సంస్కృతమునందలి యతిస్థానములనుగూడ నన్నయ మార్పుచేయుటయు నీవిషయము ధ్రువపరచుచున్నది. ప్రాచీన సంస్కృత కవులచే నుపయుక్తముగాక, దాక్షిణాత్యులగు కవులచేతఁ బ్రయుక్తమైన మత్తేభచంపకోత్పల మాలికావృత్తములను కన్నడము నుండియే తెలుఁగువారు గ్రహించిరనుట నిర్వివాదాంశము. ఈ సంస్కృతవృత్తములు కన్నడమున సాహితీవిషయమున నన్నయకు నాదర్శమైన పంపభారత నెట్లు ప్రయుక్తములైనదియు గమనించిన నీవిషయ మింకను స్పష్టపడఁగలదు.

| పంపభారతము సంస్కృతవృత్తములు | | నన్నయభారతము సంస్కృతవృత్తములు | |
|---|---|---|---|
| శార్దూల విక్రీడిత | 17 | శార్దూల విక్రీడిత | 18 |
| మత్తేభము | 204 | మత్తేభము | 61 |
| ఉత్పలము | 140 | ఉత్పలము | 184 |
| చంపకమాల | 409 | చంపకము | 240 |
| మల్లికామాల | 8 | మత్తకోకిల | 26 |
| తరళ | 8 | తరల | 25 |
| స్రగ్ధర | | స్రగ్ధర | 1 |
| మహాస్రగ్ధర | 7 | మహా స్రగ్ధర | 2 |
| పృథ్వీ | 7 | పృథ్వీ | 5 |
| మాలిని | 2 | మాలిని | 7 |
| ద్రుతవిలంబిత | 1 | ద్రుతవిలంబిత | 1 |

ఇంకను హరిణప్లుత, ఖచరప్లుత, శాలిని, శిఖరిణి, మందాక్రాంత వృత్తములు ప్రయుక్తములు.

కవిరాజవిరాజిత, వసంతతిలక, స్వాగత, తోటక, పద్మక, వనమయూర, అంబురుహ, రథోద్ధత, మణిభూషణ, లయగ్రాహి దండకము లిందు ప్రయుక్తములు.

## జాత్యుపజాతులు - మాత్రాచ్ఛందస్సులు

| | | | |
|---|---|---|---|
| కందము | | కందము | 1219 |
| ఉత్సాహ | 1 | ఉత్సాహ | 4 |
| సీసియక్కర | 9 | మధ్యాక్కర (నడువణక్కర) | 39 |
| అక్కర | 2 | మధురాక్కర (దో॰రియక్కర) | 1 |
| రగళ | 3 | నన్నయలో॰ రగళలు లేవు. | |

నన్నయలో॰ ఆటవెలఁదులు 195, సీసములు 251, తేటగీతులు 175, తరువో॰జలు 12 గలవు.

పై పట్టికను చూచిన నన్నయయే దేశివృత్తములను హెచ్చుగా వాడినాఁడు. కాని పంపకవియు, నన్నయయు కందములను, చంపకములను అన్నింటికన్న హెచ్చుగా వాడియుండుట చూడ నన్నయ పంపభారతమునే వృత్తముల విషయమున ననుసరించెనని చెప్పనగును.

యతులు—నన్నయకాలములో॰ 6 విధములగు యతులు మాత్రమే కలవు.

(1) స్వర (2) వర్గ (3) సంయుక్త (4) సరస (5) ఏకతర (6) ముడిభక్తియతులు గలవు.

తక్కిన ప్రాది, బిందు, ప్లుత, శకంధ్వాదిగణ అఖండయతులు మున్నగునవి నన్నయలో॰ లేవు. తరువాతిలాక్షణికులు, ముఖ్యముగా అప్పకవి నన్నయకూడ నిట్టి యతులు పాటించెనని పాఠములను మార్చియున్నాఁడు. నన్నయ యుపయోగించిన యతులను, ప్రాసలును నన్నయకాలమునాఁటి శబ్దస్వరూపమును, నుచ్చారణవిధానమును, లిపివిశేషములను నెఱిఁగించును.

(1) సంయుక్తయతులు—నన్నయలో నీకాలమున నేకాక్షరము లుగఁ బరిగణింపఁబడు క్ష-జ్ఞ అనువానిలో క్ష కారమునకు గ కారము తోడనె తప్ప యతియుండదు. జ్ఞలో-జకారమునకే తప్ప యతి యుండదు. నేడు వీని యుచ్చారణ ననుసరించి, కవర్గ చవర్గముల తోడను, జ్ఞ క్ష కా తోడను యతి కూర్చిరి.

(2) 'లక్ష్మి' మొదలగు మూఁడువర్ణములలో నే హల్లుతోఁ జివర పలుకునపుడు స్వరము భాసించునో, నన్నయ యా హల్లునకే యతి గూర్చును.

"లక్ష్మి" మహనీయసౌఖ్యముల మేలుగ,

ల|క్ష్మియుఁతు దుత్తముండు జనమేజయ"

(3) సంయుక్తములలోఁ గ్రిందివర్ణమే ప్రధానముగాన యతి క్రిందివర్ణముతోఁ గూర్చును.

(స్థితి...... దేవ) (సత్ప్రాణ్య......బోలె)

(4) కృత, ధృత మొదలగు ఋకారసంయుక్తములగు పదము లకు ఇ, ఈ, ఎ, ఏల హల్లుతోడనేగాని, ఋకార మచ్చుగా పరిగ ణించి, ఇ, ఈ, ఎ, ఏలతో నన్నయ యతి కూర్పఁడు. 'ఋ' తో కూడినపుడుమాత్రమే ఇ, ఈ, ఎ, ఏలతో యతి కూర్చును.

"కృతకార్య...ల కిల్బిష-ధృతియుతుఁడై...దీవుఁడు."

అంతియేకాని

"కృష్ణు డింత...లేసిపనులు" అనురీతి నుండవు.

నాహృదయము...నెంతయు (నిక్కమలాక్షి)

(5) రేఫతో కూడిన, అనఁగా రకారవడితోఁ గూడిన సంయుక్త ములలో పైహల్లునకే ప్రాధాన్యము. ఇందు రకారము సంయుక్తా క్షరమున క్రిందిది.

"ద్రుపదపతి పురోహితుండు-ధాత్రి...శా-" ఇచట రేఫతో యతి లేదు.

(6) రేఫసంయుక్తాక్షరమున నిట్టిదివర్ణముగ నున్నప్పుడు తెలుఁగుభాషాలిపిసంప్రదాయము ననుసరించి క్రిందిహల్లునకే యతి. ధర్మ, కర్మ మున్నగు శబ్దములకు వలపలిగిలక యిచ్చి ప్రాఁతవ్రాఁతలు ధర్మ్మ, కర్మ్మ అని యీరీతి నుండును. కావున క్రిందిహల్లు ప్రధానముగా నుచ్చారణలో నుండునుగాన నీయతి పాటింపబడినది. ఆపెనుక వ్రాఁతలు-కర్ణాటాంధ్రలిపులు వేఱైనపెనుక ధర్మ, కర్మ అని వ్రాయబడుటచే, రకారమునకు ప్రాధాన్యము గలుగుటచే రకారమునకు యతిని గూర్చిరి. నన్నయలో నీప్రాచీనసంప్రదాయము నియతముగాఁ బాటింపబడినది. ఈనియమమునకొఱకు నన్నయ పదములకు రూపాంతరములు కూడ గల్పించినాఁడు. మానుగ మున్నగు వ్యర్థపదముల వాడినాఁడు.

"మహో, వీఁనుత సర్వయాగముడివింపుము
ర్వ్యనుప.. ...వింపుము."

ఇచట ఉడిగించు ధాతువునకు ఉడివించు రూపాంతరము గావించినాఁడు.

ఏకతరయతులలో మ, ర, ఱ, వలలో వానిలో వానికే గాని వేఱొండింటితో యతి లేదు కావున నన్నయ వ, ఫ, బ, వ, యతులు, ర ఱ యతులు, మ, వ యతులు నెంతమాత్రము వాడలేదు.

ము విభక్తియతులు - విభక్తి పరముగు "ము" తప్ప శబ్దగతమగు ము తో యతి లేదు. "భూపతీశ్వరదీన నీకులముఁ, మహీప్రజ".

ఇచట 'ము' విభక్తిపరము, కులబు, కులంబు అని ప్రాచీన రూపములు కావున మూ యతి సరిపడినది.

'భూపతీశ్వరదీననీమునిముఖ్యు' అనుచో యతి లేదు. ఇచట ము శబ్దగతము. 'బు' గా మాఱనిది.

ఉపవర్గ నిత్యసమాసయతులు మున్నగువానిలో హల్లునకేగాని అచ్చునకు యతులు లేవు.

"ప్ర-తీక్షించుచునుండె నంత - దితి; కామసుఖ... నే - కాంత గృహము."

నన్నయ యతులింకను వ్రాతప్రతులనుబట్టి కొన్నిచోటుల పరిశీలింపదగియున్నది. శాస్త్రీయపద్ధతిని పరిశీలన జరిగిన తప్పక నన్నయ నియమము తేటపడును.

నన్నయలో పూర్ణార్ధబిందుప్రాసము-అనఁగా 'మూండు' మొదలగు తెలుఁగుశబ్దములతో, బ్రహ్మాండ మొదలగు సంస్కృతశబ్దములతో ప్రాసవేయుట లేదు. పూర్ణబిందువులైన వన్నియు సంస్కృత పదములుగాని, యర్ధబిందువులు (అరసున్నలు)గా మారిన తెలుఁగు పదములుగాని యాతడు ప్రాసలు కూర్చును. కావున ఖండా ఖండ ప్రాసము నన్నయలో లేదు.

వాండి, నేండు, పోండి, రాండు—ఇవి వాఁడి, నేఁడు, పోఁడి, రాఁడుగా నేడుమారినవి. అట్టి ప్రాసలే నన్నయలో నుండును. "వాఁడి–లోకీడు" మొదలగు నిర్బిందుకశబ్దప్రాస యుండదు. ఇది నన్నయ చేసిన యొక శబ్దసంస్కార మని చెప్పనొప్పను. నన్నయ సమకాలికముగనో, కొంచెము వెనుకనో నిట్టివి వెలయుచుండుటచే నిది ప్రాచీనసంప్రదాయమని చెప్పనొప్పును.

ప్రాసయందును నన్నయ పలపలగిలక సంప్రదాయమునే పాటించినాఁడు. "దుర్ణయమున శకుని కర్ణదుశ్శాసనుల్—ఇట్టివి." దుర్నయమున శకునికర్ణ దుశ్శాసనులకనియే ప్రాచీన లిపిలో నుండును, ఇది సంస్కృత శబ్దములైనను తెలుఁగువారి యుచ్చారణ సంప్రదాయమును బట్టి, లిపినిబట్టి నన్నయ ప్రయోగించినాఁడు.

అయిన నిచ్చట నొక విశేషము గలదు.

కర్ణుండు...అ కర్ణా...పూర్ణ...వి స్తీర్ణ...వీనిని

ఆకన్నాఁరండుఁ... అ
కన్నాఁరంత... రా
పూన్నఁ... వి
స్త్రీన్నఁ...

అని యిట్లన్నియును నట్టి రకారణనకార సంయుక్తములనే ప్రయోగించునుగాని, కేవల ముచ్చారణము ననుసరించి ఈ 'న్న' కార మునకు శబ్దసిద్ధమైన సన్నాహము, ఔన్నత్యము,మున్నగు ద్విత్వనకార ములతో నన్నయ యతి గూర్పఁడు. నన్నయ తర్వాతి శైవకవులు కర్మ, ధర్మ, మొదలగు శబ్దములు నిత్యమ్మ—తమ్మ మొదలగు తెలుఁగులో మార్చరాని ద్విత్వ మకారశబ్దములతో ప్రాసగూర్చిరి.

"కర్మక్షయంబుగామిని
నిర్మలమోక్షంబు...వక్ర్వా
తమ్మల...
నిర్మింతు...(శివతత్త్వసారము, 321)
"నమ్మిన భక్తుడు - బమ్మయ - లోకమ్మ - ధర్మమ్మ."
(444 పద్యము)

తిక్కన, కేతన, రంగనాథుఁడు మొదలగు కవు లీప్రాసమును వాడిరి. దీనిని శైవకవులు, నన్నెచోడ, మల్లికార్జునపండిత, పాల్కు రికిసోమనలు వాడిరిగావున నిది కర్ణాటభాషాసంప్రదాయమున 'శాంతి' ప్రాసమని యాభాషాచ్ఛందోలక్షణము ననుసరించి తెలువబడినది. (శివతత్త్వసార, బసవపురాణపీఠికలు). కాని యిది కన్నడమునుండి తెలుఁగువారు ప్రత్యేకముగ గ్రహింపనక్కరలేదు. లిపిభేదములేని నన్నయకాలమున నిట్టి సంప్రదాయము తెలుఁగు కన్నడ భాషాసంప్ర దాయము ప్రకారము సిద్ధించుచుండగా, నన్నయకుఁ నొంచెము వెనుక నుండి యీప్రాస తెలుఁగున వెలయుచుండగా, నన్నయయే తనకాల మున వెలసియున్న యీ ప్రాసములో సంస్కృత దేశ్యశబ్ద వివక్షణ

గావించి తా నుపయోగించెనని చెప్పుట సమంజసమై యున్నది. కాఁగా నన్నయ కావించిన శబ్దసంస్కారములలో నిది యొకటి యని చెప్ప నొప్పును.

## వ్యాకరణము

పై విషయములను పరిశీలించిన నన్నయ ఛందస్సునందు రచనా సౌందర్యమునకుఁ గావించిన శబ్దసంస్కారము తరువాతి కవులును, లాక్షణికులును వ్యాకరణపరముగా సమన్వయించి, శబ్దశాసనుఁ డనునది నన్నయకు బిరుదమనియు, నన్నయ యాంధ్రశబ్ద చింతామణియను సంస్కృతవ్యాకరణము రచియించెననియు, నందుల కాతఁడు శబ్దశాసనుఁ డయ్యెననియు, భారతమునఁ దాను శబ్దశాసనుఁ డని చెప్పుకొనుటచే, నన్నయవ్యాకరణ రచనకర్తృత్వము నిజమే యనియు, యుక్తులపై యుక్తులను పన్ని, నన్నయచింతామణి కర్తృత్వ మాంధ్రవ్యాకరణ సౌధమునకు బునాదిగా నిలువఁబెట్టినారు. శబ్దశాసనబిరుదము నన్నయకు లేదనియు, దానిని తరువాతివా రాతని కారోపించినా రనియు క్రింది యుపపత్తులవలన నిశ్శంకముగ జెప్పనొప్పును.

(1) నన్నయ వ్యాకరణరచనము చేసినవాఁడైన, అనఁగా 'అనుశాసనము' చేసినవాఁడైన శబ్దానుశాసనుఁడు కావలయును. అతని వ్యాకరణ 'మాంధ్రశబ్దానుశాసనము' కావలయును. చూడుడు:-(కర్ణాట శబ్దానుశాసనము.) నన్నయ 'శబ్దశాసనుఁడు' మాత్రమే, అనగా శబ్దముల స్వరూపము. నిష్పత్తి మొదలగువానిని గూర్చి శిక్షణ యొసంగు నాచార్యుఁడుమాత్రమే (శస్ — to instruct). ఈశాసనునకు, నవగా నాచార్యునికి 'శాసి' అని రూపాంతరముకూడ ప్రాచీనకాలమున వెలయుచుండెను. ఇట్లే 'ఘటశాసి'. ఘటీశాశాసనుఁడు విద్యాస్థానమునందుండెడి యాచార్యుఁడు. శాసనుఁడు, అనుశాసనుఁడు వేఱువేఱర్థములు గలవి. కావున శాసనుఁడగు నన్నయ అనుశాసనుఁడగు నాంధ్రశబ్ద చింతామణికర్త కాఁడు.

(2) శబ్దశాసనుఁ డనునది నన్నయ యొక్క బిరుదముగాఁ జెప్పికొనలేదు. "జపహోమతత్పరు, సంహితాభ్యాసు, నానాపురాణ విజ్ఞాననిరతు, నాపస్తంబసూత్రు, నుభయభాషాకావ్యశోభితుఁ" అని తనకు విశేషణములుగాఁ జెప్పికొనియున్నాఁడు. వీని మధ్య శబ్దశాసనుఁ డనునది యొక విశేషణమే. శబ్దశాసనుఁ డనునది బిరుదమే యని యంగీకరించిన, తక్కినవి కూడ బిరుదములేనా యను శంక గలుగకమానదు. "మత్యమరాధిపాచార్యు—సుజను–నన్న పార్యు" ఇవి యన్నియు నట్టి మొదల బిరుదములుగానే యంగీకరింపవలసి వచ్చునుగదా? కావున శబ్దశాసనుఁ డనునది నన్నయ బిరుదముగాఁ జెప్పికొనలేదు.

(3) కవులు తమ బిరుదములను గ్రంథాంతగద్యలయందుఁ జెప్పికొను సంప్రదాయము కన్నడమునఁ దెలుఁగునఁ జిరకాలము నుండి కలదు. నన్నయకు ముందు వెలసిన కన్నడకవులలోను, నన్నయకు వెనుక తెనుఁగున వెలసిన తెలుఁగుకవులలోను నీసంప్రదాయము నియతముగాఁ బాటింపఁబడుచు వచ్చినది. బిరుదములు గద్యములలోఁ దెలుపుకొను విశిష్టసంప్రదాయము కన్నడమున వెలసినట్లును, తెలుగు కవులు వారినుండి గ్రహించినట్లును నీక్రింది వివరణమునుబట్టి గ్రహింపనగును.

నన్నయకు ముందు వెలసిన కన్నడరత్నత్రయమునుండి—

పంపకవి (క్రీ. శ. 941)—ఈతఁడు తనకు గల బిరుదములలో 'కవితాగుణార్ణవ' అను బిరుదమును తన ఆదిపురాణ, విక్రమార్జున విజయములలో గద్యయందుఁ జెప్పికొనినాఁడు.

(ఆదిపురాణము) "ఇదు దేవేంద్ర మునీంద్రవంద్యపరమజినేంద్రముఖ చంద్రవాక్చంద్రికా ప్రసరప్రసాదోదీర్ణ, సూక్తికల్లోలమాలాకీర్ణ, కవితాగుణార్ణవ ప్రణీతమప్పాదిపురాణదోళ్."

(విక్రమార్జున విజయము) "ఇదు వివిధబుధజన వినుతజిన పదాంభోజవరప్రసాదోత్పన్న, ప్రసన్నగంభీర, వచనరచనచతుర, కవితాగుణార్ణవ విరచితమప్ప విక్రమార్జున విజయదోళ్."

పొన్నకవి—(క్రీ. శ. 950) ఈతనికి 'ఉభయకవిచక్రవర్తి' అని బిరుదము.

(శాంతిపురాణములో) "ఇదు జినేంద్రచరణ సరసీరుహశిలీముఖాయమాన శ్రీమదుభయ కవిచక్రవర్తి నిర్వర్తితముం...పొన్నమార్యకారితముమప్ప పురాణచూడామణియోళ్."

రన్నకవి—(క్రీ. శ. 993) ఈతనికి "కవిచక్రవర్తి" "అభినవకవి చక్రవర్తి" బిరుదములు కలవు.

(గదాయుద్ధమున) "ఇదు సమస్తభువనవల్లభ శ్రీమదాహవమల్ల-దేవ శ్రీపాదకల్పపాదపపదాశ్రయవర్తి కవిచక్రవర్తి కవిరన్న... శ్రీసాహస భీమవిజయదోళ్."

(అజితపురాణమున) "ఇదు సకలమునీంద్ర బృందబృందారక... త్రయాలంకృత శ్రీమదభినవచక్రవర్తి కవిరన్న నిర్మిత...పురాణతిలకదోళ్."

నాగవర్మ (క్రీ. శ. 990) తన ఛందోంబుధిగద్యలోఁ దనకుఁ గల కవిరాజ కలహంస బిరుదమును చెప్పికొన్నాఁడు.

పంపమహాకవి విక్రమార్జునవిజయమును, పంపభారతమును నామాలాగ్రముగ జదివి పెక్కు పట్టుల నాసంప్రదాయముల ననుసరించిన నన్నయభట్టారకుడు తనగద్యయందు,'శబ్దశాసనుఁడు' బిరుదమే యైనచో, దానిని తప్పక పేర్కొనియే యుండును. గద్యలుకూడ ప్రథమ పురుషమం దుండుట చేతనే గదా, బిరుదము లెన్ని చెప్పికొన్నను, గద్య యెంత పెద్దదిగ నున్నను, మనము కవి కాత్మస్తుతిదోషము గలుగకుండ, చారిత్రకముగకూడ వాని నంగీకరించుటను కారణమైనది. ప్రథమపురుషలో 'మత్కమరాధిపాచార్యుఁడు' బిరుదమే యైన శబ్దశాసన' విశేషణమును గద్యలో నట్టిది యున్నచో పై సంప్రదాయము ననుసరించి పేర్కొనియే యుండును.

తెలుగులో నన్నెచోడుడు, తిక్కన, కేతన, శ్రీనాథాదిమహాకవు లందఱును తమ బిరుదములను గద్యలలో చెప్పుకొనిరి. శ్రీనాథుడు తన కవిసార్వభౌమబిరుదము గద్యలో చెప్పినగాని సార్థకము కాదను తలంపుననే కాని నంతకుముం దెంత కాలముక్రిందటనో సంపాదించియు చివరకు 'కాశీఖండమున గద్యలో జేర్చినాడు. అల్లసాని పెద్దన 'ఆంధ్రకవిపితామహ' బిరుదముతో మనుచరిత్రగద్య ప్రారంభించినాడు. తెలుగున కొందఱు కవు లాబిరుదములతోనే వ్యవహరింపబడుదురు. కావున గద్యలలో నియతముగ చెప్పుకొనక తప్పదు గదా! అభినవదండి (కేతన), రాధామాధవుడు (చింతలపూడి యెల్లకవి), ఆంధ్రకాళిదాసు (ఆలూరికుప్పనకవి) మొదలగువా రిట్టివారే. ఇరువదియవ శతాబ్దమున కూడ నీ ప్రాచీనసంప్రదాయము జీవించియున్నదనుటకు, ప్రాచీనసంప్రదాయానుసారముగ వ్రాయబడిన పద్యకావ్యములయం దన్నింటను కన్పట్టుచునే యున్నది. శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి (కవిసార్వభౌమ)గారి భారతమున నిట్టి సంప్రదాయము కలదు. కావున శబ్దశాసనుడనునది బిరుదమే కాదని సిద్ధాంతము.

నన్నయ కీబిరుద మున్నట్లు, నన్నయను పేర్కొన్న తిక్కన కేతనలు గాని, మంచనమారనలు గాని తెలుపలేదు. ఎఱ్ఱాప్రెగ్గడ కూడ చెప్పలేదు. కొరవి గోవరాజు, మడికి సింగన, పోతన మొదలగువా రెవ్వరును నన్నయ కీబిరుదము కలదని చెప్పలేదు. కవిత్రయమువారికే నన్నయ కీబిరుద మున్నదని తెలియనప్పు డిక తక్కినవారలగూర్చి తెలుపనక్కఱలేదు. పై వారిలో తిక్కన, మారన, ఎఱ్ఱాప్రెగ్గడ, గోవరాజులు నన్నయనుగూర్చి ప్రత్యేకముగా నొక పద్యమును చెప్పినారు. నలుగురైదుగురు కవుల గుదిగూర్చి చెప్పునప్పు డొక్కొకవేళ బిరుదమును తెల్పుటకు వీలులేకపోవచ్చును గాని ప్రత్యేకపద్యమే చెప్పునప్పు డట్టి సందేహమున కవకాశమే లేదు. తిక్కన 'ఆంధ్రకవిత్వవిశారదు' డనియు, 'విద్యాదయితుండు' 'మహితాత్ముడు' అనియు నన్నయనుగూర్చి చెప్పినాడు.

మారన 'ఆంధ్రకవితాగురుడు' గా నన్నయను పేర్కొన్నాడు. ఎఱ్ఱాప్రెగ్గడ నన్నయభట్టును కుంజరముతో బోల్చి, యాతని మాతంగ గమనమును విశేషముగ ప్రశంసించినాడు. గోపరాజు "సాక్షాత్కృత ముని నన్నయభట్టుల" అని వ్రాసినాడు. వీరందఱిలో ముఖ్యుఁ డెఱ్ఱా ప్రెగ్గడ గదా! అరణ్యపర్వశేషము నన్నయ కవితారీతిరచన తోపించు నట్లు రచించి, ఆశ్వాసాంతగద్యకూడ నన్నయ పేర బెట్టిన గతమత్స రుడు, విశాలహృదయుడునగు నెఱ్ఱాప్రెగడయే మెచ్చుటను నన్నయను శబ్దశాసనుడని పేర్కొనకపోవుటయేకాక, ఆంధ్రకవితాసృష్టికి తిక్కన బ్రహ్మయని పేర్కొన్నాడు. దీనినిబట్టి ఎఱ్ఱాప్రెగడకాలమునకును క్రీ. శ. 1380 ప్రాంతమునకును నిట్టి సంవాదమే లేదనుట నిస్సంశ యము. క్రీ. శ. 1400 ప్రాంతమున విలసిల్లిన కొలని గణపతిదేవ కవి శివయోగసారావతారికలో స్పష్టముగా 'నాంధ్రకావ్యపథము దీర్చిన నన్నయభట్టుగారిని ప్రశంసించినాడుగాని శబ్దశాసనుఁ డని ప్రశంసింపలేదు. నన్నయప్రసిద్ధి కవిత్వరచనముచేగాని వ్యాకరణరచ నముచేత కాదని యిది తెలుపుచున్నది.

ఈ శబ్దశాసనపదము తిక్కన, శ్రీనాథుఁడు తొలుత నన్నయ గూర్చి ప్రస్తావించుటలో వాడినారు. తిక్కన 'శబ్దశాసనవరేణ్యులు వాగ్బ్రశస్తి కెక్కిరి' అనియు, 'శబ్దశాసను నన్నపాచార్యవర్యు' అని శ్రీనాథుఁడును, నన్నయ తాను స్వయముగా వ్రాసికొనిన విశే షణమునే యుపయోగించిరి. అందును శ్రీనాథుడు నన్నయభాషను (సమాసము, కారకములు) సహితముగా నట్లే యనువదించెడువాఁడు. మఱియు తాను ప్రత్యేకముగ నన్నయనుగూర్చి వ్రాసిన పద్యములో నన్నయభట్టోపాధ్యాయుఁ డనిమాత్రమే పేర్కొనినాడు. అనఁగా శ్రీనాథుని కాలమున నిది యొక బిరుదముగా కవివ్యవహారములో లేదు. తరువాతి కవులుకూడ నన్నయనుగూర్చి చెప్పునప్పుడు శబ్దశాసన పదమునే యుపయోగించిరి. 'శబ్దశాసనకావ్యసంఘట్టనక్రమాభినందిత బుధవర్యు నన్నపార్యు'నని ఆంధ్రకవి రామయ్య (విష్ణుకాంచీమాహా

ర్మ్యము. కాగా క్రీ. శ. 1500 ప్రాంతమునకును నన్నయ కది బిరుదముగా కవు లెవ్వరును పేర్కొనరైరి. కాబట్టి బిరుదమే లేనప్పు డా బిరుదము వచ్చుటకు కారణభూతమగు గ్రంథమును రచించెనని చెప్పుట యాకాశహార్మ్యమువంటిది గదా!

క్రీ. శ. 1500 లకు దరువాత శ్రీకృష్ణదేవరాయుని కాలమున గల కవులు నన్నయను పేర్కొన్నారుగాని బిరుదప్రస్తావనము లేనే లేదు. ఈకాలమువాడే యని చెప్పదగిన కాకమాని గంగాధరుడు అను కవి తన బాలభారతములో "శబ్దార్థరసవిశారదు, శాబ్దిక మూర్ధన్యు, శబ్దశాసనబిరుదు౯, శబ్దాయమానవిస్ఫురద్బద్ధఘటారఘటి నన్నపార్యు దలంతు౯" అని పేర్కొనినాడు. ఈత డావలకు గల కవిస్తుతులలోని విశేషణప్రయోగము బిరుదముగా భావించి యిట్లు స్తుతియించియుండును. లేక బిరుదు అనగా మొనగాడు, సమర్థుడు అని యర్థము చేసికొనవచ్చును.

పై వానిలోని శబ్దశాసనపదమును మాత్రము మనము జ్ఞప్తియందుంచుకొనవలెను. ఇది నన్నయనుండి పరంపరాయాతముగ వచ్చుచున్న దనియు, నదియే బిరుదవాచకముగ తరువాత నొక సంప్రదాయమేర్పడెననియు గ్రహింపదగును. ఇటిముందు చెప్పబోవు విషయమునకుఁ జాల ముఖ్యమైనది.

క్రీ. శ. 1570 ప్రాంతమున రామరాజభూషణుడు వసుచరిత్ర రచించి శ్లేషలో "మహి మున్ వాగనుశాసనుండు సృజియింప౯ కుండలీంద్రుడు ప్రోవ౯ మహామహులై సోముడు భాస్కరుండు వెలయింప౯ సొంపు వాటిల్లు నీబహుళాంధ్రోక్తిమయప్రపంచమును" ప్రశంసించినాఁడు. శబ్దశాసనుఁడు వాగనుశాసనుఁడుగా మారుటకు నిదియే మొదలు. ఇంతకుముందు నన్నయను శబ్దశాసనుడనియే పేర్కొంటి రని చూపితిని. రామరాజభూషణుని వసుచరిత్రము తరువాతి ప్రబంధరచయితల కుపజీవ్యమై ఆదర్శప్రాయ మగుటచే నిదియే

ప్రమాణముగ గాని వాగనుశాసనుఁడని వారు పేర్కొనఁజొచ్చిరి. అప్పటినుండి, యనగా క్రీ. శ. 1600 ప్రాంతములనుండి వాగనుశాసను డనునది వాడుక యయ్యెను. అది యొక బిరుదముగా నన్నయ కారోపితమయ్యెను.

వాస్తవికస్థితి యిట్లు చారిత్రకముగ నిరూపిత మగుచుండ 'ఆంధ్రశబ్దచింతామణి' యను సంస్కృతభాషామయాంధ్రవ్యాకరణము వాగనుశాసనుఁడైన నన్నయభట్టవిరచితమనియు, వాగనుశాసన, శబ్దశాసనపదములు పర్యాయపదములే కావున భారతము రచించిన నన్నయభట్టే దీనిని రచియించెననియు, నాంతరంగబహిరంగప్రమాణములచే నాంధ్రచింతామణి, భారతము లేకకర్తృకము లనియు నింకను కొందఱు విద్వాంసులు వాదించుచున్నారు.

అంతరంగికప్రమాణము లట్లుండగా, బహిరంగప్రమాణముల చేతనే తొలుత నీ వాదము ధ్వస్తమగుచున్నది. వాఙ్మయప్రపంచమునకే క్రీ. శ. 1570 ప్రాంతములకు ముందు వాగనుశాసనపదమే లేదని నిస్పష్టముగ నిరూపితమైనది. నన్నయ వాగనుశాసను డని పేర్కొనఁబడకపోవుటచేతను, నింతవఱకు వ్యాప్తిలో నున్న శబ్దశాసనపద మాంధ్రశబ్దచింతామణిలో లేకపోవుటచేతను, వాగనుశాసనుఁ డని నన్నయ పేర్కొనబడినతరువాతనే యీ గ్రంథము పుట్టిన దని నిస్సంశయముగ జెప్పనగును.

(౩) మఱియు శబ్దశాసనవాగనుశాసన పదములు పర్యాయపదములే గనుక భారతమున నట్లు చెప్పకపోయినను, నన్నయచింతామణియందు చెప్పుకొనెన నని యొక యుపపత్తి చెప్పెదరు. కాని యివి రెండును బిరుదములని వా రంగీకరించునప్పుడు, బిరుదములకు పర్యాయపదములు ప్రయోగింతురని వా రంగీకరించినచో నింక, వారికి తెలుగుభాషాసంప్రదాయమే తెలియదని చెప్పదగును. బిరుదములు రూఢియగుటచే, నవి యే భాషాపదము లైనను నట్లే

యుతమైయాగించుచున్నది నిలుచుచున్నది. ఇందుకు శుద్ధాంధ్రకావ్యమగు యయాతిచరిత్రమున చెప్పు తన్నయమునందు వచ్చు తెలుగగా మార్చియు బిరుదములనుమాత్ర మిట్లు వ్రాసినాడు. 'చాలవరీగవాంతక' మున్నగునవి యుదాహృతము. ఇది తెలుగుభాషాసంప్రదాయము ననుసరించినది. శబ్దశాసనుని వాగనుశాసనుఁ డన్నచో, శంభుదాసుని శంకరదాసనియు, శేష శశిభూషణదాసనియు, ఉభయకవిమిత్రుని ద్విభాషాకవిమిత్రుఁ డనియు, కవిసార్వభౌముని కవిరాజరాజేశ్వరుఁ డనియు నన్న నెంత నమ్మునట్లా నదియు నంత నమ్మునమే. వేయేల? పితామహుండనగా బ్రహ్మయేగదా! ఆంధ్రకవితాపితామహుండగు అల్లసాని పెద్దన్నను ఆంధ్రకవితాబ్రహ్మయని యేల పర్యాయపదముగా పేర్కొనలేదో? కావున నిదియును వాగనుశాసనుని పేర, తరువాత నారోపితమైన రచనమే కాని శబ్దశాసనుఁడగు నన్నయ కేమాత్రము సంబంధము లేదని ధ్రువపడుచున్నది.

నన్నయకు వెనుక నాల్గువందల యేండ్లవఱకు శబ్దశాసనప్రశంస లేకపోగా, నావెనుకనైన నది బిరుదము కాకపోఁగా, నావెనుక కాలమున కవిసృష్టిచే నారోపితమైన వాగనుశాసనశబ్దమును, భారతాంధ్రీకరణ కర్తయైన నన్నయకే బిరుదమని తలంచి, అది యాధారముగా నాంధ్ర శబ్దచింతామణి నన్నయదే యని యంగీకరించి, అందలివిషయములను, విశ్వశ్రేయఃకావ్య మిత్యాది వాక్యములను ప్రమాణీకరించి, సారస్వతవిమర్శనము గావించువారి విచక్షణ యేపాటిదో, ప్రాజ్ఞులాలోచింతురుగాక!

వాగనుశాసన శబ్దప్రయోగముచేగాక, ఆంధ్రశబ్ద చింతామణి ప్రాచీనలక్షణికు లెవ్వరిచేతను స్పృశింపబడకపోవుటయు, బాలసరస్వతి యప్పకవికాలమువఱకును (ఇరువురును సమకాలికులే!) అనగా క్రీ. శ. 1656 వఱకు, నవగా 6 వందల యేండ్లవఱకు నీ పేరే వాఙ్మయ ప్రపంచమున వినరాకపోవుటయు ఇది కూట సృష్టి యని నిరూపించుచున్నది. అసలు వాగనుశాసనుఁడే నన్నయ కానప్పుడిక నాంధ్ర శబ్దచింతామణి రచన యెట్లు?

పైని వివరించిన విషయములు చారిత్రకక్రమము ననుసరించినవి. నన్నయకు శబ్దశాసనుఁడని బిరుదము కాదనియు, నా వెనుక నైన శశాబ్దములవెనుక నాతని కారోపింపబడినది యనియు, బిరుదములకు పర్యాయపదము లుండవనియు, నందుచేత నాంధ్రశబ్దచింతామణి భారతాంధ్రీకరణకర్తయైన నన్నయ రచింపలేదనియు సిద్ధాంతము.

నన్నయ మహాభారతమున రాజరాజును గూర్చి తెలిపిన విషయములు—

1. రాజరాజకులగోత్రములు :—

రాజకులాగ్రగణ్య. (1-161) మానవ్యసగోత్ర. (5-260)
రాజకులశేఖర (2-283) (5-261)
శ్రీమచ్చళుక్యవంశశిఖామణి (3-1)
చళుక్యాన్వయపయోధిసంపూర్ణశశీ (4-1)
సత్యాశ్రయకులశేఖర (4-272)
రాజాన్వయతిలక (6-1)
చళుక్యకులతిలక (6-308)
శీతాంశువంశప్రకాశీ (6-308)
రాజకులదీప (7-288).
రాజవంశరత్న (అర 1-40)
రాజకులోత్తమ (1-294)
రాజవంశ వార్ధిచంద్ర (2-421)
భూపకులతిలక (అర 3-398)

2. తండ్రిపేరు — విమలాదిత్యాగ్రతనూజ (4-272) విమలాదిత్యాత్మజ (1-11)

3. మతము: ఆచారము—

మృదుస్మిత (1-161) మనుమార్గ (3-1) మహాదానతర్పితద్విజ వర (5-1) వ్యసనవిదూర (5-260) [illegible] [illegible] (7-1) [illegible] (అర 1-399)

4. శౌర్యము — పరగండభైరవ (అ. 3-237) (వి. 2-219) (అ. 1-198).

పరగండభేరుండక (అ. 2-355)

వైరివీరరసవైద్య—(వి. 2-219)

వైరి వీరభయంకరశౌర్య (అ. 3-322)

నృపపూజిత పదాంభోజ (7-288)

కులక్రమాగతముగా వచ్చినవి—

సమస్తభువనాశ్రయ. (అ. 4-273) (2-355)

పరాక్రమరాఘవ (వ. 1-292)

నిరవద్య (5-261) (1-163)

# నన్నయ యనుసరణములు

## కన్నడ గ్రంథములు

### తెనుగు నన్నయ భారతము - పంపభారతము - పంపకవి

1. అరుణసరసీరుహాం మృదుతరతళ విన్యాసమమర
పంప. (ఆదిపురాణము 7-8)

అరుణసరోరుహ దళమృదుళంబు   భార. (అర. 3-299)

2. చ. హిమకరనాత్మశీతరుచియందినవనాయకనుష్ణదీధితి
పంప. (భార. 3. 82-83)

క. హిమకరుఁడుశైత్యమును నర్యముఁడు మహాతేజమును
భార. (ఆది. 4-228)

3. చ. కనకపిశంగతుంగ జటికావళియుం   పంప (భార. 7-58)

ఉ. నీలగిరీంద్ర శృంగమున నిర్మలమైన సువర్ణవల్లరీ
జాలములోని పింగళ విశాల జటాచయమొప్పఁగా
భార. (ఆది. 4-239)

4. శా. సాల్వప్రాంశు పంప. (భా. 1-68)
శా. సాల్వప్రాంశు భార. (ఆది. 6-80)

5. చ. సరళతమాలతాళహరిచందనందనభూజరాజియుం
(పంప. 5-62)
చ. సరళతమాలతాళహరి చందన చంపక నారికేళ
భార. (ఆది. 8-78)

6. క. ఏలాలవంగలవలీ వేలావనభూమియొళ్
పం. (ఆదిపు. 13-3)
క. ఏలావనరమ్యములగు వేలావనములను
భార. (ఆది. 8-137)

7. మ. సకలక్ష్మాచరఖేచరాంచిత మహా
మాణిక్య గాణిక్యాహస్తిక పంప. (ఆదిపు. 8-16)
మ. మదమాతంగ తురంగకాంచనల
సన్మాణిక్యగాణిక్యసంపత్ భార. (సభా. 1-18)

8. క. కురువృద్ధం కులవృద్ధ పంప. (భా. 6-44)
మ. కురువృద్ధుల్ గురువృద్ధ బాంధవులు (సభా. 2-238)

9. క. శ్రీమచ్చళుక్యవంశ పంప. (భార. 1-15)
వ్యోమామృతకిరణ...ఆత్మవంశశి
ఖామణి

క. శ్రీమచ్చళుక్యవంశశి
ఖామణి మనుమార్గ రాజకంఠీరవ, శై
ర్యామరధరణీధర ధర
ణీమండన ధర్మనిరత నిత్యాభ్యుదయా.

10. అయువయువరాక్రమం (పంప. 9-35)
అయువయుహూణ్ భార. (సభా. 1-161)

| పదములు. | పంపభారతము. |
|---|---|
| అగ్గలంబు ఆది. (6-217) | (అగ్గళం. 1-10) |
| విపిన (అరుణవారి) సేవను (సభా. 2-296) | సరసీజరజారుణవారియుం (ఆదిపు. 11-55) |
| అష్టశోభ | |
| పురంబష్టశోభనంబు చేయించి (ఆది. 7-281) | అష్టశోభ అలంకార (భార. 5-22, 7-3) |
| ఇట్టెర | ఇట్టెర—మనోహర |
| ఇట్టెరయాప విలాసనందనన్ ఉపాంశువధ | (ఉపాంశువధ 2-90) |
| ఉపాంశువధఁ జేసి మధ్యము (ఆది. 5-168) | |
| నందనము—ఉద్యానవనము | నందన |
| విలసన్నవ నందనంబులన్ (అరణ్య. 2-24) | |
| సంస్కృత మూలమున లేని యీ క్రింది సంవాదములు పరిశీల నార్హములు | పంప (భారతము 1-90) |
| కుంతిగంగనీళ్లు కాళ్లుమొగంబు కడిగొను (ఆది. 5-18) | గంగలో స్నానముచేసి |
| కుంభకారగృహంబున విడిసి (ఆది. 7-164) | (భార్గవగృహంబునవిడిసి 3-39) |
| శంతనుండును పరమాను రాగంబున సత్యవతిని వివాహంబై (ఆది. 4-192) | (174 పుట. 17) |

# సంస్కృత గ్రంథానుసరణములు

| నన్నయ భారతము | రఘువంశము |
| --- | --- |
| 1. ఏను గుర్వర్థ మర్థినై మానవేశ. (ఆది. 1-34) | గుర్వర్థమర్థీ శ్రుతపారదృశ్వా (5-24) యావంతదోజస్వి... |
| 2. దీపంబువలన గొండొకదీపము (ఆది. 4-89) పుట్టించినట్లు తేజంబెసఁగన్ | ప్రవర్తితో దీపఇవప్రదీపాత్ (5-37) |
| 3. చనుఁబేడికి దారక్రియయును | దారక్రియాయోగ్యదశంచ (పుత్రం. 5-40) |
| 4. తత్క్షణంబని పాతింతుము దివ్య శస్త్రపటుఘాతములన్ (అరణ్య. 3-36) | ఉత్పశ్యతఃసింహనిపాతముగ్రమ్ (2-60) |
| 5. సామ్రాజ్యదీక్షితు సభా | సామ్రాజ్యదీక్షితమ్ (4-5) |
| 6. కందుగలపసిఁడి గాఁచిన కంది వివర్ణమయినట్లు-కౌరవుకాయం బొందఁగ వివర్ణమయి (సభా. 2-89) | హేమ్నఃసంలక్ష్యతే హ్యగ్నౌ విశుద్ధిశ్శ్యామికాపివా (1-10) |

| | అభిజ్ఞానశాకుంతలము |
| --- | --- |
| 1. ఆవె. ఎట్టిసాధ్వులకును బుట్టిన యిడ్లను పెద్దకాలమునికిఁదద్ద తగదు పతులకడనయునికి సతులకుధర్మువు పతులకేడుగడయు పతులసూవె (ఆది. 4-65) | సతీమపిజ్ఞాతికులైకసంశ్రయా |

| | |
|---|---|
| నిపాతితము (అరణ్య. 3-36) | క్వచిదితినిపాతాత్స్వరపుం భాష్యరాస్త్రే. (1-10) |
| శర్వదుపదానమహాప్రదశీత పీడితాచలమునిసాఖ్యసేతు విలసత్ (ఆది. 2-25) | సమాసంభవము<br>సహాస్యరాత్రిరుదవాస (తత్వరా. 5-26) |
| మృదంగశంఖభేరికాహాళనినదంబులు (ఆది. 7-174)<br>భేరి-ఇకారాంతము | రుద్రవగల్భాహతభేరిసంభవః |

## నన్నయలో భాషావిశేషములు

1. సంస్కృతసమాసఘటితముచేసి క్రాంత రూపములను తెనుఁగు భాషలో నన్వయించుట.
   మయువలన సభాప్రాప్తుండై - కృతప్రస్థానులు.

2. అన్నంతక్రియలపై 'పడు' ధాతువుచేర్చి ప్రయోగించుట. ఇదియే కర్మణిప్రయోగములు.
   పోఁడిగ వేల్వఁగాఁబడియె - ముట్టబడినవంతలు.

3. కర్తృవాచిక్రియా విశేషణరూపముచేతనే భావములు దేశభాషలలో సూచింపదగినవై యున్నవి. ఇది సంస్కృత సంప్రదాయము ననుసరించినది. కేతనపెద్దనలు చెప్పనిది. తిక్కనాదులలో క్వాచిత్కము - ఈ సంప్రదాయపు వర్తకుఁడు నన్నయ్య-శాసనములలో నీ కర్మణి సంప్రదాయము గలదు. కావున, నన్నయ ప్రయోగము ఆంధ్రశబ్ద చింతామణిలో చేర్చిరి- కావున చింతామణి నన్నయనామ రచితముకాలేదు.

4. వాక్యనిర్మాణమున సంస్కృతభాషానుసరణి.
   వయసంబుపోవువా రొక్కనాడు స్నానార్థులై వచ్చిరి.
   సంబంధార్థక సర్వనామములతోఁగూడిన వాక్యనిర్మాణపద్ధతికి

సంస్కృతభాషయందుండే సరిపాటి పొందు.
తెనుగున నది క్రియాజన్యమూలమున వ్యక్తమగుచుండును.
ఎవ్వనిచేని వీర్యంబున నిక్కన్య యుద్ధవిల్లిపట్టె యువతీజనంబు.
కర్మణ్యర్థమువలె, నియమపూర్వక విద్యాస్వీకారమునకు 'తోడ'
సన్నయ చేయుట సంస్కృత సంప్రదాయము.
చ్యవనసుతుడైన సుమతితో జదివె సకలవేదాంగములు.
కృష్ణున్ వేదమ్మున్ జదివించె భామలతో విఖ్యాతిగా
లేనప్పుడు వలన నుపయోగించుట.
తోడ—తో—శాసనములో అలరాముబిభుతోం నారంభి
తోడి కయ్యంబున్ - గలవు. కేతనపెద్దవలుతోడ నైదుల
చెప్ప లేదు.

5. సముచ్చయార్థకముగ వ్యవహితముగ నుపయుక్త ముక్తాంత రూపములు కర్మణ్యర్థము నిచ్చునది.
సంస్కృత భాషావద్ధతిని కర్తృకరణము తృతీయావిభక్తిలో నుండవలయును గాన తృతీయావిభక్తియందు కరణార్థసూచకముగా హస్తపర్యాయమగుచేతన్ అని చెప్పుట వాడుకలోనికి వచ్చినది.
వరణుడనునిచే ప్రభవింపగాబడిన దివ్యము మహోద్యోగులచేత నాయందు వేల్వంబడిన హవ్యసవ్యంబులు.

6. చేత లేక అన్నంత పదమువలన నగును. బ్రహ్మచర్యములను బడయబడిన ఫలము.

7. కర్తృపదము తృతీయాంతముగ జేసి చెప్పవక్కరలేకయే షష్ఠ్యంత కర్తృపదములతో చేయబడిన సమాసములుగా తెలుగులో వ్యక్తపఱచుట:-
తనకుచేసిన యపరాధంబునకు జనమేజయునిచేయు సర్ప యాగము.

శాసనములో - నీ చేసిన యుపకారంబు-కొలిశాసనము రాజ పట్టంబు గట్టినవరి.

8. పంచమి శబ్దము తృతీయార్థమున ప్రయోగించుట. ధీయుక్తి పంచమి - ధీయుక్తితో అందు - తస్మాద్ధీయుక్తః అని పంచమి ప్రయోగము ఆపై ఉండి యేర్పడినది.
న, పై, అందు చేర్చుట అశ్వమేధంబున ఫలము శాకల నలనయుండు.
యయాతికలుగుట పౌష్యున కనుగ్రహించుట అక్కచునకు కోపించుట - నాకువరించుట.
క్రుధద్రుహేర్ష్యా......యంప్రతికోపః పాణిని సంప్రదాయము.
ఒకనిపై కోపము - ఒకనిమీద దయ.
ఎలుకమీద కోపమున నిల్లేర్చునట్లు.
మదర్థంకన్యా వృణేద్వం - నాకువరించుట.
భారతి సంపుటము 25. (ఆగష్టు 1948) పుటలు 119-128.

9. పూర్ణార్థబిందుప్రాస -(మూంకు - పోండెము - బ్రహ్మాండ-భాండ) యుపయోగింపకుండుట.

10. ఌ అను నక్షరమును విడిచిపెట్టుట.

11. ప్రథమమీద నిర్ధారకముగా గసడదవాదేశము చేయకుండుట.

12. మూడు వంతులు తత్సమపదములనే ప్రయోగించుట.
నన్నయ సంస్కృతకారకమును నెట్లు తెనుగునకు దార్చినది యీ క్రింది నన్నయపద్యములను సంస్కృతమున వ్రాసినవి చూచిన యవగతమగును.
భారతమునందలి కొందటివచనము సంస్కృత గద్యరచనా సంప్రదాయము ననుసరించినది.
(అవి) శకలభువనరక్షణ ప్రథితు(లై) యాద్యు(లైన) హరిహర

హిరణ్య గర్భపద్మోద్భవా వాణీపతు(ల) స్తుతి(యించి) త్ర్వ పాదసమసాది తనిత్యప్రవర్ధమాన మహారాజ్య విభవు(ండును) రాజరాజ నరేంద్రుండు.

పైని ప్రత్యయములు తెనుగు విశేషణములు తప్పతక్కినవి సంస్కృతమే.

నన్నయపద్యములు సాంస్కృతికావ్యయములతో రచితము లగుటచేత నవిసంస్కృత భాషలోనికి మార్చుటసులభము.

| తెనుగు | సంస్కృతము |
|---|---|
| క. విమలాదిత్యతనూజుఁడు | విమలాదిత్యతనూజో |
| విమలవిచారుఁడు కుమార | విమలవిచారః కుమార విద్యావాన్ |
| విద్యాధరుఁడు | |
| త్తమచాళుక్యుడు వివిధా | ఉత్తమచాళుక్యో |
| గమవిహితశ్రముఁడుతుహిన | వివిధాగమ విహితశ్రమశ్శశీ |
| కరుఁడురుకాంతిన్ | కాంత్యా |

తెనుఁగు

శా. త్రేతాద్వాపరసంధి నుద్ధతమదాంధీభూత విద్వేషణీ
మాతోగ్రశ్వసనుండు రాముడలుకన్ ముయ్యేడుమాఱుల్ రణ
ప్రీతిన్ వైరిధరాతలేశ్వరులఁజంపెన్ బల్వురన్ దీర్ఘని
ష్ఠాతక్రూరకుఠారలూన నిఖిలక్షత్రోరుకాంతారుఁడై.

సంస్కృతము

శా. త్రేతాద్వాపరమేళనే ఘనమగాంధీభూత విద్వేషణీ
మాతోగ్రశ్వసనస్సరామ, ఇ,రుషాత్రిస్సప్తవారంరణ
ప్రీత్యావైరినృపాన్ జఘానచబహూన్ భూలోకల్లసద్దీర్ఘని
ష్ఠాతక్రూరకుఠారలూన నిఖిలక్షత్రోరుకాంతారకః.

తెలుఁగు

చ. అనవరతార్థదానయజనాభిరతుఁ భరతాన్వయాభివ
ర్ధను సకలప్రజాహితవిధాను ధనంజయునన్నిభున్ భవ
జ్జనకుఁ బరీక్షితున్ భుజగజాల్ముఁడ సహ్యాపిషోగ్రధూమకే
తనహుతిఁజేసి చేసినతిదాంతుఁ గృతాంతనికేతనాతిథిన్

సంస్కృతము

చ. అనవరతార్థదానయజనాభిరతం భరతాన్వయాభివ
ర్ధన మఖిలప్రజాహిత విధానముపర్బుధ సన్నిభం భవ
జ్జనకపరీక్షితం భుజగజాల్మ ఉదగ్ర నిషోగ్రధూమకే
తనహుతినాచకార అతిదాంత మిహాంతక మందిరాతిథిం.

ఇతడు ప్రకృతి పురుషజ్ఞానము గలవాడు. శ్రీవాణీ అను శ్లోకములో షట్విశేషణములతో మూర్తిత్రయము స్తుతింపక స్త్రీపుంస యోగోద్భవమైన లోకస్థితిని పద్మోమావాణీ సనాథులగు హరిహర హిరణ్యగర్భులు వహించుచున్నారని చక్కఁగా బోధించియుండుటచే పై యూహ బలపడుచున్నది. కొత్తమువీద జ్ఞానకాండకన్న కర్మకాండయం దెక్కుడభినివేశముగలవాడు. "హరిహరాజ గజాననార్క షడాస్యమాతృ సరస్వతీ గిరిసుతాదిక దేవతాతతికి న్నమస్కృతిఁజేసి అనుటచే నీతఁడద్వైతి. హరిహరాభేదము లేనివాఁడు. అయినను తథాపి భక్తిస్తరుణేందుశేఖరే అనునట్లు పార్వతీపతి పూజాపరాయణుఁడు.

# మహాభారతము

1847. ఆదిపర్వము — వచనముతో సహా, వైయాకరణుడు రామానుజాచార్యులవారిచేతను, పరవస్తు చిన్నయ్యగారిచేతను ముద్రితమైనది. వచనరచయిత రామానుజాచార్యులు. 818 పుటలు—(పూర్ణసంఖ్య).

1853. సంపూర్ణముగ 18 పర్వములు ముద్రితములైనవి.

శ్రీహయగ్రీవాయ నమః.

శ్రీసకలభాషావాగనుశాసనబిరుదాభిరామ శ్రీమన్నన్నయభట్టారకకవి సార్వభౌమ ప్రముఖ సత్కవిప్రణీతంబును నిఖిలపరమ పురుషార్థ సాధకంబును కలికల్మషధ్వంసకంబును పంచమవేదంబును యెల్ల విద్వజ్జనంబులకు నత్యంతం బాదరణీయంబగు నాంధ్రభారత మహాకావ్యంబు చెన్నపురంబునం గాంచీపురము పచ్చయప్పమొదలారిగారి విద్యాశాలయందు సంస్కృతాంధ్రభాషా ద్వితీయోపాధ్యాయులును వాణీమండపంబగు చెన్నపట్టణము హిందూబాలుర సంస్కృతాంధ్ర ద్రవిడ పాఠశాలయందు పండితాగ్రేసరులు నగు—కరాలపాటి రంగయ్యగారిచే లేఖకదోషంబులు లేకుండునట్లు పరిష్కరింపబడి, విశందుర సోమసుందరపిళ్లగారిచే పా. కుమారయ్యగారి కళానిధి ముద్రాక్షరశాలయం దచ్చుపూర్తింపఁబడి ప్రకటింపఁబడియె.

శాలివాహ నశకాబ్దంబుల 1775 యగు పరీధావినామ సంవత్సర మార్గశీర్ష పూర్ణిమయందు సిద్ధాంతం బయ్యె.

సీ. విశ్వవిశ్వంభరావినుతమహైశ్వర్య
ధుర్యు డౌదార్యసంతోషితార్య
వర్యుండు శివరామపల్లీవధూటిమ
తల్లీసమాశ్లేషతత్పరుండు

నిర్వ్యాజకారుణ్యనిమ్నగాధీశని
మజ్జన్మమజ్జనమందలుండు
మహనీయతపనీయమణిమయప్రాకార
గోపురాగారసందీపితుండు

గీ. హితవిధానుండు వృద్ధాచలేశ్వరుండు
మెచ్చి నిచ్చలు దన కోర్కె లిచ్చుచుంత
సొసగ నిరుపమసంపద నెవ్వఁడట్టి
ఘనుఁడు ముత్తియవిళ్లయ స్థనికవరుఁడు.

కం. తూరిమి దేవేరి యనం
గా రహి నెల్లెడల బొగడు గాంచిన మీనా
క్షీరమణీమణియందుఁ
సూర్తిప్రియుఁడయిన సోమసుందరు గనితోఁ.

చ. జగదభినందనీయమతిశాలి విశందురసోమసుందరుం
డగతనయానురాగలలితాత్ముఁ డహీనవిభూషణుం డనం
తగుణసమగ్రభావధరధర్ముఁడు పుణ్యజనప్రియుండు ధీ
రగణయుతుండు శూలి క్రియ రాజులువాఁడతఁ డింపుమీఱఁగన్.

సీ. విశ్వజనీనంబువివిధమనోరథ
సిద్ధిప్రదంబు నశేషదోష
నిర్వారణము వర్ణనీయము శబ్దాను
శాసనతిక్కనశంభుదాస
రచితంబు నైన భారతమహాకావ్యంబు
సత్కవిప్రకరంబు సన్నుతింప
శేఖరదోమయు శ్లోక తద్దయు బరి
ష్కృతమయి యొప్పారింపఁ జేసె.

గీ. ఖిలము లయ్యెడు దేవనికేతనప్ర
హోపవనదీర్ఘికాదుల నుద్ధరించు
పగిది లోకైకహితకాంక్షఁ దగిలి యొలమి
మిగుల ముద్రాక్షరాంకితముగ నొనర్చె.

విరాటపర్వాంతమున పద్యము—

"తిక్కనసోమయాజి జగతీనుతసద్గుణరాజి సత్కవుల్
పెక్కువిధంబులం దనదు పేర్మి నుతింప మనోహరంబుగా
నెక్కుడువేడ్క దొల్లిరచియించిన భారతమందు దద్ద తెం
పెక్కు విరాటపర్వ మిది యెల్లెడ నిచ్చలు మెచ్చ గొల్పెడుఁ.

ఉద్యోగపర్వాంతమున పద్యము—

"పొదలం జేయు ముదంబు సత్కవుల కెప్డుఁ సాధుశబ్దార్థసం
పద తెంపారి యశేషదోషముల మాన్పం జాలి నానారసా
భ్యుదయోల్లాసము పేర్మిఁ గల్గి మహి నీ యుద్యోగపర్వంబు దో
హదముం గూర్చుచు గద్యపద్యముల హృద్యంబై కరంబెల్లెడఁ"

పుటలు

| | | |
|---|---|---|
| ఆదిసభా | ... | 155 |
| అరణ్య | ... | 158 |
| విరాట | ... | 75 |
| ఉద్యోగ | ... | 74 |
| భీష్మ | ... | 56 |
| ద్రోణ | ... | 97 |
| కర్ణ | ... | 60 |
| శల్య | ... | 47 |
| సౌప్తిక | ... | 22 |
| స్త్రీ | ... | 20 |
| శాంతి | ... | 188 |
| అనుశాసనిక | ... | 95 |

| | | |
|---|---|---|
| అశ్వమేధ | ... | 50 |
| ఆశ్రమవాస మౌ. స్వర్గా గోహణము వఱకు | ... | 45 |
| | | 1092 |


(12 పుటలు విషయానుక్రమణిక)

ముద్రణము ముగిసిన వెనుక నున్న పద్యములు—

సీ. "శ్రీకరమఖిలార్థసిద్ధిప్రదము కవి
త్రయరచితంబు సత్కవినుతంబు
పంచమ వేదంబు పరమేతిహాసంబు
భవ్యంబు శ్రీమహాభారతంబు
లేఖకదోషావళీరహితంబుగా
రసికు లింపొంద గరాలపాటి
రంగయాహ్వయకవిపుంగవుం డొనరింప
శాలివాహశకాబ్దసమితియందు

గీ. సాగరర్షి ధరాధరచంద్రసంఖ్య
నవఁ బరీధావిహాయనమున ననంత
మణికరాసనమున నుండ మార్గశీర్ష
మాసపూర్ణిమ లోకైక భాసురముగ.

ఉ. దక్షు డుదారవైభవవిధాయి విలిందుకసోమసుందరా
ఖ్యక్షితిపాగ్రగణ్యుఁడు మహామతిశాలి యొనర్చి విస్ఫుర
ల్లక్షణుఁ డార్యు లెన్నన గళానిధి నాగర మల్లిసిల్లు ము
ద్రాక్షరశాలయందు విశదాక్షరము ద్రితమై వెలుంగఁగన్."

నన్నయభట్ట రచిత భారత భాగములకు సరియగు పాఠములతో ముద్రించు నావశ్యకత యింకను మిగిలియేయున్నది.

## 3. నారాయణభట్టు (క్రీ. శ. 1053)

నారాయణభట్టు నన్నయకు సమకాలికుఁడని, సహాధ్యాయుఁడని యీ క్రింది భారతపద్యమువలన తెలియుచున్నది:

"పాయక పాకశాసనికి భారతఘోరరణంబునందు నా
రాయణునట్లు వానసధరామరవంశవిభూషణుండు నా
రాయణభట్టు వాఙ్మయధురంధరుఁడుం దనకిష్టుఁడుం సహా
ధ్యాయుఁడునైనవా డభిమతంబుగఁ దోడయి నిర్వహింపఁగన్."
(ఆది. 1-24)

ఈపద్యము పెక్కు భారతప్రతులయందు కన్పట్టకున్నను క్రీ. శ. 1656 సంవత్సరమున నప్పకవి తాను రచియించిన అప్పకవీయములో నిత్యసమాసవిశ్రాంతులలో నారాయణశబ్దమున కుదాహరణముగా నిచ్చియున్నాఁడు (3-170). కాబట్టి యప్పకవికి ముందు భారత ప్రతులలో నిది యుండియుండవలెను. కాని నేఁడు మన కప్పకవి కాలముకంటె ముందు వ్రాయఁబడిన భారతప్రతులు లభింపవు. కాబట్టి యీవిషయమై యిదమిత్థమని చెప్పఁజాలము. అప్పకవి నన్నయభట్టారక భారతభాగమునుండి యుదాహరించిన పద్యములలోని పాఠములు నన్నయనాఁటి భాషాసంప్రదాయములకు విరుద్ధములుగ నుండుటయే గాక, అతని కవితాతత్త్వమును మఱుఁగుపఱచునవియై యున్నవి. అప్పకవికన్న ముందున్న లాక్షణికులలో ముద్దరాజు రామన 'కవిసంజీవని'లో భారతములోనుండియే మూఁడువంతులకు పైగా ప్రయోగములను గ్రహించియున్నాఁడు. అం దీపద్య ముదాహరింపఁబడి యుండలేదు. నారాయణభట్టును తెలుగుకవు లెవ్వరును స్తుతించి యుండలేదు. అప్పకవి యీపద్యము నుదాహరించుటయేగాక, ఆంధ్రశబ్దచింతామణినికూడ నీతని సహాయముచే రచియించె నని గ్రంథావతారికలో నిట్లు చెప్పియున్నాఁడు:

"మునునారాయణధీరుఁడు
తనకు సహాయుఁడుగ సంస్కృతము వాగనుశా
సనుఁడు రచియించె దానిం
దెనిగింపఁగ నీకుఁ దోడు నే నిపు డగుదున్."

అప్పకవి యిట్లు వ్రాయుటచేత, పైపద్యము నన్నయ వ్రాసి యుండఁగా, లేక యప్పకవియే, ఆంధ్రశబ్దచింతామణికర్తృత్వము నన్నయకు స్థిరపఱచుటకు నీపద్యమును సృష్టించెనా యని యనుమానము దృఢమగుచున్నది. నేఁడే యాంధ్రశబ్దచింతామణిప్రతియందును గన్పట్టని నారాయణభట్టసహాయవిషయ మప్పకవి యెట్లు వ్రాయఁ గలిగెనో దురూహ్యము. ఈపద్యమున యతివిషయముగూడ సందేహాస్పదమే. అప్పకవి యుదాహరించిన నిత్యసమాసయతులకు నన్నయ భారతమున నుదాహరణములు లేవు. ఇట్టి సమస్య లన్నియును నన్నయ భట్టరచితభారతభాగమునకేని స్వప్రమాణమును, శాస్త్రీయమును, సంప్రదాయసిద్ధమును నగు పరిష్కరణము లేకపోవుటచే బయలుదేరినవి. అప్పకవీయరచనముతరువాత నాగ్రంథమే ప్రమాణమగుటవలన, నొక్క భారతమునందే కాక తక్కిన గ్రంథములలోని పాఠములుకూడ నప్పకవీయము ననుసరించియే తరువాతివారు వ్రాయఁ జొచ్చిరి. వానివలననే భారతమువంటి గ్రంథములలో నిన్ని మార్పులు, కూర్పులు, చేర్పులు జరిగినవి. ఈ విషయ మింకను బరిశోధింపఁ దగినది.

ఈపద్యవిషయ మెట్లున్నను నారాయణభట్టు నన్నయ సమకాలికుఁ డగుటకు నందమపూఁడిశాసనమే ప్రమాణము. ఈ శాసనము రచించిన కవి నన్నయభట్టు; దాత రాజరాజనరేంద్రుఁడు; ప్రతిగ్రహీత నారాయణభట్టు. ఇతనికి రాజనరేంద్రుఁడు తన 32 వ రాజ్యవర్షమున రెండేఱుల నడిమివిషయముల (అనఁగా నేఁటి యమలాపురము తాలూకా) నందమపూఁడి గ్రామమును ధారాదత్తము చేసినాఁడు. శాసనకాలము క్రీస్తుశకాబ్దము 1053 అగును. కావున నన్నయ నారాయణభట్టు లిరువు రీసంవత్సరమున నచ్చట నుండుట నిశ్చయమే. ఈ శాసనమువలన నారాయణభట్టు వంశాదికము, పాండిత్యప్రతిభ

దేశభాషలయందు జరిగిన పరివర్తనములలో నన్నయకృతమే మొదటిదిగాన, క్రీ. శ. 1050 ప్రాంతమున సంస్కృతభారత స్వరూపము తెలుసుకొనుటకు మిక్కిలి యుపయుక్తమగుచున్నది.

మున్నగు నంశము లీక్రిందివి తెలియుచున్నవి. "ఈతడు హారీతస గోత్రుఁడు; ఆపస్తంబసూత్రుఁడు; కంచన సోమయాజిపౌత్రుఁడు. శౌచాంజనేయుఁడని ప్రసిద్ధిచెందిన అకలంకశంకనామాత్యుని కుమారుఁడు. తల్లి చామెకాంబ. నారాయణభట్టు సంస్కృత కర్ణాట ప్రాకృత పైశాచికాంధ్రభాషలలో కవిరాజశేఖర బిరుదము వడసినవాడు. సరస్వతీకర్ణావతంస, అష్టాదశావధారణ చక్రవర్తి అను బిరుదములనుకూడ గడించినవాఁడు, నన్ని నారాయణుఁడను పేరుగలవాఁడు." కాని ఈతని గ్రంథము లేవియు మనకు లభించుట లేదు. కర్ణాటభాషలోను నీతని గ్రంథము లేవియు లభ్యము కాలేదు. కర్ణాటకవిచరిత్రకారులకు నీ నందమపూడి శాసనములోని విషయములే యాధారములు. కర్ణాటకవిచరిత్రమున నీతని విషయ మిట్లున్నది.

### నారాయణభట్ట (సు. 1040)

పూర్వదేశద చాళుక్యరాజనాద రాజరాజన (1022-1063) ఆస్థానకవియాగిద నన్నయ్యాభట్టనిగె తెలుగుభారతవన్ను బరవుదరల్లి సహాయకనాగిద్ద నారాయణభట్టను కన్నడదల్లియు కవియాగిద్దంతెయూ కవీభవజ్రాంకుశ ఎంబ బిరుదన్ను పడెదిద్దంతెయూ ఈశ్లోకగళింద తిళియుత్తద.

"య సంస్కృతకర్ణాటప్రాకృతపైశాచికాంధ్రభాషాసు,
కవిరాజశేఖరఇతి ప్రథిత స్సుకవిత్వవిభవేన
కవి ర్మనీషాలవదుర్విదగ్ధాః మనోహరాభి ర్నిజసూక్తిభిర్యః
కుర్వన్నగవాః పటుభిర్బిభర్తి కవీభవజ్రాంకుశనామ సార్థమ్."

ఈతన కాలవు సుమారు 1040 ఆగిరబహుదు. ఇవను కన్నడదల్లి ఆవగ్రంథవన్ను బరదిద్దానెయో తిళియదు. (1 భాగము 74 పుట)

నారాయణభట్టుకూతురు కుపమ యనునామె దాక్షారామ

---

1. పట్టాభిషేక సంచిక, 114-115 పుటలు.

2, ఆంధ్రకవితరంగిణి, పుట 137.

భీమేశ్వరునికి నఖండదీపమునకై లోహావృదివియ నొసగి క్రీ. శ. 1055 లో నొక శాసనము వేయించినది. అందులో 'త్రైలోక్య మల్లదేవర ప్రధాని నారాయణభట్టుకూతురు కుపమ' అని యున్నది. శాసనవిషయములు తొలుత ప్రకటించిన లక్ష్మణరావుగారు క్రీ. శ. 1044-1058 వఱకు కల్యాణకటకము నేలిన ప్రథమ సోమేశ్వరుఁడే త్రైలోక్యమల్ల, ఆహవమల్ల బిరుదాంకితుఁడు గావునను నీనారాయణ భట్టు కాలమును నొకటియే కావున నిద్దఱు నొక్కరేయని వ్రాసి యున్నారు.[1] దీనిని శ్రీ డాక్టరు నేలటూరి వేంకటరమణయ్యగారు బలపఱచియున్నారు. కాని యీవిషయము ఆంధ్రకవితరంగిణిలో పూర్తిగ ఖండింపఁబడిన పై పద్యమే భారతములో సందిగ్ధముగ నున్నప్పు డది యాధారము చేసికొనుట యొక్కొక్కప్పుడు ప్రమాదమే యగును.

### నందంపూడిశాసనము (క్రీ. శ. 1058.)

శ్రీధామ్నః పురుషోత్తమస్య మహతో
నారాయణస్య ప్రభో
ర్నాభీపంకరుహాద్బభూవ జగత
స్స్రష్టా స్వయంభూ స్తతః.
జజ్ఞే మానససూను రత్రి రితి య
స్తస్మా న్మునే రత్రిత
స్సోమో వంశకర స్సుధాంశు రుదితః.
శ్రీకంఠచూడామణిః.

... ... ... ...

స సర్వలోకాయశ్రయవిష్ణువర్ధనమహారాజాధిరాజో రాజపరమేశ్వరః, పరమభట్టారకః, పరమమాహేశ్వరః, పరమబ్రహ్మణ్యః, శ్రీరాజరాజదేవో, రెండేఱుల నడిమి విషయ నివాసినో రాష్ట్రకూట ప్రముఖాన్ కుటుంబినః సమాహూయ మంత్రి పురోహిత సేనాపతి యువరాజదౌవారికప్రధానసమక్షం మిత్థ మాజ్ఞాపయతి యథా.

---

1. నట్టాశిక్షక సంచిక. 114-115 పుటలు.

హారీతగోత్రే హరిమూర్తిగాపస్తంబద్విజశ్శైవవిభు ర్వినీతః
సదా పురోడాశపవిత్రవక్త్రో విద్యావధూ త్కుంచనసోమయాజీ.

తస్య శ్రీమాన్ హిమకరకరప్రస్ఫురత్కీర్తిరాశి
రాసీ త్సూనుః సకలవిదుషా మంచితః కంచనార్యః
యం మన్యంతే యమ మరిగణాః కామధేనుం కవీంద్రాః
క్రీడారామం పరమసుహృదో జీవితం బంధువర్గాః.

తస్యాత్మజో మహాత్మా సమజని కౌచాంబనేయ ఇతి విదితః
ప్రజ్ఞాజితవాచస్పతి రకలంకో శంకనామాత్యః
తస్య చ సుధర్మపత్న్యా గుణశాలిన్యాశ్చ సాకుంకాంబాయాః
అభవ దనుష్ఠితజగదుపకరణో నారాయణ స్తనయః
యః సంస్కృతకర్ణాటప్రాకృతపైశాచికాంధ్రభాషాసు,
కవిరాజశేఖర ఇతి ప్రథితః సుకవిత్వవిభవేన.

కవీన్మనీషాలవదుర్విదగ్ధాన్
మనోహరాభి ర్నిజసూక్తిభి ర్యః
సర్వాన్నగర్వా న్పటుభి ర్బిభర్తి
కవీభవజ్రాంకుశనామ సార్థమ్.

తస్మై సకలజగదభిగుణశాలినే సరస్వతీకర్ణావతంసాయాష్ట
దశావధారణచక్రవర్తినే పన్నినారాయణాయ భవద్విషయే నందమ
పూండినామా గ్రామ మగ్రహారీకృత్య సోమగ్రహణనిమిత్తే ధారాపూర్వక
మస్మాభి స్సర్వకరపరిహారేణ దత్త ఇతి విదితమస్తు వః..... ...
బహుభి ర్వసుధా దత్తా బహుభి శ్చానుపాలితా, యస్య యస్య యదా
భూమి స్తస్య తస్య తదా ఫలమ్ ఇతి అజ్ఞప్తి రస్య కటకాధిరాజః,
కావ్యానాం కర్తా పన్నియభట్టో, లేఖకో గండాచార్యః, ద్వాత్రిం
శత్తమే విజయరాజ్యవర్షే వర్ధమానే కృత మిదం శాసనం.

## 4. భీమన్నప్రెగ్గడ-సోమలదేవిశాసనము (క్రీ. శ. 1066)

రాజరాజనరేంద్రుని సవతిసోదరుఁడగు విజయాదిత్యుని కూతుఁరు సోమలదేవి దాక్షారామమున నొక శాసనము వేయించెను. ఆశాసనమున నొక సంస్కృతశ్లోకమును, నొక సీసపద్యమును, నొకయాటవెలదియును గలవు[1]. ఈశాసనమును తొలుత ప్రకటించిన లక్ష్మణరావుగారు సోమలదేవి రాజరాజనరేంద్రుని కూతురని భావించిరి. కాని శాసనమున స్పష్టముగా "నిజభుజప్రధానివెజయితదేవనికూంతు" అని యుండుటచేత నీమె విజయాదిత్యుని కూఁతురగుట స్పష్టము.

ఈశాసనము భీమనప్రెగ్గడ రచియించెనని యీక్రిందివిషయములచే నూహించుచున్నాఁడను. భీమనప్రెగ్గడ విజయాదిత్యుని యమాత్యుఁడు. ఈతఁడు రాజమహేంద్రవరములోని మార్కండేయస్వామికి దీపదానమును చేసిన శాసనములో—[2]

> శాకాబ్దే యుగనందరంధ్రగణితే చైత్రంగతే భాస్కరే
> శ్రీమార్కండమహేశ్వరాయ మహతే గోదావరీప్రాప్తకే
> ప్రాదాద్దీప మఖండవర్తి మనిశం క్షిపవదీపా స్స్వయమ్
> భీమశ్రీమదమాత్యకృత్యనిపుణో మహాపిత్రశ్రేయసే"

అని కలదు. ఈశాసనము 994. క్రైస్తవశకము 1072. మఱియు నందు 'సర్వలోకాశ్రయవిష్ణువర్ధనమహారాజుల ప్రవర్థమానవిజయరాజ్యసంవత్సర ౧౧ శ్రాహివిష్ణుసంక్రాంతి' అని పేర్కొనబడిన కాలము. రాజనరేంద్రుని యనంతరము విజయాదిత్యుని కాలము తెలుపుచున్నది. కావున నీకాలమున నున్న భీమనప్రెగ్గడ విజయాదిత్యుని కూఁతురు సోమలదేవి వ్రాయించిన శాసనమునకు కర్తయగు

1. రాజరాజనరేంద్రపట్టాభిషేక సంచిక. రాజరాజకూఁతురు సోమలదేవి శాసనము, పుటలు 25-29.

2. *Epigraphical report, 1933. Page 55-56.*

టులో నాశ్చర్యములేదు. భీమనప్రెగ్గడ నన్నయభట్టు కుమారుండై యుండునని 'కవితరంగిణి' కృతికర్త లుపపాదించియున్నారు[1] అట్లయినచో భీమనప్రెగ్గడ కూడ కవియని యూహింపవగును. శాసనకాలము ముని-7, వసు 8; నిధి-9, 987 + 78 = 1065 క్రీ. శ.

శా స న ము

స్రగ్ధర॥ శాకే సంవత్సరేషుర్మునివసునిధిగే రాజమార్తాండభూభృత్
పుత్రీ(సారంగ)నేత్రీ కనకవిరచితం కల్పభూజాతపుష్పం
ప్రాదా ద్భీమేశ్వరాయ వ్యదిశ దథ సదా దీప్యదాచంద్ర
[తారం
దీపం రౌప్యంచ పాత్రం బిసనదృశభుజా శేవిదేవీతనుజా.

సీ. శ్రీవిష్ణువర్ధనభూవిభుదయభూమి
దేవిబోల్ శేవలదేవి కనిన
సోమలదేవి గుణారామ జగదేక
సున్దరి మత్తేభమందగమన
తొల్లి భీమేశ్వరవల్లభునకు సిత
మణిబంధ మిచ్చె సన్మణియుతముగ
నురువిచ్చె గంగనాంబరువడి విని వారిం
బురుడించునట్లు యీ సరసిజాస్య.

ఆ. వె. కనకరుచిరరచితకల్పావనీరుహ
కుసుమ మిచ్చెం దనకు నసము వెరుగ
వెన్డి మన్డతోనఖణ్డితద్యుతిదీప
మమర నిచ్చె విమలకమలనేత్రి.

ఆ. వె. సకలవసుమతీశ ముకుటలసద్ర(త్న)
కిరణరుచివిరాజచరణుడయిన
నిజభుజప్రధాని(బె)డయిత దేవని
కూంతు సరిమె పోల్పం గాంత లెందు.

1. ఆంధ్రకవితరంగిణి - చాగంటి శేషయ్యగారు. 6 పుట.

ఛందస్సు—

పై శాసనమున సీసపద్యమునందు యుప్రాసయతి పాటింపబడి నది. ఇది నన్నయభట్టారకుని సీసనియమములలో నొకటి. ఈ విషయ మొకటియే, శాసనములలోని పద్యరచనకును, కావ్యరచనకు గల పరస్పరసంబంధము సూచించును. మఱియు శాసనకవులు కావ్యకర్తలవలె సారస్వతమున నున్నతస్థానమున కర్హులని మనము గ్రహింపవగును.

పై సీసములో 'సోమలదేవి గుణారామ జగదేక' అనుచోట ప్రాసయతి లేదు. యతికూడ తప్పినది. కావున నిది సరియగు పాఠము కాకపోవచ్చును. శాసనము శిథిలమగుటయు, అక్షరములు చిన్నవియగుటయు కారణములుగా సరియగు పాఠము లభించియుండక పోవచ్చును. శాసనమునందంతట నియతముగా ప్రాసయతి పాటించుటచే రచయిత యిందును పాటించియేయుండును. లేఖకుడు పొరపాటుగా చెక్కియుండును కాదేని సోమలదేవి యను పదము 'శ్యామలదేవి' యని యుండెననియు, నప్పుడాపాదమున ప్రాసయతి లేదనియు, సామాన్యయతియే యున్నదనియు గ్రహింపవగును. ఎత్తుగీతిలో 'కనకరచితరుచిరకల్పావనీరుహా' అని యతియే కలదు. 'కూంతు సరియబోల్ప కాంతలెందు' అనుచో పూర్ణానుస్వారబిందుప్రాసము. 'కాంత' శబ్దము సంస్కృతము...ఇందర్ధబిందువు లేదు. ఇట్టి ప్రాసములు ప్రాచీనకవులలో శివకవుల కృతులయందు గలవు.

వ్యాకరణము—

1. సారంగనేత్రి (1-2) కమలనేత్రి (2-8)—ఈ రూపములు పాణినియములని బాలవ్యాకరణము నిషేధించినది. ప్రాచీనకాలమున 'ఇ' కారాంతరూపములే తెలుగున విలసిల్లినవి. శాసనములలోనే గాక కావ్యములలో నివి ప్రయుక్తము.

2. ప్రథమమీఁద సాంస్కృతికమైనను తెలుఁగైనను గసడదవాదేశము నిత్యము. మందగమన దొల్లి—సరసిజాస్య గనకరచిత— అనుము వెరుగు.

3. ద్రుతముమీఁద గసడదవాదేశము నిత్యము:—ఏని వారిం బరి తించు—ఇచ్చెం దనకు—పోల్పం గాంత.

4. ప్రథమావిభక్తి మహద్వాచకముల కత్వము రాదు. తెల యిత దేవని.

5. ప్రధానుడు అనుటకు 'ప్రధాని'. 'మండెగ'కు 'మండ' అను పదము లిందు ప్రయుక్తములు.

## 5. బణపతి లేక శ్రీనాథుఁడు

(క్రీ. శ. 1075-1081)

కళింగదేశమును క్రీ. శ. 1069-76 వఱకును పాలించిన గంగ వంశీయుఁడగు దేవేంద్రవర్మ రాజరాజునకు దండనాయకుఁడై మండలికుఁడైన వనవతి మనకు దొరకిన దీర్ఘాసిశాసనమూలమున నెఱుఁగఁబడిన వాఁడు. ఈ శాసనమున తెనుఁగుసీసపద్యమాలిక యుండుటచే నీశాసనము వాఙ్మయప్రసిద్ధిని బడసినది. మఱియు, కళింగగంగరాజునకు, చోళ చళుక్యరాజులకు సంబంధించిన చారిత్రకవిషయములు తెలియుచుండుటచేత నీశాసనము చారిత్రకముగకూడ ముఖ్యమైనది.

ఈశాసనము పూర్వపు గంజాము మండలమున, నవగా నేఁటి యుత్తరవిశాఖపట్టణ మండలమున నరసన్నపేట తాలూకాయందలి దీర్ఘాసి యను గ్రామమున దుర్గమెట్ట యను చిన్న కొండపైని యొక రాతిపలకపై చెక్కఁబడినది. ఈ శాసనమున నిరువదిమూడు పంక్తులు గలవు. ఇందులో 16 పంక్తులు సంస్కృతము, తక్కిన 7 పంక్తులు తెలుఁగు. సంస్కృతభాగమున భణపతిగూర్చి యిట్లున్నది.

వనపతి గంగ వంశీయుఁడగు రాజరాజునకు మాండలికుఁడు. ఇతఁడు బ్రాహ్మణుడు. ఆత్రేయగోత్రుఁడు. గోకర్ణునకు పుత్రుడు. ఈ వనవతి క్రీ. శ. 999 లో, నవగా క్రీ. శ. 1075 సంవత్సరమున దీర్ఘాసిలో దుర్గాదేవియాలయమునకు నాట్యశాల కట్టించెను. ఇతఁడు

గంగవంశీయులకు కుల్యక్రమాగతముగా ప్రతీహారుల వంశమున (ద్వారపాలకుల వంశమున జన్మించినను,) దండనాయకుఁడై మండలికుఁడై ప్రఖ్యాతిఁ జెందినవాఁడు. ఈతఁడు చోళరాజును, ఉత్కళరాజును, వేంగిరాజును జయించెను. దద్దార్ణవుని జయించెను—చలమర్తిగండ బిరుదము నందెను. నాట్యమండపము కట్టించుటయేగాక దీపదానము చేసెను. ఈతఁడు శ్రీనాథుఁడను పేరుఁగలవాఁడు

తెలుఁగుభాగమున నీతఁడు పై దేశములనే గాక కిమిడి, కోసల గ్రిడిసింగి దేశములను జయించెను. ఈతనికి ఖండనవిజయుఁడు గండగోపాలుఁడని బిరుదములు గలవు. ఈతని భార్య పద్మావతి. ఆమె అఖండదీపము నెలకొల్పినది. ఈ శాసనము గోదావరీమండలమున దాక్షారామమున గలదు.

(తెనుఁగుభాగము)

"శ్రీశకనేందులు భూసతిపై శైల
 నందాబ్జభవసంఖ్య నొంద వేంగి
దేశంబు గుమిడియుగోసలగ్రిడిసింగి
 దేశంబు మఱి యొడ్డదేశ మఁగ
జనిన భూపాలుర నని నోర్చి చలమర్తి
 గండఁడై నెగడిన మండలికుఁడు
భూసురవంశుండు వాసవనిభ భోగి
 బణపతి సౌజన్యగుణయుతుండు
దీక్షాసి భగవతి దేవిదేవాలయ
 మున ముందటం గడు ఘనతరముగ
మండప మెత్తించె ఖండనవిజయుండు
 గండగోపాలుం డఖండవర్తి
దీదియ వెట్టి సద్ధేవికి వత్సల
 దనమనోవల్లభి వనజనేత్రి
దీవియు వెట్టె పద్మావతియు క్షోణి
 యినశశికుల్ గలయంతకును ముదమున

గగనభూమి చంద్రఖరకరోదకశిఖ
దూరుకాత్మమూర్తి మహిమమథవ
యిష్టపూర్తఫలము లెల్ల కాలంబును
హెచ్చుతోడ దమకు నిచ్చుచుండ."

ఇందులో విశేషములు.

1. సీసపద్యము 8 పాదములుండి, ఆటవెలది యుండుట. దీనినిబట్టి ద్విపదలు రగడలవలె సీసములు మాలికలుగా వ్రాయు నాచారముస్న దని యూహింపవచ్చును.

2. ప్రాసయతి ఒక్క పాదములో తక్క తక్కినవానియందు పాటింపబడినది.

3. శ-స-లకు ప్రాసమైత్రి.

4. వల్లభి, వనజనేత్రి, ఇష్టపూర్తము—ఇవి తెనుఁగైన సంస్కృతపదములు. వల్లభ, వనజనేత్ర, ఇష్టాపూర్తము—సంస్కృతభాషారూపములు.

5. క్షోణి + నళశుల్—క్షోణీనళశుల్ అని సంధి చేయబడలేదు. ఇది తెనుఁగుసంప్రదాయము ననుసరించినది.

## 6. విజయాంకరతుఁడు రావిపెట్టశాసనము

(శా. శ. 1015-క్రీ. శ. 1093)

రాజమహేంద్రవరము జిల్లా యిలాకా రావిమట్లలో వూరికి పడమరవైపున తాడిమళ్ల ప్రకాశరాయఁడిగారి లోగిలి ప్రహరిగోడకు ఉత్తరభాగమున పడివున్న నల్ల రాతిమీఁది లిపి.

"భారావతాంబ త్రిభువనవిదితో గణ్యపుణ్యాగ్రగణ్యో
పాతివ్రత్యాది నానాసుగుణగుణవతీ శ్రీమతీ యస్య పత్నీ
తన్నందనారణానందనదానశిలా

శ్రీమన్మహేశ్వరపదాంబుజసంగిభృంగః
గంగాజలాదితులనా స్సుగుణాభిరామ
స్సద్ధర్మకర్మనిరత స్సచరిత్రపాత్రం."
శ్రీమతో విజయానంతవిభవాదిత్యతేజస
యస్తు పావనవారాదినాదానపరిరక్షితః.

"అధికపుణ్యాధికుం డత్తిలినాటికి
రాజైనవిజయాంకరక్షణుండు
బదుమట మురిమమ్ముం బావనవారంపు
విషయంబులో రుద్ధవృత్తికాడు
పరమోపకారియు బంధుపోషణుడు నై
యన్నంబు వెట్టి భునాదరమున
తన పితృవర్గంబు ధనదమిత్రుని పురి
నునువంగనరుగన యోగి దలచి

వేగిమాద్యపల్లి వెలసిన సకలేశ్వ
రున కఖండదీప ముత్తరాయ
ణమున చక్రిబెట్టె నాచంద్రతారక
మగుచు జనులు బొగడ నతనిభూతి.

"శరశశినఖేందుసంఖ్యల
బరగంగా మాద్యపల్లిభక్తిని సకలే
శ్వరునకు నఖండదీపం
బెరుగన విప్రకులతిలకు డెప్పుడు బెట్టెః

యిరుగరాజు 1015.

"ధరణీజలపవనశిఖినభ
మరయంగా నెగడునట్ల మాన్యతసోలెః
వరదును సకలేశ్వరునకు
నిడుగొంతుదఖండదీప మేర్పడబెట్టెః,
(నిరుగాంకు దఖండదీప మేర్పడబెట్టెః)

స్వస్తిశకవర్షంబులు 1015 అగు నేటియుత్తరాయణ సంక్రాంతి నిమిత్తమున శ్రీ సకలేశ్వరమహాదేవరకు యిరుగరాజు తన దండ్రులకు ధర్మముగా నఖండదీపము బెట్టి కామనిబోయు కొడుకు పోతనబోయు వసమైన యినుపఎద్దు 50 వీనింకకొని ఆ చంద్రార్కము దమ సంతాన క్రమమున పానియుంబెట్టి నిత్యమానెండు నెయ్యిబోయంగలవాడు. పోతనబోయునికి ధర్మముగా బెట్టిన పొలము 51 లిఖితం రామాచాని. పొలం 51.

7. మల్లియరేచన - కవిజనాశ్రయము

కవిజనాశ్రయము మన కుపలబ్ధము లైన ఛందోలక్షణ గ్రంథ ములలో ప్రాథమిక మని చెప్పనగును. ప్రసిద్ధ లక్షణవేత్త అప్ప కవి, ఛందోగ్రంథకారులను పేర్కొనునప్పుడు మొదట కవిజనాశ్రయ కర్త భీమనయని[1] పేర్కొనెను. "భీమన పదిచెప్పె, ననంతామాత్యుండు చేసె వెనుక యతులిరువదినాల్గామీఁద కొందఱు కవిగ్రామణు లిరు వదియునేడు గావించి రొగిఁ" అనియు,

"హరభక్తుం డగుభీమసత్కవి యనంతామాత్యవింబెద్ద నన్వారు నిన్ దాతన" అనియు నిట్లు పేర్కొనుటచే నప్పకవికాలము నుండియు నిదియే ప్రాథమికమైన ఛందోగ్రంథమని పండితలోకమున నభిప్రా యము దృఢపడినట్లు స్పష్టమగుచున్నది.

ఈ తరువాత భాషావాఙ్మయపరిశోధనముల మూలమున నప్ప కవియభిప్రాయమే స్థిరపడినది. కవిజనాశ్రయము క్రీ. శ. 1860 ప్రాంతముల కే సంకలనగ్రంథములం దుదాహృతమైనది. అందుచే నంతకుముందే యది వెలసియుండవలయును గదా! మఱియు వీరలకు గ్రంథకర్తగా వ్యవహృతుఁ డగుచున్న వేములవాడ భీమకవి కాలము కూడ నిప్పుడు మనకు నిర్వివాదముగ క్రీ. శ. 1150-1180 ప్రాంత మని స్పష్టపడినది.

1. కవిజనాశ్రయ కర్త మల్లియరేచనయోగాని భీమకవి కాఁడని యూతనివాత నిరూపింపఁబడును.

మఱియు నీగ్రంథమున దోషాధికారము మొదలనున్న యీ క్రిందిపద్యము నన్నిచోడకవిరచిత కుమారసంభవ కావ్యమున సప్తమాశ్వాసాదియందు కొలది మార్పులతో కన్పట్టుచున్నది.

కుమారసంభవము

శ్రీశ్రితవక్షుఁడు ముక్తి
శ్రీశ్రితసహజావదాతచిత్తుఁడు వాణీ
శ్రీశ్రితసుముఖుఁడు కీర్తి
శ్రీశ్రితదిఙ్ముఖుఁడు శేముషీనిధి వేర్మిన్.

కవిజనాశ్రయము

శ్రీశ్రితవక్షుఁడు విద్యా
శ్రీశ్రితముఖుఁడఖిలజనవిశేషితకీర్తి
శ్రీశ్రితభువనుఁడుసుకవిజ
నాశ్రయుఁడెఱిఁగించుకృతులనగు దోషంబుల్.

మఱియునిందు పేర్కొనఁబడిన "వాదీంద్రచూడామణి" యను జైనసమయాచార్యుని కుమారసంభవ కృతిపతియగు జంగమ మల్లికార్జునయోగివాదమున నోడించినట్లు "పరవాదీంద్ర ఘనాఘనానిలు". అను పద్యపాదము ధ్వనించుచున్నది. ఇది కుమారసంభవమున నవమాశ్వాసాంతమున గలదు.

ప్రాచీనజైనకన్నడ కావ్యములనుండి పదములు సమాసములు గ్రహించిన నన్నిచోడఁడు కవిజనాశ్రయమునుండియే దీనిని గ్రహించియుండును. ఇట్టిసంవాదము లాతనిగ్రంథమున చాల గలవు. నన్నిచోడఁడు క్రీ.శ. 1130-40 ప్రాంతమువాఁడగునవ్వాడు కవిజనాశ్రయము క్రీ.శ. 1100 ప్రాంతముననే వెలసినదని చెప్పుటకు వీలుకలుగుచున్నది.

కాఁబట్టి యీ గ్రంథరచన మాకాలముననండై యుండుననుటలో విప్రతిపత్తి లేదు గదా!

వస్తుస్థితి యిట్లుండగా కవిజనాశ్రయము క్రీ. శ. 1380 ప్రాంతమున రచితమైన కావ్యాలంకారచూడామణి తరువాత వెలసినదని శ్రీ వఝ్ఝుల చినసీతారామస్వామిశాస్త్రుల వారు వ్రాయుట సరికాదని యెన్నవగును.

ఈ తరువాత 1927-సం. లో పెద్దనకాలము క్రీ. శ. 1402 ప్రాంతమని శాసనములమూలమున స్థిరపడినది. దీనినిఁబట్టి చూచిన కవిజనాశ్రయరచనాకాల మింకను 14-వ శతాబ్ది చివరకో పదునైదవ శతాబ్ది ప్రారంభమునకో వచ్చునుగదా! పెద్దనకాలమిట్లు స్పష్టముగా నింతకాలమునుండియు తెలియుచుండగా నీనడుమ 1949-లో అప్పకవీయ తృతీయాశ్వాస వివరణముచు ప్రకటించిన శ్రీ వేదులరామశాస్త్రిగార లీనాఁడు వరాస్తమైన శ్రీ వఝ్ఝులవారి కాలనిర్ణయమును ప్రమాణీకరించి కవిజనాశ్రయము కావ్యాలంకారచూడామణి తరువాతిది యని వ్రాయుట కరమాశ్చర్యకరమై గ్రంథకర్తృచరిత్రానభిజ్ఞతను సూచించుచున్నది.

కవిజనాశ్రయ ప్రాచీనతను నిర్ణయించుట కింకొక యాధారము కూడగలదు. అఱవభాషలోఁ బన్నెండవ శతాబ్దికి పూర్వము వెలసిన ఛందో గ్రంథములో 'యాప్పిరుంగలమ్ కారికై' అనునది చాలప్రసిద్ధమైనది. ఇది కారికారూపముగ నున్నది. దీనికి నొకవృత్తిగూడ గలదు. అందు అఱవభాషా ఛందోలక్షణగ్రంథములేగాక కర్ణాటాంధ్రచ్ఛందోగ్రంథములుకూడ పేర్కొనఁబడియున్నవి. అందుండి మనకుఁ గావలసినభాగము నిందు దాహరించుచున్నాఁడను. "వీనిసంతయు చరణాశ్రయమను జయదేవమును మిశ్రాకృతియను (మిథ్యాకృతియును) పింగళమును, మా పింగళము, రణమామంజూషా చంద్రకోటి చ్ఛందస్సును, గుణహాంకియనెడి కర్ణాటకఛందమును, *రేచి( ) యూరు శెయ్‌ద

*పై వానిలో రేంచియారు శెయిద వడుగచ్ఛందము, 'అనుమతియే రేచకవిజ నాశ్రయము. వడుగచ్ఛందము అనఁగా తెనుఁగుఛందము. కాఁబట్టి ఈ ఛందస్సు క్రీ. శ. 1[illegible]వ శతాబ్దికి ముందే రచితమైనదని చెప్పనొప్పను.

వడుగచ్ఛందమును అయిన వానిలోను మాపురాణము మొదలైన అలక్షగ్రంథములలోను ప్రవేశముగలవారి నడిగి తెలుసుకొనునది. వీనినంతయు వివరించి చెప్పినయెడల విస్తారమగును."

యాప్పరుంగళమ్. వృత్తి.
యాప్పరుంగలమ్. కారిక పుట. 490.

ఈ విషయమును తొలుత ఆంధ్రలోకమున తెలుపఱచినది కీర్తిశేషులు శ్రీవేటూరిప్రభాకరశాస్త్రిగారు. (చూడుఁడు. రాజరాజ నరేంద్రపట్టాభిషేకసంచిక "నన్నయకుఁ బూర్వపు ఛందస్సు" అను వ్యాసము.)

అయితే, 12-వ శతాబ్ది కెంత కాలమునకు ముందిది రచితమైనది యని నిర్ణయించుటకుఁగూడ మనకాధారము గలదు. కన్నడభాషలో క్రీ. శ. 990 ప్రాంతములలో 'కవిరాజ కలహంస' బిరుదాంకితుఁడగు నాగవర్మ 'ఛందోంబుధి' యను కన్నడలక్షణగ్రంథములను రచియించి యున్నాఁడు. ఇది కన్నడ భాషాలక్షణగ్రంథములలో ప్రశస్తమైనది.

ఈ రెండింటికిఁ బోలికలు చూపుచున్నాఁడను.

## క వి జ నా శ్ర య ము

ప్రథమ.—సంజ్ఞాధికారము.

ద్వితీయ.—సమవృత్తాధికారము - విషమవృత్తాధికారము. యతిచ్ఛందోధికారము. ఉద్ధుర మాలావృత్తములు. దండకము. అర్ధసమవృత్తములు.

తృతీయ.—జాత్యధికారము. కందాది మాత్రావృత్తములు. తెనుఁగు విషయజాతివృత్తప్రకరణము.

చతుర్థ.—షట్ప్రత్యయాధికారము.

పంచమ.—దోషాధికారము.

## నాగవర్మ ఛందోంబుధి

ప్రథమ.—సంజ్ఞాప్రకరణము

ద్వితీయా.—సమవృత్తము

తృతీయ.—మాలావృత్తము (ఉద్ధరమాలా వృత్తములు) అర్ధసమవృత్తము. అనుష్టుప్వృత్తము

విషమాదివృత్తము.—వైతాళీయము, రఘటా లక్షణము. దండకము

చతుర్థ.—జాతిప్రకరణము. కందాదిమాత్రావృత్తములు

పంచమ.—కర్ణాటవిషయజాతివృత్తప్రకరణము

షష్ఠ.—షట్ప్రత్యయవివరణము.

కవిజనాశ్రయరచయిత, నాగవర్మ ఛందస్సును ననుసరించి రచియించిన ట్లీక్రిందియుదాహృతులనుబట్టి నిర్ణయింపవచ్చును.

క. జయదేవాదిచ్ఛందో
నయముననుసంక్షేపరూపునం దెలుపుగ మ,
ల్లియరేచన సుకవిజనా
శ్రయుఁడీ ఛందంబుఁ జెప్పె జనులకు నొనరన్.

కవిజనాశ్రయము (గ్రంథాంతము.)

మఱియు నాగవర్మ జయదేవుని నుతియించినాఁడు.

నాగవర్మ :—ఛంధోంబుధి షష్ఠాధికారము మొదలు.

క. జయదేవాద్యరఛందో
వ్యాయప్రవరోగకరమాదుమం పేరటం ని
ర్ణయమాగిర లింపష్ప
త్యయముం తెల్పాకె పేర్వ సంబుజవదనే!

ఇంకను జాత్యధికారమున కంద త్రిపదలక్షణములలో ఛందోంబుధితోఁ బోలికలుగలవు. దోషాధికారమున కవిరాజ మార్గమున బోలికలు గలవు.

పై విషయములఁ బరిశీలించి చూచినచో కవిజనాశ్రయము 10—12 శతాబ్దముల మధ్యననఁగా క్రీ. శ. 1100 ప్రాంతముల రచితమైనట్లు నిర్ణయింపవచ్చును.

మఱియు కవిజనాశ్రయములోని ఈ క్రిందిపద్యము మడికి సింగన సకలనీతి సమ్మతములో చేర్కొనబడినది.

క. అమరఁగ వేల్పులచేఁ గ
బ్బము సెప్పియకాదె వరమువడసిరి మును బా
ణమయూరాదులు సత్కా
వ్యము సెప్పినఁ బడయరాని వస్తువు గలదే?

(సంజ్ఞాధికారము.) పుట. 8.

(చూడుఁడు. సకలనీతి సమ్మతము)

మడిగిసింగన క్రీ. శ. 1400 ప్రాంతమువాఁడు. దీనినిబట్టిచూచినను, ఈ గ్రంథము 13-వ శతాబ్ది వెనుకకు రాదు.

భీమకవి ప్రాచీనుఁడని చెప్పువారి కాధారము అప్పకవీయము నందలి.

"భీమన పదిచెప్పె నసం
తామాత్యుఁడు చెప్పె వెనుక యతు లిరువదినాల్గు"

అనువద్యమే యయిన, ఈ పదియతులు నన్ని ప్రతులయందు లేవు కావున అప్పకవీయము రచితమైననాటినుండి, యిందును నా పది యెక్కినవని తలంచుట సమంజసము. ఆ కాలమునకు లక్ష్యముగా తెలిసిన నన్నయ భారతములో నందులో చెప్పబడిన ప్రాదియతులు, శకంధ్వాదియతులు, అఖండయతులు మున్నగునవి లేవు. కావున అప్పకవికి పూర్వము లిఖితములైన కవిజనాశ్రయప్రతులే ప్రమాణము. వానిలో గొన్ని నేఁడులభించుచున్నందున నేఁటి ముద్రణమునం దవి ప్రక్షిప్తములుగా చూపబడినవి. కావున నీవిషయము భీమకవి ప్రాచీనతను సమర్థింపఁజాలదు.

పై నివివరించిన రీతిని గ్రంథరచనా కాలమునుబట్టి యిది వేములవాడ భీమకవి కృతముకాదనియు, రేచనయే యని చెప్పుటకు గ్రంథాభ్యంతరములందే సాధనములుగలవు.

సంజ్ఞాధికారములో

క. అనవద్య కావ్యలక్షణ
మొనరంగాఁ గవిజనాశ్రయుఁడు మల్లియరే
చన సుకవికవిజనాశ్రయ
మనుఛందము తెనుఁగుబాస నరుదుగఁ జెప్పెఁ

అనియు,

దోషాధికారములో

మల్లియరేచన సుకవిజనా
శ్రీయుఁడీఛందంబుఁ జెప్పెజనులకుఁ దెలియన్

అనియు స్పష్టముగ నుండుటచే నిక గ్రంథకర్తృత్వ విషయమున సందేహము లేదు. అప్పకవి నాఁటినుండి యనఁగా క్రీ. శ. 1656 నుండి భీమకవి కర్తృత్వ మీ గ్రంథమున కారోపితముగాని యంతకుముందు లేదు. కావున మల్లియరేచనయే గ్రంథకర్తయని నిశ్చయింపనగును.

చంధోగ్రంథములలో నేమి, కావ్యములలో నేమి ప్రాచీనరచనలలో నేమి, రచనలు మిక్కిలి యిమిడికగలిగియుండి, సూత్రప్రాయములై యుండును. కవిజనాశ్రయరచన మట్టిది గావుననే, తరువాత ఛందోగ్రంథము లన్నిటియం దిదియొక్కటి. దానిచేతనే దీనిస్వరూపము నిర్ణయించుట మిక్కిలి దుస్సాధ్యమైనకార్యము.

బహుముఖములుగా లక్షణగ్రంథములో చెదరియున్నట్టి యిందలి పద్యముల గుర్తించియు, వ్రాఁతప్రతులలోని పాఠములు సరిచూచియు దీనిని సవరించుట మిగుల ప్రయాసకరముగుపని.

ఇందులోని అర్థసమవృత్తాధికారమును ముఖ్యముగా పరిశీలించిన దీనిసెంతబాగరూకతతో పరిశోధించు వది తేటపడకపోదు.

ఇప్పటికి గ్రంథమున కొక సరియగురూప మేర్పడినదని, అది చాల ప్రామాణికముగ నిర్వహింపఁబడినదని చెప్పుటకేమాత్రము సందేహము లేదు. ప్రస్తుత మీ ఛందస్సుఁగూర్చి కొన్ని ముఖ్యవిషయముల నిందు క్రోడీకరించుచున్నాను.

1. ఇది తెలుఁగుచ్ఛందస్సులలో ప్రాచీనమైనది.

2. తెనుఁగున జైనసంప్రదాయములను దెలుపు గ్రంథములలో నిది యొకటి.

3. క్రీ. శ. 517 ప్రాంతమువాఁడగు విష్ణుకుండిన మాధవవర్మ (జనాశ్రయి) రచితమగు జనాశ్రయిచ్ఛందము దీనికి మూలమనఁదగును.

4. కన్నడ నాగవర్మ ఛందస్సునకు దీనికి సామ్యములు గలవు.

5. ఇందు మాత్రాచ్ఛందస్సులలో రగడల గూర్చి ప్రస్తావన లేదు. అప్పటికి కావ్యములలో నివి చేరక పోవుటయే కారణము.

6. ఇందు పూర్ణబిందుప్రాస (శివకవులు ప్రయోగించినది) కలదు. దీనిని పూర్ణార్ధబిందుప్రాసమని కీర్తిశేషులు ప్రభాకరశాస్త్రి గారు వాడినారు. పూర్ణార్ధబిందుప్రాసమను పేరు స్పష్టముగా లేక సందేహముల కెడమిచ్చును. ఏలయనఁగా పూర్ణమునకు, అర్ధబిందువునకు వేత్వేఱుగా పూర్ణబిందుప్రాసమని, అర్ధబిందు (సమప్రాసమని) ప్రత్యేకలక్షణములు గలవు. ప్రస్తుతము పూర్ణార్ధబిందుప్రాసమనఁగా పూర్ణార్ధబిందుప్రాసలు సాంకర్యము చెందినవన్న విపరీతార్థమువచ్చును. కొంతసందేహమునకుఁ గూడ తావుగలదు. నవీనవ్యాకరణపద నిర్వచనముల ననుసరించి, దీనిని సిద్ధసాధ్య బిందుప్రాసమనిన శాస్త్రీయముగా నుండునని గోచరించినది. విద్వాంసులు దీనిని చర్చింతురు గాక!

7. ఇందు షట్ప్రత్యయ ప్రస్తారము అక్కరలు మొదలగు ఛందశ్శాస్త్ర విషయములేగాక, అలంకార శాస్త్రవిషయిక మగు దోషాధికారముకూడ వివరింపబడినది.

8. ఈ గ్రంథమువలననే నలనామక గణములు గీదియలు అక్కరలు మొదలగు ప్రాచీనాంధ్ర చ్ఛందోవిశేషములు చాలఁగా నెఱుకపడును.

ఆంధ్రసాహిత్యపరిషత్తు ముద్రణములలోనున్న యనవసరభాగము లనేకములు తొలఁగింపఁబడి నూతనముగఁ గూలంకషముగ కవిజనాశ్రయ మీగ్రంథకర్తచేతనే సంపాదితమైనది. చూ. వావిళ్ల ముద్రణము 1951.

# తృతీయ ఖండము - శివకవి యుగము

## క్రీ. శ. 1100 - 1250. ప్రథమ భాగము 1100 - 1150.

### విష్ణువర్ధనమంత్రి క్రీ. శ. 1100 ప్రాంతము.

ఈతఁడు బృహజ్జాతకమునకు నాంధ్రభాషలో భాష్యము చేసి యున్నాఁడు. అందలి గద్యలో.

"కౌశికాన్వయులైన ద్రవిడమండల చక్రవర్తి ప్రధానులైన శ్రీవిష్ణువర్ధనదండ నాయకులు చెప్పిన పరితెనుంగు భాష్య(ము)లో సంపూర్ణము."

తమ్ముఁ నేలిన రాజులపేర్లు సేనాపతి పురోహిత కవిగాయకాదులు పెట్టుకొను నాచారము ప్రాచీనకాలమున నుండుటచే నీతఁడు కులోత్తుంగ చక్రవర్తికాలమువాఁడై క్రీ. శ. 1100 ప్రాంతమున నుండియుండును. ఈ భాష్యమంతయు వచనము.

(పుష్పాంజలి - మా. రామకృష్ణకవిగారు భారతి (జూలై 1927) 4 సంపుటము 7 సంచిక 3-5 పుటలు.

ఇందుండియొక భాగమునుదాహరించుచున్నాఁడను.

"ఉదయరవిశశాంకే ప్రాణికేంద్రాది సంస్థా
ప్రథమ...మధ్యేంత్యేన దద్యుఃఫలాని
సహజఫలవిపాకః కేంద్రసంస్థావ్యభాతే
భవతిహ బలపూర్వ............

"ఉదయరవిశశాంకులలో ముప్పురిలో బలాబల విభాగములయెట న్నొక్కరూపాధి కుండదియు బలవంతుండని యెఱుంగునది...దశ మొదలుగా నట్టిమొదలి దశాధిపతియున్న రాశిమొదలుగా...కేంద్ర ములనున్న గ్రహ బలములలో విభాగములంజేసి యొప్యొక్కజేసి

యొక్కండు యతిబలుండగు నదియు రెండగు దశాధిపతియగునని యెఱింగిమతియు దానికంటె మధ్యమ దశాధిబలుండు మూండగు దశాధిపతియని యెఱింగి యీరూపుల కేంద్రముల నున్నగ్రహముల దశాక్రమ మెఱుంగునది ఇది కేంద్రముల ప్రథమదశాధిక మెఱుంగు రూపు......ఇట్లు బహుప్రకారంబులం జేసి దశలుగ నెఱింగికొనునది."

ఈభాష్యరచన నన్నయభట్టు వచనభాగముం దలపించుచున్నది.

ఇందు, విషయమును మఱుఁగుపఱుపక, కఠినస్థలముల సుగమములని జాఱిపోక, పూర్వోత్తరసంగతి ప్రదర్శనమునఁ గ్లేశపడక గహనమైన విషయములు లఘుతరముగా మధురముగాఁ జేయబడినవి.

## శాసనకవి. క్రీ. శ. 1108 కొమ్మనాని

## అమరావతి శాసనము

### 1. శాసనప్రశస్తి:

మనకు నేఁడుదొరకిన శాసనములలో నన్నయభట్టారకుని వెనుక నుత్పలమాలికా వృత్తముగలిగిన శాసనములలో నిది మొదటిది - ఇందు 3 ఉత్పలమాలికలు గలవు. నన్నయకు పూర్వము అనఁగా క్రీ. శ. 1055-కు పూర్వము శాసనములలో వృత్తములు లేవు. నన్నయ రచిత భారతభాగమున "రాజకులైక భూషణుఁడు అను ఉత్పలమాలమన భాషలో మొదటిది. కన్నడ భాషలోనంతకు పూర్వమే 8-వ శతాబ్దినుండి యీవృత్తము వాడుకలో నుండుటచేతను, కన్నడమున యతినియమములేక ప్రాసయే యుండుటచేతను, యతి ప్రాసములు రెండును తెలుఁగుభాషకు నియతమగుటచేతను నన్నయయే యీవృత్తమును తెలుగులో ప్రవేశపెట్టినవాఁడని చెప్పనగును. ఈ శాసనరచయిత మనకెఱుగరాలేదు.

2. చరిత్ర :

ఇది వెలనాటి చోడరాజులలో తొలివాడగు గొంకరాజు కాలమునాటిది. ఈశాసన కాలమునాటి కాతఁడు మొదటి కులోత్తుంగ చోళదేవునిక్రింద యొక మండలేశ్వరుఁడు సేనానాయకుడునై యుండెను. మొదటి కులోత్తుంగ చోడదేవుడు 1070 నుండి 1118 వఱకు పాలించినవాడు. గొంకరాజు కొమారుడగు చోడుని, కులోత్తుంగ చోడదేవుడు పెంచి యాతనికి రాజ్యమిచ్చినాడు. ఈతడు క్రీ. శ. 1115 నుండి 1136 వఱకు పాలించినాఁడు. ఈతనినే రాజేంద్ర చోడుడని మొదటి వెలనాటిచోడుడని చరిత్రకారులు చెప్పుదురు. మొదటి గొంకరాజను పేరుగలిగి యీశాసనమున పేర్కొనబడినవాడు 1106 నుండి 1115 వఱకు నుండెనని చెప్పనగును.

3. భాషా - ఛందస్సు :

ఈశాసనమున వల్లభి, బాలకి, లోలవిశాలనేత్రియను తత్సమ పదములును 'సంభవిత' అను తత్సమక్రియారూపమును, గమనింప దగినవి. ప్రాచీనాంధ్ర భాషాసంప్రదాయము ననుసరించిన నిదర్శనమైనవి.

ఇందు 3 ఉత్పలమాలికలు. 2 కందములు గలవు. గద్య భాగముకూడ కలదు. అందుల భాషశాసనముల సాధారణమగు నదియే.

4. గ్రంథసూచిక : (Bibliography)


1. A R No. 265 B. of 1897.

2. South Indian Inscriptions (S.I.I.) Vol VI No. 240. Page 128

3. శాసన పద్యమంజరి. (A R No. 265 B of 1897)

1. శ్రీరమణీయ్యోణ్డరీఁ జనసేవ్యుణ్డు
2. భవ్యుణ్డుదివ్యమూర్తిఁ శౌ[ర్యో]ద్భట
3. నటా......[ని]శితారివిదారితశ
4. త్రువ[ర్గు]ణావారితబన్ధుమిత్రజ
5. నతామణిగొంక్కవరే[ం]ద్రుమంత్రిప్రా
6. క్కారీతలోచణ్డుప్ర[వు] తనయ్యుణ్డు[బో]
7. లణ్డుధన్యుణ్డున్నతిని। శ్రీరాజప్రో
8. లిశానసముద్ధారాధితనీలకణ్ఠుణ్డు
9. భినవమదనాకారుణ్డుప్రోలణ్డు
10. విబుదాధారుణ్డనం చన్నమాంబ తన
11. యుణ్డునెగడెను। అతనివల్లభిగొ
12. మ్మమ మాతంగ్గమరాలయాన మనసిజార
13. తివిఖ్యాత యశోనిధి గొంక్కమహీ
14. తలపతికరుణలక్ష్మి నెంతయు నె[లసెను]
15. లసెను। చారువిశుద్ధవంశదధిసాగ
16. [ర]సంభపితేంద్దులేఖలక్ష్మిరుచితాంగ్గంభ
17. [కీ]నుపమింప్ప సతీత్వగుణ ప్రసిద్ధిమె
18. యినారయసెజ్జప్రోలనికులాంగ్గనం
19. గొమ్మమమేలుసీతకును వారిజబ
20. న్ధుకాంతకును వాణివుకాం త్రికులక్ష్మిదే
21. విరిని। అంబరమూర్తి ఖేందుమితమై
22. శకవత్సరముల్ సనంద్ధ భూమ్యంబు
23. దివాకరాత్మకలయాంతకు భక్తినఖ
24. ణ్డమైన దీప[ం]బమరేశ్వరార్థముగ బా
25. లకీలోలవిశాలనేత్రి గొమ్మాంబిక
26. నిర్భభక్తిమతియై యొకియాంబత
27. మాణ్ప్రతితోను। స్వస్తి[।]సమస్తప్రశ
28. స్తసహితం శ్రీమన్మహామండలేశ్వరకు

29. లోత్తుంగ్గ చోళగాంకరాజుల దివ్యశ్రీ
30. పాదపద్మోపజీవియైన పెజ్జప్రోలినా
31. యతని పెద్దమువద్దాల గొమ్మసా
32. నిశ్శ్రమదమరేశ్వర మహాదేవరకా
33. చంద్రార్కతారమఖండ వర్తిదీపంబున
34. కిచ్చిన గొఱియలు ౨౫ పీనింకేకొని
35. కొణ్డపడుమటిలోని ఎమ్మలమంద్ద
36. .........క గడియబోయుణ్డుదనవు

## క్రీ. శ. 1108

ఉ. శ్రీరమణీయుఁ దర్థిజన - సేవ్యుఁడు భవ్యుఁడు దివ్యమూర్తికో
ర్వ్యారథటీవటా............నిశితాసి విదారిత శత్రు వర్గుఁడా
వారిత బంధుమిత్రజన - కామణి గొంగ నరేంద్రమంత్రిప్రో
త్సారిత లోచనప్రౌఢ నత్త్వుఁతు ప్రోలఁడు ధన్యుఁడున్నతిన్

క. శ్రీరాజప్రోలి కానుఁ
డారాధిత నీలకంఠుఁ డభినవమదనా
కారుఁడు ప్రోలఁడు విబుధా
ధారుండన చన్నరాంబ తనయుఁడు నెగడెన్

క. అతని వల్లభి గొమ్మమ
మాతంగ మరాళయాన - మనసిజరతివి
ఖ్యాత యశోనిధి గొంకమ
హీతలపతి కరుణలక్ష్మి నెంతయు వెలసెన్

ఉ. చారువిశుద్ధ వంశదధి - సాగర సంభవి తేందురేఖ, ల
క్ష్మీరుచిరాంగ భర్తినుప - మింప పతీత్వ గుణప్రసిద్ధిపై
నారయ పెజ్జప్రోలనిత - లాంగన గొమ్మమ మేలుసీతకున్
వారిజబంధు కాంతకును - వాసవుకాంతకు లక్ష్మిదేవికిన్.

ఉ. అంబరమూర్తి ఖేందుమిత - మై శకవత్సరముల్ చసంగ భూ
మ్యంబుదివాకరాత్మ గల - యంతకు భక్తి నఖండమైన దీ
సం బమరేశ్వరార్థముగ - బాలకి లోలవిశాల నేత్రికో

మ్మాంబిక నిల్పె భక్తిమతియై యెఱియాంబ తనూజ ప్రీతితోన్.
-శాసన స్థలము.

ఈ శాసనము గుంటూరి మండలములో నమరావతియందు అమరేశ్వరాలయమున సన్యాసి మందిరము గోడలో స్థాపితమగు స్తంభముపై చెక్కఁబడి యున్నది. ఇందు 36 పంక్తులు గలవు.

సెజ్జప్రోలినాయకుని పెండ్లము కొమ్మాసాని అమరేశ్వరునికి నఖండ దీపదానము చేయుట, ఇందలి విషయము.

## గొంకయ శాసనము - క్రీ. శ. 1114.

స్వస్తిశ్రీ సర్వలోకాశ్రయ శ్రీవిష్ణువర్ధన మహారాజుల
ప్రవర్తమాన విజయరాజ్య వత్సరంబులు 37 గుశ్రాహి
శ్రీమన్మహామండలేశ్వర గొంకయ మునుగోటి శ్వేత
జినేశ్వరాలయంబునకు యిచ్చిన గదుగమడి
గుంటూరుజిల్లా ఇలాకా కూరపాటి గ్రామంబులో చేరిన
మునుగోడు గ్రా నుము నడివీడిలో ఉన్న రాతిమీది శాస
నసము............ శూర్వపైవు పలక ఒక సర్పం ఉన్నది.

ఉ. సీతజినేశ్వరాలయము శ్రీముని సువ్రతుతిర్థకాల
ద్దాతి ప్రతిష్ఠ సేసె మునిగోటిదదియ్య......మజిన ప్రతిష్ఠవి
ఖ్యాతిగనిల్పె గొంకనువుకట్టను గైచనుబోయె గట్టె జీ
మూతపురాట్టహాస హానుభట్టసమానయ శోభిరాదియై.

(ఈదిగువను ఒక విగ్రహామున్నది)

ఉ. శ్వేత జినేశ్వరాలయము శ్రీమునిసువ్రత తీర్థకాల మా
గ్గోతి ప్రతిష్ఠ నేసి మునిగోటి తదీయ జినప్రతిష్ట వి
ఖ్యాతిగ నిల్పె గొంకనృవు కట్టను గైచనుబోయ గట్టఁడ
జ్ఞాత హారాట్టహాస హిమచంద్రసమాన యశోభిలాషియై"

క్రీ. శ. 1100 నాటికి జైనమతము ప్రచారములో నున్నట్లీ శాసనమువలనఁ దెలియఁగలదు.

1. Elliot శాసన సంపుటము 1.704-705 పుటలు.

2. Mackenjee R. 1018 P. 140.

3. తెలుగు దేశచరిత్ర - బ - శా - చా - పేజి 165-166 (R. 654)

మండరాజు శాసనము - శాసనకవి సూరఁడు క్రీ. శ. 1118.

క. శ్రీరమణీయుఁడు గులని
స్తారకుఁడన.........వ్య చంద్రు సుజ
ధారుడు గన్నయ పుత్రుడు
సూరఁగు......పత్తికొండ సూరక పేర్మిన్.

చ. జితరిపు (చే) త మండలిక సింహాము శ్రీగిరిపశ్చిమంబునన్
పతియగు (నె) ట్టి మండజనపాలకు లేశ మహాప్రధానిక
స్థితియును నం (ద) లంబును విశేషవిభూతియుఁ బేర్మితోడఁ బ్ర
స్తుత (మ) గుచుండ గండడని సూరఁడు పౌరుషధర్మసారుఁడై 2

చ. తన.........లోకవిదితంబుగఁ బ్రోచిన వండధారుణీ
జనపతి ప్రస్తవంబున భృశస్థితి నబ్బెజవాడ నన్యసా
ధనసుభటావలిందునిమిత్తమ్ములుఁ దానునుఁ బోరిలోనఁ జే
రొ్కని గెలిపించె నాగునధికుండగు సూరఁడు శౌర్యసారుఁడై 3

ఉ. బీరుదు మాడలుం జెనదె పెద్దను నింతియ కాని తమ్ములో
పారయలేని పందల దురాత్ముల దుర్వ్యవసాయులన్ దురా
చారుల జెప్ప నేటికి లసద్గుణ ధీరు.........వీరదు
ర్వారణు విశ్వకర్మకులవల్లభు సూరనిఁ జెప్పఁడిమ్మహిన్ 4

చ. అనుపమ సాహసస్ఫురణ నర్మ్మతొ యిందల పోయినా శే
ర్కొని కడువీరులై నెగడు కున్నలు బొం(ద్ద)ల తోడి
యాడవన్
జను సహాయ సాహసరసప్రియు మండమహీశకుక
ట్టనుఁగునుదగ్ర శౌర్యసుభటాగ్రణిఁ బ్రోలమ పుత్రునూరనిన్ ౫

ఉ. రాజవిభూషణుండు, సురరాజవిలాసుఁ డనంత కీర్తివి
భ్రాజితుఁ డెట్టమండ జనపాలకు నచ్చిన వజ్రదండగ
న్నోజు సుతుండు సూరని మహోర్వ్విసన్నిధి చెక్కురాజసు
త్పూజితు విశ్వకర్మ్మకులభూషణు వైరినరేంద్ర భీషణున్ ౬

చ. గొడుగును నందలంబును నగుర్వగుచున్న మహావిభూతియుం
బడసెను, విశ్వకర్మ్మముని పార్వతివల్లభు చేత విద్యలై
గొడుగునునందలంబును నగుర్వగుచున్న మహావిభూతియుం
బడసెను నెట్టమండ జనపాలకు చేతను సూరఁ డర్మిలై.

## సూరని శాసనము

కం. శ్రీపర్వతంబుచుట్టును
శేషావ్వ...గ బహుడతీవనుంకీర్తి
శ్రీపతియగురిషిమన్మం
డాపున...ప్వర...ండనంగా

సీ శకమహీపాలక సంవత్సరంబులు
గగనాబ్ధివియదిందుగణనఁ దనర
వడి........వ్వరంబునమహా
ద్వాదశితిథినుదిషో దయుంచు
......శూద్రకప్రభృతుల తోడి
కులమువాఁడను కలితవమువాఁడు
మండభూపాలక మహనీయసామ్రాజ్య
రాజ్యాభివృద్ధి పరాయణుండు

గీ. సూరఁడతులశౌర్యసారుఁడు వేంగ్రోల
భక్తి వాహానునకు భక్తిచెలయ
......నఖండదీపంబు నిల్పెనా
చంద్రతారకముగ రుద్రదయకుఁడు.

ఈ శాసనమున ప్రస్తుతుఁడైన సూరఁడు విశ్వకర్మకులజుఁడు. శ్రీగిరిపశ్చిమదేశము (కొండపడుమటిసీమ)న కధిపతియగు నెట్టమండ రాజువలన సమస్తరాజ చిహ్నములను బడసినవాఁడు. శాసనాంత పద్యమున "శూద్రకప్రభృతుల తోడి" యను వాక్యమువలన, సంస్కృతకవి యగు శూద్రకుఁడు జ్ఞప్తికివచ్చుచున్నాఁడు. శాసన రచనము ప్రథమ పురుషయందుండుట చేతను, పైనిశూద్రక రాజకవి ప్రశంసచేతను, శాసనమునఁ గీర్తింపబడిన సూరఁడే శాసనకవి యని గ్రహించుట సమంజసము. అట్లయిన విశ్వకర్మకులజులలో నీతఁడే తొలికవియగును.

1. గ్రంథసూచి S. I. I. Vol No. 117.

2. శా. ప. మ. పుట 9

మండలిక భీమన - క్రీ. శ. 1184 (బంగిన భీముఁడు).

ఉ. అతనితమ్ముఁ డన్వయవియత్తల మిత్రుఁడశేషదిక్తట
ఖ్యాతయశోఽర్థి భీముఁడు సుఖస్థితి రాజయి యబ్ధివేష్టిత
క్ష్మాతలనాథులెల్ల నరిగాపుల మాడ్కిని తీఱువెట్టమాం
ధాతయయాతి వేణునృగ ధర్మజులట్టు లతిప్రగల్భుఁడై.

గీ. పరమహీశులు భక్తులై బంపంబనులు
సేయుచుండఁగఁదపను రక్షియునుగాద్ప
చొచ్చినచోపన తనయాజ్ఞ సొచ్చి వెలుఁగు
భూమియెల్లను బంగిన భీముఁడేలె.

ఉరుశక వత్సరంబులు రసోదగ్రివా యుపఖేందు సంఖ్యగా
.........................బెజవాదరఢ్డికం
బరిపురభేదిరాజ వరమాత్మునిచే బడసెన్ రవీంద్రులున్
ధరణియనంబురాసులు సదాగతిమార్గము గల్గునంతకున్

1. S. I. I. IV No. 737.
2. శా. వ. తు. పుట 11.

## గోమన - క్రీ. శ. 1124.

శా. శ్రీమద్ధర్మ వరాయుణుల్ బుధజనాశీర్వాద వంతుల్ దయా
ధాముల్ సర్వజనానురక్తు లఘువిధ్వస్తాత్మ లుద్యద్యశో
రామాకాములు వైశ్యవంశులు గుబేరప్రాభవుల్ గోమినీ
ధామాధీశ పదాబ్జ భక్తులు జగత్ప్రఖ్యాత తేజోధికుల్. ౧

ఉ. లాలితవిత్తదాన్వయులలాముఁడు పుణ్యయశోధనుండు మె
క్కోలకులోత్తముండు పెనుగొండవిభుండు ప్రభుండు సత్యవాక్
శీలుఁడు ధారుణిం గొసనిసెట్టికిఁ బ్రోలమకున్ సుతుండుల
క్ష్మలలనేశ్వరస్మరణశేముషి గోమనయున్ ముదంబుతోన్ ౨

మ. ధరణీశోత్తముఁడైన శ్రీశకనృపాబ్దంబుల్ రసోదన్వదం
బరచంద్రస్థితసంఖ్య మాఘసితశుం భత్పంచమిం బార్వతీ
శ్వరువిశ్వేశ్వరు భక్తిగోనిలిపి విశ్వస్తుత్యులౌ దేవముకుం
దిరమొత్తించిరి వంశవర్ధనులు నాదిండ్లన్ చిరస్థాయిగాన్ ౩

స్వస్తిశ్రీ శకవర్షంబు ౧౦౪౬ం భాద్రపదశుద్ధ గురువారము
నాడి............గొంత కొసనిసెట్టి కొడుకు గ్రామి
సెట్టి............గాదియులు.

గ్రంథసూచి.

1. A. R. 395 of 1915 (నాదిండ్ల నరసారావు పేట తాలూకా)
2. S. I. I. Vol. X No. 62 Page 85.
3. రజతోత్సవ సంచిక - ఆంధ్రసాహిత్యపరిషత్తు - కాకినాడ పుట. 289.

ఇందు 'కొసనసెట్టి' అనునది కోష్టాగారాధి పతియగు శ్రేష్ఠి అనుదానికి
పరియగు తెలుగు పదము - కోష్టాగార ధనయుకొసక - ఇట్లే కొసటిప్ప...

తెనాలి తాలూకా చావలి అగస్త్యేశ్వర స్వామి దేవాలయ
ధ్వజ స్తంభము పైని శాసనము.

<u>ఘంటసాల కామక శాసనము</u>

శా. శ. 1047. క్రీ. శ. 1125.

క. భూవిదిత శక మహీశా
బ్దావళి మునివారినిధి వియచ్చంద్రమిత
శ్రీవిభ్రాజిల్లఁగవి
శ్వావసు సంవత్సరమున జనవినుతముగాన్.

క. కరమొప్పు ఘంటశాలా
పురకామిని కామినీ విభూషణము గుణా
కరుఁడైన పోతినాయకు
వరసుత సుకుమార రూపవతి వసుమతిలోన్ ౨

గీ. రమణితోడ నుత్తరాయణ తిథిని [మి]
త్రము [నళ] త్రిపెలయు ధర్మయుక్తి
......రన మాన [న] మిత చరణున శశిలలా
మే [శ్వరు] నకు పార్వతీశ్వరునకు. ౩

క. అండజకుండ [లున] కుశశి
ఖండశిరోమండనునకుఁ గామహరునకున్
తొండీశ్వరునకు దీపము
ఖండ మాచంద్ర తారకముగా నిలిపెన్. ౪

ఘంటసాల కామక తమ యయ్యపోతి నాయకునకు తమయమ్మ
ప్రోలమకు ధర్మార్థముగా నఖండవర్తి దివియకును పెట్టిన
గొఱె ౫౦ ఏబదింటిని చేడుగ బోయండు తనపుత్రపౌత్రికము
గాను
ఆతని తొండీశ్వరదేవరను నిత్యమానెండు నెయిపోయం
గలవాఁడు

ఇలువట్టుమూళ్లు ౨ భూమిన ర యీధర్మువు ఎవ్వరైనం దప్పెరేని

కాశనాసి వ్రచ్చినవారు। ఇవనికరణమైయె తన్నువాలు.

ఈ శాసనరచయిత ఈమని కరణము అయితన - ఆదిత్య శబ్ద భవము అయితన.

Bibliography.


1. A. R. 683 of 1920.
2. S. I. I. Vol X. No. 84. Page 36.


## గోకర్ణ దేవచోడుఁడు - గోకర్ణచ్ఛందన్ను.

గోకర్ణదేవచోడుని శిలాశాసనము. క్రీ. శ. 1127.

1. స్వస్తిశ్రీ మతుచ్ఛా (చా)
2. ళుక్యవర్షము
3. లు 33 గు ప్లవ స [ం
4. వత్సర ఆసా (షా) డ (ఢ) ను (శు)
5. 11 బుధవారము
6. నాండు స్వస్తిసమధి (ధి)
7. గద (త) పంచమహాశ
8. బ్ద మహామండలే
9. శ్వర వి (ప) రమ (మా) హేశ్వర
10. కోడూవ్వూరవ
11. రేశ్వర సూర్య్యా వం
12. శోద్భవకులతిలక
13. కాశ్యప గోత్రకరికా
14. లాన్వయ నామా
15. ది సము స్త ప్రస (శ) స్తి
16. శ (స) హితము శ్రము

101

17. శ్రీ సంకేశ్వర
18. కందూరి గోకన్ర్ణ
19. దేవచోడ మహారా
20. జాలు శ్రీ పరేశ్వరదే
21. వర అంగభోగరంగ
22. భోగములకూ (కు) ధ (ధూ)
23. వదివన్నై వేద్యముల
24. కూం (కుం) జెదకోడూరు అ [(ఇ) చ్చి
25. చంద్రార్క్కస్త్రా (స్థా) ఇ (యి) గా ఈ
26. తిమి ఈద త్తి అ చంద్రా
27. ర్క్కముగా నడవంగల
28. వారు.

ఈ శాసనమునందలి తేదీకి సరిపడిన ఇంగ్లీషు తేదీ క్రీ. శ. 1127 వ జూన్ 22 తేది యగును.

పై శాసనమునందు ప్రస్తుతుఁడైన గోకర్ణదేవుఁడే గోకర్ణ చ్ఛందస్సును రచియించిన రాజకవి. గోకర్ణచ్ఛందస్సునందలి భాస్కర కులవిలసిత వార్ధిచంద్ర గోకర్ణ నృపా" అను వాక్యము పై విషయము నిర్ధరింపగలదు. గోకర్ణ శబ్దభవము గోన - గోకర్ణ - గోకన్న - గోన అని రూపావతారము. ఈ వంశమునుండి జన్మించినవా డగుటచేత బుద్ధారెడ్డి యింటిపేరు గోన వారు కాని కోనవారు కారని తెలియ దగినది.

గోకర్ణచ్ఛందస్సు 1450 ప్రాంతమువాఁడగు గౌరన పేర్కొని నాఁడు. అప్పకవి రంగకవి మొదలగు లాక్షణికులు గోకర్ణచ్ఛందస్సు పేర్కొనిరి. గ్రంథము మనకు సంపూర్తిగా దొరకలేదు. మల్లియ రేచనవలె నీతడు తన్ను తాను సంబోధించుకొనినాఁడు. ఆ యా ఛ్ఛందస్సులనుండి లభ్యములైన పద్యముల నిం దుదాహరించు చున్నాఁడను.

# ఆంధ్ర గోకర్ణచ్ఛందస్సు

క. మొదలునడుమందు లఘువులు
వదలవుయరతలని వాని వరుస నభజసల్
విదితంబులు గురువులు తుది
మొదలనడుమనెసగు మసలమొగి గురులఘువుల్ 1

క. నగణంబు గదిసి శుభకర
మగుయగణము గదిసియొసగు నర్థముకీర్తుల్
సొగడించు నగణ యుక్తము
భగణము జగణంబు గూడి భాగ్యమునిచ్చున్ 2

క. నజభజత సరయగణములు
విజయారోగ్య ప్రతాపవిభయాత్య యరుల్
భుజబలకీర్తులు క్రమమున
నిజముగ పద్యంబు మొదలనిలిపిన పతికిన్ 3

క. ఏగణము నగణయగణము
నాగణము సమస్త మంగళావహమై
రాగిల్లు నినుమువరుసము
తోగలిసి పసిండి పన్నితో గొనుమాడ్కిన్ 4

క. క్రూరగ్రహ యుక్తములగు
తారలు దగ్ధములు ధూమితంబులు వానిం
జేరి మొదురెదుర నన్నది
క్రూరగతంబు లదియొసంగి కొనుదుఃఖ్యాలునై 5

క. పతితారక పద్యముఖ
స్థితతారల వలనచెలిమి దెలియక జాడువే
కృతిమొంటి పద్యమొండను
నితంబుగ జెప్పవపుడు ఏరుకుగాడే 6

క. ఋచతుష్టయంబు నొప్పదు
రుచి జ ఝ శ ణ ధ ర వ ఫ యా క్ష ష అను వర్ణ
ప్రచురంబు గదుపుసుకవులు
ప్రచురంబుగ నిడరు వీని పద్యము మొదలన్. 7

క. అన్యాక్షరములు హ్రస్వము
లమరఁగ దీర్ఘములు విషములనఁబడు వీనిం
గ్రమముపన క చ ట త ప య శ
సముదయమునఁ దెలిసి నిలువఁజనుఁబద్యాదిన్. 8

క. దేవస్తుతిర్యగ్గౌరవ
భావరతుల్గలుగ వేడుపడి నిలిచిన మ
ర్త్యావళులకందులో వర
దేవరతల్గజట తపలు దీర్ఘముల లతుల్. 9

క. ఒనరఁగ పుష్యస్వాతులు
పునర్వసు మృగశిర లశ్వముఖయు శ్రవణం
బునహస్త మైత్ర రేవతు
లునుమైత్ర శ్రవణదారకలు సురగణముల్. 10

క. రసలంచెప్పిన శుభమగు
జసలంజెప్పినను దెవులు చయ్యనవచ్చున్
భసలం జెప్పిన మేలగు
మసలంజెప్పినను కర్తమండలమేలున్. 11

క. వెలయంగ ప్రయుక్తాక్షర
ములలోనెద్దాని నైన మునుకొనువడిగా
నిలుపునది కృతుల భాస్కర
కులవిలసిత వార్ధిచంద్ర గోకర్ణనృపా! 12

ఈ శాసనము భారతి (3-3) లో శ్రీమల్లంపల్లి [illegible] శర్మగారు ప్రకటించిరి.

# శాసనకవి గుండిమెడ అన్నమంత్రి - క్రీ. శ. 1128.

చ. గడువరిలోభియర్థమది గన్నవుగానికి బందికానికిన్
బడమికి నన్యకాంతలకు భూపతికింజను మంత్రియన్ననిన్
బడసిన యర్థ మిష్టులకు బంధుజనాళికి దీనకోటికిన్
గుడులకు వారి సత్రములకుం జను శుద్ధచరిత్రుఁ డాత్రమై.

ఈ గుండిమెండ యన్నమంత్రి గుండనయని యీతఁడు కవి యని యీ క్రింది యుదాహృత భాగములఁబట్టి నిర్ధారింపనగును.

నెం. 688 క్రీ. శ. 1091 త్రిభువనమల్ల దేవచోడ
మహారాజుల శాసనము.*

ముదిపెలి గుండన ప్రెగ్గడ. ఈతఁడు అన్నమంత్రి తండ్రి.

నెం. 642 సంఖ్యగల శాసనములో అన్నమంత్రి.

నమోవరాహరూపాయ విశ్వరూపాయ విష్ణవే
భూర్యస్తైవ సశైలాబ్ధి యద్దంష్ట్రాయావిరాజతే
యస్యశ్రీ పరమేశ్వరస్య విపులాశ్రీ పాదపద్మద్వయే
భక్తిర్యోభువి గుండినార్య హృదయస్యా నందనోనందనః
శుప్వ............ముఖవ ర్తికీ ర్తి నిరతః నన్మానదానాకరః
శ్రీమద్గుండిమడాభిదాన విబుధగ్రామాధిపస్సత్యవాక్
ధర్మత్యాగదయాది సద్గుణధనై రాకీర్ణ చేతోగృహః
ధీమాన్కాశ్యపగోత్ర వర్ధనకర స్సాహిత; విద్యాత్రధీ
అన్నాఖ్యస్సుకవీంద్ర........ తేకమ్మేతుమామండలే
శ్రీమత్యాప్తశుభో త్తరాయనదినే శుప్వాంబికానందన.
ప్రాదాదన్నయనామవాన్గుణనిధిః శ్రీకేశవస్యాలయే
దీపంపావతమ ప్రవహమిన భూచంద్రద్యుతారస్థిరః
శ్రీమన్మహామండలేశ్వర శ్రీ... దేవరనఖండ వర్తిదీపము
నకుబెట్టిన మేంక ౯౯ ఏనిం కొనిరద్దమునన్న
బోయుంకు తనపుత్రాను పౌత్రికను చంద్రార్కాము
నిత్యమూనెందు నెయి వోయంగలవాడు. స్వదత్తః.

*A. R. 196 of 1899.
(Konidena, Narasaraopet Taluq, Guntur Dist.)

నాగ్గవ సంపుటములో (సంఖ్య 1067) గల దాక్షారామ శాసనములలో అన్నయప్రెగ్గడ శాసనమున్నది. అది శా. శ. 1071. అనగా క్రీ. శ. 1149 నాటిది. అందు ఆ (0) యి ప్రెగ్గడ అని కలదు. ఇంతే కాక యితఁడు కమ్మనాటి త్రిభువనమల్ల దేవరాజ ప్రెగ్గడ యని కలదు. మఱియు, "కుప్పాంబికా సీ త్రతనూజా," అని కలదు. కావున యితఁడు గుండికొండ అన్నమంత్రి యగుట నిశ్చితము.

గుండికొండ అన్నమంత్రి - కాశ్యపగోత్రము.

రుద్రభట్టు - అహిచ్ఛత్ర మహాగ్రహారము వసతిగాఁగలవాఁడు.
ఇతఁడు ముక్కంటికాడువెట్టి చేత నీయగ్రహారము బడసెను.
అంతకుముందు వంగిపురగ్రామ మగ్రహారములో నుండువాఁడు.

రుద్రభట్టు
- కన్నన — విష్ణువర్ధనుని చేత క్రాంజ అగ్రహారముగా బడసినవాఁడు.
  - రుద్రయ
    - చంద్రవాడలోని గుండికొండ గ్రామమును బడసెను. (కలియల్లదాత ధరణీపాలాన్మహా గౌరవాత్.)
- సూర్యభట్టు (సూరన) — సత్యాశ్రయవల్లభుని చే కూరుటూరు గ్రామము (రట్టభూతములలో నున్నది) అగ్రహారముగా గొన్నవాఁడు.

గుండయ
- కొండన - చామెన
  - కొండన - గుండమ
    - దొమ్మన (గౌరమ)
      - కేత్తన
      - గుండన (కుప్పాంబ)
        - అన్నమంత్రి.
      - రాఘవన్న
    - చామెన
    - మల్లన
    - భీమన

అన్నమంత్రి త్రిభువనమల్లరాజునకు తత్పుత్రుఁడు నన్నిచోడరాజునకు మహామంత్రియై గణుతి కెక్కినవాఁడు. మహామాత్య పదవీ విరాజితుఁడు.

కమ్మనాఁటిలో ఎద్దనపూండి గ్రామము అగ్రహారముగా నిచ్చెను.

ఈతఁడు క్రిందిక్షేత్రములలో నాయా దేవతలను ప్రతిష్ఠించెను.

శ్రీపర్వతము - మల్లికార్జున త్రిపురాంతక దేవులు.
సేతువు - రామేశ్వరుఁడు
సౌరాష్ట్రము - సోమనాథుఁడు
దాక్షారామ - భీమేశ్వరుఁడు
ధాన్యవాటి - అమరేశ్వరుఁడు
గుండికొండ - మహాదేవుఁడు
త్రిపయాగ - మాధవుఁడు
ఒడ్డదేశము - శ్రీపురుషోత్తము
జీహరిగిరి (సింహాచలము.) - నరసింహుఁడు
త్రేపల్లి - భావనారాయణుఁడు
గంజాము - భావనారాయణుఁడు
చెఱుకూరు - త్రివిక్రముఁడు
కొట్యదొన - శ్రీకంఠరేశ్వరుఁడు - కేశవుఁడు
తామ్రపురిచేఁబ్రోలు - మహాసేనుఁడు
సామిమల - కుమారుఁడు
పద్దితేవుల - మారభట్టారకుఁడు

## మన్మమండరాజు శాసనము - క్రీ. శ. 1180.

శ్రీమన్మహామండలేశ్వర బుద్ధ నరేంద్రునకు

ఉ. శ్రీరమణీలలాముఁడు వశీకృత వీరవిరోధిహారసీ
హార సరోజహార హరహాస యశోనిధి వందిబృందమం
దారుఁడపార విభ్రమజితస్మరమూర్తి చతుర్థవంశవి
స్ఫారకుఁ డెఱ్ఱమండఁడు బుధప్రణుతుం డుదయించె వానికిన్ 1

క. సూరికవి స్తుత్యుఁ డనఘుఁడు
చారుచతుర్థాన్వయాబ్ధి చంద్రుఁడు కులవి
స్తారకుఁడు సుజనవిధి రిపు
వారణగణరిపుఁడు బుద్ధవర్మ జనించెన్. ౨

మ. అమృతాంశుండు పయఃపయోధి నుదయంబయ్యినట్లు మందారవృ
క్షము హేమాద్రి జనించినట్లు రవిరాగంబొందఁ బూర్వాచలేం
ద్రమునం దుద్భవమైన యట్లతని కుద్యత్తేజుఁడయి మన్మమం
డమహీపాలుఁడు పుట్టెవైరి పురలుంటాకుండు శౌర్యోన్నతిన్. 3

క. ఆస్థాన గగన తరణిమ
వస్థగిరి మృగాంకమౌళి నాదిండలమూ
లస్థాన మృదునకానమ
రస్థలభూమి మన్మమండ రాజతిత్రక్కిన్. ౪

ఉ. అంబకసాయకాంబర మృగాంకమితంబగు చుండఁగా శకా
బ్దంబులు మేషమాససిత పంచమి నిర్జరనాథ మంత్రివా
రంబున దేవదేవునకు రాగముతోడ నఖండదీపర
త్నంబొనరించె నారవిసుధాకర తారకమై వెలుంగగన్. ౫

అంబక - 2

సాయక - 5

అంబర - 0

మృగాంక - 1 = 1052 శా. శ. + 78 = క్రీ. శ. 1130

బుద్ధరాజు
|
ఎఱ్ఱమండఁడు
|
బుద్ధరాజు
|
మనుమమండరాజు

---

A. R. 227 of 1892. S. I. I. Vol. IV 677.

## మారపండఁడు - క్రీ. శ. 1132*

సీ. లాటవిలాసినీ లాలాట తిలకునిఁ
గౌళకరలగ్న కేళిపద్ముఁ
గర్ణాటమంజరీ కర్ణావతంసుని
కుంతలీకుంతల కుసుమదాము
గాడశతీనేత్ర కాలాంజనుని వంగ
భామాకపోలాప్త పత్రరచను
నేపాలకామినీ నీరంధ్రకుచహారు
నంధ్రీతనూ కుంకుమాంగరాగు

తే.గీ. రమణతో నాది దానులరాసికెక్కి
దీనజనముల యడలెల్లఁ దీర్చుచున్న
యనఘచారిత్రు మారపండనిన తగిలి
పొగడవిందుమునెల్ల భూభుజులనఖల.

శా. పెంచెంజట్టలనెల్లఁ బేర్మి వెలయున్ బెట్టించె సత్రంబుగ
ట్టించె న్సత్కీ శివాలయంబులను బ్రౌఢిందాల్చి యొప్పంగ గ్రొ
క్కించెన్పూర్ణ తటాకముల్ జలధి గంభీర.........న్నిధుల్
నించెన్మారయపండఁడర్థి భవనానీకంబులం గీర్త్యర్థియై

స్వస్తిశ్రీ మత్త్రిభువన చక్రవర్తి శ్రీవిక్రమచోడదేవర విజయ రాజ్య సంవత్సరంబుల పదియేడగునేండ శకవర్షంబులు 1054 గు నేంటి వైశాఖశుద్ధ తృతీయా గురువారమునాణ్డు.

## నన్నెచోడదేవ మహాకవి

తెనుఁగుదేశపు రాజకవులలో ప్రథముఁడు. ఈతఁడు కుమార సంభవము, కళావిలాసము అను రెండు పద్యకావ్యములు రచించినట్లు తెలియుచున్నది. వీనిలో కుమారసంభవము పూర్తిగ లభ్యమగు

*1. S. I I. VI, 128.

2. కా. ద. పు. 14 పుట

నున్నది. కళావిలాసమునుండి రెండు పద్యములు ‘ప్రబంధరత్నాకరము’ అను సంకలన గ్రంథమున నుదాహరింపబడినవి. అంతియేగాని గ్రంథము లభింపలేదు.

కుమారసంభవమునందలి యవతారికనుండి గ్రంథ కర్తను గూర్చి యీ క్రిందివిషయములు తెలియనగుచున్నది. ఇతఁడు సగర సుతులు. భగీరథుఁడు, రాఘవుఁడు, కరికాలచోడుఁడు మొదలు గాగల సూర్యవంశాధిపతుల వంశమున జన్మించినాఁడు. పాకనాటియం దిరువదియొక్క వేయిటి కధిపుఁడగు చోడబల్లికిని హైహయ రాజ వంశజయైన శ్రీసతికిని కొమారుఁడు. కలువొన్న కలుకోడి చిహ్నములుగల యొరయూరి కధిపతి. టెంకణాదిత్యుఁడనియు నితఁడు వ్యవహృతుఁడు. ఈతఁడు కాశ్యపగోత్రుఁడు వివేకబ్రహ్మయని పే రొందినవాఁడు.

పై వానినిబట్టి యీతఁడు సూర్యవంశ క్షత్రియుఁడనియు కరికాల చోడుని పేర్కొనుటచే, చోడవంశజుఁడనియు తండ్రి చోడబల్లి, తల్లి శ్రీసతియనియు స్పష్టపడుచున్నది. చోడబల్లి 21000 గ్రామములుగల పాకనాటి కధిపతి. ఈతఁడు హైహయ రాజకన్యకను పెండ్లియాడు టచే నీతఁడు తెలుఁగు చోడుఁడనియె చెప్పవగును. ‘ఒరయూరు’ నన్నెచోడని నివాసము. ఇది దక్షిణదేశమున ప్రసిద్ధమైన ‘ఒర యూరు’ గాక తెనుఁగుదేశమున నున్నది.

ఈతఁడు తన కావ్యమును, తన గురువగు జంగమ మల్లికార్జున శివయోగికి కృతి నిచ్చియున్నాఁడు. మల్లికార్జున శివయోగి మహా తపస్సంపన్నుఁడు, మహా విద్వాంసుఁడు శ్రీశైల నివాసి. బ్రహ్మ చర్యాశ్రమము నవలంబించి శివతత్త్వజ్ఞాన విశారదుఁడై పరమతవాద ములను ఖండించి శైవమతమును ప్రబోధించుచుండెను. ఈతఁడు నన్నెచోడునికి గురువు, ఇష్టదైవము, ప్రభువు. ఈ జంగమ మల్లి కార్జునుని స్థావరముగు శ్రీశైలక్షేత్ర మల్లికార్జునునితో పోలికవ్యవ

సాయముచేసి నన్నెచోడ మహాకవి తన యసమాన గురుభక్తిని ప్రపంచింపఁ జేసినవాఁడు. ఆశ్వాసాంత గద్యయందును తన్నిట్లు వర్ణించుకొన్నాఁడు. "ఇది శ్రీమజ్జంగమ మల్లికార్జునదేవ దివ్య శ్రీపాదపంకజ భ్రమరాయమాణ కవిరాజశిఖామణి నన్నెచోడదేవ ప్రణీతంబైన కుమారసంభవ కథయందుఁ బ్రథమాశ్వాసము."

ఈ గురుశిష్య సంబంధమునుబట్టి నన్నెచోడకవి శైవమతస్థుఁడని స్పష్టము. ఈతఁడు కథావస్తువుగా గ్రహించిన కుమారసంభవ కథ శైవకథయేగదా! కథావిన్యాసమున శివపారమ్యమునే విశేషముగఁ బ్రదర్శించుటచేసి, యీతఁడు శైవుఁడనియు, గ్రంథాదిని విష్ణుస్తుతి చేయుటచేత యద్వైతియనియు గ్రహింపనగును. మఱియు నీతఁడు మహావ్రతము కాలాముఖము, నవనాథసిద్ధ సంప్రదాయము మొదలగువానిని సూచించుటచే శైవమతమొక్కటియే గాక యందలి యవాంతరభేద సంప్రదాయముల నెఱిఁగినవాఁడని తెలియుచున్నది.

## కాలము

ఈతఁడు రాజైనను, ఈగ్రంథమున చారిత్రకాంశములను తెలుపక పోవుటచేత నీతనికాలము వివాదములకు మూలమైనది. అవి నాలుగువిధములు.

1. ఈకవి తెనుఁగున నాదికవియని యనుకొనుచున్న నన్నయ భట్టారకునకు పూర్వుఁడు. అనఁగా క్రీ. శ. 940 ప్రాంతమువాఁడు. 2. నన్నయ్యకో సమకాలికుఁడు. అనగా 1054 సం॥ ప్రాంతము వాఁడు. 3. నన్నయ్యకు వెనుక నొక శతాబ్దిలోపువాఁడు అనఁగా క్రీ. శ. సం॥ 1130 - 50 ప్రాంతమువాఁడు. 4. తిక్కనకు తరువాతి వాఁడు. అనఁగా సం॥ 1275 - 1350 ప్రాంతమువాఁడు. నన్నెచోడ కవి. క్రీ. శ. సం॥ 1130–50 ప్రాంతమువాఁడనియే నేఁడంగీకృతమైనది.

## కావ్యము

ఈకావ్యము శ్రీకుమారస్వామి పుట్టుకను, తారకాసుర విజయమును తెలుపునదియైనను, శివోత్కర్షను ప్రధానముగ నిరూపించునది.

ఇందున 12 ఆశ్వాసములును, 2006 గద్య పద్యములును గలవు. ఇందలి కథాక్రమమిది.

సతీదేవిజన్మము, గణాధిపతిజన్మము,. 2. దక్షాధ్వరధ్వంసము. 3. పార్వతీజననము, శివునితపస్సు. 4. తారకాసురునివలన దేవతల బాధ, మన్మథుఁ డీశ్వరునిపైకి వెడలుట. 5. మారసంహారము, పార్వతీవిరహము. 6. పార్వతి తపస్సు. 7. ఈశ్వరువటురూప ధారణము, పార్వతి తపస్సు ఫలితము. 8. ఓషధీప్రస్థపురవర్ణనము, పార్వతీపరమేశ్వరుల వివాహమునకు అంకురార్పణము. 9. పార్వతీ పరమేశ్వరుల వివాహము, వారి శృంగారలీలలు. 10. శ్రీకుమార స్వామి జననము, దేవతాసైన్యమున కధిపతిగా పట్టాభిషిక్తుఁడగుట. 11. తారకాసుర, కుమార రాయభారములు, యుద్ధప్రారంభము. 12. కుమారస్వామి విజయము.

1. శ్రీసతీదేవి వృత్తాంతము విపులపఱచుట—అందులోఁగల దక్షాధ్వర ధ్వంసము. 2. గణాధిపతి, జ్యేష్ఠపుత్రుఁడు గావున, జ్యేష్ఠునిజన్మాదికము చెప్పనిది ద్వితీయపుత్రుఁడగు కుమారస్వామి జననము చెప్పుట యుచితముకాదు. కావున గణాధిపతి జన్మ వృత్తాంతము చెప్పఁబడినది. 3. రతీమన్మథ సంవాదము—(ఇవి కాళిదాసు మూలమున లేవు.) 4. శరవణమున కుమారస్వామి జననము ముఖ్యము సేయుట. 5. తారకునితో యుద్ధమునకు ముందు రాయబారములు 6. శివపారమ్యమును తెలుపు మార్పులు - పార్వతికి ఓంనమశ్శివాయమంత్రముతో అక్షరాభ్యాసము 7. సంస్కృత మూలమున బ్రహ్మపరముగా నుండు స్తవము తెనుఁగున లేకుండుట, 8. మన్మథుని పునస్సృష్టికి నీశ్వరుఁడే కారణ మని చెప్పుట, 9. మధుపానము మొదలగునవి పార్వతీపరమేశ్వరులకు లేనట్లు వర్ణించుట, 10. శృంగార విషయమునకైన పరమేశ్వర మహాత్మ్యమునే ప్రస్ఫుటీకరించుటయును మూలకథలో నీతఁడు చేసిన మార్పులు.

## మూలము

కుమారసంభవ కథకు కొంతభాగమునకు బ్రహ్మాండపురాణము నందలి లలితోపాఖ్యానము మూలము.

## కావ్యములో విశేషములు

1. కావ్యము 'శ్రీ'తో ప్రారంభించి 'శ్రీ'తో ముగించుట. 2. ఆశ్వాసాద్యంతపద్యములు సంబోధనాంతములు గాకుండ విభక్త్యంతములుగ నుండుట. 3. ఆశ్వాసాంతమున నైదేసిపద్యము లుంచుట. 4. కృతిపతియైన జంగమ మల్లికార్జునకు, కృతినాయకుండైన పరమేశ్వరునకు అభేదత్వము గల్పించుట. 5. గ్రంథాంతమున ఫలశ్రుతి.

ఇందున ప్రబంధలక్షణములు 18 గలవు. శ్లేష, ఉపమరూపకము మొదలగు షట్త్రింశదలంకారములు గలవు. బంధకవిత్వము (నాగ, చక్ర, మురజబంధము) చతుర్విధబంధములు చిత్రకవితారీతులు గలవు.

ఈతని కవిత్వమున, శబ్దవృష్టి, అర్థవృష్టి, రసవృష్టి కలదు. కల్పనలయందు భావనయందు ప్రాచీనకవులలో నీకవిని మించినవారు లేరు. తిక్కనాది మహాకవులే ఇతని ననుసరించినచో, తక్కినవారి సంగతి చెప్ప నగత్యములేదు. సాహితీకవితా సంప్రదాయము లేకాక గ్రంథమున రసవాదము ధనుర్వేదము, ఆయుర్వేదము, గజపరీక్షమున్నగు శాస్త్రీయవిషయము లెన్నియేని గలవు. ఈ కవిశాస్త్ర విజ్ఞానము, శైవాగమవేతృత్వము, సకలకళారహస్యజ్ఞత యనన్యసామాన్యములు.

## అష్టాదశ వర్ణనలు

క. వనజలకేళీరవికళ
తనయోదయ మంత్రగతిరణక్షితివరగాం
బునిధిమధుఋతుపురోద్యా
నానగవిరహదూత్యవర్ణ నాష్టాదశమున్.

1. వనవర్ణన 6 ఆ. 32-57 ప
2. జలకేళి 9 ఆ. 53-89 ప
3. రవియుదయము 8 ఆ. 181 193 ప
4. శశియుదయము 8 ఆ 104-119 ప
5. తనరోూదయము 10 ఆ. 47-51 ప
6. మంత్రము (వర్ణన)10 ఆ. 123-127 ప
7. గతి* ,, 11 ఆ. 2-30 ప
8. రతి ,, 9 ఆ. 146-155 ప
9. క్షితిప(రాజ),, 7 ఆ. 123 ప
10. రణ ,, 11 ఆ. 105-12-182 ప
11. అంబునిధి ,, 1 ఆ. 115-122 ప
12. మధుపానగోష్ఠి,,9 ఆ. 127-135 ప
13. ఋతువర్ణన :—
    వసంతము 4 ఆ. 85-115 ప
    గ్రీష్మము 6 ఆ. 134-144 ప
    వర్ష ఋతువు ,, 95-106 ప
    హేమంతము,శిశిరము,, 122-128 ప
    శరదృతువు ,, 112-120 ప
14. పురవర్ణన 7 ఆ. 88-129 ప
15. ఉద్వాహము 9 ఆ. 2-33 ప
16. విరహము 5 ఆ. 105-168 ప
17. నగవర్ణన 8 ఆ 2-18 ప
18. దూత్యము లేదు

---

'గతి' అను పాఠము గ్రంథకర్త సంస్కరించినది. చూడుఁడు వ్యాసాను బంధము. ఆంధ్ర పత్రిక 1939.

## నవరసములు.

కుమారసంభవము శృంగార రసము ప్రధానముగాను, వీర రసము ప్రధానాంగ రసముగా, తక్కినరసము లుచితరీతి నొప్పునట్లును రచితమైనది.

ఆయా రసానుగుణ్యములైన పట్టులను పద్యముల నుదాహరించుచున్నాఁడను.

| | | |
|---|---|---|
| 1. | శృంగార రసము | 1 ఆ. 98-100 ప |
| | | 9 ఆ. 147-147 ప |
| 2. | వీర రసము | 12 ఆ. 128 ప |
| 3. | కరుణ ,, | 4 ఆ. 80 ప |
| | | 12 ఆ. 161 ప |
| 4. | అద్భుత ,, | 12 ఆ. 105 ప |
| 5. | హాస్య ,, | 9 ఆ. 67 ప |
| 6. | భయానక ,, | 12 ఆ. 109 ప |
| 7. | బీభత్స ,, | 11 ఆ. 183 ప |
| 8. | రౌద్ర ,, | 2 ఆ. 54-12-119 ప |
| 9. | శాంత ,, | 5 ఆ. 16 ప |

## కథావస్తువునందైక్యము.

కుమార సంభవమున వస్త్వైక్యములేదని విమర్శకులనుచున్నారు. కాని రసావిష్కరణకొఱకు, మొదటి గజాననోత్పత్తి రెండవది సతీదేవి జన్మవృత్తాంతము నావశ్యకములు. నాయికానాయికలగు పార్వతీ పరమేశ్వరుల సంయోగ శృంగారమును, విప్రలంభ శృంగారమును, మఱల సంయోగ శృంగారమును వర్ణించుట కనువుగా నన్నెచోడ కవి పై కథలను గ్రహించినాఁడు. శివపారమ్యవాదియగు నన్నెచోడ కవి, దేవతల నాయకుఁడగు గణపతి జన్మవృత్తాంతము వలన సంయోగ శృంగారమును, సతీదేవి కథవలన దక్షాధ్వరధ్వంసమును, విప్రలంభ

శృంగారమును వర్ణించుట సమంజసముగా నున్నవి. శివకవులగు, మల్లికార్జునపండిత పాల్కురికి సోమనాథులీ దక్షాధ్వర ధ్వంసమును తప్పక వర్ణించియున్నారు. మఱియు గజరూపమునున్న శివపార్వతులకు గణపతి జన్మించెనను కథ శైవులకు ప్రామాణికమగు సుప్రభేదాగమము నుండి గ్రహింపబడినది. గణపతి కుమారునికంటె జ్యేష్ఠుఁడుగాన, కనిష్ఠుని చరిత్ర చెప్పుచున్నప్పుడు, జ్యేష్ఠుని వృత్తాంతము చెప్పుట యావశ్యకమై యున్నది. శృంగారరసము వెనుక వీరరసము ప్రధానము చేయఁబడినది.

నన్నెచోడనికి పాల్కురికి సోమనాథునికి గల సాదృశ్యములు శ్రీ రామకృష్ణకవిగారు కుమారసంభవము రెండవభాగపుఁ బీఠికలో నిట్లు వ్రాసియున్నారు. "ఇక నన్నెచోడుఁడు నన్నయభట్టాదులకంటె ప్రాచీనతరుఁడని కుమార సంభవములోని వ్యాకరణ ఛందో విశేష పూర్వపద ప్రయోగములు సహస్రముఖముల ఘోషించుచున్నవి" కాని నన్నెచోడుఁ డేయేవ్యాకరణ చ్ఛందోవిశేషా పూర్వపద ప్రయోగములచే ప్రాచీన తరుఁడగుచున్నాఁడో, ఆయావిశేషములు నన్నయభట్టు కంటె నర్వాచీనులగు వారియందుఁ గన్పట్టుచున్నవి. కావున నా విశేషములనే యాధారముగఁగొని నన్నెచోడుఁ డెట్లు ప్రాచీనునిగాఁ జేయ దలచిరో తెలియజేయుదురుగాక.

ఇందుల కుదాహరణముగా నీ విశేషములన్నియు, పాల్కురికి సోమనాథుని గ్రంథములయందు గానవచ్చుచున్నవి.

### 1. ఛందో విశేషములు.

1. దీర్ఘముమీఁదు యరసున్న నెఱసున్నగా వాడుట.

నన్నె. క. పోఁడిగ నగజతపశ్శిఖ
మూఁడు జగంబులను దీవ్రముగ బర్విన బ్ర
హ్మాండము గాఁచిన కాంచన
ఖాండము (క్రియఁదాల్చెఁదత్ప్ర) భాభాసితమై.
(ప్ర. ఆ. 157 పద్యము.)

పా.సో.ద్వి.పాండు రాంగంబైన పదతి గర్భమున
పొండిగా వెలుఁగుచు బుత్త్రిఁ డీక్రియను బ.పు.అ. 1–8 పుట.

వన్నా. ఉ. పింగు సపారపశ్వగుణ విస్ఫురణం బరమేశ్వరోరు వా
హాంగమునందు మున్నదయమై నియమస్థితిఁ గొల్చి శ్రద్ధయున్
లోంగొని పేర్మితో సకలలోకములుండఁగఁ గాచుచున్న వే
దాంగు ననంతవిష్ణుఁ గమలాధిపు సంస్తుతిఁ జేల్తు సమ్మతిన్.
(కు. స. ప్ర. ఆ. 4 పద్యము.)

పా.సో.ద్వి.చాంగుబళాయని శబ్దముల్ ప్రోయ
పీంగుచు బురజను ల్వ్యగ్రాంతులగుచు. (పం.చ. మహిమ
ప్రకరణము 295 పుట.)

వన్నా. క. అంకగొన కుభయబలములుఁ
బొంకంబఱి తలరిపెరల భువిఁ గ్రక్కదలన్
వీంక మదకరులు రెండుం
దాంకె పడిం గొండఁ గొండ దాఁకినభంగిన్.
కు. స. ద్వి. ఆ. 849 ప.

పా.సో.ద్వి.పొంతంత యనగాలి యొడిళులు దూల
నూంతలుగా నిడ్డ యూఁతకోలలను. ప. ప. ప్ర.

2. వలపగిలుక ప్రాసము.

అనఁగా రేఫ సంయుక్తాక్షరమునకు రేఫతో గూడని ద్విత్వాక్షరముతోఁ బ్రాసము వేయుట.

వన్నా. శా. భర్గుండంతక వాహినుల్ శరహతిన్భంజించునట్లెమ్మయిన్
దర్గంగారథ పత్త్రముల్ విఱిగివేదండాంకురానీకముల్
నుగ్గై దంభలకోరకంబులలరన్ నూత్నాశ్వ పుష్పౌఘముల్
మగ్గన్ తూఁ బరాసైన్య పద్మవనముం మద్బాణ వర్షంబునన్.
(కు. నం. 11 – 84 పద్యము.)

పా.సా.ద్వి. భిక్షలంబకు వినిపింపగ వలదు
కర్ణకెం తేనియు గలదు పోరాదు. బ. పు. షష్ఠాశ్వాసము.

ద్వి. అమృగావళియుచ్చి కొమ్ముయ్యవిూఁద
గ్రమ్మున జనుదేరగా వేఁటకాఁడు బ.పు. పంచమాశ్వాసము.

ఇట్టి ప్రాసములు పండితారాధ్యుని శివతత్త్వసారమున గూడ గలవు.

క. కర్మక్షయంబు గామిని
నిర్మల మోక్షంబులేదు నిఖల పశుప్రా
ణిమ్ములం దుఃఖంబులగని
నిర్మింతు లయంబు గొంత నిర్వృతిశివా. (శివతత్త్వసారము
820 పద్యము.)

3. సర్వప్రాస సీసములు.

పన్నా. సీ. ఆరగ్వధార్క జంబీర కరోటల ము
దార చందన నారికేర సిందు
వార కంకేళి ఖర్జూర శాల్మలిఘన
సార చంపక బీజపూర దేవ
దారు పల్లకి కరవీర గుగ్గులువీత
సార పున్నాగన మేరుకర్ణి
కార ధాత్రీత్వచి సార పటలసహా
కార భల్లాతక పారిజాత

గీ. భూరుహవ్యూఢ పికరాజ కీరమదమ
యూరమధుకర మృదు మధురారవములఁ
జారు తరమైన భూరికాంతార మహిమ
గారవించుచుఁ జనుదెంచె మారుతంబు. (కు. సం. చ. అ.
109 పద్యము.)

వా.సో. సీ. ఉడురాజధరుభక్తు లెడదవ్వులనురాగ
పాడగని బిట్టులిక్కి పడిసుఖాశ్రు
లెడతెగకుండగ గడికన్నులనురాగ
కడుసంభ్రమమునగా ల్దొడర నెదురు
నడచి పాదముల పైఁబడి తోడుకొనివచ్చి
పాదవుగా నాసనం బిడుచు నునిచి
అడుగులు గడగి యప్పుడున్గు సత్క్రియ
లొడఁగూర్చి చిత్తంబు కడయొత్తింగి

గీ. తొడరి యిష్టగోష్ఠియెడ మనంబలరించి
అడుగలకర్థి దన్నిడుచు భక్తి
బడయరాదుగాక మృడుచేత ద్రిపురారిఁ
కడకనభిమతములు బడయుటరుదె. (అనుభవసారము
217 పద్యము.)

ఏకదేశాన్వయము లిరువురి గ్రంథములయందు గానవచ్చుచున్నవి.

వన్నె. సీ. రమణీయ శృంగార రజతపర్వతము నా
శోభిల్లు సిద్ధవిస్ఫూర్తిమూర్తి
ఆపర్వతాగ్ర హేమైక శృంగంబు నా
నమరు జటామకుటాతి భాతి
ఆతుంగ శృంగ శిలాపూర్ణసరసి నాఁ
బొంగారు జాహ్నవీభూరివారి
ఆనిమ్న సరసీ విహారమరాళికా
పంక్తినా నొప్పుకపాలమాల

గీ. ఆమహామరాళికా బర్హిణాంభోజ
పుష్పనిభ సముత్థభోగిభోగి
సమితిఁదాల్చి పొల్చు శంకరుఁడంబికా
ధవుఁడు మాకభీష్టదాత గాత. (కు. స. ఆ. 1 వ 2)

పా.సో.ద్వి.అనిమిషులింద్రఁగ నాచార్య మహిమ
మనుచుండు భక్తుల మాదిరాజుఁగ
ఆమహాత్ముని సముద్యత్కృపాపూరి
తామృత హస్తకృతావతారుండు
ఆగురుదేవ పాదాబ్జ సారభ్య
భోగలీలావర పుష్పంధయుండు
ఆశివయోగి యుదాత్తమూర్తి ప్ర
కాశితవ్యాప్తపద్మ కర్ణికాంతరుఁడు
ఆదివ్య దేవాభయాకలిత ప్ర
సాదపాదోదకాస్వాదతత్పరుఁడు. బ.పు.అవతారిక. 2 పుట.

4. పదజాలము. సమాసములు.

నన్నె. పుడమిఱేఁడు

చ. పుడమిపుడుఁ ధనాఢ్యుఁడును. కుమ. ఏ. ఆ.

సో.నా.ద్వి.పుడమిఱేళ మీధనంబునకు జేసాప. బ. పు. ద్వి. ఆ.

విశేషపదములు. 1. ఆలు (స్త్రీ)పర్యాయపదముగ వాడుట.

నన్నె. ఆలవు చేలవుగడు గొమరాలవు

పా.సో.ద్వి.మగలకు మగఁడగు మత్పతిగవయ
మగవారు నాండ్రుగా మరిగెదరనిన

2. కంపు - (సుగంధార్థమున)

నన్న. "తేఁటి కొండవ్విరి పువ్వుకంపు సొగయింపనిభంగి.
(కు. సం. న. ఆ.)

పా. సో. "కమ్మనిలేగంపు గవియునో యనుచు" ప. ఆ. చ. దీ. ప్ర.

3. నిఋఋతి

నన్నె. నిఋఋతిహరి మాయలకనిం (కు. సం. ద్వా. 322 ప)

పా. సో. నిఋఋతి ధరియించి నిష్కళజించి
నిఋఋతి పదమును నిజముగాఁ బడసె ప. చ. దీ. ప్ర.

| పదము | నన్నెచోడుడు | పాల్కురికి సోమనాథుడు |
|---|---|---|
| 1. ఒలిస | 'ఒలిస' కడచన [illegible] విద్యలు 42 పద్యము | 'ఒలిస' శ్రీగిరిమండిగా [illegible] శైలా [illegible] ప. ప్ర. బ. చ. |
| 2. వలి | 'వలి' వెంగ్గలు విరి ప్రవ్వులు చ అ. 449 పద్యము | 'వలి' వనే భక్తాగ్రణుల్ గ్రంధి యనగ. |
| 3. సమాధి | శారద నీరద 'సమాధి' చాప్పున ద. అ. 185 ప | భక్త సమాధికి' బసవన్న [illegible] బ.పు. 41 పు. |
| 4. దేవి | [illegible] 'దేవి' [illegible]. వ. అ. 709 | దేవిగానిలిచి [illegible]. ప. అ. చ. |
| 5. కనకరి | కరకరిని [illegible] 'కనకరి' కరచి చ. అ. 553 వ | వినవలని తొంటె 'కనకరి' కంటె ప.చ పు. పు. 141 పుట |
| 6. వినకరి | ప్రేమిని 'వినకరి' చేటంబు చ. అ. 553 వ. | 'వినకరి' [illegible] |
| 7. చేటము | [illegible] చేటం చేటమాగా ప్ర అ. 76 పు. | [illegible] 'చేటంబు' [illegible] ప. చ, పు. ప్ర 123 పుట. |
| 8. ప్రక్కడము | 'గుక్కడమైన' [illegible] (అవతారిక 38 పద్యము ) | ప్రక్కడంబై [illegible] ప. చ. పు. ప్ర. 134 పుట. |
| 9. అగుర్వు | ,, ,, | 'అగుర్వు'గా [illegible] ప, చ. పు. ప్ర. 372 పుట. |
| 10. కలుపొక్కు | 'కలుపొక్కు' విరుల బెరుగం | [illegible] 'కలపొక్కు' |
| కలుకోడి | కలుకోడి [illegible] | [illegible] 'కలోడి' [illegible] ప్ర. 301 పుట. |
| 11. [illegible] | [illegible] వ. అ. 807 వ. | [illegible] బ. చ. |
| 12. [illegible] | [illegible] | [illegible] బ.పు. (అవతారిక) |
| 13. కరవాలు | [illegible] 'కరవాలు' చ.అ. 507 పద్యము. | [illegible] 'కరవాలు' [illegible] బ.పు. అవతారిక |
| 14. [illegible] | [illegible] వ. అ. 970 వ | [illegible] బ.పు. అవతారిక |

| | | |
|---|---|---|
| 15. పిల్లి | స్త్రీ పురిటి సూత్రాలింపాదన | స్త్రీ పుట్టి 'పెల్లి' మిన్న గర్భిణి డి. గ్ర. 85 పుట. |
| 16. చిన్నతలం | చిల్క బొమ్మలు గాజా 'బన్నర లను' 3-279 | పిన్న 'పహారులు' చిన్న బొమ్మ లను బ. పు. 71 పుట. |
| 17. ధారలుకట్టు | ధారలుకట్టుబంపు 11-575 | ధారలుకట్ట ముద్యతి క్రొత్త బలిండు బ.పు. 112 పుట |
| 18. కోం | కంచిపాదిసమర్పిన కోలప్రులు 12-927 | ముడిసముగలు ముస్సకంచిండు కోం బ. పు. 146 పుట. |
| 19. సడకు | సడగరంబవు 11-576 | బింకంబు సడగరంబులుకట్టి చాగుబకోలు బ.పు. 214 పుట |
| 20. కెలసము | కెలసము 4-474 | కెలసమానతిరయుంచు బ.పు. 241 పుట. |
| 21. | ఎన్ని పాలుల పెట్టు 7-858 | ఎన్ని చాలుల పెట్టు లెన్ని చూడం. బ.పు. 215 పుట. |
| 22. | గుండుమూల్చిన ధంగి 7:762 | గుండుగూల్చి 2. 400. శ. చ. |
| 23. అదరికము | అదరికము 3-323 | అదరికము. 8 పుట బసవపు. |
| 24. బూటకోంగ | బూటకోంగ 4-426 | బూటకోంగ జేసి బూచికోంగ జేసుదను బ.పు. 215 పుట. |
| 25. అలజాతి | అలజాతి 7-880 | అలజాతి బ. పు. 1,578 పం క్తి |
| 26. | ఎన్నిరొందలు గలవు 9-242 | ఎన్నొదల్ గ్రొలిటు గూడ్య బెట్టు బ. పు. 289 పు. |
| 27. కలరసము | కలరసంబు 5-606 | కలరసము పండిత. మల్హ్లాన చరిత |
| 28. అలుకులు | అలుకులు-చల్లుట 7-806 | పేరతో నలికిన వి త్తలు బ. పు. 138 పు.ట |
| 29. | తప్పనదారులు 5-554 | తప్పనదారులు బ. పు. 6 పుట. |
| 30. | ఒసరించు 7-895 | కొంగోసరించు బ. పు. 3 ఆ 1140 పం క్తి. |
| 31. | తరుణీయ 8-68 | తరుణియకొడుకు తల్లి బ. పు. 67 పుట. |
| 32. | నిటలతటాంబకుడు 9-222 | నిటలతటాంబ కొక్కట చటు లాగ్ని |

| | | |
|---|---|---|
| 33. | బలిమి చిట్టగలిగి పాఱువడపు పట్టి దొరకొం పాఱువడంబు దొలుగ జేటికి 2-194 | బ. పు. 108 పుట. |
| 34. | శ్రీధర సురపాగ్నియమాసురవరు సురపాగ్ని యమదైత్య వరుణానిల ధనదహరులు 11-530 | గంధవహాన రశాహాహారడి కాశాశ్రయాధంబు బ. పు. 50 పు. |
| 35. | పెంకట్టు 9-202 | పెంకట్టు కట్టించి నిమ్మనమాత్ర మున బ. పు. 193 పుట. |
| 36. పరిచ్ఛేది | పరిచ్ఛేదించు | అనుచు పరిచ్ఛేదియై భక్తురాలు తపకరంబున కల్గఁదద్రస్త మున బ. పు. 66 పుట. |
| 37. * | అక్కలిమాయ | అక్కలిపడు బ. పు. 7-691 |

పై రీతిని వివరించినట్లు పాల్కురికి సోమనాథునికి, తక్కుంగల శైవకవులకును, నన్నెచోడునికి సమానములగు పదములు పెక్కులు గలవు.

అలంకార విషయము నన్నెచోడుఁ డీక్రింది విధముగ జెప్పినాఁడు

క॥ వనజల కేళీరవిశశి
తనయోదయ మంత్రగతి రణక్షితి పరిణాం
బునిధిమధు ఋతు పురోద్యా
నవగ విరహాదూత్య వర్ణనాష్టాదశమున్. ప్ర. అ. 44 పద్యము.

వ॥ పరిపూర్ణంబై, దశప్రాణంబుల సుప్రాణంబై, నవరసభావభరితంబై, షట్త్రింశ దలంకారా లంకృతంబై, రమణీయంబైన దివ్యకథారంభంబున కభిముఖుండనై.

సోమనాథుడు జెప్పిన విషయములనుగూడ జిత్తగింపుఁడ.

ది. సత్కృతియన నాత్మ సంగతి దనరఁ
దొమ్మిది రసములు దులుకాడుదాని
యిమ్మడివర్ణన లెసగంగ ద్విగుణ
మగు నలంకారము లసలారుదాని
ద్విగుణార్థభావముల్ దీటుకొనంగఁ
కేట [illegible]ంగున ద్విపదరచింతు॥ పం. చ. (అవతారిక.)

ఇట్లిరువురును తొమ్మిది రసములను, పదునెనిమిది వర్ణనలను, ముప్పదియాఱలంకారములఁ జేర్కొని యున్నారు.

రసవాదశాస్త్ర విషయమున

క. పరమామృతప్రభాభాసురంబగుఁగాని
దుస్తృణ జ్యోతి విద్యుత్తముగాదు.। క. ఆ. 137 పద్యము.

అనియు,

సీ॥ రసరసాయన సుధారస నిర్ఝరంబులై
క్రమ్మంగ నెలరారు కల్పతరులు।
బరుస వేదులఁ బొంది హరికాంత శిఖరాగ్రఁగి
కనకంబులగు నయస్కాంతశిలల
సురుచిరామృతతృణజ్యోతి ప్రభాలీల
మాయించి వెలిఁగెడుమణి గణములఁ ప. ఆ. 144 పద్యము.

సీ. మెఱుఁగుల గన్నుల మిఱుమిట్లు వోయెడు
నమల చింతామణి హర్మ్యములును
దలతల వెలిఁగెడు తరలశ ప్రభాస్పర్శ
వేధి కుట్టిమ తలవీధికలను
దేదీప్యమానమై తేజరిల్లెడు సిద్ధ
ఘుటికాది నవవ్రవ గోపురముల
భాభాసితామాన పరమామృతలతా
చారుతరానేక తోరణములఁ॥

అని తన రసవాదశాస్త్ర పరిశ్రమము జూపియున్నాడు.

సోమనాథుడుగూడ

స్థిరస్ఫుట కాష్ఠ నదీతృణజ్యోతి
గురుతరస్ఫురిత విద్యుల్లతాతతుల వ. చ. పర్వత ప్రకరణము.

అని ‘కృతిసమాప్తి’ మొదలగులతలోన గాక పురాతన ప్రకరణమున చేటల వేమయ్య కథయందు వ్యర్థపదములు మొదలగు వాని తొలగించుటయేగాక రసఘుటికలు చేయు విధానముగూడ వ్రాసి యా శాస్త్రమున తనకు గల ప్రావీణ్యము దెలిపినాడు.

ఈ క్రింది యుదాహృత భాగముల నొకటితో నొకటి పోల్చి చూడుడు.

(నన్నె) చ. రవికుల శేఖరుండు కవిరాజ శిఖామణి కావ్యకర్త వ
తృవిభుని నన్నెచోడుడట! కావ్యము దివ్యకథం గుమారసం
భవమట తత్కథాధిపతి భవ్యుడు జంగమ మల్లికార్జునుం
డవి చలితార్థయోగధరుడట్టి! వినంగొనియాడ జాలదే
(ప్ర. ఆ. 57 పద్యము.)

సోమ బసవలింగము కృతిపతియట! కృతియు
రసికత పండితారాధ్య చరిత్ర
మట! పాల్కురికి సోమనార్యుడు సుకవి
యట! కథాశ్రోత సూరామాత్యుడట్టి
కృతిపతి కృతికర్త కృతికథాశ్రోత
క్షితి జెప్పనొప్పదే శివభక్తసభల
(పం. చ. అవతారిక 7 పుట.)

నన్నె. సీ. నేలయునింగియు దాలముల్ వాయింప
నెండమావుల బట్ట బండకలయు
మోకాలు ముడివెట్ట, గోకట జిదుకులు
గోయ జిత్రాలిపై గ్రుంగ విడుపు
లేకచిత్రము వ్రాయ నాకాశమున దాప
రములిడ మంచు కుంచములగొలువ
నేనుంగు పూనుతోమ, రానార గోనగాలి
గంటెడ నినుమున గట్టువాల్ప

అ. వె. సిరినమతుల్యదండ, నేలదెన్నుండిచే
దెల్పగలిగ్యుద్దచ్చి కెవ్వగొనగ
కడవశరువు గలిగి కందువు మూనెడై
కత్తిగంటునైన యత్తగంటు క. సం. ౪అ. 135వ.

సోమ ద్వి. నెట్టననేలకు నింగికి నూత్ర
వట్ట, మోకాళ్ళను బండతలయు
ముడిపెట్ట దననీడ గడవంగఁ బాఱ
వడినెండమూవులగడ కాళ్లుగట్ట
త్రేయ పుల్ జన్ను గోరోయనియమ్మ
రానారాయొలువ జట్టూరిపై గ్రుంగ
ఏనుంగు వురుడోమ నిసుకత్రాడ్పెవ
లలిగొనదిశలు తాలములు వాయింప
చెలఁగుచురోకట జిగుళులుగోయ
కలిపెన్న బచ్చ గొండలు దొంతి చేర్చ
నిలమంచు కుంచాన గొలువ రేఖవలు
వేయ నాశనమున జిత్ర రూపములు
వ్రాయ, వాయువుబట్ట వడగండ్లుగుండ్లు
కట్ట వెన్నెలగుంపు గాచేయుబుద్ధి
పుట్టినప్పుడు నేర్చు బుద్ధుల ప్రోక వ. చ. 122 పుట.

నన్నె సీ. మొవలావులించి, వాననల్లఁ బసిగొని
తేదేటి గములేగులింపకుండ
నెడనూఱగొనివేచి నుడియు తెమ్మెరలచే
పొడము పుప్పొడి పొలివోకకుండ
తరణికూటములమే మొరలి పద్మినిమేన
మొలతెంచు మధుమద మొలుకకుండ.
మెల్కనిగోమిని మెలఁగి మైముఱిసిన
తాదిగొన్నయుకరువు పెదరకుండ

గీ. తెలిసి జక్కువ లొండొంటి గలయఁబాఱు
కలకలంబున రేకులు గదలకుండ
మున్నుగొనివచ్చి గణికాధమూహితోడ
గిరిజ బూజించె బసిడి తామరల వరుస త్య. ఆ. 861 పద్యము.

పాను ద్వి తుమ్మెదల్ నెమ్మి వాకులు దొల్చి దొల్చి
కమ్మనిలేగంపు కవియునో యనుచు
విచ్చి షట్పదములు కొఱగ్రోలి గ్రోలి
యచ్చవాసన వెలిబుచ్చునో యనుచు
తని సనభ్రమరముల్ దరిబీల్చిబీల్చి
చెను జిగి నూఱిగొనునో యున్నయనుచు
తొడరి భృంగములు పుష్పాడిరాల్పరాల్ప
గడివోయి రేకులు గందునో యనుచు

(ప. ఆ. చ. పు. ప్ర. 90 పుట.

నన్నె సీ. హేమాద్రి విస్తార మెంత సప్తాశ్వుం డ
నిచ్చలు నొరల వచ్చునట్టె
తారాచలము ప్రవేశన మెంత వింకతి
బావాలిచే నెత్తు వడియనట్టె.
పెరిగిన వింధ్యాద్రి పెంపెంత కలశజా
జడగాల మెట్టిన నడగనట్టె
నెగడు మంథరగిరి నిలుపెంత కలభోగి
దీర్చిన జుట్టున దిరిగనట్టె
గీ. యనగ విస్తారమున ప్రవేశనమునందు
పెంపునందును నిలుపును వెలిపగముల
నుల్లికతవలోన నవ్వుచు నున్న కరణి
వెలుగు శీతాద్రి ప్రాలేయ విమలరుచుల

త్య. ఆ. 348 పద్యము.

సోము ద్వి భంగించి కుంభ సంభవుఁడు మున్నొక్క-
క్రుంగిన వింధ్యాద్రి గురుతదా నెంత
యిందీవరాక్షుచే నెత్తంగఁబడిన
మందర నగము సమ్యగతయెంత
తూలి రావణుని చేతుల మోవఁబడిన
కైలాస పర్వత గాంభీర్యమెంత

నన్నెచోడుఁడు, పాల్కురికి సోమనాథుఁడు జాను తెనుగువనే
కవిత్వము సెప్పిరి.

‘ సరసముగాఁగ భావములు జాను తెనుంగున ’ అని నన్నెచోడుఁడును, జాను తెనుగు ‘ విశేషప్రసన్నతకు ’ ననియు అరూఢ గద్యపద్యాది ప్రబంధ పూరిత సంస్కృత భూయిష్టరచన మానుగా సర్వసామాన్యంబు గాదె జాను తెనుగువనే యుత్తమ కవితా విశేషములఁ జూపియు సోమనాథుఁడును, జాను తెనుగును విశేషముగ గారవించిరి.

1. కుమారసంభవ కృత్యాదియం దష్టాదశవర్ణనల చేర్కొను నీ క్రిందిపద్యము గలదు.

క. వనజల కేళీరవికళ
తవ సూర్యోదయమంత్రగతి రతక్షితి వరణాం
బునిధి మధు ఋతు పురోద్యా
నవగ విరహాద్యూత వర్ణనాష్టాదశమున్. (1-44)

గ్రంథకర్త పై పద్యమున నష్టాదశవర్ణనలని స్పష్టముగ జెప్పియుండుటచే నిందు పదునెనిమిది వర్ణనలుండవలెను. కాని పైన ముద్రిత పాఠము ననుసరించి యట్లు కుదురుటలేదు. చూడుఁడు.

---

The Time of Nanni Choda Deva. Article submitted to the Third All India Oriental Conference Madras 1924. (See Maharajah's College Magazine, Vizianagram 1925.)

1. నగర(ము) 2. జలకేళి 3. రవి 4. శశి 5. శశిరవోదయములు 6. మంత్రమంత్రాంగము 7. కరి 8. రత(ము) 9. శిశివు(డు) 10. రణ(ము) 11. అంబునిధి 12. మధువు 13. ఋతువు 14. పుర(ము) 15. ఉద్యానా(ము) 16. నగ(ము) 17. విరహ(ము) 18. దూ్య(తము). ఇందేడవ సంఖ్యయగు కరి యను శబ్దము మనము చేర్చుకొన్నచో పదునెనిమిది వర్ణనలు లేనిచో పదునేడుమాత్రమే లభించుచున్నవి. కరి యనగా 'ఏనుగ' అను నర్థమందరెఱింగినదియే. కుమారసంభవమున ప్రథమాశ్వాసమున, గజాననజన్మకథయందు 'కరి' ప్రశంసకలదు గావున నిది నరిపెట్టు కొందమన నాలంకారికులు పేర్కొనిన పదునెనిమిది మహాకావ్య వర్ణనములలో 'కరి' యొకటికాదు. మరియు నవరస భావభరితంబై, దశప్రాణంబుల సప్రాణంబై, షట్త్రింశదలంకారాలంకృతంబై అని యలంకారిక మతాను సారముగ నాయావిషయములనుదహరించిన నన్నెచోడుండిందు స్వతంత్రించి వేరు వర్ణన నెలకొల్పెననుట యుక్తి యుక్తముగాదు. ఇక 'కరి' శబ్దమే వర్ణనకుఁ బడినదోయని పరిశోధింపగా పదునెనిమిది వర్ణనలలో ప్రయాణమునకు నర్థమిచ్చు పదము నకు మారుగ బడినదియని యీ క్రింది లక్షణమును బట్టి తెలియు చున్నది.

*। నగరార్ణవ శైలర్తు చంద్రార్కోదయ వర్ణనై
రుద్యాన సలిల క్రీడామధుపాన రతోత్సవైః
విప్రలంభై ర్వివాహైశ్చ కుమారోదయ వర్ణనై
మంత్ర ద్యూత ప్రయాణాజినాయకాభ్యుదయైరపి
దండి కావ్యాదర్శము : ప్రథమ పరిచ్ఛేదము (16-17)

కుమార సంభవము వ్రాఁత పుస్తకమును నీ పట్టునజూడగానందు 'కరి' కి మారుగ 'గతి' యని కలదు. ఇదియే లేపి ప్రయుక్తపాఠ మని యూహింపవగును. 'గతి' యనగా ప్రయాణ శబ్దమునకు నర్థ ముగా నిఘంటువులయందు తెలియుచున్నది. ప్రయాణ వర్ణనము గతి

కేర్కొనినట్లు మనకు స్పష్టమగుచున్నది. కాఁగా ముద్రిత పాఠము గ్రాహ్యము. 'గతి' యను పదము ప్రబంధమునకు వర్థముగా బదునెనిమిది వర్ణనల కొరవి గోపరాజు సింహాసన ద్వాత్రింశికయం దుపయోగించియున్నాడు.

కం. పురమధు జలలీలాంబుధి,
పరిణయ వయ విప్రలంభ పతి గుణసుతకథా
స్వర చంద్రోదయ రణగతి
గిరివన ద్యూత ర్తురతులఁ గృతిఁజెప్పఁదగున్. ప్ర. భా. (1-37)

* పై శ్లోకములే విద్యానాథ కృత ప్రతాపరుద్రీయమున విభక్తి మార్పుతో వెలసినవి.

2. నన్నెచోడ మహాకవికి కొన్ని వృత్తము లాయా సందర్భముల ననుసరించి యుపయోగించుటయు, నాపట్టుల నావృత్తము పేరును వర్థవంతముగ నందిమిడ్చుటయు నిష్టముగా నున్నట్లే క్రింది యుదాహరణములవలనఁ దెలియుచున్నది :

మ. హృదయాహ్లాదము తోడ బాయకసదానేక ప్రకారంబులన్
మదనాసక్తి బెనంగుచున్న విలసన్మత్తేభ విక్రీడితం
బది దాక్షాయణిచూచి కౌతుకరతై కాలీనభావాభిలా
షమద్భృగత్యుజ్జ్వల దీధితుల్ పఱపెనీశాననాబ్జంబుపైన్
1-101

ఇది మత్తేభముల స్వేచ్ఛాక్రీడ నల్పు ఘట్టమునఁగలదు. మత్తేభ వృత్తము కథా సందర్భము ననుసరించి యుచితముగ నుండుటయేగాక యీ వృత్తనామ మందే యర్థవంతముగ గూర్పఁబడినది.

మత్తకోకిల! మెత్త మెత్తన చందనాద్రి సమీరణుండు మనోభవుం
డత్తఱుండగ వేగకుండగ నెత్తు మెత్తకతక్కినన్
జిత్తునుమ్మ వసంతుచేసని చాటునట్లు చెలంగె, నా
మత్తకోకిల లారమింగడ మాకరంబగునామనిన్ (4-464

కవి యిచ్చట మన్మథుఁడు శివునిపైకి దాడివెడలు సందర్భమున వసంతవర్ణనమున మత్తకోకిల నుపయోగించినాఁడు. మత్తకోకిలలు మన్మథ పరివారములోనివేగదా!

స్వాగతము ఆ గిరీంద్ర సుతహర్షములోఁగై
వాగమోదిత విధాయతితోను
స్వాగతాళి మతవాక్యములంత
భ్యాగతోచిత సపర్యలఁదనిపెన్ (7-836)

స్వాగత వృత్తము శివుఁడు వటురూపమున పార్వతి కడకువచ్చిన సమయమున నుపయుక్తమైనది.

మానిని. ఆననలీల సుధాకరబింబము నంబురుహాంబుల చెల్వగుటన్
వేనలి కృష్ణభుజంగ కలాపి నవిస్తరభానురమై చనుటం
దానతిబాలకి యయ్యుదపంబుచితస్థితి చేయుచునుండుటనీ
మానిని రూపచరిత్రలు దారుసమంబగుచున్నవి చిత్రగతిన్.

మానిని యగు నుమాదేవి రూపమునకు మెచ్చు శివుని భావము వర్ణించు పట్టున ప్రయుక్తమైన మానినీవృత్తమెంతయు, హృదయంగమమైయున్నది.

మణిగణనికరము. సరసిజహితుఁడట చనదరతరమ
త్యరుణరుచి న్నెఱుఁగడరుదు వడి నం
బరమున నుడుతతి ప్రవిమలమయ్యె
న్నిరుపమమణిగణనికరవిభాతిన్ 8-98.

ఇది చంద్రోదయ పూర్వము చుక్కల వర్ణించు పట్టున గలదు. నక్షత్రము లొక్కొక్కయెడ దగ్గఱగ మణి గణములవలెయుండునని కవి వర్ణించినాఁడు.

క్రౌంచ పదము చంచుల నాస్వాదించుచుతే దూండ్ల కరవు ప్రియులకు
నలదుచున్నైరో
మాంచములోలింగించుకితంబై పాడమగ నలరుచు
బులినములంగ్రీ
డించుచు సంభాషించుచు బ్రీతిం బొలుచుచు చెలగుచు
జాలయు సముద్యత్,
క్రౌంచగతులు వీక్షించుచు భాస్వజ్జ్వలనుఁడు
శరవణసరసికి వచ్చెన్ 19-395

ఈ వృత్తము సరోవర వర్ణమునగలదు. సరోవరమున క్రౌంచము లుండుట సహజమేకదా!

ఉత్సాహ. ‹‹అహార్యాది సురల కతుల హర్షమెసఁగ దేవసం
దోహమునకు వీరలక్ష్మి తోడ గొండె...బు
ణ్యాహ ఘోషమెసగ మునిజనాళి యమ్ములన్మహో
త్సాహమెప్పు నక్కుమార సంభవంబు సందొగిన్"

కుమార సంభవమున గలుగు నుత్సాహము వర్ణించుట కుత్సాహ వృత్తమెంతయనుచితముగ నుపయోగింపఁబడినది.

8. పార్వతీ పరమేశ్వర వివాహ ఘట్టమున రంభ నాట్యము సేయు సమయమున నీక్రింది పద్యముగలదు.

చ. అలతులు నిల్వహస్తములు హస్తవిలాసముతోఁ బెనంగఁజూ
డ్కులు తెలి చూడ్కులందెలమి గూడిరమింప మనంబు తన్మనో
బలమున నుల్లసిల్లి నిజ భావము భావ విశేష సంపదల్
వెలయరసంబు లందభిన వించెరసంబులు సాంగికంబుగాన్
(9-237)

నందికేశ్వర విరచితమగు నభినయ దర్పణమునందలి యీ క్రింది శ్లోకమును గ్రహించి నన్నెచోడుఁడు పై పద్యమును వ్రాసినట్లు తోచుచున్నది.

॥యతో హస్తస్తతో దృష్టి
ర్యతో దృష్టిస్తతో మనః
యతో మనస్తతో భావో
యతో భావస్తతో రసః

శ్లోకమున నున్నట్లు పద్యమునఁ గ్రమముగా, హస్తములు, దృష్టి (చూడ్కులు), మనస్సు, భావము, రసమును కవి పేర్కొని నాడుగాన యీ శ్లోకమే పై పద్యమునకు మూలమని చెప్పనొప్పును. ఇందభి వించు అనుసక్రియకు నాకరముగా శ్రీసూర్యరాయాంధ్రనిఘంటు వున నీ పద్యమే యుదాహరింపఁబడినది. అభినవించు అను ప్రయోగ మున కిదియే యాధారము.

దక్షాధ్వరధ్వంసమైన వెనుక బ్రహ్మశివుని స్తుతించు ఘట్టమున

చ. తనర క్రియాతిదక్షుఁడగు దక్షుఁడు దక్రతువల్లభుండు, స
న్మునితతి ఋత్విజుల్ సురసమూహి సదస్యులు తత్ఫలంబులిం
దనిశము నిచ్చునీవడచి తట్టె ముఖంబిది కర్తభక్తిమై
దనరని యజ్ఞమైనఁ దుదిదా నభిచారము గాకపోవునే 2-226

అను పద్యము

క్రియాదక్షో దక్షః క్రతుపతి రధీశ స్తనుభృతా
మృషీణామార్త్విజ్యం శరణదసదస్యా స్సురగణా
క్రతుభ్రేష స్త్వత్తః క్రతుషు ఫలదాన వ్యసనినో
ధ్రువంకర్తుః శ్రద్ధా విధురమభి చారాయహిమఖా॥
అను మహిమ్న శ్లోకమున కాంధ్రీకరణము.

శివపారమ్యవాదియగు నన్నిచోడుఁడు శివపారమ్యమును ప్రక టించు మహిమ్నమునుండి తెలిగించుట సమంజసమే.

కుమార సంభవ ప్రథమాఖ్యానమున గణాధీశ్వరజనన
కథ యిట్లు గలదు.

రజతనగ పార్శ్వమున సతీదేవియు, హరుడును భావజకేళీలో లురై విహరించునపు డచ్చట కొన్ని గజయూథములు కరేణువులతో క్రీడించుట.

అట్లు విహరింప సద్యోగర్భంబున పురుషాకారము, బటుమద కరివదనము, గుజ్జ పాదకరములు, లంబోదరము హరినీల వర్ణము నొప్పగ విఘ్నకరుడు జన్మించెను. నేడు మనకు వాడుకలో నున్నకథ పై రీతిని లేదు. అదియిట్లు :

« పార్వతీదేవి యొకనాఁడు సఖులతో నభ్యంగము సేయదలచి నలుగుపెట్టుకొని, యా నలుగుపిండి నొక బాలుని బొమ్మగావించి, ఆ విగ్రహమునకు ప్రాణముపోసి, లోనికెవ్వరును రాకుండ వాకిట నా బాలుని కాపుంచెను. శివుఁ డంతలో వరుదెంచి లోనికిఁ బోఁబోవ నా చిఱుత వాఁడతని నడ్డగెట్టెను. శివుడు కోపమున నాతని తలద్రుంచెను. పార్వతి యా యుదంతమును విని కోపించి, తన బాలుని తన కిమ్మ నెను. దేవతులందరు విచ్చేసి మనుజుని తలకుమారుగ మాతంగ శిర మును దెచ్చి యా బాలుని మొండెమున కతికి యాతనికి సర్వశక్తుల బ్రసాదించిరి. గజముయొక్క ముఖ మతనికి గలదుగావున నాతఁడు గజాననుఁ డయ్యెను."

పైని వివరించిన కథకు పురాణములందాధారము కానరాదు. ఇక నన్నెచోడుడు చెప్పిన గజాననోత్పత్తి కేదేని యాధారము గల దేమో యని విచారింప, సుప్రభేదాగమున నిట్లున్నది.

అథాతస్సంప్రవక్ష్యామి విఘ్నేశ స్థాపనం పరమ్
ఆదావ్యహా ముమాసార్ధం క్రీడార్థం హైమవద్వనే
కరేణుశ్చ గజేంద్రేణ సంభోగము కరోత్తతః
యదృచ్ఛ యాతుతం దృష్ట్వా తదాకార మహామహాన్

గణేశోత్పత్తిం చోమాతదా క్రీడ మహోత్సవమ్
తస్యాంతుగర్భ మభవా త్తస్మిన్ కాలే తతోద్భవం
ఫలందత్తేబాహూ స్తేన వామహా స్తే స్వకర్ణంగతమ్
పాశాంకుశోర్ధ్వ హ స్తేతు గజహ స్తేతు లడ్డుకమ్
కరండమకుటంప్రోక్తం సర్వాభరణభూషితమ్
శిరశ్చక్రప్రభాంశ్చైవ పద్మపీఠే పరిస్థితమ్
దాడిమీపుష్పసంకాశం సర్వాభరణభూషితమ్
ఆసనం స్థాపకం చాపి కారయేద్విఘ్ననాయకమ్.

సుప్రభేదాగమము—త్రిచత్వా
రింశత్తమ పటలము.

నన్నెచోడ మహాకవి రచనకు పైనుదాహరించిన భాగము మూలము కానోపును. సుప్రభేదాగమములోని విషయమును గ్రహించి కథను పెంపుచేసినట్లు కనబడుచున్నది. అందు హిమవద్గిరియని యుండ నన్నెచోడుడు రజత పర్వతమని చెప్పియున్నాఁడు. మరియు మూలమున శివుడు విఘ్నేశ్వరునితో నాతని జనన వృత్తాంతము చెప్పినట్లున్నది. ఇది యంత యుచితముగ లేదని కాబోలు. నన్నెచోడకవి పార్వతీపరమేశ్వరులు గజరూపములతో క్రీడించిరను విషయము మాత్రమే కాని విఘ్నేశ్వరు డుదయించెనని చెప్పినాఁడు. ఇట్టి సరసములును, మనోహరములును నగుమార్పులు నన్నెచోడకవి తన కావ్యమునం దెన్నియేని కావించియున్నాఁడు.

క్రీ. శ. 1480 సంవత్సర ప్రాంతముల నున్న నిశ్శంక కొమ్మన తన శివలీలావిలాసమున గణాధీశ్వరుని జననము నన్నెచోడకవి వ్రాసినట్లె వ్రాసియున్నాఁడు. ఆ గ్రంథము ముద్రితమగుటచే నందలి కథా భాగమును నందు చూడఁదగును. శివలీలావిలాసమునందలి ముప్పది యారు లీలలలో నీలీల తొమ్మిదవదిగా నున్నది.

గణములని నన్నయము. శాస్త్రీయ పద్ధతి (Scientific) ని నన్నెచోడుడు వ్రాసినాఁడు.

## నన్నెచోడకవి కుమారసంభవము - వచనరచన.

నన్నెచోడకవి మొదింట నొకపాలు వచనరచన గావించినవాఁడు. నన్నయ సగముభాగము వచనముగా రచించినవాఁడు.

1. అసమాపక క్రియ భూత క్రియలతో నుండిన యసంపూర్ణ వాక్యముల నేకములు చేర్చి సంపూర్ణ వాక్యములుగ జేయుట. ఒకప్పుడు మహావాక్యార్థము పూర్తిగాక మునుపు పద్యరచనకు నుపక్రమణము—
ఉ. 2 అ. భా. 412.

అరిగిరి. పూర్ణక్రియ. వక్త్రంబునకు వచ్చి-అసమాపకక్రియ.

2. నన్నెచోడని రచనమున త్వరితగమనము, చమత్కార జృంభణము గలదు.

3. నన్నెచోడని వచన రచనలో నన్నయకన్న శబ్దాలంకారములు విశేషములు. కొన్నిచోట్ల సహజముగ నమరినను కొన్నిచోట్ల కావ ప్రయత్నము పడినట్లు కన్పట్టును.

4. సజాతీయ పదరచన. ఒకే సంఖ్యా వాక్యములో పలుమారు దొరలు రచనలు. ఇందు శబ్దమొకటిగాని శబ్ద భాగమొకటిగాని యనేక పర్యాయము లొక వాక్యమునందే వచ్చుట గన్పట్టును.

5. శ్రుతిసామ్యము. ప్రతి శబ్దముయొక్క మొదటి యక్షర మొకటే యగునట్లు రచించుట.

విధివిహిత విధానము - భా. 1-146.
పరిమిత పరివార పరివృతుడు భా. 2-946.
శిశిరద్యోతిత శశికాంత 1-188
ప్రద్యోతన ప్రభావ 1-188 etc.
వృత్త్యనుప్రాసము. జంభాసురుండు ధ్వనిజానుజ
సాధిత సంతాన - 2-841
సంతానసంకలితకాంత 1-790

అనుప్రాసము లిరువదివరకు గలవు.
ఛేకము. అనవరత రతనిరతుఁడు - 2-356

6. సజాతీయాను పదరచన. దివ్య సంకల్పంబు కల్పించు మహా కవి. 1-51

అలంకారాలంకృతము - 1-146 2-326
నారకోచిత దండంబుల దండించి 1-218
నియోగము నంద నియోగించి 1-489
పత్రకి పత్రవ స్థానము 1-621

7. సంఖ్యాత్మకములు.

అనుప్రాసము. అశేష విశేషములు విశేషించుచు 2-228
గిరిశుండు రజతగిరి కరిగిన గిరిజ 1-586

యమకము. దుర్నిమిత్తమ్ములు నిర్నిమిత్తముగా 1-416, 2-819, 2-96

అనుప్రాస రచనా పరిణామము - 1-216

8. అలంకారములు. ఉపమ 1-282, 584

శ్లేషోపమ. శరవణ సరస్సు 2-388
రూపకము. 2-831, 2-945

ప్రత్యక్ష పరోక్ష భాషణముల తారుమారు చేసియు (1-408) ఒకక్రియ ననవసరముగా మూడు నాలుగుసార్లు రచియించియు (2-481) జాగరూకత సడలించి యున్నాఁడు.

నన్నెచోడకవి - కుమారసంభవము.
వ్యాస సూచిక.

1908. కుమారసంభవము-ప్రథమభాగము పీఠిక 8 పుటలు శ్రీ మానవల్లి రామకృష్ణకవి పీఠిక (28-12-1908)

1910. ఆంధ్రపత్రిక - [illegible] సంవత్సరాది సంచిక, ఆంధ్ర రాజకవులు, మానవల్లి రామకృష్ణ కవి

1911. టెంకణాదిత్యుని కుమారసంభవము - శ్రీబుర్రా శేషగిరిరావు, ఆంధ్రపత్రిక, సంవత్సరాది సంచిక.

1912. నన్నెచోడకవి - ఆంధ్రుల చరిత్రము, ద్వితీయ భాగము.

1914. కుమారసంభవము - ద్వితీయభాగ పీఠిక, 13 పుటలు, శ్రీ మానవల్లి రామకృష్ణకవిగారు (పీఠిక 30-8-1914).

1917. నన్నెచోడకవి - వీరేశలింగము పంతులుగారు, ఆంధ్రకవుల చరిత్ర, సంపుటము 12, ఒకటవభాగము 183-215.

1918. భారతకవులు - నన్నెచోడుఁడు, తంజనగరము తెవప్పెరుమాళ్ళయ్య, ఆంధ్ర సాహిత్య పరిషత్తు, ఏడవ సంపుటము, ప్రథమ సంచిక, (కాళయుక్తి) 1-37 పుటలు.

1918. ప్రబంధ రత్నావళి - పీఠిక, నన్నెచోడుఁడు, శ్రీవేటూరి ప్రభాకర శాస్త్రిగారు 12, 13, 14 పుటలు.

1922. అధ్యక్షుని వచనము - శ్రీకట్టమంచి రామలింగారెడ్డి (రాజరాజ నరేంద్ర వర్ధంత్యుత్సవము).

1924. నన్నెచోడ కవికాలము - జయంతి రామయ్యపంతులు, ఆంధ్ర సాహిత్య పరిషత్పత్రిక, 13 సంపుటము, 3-4 సంచికలు.

1924. Nannechoda Deva and His times - N. Venkata Rao, Pro. of III All India Oriental Conference (Madras) 1924 Summaries and Papers.

1924. Rajakavulu - Mr. T. Rajagopala Rao, Reference to Nannechoda Deva's Kumarasambhavam.

1924. నన్నెచోడ శిఖామణి కాలనిర్ణయ విమర్శన - శారద, శ్రీనడుకుదిటి వీరరాజుగారు, రక్తాక్షి, ఆషాఢము (1924 జూలై)

టెంకణాదిత్య కవన ప్రశంస - నిడుదవోలు వేంకటరావు. సంవత్సరాది సంచిక 1924.

1925. కవిరాజశిఖామణి కావ్యవిశేషణములు - వడకుదిటి వీరరాజు ఆంధ్రసాహిత్య పరిషత్పత్రిక, 14 సంపుటము, 1 సంచిక క్రోధన.

నన్నిచోడఁడు - వేటూరి ప్రభాకరశాస్త్రి.

పెదచెఱకూరి శాసనము - నన్నిచోడకవి కాలము, జయంతి రామయ్య.

1926. బసవపురాణ పీఠిక - వేటూరి ప్రభాకరశాస్త్రి, 128 పుట.

1927. Date of Tenkanaditya - Mr. V. Subrahmanyam, M.A., L.T. (Andhra Historical Research Society Journal, Vol. I No. 3, January 1927, Pages 144, 148).

"టెంకణాదిత్యుఁ డనుపేరు అసలు పేరుగా దీసికొని అతని కాలము క్రీ. శ. 880 మొదలు 900 వరకు నని నిర్ణయించిరి. చోళులలో ఆదిత్యనామధేయు లిద్దరుమాత్రమే గలరు."

1927. Nannechoda Deva and His times - N. Venkata Rao, M. R. College Magazine, Vol. V. No. 2.

Do. Telugu Vol. VI. No. 2.

1928. టెంకణాదిత్యుని కుమారసంభవము - పి. సర్వోత్తమాచారి, యువకవి మండలి, విభవ, భాద్రపదము, 388-392 పుటలు సెప్టెంబరు 1928, భారతి, Vol. V. No. 9.

1930. ఆంధ్రరాజకవులు - టేకుమళ్ళ రామచంద్రరావు, భారతి, శుక్ల ఆషాఢ, జూలై, 1930.

1934. నన్నిచోడని కుమారసంభవము - అనుకరణౌచిత్యములు, శ్రీశక్తి సాంబమూర్తి శాస్త్రి, భారతి, మార్చి 1934. 361-371 పుటలు.

1936. నన్నెచోడ కవికాలము - యువ సంవత్సరాది సంచిక, కందూరి ఈశ్వరదత్తు.

1937. కుమారసంభవ కృతి విమర్శనము - శ్రీపాద లక్ష్మీపతిశాస్త్రి, మదరాసు విశ్వవిద్యాలయ ప్రకటితము.

1938. కుమారసంభవ కృతి విమర్శనము - నిడుదవోలు వేంకటరావు, ఆంధ్రవారపత్రిక (19-1-1938).

1938. కుమారసంభవములోని కొన్ని యవ పాఠములు - డా. నేలటూరి వేంకటరమణయ్యగారు, భారతి, 15 సంపుట, 8 సంచిక.

1939. నన్నెచోడ నన్నయ భట్టారకులు సమకాలికులు - దేవరపల్లి వేంకటకృష్ణారెడ్డి, ఆంధ్రభూమి, ఫిబ్రవరి 1939.

1939. నన్నెచోడుని కాలము - బండారు తమ్మయ్యగారు, ఆం. సా. పరిషత్పత్రిక, సంపుటము 29, 2 సంచిక.

కవిరాజ శిఖామణి కావ్యవిశేషములు - నిడుదవోలు వేంకటరావు, అక్టోబరు 11, 1939.

నన్నెచోడుని కాలము - బండారు తమ్మయ్యగారు, విభూతి Vol. I, No. 4-5, జూలై 1939, పుటలు 206, 219, 266, 273.

1940. నన్నెచోడ కవికాలము - దేవరపల్లి వేంకటకృష్ణారెడ్డి, విక్రమ, వైశాఖ.

1940. నన్నెచోడని కాలము - ఘడియారము రామకృష్ణశాస్త్రి, విభూతి, సంపుటము 2, సంచిక 10, డిసంబరు 1940.

1940. నన్నెచోడకవి దైవజ్ఞ శిఖామణి - దేవరపల్లి వేంకటకృష్ణారెడ్డి, విభూతి, సంపుటము 2, అగస్టు 1940. 251, 252, సంచిక 6.

1940. కుమారసంభవకాలము – దేవరపల్లి వేంకటకృష్ణారెడ్డి, మే 1940, విభూతి, సంపుటము 20, సంచిక 8, 126–141 పుటలు.

1941. ఆగష్టు ఖాజీపేట శాసనము – సంపుటము 18, సంచిక 8, కాకతీయుల వంశక్రమము, ముట్లూరు వేంకటరామయ్య, 189–195 పుటలు. భారతి

ఈ శాసనమున కాలముఖ మల్లికార్జునయోగియు దారిద్ర్యవిద్రావణ బిరుదముగల బేతరాజును, రామేశకవియు, ప్రసక్తు లగుచున్నారు. కాని యొకరికొకరికి గల సంబంధము నిర్ణయింపనలవికాదు.

1941. అక్టోబరు భారతి – సంపుటము 18, సంచిక 10, నన్నెచోడుని సీసగీతములు, నియమములు, విద్వాన్ ఆకెళ్ల అరుణాచల శాస్త్రిగారు 375–381 పుటలు, నన్నెచోడుఁడు, సర్వతః ప్రాస సీసము, పది సీసములు వాడినాఁడు, నన్నెచోడుఁడు నన్నయ వలె 16 విధములగు సీసములను వ్రాసియున్నాఁడు.

ఈ క్రిందిపద్య మయశాసన కవుల నామములు తెలియుట లేదు. కావున శాసన కవియని విషయసూచికలో పేర్కొనఁబడినది.

## కాపఁడు లేక కాపనాయకుఁడు, క్రీ. శ. 1182.

క. శ్రీసహితుఁడు దూంబజిలిసు
కాసనుఁడని యంకభీము చక్రవజ్ర లీలా
వాసుఁడు సతుర్ధ కులగిరి
కేసరి కాపఁడు జగజ్జిగీషుఁడు పేర్మిన్.

చ. అడపయునందలంబు వివిధాతప వారణ కాహళావళిం
బడియమునాదిగాఁ గలన్నృపాలక చిహ్నాలు బుద్ధవర్మచేఁ
బడసినవాఁడు నాయకసభామణి సిద్ధపనాయకాంకుఁడి
వ్వడమిఁదదీయ ఏరళటపుంగవు మన్నఁకుదాత్త సంపదన్.

క. సేవనియు సింగనయు జగ
దేవుండును...నుంజాడ దీరికమండ
త్ప్రావలయేశ్వరు పనుపునఁ
గావని రఘునాథుచేత పనివడిన క్రియన్.

శా. తన్నుగ్గించుచు నెల్లమండఁడు బుధాధారుండు వన్నంగనా
మన్నేటంగనయంబులన్ రిపులకున్మార్పెట్టి రొూడించిపే
రొక్కన్నన్మందవ గంధవారణ సమాఖ్యం జేసి తూంబత్రిపై
నెన్నన్వ్రిత్రిగ నాతుకూరు దయతోనిచ్చెన్ నిజస్వామియున్.

చ. శకసమసంఖ్యవారినిధి సాయకఖేందు మితంబుగాఁగఁగా
త్రికసితపక్ష తేరసము దీవ్రకరాహ్వమునం దఖండదీ
పకమున నేతిఖండువులు భారిగ క్రిత్రియు చంద్రసూర్యతా
రకముగ నృత్యవాద్యములు రాగముగూడగనిచ్చె కూలికిన్.

చ. శరముచితంబుతోనగర గాండ్డుగంజన గార్యయొక్కటు
స్థిరమగునాదివారమున చిందమలాడిన నెల్లమండడిం
బరగినయట్టి కాపనకుఁ బంకజలోచన మండమాంబకుం
దిరముగఁబుట్టి కాఁపడవధీరిత పావనినాఁ బ్రసిద్ధుఁడై.

ఉ. శ్రీ వెలనాటి గొంకనృపశేఖరు శ్రీకరుసిద్ధిబేతవి
ద్రావణరావణాంతక పరాక్రము విక్రమచక్రి భూరితే
జోవిభవాభిరాముఁడగు చోడనచక్రము గొల్చితత్ప్రసా
దావహలీలఁదాల్చిన మహాత్ముఁడుగా వఁడు ధర్మశీలుఁడై.

క. చిరముగఁ దూంబత్రిమహే
శ్వరునిఁ బ్రతిష్టించి రజతశైలము నాథా
సురముగ గుడి యెత్తించెను
గురుమతియై కాపనాయకుండతి భక్తిన్

# భంగిభీమన క్రీ. శ. 1182.

శా. శ్రీకాంతాప్రియు లిష్టశిష్ట జనతాశీర్వర్ధనుల్ ధార్మికుల్
నాకోన్నత భోగభాగులు జనానందప్రదుల్ విద్యా
హీనారణ్యదవానలుల్ బహుకళానిష్ణాతు లుద్యత్ప్రభా
శ్లోకుల్ కేతఁడు దమ్మ బంగియు జగల్లింటాక భంగప్రదుల్.

ఉ. అందుగిరీశుకంటె మఘటుగ్రఁగణి, యర్కజుకంటె దాని, శ్రీ
నందనుకంటె రూపి, మరనాథునికంటె విలాసుఁడావగా
నందనుకంటెఁ గోచి, నలినప్రియుకంటెఁ బ్రతాపి దండధి
న్నాథునుకంటె సూనృతుఁడనందగు భంగిధరాతలంబునన్.

క. ఆతమ్మ బంగిబిరా
మాతిలకంబైన కాదమునయ వినయా
న్వితుఁడు బొద్దుఁడు బుధపం
క్తికరుండైన తమ్మ భీముఁడు నవఁగాన్.

చ. అతులితపుణ్యమూర్తులభియాతి నృపాలక భంగదుల్ జగ
ద్ధితహితసచ్చరిత్రులుదయించిరి యందును దమ్మ భీముఁడా
ర్జితుఁడయి సత్తమంతతులుఁ గోని నిల్పెధరామరోత్తమ
ప్రతతికి నగ్రహారము లపారములిచ్చెదయానుభావనన్.

శా. ఆచంద్రార్కముగ బద్ధధర్మువులు ధర్మారంభుఁడై చేసివి
ద్యాదానంబు హిరణ్యదానమును భూదానంబు గోదానక
న్యాదానంబులు నాఁగఁబూని మహిలోకం బట్టపుంబట్టము
ల్పాదించెన్నని తమ్మ భీముఁడొగినత్రంబుల్ ప్రపల్
పెట్టులన్

# త్రిభువనమల్లదేవుఁడు

క్రీ. శ. 1137.

చ. త్రిభువనగిరికీర్తి నరదేవశిఖామణి కామధారుణీ
ప్రభుతనయుండు కుందలికభర్గుఁడు భర్గపదాబ్జషట్పదుం
డభినవరాముఁ డర్యమకులాగ్రణి గుండియపూఁడి భక్తితో
త్రిభువనమల్లదేవుఁడు ప్రతిష్ఠ శంభునకిచ్చెఁ గీర్తితోన్.

స్వస్తి చరణసరోరుహ ............ శ్రీమన్మహామండలేశ్వర త్రిభువనమల్లదేవ చోడమహారాజులు శకవర్షంబులు 1059 అగునేంటి విషువు సంక్రాంతిని...... ...

# వడాలి కాటయ మనుమరాలు వెన్నమ

క్రీ. శ. 1139

శా. శ్రీలోలుండు వడాలు కాటనికి రాచవాఁడు మారాంబనాఁ
గాలిం జనియించె తత్సతి విఖ్యాత ప్రభాభాసిగో
త్రాలంగారుఁడు దారి బుద్ధవకుసుందరమూర్తి నాదిండ్లనున్
మూలస్థానము శూలికిన్ సుకృతమున్ మోదప్రసాదార్థియై.

చ. అమరశకాబ్దముల్ హిమకరాంగవియత్ శశిసంఖ్యగాను శా
మ్యదురసి శీతరార్క తిథిసారదినంబున భక్తియొప్పఁడం
గమలదలాక్షి వెన్నమ ప్రకాశముగాఁగ నఖండదీపర
త్నమురచియించె నారవిసుధాకర తారకమై చెలంగఁగాన్.

స్వస్తిశ్రీ శకవర్షంబులు 1061 అగునేంటి సౌమ్య బహుళ సప్తమి వడ్డవారమున వెన్నమ శ్రీనాదిండ్ల మూలస్థాన మహాదేవరకు నఖండవర్తి దీపమునకుం బెట్టిన గొడియలు 55.

| | | |
|---|---|---|
| హిమకర | - 1 | 1061 + 78 = 1139. |
| అంగ | - 6 | |
| వియత్ | - 0 | |
| శశి | - 1 | |

వడ్డవారము, సౌరిదినము, శనివారము. వదాలు - వదవాలు శబ్దరూపాంతరము.

A. R. No. 218 q. 1892.

S. I. I. Vol. IV. No. 666.

## గడియమదేవి శాసనము క్రీ. శ. 1189.

(ఈశాసనము గుంటూరుమండలములో నాదెళ్లగ్రామమందు మూలస్థానేశ్వరాలయములో నొకఱాతి స్తంభముమీఁద చెక్కఁబడి యున్నది. South Indian Inscriptions Vol. IV. No. 672.)

ఉ. హారతుషారశంఖవిమలాభ్రమహోజ్జ్వలకీర్తిజాలం బొ
ల్పారిన బుద్ధమండలికు నగ్రసుతుం డగుమన్మమండం డా
చారపరుండు నాదెండ్లం[1] జారుతరం బగు వెండికొండ నాం
గౌరి శశాంకమౌళికి విగుప్పూజనతో[2] గుడినిల్పె భక్తునను[3].

చ. గడియమదేవినన్నను దగణ్య[4] గుణాకరధర్మశీలుం డి
వ్వడమి వెలుంగు నొంచెడ్లపూండి[5] మహేశున కిందుమౌళికిం
గడు ననురాగ[6] చిత్తమునం గల్గి నిజం బగుచుండ నిచ్చె నీ
జడవిధులుం దివాకరుండు నింద్రుండునుం గలయంతకాలమును.

ఉ. మేరుగుణావతారుం డగు మేడనికిం గలుహారగర్ధి అం
భోరుహ[7] నేత్రి అవ్వయ[8] విభూషణి నాందగు మేడమాంబకుం
గారవలీలం బుట్టి గుణగౌరవసంపద విస్తరిల్లి గా
ధారికి సీతకు న్సచికిం దా నధికం బని ప్రస్తుతింపం[9] గాను.

చ. పరశకవత్సరంబు లుడువల్లభతర్కగణన భేందుసంఖ్యగాం
బరగి వెలుంగు మాఘసితపంచమియుం గవివారమునం[10]
మురుతరకీర్తిలోలుం డవ నొప్పిన బుద్ధంద్రిపాలు[11] శాంకర
నగు దగుచుండ నాదిండ్ల అందు ప్రసిద్ధిగ[12] శూలపాణికిన్.

క. వ్యాలేభచర్మధారికి
మూలస్థానంబునాదిమూర్తికి శ్రీకా
పాలికి మృడునకు హరునకు
శిల్పగిరుపునకు శివునికి సమవతిబడి

౮. స్తిరమతి[13] గడియను దేవులు
దిరక్తైయుండంగ నఖండదీపము నిల్పెం
తరతర మున్నతముగ నీ[14]
ధరకరజలజారికారకముగ ధరిత్రిని.

యాదీపంబున కిచ్చిన గోతియలు ౫౫ వీనిం జేకొని మన్య గొ(మ్మ)యకొద్దు ప్రోలలోయుండు అచంద్రార్కముం బుత్రాను పౌత్రికము నిత్యమానెందు నెయి దివియకుం బోయంగలవాంను.

చ. చిరముగ దేవదేవునకు శ్రీబలిదేవరదేవి శంఖులా[15]
భరణము గీతవాద్యములుం (బ)ట్లున చీరలు ధూపఘంటయుం
దిరముగుఘంట వరియలము[16] దీపని కాయము ధేనుసంఘము
న్నరు(దు)గమనుమ[17] మందంను ప్రియంబొనరను రచియించె
భక్తితోను.

1. సాదితలం-అని చదువవలయును.

*2. విసువ్వణతో అనునది సాధువుగాఁ గాన్పింపదు. విసువ్వ శబ్దమైనచో తకారమునకుఁ బ్రసక్తిలేదు విసువ్వణ శబ్దమైనచో విసువ్వణముతో నని యుండవలయును

3. భక్తిని-అని చదువవలయును.

4. గన్న - అని చదువవలయును.

5. కొండపల్లాండి - అని చదువవల యును.

6. అనుతాగ-అనుతాగను. తాళబ్దమును అల్లాదిగణములో జేర్చినచో మంచ్ల లోకము సిద్ధించును.

7. యంభోరుహ-అని చదువవలయును.

8. యవ్వయ ,,

9. ప్రస్తుతింప-అని యుండవలయును.

10. వాసకంబునం-అని యుండవలయును.

11. బుద్ధప్రపాలం- ,,

12. సాదితలమందుం బ్రసిద్ధిగ ,,

13. స్థిరమతి- ,,

14. మున్నతముగ నా-అని యుండవల యును.

15. సంఖలా- ,,

16. వర్యలము- ,,

17. మన్న- ,,

* పూర్వవ్యాకరణ కాని 'విసువ్వణతో' అనునది సాధుసూత్రమే. చూడుడు [illegible] రచించిన [illegible] - ప్రకరణ విశేషము - పుటలు 31-34. మూడవ మన్మథుని "[illegible] గంధి" అను పదము రెండు సాధుత్వమును గూర్చి [illegible] గ్రంథము 15-వ పుట చూడుడు.

# కంటని శాసనము - శాసనకవి కంటఁడు

శా. శ్రీవేంగీవసుధాంగనాతిలక మై శిష్టప్రజాదేవ(బృం)
దావాసం బగుకాసరంబువతి యుద్యత్కీర్తి యజ్ఞక్రియా
వ్యావర్ధిష్ణుమహిష్ఠత ప్రకటపుణ్యారంభుండై[1] యొప్పె స
ద్భావిం[2] జోతవసోమయాజి నిచితబ్రహ్మాండ తేజుం డిలన్. ౧

చ. అతనికి నాత్మజుండు సుజనాగ్రణి దొడ్డపనాయకుండు ద
త్సుతుం డనవద్యకీర్తిమతిసూయ్యుఁడు వానితనూజుం [దుజ్వల
వ్రతుం డగుమంత్రి శ్రీధరుఁడు వానికి సూరవసానికిని బృహ
స్పతినిభుం డుద్భవించె బుధబంధునిధానుం గంటం డిమ్మ[హిని.

మ. శ్రీలలనా పరిగ్రహుండు శ్రీధరునగ్రతనూభవుండు వి
ద్యాలలనుండు గంటం డుదయస్థితి నొప్పుటం జేసి పోమ్మణం[3]
చేలికి యిచ్చెం[4] చెయ్మ్యిన నుతికెక్కు వదాన్యత ప్రస్ఫురించె [భూ
పాలకనీతిని స్తరణ (వ)ట్టముగట్టెను[5] ధరాతలంబునను. 3

అట్టి కంటనామాత్యకులస్వామి -

క. ధర సిద్ధకేతచి(ప్పి)లి
హారిణమృగేంద్రుండు బడిగొలాజానుం డాజిని
సిరివచ్చు[6]లక్ష్మ గోయింద[7]
గిరివరప్రజము జగజ్జగీషుండు వేమ్మిని. ౪

---

1. మహిమ్మశా ప్రకటపుణ్యారంభుం డై- అని చదువవలయును.
2. సద్భావమునో- అని కొందఱభిప్రాయమై యుండును.
3. పొదవం- అని చదువవలయును.
4. ఏలిక కిచ్చెం- అని యుండనోపును.
5. కట్టె- ,,
6. శ్రీవచ్చ- ,,
7. గోయింద- ఇది గోవిందుఁడనుకొరకరాజయ్యై యుండవచ్చును. గోవింద యన్నను గోయింద యన్నను కొరకరాజు యథేచ్ఛ యుండునది.

ఉ. శ్రీలలనాంక దాయుగళసింధుము పొ(డి)యగొంక్కభూరి(జీ)
పాలకశేఖరుం దరదిభ_త్తి శ_త్తి మెచ్చి యుండలం
బాలిశాతపత్రనిచయంబును గాఢాఢ్డును[౪] దయారస
పాలితదోషవంశుం డగుకంటని కిచ్చె నమాత్యలక్ష్మితోన్. ౫

క. చతురవధానుద్ధమహా
మతి గంటనిత్యమ్ముం డుచితమార్గుండు గొంక
క్షితిపాలకునం దనిమిష
పతియందు గురుం(డు)పోలెం బరగుచు నుండెన్. ౬

క. తెలుగు నాదిండ్లం ద
న్మూలస్థానమున పుణ్యమూర్తికి శాస్వ
ద్భాలాక్షవహ్నిదగ్ధ
వ్యాలాంగభవాంగునకు మహాదేవునకున్. ౭

శా. ఇంద్రారాధ్యన కాదిదేవునకు బాలేందు... ...
చంద్రార్కంబుగ దీపిక నిశ్చినులి[౫] శ్వాహంబుతో
............(మంత్రి)కవ్పంచు శబ్దంబు లర్త్తుగా...
............న్నిషువునం(ద్దిష్టా)ర్థసిద్ధార్థి డై. ౮

ఈ శాసనమున పేర్కొనబడిన కంటనయే శాసనకవి. ఇతడు వెలనాటి గొంకరాజు నొద్ద మహానియోగపదవిని బడసినవాడు. ఇతడు క్రీ. శ. 1188 లో నాదిండ్ల మూలస్థాన దేవరకు నఖండ వర్తి దీపమున కిచ్చిన శాసనమున సాహిత్య విద్యాధరః అని యాతనిం గూర్చి ప్రశంస కలదు. కావున కంటనయే శాసనకవి. ఇతడు కమ్మ బ్రాహ్మణుడు. ఇతని వంశ వృత్తము...

---

౪. గాఢాఢలం- అని చదువవలయును.

౫. దీపిక న్నిలిపె-అని చదువవలయును.

పోతన సోమయాజి
|
దొడ్డన - వేంగీ చళుక్య జనపాల సభాగ్రగణ్యుఁడు
|
సూరన
|
శ్రీధరుఁడు బహు కళాధరుఁడు సూరాంబిక
|
కంటఁడు.

క్రీ. శ. 1138 శాసనములో కంటః శ్రీ వెలనాటి గొంకన్నపతిం రాజేంద్ర చోడాత్మజా భర్తారాధ్య మహా నియోగపదవీ ప్రాప్య స్థిరంవర్తతే. ఇందు పేర్కొనిన వానరము అనునది [ప్రాగునవార విషయము] పాగునార, పానార, వానార, వానర అను రూపమును బొందినది. ఈ ప్రాగున వారవిషయము క్రీ, శ. 1090 శాసనమున పేర్కొనఁబడినది. అత్తిలి నాడివిషయము లోనిది.

## త్రిభువన మల్లరాజు క్రీ. శ. 1142

తరువోజ

శరధి గట్టించి రాక్షసుని జయించి చనిన శ్రీరాఘవస్వామి మనుమందు
కరికాల వంశ శేఖరు జగదొబ్బగండఁడు పొత్తపి కామ భూపతికి
ధరణి సీతకు నరుంధతి కెనయనఁగఁదగు శ్రియాదేవికి దనయుండు ధర్మ
పరుఁడు ధీరుఁడు శత్రుభంజనుఁడాది ప్రతి త్రిభువన మల్లపార్థివోత్తముఁడు
జలనిధి రసవియత్ శశిసంఖ్యఁదనర శకు సేంద్లు దుందుంభి సంవత్సరమున

సింహితమగు తులావిషువ సంక్రాంతి వేళసిత కమ్మ వెలయిన
బల్లికుఱుచ
యలకాపురికి నెనయగు కొల్వదొన మహాదేవునకిచ్చె
నాదిత్య వంశ
తిలకుండు వెంకణాదిత్యుఁ డూర్జితుఁడు త్రిభువనమల్ల
ధాత్రీనాథుఁడర్థి.
(కొణిదెన శంకరేశ్వరస్వామి యాలయమున శాసనము)

Bibliography,

E. P. 179 of 1899,

శా. వ. 17.

## రెండవ గొంకరాజు క్రీ. శ. 1142.

చ. శరిధిరసాబ్ధమార్గ శశిసంఖ్య శకాబ్దము లొప్పఁ బుణ్యవి
స్తరమగు మాఘమాసమునఁ దల్లికిఁ దండ్రికి ధర్మ ముత్తరో
త్తరముగ భట్టిప్రోలనుకృత స్థితినొప్పిన విష్ణువర్ధనే
శ్వరమున నిల్పె దీపము బురస్థలి నారవితారకంబుగన్.

ఉ. విశ్వమహీతలానున విశ్రుతికెక్కిన భట్టిప్రోలివి
శ్వేశ్వరదేవుముందల మణిమెన్నఁగదా సుకృతోదయంబుగా
శశ్వదఖండ దీపము విశంకటు గొంకఁడు నిల్పె నిత్యమై
శాశ్వతలక్ష్మినా రవిచంద్ర ధరాధర తారకంబుగన్.

ఇలియటు శాసనములు (609 పుట.)

## ఎఱియఁడు క్రీ. శ. 1142.

శా. శ్రీరమ్యుండగు గుండ్యభోయునికి సంసిద్ధంబుగా నుర్వరన్
శ్రీరామా నిభ దామమాంబికకు సత్పుత్రుండు భవ్యుండు బో
ల్పారంగా నుదియించె బోయ[illegible]ండా గుప్తాఖండాయనన్
శూరత్వంబున దానశక్తి ప్రబలన్ శుద్ధాత్మకన్ దీరికన్.

ఉ. పెట్టె నఖండదీపమును పేర్మిని గాతులనెల్ల దన్మ్రోం [కి]
బట్టిన యాత్రికుల్ బుధులు బందులు చేరొని ప్రోచె పేదలన్
బెట్టిధరిత్రిలోనెల్ల నిరంతరము సేయగ చూని కీర్తిలో
వట్టుండు గొంకభూపతికి దాముదపుత్రుండు నచ్చరిత్రమైయి[న్].

క. జలధిరవర్షేందు శశవరు
ములుగా నెలకొలుపు తెరమున మన్ర్మాంతిన్
వలిసేర్ భాండారికి ని
ర్మలమతి దీపంబు నిలిపె మన్ద్రార్కముగన్.

A. R. 676 of 1930
కా. వ. (౩) (3 సంఖ్య).

## దివాకరుండు క్రీ. శ. 1144.

చ. తదనరుండు బాంధవనిధానుడు మానధనుండు సూరిహృ
ద్యదన స[రోజభానుడు] దివాకరుడుజ్జ్వలకీర్తి చ[ంద్ర]మా
నదయుల సర్వదిగ్ముఖుడు జంగమకల్ప మహీరుహంబు భూ
విదిత మహామహాపుడు పవిత్ర చరిత్రుడు ధాత్రుడిమ్మహిన్

క. శ్రీమద్రాజన నృపతికి
సౌమిత్రియు ధర్మజునకు [క] ర్ణాత్మజుడున్
రాముడకు హరియు బోలుగ
.........ప్రతుండగ్రజునకు నాప్తుండయ్యెన్.

ఉ. దానమున్మఖండయు దివాకరరాజుసమున్ జగోమత
వ్యాకులశైలమై వెగడు నాయమసాని నుత్తవింబెగం
గాజలిచేతజాజ కశికాశ వికాసవదాజ కీర్తికాం
తాతిలకుండు ద్రివకరధాము మహామహుడు సోముడున్నతిన్.

క. భీమబలుండును పవిత్ర
శ్రీమద్యశుడైన వీర పెర్మాడి నృప
గ్రామణికొల్చి దివాకరు
సోముడు విశ్వాసియయ్యె మాన్యతమహిమన్.

క. విశ్వాసి సోమనార్యుఁడు
విశ్వంభరయందు నెగడె విశ్రుత మహిమన్
శాశ్వతకీర్తి దయామతి
నీశ్వరపదభక్తి నధిపహితనయ శక్తిన్.

చ. సుధిరతలో విలాసుఁడగు సోమనమంత్రుల పాలికాలికో
విబుధలవృష్టదాను మగు వెన్నమకుం బ్రభవించె ధారుణి
కువలయతారహారుఁడ నఘుండలఘుండు విదగ్ధలత్స్వధా
వచనుఁడు ధర్మలోలుఁడు దివాకరుఁడొప్పె మహాశయుండిలన్.

క. సారమతి సకలధృతి నవి
చారంబున నీతివిభల కనుపజ్ఞ [త]
చారము వసవస......దిల [ను]
వారాశీకృతావని దివాకరవరిడే.

ఉ. వారిజమిత్రతేజుఁడు దివాకరరాజవరేంద్ర పుత్త్రవత్రాం
భోరుహ వాసనాంబరగు ప్రోలమహీపతి.........మం
దారుఁడు మేరు......................సిత్తవంశవా
కారుఁడు నారిజాత కహాకారుఁడు దేకనమాపఁడున్నతిన్.

మ. సమదారాతి నృపావనీధర పవి [న్] శత్రుంజయా
........................వరవత్సత్త్వగాంభీర్య
కుముదార్యున్ వెలనాటి గొంకవిభు దిక్పూర్ణప్రతాపో
[దయున్].

క. .. .........
............
............
వంశజవనమునఁ మహాత్మ్యహిత ప్రఖ్యాతుఁడై.

శా. శ్రీమత్త్ర్యంబక పాంబ కేంద్ర గణ శ్రీ....

S. I. I. Vol iv. No. 1109
శా. శ. 18.
20

## కొమ్మన క్రీ. శ. 1144.

వ. ........దింపగాశక సమంబులు తర్కరసాంబకేందు స
మ్మితముగ నుత్తరాయన నిమిత్తమునం దతిభక్తి పార్వతీ
హితునకు మంటనాల కలధీశ్వర దేవరకాది మూర్తికా
నతసురచక్రవర్తికి మనఃప్రథ వారికిఁ జంద్రమౌళికిన్.

చ. ధనద [కులాబ్ధి] వర్ధనసుధాకరుఁ డెట్టమసెట్టి.
వన(జదళా)యతాక్షి యనంగా దగు [వను] సుపుత్రుండై
తనకును దల్లిదండ్రుల [కుధర్మ]వు గాంచెనుం గొండశాసనం
............కొమ్మన గుణాఢ్య............డిత్రయిన్.

క. ఆపురహరునకు [వల] వల
దావం శాశ్వతములై బెడంగడరంగా
దీపింపగ వేంగినకుల
దీపకుఁడై రెండఖండ దీపము లిచ్చెన్.

క. ఈగిరిశు దక్షిణోత్తర
భాగములన హర్మిశములు బాయక వెలుగున్
శ్రీగుణమణిగణభూషణ
రాగముతోం [గో]రి ధర్మర

## భీమయపండఁడు - కవి క్రీ. శ. 1145

శా. శ్రీనారీపతినాభి పంకజభవ శ్రీపాద జాతోత్తమ
త్మోన్నాథాంబుజ భాస్కరుండు నిజవంశంబెల్ల దీపింపగా
దీనానాథకవీంద్ర గాయకము కీర్తింపఁగ కీర్తిశుఁడై
భూనాథాగ్రణి బుద్ధవర్మప్రభలోఁ బుట్టెన్మహాశౌర్యుఁడై.

స్రగ్ధర, శ్రీరమ్యాత్మప్రభూ కాంచికి వెలయగు కాంచీపురనాథు నుగ్రా
కారుపీలాలాటనేత్రాంగని జనహితుముక్కంటి కాడ్వెట్టిబుగ్గా
చారున్ దద్బుద్ధ వర్మేశ్వరుడుగా నిచి మున్ శాసనంబొందఁగర్గో
చారుండొంగేలు మార్గత్రయము నదనె నాకార చంద్రార్క
తిలన్.

చేబ్రోలుశాసనములోని భాగము.



ఉ. త్రిభువనవ్యాప్తయంబున గంగాన్వయుఁడు గండరగండఁ డెట్టి వానిన్
దేవమహీసురావళికి దేవతరుండఁడు పుట్టె సత్ప్రజా
ప్రాపుగఁ జేసె నత్యున్నతుఁడు విల్లమహీమహేంద్రధ
ర్మ్యమునేకు చేసెండగా చెల్వగువందిమహోగ్ర వృత్తిగాన్.

ఉ. అతనికి బుద్ధవిభుండు నధిపాగ్రణి పండఁడు వానికిం గుల
శ్రీతిలకంబు మేడమసుధీరుఁడు పండఁడు పుట్టె వానికిన్
శీతకరాన్వయాంబురమున సింధురవైరిబలుండు రాజమా
ర్తాండుఁడు పుట్టె భీముఁడు వదాన్యుఁడు ధన్యుఁడు పుణ్యమూర్తియై

చ. ..............................
..................ధిదితిరేఖవరేణ్య తుల్యుడో
పాలనమం దెంపుగన్న యొజియాంబకు నుద్భవమయ్యె భారతీ
నిలయుఁడనంగఁ బండ ధరణీపతి సర్వకళా ప్రవీణుఁడై.

చ. తలఁపు పదార్థభావమును తద్గతసూక్తులుఁ గూడ వర్ణనల్
గొలుసుగొనంగ ప్రాసములు గోరినభంగిన వచ్చిముట్ట గో
తులగతి కేసిమార్గముల మట్టుపడం గ్గటనంబు లొప్పనా
ద్యులక్రియఁ జెప్ప నేర్చె నృపధూర్జటి భీమయపండఁ డిమ్మహిన్.

మ. స్వరతర్కాంబర చంద్రసంఖ్యఁ జను శాకాబ్ద చైత్రాసితే
తరపంచాదశి సౌరివాసర సముద్యన్మేష సంక్రాంతి మ
స్థిరతం బొల్పు మయూరవాహనునకున్ శంక్రోలఁ బెట్టించె భా
స్వరదీపంబది భక్తిఁ బండనృపుఁడా చంద్రార్కతారంబుగన్.

స్వస్తి శకవర్షంబులు 1067 గు నేంటి చైత్రబహుళ పంచా
దశీ శనైశ్చర
వారమున శ్రీకుమారస్వామిదేవరకు మహామండలేశ్వరపండయ
సముత్పన్న భీమరాజనకు ధర్మార్థముగా నఖండదీపమున
కిచ్చిన యెడ్లు 55 ఏనిం కోని వల్లంగాటయ బోయనిగొడుకు

కొండ బోయుండు దనపుత్రపౌత్రిక మాచన్ద్రార్కము
మహాసేనమున
నిత్యమానెండు సేయ బోయంగ్గలవాణ్డా. శ్రీ శ్రీ శ్రీ.

S. I. I. Vol. vi. No. 103.
శా. వ. 19.

ఈ శాసనమునఁ జేర్కొనఁబడిన భీమయపండఁడు ప్రశస్తకవి. మార్గదేశి కవితా పద్ధతులను తెలుపుచు తెలుఁగు కవిత వెలయించిన భీమయ పండవి కృతులు మనకేవియు లభ్యముకాలేదు. పై శాసన మొకటియే యాతనిరచన కుదాహరణముగా నిలిచియున్నది.

## సోమన ప్రెగ్గడ క్రీ. శ. 1146

సీ. భీమాపురము దాకకేమి వాల్కాలను ద్రా
క్షారామపురి శ్రీమదమరడాలు
యనునంధ్ర ధరణి పంచారామముల మహా
దేవరలకు బుద్ధదేవరకును
జేంబ్రోల నమ్మహాసేనునకుమ బి[ష్ట]
పురము హుంకార శంకరికింగరము
రూడికెక్కిన బెజవాడ మల్లేశ్వర
దేవరకు నఖండదీపతతులు

గీ. పెట్టి గొంటూర(ర)ం కెయ్యలుం బెక్కుగుడ్లు
నిలిపి సత్రసంతతుల సంఖ్యలుగఁ జేసి
దత్తనామాత్య సోముండు ధర్మపరుఁడు
దారకానుజుఁడా చంద్రతారకముగఁ.

శా. భారద్వాజ పవిత్రగోత్రుఁడు జగత్ప్రఖ్యాతిఁగాఁ బెట్టె బు
ణ్యారంభుండారిగొండి వల్లభుఁడు దత్తామాత్య సోముండు దా
క్షారామ ప్రకటోల్లసత్ప్రకట పంచారామ తీర్థంబులన్.
సాఖండ దశాప్త దీపకములా చంద్రార్కతారంబుగన్.

S. I. I. Vol. iv. No. 749.
శా. వ. 20.

ఉ. దానదధీచిసోమఁ డవదాతయశః ప్రపరుండు పుత్రసం
తానసమృద్ధుఁడై చెఱువుధర్మ వివాహము దేవగేహము
ద్యానము సత్ప్రబంధము నిధానమనంజనుచున్న సప్తసం
తానములుం బ్రసిద్ధముగ ధారిణిపై నిలిపెం గ్రమంబునన్.

S. I. I. Vol. iv. No. 1180.
శా. శ. 21.

## కేతన ప్రెగ్గడ క్రీ. శ. 1147

తరుకోజ

కమల..................
......దివెలను త్తరాయనమునం గేతనామాత్య రత్న
మమరలక్ష్మీధరుండైన కేశవునకత్యంతభక్తితో నాచంద్రతార
కముగాఁగ నిలిపె నఖండదీపంబు కలియుగకాలంబు కల
యంతకెల్ల.

క. పతి.........
.............
.........వరుఁడు
కృతకృత్యుండీ యమాత్య కేతఁడు ధరణిన్

కం. వినయనిధి దేచనామా
త్యునకును నెఱమాంబికకు సుతుఁడు ధన్యుఁడు కే
తన ప్రెగ్గడ కేశవదే
వనికిం దీపంబునిలిపె వసుమతిలోనన్

S. I. 1. Vol. vi. 648.
శా. శ. 22.

## కామిదేవి క్రీ. శ. 1148.

మహాస్ర॥

ప్రభుకరశశి వృషాబ్ధంబులు గగనవర్ణాంబర క్షాత్రిపతి
సంఖ్యాదవరు
విభవాబ్దమునఁ జైత్రవిభవ తృతీయావిధుమత దినమున
విషువత్సంక్రాంతి
త్రిభువన మల్లధాత్రీనాథు కులసతీరత్నము కామిదేవి
సద్భక్తి
త్రిభువనాధిపునకర్తించె నఖండ దీపంబు కేశవదేవరకొప్పన్.

చ. ఇలనమరాద్రి నాథునకు నల్లమహీపతి సిద్ధకీర్తికిం
బొలుపుగ నిన్నమాంబికకుఁ బుట్టినలక్ష్మి కామిదేవి మి
క్కిలిసిరియంతతిం బడసి కేశవదేవరకు న్ముదంబుతో
నిలిపె నఖండ దీపము నింగి శశుల్ గల యంతకాలముల్.

S. I. I. Vol. VI 647.
శా. శ. 23

## పాదముభైరయ క్రీ. శ. 1148.

కం. భయునివిదియల్ శశియుతశ।
కమములఁ దనరంగ విషువసంక్రాంతి నిమి
త్తమున సిరకీర్తిభైరయ
కామరుగ శ్రీమేశ్వరునకు గుడిరొత్తించెఁ

శకవర్షములు ౧౦౭౦-గు నేటి చైత్ర బహుళ ౧౩-యు మంగళవారము సూర్యగ్రహ నిమిత్తము పాదముభైరయ కొట్యాదొన శ్రీసోమేశ్వర మహాదేవరకు అఖండదీపములు రెంటికి నిచ్చిన ఎడ్లు ౧౦౦ వీనం జేసిని శ్రీసోమేశ్వర మహాదేవర దివియగాండ్రైన కేరబోయుండును వల్లబోయుండును రెండఖండదీపములకు నిత్య అర్ధమానెయి ఆ చంద్రార్కము కొలుచుగలవారు.

## ప్రోలఁడు క్రీ. శ. 1149 ప్రాంతము.

ఉ. ......మారమాంబికకు మిక్కలి పుణ్యుఁ డుదారకీర్తిల
క్ష్మీలలనానికేతుఁడు సదాహితచిత్తుఁడు పుట్టెఁ గొంకభూ
పాలకు నిష్టభృత్యుఁడు సభామణి మందడి కోటఁడొప్పఁగాన్

ఆ. వె. వినుతకీర్తియుతుఁడు విద్ధనాయకునకు
ధరణి వెన్నమకు మనంబులోదఁ
బ్రోలఁ డుదయమయ్యె బుధవనిదానుండు
విభవపరుఁడు......ము వెలుఁగుచుండ.

(గుంటూరిజిల్లా మందడము గ్రామమున మల్లికార్జునస్వామివారి ఆలయమున శాసనము.)

ఇందు పేర్కొనిన మందడి కోటఁడు రెండవ గొంకరాజు కాలమున క్రీ. శ. 1130–1168 లో నున్నవాఁడు.

ఈ మందడి వంశీయులనుగూర్చి కమ్మవారి చరిత్ర రెండవభాగము 16 పుట చూడుఁడు.

A. R. 104 of 1917. శా. శ. 2.45

## దత్తైన సోమన క్రీ. శ. 1149

### రాజమహేశ్వర శాసనము

ఈ కాలమున సోమన ప్రెగ్గడ మహామండలిక బొద్దనవోడుకు నారాయణదేవని ప్రధానిగానుండెను. ఈ శాసనమున సోమన ప్రెగ్గడ యేయేస్థలములలో దానము లొసరించెనో తెలుపఁబడియున్నది.

సీ. భీమాపురము దాకరేమి యమురదాలు
గుడిపూడి యును కొలకొలన వీర
భద్రేశ్వరంబున భావపట్టున కామ
పురి విష్ణుపురమునను అరగదామం

ఘంటశాలాపురిం గొత్తరంబునను నే
లేశ్వరంబునను వేగేశ్వరమున
విజయవాటిక నుండవిల్లిని వేల్పూరం
గరమొప్ప గుంటూరి కడలువల్లి

గీ. కనకకలయములును ఘనలోహవరదండ
ములు నఖండదీపములును పెట్టి
మఱలఁ బెక్కు గుడులుం జెఱువులు గుంటూర
నిలిపె మంత్రిమంత్రి యలఘుభుజుఁడు.

శా. భారద్వాజపవిత్రగోత్రుఁడు జగత్ప్రఖ్యాతిగాం బెట్టెం బు
ణ్యారంభుఁ డొరిగాండి వల్లభుఁడు దత్తామాత్యసోముండు దా
క్షారామ ప్రముఖోల్లసత్ ప్రకట పంచారామతీర్థంబులన్
సారాఖండదశా ప్తదీపకము లాచంద్రార్కతారంబుగన్.

పై శాసనమునఁ బేర్కొనఁబడిన స్థలములు.

భీమాపురము-భీమారామము-చాళుక్యభీమవరము, దాక్షేమి - దాక్షారామము, అమరడాలు-అమరారామము, గుడిపూడి-సోమారామము, పాలుకొలను-క్షీరారామము, వీరభద్రేశ్వరము-పట్టిసము, భావపట్టు-బావట్ల, కామపురి-చేంద్రోలు, పిష్టపురము-పిఠాపురము, ఘంటశాలా-గంటసాల, కొత్తరము-కొత్తవరము, ఏలేశ్వరము-ప్రసిద్ధమైన ఏలేశ్వరోపాధ్యాయులస్థానము, వేఁగీశ్వరము-వేంగి, విజయవాటిక - బెజవాడ, ఉండపల్లి - ఉండవల్లి, వేల్పూరు - వేలుపూరు, గుంటూరు-గుంటూరు, కడలువల్లి-కళ్ళేపల్లి.

పై శాసనములం దన్నింటియందు 'భారద్వాజ పవిత్రగోత్రుఁ' డన్న పద్యముండుటచేత సోమనప్రెగ్గడయే కవియని యూహింపఁదగును.

A. R. 40 of 1912. శా. శ. 1140.

౧౦. నిరతము వేయునిడబ్బది
(వరు)వడి శకవేంఢుల మరభైరయ భీమే
శ్వరునకు నిలిపెను మహాను
స్థిరమైయుండఁగ నఖండదీపము లొప్పన్
G. P. 169 q 1899
శా. శ. 24.

## తమ్మప్రోలయ క్రీ. శ. 1149

శా. ... ... ... ...
... ... ... ...
భారద్వాజ పవిత్రగోత్రుఁడవ శుంభన్మూర్తి సద్వృత్తిపా
ల్పారంగానుదయించెఁ బ్రోలఁడు ది...స్ఫురత్కీర్తియై
ఉ. అర్జునకీర్తిలోలుఁడు సహస్రకరోపమ తేజుఁ డాసహ
స్రార్జున పౌరుషుండు సచివాగ్రణి సంతత పుణ్యసంచయో
పార్జితుఁడింద్రధేను దితిజాథవదాన్యుఁడు దండనాథనా
గార్జును తమ్మప్రోలఁను ధరామరవంశలలాముఁడుర్వరన్.
చ. అంబుజగర్భ వంశమణి యైదయుఁ బట్టవుకొట్ట యగ్రహా
రంబుగనిచ్చి యంద యుదురాతశిఖామణిని న్మరున్నివా
సంబెసఁగంగనిల్పి విలసన్మతి నొప్పివ దండనాథర
త్నంబగు నాగదేవ విబుధస్తుతు తమ్మఁడు ప్రోలఁడున్నతిన్.

శకవర్ష ౧౦౭౧ నెణ్ణవిష్ణువు సంక్రాంతి నిమిత్తమున శ్రీమన్మహా మండలీక బొద్దన భీమనమంత్రి గోరణ్ణప్రభువు ప్రమానయ కొడుకు దండ నాయక నాగదేవయ్య తమ్మప్రోలయ శ్రీ భీమేశ్వర మహాదేవరకుం బెట్టిన అఖండవత్తి లోహదండు దివియ ౧ ట్టకి.

క. శ్రీమహితంబగు దాక్షా
రామపురాధిపునకు సుర స్తవనునకున్
భీమేశ్వరునకు నతులను
ధీమాణిక్య.........
S. I. Vol IV, 1061
శా. శ. 25

## కామన క్రీ. శ. 1149

చ. అన (ఘు) —కువ శాతనికిం గులకాంతమైన యుం
గన రెంటి యాంబకున్న దన కల్పుడు పుట్టె చతుర్థ వంశవ
ర్ధను డవ వద్యుఁడు త్తమ వదాన్యుఁడుఁ మాన్యుఁడు వీరలక్ష్మి
గని యగు దండనాయక శిఖామణి గామన సుప్రసిద్ధుడై. ౧

శా. ధీరోదాత్తుఁడు గామినాయకుఁడు భక్తిం జేసి నిత్యస్థితిన్
భూరిఖ్యాతి శశాంకతారకముల్ భూశైల దిక్సంఖ్య యం
దారామమ్ముల కెల్ల నాయకమునా నత్యున్నతిం బొల్పుదా
తారామమ్మున నిల్పె దీపము సదా ఖండ ప్రభా భాసిగాన్

S. I. IV. 1073
శా. ౬. 20

## అమాత్య మల్లఁడు క్రీ. శ. 1149

క. ధరగిరి దిగ్మిత శకవ
త్సరములు
శ్వేరుపకు నఖండదీపము
నరుదధిపవిభుం డమాత్య మల్లఁడు నిలిపెన్.

S. I. I. VI 643
శా. ౬, 27

## వీరచోడుఁడు క్రీ. శ. 1150

తరువో॥

కలగిరి నిధివింధు గణనమై పొసఁగ గాశక నెంబు లక్ష్య
తీయము ను
హిరణ్యాక్షమున కొలెందు ధరుంజయున తెలువాడ మల్లిశ్వరగారి
నదుపకుఁ గాగఁసు వరవీర చోడ వల్లభుండు ఖండద్ర్తి దీపంబు
వల్లభునకు
సురుచిరంబుగ నాత్మమత మిందుకును—శుభముగా నిచ్చె

యుద్ధి వితరణం బెరయఁగాంచిన కొత్త్య గారవం బొంచిని
నిరుపమం బెట్టిన యుతుల బెల్లు గెగె బిరు తేగాని విశ్వవిఖ్యాతుండు
నెయ్య యశశ్చంద్రికాశ్చర్యము బోయుంగలవాండు.

S. I. IV. 731
తె. శ. 29

## బయ్యన శెట్టి శ్రీ. శ. 1160

సీ. దివాకరకులుఁ డైన త్రిభువన మల్లుండు
   కమ్మనాడును గుండి కణ్ణ బెట్టి
వాడియుఁ జేకొన రాడికా సేలంగ
   గొట్టియు దొన యెలను పట్టణమున
నఖిలవర్ణ వరశ్రాద్ధి నొప్పిన
   గిరివిర్గాది మహోగ్ర కేతనునకు
ధవళ వంశోద్భుండు పెనుగొండ కైరవ
   నాయకు శాంతయవంద నుండు

గీ. భానుడు బయ్యన సెట్టి సంక్రాంతి తిథిని
చిత్తమున నేర్త కైలిరి యుత్తరేందు
సంఖ్య శశధారుని పాలు నయనము లమర
బ్రబలుచుండ నఖండ దీపంబు నిలిపె.

S. I. I. VI 664
తె. శ. No. 30

## పెన్నమ శ్రీ. శ. 1160

స్వస్తి:

శా. శ్రీ మన్మూర్తి పదాలు గాటయుకు రాజరాజమూర్తాంబధూ
   భాషా సన్నిభ (నా) జయించె వినుత ప్రాభాత్య దశాంతర
   ద్వారు శ్రీ జయించె పెన్నమ మహా ధర్మిష్టి నాదించ్లనున్
   రామారత్నము నిల్పె దీపము జగత్ప్రమ్యంబుగా కోరికన్.

క. కరిగిరి దిగ్మిత శకవ
త్సరముల శుక్ల సిత పక్ష దశమయు విధువా
సరమున శ్రీ కేశవజే
పరకును దీపంబు నిలిపె వసుమతి వెలయన్.

S. I. I. IV
కా. శ. 301

## మల్లికార్జున పండితుఁడు క్రీ. శ. 1150

కం. శివకవి పండితుఁ డనఁ నీ
యవనిం బేరందు పండితారాధ్యుని, దు
ర్భవ కుధర విదారణ
పవినింభన దూరు నెంతు భక్తి మయిశివా!

మ. అవనిన్ శ్రీశివ తత్త్వ సారమును బ్రఖ్యాతంబు గావించి, సం
స్తవముల్ పెక్కులొనర్చి, యాంధ్రధరణిన్ సత్కీర్తిఁగన్నట్టి సత్కవినిన్ బండిత మల్లి కార్జునుని హృత్పద్మమ్ము నన్నిల్పి, పా
ర్థివలింగా కృతి కొవ్వు నిన్గొలిచెదన్ శ్రీ విశ్వనాథ ప్రభో!"

శ్రీ మల్లి కార్జున పండితారాధ్యుఁడు పండిత త్రయములోఁ దృతీయుఁడు. కర్ణాట దేశమునబసవన స్థాపించిన వీర శైవ మత మును సంస్కరించి తెలుఁగు దేశమును శైవ మతమును చిరస్థాయిగ నెలకొల్పిన, మత సంస్కర్త. ప్రస్తుత మాంధ్ర దేశమున నారాధ్యుల మని చెప్పకొను, లింగ ధారుల మత సంప్రదాయముల కతఁడే మూల పురుషుఁడు. ఈతని చరిత్రము నీతని వెనుక మరి నలుబదేండ్లకు శ్రీ పాల్కురికి సోమనాథుఁడు పండితా రాధ్య చరిత్రమను పేర నైదు ప్రకరణములు గల ద్విపద మహాకావ్యముగ రచించియున్నాఁడు. ఈతని చరిత్రమున కిదియే మూలము.

పాల్కురికి సోమన రచించిన తెలుఁగు కావ్యమునకు నాతని బసవ పురాణమునకు కొలని గురురాజను కవి సంస్కృత భాషాంతరీకరణమును, సింగిరాజను కవి, క్రీ. శ. 15-వ శతాబ్దమున కన్నడ [illegible] కన్నడ దేశమునఁ గావించిరి. మరియు 14-వ శతాబ్దమున శ్రీనాథుఁడీ ద్విపద యారాధ్య చరిత్రమునే పద్యకావ్యముగ రచించినట్లు తెలియుచున్నది. కాని యది యిప్పుడు గానరాదు. కావున కాలమందును, ప్రమాణమునందును సోమనాథుని గ్రంథమే గ్రాహ్యమనుట నిర్వివాదాంశము. [illegible] 1922-వ సంవత్సరమున నాంధ్ర సాహిత్య పరిషత్తువారు పండితారాధ్యుని శివతత్త్వ సారమును, శ్రీ లక్ష్మణరావుగారి పీఠికతోఁ బ్రకటించిరి. దానివలన గూడ పండితుని వృత్తాంత మెంతయో తెలియ నగును.

ఇతఁడు గోదావరీ మండలమున భీమేశ్వర లింగమునకుఁ బురోహితుఁడగు భీమన పండితునకును, గౌరాంబకును బుత్త్రుఁడు.

ఇతఁడు ఋగ్వేదియనియు, గౌతమ గోత్రజుఁడనియు, చతుర్మత నిర్ణయమను నొక సంస్కృత పుస్తకము నందు చెప్పబడియున్నది. పండితారాధ్య చరిత్రమున నీతఁడు వానస వంశీయుఁడని యున్నది. శ్రీ లక్ష్మణరావుగారు గోత్ర విషయమున పై పుస్తక మెంత వరకు ప్రమాణమో చింత్యమనిరి. కాని రమారమి నూట ఇరువది యేండ్ల క్రిందట నుండిన ములుగు పాపయారాధ్య కవితన గౌరీ పరిణయ కావ్యమునం దిట్లు చెప్పియున్నాఁడు.

శా. శ్రీమద్గౌతమ గోత్రజున్, గురువరున్, శిష్యప్రశిష్యాన్వితున్
కామారి...ఋగ్నిగము శాఖాధ్యక్షునిన్ బండిత
స్వామిన్ వంశ గురుండుగా బడసె, శైవజ్ఞాన సంసిద్ధిచే
భూమిం బావన సంప్రదాయ మగుచున్ బొల్పొందె విఖ్యాతి
తోన్ ప్ర.అ

కావున నిది వంశ పరంపరా యాతమైన వృత్తాంతముగాన ప్రమాణముగా గొనవచ్చును. భీమేశ్వరుని నొద్ద నున్న కోటిపల్లిని

తాముఁడైన ఆరాధ్య దేవర యాతని గురువు. ఆరాధ్య దేవర గురువు అవాంతరయ్య. పండితయ్య ఆరాధ్య దేవరయొద్ద శైవ దీక్షనొంది శైవ మత రహస్యముల చక్కఁగా దెలిసికొని, శైవాచారపరాయణుఁడై విలసిల్లు చుండ నచట బ్రాహ్మణులు వచ్చి యాతని శైవాచారములను నిందించిరి. అంత పండితుఁడు వారికి విభూతి మహిమ, రుద్రాక్ష మహిమ, గురు పాదోదక మహిమ, లింగార్చనమహిమ, ప్రసాద స్వీకారమహిమ, శ్రుతి పురాణోక్తి సహితముగ బోధించి, ఘంటా కర్ణాది పురాతన భక్త చరిత్రముల దెల్పి వారిని మెప్పించెను. అటు పైని శివతత్త్వ సారమను కృతిరచించి, దాని ననుసరించి నడచుచుండెను.

అంత పోరండ్ల సూరసానమ్మ యను భక్తురాలును, తెలిదేవి శేషనారాధ్యుఁడను మరికొందరు జంగములును, పండితుఁ జూడవచ్చిరి. అప్పుడు పండితుఁడు శివపూజా సమయమున నున్నను జంగములు లింగ రూపములుగాన వారినిఁ బూజించెను. వారు పండితునకు బస జేసి మహిమల దెలిపిరి.

అంత చనుకోలు (చంద్రవోలు) రాజగు వెలనాటి చోడుని యొద్ద వాదాచార్యుఁడగు బౌద్ధుడు, పండితుని శైవ మత బోధ సహింప జాలక రాజసభ చేయఁ బ్రోత్సహించి, పండితునటకు రప్పించెను. అంత పండితుఁ డక్కడకు వచ్చిన సర్వ మతములవారి మతములను ఖండించి శైవ మతము నెలకొల్పెను. పండితుఁడనేక ప్రతిజ్ఞలుగావించి, "రుద్ర మహిమ" యను కృతి నచట రచించెను. తరువాత బౌద్ధుడు పండితుని నిందించి నందులకై యాతని పండితుని శిష్యు లిరువురు జంపిరి. రాజది తెలుసుకొని పండితుని విచారింప నాతడు నేను చేసితిని నేరమంతయు దనమీఁద వేసుకొనెను. అంత రాజు పండితుని కనులు దీయించెను. పండితుఁడు రాజునకు శాపము పెట్టి శిష్య సహితముగ నమరావతికి బోయెను. చందవోలులోనున్నప్పుడు లింగోద్భవ దేవుపై "లింగోద్భవ దేవగద్య" మను కావ్యమును పండితయ్య రచించెను.

అమరావతిఁ జేరగనే పండితుఁడు శివ నిందవిన్న పాపమును, చోడునితో సంభాషించిన పాపమును పోవుటకు సహస్రగణనామముల బఠించెను. అంత పండితుని కన్నులు తిరిగివచ్చెను. అప్పుడనే "అమరేశ్వరాష్టకము" చెప్పెను.

పండితుఁడమరావతిలో నుండగా బసవేశ్వరుఁడతనికి భస్మము బంపెను. అప్పుడనే యాతఁడు కర్ణాటకవిత్వము చెప్ప మొదలిడెను. తరువాత పండితుఁడు బసవేశ్వరుని జూడవలయునని కళ్యాణ పురమునకు బయలుదేరెను. దారిలో "నిదుముగులను చోట దన శిష్యు" డైన దోనయ్యగారికి అన్నయైన వీరచారి రాజయ్యగారిచే గౌరవింపబడి పానుగంటికిఁ బోయెను. ఇచట యుదయనుఁడను రాజు పాలించు చుండెను. సింగరి గోవింద ప్రధాని యాతని మంత్రి. అతఁడు పండిత భక్తుఁడగుటచే పండితుని గౌరవించెను. ఇచ్చట ధవళేశు నామయ్య యను భక్తుఁడు పండిత సేవలో మై మఱచి రాజసేవ సేయకుండెను. రాజు కోపమున నాతని బిలిపించి యడుగ "దేహము మీది కాని యాత్మ మీదికా" దని చెప్పి, గుడి శిఖరము పై యురి పెట్టుకొనెను. పండితుఁడా రాజునకు శాపమిడి పయనము సాగించెను.

వని పురమున శంకరయ్య యను భక్తునిచే బూజలుగొని కల్యాణ కటకమునకు బయలుదేరఁగా నంతకు బూర్వ మెనిమిది దినముల క్రిందటనే బసవన లింగైక్యమును జెందినట్లు తెలియఁ బండితుఁ డమిత ఖేదము నంది మిక్కిలి ప్రలాపించెను. అంత పండితుఁడు శ్రీశైలమునకు బోవఁదలచి పెల్లటూరి కొద్దకు వచ్చి, తన ప్రియ శిష్యుఁడగు దోనయ్యను శ్రీగిరి ప్రదక్షిణము చేసి తన వ్రత సమాప్తి నొందింపుమని చెప్పి యతనికి "పర్వత వర్ణనము" నుడివెను. దోనయ్య గిరి ప్రదక్షిణము గావించి వచ్చిన తోడనే పండితయ్య భార్యా పుత్రాదులతో పెల్లటూరిలో లింగైక్యమును జెందెను. పండితుని కాలము శ్రీ లక్ష్మణరావుగారే నిర్ణయించిరి. ఆరాధ్యునితో సమకాలికులందు

వెలనాటి చోడుఁడు—(1163-1180), 2. ఉదయావనీశుఁడు. (1162),

కే. బుద్ధరాజు (1171), మొదలగు వారి కాలముల బట్టి ఆరాధ్యుఁడు (1120-1190) ప్రాంతముల నుండవలయునని తేట పడుచున్నది.

ఆరాధ్యులు వ్రాసిన పై గ్రంథములలో శివతత్త్వ సార మొక్కటియే చిక్కుచున్నది. కన్నడ భాషలో నితని "గణ సహస్రనామ" మను కావ్యము గలదని కన్నడకవి చరిత్రమందున్నది. శివతత్త్వ సారములో నేను ప్రకటింపఁ బడిన దానిలో 489 కంద పద్యములున్నయవి. ఇవియొక సహస్రముగా నుండి యుండవలయు నని కొందఱి పండితుల యభిప్రాయము, ఇదియే పండితారాధ్య చరిత్రమునకు మూలప్రాయము. ఇందులోని విషయములును, సంక్షేపముగా జెప్పఁబడినభక్తుల చరిత్రలు బండితారాధ్య చరిత్రములో విపులముగా వర్ణింపఁబడినవి. ఇందలి కంద పద్యములనే సోమనాథుఁడు ద్విపదలలో మార్పుచేయక వాడి యున్నాఁడు. మఱియు నన్నయ తిక్కనల నడిమి కాలమునఁ బుట్టిన గ్రంథములలో నొకటియని స్పష్టముగ జెప్పఁదగినదియై సలక్షణ శైలిని వ్రాయబడిన కావ్యముల లో నద్వితీయమై యలరారుచున్నది. ఇయ్యది బసవనిలింగైక్యమునకు ననగా క్రీ. శ. 1167 తరువాత రచింపఁబడినది.

పండితుఁడు భగవదంశ సంభూతుఁడు. "శివభక్తి, నందిసర్వజ్ఞత, భృంగినిష్ఠ, దూర్వాసాదుల శాపశక్తి, అష్టపాదాదుల యతులిత వాగ్విచక్షత, ఉపమన్యు సద్గురుత్వంబు రుద్ర ప్రమథగణాధిపుల సహజ స్వకీయప్రసాదైకనిరతి, ప్రాక్తనమూతన భక్తగణముల వ్యక్తదృష్ట ప్రత్యయారాధమహిమ, వీరభద్రుని శౌర్యము" అనీ గుణములొక మూర్తిగానీశ్వరాజ్ఞ వలన జన్మించినాఁడు. బసవన జందెము తీసి తన మతములలో గలియు మనగా, "భక్తి మీఁది వలపు బ్రాహ్మ్యంబుతో బొత్తు పాయలేను నేను బసవలింగ" అని ప్రత్యుత్తరమిచ్చెనట. దీని వలన నీతని స్వమతాభిమానము, బ్రాహ్మణ్యాభిమానము కూడ స్పష్టపడుచున్నవి.

ఇతడు పావనవంశ ప్రాశస్త్యముకైనట్లు చందవోలు శైలమ్ము దలన తెలియుచున్నది.

కవులలో గవియై, పండితులలో పండితుడై అపార మహిమాన్వితుడై, యత్యద్భుతశక్తులు గాంచి, యాంధ్ర దేశమున శైవమతమును చిరస్థాయిగ నుండునట్లు చేసిన శ్రీ మల్లికార్జున పండితారాధ్యుడు సర్వాంధ్ర దేశీయులకు పరమ పూజ్యుడు. ప్రాతస్స్మరణీయుడు. ఆంధ్ర దేశీయులితని చరిత్రమును శ్రద్ధతో పఠింతురు గాక! సోమనాథుడు వ్రాసిన యాతని వర్ణనతో నీతని చరిత్ర ముగించెదను.

ద్వి. శ్రీ శైవ సమయ దేశిక చక్రవర్తి
పాశవిమోచన పటు శక్తిమూర్తి
సంతత దిగంత విశ్రుత కీర్తి
శాంభవ శిక్షాధికారానువర్తి
భక్తోత్తముండు, సంయమి చక్రవర్తి
మూర్త చిత్తుండు చతుర్వేదార్థవేత్త
గహన సంస్మృతి శరణ్యంబైన హేతు
మహిత పంచాక్షరి మంత్ర సిద్ధుండు
వేదాగమ పురాణ వివిధ శాస్త్రార్థ
సాధిత దుర్వాద భసిత భూషణుండు
గమనీయ మౌని ప్రచార పాత
శమదమా తత్త్వజ్ఞ విస్తారకీర్తుండు
అంతర్బహిర్వ్యాప్త యతిజన సంతత
సాంతరయ్య యసంగహరగణాధ్యుండు
వారి శిష్యుండు దుర్వార సంసార
దూర శివ వ్రతోద్ధార వర్తనుండు,
శైవ ధర్మోక్త మహాచార్యుండు నతత
దైవంబు నద్వైత తత్త్వ తత్పరుడు
సాధ్యయు శైవికోద్యుక్తి శాస్త్రార్థ
పాయు దర్పన పరిహార వహుమతుడు,
స్వసమాన లోక సంస్తారిత శివ్య
సాంరాజ్య చంద్రధరుడు
తంత్రాది గతపర తంత్ర మంత్ర
యంత్రాది గత రాజమంత్ర సిద్ధుండు

ద్వి. వేద వేదాంత వివిధ పురాణోప
పాదిత శివ భక్తి వర్ధనుండు
పండిత వర పాద పద్మంబు, సురవి
సుందరి వియుడ సమాజ పూజితుండు
అరూప శ్రీగిరీశ కోటిపల్లి
ఆరాధ్యులనగ లోకారాధ్య మూర్తి
అనుపమ శివలోకారాధ్య శివ్య
మై పరాగ్ర గణ్యుండు శివ ప్రకటితు
చను, "సమూద్రో శాస్త్ర సంశయోదయము"
జనియించి వట్టి పాషాణమదు మూర్తి
దనుజాగ వాదాది దురవాది వినుర
విశసన ప్రత్యక్ష శివభద్రుండు
దండి శాపుడు, జగద్వ్యాప్త గౌర
వుండు విచిత్ర జగన్నుత కీర్తి
అధికారా పాత్ర గణ సమగ్ర జంగ
మధి గత దివ్య పంచాక్షరీ వేత్త
వాని దూరాపీక వాక్సంధ వృత్తి
యా విశారదుండు, లోకారాధ్య మూర్తి
వరశి "శైవ వేద ప్రత్యయా" యనగ
సరసతి జనుద ప్రత్యయాన్వితుండు
ధన్యుండు, దేశికోత్తముండు లోకైక
మాన్యుండు పండిత మల్లికార్జునుడు
(పండితారాధ్య చరిత్రావతారిక)

# శివకవి యుగము - ద్వితీయ భాగము.

## గుండియ బోయని కొడుకు

## ఎఱియఁడు క్రీ. శ. 1861

ఉ. శ్రీరమణీమణి ముగ్ధాలిక శేఖరుండ ......

...............

పారగుం డాహవార్జనుండు భర్గానభీమ

............ ౧

చ. .. .........

......నాంబరగు గుండియబోయుని కంబుజాక్ష్య గో

మలి కులదీపకంబు గుణమండ......

.........అక్క_త్ర రాశుల

గ్గలముగ నిచ్చి ప్రోచె నురుఖండితవిద్వేషుం డెఱియుం డిద్ధరను.[1]

చ. శకవర్ష...ల[2] సంఖ్యగుణ శైలవియత్సిత[3] రశ్మింబవ్యాశంగాం

బతి[4]......మం బయిన వంచమితో విషుసంక్ర వేల స

ద్ధరివుండైన ఈశ్వకుర దత్తువిరో (ధి)[5] దాక రేమి ది

వశ (యు)నరించ్చె శౌయ్యార[6](వ)రభాగవు ద్దిద్దవిలానుండై[7]

---

1. డెఱ్ఱుం డిద్ధరను - అని చదువవలయును.
2. శకవరుషాల - అని కవి ప్రయోగించెనో ?
3. వియత్సిత - అని చదువవలయును.
4. "ప్రతి" అనిచో వ్రాసెనేమో. 'ప్రకట' అని యుండెనో ?
5. యాశుపతి - అని చదువవలయును.
6. శౌర్యాక ,,
7. విలాసుండై భరను - అని యుండెనో ?

# కౌనసయశెట్టి క్రీ. శ. 1151

స్వస్తిశ్రీ.

సీ. శ్రీకుబేరాన్వయశేఖరుం[1] డనఘుండు
వానయసెట్టికి వనజపత్ర
నేత్రి దండ్యమకు సుపుత్రుండు గొనసయ
సెట్టి గొట్టియదోనం జెఱువు గుడియుం
గట్టించి పరివారగణసహితముగ సో
మేశ్వరదేవర శాశ్వతముగ[2]
నిలిపి తటాకంబు మలపించి వ్రిత్తులు
మాన్యులకును గుడిసానులకును

వట్టవోజులకునుం బెట్టుచ వావిబలి[3]
యచ్చానలకు మేలియమదునకును
దేవభోగముగను దేవర తాచంద్ర
తారకముగం జెఱువు నూరు నిచ్చె.

క. శ్రీ వైశ్యవంశవర్ధనుం
డీవసుమతిం గొనసెట్టి యమాశ్వరునకు గౌ
రీవరునకు సోమేశ్వర
దేవర కొప్పంగ నఖండదీపము నిలిపెను.

క. పురగిరిదిక్షితిశకవ
త్సరములం బుణ్యతిథి విషువుసంక్రమమున వి
ద్ధర గొనసయసెట్టి మధా
శరమాళికి నిలిపె[4] నాపగంబము ప్రీతిని. 3

(ఈ పద్యము పిదప పై యర్థమే విపులముగా గద్యరూపమున వ్రాయఁబడియున్నది.)

శా. ప. 33

---

1. శేఖరుం - అని చదువవలయును.
2. శాశ్వతముగ - ,,
3. వెట్టికావిబలి. అని యుండునో.
4. నాపగంబము- నావు స్తంభము. శిలచెక్కిన శాసనస్తంభము.

# విద్దన మల్లఁడు క్రీ. శ. 1161

క. శ్రీ రమణు (ం)డ త్తిరి[1] త్రిభువన
ధారు)ండు పాలంచూరివిభుండు గర్వవగోత్రా
ద్ధారు(ం)డవం బరగ నిల వర
నీరుహాసంభవకులుం(డు) శివదేవు(ం)డవను. ౧

క. (అ)తనికిం బుణ్యామూర్తికి
నాతతగుణనిధికి గుండమాంబకు ధర్మా
పేతుండు సత్యనిత్యని
కేతనుం(డై) పుట్టె మంత్రి కేత(ం)డు పేర్మిగని. ౨

చ. అతనికి(ం) బ్రీతు(ం)డై ముద్దమాంబకు[2](ం)బుట్టినమాత్యవిద్ద(ం)డా
త్మతనయశాలి యాతనికి సింధురగామిని దోనమాంబకును
హితమతికాపి గేర(ం) దుదియించ్చాకినము త్రిజనారాసుగు(ం)డై
శతమఖభోగి వాని అనుజన్ముండు[4] విద్దమల్ల(ం) డున్నతిని. 3

స్వస్తి శ్రీ శకవర్షములు ౧౦౮3 గు నేంటి ఉత్తరాయణ సంక్రాంతినిమిత్తమున శ్రీ మన్మహామండలేశ్వర త్రిభువనమల్లదేవ పొత్తపి(చోడ)మహారాజుల (రాజ్య) ధ్యక్షు విద్దనపెగ్గడకొడుకు మల్లయపెగ్గడ తమ్మునాంటిలోని ప్రేంపల్లి గోపీనారాయణదేవర కాచంద్రార్కముగా మఖండవర్తి దీపమునకుం బెట్టిన బిరుదుమాడలు (౧౨)-ఇత్యాది.

శా. వ. 84

---

1. దత్తిరి - అని యుండవలయును.
2. ముద్దమాంబకు - అని యుండవలయును. చూ. శా. 27
3. దుదయించె - అని చదువలయును.
4. వానికనుజన్ముండు- ,,

## నూకమ క్రీ. శ. 1152

క. శ్రీ రమణీయు రణవిజయు
శ్రీ రమణీయు నింపుకుంద సితవిపులయశు(ః)
శ్రీ రమణీయు నరియంత్రు
(గో)రి కులోత్తుంగ చోడగాంగ్య నరేంద్రుః. ౧

ఉ. అరయ నట్టిగాంగ్య నృపువన్వయ భృత్యుండు వి(శ్వ(ా)సన
శ్రీ రమణీయుమైం తవరం జింతమునాయకు దుద్ధరించెం గొ
ల్లూరివిభుండు వంశమహిమోన్నతు లన్నియు నేర్పడం బ్రతీ
హారిపదార్థ పూర్వముగ నారపితారక శాసనంబుగా. ౨

క. అతనికి సగణ్యపుణ్య
వ్రతయగుగుండమకుం బుట్టె వసుమతి వీర
వ్రతుండు వదిహరిముత్తన
హితశత్రుచయుండు నాయకాభరణుండై. ౩

చ మురహరిభక్తికముం డైవ[1]ముత్తనకు స్సురలోకరంభ నాం
బరగినమేడమాంబకు శుభస్థితిం బుట్టె మనుష్యలోకసుం
దరి యన నొప్ప నూకమం లతాలలితాంగి సుమధ్య మల్లికా
(వరిమ)లగంధి మత్తశిఖిభాషిణి గోత్రపవి(త్ర)మై[2] మహిని. ౪

ఉ. శ్రీయుతపుణ్యకీర్తనలు సేకొని నూంకమ భక్తిం జోడనా
రాయణ దివ్యసన్నిధిం బరస్థిరదీపము నిల్పె నాకకా
ర్యాయతి వేదశైలగగనాబ్జమితంబుగ ఫాల్గునామల
శ్రీయుపతీశ తిథిని శెల్యుగ నారవితారకంబుగానూ.[3] ౫

S. I. IV. 945 శా. శ. 35.

---

1. కేయుని. అని చదువవలయును.
2. మై- „
3. గాక- „

## కంటమ క్రీ. శ. 1162

సీ. శరగిరి గగనేందు సమ్మిత శకరాజ
వత్సరంబులు బెజవాడ (ప)లు
నయనిధి బొద్దన నారాయణుని ధనా
ధ్యక్షు నాగార్జు నుండరని యత్త
గంటమ నిజకులకమలినీ కలహంస
గుణ గణాలంకృత గౌరి నిల్చె
మల్లీశ్వరునకు సామజ దైత్య చర్మాంబ
రున కద్రి కన్యావరునకు లలిత

గీ. ఖండ శశిధరున కఖండ దీపజ్వాల
నవరి రొప్పి వీలఁ దనరి వెలుఁగ
నర్పలిచ్చి కొల్వ నవిరత భక్తినా
చంద్ర తారముగఁ బ్రశస్తముగను.

A. R. 323 of 1919
శా. శ. 2-11

## శ్రీదేవి క్రీ. శ. 1158

సీ ............... ......
మతి తల్లి జడచోడమన్మ తాలారవి
కులతిలకాంకయగు[1] తొండిశవియట్ట
యంధ్రాధిపతి విజయాదిత్య దేవంను
మహిమ మెయిం[2]దన మేనమామ యట్ట
శరితాలకులరవి వరకామచోడధా
శ్రీవిభు ... ... ...

1. యగు అను వత్సరములు తీసివైచిన గణములు సరిపోవును.
2. మహిమమై- అని చదువవలయును.

...   ...   ...   ...

...... ప్రసిద్ధినొసగినదియు
లలితలక్షణోపలక్షిత శ్రీదేవి
కీర్తిమహిమ వాగడం గేవలంబె. ౧

క. చోడనిమఖంపలు విజయుతుకి
కోడలు కామక్షితికులపతి నిఖిలా
ప్రముదితచరిత్రం బ్రదపకు
లీడ శ్రీధదికిని మహీదేవి కిలను. ౨

...... వత్సరములు ౮ గు శ్రాహిని శకవర్షములుగా ౧౧౮౧ గు నేంటి విషువు సంక్రాంతినిమిత్తమున- ఇత్యాది.

S. E. VOL. vi. 634
శా. ప. 36

## సూరమ శ్రీ. శ. 1158

క. శ్రీరమణీరమణీయా
కారమహో దార ధర్మగారవ కలని
స్ఫారయశః బరగు బుద్ధన
సూర బుధాధార ప్రియుప చోరమ్య మహిన్ ౧

క. బాలేందు శేఖరునకుఁ గ
పాలికి శూలికిల నత్కవర్తికి ప్రీతిగ
త్పాలితుఁడగు నాదిండల
మూలస్థానుఁడగు శంభు మూర్తి—— ౨

చ. అమిత గుణాభిరాము సుగుణాభరణా భరణాభిరాముఁడా
మమవరపుత్రి సూరమ రమారమ—యశ్రీ—దా
నమహో———మై—నెగడి—నాదిండ్ల—శ శివాలికి
———ముదమొవ్వ—నిష్ట—బొల్లుగాన్. ౩

౧. విజయుని- అని యుండనోపు.

స్వస్తి శక వర్షంబులు ౧౦౭౫ అగునేంటి—సంక్రాన్తినిమిత్త
మున—నాదిండ్ల మూలస్థాన మహాదేవరకు అఖండవర్తి దీపమున(కుం)
బెట్టిన బిరుదు గద్యలు వం(డెంను.

A. R. 330 of 1919
శా. ప. 2-12

## కొమ్మమ క్రీ. శ. 1154.

క. శ్రీకమనీయుండు పుణ్య
శ్లోకుం (డ)ధ్వకీర్తివిలాససురవిభుండు జితా
మిత్రానీకుండు[1] యశ
శ్శ్రీకరుణ్డు[2] వెలనాంటి గొంకనృపసింహుం డిలను. ౧

ఉ. ధారుణి నట్టి గొంకవసుధావిభు నన్వయభృత్యుం డై వనో
ల్లూరివిభుండు శౌర్యగుణ మొప్పంగం జింతమనాయకుండు దే
జోర(ను)ణియ్యుం డై పడసె సుస్థిరలీల వెలుంగంగాం బ్రతీ
హారిపదా(ర్థ)మాద్యమున నారవితారకశాసనంబుగాం. ౨

క. అతనికి వికసితాంభో
జాతానన గుండమకును జన్మించె జగ
త్ఖ్యాతుండు ముత్తమనాయకుం
డాతత తేజుండు నాయకాభరణుం డై. 3

చ. క(లి)యి(గ)శూద్రకుం డన జగంబున విరగుణప్రసి(ద్ధు)డై
వెలసినయట్టి ముత్తనకు—మద(నా)ంగి సుమధ్య పుణ్యదో
హాలి యవనొవ్వ(మే)దమకు నభ్యుదయంబుగం బుట్టె నంబుజో
(జ్వ)లదళలోలనేత్రి మదసామజయాన లతా(సుమ)ల్లికా
మిలితసుగన్ధి గొమ్మన మేరు(వదాన్య) మహీతలంబునన్. ౪

1. జితా[illegible]కుండు అని చదువవలయును.
2. శ్రీకరుణ్డు ,,

శకవర్షములు ౧౦౭౬ అగు నేంటి శ్రావణశుద్ధైకాదశియు గురువారమున్న శ్రీధనదప్రోలి చోడనారాయణ దేవరకుం బడిహారి ముత్తియనాయకుని కూం(ం)తురు కొమ్మమ దనకు ధర్మ్మార్థముగా(న)ఖండ దీపమునకుం బెట్టిన బిరుదుగద్యలు ౧(౬) వీనిం గొని కండ్ల బ్రహ్మాన గొడ్డు (ముత్తయ) దనపుత్రాను పౌత్రికము నిత్యమానెండు నెయి ఆచంద్రార్కము నడవంగలవాండు।

S. E, VOL vi. 943.

శా. శ. (See 945)

## సోమలదేవి క్రీ. శ. 1154

స్వస్తి.

సీ. శ్రీసోమవంశ విశేషకుండగు బల్ల
భూపాత్మజుండు దిలీపనిభుండు
చాలుక్యభీమభూపాలు ండన్నరపతి
కబ్బలదేవికి నగ్రసుతుండు
బల్లాధినాథుండు భరత[1]భగీరథ
ప్రస్తుతచారిత్రం బరగుచున్న
యాతనివల్లభి సీతాసమాన సో
మలదేవి మఘ[2](గు)ణలతిక కదలు

పల్లి నాగేశ్వరునకు[3]దీపం బఖండ
వర్తి యాచంద్రతారకవర్తిగాంగ
నిల్పె రసగిరివ్యో మేందుమిలసితంబు
లై శకాబ్దంబు లువ్వారి నభిమతముగ.

S. E. E. vi. NO. 88

శా. ప. 88

1. భరత- అని చదువవలయును.
2. మఘ- "

## కామవరాణి క్రీ. శ. 1154

స్వస్తిశ్రీ।

ఉ. బల్లవరేంద్రువల్లభి (శు)భస్థితిం గామవరాణి శ్రీకడ
(ల్పల్లి భు)జంగమేశునకు భక్తిన(ఖం)డితదీప మాశశాం
కోల్లసితా(భ) మై వెలుంగుచుండంగ నిలిపె[1]రసాంద్రదీఖేందులను
కల్లలితంబుగాంగ——శారదములు ధరణీత(ంబు)నను. ౧

S. E, E. vi. 87

శా. ప. 39

## కొమ్మమ - పెరవలి శాసనము క్రీ. శ. 1156.

కం. శ్రీరమణుఁడు శౌర్యగుణో
దారుఁడు గొంకవిభుమామ దర్పితరిపు సం
హారుఁడు ధీరుండనఁ దగు
మారయపండందు గీర్తిమండనుఁడు మహిన్.

కం. అనఁదగు దండేశుప్రియాం
గనగొమ్మమ విబుధమిత్రగణ పరివారం
బునకెల్లను హృదయానం
దనకారిణి యనఁగనెగడె ధారుణిమీఁదన్.

కం. ఘనుఁడు నిడుమానికొమ్మయ
కును వీలావతియు ధైర్యగుణవతియుని పెం
పునవెగడిన మల్లాంబిక
కునుసుతయనఁ బరగిధైర్యగుణ సంస్తుతితోన్.

1. నిల్పె - అని చదువవలయును.

సీ. ఘననిధి శేష్ఠి తావనిలోన గలయగ్ర
హారంబులకు మణిహారలీల
మానైన పెరువలిమాధవ దేవర
కర్తించు గుడి భక్తియునగ గొమ్మ
మాంచిక తన్మూనుఁడగు చోడదండేశు
డద్దేవునకు నివేద్యమున కర్థి
తోరాజితంబగు నేరడ్ల చెఱ్వునా
గ్నేయదిక్కున కడునాయతముగ

గీ. బరగ బాదసంఖ్య నిర్ణ్వెంద భూమిర
వీండుతారకముగ నిచ్చె దేవ
తాగ్రజన్మసమితి యనుమతంబున శశా
బ్దములి భాద్రిదిగ్మితమున వెలయ

గద్యమద్ది ప్రేంపావ దక్షిణంబునం బుట్టెడు భూమిదానిం బూజారిమాధవ భట్లుదేవరకు గొనవినివేద్యంబున కిచ్చిరి.

ఉ. మానవతీలలామగుణ మండన మండిత కొమ్మమాంబ యం
భోనిధికిన్ సమానమన బొల్చుతటాకము నిల్పెధర్మ సం
తానముగాగ దానికిని దక్షిణదిక్కున సత్ఫలావలిన్
మానగుచున్న తోంటయును మాధవదేవరకిచ్చె భక్తితోన్

ఉ. పూనినివేద్యముల్ నడుపభూమియు నయ్యలకాధినాథును
ద్యానముపట్టితోంటయు ముదంబున నిచ్చిన కొమ్మమాంబికా
సూనుఁడుదండనాథనిధి చోడనకుంగరుణించి యిచ్చె సం
తానము శ్రీయునాయువు ప్రతాపమునుం గమలాక్షుండర్థితోన్,

గ్రంథసూచి

1. A. R. 664 of 1920.
2. శాసన పద్యమంజరి - ద్వి. భా. 13.
3. S. I. I. Vol 10 No. 138.

పై శాసనము దన్నింటను 6-వ వచనముతో సరిగా తక్కిన రెండు పద్యములును - ఇలియటు శాసనములు ప్రథమ సంపుటము 179-181 పుటలనుండి గ్రహింపఁబడినవి.

# మూలఘటిక నారాయణుండు

క్రీ. శ. 1156 (25-12-1156 ఆదివారము)

నాదిండ్ల మూలస్థానేశ్వరుని దేవాలయపు టుత్తర
ద్వారమున నున్న శాసనము

శ్రీరమణీయ భక్తి[ర]వరక్రతు[ప్రా]నంభిరు[దిగంత]దంతి కం
ఠీరవు[చా][ళి] కాధిపతిదండిం బన్న కోదరుచేత
చలికా[డు]దమణీకుచేత
.........వే[మం]డు మంత్రిలలామ ముదున్నతిన్

చ. అనుపమకీర్తి మూలఘటికాంబరుహాంబుజ మిత్రుండంబుజా
సనకులుండన్వయార్ణవ విశాలసుధామణి యట్టివానికిన్
మనుమడ మాత్యవేమన కుమార వాణినిభనూర మాంబకున్
తెనుపెనుగంబ నించెరివు భేకఫణీంద్రుండు హారిధీరుండు[డై]

చ. వితరణ భానుపుత్రుండగు వేమనప్రెగ్గడ...నాటి గొంక భూ
పతివర శౌర్యఖడ్గ తుండగణ్యాపుణ్యాండ[భి]
తుండతులప్రతాపుండ...మి...తికాంతి భానునందనుండనుపమ
కీర్తి ఘటికాచారణ
ధర్మశా[లి]యుత్తరాయణ సంక్రాంతి యందఖండంబు నిత్యులమణి
ప్రధర్మ్మపునిలిపె నాదిండ్ల శ్రీమ......రుపకు.

స్వస్తి శకవర్షంబు 1078 అగునేంటి యుత్తరాయన సంక్రాంతి నిమిత్తమున మూల ఘటికాన్వయద్విజకుల తిలకుండై భారద్వాజ గోత్రుండైన తెలంటూరి దండనాయక వేమనాయక కొడుకు [బ]తియ నాగరాజు మఱింది నారాయణుండు నాదిండ్ల శ్రీమూలస్థాన మహా దేవరకు నఖండ వర్తిదీపంబున కిచ్చిన గొఱియలు ౫౫ వీనిం కొని ఇందుల గొల్ల[ఎ]ఱియ బోయండు నిత్యమానెండునేయి తన పుత్రాను పౌత్రిక మాచంద్రార్కము నీదీపంబునకు బోయంగలవాండు.

A. R. 339 of 1919,

S. I. I. x, 139 Page 65, 66,

# బ్రహ్మదేవుఁడు క్రీ. శ. 1158.

క. శ్రీరమణుండశిఖి సూరచ
కోరసుధాకరుండు హారితగోత్రుండు గులవి
స్తారుండు వాముదిండి[1]విభుండు
సారగుణుండు పుట్టె నయితశౌరి ధరిత్రిని. ౧

క. ఆతనికిం బుణ్యధన్యున
కాతతగుణమణికి మేడమాంబకు ధర్మ్మా
పేతుండు వారిజభవసం
జాతకులోత్తముండు పుట్టెం జాటెన యువంగాను. ౨

క. సితకీర్తి సామిరాజన
కతులితచారిత్ర గుండమాంబకు లక్ష్మీ
పతిసముండు పుణ్యచరితుండు
ధృతిసురగిరివిభుండు బ్రహ్మదేవుండు పుట్టెను. 3

క. మతిగురుం డా బ్రహ్మన శ్రీ
యుతుం డనఘుండు భూసురాన్వయోత్తముండు దయా
న్వితుండై ధర్మ్మవు......
బతివట్టియు వేదవిహితమార్గ్గండు భక్తిని. ౪

సీ. అంబరవసువియచ్చంద్రమితాంశుమితశక
ధాత్రిపాబ్దములు[2]బహుధాన్యవర్ష
వైశాఖసితపక్షవారిజోదరతిథి
గురువాసరమున నగుపూర్వగాంగం
గడుభక్తి విషువుసంక్రాంతిం గొట్టియదాన
శంకరునకు భక్తశంకరునకుం
బరమధర్మ్మాత్ముండు బ్రహ్మదేవుండు తన
తల్లిదండ్రులకును దాతలకును

---

1. ఇచ్చట శ్లోకమాత్ర యధికమైనది-వామిండి-అని చదువదగును.
2. ఇచ్చట శ్లోకమాత్ర యధికమైనది-లువర్ణము వదలి పలుకవలయును.

చేమ్మిర్జాతోదం గరము ధమ్మూర్ఛుగ ం౦గ వ
ఖండదీప మఖలమండనముగ
నిలిపె వంశ మెల్ల వెలుగంగ నాచంద్ర
తారకంబుగాంగ ధ్యాత్రిమింద.* ౫

S. I. I. VI. 645. శా. శ. 40.

## ఎల్లండు క్రీ. శ. 1158.

శా. శ్రీకాంతానిలయంబు శిష్టజనతా సేవ్యంబు శాలీవనా
నీకప్రాంతజలాశయోద్గతలసన్నీ రేజశోభాన్వితం
బాకీర్ణద్విజనందనంబు రమణీయ[1] స్థానమై కమ్మలో
నాశాధీశపురంబుకంటె నిది మేల్ నా నొప్పు రాయూరిలను. 1

ఉ. రాజితకీర్తు లట్టి యశరంబునం[2] గమ్మకులోద్భవులు భర
ద్వాజమునీంద్ర గోత్రజాలు వలువురు[3] వారలలోన సద్గుణ
భ్రాజితకీర్తి గంట్టివ ప్రభావసమన్వితుం డుద్భవించె దే
జోజయశాలి సూంద్రితవచోనిధి బంధుజనాశ్రయుం డవను. ౨

క. కందం॥ సాధులకంద్దవ్వాండనను
సాధుజనానంద్దకరుండు సనవతనికి నం
భోధిగభీరుం డన నా
రాధితశంకరుండు దేవరా జుదియించ్చెను.[4] 3

ఉ. వృత్తం॥ వానికి జన్నమాంబకును వంశకరుం డుదియించె[5] బ్రహ్మతే
జోనిధి బాంధవాబ్జవనసూర్యుండు[6] గొమ్మయపూర్ణ చంద్రబిం
బానన సర్వలక్షణగుణాన్విత సూరమ(ం బె)ండ్లి యయ్యో నం
తానవృద్ధిపొంచె సుచితస్థితిం జారుచరిత్ర నిల్వంగాను ౪

---

* మింద=మీఁద.

1. రమణీయా-అని చదువవలయును.

2. ఆశరము-శరరహితమైన యగ్రహారము?

3. వల్వురు-అని చదువవలయును.

4. రాజాదయించెను చదువవలయును.

5. కరుం డుదయించె.అని ,,

6. సూర్యుండు- ,,

చ. జనసుతకీర్తి గొమ్మయకు సామజగామిని నారమాంబకును
దనుచరితుండు సత్ప్రియసమాన్యుండు భూమరవంశశేఖరుం
డన నుదయించె7 పెన్నయ గుణాగ్రణి వారిజపత్రలోలలో
చన యగు ప్రోలమాంబ విలసన్మతిం బెండ్లి8 యయ్యెం బ్రీతితోను

ఉ. లాలితసర్వలక్షణవిలాసప్రసిద్ధికి నాస్పదంబు నాం
జాలి పతివ్రతావిమలచారుచరిత్రకు నాలవాలమై
శీలమునను సమానముగు శీతకు9 ధాత్రికి నద్రి జాతకుం
బ్రోలమ నన్యకామినులు పోలుదురే గుణగౌరవంబునను. ౭

ఉ. ప్రీతివిశుద్ధసత్యుం డగుపెన్నయకును దలితాంబుజాస్య భూ
జాతసమాన ప్రోలమకు సత్కవిసజ్జనబన్ధుమిత్రసం
ఘాత(ను)పోషకల్పతరుకల్పుం డనం బ్రభవించె నెల్లడు
ద్యోతసరత్స10మార్గమవిధుద్యుతి సర్వజనానురాగుండై. ౮

మ. సదుమూర్జ్జ11నా ద్దమాత్యపదవిం బ్రాపించ్చి తత్సంప్రదా
స్పదుడై సత్కవిబంధుమిత్రజనసంపత్కారియై సాధుస
మ్మదశుద్ధప్రతిభా ప్రపంచ్చితలసన్మార్గస్థితిని సంతతా
భ్యుదయుండై విలసిల్లె నెల్లడు జగత్పూర్ణాచ్ఛకీర్తిచ్ఛవినిం

ఉ. మానితసచ్చరిత్ర(కు)పమాన పమానుమమానవంబు సం
తానకతుల్య మర్థిజనతాప్రణుతాభిమతార్థ మీగి పెంయి12
మానవనాథమాన్యతకు మన్యువమంత్రి) సమానుం డంచ్చు ల
క్ష్మనిధి నెల్లనిని విబుధమిత్రు నుతింత్తురు సత్కవీశ్వరులు. ౯

ఉ. మన్యువవై భవుం డుభిగమ్రశ్రుతిచోదిత ధర్మవర్తి పౌ
జన్యనిధాను డర్థిజలజాతహిత ప్రియవందనుండు వా
గ్జన్యవిశేషనిష్టపదసత్యయుధిష్ఠిరుడై వెలింగ్గె భూ
మన్యకులోత్తము డురిసమగ్రత నెల్లడు ధన్యుడున్నతిని. ౧౦

---

7. నుదయించెం-అని చదువవలయును.
8. పెండిలి- ,,
9. సీతను- ,,
10. శరత్స- అని చదువవలయును
11. సదుమార్గణుం- ,,
12. పైం-అని ,,

ఉ. పాలితధర్మ్మమార్గుఁ డనుపాలితసత్యవచోవిరాముఁడు
క్షాలితపాపకల్మషనికాయ విశుద్ధపవిత్రగోత్రుఁ డా
మ్లేలిత సర్వశాస్త్రమతి మిత్రజనాంబుజమిత్రమూర్త్తి ది
గ్లాలితకీర్త్తి నిశ్చలితలక్ష్మిసమన్వితుఁ డెల్ల డుర్వ్వరను. ౧౧

శ్రీయమరేశ్వరదేవర శ్రీపాదారాధకుఁడైనవల్లపాచార్య్యనిలిఖితము
(ఆ స్తంభముమీఁదనే వేఱొకప్రక్కను)

చ. క్రతకనియోగలబ్ధ మగు కేవలలక్ష్మికి స్వాంగ గర్వప
ర్వతశిఖరాధిరూఢు లగువారల నవ్వ ననింద్యమూర్త్తి ని
గ్గతకలికాలకల్మషుండు గావున నెల్లండు నిర్మ్మలాతిని
శ్చితమితవాణి గావున విశుద్ధయశోనిధి(దా)న కావునను.[13] ౧౨

సీ. శకంద్రి పావనీపాల[14] నికర మంబరగజ
వియదిందుసంఖ్యం దద్విషువదముల
సంక్రాన్తివేల నిశ్చలభక్తితో దీప
(మా)చంద్రతారార్కమై వెలుంగ
నర్తించ్చెం బరమేశు నిందుశేఖరుం డమ
రేశ్వరదేవర కని ప్రా(థూ?) వ
కోలము ప్రీతితోడ నివేద్య మిన(ని
ఘూ?) ని (చిమా?) నులకర్థ మిచ్చె [15]

సరసిజాసనవంశశేఖరుండు పురుష
కారగు పుండు వంశవిస్తారకుండు
గరణయెల్లండు నుచరితాభరణుం డిటు
ఖానురంబుగా ధర్మ్మవునేసి వెలసె. ౧౩

పై శాసనపుఁ బంక్తులనడుమ నీ క్రిందిపద్యము చెక్కఁబడియున్నది. ఇటీవల చెక్కఁబడినట్లు కనఁబడుచున్నది.)

13. ఈపాదమందు యతి తప్పినది. 15. ఈపాద మసత్యయము గానున్నది.
14. శకనృపవత్సర-అని యుండవలయును.

ఉ. పెట్టిన బ్రసిద్ధిగం దివ్యనరక్కడి సాహ్వాక్షముండా
మెట్టసినం 16గవిర్త్యముక్త స్వర్గుల పాలికి సిరుగామిం దాం
గట్టినగోడి వర్క నాకకాని యు దాంవ్వక యత్రి-17కోటికిం
బెట్టుట పాపులై విరుదు పెట్టిన వానికి చెల్లు సువ్యారను. ౧౮

S. I. I. VI 233, 234, 235.

శా. శ. 41

## వెలనాంటి చోళరాజు ప్రశంస క్రీ. శ. 1158.

చ. ఇల వెనాంట్టిచోడిన్నృపు నిచ్చినదత్తము దీని కన్యథా
దలంచినదుర్వినీతుండు మ(దం)బ్బున దుర్దశం జెంది
వంద్దియా
కలుండై 1కాలు బ్రోలు సారం గొట్టిన విద్మలు గాన్ష కంద్ద కా
నెలకొని రౌరవాంబుధి మునింగ్గి యడంగ్గు ననేక కాలములు ౧

చ. చెఱువులు నూఱు వన్నన లచింత్యము సత్రము లగ్రహారములు
గుఱుకొని లక్షగంగు లౌకకోటిశివాలయములు సహస్రకం
బఱునదివేలు వావులు నశాధ్వరములు[2] వదివేలు బ్రహ్మముం
జెఱిచిన(యు)ంత పాతకము సిద్ధము దీనికి హింస సేసినన్. ౨

క. తనదత్తమన్యదత్తం
బనంబనందు స్వదత్త మెట్లట్ల రక్షిం
పవియుతం దఱువదివేలం
డ్లనవరత మమేధ్య క్రిమి[4]యై జనియించ్చును. 3

---

16. పెట్టనిన-అని చదువవలయును.
17. యత్రి- ,,
1. కలుంకుం- ,,
2. వావులు శతాధ్వరములు-అని చదువవలయును
3. పెట్టుబట్టుం- ,,
4. మమేధ్యమక్రిమి-అని చదువలెను

1

## నుదురుపాడు శాసనము. క్రీ. శ. 1158

శా. శ్రీరామా రమణీయ మున్నత (ర) థా...నాగోన్నతం
ఖారామావృత సూ. రంబు మహనీ యానేక సస్యావళీ
[స్ఫార] క్షేత్ర సమన్వితంబు ధరణీ సారంబు నున్ రాంకికా
క్ష్మార శ్రీశుభదంబులన్ మిగులుచున్ మైత్రి త్రిలోకంబులన్. ౧

కం. గుణ గణ నిధి తత్పురవిభుఁ
డవఘుఁడు గామయ తనూజు...
కొనరఁగ నఖండ దీపము
ద్రిణనయనకు నిలువఁద్రిజగ దీప్తంబనఁగాన్.

ఉ. ఖరకర తేజుఁడన్వయ శిఖామణి గామయపుత్రుఁడు విక్రమా
భరణు, విరోధి వీర మద భంజను శూద్రక వీర భాసివి
స్ఫురితయ శోర్ధి శిష్ట జన పోషణుఁడంచు నుతించు చుండగా
దిరముగ దేవ దేవునకు దీపము నిల్పె మనోము దంబునన్. 3

## నుదురుపాడు శాసనము.

2

సీ. శ్రీమంతు లయిన నుద్దామ భుజోద్గర్వ
లన్వయ వార్ధి సీహారకరులు
రమణీయమగు చున్న రాంకి పురాధీశు
లుగ్ర నిగ్రహులు భూపాగ్రగణ్యు
లంగ జాకారు లుత్తుంగ గభీరులు
మిత్ర పంకజ శత పత్ర హితులు
గొండ పశ్చిమము భూ మండ లాధీశుల
పాద సరోజ షట్ప దసముహి

౫. తే. అమల కమల సురభుజాదుర వారణాం
భోజ రాజ గంగా నదీ జలాభ్ర
శుభ్ర సదృశ కీర్తి శూరులు నాయక
దిగ్గజాలు జలాభ్ర ధియ లెండు.

సీ. వరుసఁ దమ్మేలిన గిరి వర్ధిపుముప భూ
మండలాధీశుల దండి మగల
బిరుద చె.......................
......కుల సంగ్రామజయుల
నాచార పరుల దీర్ఘాయుష్యమంతుల
వనియంత భీముల వలఘుభుజాల
ఖాను ప్రభుల గర్వ పర్వతారూఢుల
దుష్ట నిగ్రహుల విస్పష్ట యశుల
వల బట్టగు బుద్ధ వర్మ ప్రతాపుల
చిత్రంబు వడసి సంసిద్ధమైన
గుడి కృతి నిధి తోఁట గొడుగు తటాకంబు
బొల్పుతో నల్లిండ్లు నిల్పి కీర్తి
ప్రస్తుత మైన భూముల స్థాన దేవర
తను రక్తి శూ విల్వబల్వచ్ఛవలును
సానులు మానులుగా నోజులును బ్రహ్మ
పురులనుం బెట్టెను గిరము కీర్తి
నుల్ల సకల జన మనోత్సవ ముగ సట్లు
ధరణి మను మునీంద్రు చరితఁబోలి
ఇద్ధ కీర్తిఁ బ్రజాభివృద్ధిగా నగవతి
వారిజాప్త చంద్ర తారకముగ

# మదురుపాడు శాసనము.

3

క. 1. శ్రీ.......................
2. .....కు బ్రహ్మన బోయని
3. .........నఖండ దీప(ము)
4. (భూ) నుతముగ రాంకి బల్ల బోయుఁడు నిల్పెన్.

క. ఇమ్మల బ్రహ్మన బోయని
తమ్ముఁడ గావల్ల బోయ దర్మమతిలో
కృంబులను నెగడ నతిహృ
ద్యం బగుచును విబుధ జన నుతంబై ధరణిన్.

సీ. శ్రీ రమణీయుఁ డాచార గంగాత్మజుఁ
డంగజాకారుఁ డుత్తుంగ భుజుఁడు
మానవనిధి రాంకి మల్లయ యనుజుండు
పోతె నాయకునకుఁ బుణ్యమూర్తి
పద్మమాంబకు ధర్మ వరుఁ డగు పబ్బయ
యుదయించి బంధు సమ్మోదము గాఁగ
శర గజాంబరసుధాకర సంఖ్య శాకాబ్ద
తతి నుతిం జేకొని వితత యశుఁడు

ఆ. వె. రాజ మౌళి కమర రాజ వందితునకు
తేజమున నఖండ దీప మెత్తె
దివసకరశశాంక దిగ్మరుత్ శుండాల
గణము గలుగు నంత కాలమునకు.

సీ. శ్రీయుతుండెఱియమ నాయకు తనయుండు
వలటిల్ల వర వంశ వర్ధనుండు
దండి దాన వినోది గండయ తమ్ముండు
పెన్నమాంబ సుతుండు మాన్యకీర్తి

వీరుండు వీరావతారుండు వఱలంచూరి
    శూర వరాధీశుండు పరనుతుండు
గిరి పల్లిసూరమున గురు తరంబగు రాంకి
    పురమున నెల కొన్న పుర భూరుహకు

పల్లవితుండు రాంకి మల్లయ మంత్రి
లోక నుతుండు వైరి భీకరుండు
దిరముగా నఖండ దీపకం బెత్తించె
ధీర గుణుండు వంశ దీపకుండు.

కం. ......అరిగి నలూరు ముట్టిన
హరి మనిలోఁ దోలి పోట్లు వడి అయ్యార
......చెలువు గంగాకేతన
వరనుత శౌర్యమునఁ బాత్రునకు దొరలనఁ గాన్.

కం. శ్రీరమణీయుఁడు విమలా
చారుండు చతుర్థ వంశ జల జాప్తుఁడు వి
స్తార యశోనిధి భారత
వీరాభుఁడు నూంకఁ దతుల విక్రమఁ దుర్విన్.

కం. శ్రీయుతుఁడు రాంకి కొండవ
నాయకునకు నెఱియశము నందనుఁడు జయ
శ్రీయుతు దఖండ దీపం
బాయతముగ నెత్తె శివుసకచలితభ క్తిన్.

## నుదురుపాడు శాసనము

4

కం. శ్రీరమణీయులు విమలా
చారులు ధర్మపరాయ విచారులు మహనా
ధారులు చతుర్థకులని
స్తారులు రాంకిపుర...ధారులుధరణిన్.

కం. నుతినెగడి తద్ధరణి
పతులకు భక్తులయి పరమపౌరుషనిరతుల్
మతియుతులు రాంకిపురవిభు
లతుల దయాదాన విభవులగుచు ధరిత్రిన్.

కం. గిరిబళ్ళిమధరణీశుల
కరుణం బంద్రెడెందు యిండ్లుగల రాంకిపురే
శ్వరులుభయకటకములనుం
బరగిరి శౌర్యమునెఱింగి బాత్రచరిత్రన.

కం. సామజచర్మాంబరునకు
సోమకళాశేఖరునకు శూలికిద్రిజగత్
స్వామికి రమ్యాగారము
భూమిప్రశస్తంబు దేవభోగము మహిమన్.

(Journal of Andhra History and Culture Vol I No 2 Pages 68, 74. The prose portions have been omitted.

## నల్లప్రెగ్గడ. క్రీ. శ. 1159

క. శ్రీయువతీప్రియు నాభీ
తోయజమునం బుట్టె బ్రహ్మ దురితేతరుం డా
తోయజభవునకు కాలం
కాయన(ఋషి) పుట్టె ధర్మకర్మకరుం డ (వంగా)ను. ౧

సీ. తద్గోత్రమునం బుట్టె ధన్యుండు పెగ్గడ
దే(చి)దేచికిం బురంధ్రీలలామ
కామవాంబకుం బుట్టెం గాంతియుక్తుండు గోం
కండతనికి నాచమ కతిముదమునం
బుట్టె మేడండు జగత్ప్రఖ్యాం డాతనికి దా
మవకు జన్మించ్చిరి మహితకీర్తి
దనుంపు నల్లంకు గోంక్కంపను దే(చి)యును వీరి
లోన నల్లయ బుధలోకనుతుండు

చోడకన్నరవిభుచేత సూర్య్యాకవంశ
వర్య్యుచే మంత్రిపదవియు వసుమతీశ
చిహ్నములుం బెక్కు ప్రిత్తులుం జిరతరముగం
బడసి పురుషార్థ[1]గౌరవ ప్ర(వృ)ఢుం డగుచు[2].

చ. ఒలపగు శాకవత్సరములుద్విగజాంబర చంద్రసంఖ్యగా
వలిలిన కన్యసంక్రమణవాసర నాథదినంబు నందుం గ(ం)
(చె)ట్ట్యాల[3] భీమనాథునకుం జెలువుగ[4] చెల్వ నఖండదీపకం
బె(లుగ)వమంత్రి నల్లండు ది(న్నే)శసుధాకరక తారకంబుగాను.

స్వస్తిశకవర్షంబులు ౧౦౮౧ గు నేంటి కన్యసంక్రాంతినిమిత్తమున శ్రీమన్మహామండలేశ్వర కన్నరదేవచోడ (మ) హారాజుల పెగ్గడ నల్లపెగ్గడ కంచెట్ట్యాల భీమేశ్వర దేవరకు నఖండదీపమునకు నిచ్చిన మొదవులు పండ్రెండు వీనిం బయింబెట్టుకొని యొడయరి యాచంద్రతారకముగాం దనవుత్రాను పవుత్రికమునం[6] నిత్యమానెండు నెయి వోయంగ్గలవారు.

శా. ప. 43

## కొమ్మన. క్రీ. శ. 1160

ఉ. శ్రీరమణీయ్య[1]వత్సుండు వశీకృతలోకుండు విప్రవంశవి
స్తారణకారణుండు విలసద్గుణభూషణుం డిష్ట(జన) ర
క్షారతుం డుత్తమోత్తముండు గౌతికగోత్రుండు గొమ్మశౌరి ధ
ర్మోర్వ్యరుచరిత్రుండప్పరుపంగూరిపురీశుండుధన్యుండు(న్న తి).౧

1. పురుషార్థ - అని చదువవలయును.
2. ప్రౌఢుండగుచు - ,,
3. చెఱువుల - అని చదువవలయును.
4. కెల్వగ - ,,
5. శక - ,,
6. పౌత్రికమున ,,

ఉ. అవనుధామరేశ్వరున కన్వయరత్న(ము కొ)మ్మమాంబకును
భావినుతుండు విప్రకులభూషణుం డుద్భవమయ్యె (గొంక) ధా
త్రివిభుసంద్ది విగ్రహి(య)తిస్థిరచి (త్తుం డ) మాత్యరత్న మా
గోవిందన[2]వంశవర్ధనుం డగు గోత్రపవిత్రుండు ధాత్రుండిత్రయుని. ౨

చ. గురునిభుం డయ్యమాత్యనిధి (గొ)ద్దయనపెగ్గడ కంబుజాస్యయుం
బురుహాదశాక్షి గేతమకుం బుత్రుండు గౌశికగోత్రుం డంబుజో
దరపద భ_క్తియుక్తుండు ప్రతాపది(న్యే)శుండు గొంకధారుణీ
శ్వరునకు సన్ధివిగ్రహి ప్రసన్న మనస్కుండు గొమ్మడిమ్మహిని. 3

క. రమణీయ్య[1]ధనదపురవర
నుమరంగ నిజరాజధాని యయ్యుండ్డంగ నక[4]
గము నెల్లూరును లోపుగం
గ్రమ మొనరంగ్గ నెలె బాహుగర్వము మెఱయను. ౪

క. వననిధి పరివ్రిత మాదింగల
యనఘ శివాలయము లెన్ని ......
చవకలశంబులు వెట్టిన
యిన విభుఁడగు గొంక ధారుణీశ్వరు చేతను. ౫

క. అనుపమ మగు బండారము
ననఘుంబగు సంధి విగ్రహి...బె
ఖ్కని (యోగ) ంబులుం దేజము
గొన కొని వడసిన యమాత్య కొమ్మంకు ప్రీతిన్. ౬

1. రమణీయ - అని చదువవలయును.
2. (బంధు) అని యుండనోపు.
3. ఇచట ఛందోభంగమైనది. గోవిద అనికాని గోవన అనికాని యుండనోపు.
4. ఇక్కడ ఛందోభంగము కలిగినది - సరియైనపాఠము చింత్యము.

ఉ. భూగజశైలచంద్రు సంఖ్య శక కాలము సొంప్పగ భావవత్సు దే
(దాని) సఖండ దీపమతి భాసుర లీల వెలుంగనిత్వ వి
స్తరమతి తల్లిదండ్రులకు ధర్మునకు తగా శశి తారకంబుగా
గురుభుజ దిద్ధవిక్రముఁడుం గొమ్మన పెగ్గడ ధర్మ్యుందున్నతిని

S. I. I. IV. 181

శా. శ, 44. 45.

# భూరమాదేవి శాసనము.

చ. అమలపయోధి చంద్రుఁడుదయంబయినట్టులపోలె వారిజా
తమున విరించి పుట్టిన విధంబున కాంచన ధారుణీధరేం
ద్రమున సురావనీజముదితంబయి యొప్పగతింజతుర్థవం
శమున జయించె సుగ్రరిపు సైన్యజయుండు ధనంజయుండిలన్.

క. అతని వంశంబున వి
ఖ్యాతులు పర పతుల నేకు లరిగినఁ బుట్టెన్
చేత (బోడ) బ్రహ్మాధిశుఁడు తత్
భూతల నాథునకు గండ భూపతిఁ బుట్టెన్

ఉ. ఆమనుజాధినాథునుతుండై యుదయించె విరోధి గోత్రను
త్రాముఁడు, శత్రుపద్మహిమ ధాముఁడు శాత్రవ కంపగోమినీ
రాముఁ దరాతి పంక్తి ముఖరాముఁడు, భీకర విద్విషత్పురీ
భీముఁడు, వైరిసింహబల భీముఁడు, ముమ్మడి భీముఁడిమ్మహిన్.

క. అతనికి నరజగతీ నా
థ తటి మణిప్రభావి తాన విభూషి
తృత పదపద్మఁ డగు దతి
క్షితి పతి యా సూర పాసి బిని దనయుండై

క. శారద నీరద పారద
నారదకుందేందు చందన క్షీర జసమా
హార తుషార యశఃప్రవి
పూరిత దిక్కుండు గండ భూపతి బుట్టెన్.

క. చండ తరార్మియు భుజా
దండ స్థిత మండలాగ్రధర...హిత వే
దండ శిరశ్చుంబిత...
మండిత మల్లండు గండ మండలికుఁడిలన్.

చ. హరునకు గౌరి వోలె జమదగ్నికి రేణుక వోలె చోడ భూ
వరునకు గొమ్మవోలె దశ వక్త్రవి భేదికి సీతవోలెనై
పరగెను భూరమాంబ గుణభానుఁడు గుండ నశాగ్రగణ్యుఁడై
(ఇలియటు శాసనములు. 1 సం. 720-722 పుటలు)

# పావులూరి మల్లన

తెనుఁగుభాషలో వెలసిన శాస్త్రీయగ్రంథములలో పావులూరి గణితము బహుళ ప్రచారముఁ బడసినది. ఇది యాంధ్రజైనవాఙ్మయమునకు సంబంధించినది. ఆంధ్రజైనవాఙ్మయము నందలి కావ్యములు నశించినను, శాస్త్రీయగ్రంథములు నిత్యవ్యవహారమున నుపయుక్తము లగుటచే నిలిచినవి. క్రీ. శ. 9వ శతాబ్ది నుండిన మహావీరాచార్యుఁడను జైనపండితుఁడు సంస్కృతములో దీనిని రచియించెను. "గణితసారసంగ్రహము" అనునది దీని సంస్కృత నామము. మూలము నుండి పద్ధతులు, సూత్రములు గ్రహింపఁబడినవే కాని యుదాహరణము లన్నియు కవి స్వంతముగఁ గల్పించినవియే. దీనికిఁగర్త పావులూరి

మల్లన. ఈతఁడు తన వంశక్రమము గ్రంథావతారికలో నిట్లు తెలిపి యున్నాఁడు.

గార్గ్యగోత్రమున
శివ్వన
|
మల్లన
|
శివ్వన | చిమ్మన | సూర్యదేవుఁడు | ప్రోలన
(భార్యగౌరమ్మ)
| మల్లన (గ్రంథకర్త)

మల్లన కమ్మనాఁటి లోని పావులూరి గ్రామమున కధిపతి యనియు, సుకవిమల్లుఁడనియుఁ దెలియు చున్నది. మఱియు నీతని తాత మల్లన.

శ్రీలలనేశుఁ డంధ్రనృపశేఖరుఁడై చను రాజరాజభూ
పాలకుఁజేత పీఠపుర పార్శ్వమున న్నవఖండవాడయన్
ప్రోలు విభూతితోఁ బడసె భూరిజనస్తుతుఁడైన సత్కళా
శీలుఁడు రాజపూజితుఁడు, శివ్వనపుత్రుఁడు మల్లఁడున్నతిన్.

పైపద్యమునకుఁ, గొన్ని తాళపత్రప్రతులలో నున్న శివ్వన పుత్రుఁడ మల్లనాఖ్యుఁడన్॥ అను నపపాఠమును గ్రహించి పూర్వకవి చరిత్రకారులు, పద్యము నందలి రాజరాజు క్రీ. శ. 1022–1063వఱకుఁ బరిపాలించిన భారతకృతిపతి రాజరాజ నరేంద్రుఁడే యనియు, నందుచే మల్లన నన్నయ సమకాలికుఁ డనియు నిర్ణయించిరి. చాలకాలము వఱకు సారస్వతవిమర్శకులు దానినే గ్రహించిరి. కాని యిటీవలబహు తాళపత్రగ్రంథ పరిశీలనమున "శివ్వనపుత్రుఁడు మల్లఁడు" అనునదియే సరియగు పాఠమనియు, "మల్లనాఖ్యుఁడున్" ఉన్నతిన్ అనున యన్వయము కుదుర దనియు నిర్వివాదముగా నేర్పడినది. దానితో గణిత శాస్త్రకర్త, తాత యగుటకు బదులు మనుమఁడైనాఁడు—తాతకు

మహిమునికి రెండుతరములు పరిగణించి. క్రీ. శ. 1100 ప్రాంతము వాఁడగు మల్లన కాలమని నిర్ణయించినారు.

కాని పద్యమునందలి రాజరాజు తూర్పు చాళుక్యరాజగు రాజరాజ నరేంద్రుఁడే యని చెప్పుట కాధారములేదు. మఱియు నందు పేర్కొనఁబడిన నవఖండవాడ వెలనాటి చోడరాజగు పృథ్వీశ్వరుని పిఠాపురము శాసనము వలన క్రీ. శ. 1186 లో న్నాగ్రామ మప్పటికి కుంతీమాధవస్వామి కర్పితమైనట్లు తెలియుచున్నది. ఇది యెట్లు సంఘటించినదో తెలియరాదు. ఇంతకు నీ పద్యమున కిదియే పాఠ మాయను ననుమానము గలుగుచున్నది. ప్రతికరణము వద్దనుండఁ దగిన పావులూరి గణితమున పాఠ భేదములుండుట యాశ్చర్యము కాదు. ఇందులో నెన్నియో మార్పులు, కూర్పులు, చేర్పులు, తీర్పులు కన్పట్టుచున్నవి. పద్యపాఠమీ క్రిందివిధముగ మొదట నుండనోవును. "శ్రీలలనేశుఁ డంధ్రనృప శేఖరుఁడై చను రాజరాజ భూపాలకుచేత కోటపురి పార్శ్వమున న్నవఖండ్రవాటికన్ ప్రోలు విభూతితోఁ బడసె భూరి జనస్తుతుఁడైన సత్కళాశీలుఁడు రాజపూజితుఁడు శివ్వనపుత్రుఁడు మల్లఁడున్నతిన్". నవఖండ్రవాటి, కోటపురి యనఁగా నమరావతి నానుకొనియుండు ప్రదేశము. ఇది కమ్మనాటిలోనిదే. పావులూరు, గ్రామమిందులోనిదే-నవఖండవాటి ప్రదేశమునకుఁ జిహ్నముగా 'ప్రోలునాటిలో నవఖండవాడ వెలసినది. ఒక రాజకీయ విభాగము కొంతకాలము ప్రసిద్ధి చెంది పతనమైన వెనుక, నాయాభాగముల నామములు గ్రామరూపముగ వెలయుట వింతకాదు. శాతవాహనహార-సతా రాష్ట్రదవాటివిషయ గూడూరు మొదలగునవియుదాహరణములు-ఇంక నిందలి రాజరాజు కూడ రాజరాజ నరేంద్రుఁడే యనుట కాధారము లేదు. కన్నడమున గల గణితశాస్త్రమును జూచిన యిది స్పష్టమగును. కన్నడమున రాజాదిత్యుఁడను రాజకవి క్రీ. శ. 1120 ప్రాంతమున రచించిన రాజాదిత్య గణితమునందలి పద్యములను, మల్లన పద్యములను జూచిన, నొకరి నొకరెట్లనుకరించినారో తెలియఁగలదు.

రాజాదిత్యుఁడు

క. అదటం లోకహితార్థ
వ్యవహరణోచితప్రసన్నగంభీరార్థ
స్ఫుటమై భాస్కరదేశం
బిదితవ్యవహారగణితమం విరచిసిదం.
ఎవిసిదఘటితాజాది
త్యామణుడి రమవ్యగణిత తత్వజ్ఞయితెం
జనతో వకారదార్ మెంతె
జనెవల్ వ్యవహారగణితమం మెచ్చదరార్
ధారుణియొళ్ సకలబుధా
ధారమెనల్ స్వల్పమాగియుం వ్యవహారా
ధారమెనల్ సారమెనల్
శ్రీరాజాదిత్యపద్యయుం విరచిసిదం

మల్లన.

శ్రీవల్లభు వనపరతము
ధారుణిక నిలిచి ధరణిఁ బ్రఖ్యాతముగా
గే విలసింపగ గణిత
ప్రావీణ్యుల మంతనింప రాజాదిత్యా
విమలంబగు రాజాది
త్యమణిగణితంబుఁగ నెఱ్ఱుజనికి భూలో
కములో నీ వ్యవహారము
లమరఁగ జెప్పుదును కరతలామలకముగన్
ధారుణిలో లౌకికవ్యవ
హారంబులు గావఁబడును నది యెట్లనినన్
ఘోరనిశాటవనంబుల
నీరజసఖుఁ డుదయశిఖరి నిలిచినభంగిన్.

త్రైరాశిక మూలాక పత్ర గ్రంథసంఖ్య. డి. 2677

పై యనుకరణములను బట్టి మల్లన క్రీ. శ. 1120తరువాతి వాఁడని తెలియుచున్నది. మఱియు కొన్ని ప్రతులలోఁగల "ఘనుఁడు ప్రతాపరుద్రుని పట్టణంబున పట్టుమలగ వీడుపరగ విడిచె" అనుపద్య పాదములవలన నిది ప్రథమ ప్రతాపరుద్రుని కాలమున ననఁగా క్రీ. శ 1158–1195 ప్రాంతముల మధ్యరచితమై యుండవచ్చునని తోఁచుచున్నది. మఱియునీగణితము కరణీకవృత్తికి ముఖ్యమైనది, క్రీ. శ. 1145 లో గోపరాజురామన కరణీక వృత్తులను నియోగుల కేర్పాటు చేసినన్న విషయము ప్రఖ్యాతమేగదా! కాఁబట్టి యీ గ్రంథరచన క్రీ. శ. 1160 ప్రాంతము కాఁదగును. ఇఁక నొక తాళపత్రప్రతిలో 1609 క్రీ. శ. సంవత్సరసంఖ్యను దెలుపు నీ క్రింది పద్యము గలదు.

క. తొమ్మిది సున్నయు నాఱును
నిమ్మహిలో నొకటి బెట్టి యిందులలోనన్
నెమ్మిఁ బ్రభవాదిఁ గూడిన
సమ్మతముగఁ జెప్ప వచ్చు శకవర్షంబుల్.

ఇది పాఠభేదముల వలన మార్పుచెంది యుండవచ్చును. ఇది 1069, 1096 లో నది యైనను గ్రంథరచనా కాలము 1147, 1174

ప్రాంతము లగును. ఈతఁడు క్రీ. శ. 12వ శతాబ్ది వాఁడనియే ప్రసిద్ధ వాఙ్మయ చరిత్రకారుల తలంపు. (చూడుఁడు. శ్రీ దేవరపల్లి వేంకట కృష్ణారెడ్డిగారి వ్యాసము) (తెలిఙ్గ. తే 1-8-1949ది)

## నాగదేవభట్టు లేక నాగదేవకవి.

ఈతఁడు రచియించిన తెలుఁగు గ్రంథము లేవియుఁ జిక్కలేదు. అమరమునకు నీతఁడు వ్రాసిన తెలుఁగుటీక యొకటి మాత్రము లభ్యమగుచున్నది. అందులో ప్రాచీనమైన తెలుఁగు పలుకుబడి గలదు అవతారికా భాగము లేక పోయినను "నాగదేవభట్టోపాధ్యాయకృత" మని స్పష్టముగా నందు గలదు.

ఈ నాగదేవభట్టారకుని పేరు క్రీడాభిరామము వలన నిట్లు ఊహింపఁబడుచున్నది.

ఉ॥ ఈ రసవెత్తు వేదములు స్రీవహియించుఁ బురాణజాలముల్
సారథిహీనమా నుపనిషత్తులు వెంబడు నాగమావళుల్
గౌరవముల్లసిల్ల సితికాయకనాథుఁడు నాగదేవభ
ట్టారకు నింటఁబుట్టి ప్రకటంబగు వేడుక నారగింపఁగన్.

క్రీ. శ. 1400 ప్రాంతముల విలసిల్లిన ప్రసిద్ధ వ్యాఖ్యాత కోలాచల మల్లినాథసూరి తన వైశ్యవంశ మహార్ణవమున నాగదేవభట్టారకుని [illegible] పేర్కొనుటచేత నాగదేవభట్టు మల్లినాథసూరికంటె ముందు కాలమున విలసిల్లెనని తెలియుచున్నది. ఈ క్రింద వివరించిన [illegible] బట్టి యీతఁడు నాగదేవభట్టు గొప్పవంశమున [illegible] కవి [illegible] తెలియుచున్నది.

## శాసనోదాహృతులు

### క్రీ. శ. 1149 నాఁటి దాక్షారామ శాసనములో

ఉ॥ అంబుజగర్భవంశమణియై దయఁ బట్టముగట్టె యగ్రహా
రంబుగ నిచ్చి యంద యుపరాజశిఖామణికి న్మరున్నిభా
సంబెసగంగ నిల్పి విలసన్మతి నొప్పిన దండనాథర
త్నంబగు నాగదేవ విబుధస్తుతు తమ్ముఁడు ప్రోలఁడున్నతిన్.

(శాసనపద్యమంజరి ప్రథమభాగము పుట 85.)

ఇందలి నాగదేవ విబుధస్తుతుఁడే నాగదేవభట్టోపాధ్యాయుఁడు.

క్రీ. శ. 1164 నాఁటి ప్రేంపల్లిభావ నారాయణస్వామి యాలయములో నున్న శాసనములో నాగదేవకవి ప్రశంస గలదు:...

తస్మాత్ స్వప్రతిభా ప్రభావ విజిత త్వష్టృకశ్యపః కశ్యపా
సూనుర్భానురి వాసవద్యచరితో రూపా వైద్యవిద్యాధరః
శ్రీమాన్వంశకరో మనీషిపరిషన్మాన్యో వదాన్యోభరత్
సూనోర్ధైర్య నిధిస్సతేషు సుహృదాం సంతానసంతానకః.
చత్వారశ్చతురాంభురేరివ భుజాస్తం భాస్తసూజాస్తతో
గంభీరా మధురా కళాసుకుశలా స్వాభ్యస్తశాస్త్రాగమాః
జాతాశ్శీత మరీచి వీచిని చయచ్ఛాయాచ్ఛ కీర్తిచ్ఛవి
చ్ఛన్నాశేష జగత్కుటీరకు హారాస్సద్ధర్మ కర్మాద్రితాః
తేషామేష సుశీల శాలిమన సాత్యర్థో గరిష్ఠో గుణైః
ప్రౌఢపండిత మండలీ పరివృఢః
శ్రీ నాగదేవకవిః
సాన్ద్రపాక విలాసకావ్యరచనా చాతుర్యధుర్యశ్రియా
బ్రహ్మచాపలా కలావకుశలో నిర్వ్యాజ్యమాలింగితః.

S. I. I. Vol. vi. No. 186. (Bapatla) Page 78.

# భాస్కరుని కేతన.

ఈతఁడు తిక్కన సోమయాజి పెద్దతండ్రి భాస్కరుని కొమారుఁడు. కావున నీతని భాస్కరుని కేతన యని వ్యవహరించిరి.

ఈతఁడు కవి యైనట్లుగా దశకుమారచరిత్రమున కేతన

చ. కవితకు ముఖ్యుఁ డీతఁడనఁ గామితవస్తువు లిచ్చువాఁడు నా
నవరస భావకుం డితఁడనన్ పురుషార్థపరాయణుండు నా
నవునన రాజనీతివిషయజ్ఞుఁ డితండనఁ గీర్తిచంద్రికా
ధవళితదిక్కుఁడై నెగడె ధన్యుఁడు కేతన మంత్రి యిమ్మహిన్

అని ప్రశంసించినాఁడు. ఈతని కృతి కాదంబరి. సంస్కృతమున గద్యకృతులలో మేటి యనఁదగు నీకాదంబరిని కేతన పద్యకృతి గా రచించెను ఈ గ్రంథరచనము క్రీ. శ. 1260 ప్రాంతములకు ముందుగానే జరిగి యుండఁదగును. అట్లు కానిచో కాదంబరీ దశకుమార చరిత్రలలో మూలఘటిక కేతన రసవత్తరమగు కాదంబరిని విడి దశకుమార చరిత్రమును చేకొని యుండఁడు.

ఈ గ్రంథము లభ్యము కాలేదు. కాని పెదపాటిజగ్గన ప్రబంధరత్నాకరమున నొక్క సీసపద్యమును కస్తూరి రంగకవి తన రంగరాట్ఛందమ్మున నొక గీతపద్యమును

"డాచే యంకతలంబుఁ జేర్చి వలచేతన్ మాలికన్ దాల్చి"

అను పద్యపాదమును దాహరించియున్నాఁడు.

ఈయుదాహరణమును బట్టి చూడ నిందలి కవిత ప్రశస్తముగా నున్నది.

---

* ఈ కాదంబరిని కన్నడభాషలో నాగవర్మయను కవి క్రీ. శ. 984 లో నను వదించి యున్నాఁడు. పుట 107.

# అమృతనాథుఁడు

ఈ తెలుఁగుకవి రచించిన గ్రంథము లేవియు చిక్కలేదు. ఇతఁడు మైలమ భీమనను గూర్చి చెప్పినపద్య మొక్కటి 'శాసనబసవన' తన 'కవిసర్పగారుడమున' నిట్లుదాహరించినాఁడు.

శసలకు ప్రాసమైత్రి: లక్ష్యం. అమృతనాథుఁడు.

క. వసుమతి చిరకాలంబును
మశకంబై మనుటకంటె మదకరి కుంభ
గ్రసనంబగు సింహంబై
మసలుట యొక గడియచాలు మైలమభీమా!

ఈ మైలమభీముఁడే ప్రసిద్ధికెక్కిన వేములవాడ భీమకవిచేత స్తుతింపబడిన భీముఁడు. ఇతనికే చిక్కభీముఁడని పేరుఁగలదు. ఇతని శాసనము క్రీ. శ. 1168నాటిది దాక్షారామమున కలదు. అదియును పద్యమయ శాసనము. ఈ భీమనతల్లి మైలమదేవియొక్క శాసనము దాక్షారామమున గలదు. అది శా. శ. 1021వ సంవత్సరమున దాక్షారామ భీమేశ్వరునకుఁ బెట్టిన యఖండదీపదానము తెలియఁజేయుచున్నది. కాబట్టి యీతఁడును క్రీ. శ. 1150–60 ప్రాంతమువాఁడు కాఁదగును. అమృతనాథుఁడుగూడ అప్పటి వాఁడే యగును. పేరునుఁబట్టి శైవుఁడని యూహింపఁదగినది.

యువపుష్యభారతిలో నీకవినిగూర్చి వ్రాయుచు నీతఁడు క్రీ. శ. 1050 ప్రాంతపువాఁడని యూహించుట కవకాశము గలదని వ్రాసియుంటిని. దానికి కారణము ఇలియటు శాసనములయందు నొకచోట మైలమ భీమన క్రీ. శ. పదియవశతాబ్ది వాఁడని వ్రాయబడి యుండుటచే నట్లు వ్రాయబడినది. కాని యీవంశమును గూర్చి ప్రకటితములైన శాసనములను బట్టిచూడ. క్రీ. శ. 1160 ప్రాంతమగుటయే సమంజస మగునని తోఁచుటచే నదియే నిశ్చయము చేయఁబడినది.

# వేములవాడ భీమకవి

ప్రాచీనకవులలో శ్రీనాథునికి ముందు బహుదేశములతిరిగి రాజులను దర్శించి, శాపానుగ్రహ సమర్థులైన కవులలో వేములవాడ భీమకవియొకఁడు. ఈతని తొలుత స్తుతించిన వాఁడు శ్రీనాథుఁడు. ఈతఁడు క్రీ. శ. 1100–80 ప్రాంతముల విలసిల్లెనని, పూసపాటిరాచిరాజ విరచితమాలికను బట్టి నిర్ణయించితిని. (చూ. భారతి. 26 సంచిక 8. పుటలు 187-189) మఱియును కవిజనాశ్రయ మీతని కృతికాదనియు, నది మల్లియరేచనకృతమనియుఁగవిజనాశ్రయ పీఠికలో తెల్పితిని-(చూ. కవిజనాశ్రయము వావిళ్లముద్రణము) ఈతని కృతులలో రామగోపాలచరితమనుద్వ్యర్థి కావ్యము నేఁడును మఱియొక కవికృతిగా లభ్యమగుచున్నది. తెలుఁగున మొదటిద్వ్యర్థికావ్యరచయిత భీమకవియే. ఈ విషయమును గూర్చి పింగళి సూరనయే రాఘవ పాండవీ యమున స్పష్టముగాఁ జెప్పియున్నాఁడు. మఱియు నృసింహపురాణము, శతకంఠరామాయణము నను రెండుకృతులు లక్షణగ్రంథములయం దుదాహృతములైనవి. అవియును లభ్యములు కాలేదు. శ్రీవీరేశలింగము పంతులుగారు, వేములవాడ భీమకవిని, కన్నడబసవపురాణ కృతికర్తయగు భీమకవిగా నిరూపించుట యాధార రహితమై యున్నది. భీమకవి రాజరాజు చోడగంగు, చొక్కనాథుఁడు (పశ్చిమచాళుక్య దండనాయకుఁడు) నల్లసిద్ధి మొదలగు వారి సమకాలికుఁడు. లభ్యములైన పద్యములను బట్టిచూడగా నీతఁడు శివకవి సంప్రదాయము వాఁడని నిరూపింపవగును. ఈ తరువాత భీమకవినిఁ గూర్చి తెలిసిన సాధనసామగ్రినిఁబట్టి అప్పకవియాంధ్రశబ్దచింతామణి కొఱకుఁ గావించి కథ యంతయు కల్పితమని స్పష్టమగుచున్నది.

ప్రాచీనకవులలో నీతఁ డుద్దండకవి యని శ్రీనాథుని

" వచియింతు వేములవాడ భీమనభంగి
మద్దండ లీల నొక్కొక్కమాటు

అనువాక్యమే తెలుపుచున్నది.

ఉ. కాంచీపురాస్థల్లసిద్ధి జనవల్లభుఁడౌర్వీశ రాజాధిరాజుండై
యుండుదురఁ గానకుండ నృపశ్రాంకయుఁ జెట్టిగొనంగఁ జూచి తో
బెండిది దేవినీ వనుచు నెచ్చెలు లెల్ల హసింప నంతలో
మూంకవ కంటితోఁ డిదారమూర్తి మహించిన త్రైలోక్యరంగనల్
మాధవ నాథుఁడుగంగా
ప్నానీనములను నకల విదిత దానములను...

# శరణయ శాసనము క్రీ. శ. 1161.

శ్లో. శ్రీజయలక్ష్మ్యా...పరమండలి శాన్వయాబ్జదే మధామః
వైభవజితమహేంద్రో(జ)యతికులోత్తుంగచోడగొంకనరేంద్రః౧

వ. ఇట్టి శ్రీ గొంకరాజులకిష్టభృత్యుండైన(న)
రణయనామావళికుట్టెడ. ౨

ఉ. శ్రీవిలసద్విలాసజ(జ)జన్మునిచే నహిసీమ్ముత్రిమ్మచే
దేవనమాను చేత వర దేవ శిఖామణిచేత ధార్యవా
టీపరవృత్తి శాసనపటీ యసినాంటగి మేలునాయక
శ్రీవిభుండొప్పెంబోతయనశీకృత సజ్జనలోకుండై భువిన్. 3

క. జిత కాశి దూలవాదకుం
బలి పోతయనాయకునకు భావజరాజ్య
వ్రీత లక్ష్మీయుదయ మయ్యెను
మతను శ్రీవిజిత రంభ సాక్కమ ధరణినిన్. ౪

చ. మితగుణశీలయౌవనము[1] లేనినక నూర్వ్యాశి రంభ బోలి వెం
ప్రతి కెఱవట్టమై వెలయు సాక్కమ శీలమునందు మానవీ
వితతి నధఃకరించి సుకవిద్విజబాన్ధవ నంది త్రిందన
మ్మతవిపులాత్ర్తదానమహిమం బ్రథదాల్చినభవ్య వెంప్పనను.

1. పూర్ణబిందు వ్రాసము. వ్యవింహ ప్రరాణము:
2. కన్నెతయతి,

క. ధర వెలనదవోలివర్ధి
శ్వర దేవ(ర) వ ర్త్తకియ ద్రివర్గ ఫల శ్రీ
కర సౌఖ్యము మాహేశ్వర
పరివార శ్రీ లలోనం బ్రస్తు(తిం) దనరెను. ౬

చ. సురవనితావిలాస య(గుణా)ఖ్యము లుద్భవమైరి దేవతా
వరము(నం జేసి) వీరభటవంశవిరాముడు(కా)ముడును మహీ
వరసుతకౌయ్యామూర్తి వరసద్గుణ గోకమహీశుదేవియై
పరగిన ల(క్ష్మి)దేవియనం బ్రస్తుతికెక్కిన కామదేవియును. ౭

క. పరసుతరాజకలాగము
గురుడు కులోత్తుంగ చోడగాంకధరిత్రీ
శ్వరుం డీశ్వరాంక మగుటం
బరగిన శ్రీ కామిదేవి పార్వతిం బోలున్. ౮

క. కామాంబిక విజ్రగజగ
గామని వరభటవారని...మక...బుధచిం
తామణి వన్యాయపవ
భోమణి......ం దగు వభోమణి తేజమ. ౯

క. అనిం గం (చె)లుల కోటను
గణపతి పైవ్యంబు నాడిచి ఘనుగాంచుమహీ
(మునసిజ) మెచ్చించి సురాం
గనలకుం గాముగైర వనిరా గాముడు మహిమను. ౧౦

1. [illegible] అని యుండవలెను.
2. [illegible] అని చదువవలయును.
3. ఈ పద్యము [illegible] రెండు పాదములు [illegible].
4. [illegible] అని చదువవలయును.
5. [illegible] ”

క. వీరుణ్డు ఘరనయచోడిను
హీరాకేంద్రుణ్డు కొచ్చ (నే ?) యూరి యనిని
శూ(రా ?) రిం కెడరాయని
వారిధిసార నెగిచి వైర(వర్గకముం జంప్పను. ౧౧

క. ధరణియకా...మంత్రవనయ
గురుడ్డు కు(లోత్తుంగ(చోడ)గాంకధరిత్రీ
శ్వరుణ్డను......చ్చి యిచ్చెం
బరగిన శేవరము గొణ్డపడుమటిలోనను. ౧౨

క. వరగశకాబ్దములు జగ
త్కఽరివియదిందుమితినొ(న్న)రంగా నిమ్మహి వి
స్ఫురదు త్తరాయనం(బున)
గిరివశ్చిమశేవరమునం గీ ర్త్తనం దనరెను ౧౩

మ. వరగోకేశ్వరనామధేయమునసర్వజ్ఞం ప్రతిష్టి
త్సిరత న్నిశ్యాలివేన్యభూసురభు(జ)6ద్ధి పాత్రమై రొువ్వంగా
శరణణ్డటం దటాకమును ధరయు శశ్వత్రైలయంత్రంబు నా
స్ఫురదిందుద్యుదికాంబరామరహ భిద్యాకారకంబై చననుఁ.౧౪

వసంతతిలకము-శ్రీరామరామం ద్రివశేఖరవిష్ణుమూర్తిక
వీరాగ్రగవ్య భుజవిక్రమ పార్థివేంద్ర
మారారియంఘ్రియుగమానసరాజహంస
కారున్య(దా)నసహాకారమహీజరా(జ)

సీ. అద్రివశ్చిమభూమియందు ప్రసిద్ధమై
శివపోమహరివేయ శేవరంబు
ఖండవభిమండి......బడిగొలాజకనుమ్రోలం
బెకుగయ్యములందు...

6. భువర్ణము తదకాలి యక్షరము సందేహాస్పదము,
7. కాలానుపాదములందున చివరియక్షరము దీర్ఘముగ నుచ్చరింపవలెను

బలి యిచ్చి శాసనబద్ధంబు సే...... యుడు
వందుగో కేశ్వర దేవరనిలిపి
పరశా.....నిలక్ష్మీవల్లభవల్లభి
గామిదేవులపేర గట్టిచెఱువు[9]

రుద్రునకు నిచ్చి ధర్మార్థకీర్తివిద్ధిగాంగ[10]
దీ(వ్య)వర్తి కిగామవు బ్రథము సేసి
భూసురోత్తమ వరులకు భూమిదాన
మిచ్చి వల్లింను నిలిపి తాని స్తపట్టు. ౧౬

... ... ... ...

సోదరీపతులదానంబు శాశ్వతముగ
...మముగాను వా ర్తియై ధర్మార్థము

క. వరమ వరుండైన గొంకే
శ్వరునింబ్రతిష్ఠించి ధర్మపరుండై లక్ష్మీ
వరుండై సాక్కమ నరణయు
ధరదానము భూసురులకు దత్తముచేసినా. ౧౭

క. పరిమల... ...
పరిగిన పంచమహాశబ్ద ప్రణవంబులతోం
గరమొప్ప ధూప ధుంటెయు
పరవయగొంకేశ్వరునికి(శ్య)ము యిచ్చెను. ౧౮

క. యమదలను దూబవాడ
గ్రమమున పండితేశ్వరమునం గడుధన్యముగా
నమరం గొంకేశ్వరునికి
నియలంబగు దీపవర్తి పెలయుంగం బెట్టెను. ౧౯

---

8. పోషణ యని కవిహృదయము కాని యూహాపము సాధువు కాదు.

9. రెండు, మూడు నాలుగు పాదములకు సరి యయిన పాఠము తెలియకున్నది.

10. సంస్కారము యతి తప్పినది.

క. గుడియును జెఱువును వనమును
నడరిన పల్లింపల్లెంగ్రితియునల ? పెన్నిధియునుం
గొడుకులను బ్రప్తన త్రతి
నొడంగూడంగ నిలిపరవండొప్పెంగీర్తికని.

A. R. 443 of 1915
శా. శ. 1-46-2-6.

# మారకేతండు

క్రీ. శ. 1168.

సీ. స్వస్తి శకాబ్దములు శరగజదిక్సంఖ్య
విదితసుభానుసంవత్సరమున
పౌష్యమాసంబున బహుళపంచాదశి
నమరేంద్రగురువాసరమునం బరగి
యతిశయం బగును త్తరాయణసంక్రాన్తి
నఖిలలోకేశ్వరుం డనంగనొప్పి
నాలుగువేలును నన్నూటనలుబది
నాల్గులింగంబులనడుమ నెలసి

సిద్ధవంద్యుండైనచేం జెఱువులకపో
తీశ్వరునకు భక్తి శాశ్వతముగ
మనుముకులుండైన కాదూరిఘనుండు మార
మాంబకేతం డఖణ్డదీపంబు నిలిపె[2].

S. I. I. Vol. VI No. 598.

---

1. శరలజస్వభాను- అని యుండవలయును.
2. ఈపద్యముసీసములో మొదటి రెండు పాట రెండు పాదములు, చివరవి రెండు గీతపాదములు.

## వెలనాటి చోడుఁడు.

క్రీ. శ. 1165

మ. సకలోర్వీజనరక్షణము దశాశాపూర్ణకీర్తిలతా
ప్రకటుఁ... దుర్జయకుల్యప్రాకారు సత్యవ్రతు
న్సకవీంద్రామరభూజముఁ(బ)డిగులార్జును వీరరాజేంద్రచో
డకుమారుం బ్రణుతింపరే శుభటకంటీరు[1] న్నుదారుం బ్రభుఁ.

చ. ఇల వె(ల)నాంటిగోంక్కవసుధేశుతనూ(భవు)ండైన...భూ
తలపతి సోడపట్ట...దంబునం(గ) భుజాబలంబు(నం)
(గొలను)యించ్చియుంద్దు(రి)పుకుంజరు భీమనింజంపి ఆంధ్రభూ
తలము వదాలువేలు సతత......లీలఁ. ౨

E. P. R. 49. Q 1909.

## చిక్కభీమరాజు

క్రీ. శ. 1168

ఉ. ... ... ... త్కవీంద్రసం
తానము వైరివారిదసదాబంధువిధానుం దవ్వయాం
భోనిధిచంద్రముండు ప్రిపపుంగవుండువీరల
క్ష్మీనిలయుండు వానీరుహ[3]మిత్రమ తేజుండు గ్రిడివారులను[4]. ౧

చ. గుణనిధి వానినందనుండు గొమ్మని పాలుం దరాతిరాజవా
రణవరకుంజరోమ్రిగరాజు వివేక చతుర్ముఖుండు ధీ
మణి విహగేంద్ర విక్రముం దమూనువపౌరుషశాలి వంశ భూ
షణుండునుప్రిన్ని ధానుండునిశాకరతుల్యుండుగా నైని(ంతయును)

1. సుభటకం [illegible] ము కావచ్చును.
2. యాంధ్ర- అని చదువవలయును.
3. వ్యారుహ- అని చదువవలయును.
4. గ్రిడి శోభలను- „
5. [illegible]-అని చదువవలయును.

ఉ. మండితకీర్తిలోలుండు రమాప్రియుం డాతనియగ్రపుత్రుం డా
ఖండలవైభవాన్వితుండు గండవిభుండు విరోధిబ...(వే)
దండకఠోరకేసరి వదాన్యదధీచి వరాంగనామనో
జుండు మురారిక్రమియుండు శుద్ధచరిత్రుండు సన్నుతుం డిలను. ౩

చ. తదవరజుండు ప్రాంబిర్హిమధామయశోనిధి వైరిభూవరీ
రదవనుండు బాంధవసురద్రుమ మబ్ధిగభీరుం డంగనా
మదనుండు వంశవర్ధనుండు ము ...
... ... ... ... ౪

(చిట్టచివరిభాగము)

శకవర్షంబులు ౧౦౯౦ నేంటి రాజరాజసం.........రాయణసంక్రాంతియు సోమవారమునాండు శ్రీభీమేశ్వరమహాదేవరకు ఓంగ్గ(అమార్గ్గ)మున త్రైలోక్యమల్ల.........చిక్కభీమరాజధర్మ్మార్థముగాను పెట్టిన (అ ఖండవర్తిలోచూదండుదివియ యొక్కన్టికి కిలరమున బోలున(ల్ల)పురం బ్రాహ్మ)గాను మోం(డ్రా)పు వదపుర గాటబోలనూరి మనమునం బెట్టిన ఇనుపమొల్లుగెగె.........గొని నిత్యవడి గొలావంగల త్రిభువనాంకుశ నేరిమాన(౧)-లిఖితం పెద్ద వాచాయ్యోగ౧.

S. I. I. Vol. vi. 1039.

## వెల్లకిగంగాధర మంత్రి క్రీ. శ. 1171

శా. శ్రీరామాధిపుఁడింద్రనీలనిభశా-రీరుండు దారుండు గౌ
రీరామాధిపుఁడుజ్జ్వలస్ఫటికశా-రీరుండు ధీరుండు భా
షారామాధిపుఁ డబ్జకేసరలస-చ్ఛ్యామాశరీరుండునున్
గారుణ్యంబున మాకు నిచ్చుత సదా కాలంబు కామార్థముల్. ౧

6. [illegible]

కం. వెలయంగ వేంగి దేశం
బలసిన వాత్రేయ గోత్ర-పుంగవులు మహా
త్ములు వెల్లకి పురంబున
బలవంతులు పుట్టి పెరిగి-పాలించిరహన్. ౨

కం. మను చరితుంత కలశగ
జన పూజితుఁడైన యత్రి-సంతానమునన్
జనియించి కొమ్మనార్యుఁడు
వినుతశ్రీశుభ సమృద్ధి-వెలయఁగఁ బ్రథలోన్. 3

కం. ఆయన తయుఁడు దతనికి నా
త్రేయాన్వయ భూమ ఖండ-తిష్ఠిరమతి నా
రాయణుఁడుదయించె నద
శ్రీయుతుఁడై సుకవి బంధు-చింతామణియై. ౪

మ. అతుల శ్రీయుతుఁడై సమస్తజన చిత్తానంద సంజాత వి
స్తృత నానాగుణశాలియైన యాతనికి సీ-తేజాతవత్రివ్రతా
శ్రిత లోకేశుని యొత్తురాంబికకు లక్ష్మీనాథుఁడై పుట్టె ను
న్నత గోవిందుఁడు నిర్మల ప్రథిత విజ్ఞానంబుతో నిమ్మహిన్. ౫

కం. వితతయశుఁడైన యతనికిఁ
బతివ్రతా గుణవిభాసి-భాగ్యవతి మహా
సతియైన తురుక మాంబకు
సుత చరితుఁడు [illegible]-నోముల కతుఁడున్. ౬

ఉ. భూధరధైర్యుఁ డత్యధిక-పుణ్యచరిత్రుఁడపారకీర్తిల
క్ష్మీధర మూర్తి శిష్టజన-మిత్రుఁడు గోత్రపవిత్రుఁడచ్యుతా
రాధనతత్పరుండు మన-రాజగురుండు మహి ప్రఖ్యాతి గం
గాధరుఁ డీధరిత్రి ననుఁగా [illegible] సుఖోదయంబునన్. ౭

కం. సాహిత్య వర్గము సం
ప్రీతిం జదివించి మించి పెంచి లసద్వి
ద్యాభిరతు మరలుఁ జేసి వి
ఖ్యాతిం బరిణయము సేసి-పోషింపంగాన్. ౮

ఉ. సకల కలావిధిజ్ఞుఁ డనఁజాలి సమస్త జనాలి సద్గుణ
ప్రకరము సెవ్వఁడున్ బుధజన-ధన్యుఁ బుణింపఁగ నున్న యట్టిచో
ప్రకటిత కీర్తి ప్రోలజన-పాలుఁడు, ఘోరతరాజిలోలుఁ డ
త్యకుటిల చిత్తుఁడీతఁడని-యాదరికం బిలిపించి వంపఁగాన్. ౯

కం. చనవు చెలిమి నగరిలోఁ దగు
వను శెల్లను జెంపు చెలసి-వరించుచు నే
ర్పున భక్తి యుక్తి నతిముద
మునఁ జేయుచుఁ దత్ప్రరోఢమున మతియుఁ బ్రభన్. ౧౦

స్ర. శ్రీకాంతా కాంతుచే నా-శ్రిత విబుధజనా-శీస్సిద్ధ్రసామ్రాజ్య
శ్రీకాంతా కాంతుచే వి-స్తృతనిజభుజని-ర్జింత నీకాశ్యరాజ
శ్రీకాంతా కాంతుచే దిక్-శ్రుతి గగనమహా-శిష్ట విస్ఫూర్తి కీర్తి
శ్రీకాంతా కాంతుచే నా-శ్రితరిపుమృగరా-జమృగారాతిచేతన్.

ఉ. వరపరపాల మౌళిమణి-భాస్వర దీప్తిలతా వితాంత వి
స్ఫురిత పదాబ్జుచే, సహిత-భూతలనాథ సమాధి నీ పరో
పర మతన ప్రభూతమున - పద్మరమాధిపుచే, విరోధి భూ
ధర శిఖర ప్రభిన్న విధి - తద్రిద కేంద్ర నిశాత హేతిచేన్. ౧౨

మహితశక్తి, సృగవతి మారి
మహిత ధవళయశోరమా - ముక్తహారశృక్
మహిత విశదయ శోభా
మహనీయత నుకవితతతి - మాన్యునిచేతన్.

కం. శరనిధి పరీతధాత్రీ
పరిపాలిత దక్షిణప్ర - భావితభుజవి
స్ఫురుచేత, ప్రస్తుతుండా
పురనాథుండైన రుద్ర - భూపతిచేతన్. ౧౪

ఉ. వెలయన మాత్య సంపదయు - విక్రమతమైన నియోగవృత్తులం
బలము, సితాతపత్రముల - తర్క్య విభూషణ లేవనాంబరం
బులు దగు వృత్తులం బడసి - భూసుర వర్గము ప్రోచి దేవతా
నిలయములర్థి వెల్గ నర-నిల్పుచుఁ బూజలు ప్రీతిఁ దప్పచున్. ౧౫

కం. జననాథు కరుణ దొంతొం
తనరఁగా బరగిన మహాగ్ర - హారము విద్వ
జ్జనములకు నిచ్చి యజ్ఞము
లొనరఁగఁ జేయించి యా - మహోన్నతి వెలయన్. ౧౬

ఉ. అంద్రుమ్రదికూట నిర్మిత శి - వాలయమున్ విలసత్తటాకమున్
సుందర పుష్పవాటికలు - చుట్టున లుంగల వంగశాజమా
కంద వనంబులన్ జనను - ఖప్రదమై వెలయంగఁ జేసె శ్రీ
నందనమూర్తి రుద్రజన-నాథుడయన్మతి యన్మకొండలోన్. ౧౭

కం. శ్రీవిభుఁ బ్రసన్న కేశవ
దేవరఁ బుర మధ్యమున న - తిస్థిరముగ ప
ద్మాభవ నారుద్రేశ్వర
దేవు సవిధానమున నిల్పితిన్ గడుభక్తిన్. ౧౮

కం. వృష్ణేశ్వర దేవాలయ
సాన్నిధ్యము నందుగడు ప్ర - సన్నతముగ నా
పన్నగ భూషణునకు న
త్యున్నతి గుడి నిల్పితిని మహోత్సవమునమున్. ౧౯

కం. పురుషనిధి పురుష రత్నము
పురుషోత్తమ మూర్తియనుచు-బొగడగ జనులు
త్వరపడ మతి వెలయగందై)
పురుషులం జేసితి ప్రతిష్ట-పూజార్హముగాన్. ౨౦

కం. గంగా శివ చెన్నపుర వా
ద్దంగేశవ దేవుగుడియు-ధర్మస్థితి సత్
సంగతి విప్రులకును సం
ధ్యాంగవ గొలువంగ జనాశ్ర-యము జేసితి సేన్. ౨౧

ఉ. అంబుధి వేష్టితావనికి - నాభరణంబగు నాహిండింబ తీ
ర్థంబున బాంధవోత్తములు - దాత్తమతుల్ మును భీమనాథ గే
హంబు మొదల్గ పెక్కుడివి - జాలయముల్ సృజియించిరేను భ
క్తింబురుషోత్తమున్ హరిం బ్ర-తిష్ఠితుం జేసితివానిసన్నిధిన్. ౨

కం. పరమేశుడు హరిబుద్ధ
వ్యవహారుండై యసురవరుల వంచించుట నా
హరి యని యపట్టి కాలము
జరముగ బుద్ధ ప్రతిష్ట - చేసితి భక్తిన్. ౨౩

మ. ధర సత్యోత్తమైన తీర్థము నివ స్థానంబు సంవర్తకే
శ్వర మంచున్ శశి ఖండ శేఖరుని వి - శ్వస్తుత్యు బూజించి సు
స్థిరమై యుండ దటాకముం గుడియు నర్థిం జేసి చేయించి బా
శ్వరబద్ధ భక్తి ప్రతిష్ఠ సేసితి జగ-ద్వంద్యున్ భవానీవరున్. ౨౪

క. ఎన్న గంగాది భవముల
తన్నంబ్రాపించు దుఃఖతతులెల్లం జెడున్
భిన్నాంగము మాడిన
వన్నగ భూరుహముల పాద-బడసిన మాత్రన్ ౨౫

క. అను నాది మునుల వచనము
విని కాశీ రుద్రదేవ వీరుఁడు విద్యా
జ్ఞానముల యున్నఁగ......
...ధర్మాత్ము నిల్పఁదలచి ద ౨౬

శా॥ ఆ విశ్వేశ్వర దేవ...ంత తేజోమయం
బై కైలా...మగు దేవాగారమున్నిల్పి తొప్పం
బ్రతిష్ఠ సేసె...బ్రహ్మకు రుద్రేశ్వరున్
శ్రీ కంఠున్ శశికంఠ పూజితనిజ శ్రీపాద పంకేరుహున్ ౨౭

క. అరు ద్రేశ్వరు దేవా
గార సమీపంబునందు-గమనీయ సురా
గారంబు సేసి నిల్పితి
గౌరీవల్లభుఁ ద్రినేత్రుఁ-గామాంగ హరున్ ౨౮

క. తత్సన్నిధానమున శ్రీ
వత్సాంకుఁ బ్రతిష్ఠ సేసి-వఱలఁగఁ జెలువం
దుత్సవము తోడఁ బెట్టిజ
గత్సుందర కీర్తిపెంపెలయఁగా బరగి మహిన్ ౨౯

క. వరమూర్తి కూట పురమున
గరుడునకు జగజ్జనాను వందిత చరణాం
బురుహాలన కా చంద్రార్క
స్థిరముగ గుడి వృత్తి నిల్పితిన్ త్రినయనకున్ ౩౦

ఉ॥ శాంతిభక్తి యుక్తమని-శంభుని పాదములు గొల్చువ బ్జభూ
వంశము శోభిలం బ్రజవ-వాంఛిత పుణ్యఫల ప్రదున్ సురా
ర్చ్యం శశి దర్ప...-సన్నుతు పన్నగ హార సేవితు
ద్యం శశి మూర్తి యుక్తముగ-విశ్వమయాత్ము బ్రతిష్ఠ
సేసితిన్ ౩౧

క. తన పెంచిన సంతానము
తన సంతానమ్ము గృతియుఁ దన నిల్లిల్లున్
వనమును దేవళ్లను గుడియును
జన వినుతము లైన సప్తసంతానంబుల్. 3౨

స్వస్తిశ్రీ శక వర్షంబులు 1092 వికృతి సంవత్సర మాఘ శుద్ధ పంచమీ బుధవారమున శ్రీమాన్ మహామండలేశ్వర కాకతీయ రుద్రదేవరాజులు వగురూరేగించి నగునూరు పాలగాను సబ్బినాండెల్లను సముద్దవాని రాజాంక యిచ్చె.

మంగళ మహా శ్రీశ్రీ.

## శాసనకవి – వెల్లకిగంగాధర మంత్రి

ఈ పద్యమయశాసన రచయిత వెల్లకి గంగాధర మంత్రి. ఇది వరలో నీ శాసనము ప్రకటించిన తెలింగాణా శాసన సంపాదకులు,1 కాకతీయ చరిత్రకారులునీ మంత్రి సత్తముని యింటి పేరు 'చెల్లెకి' వారని పఠించిరి. కాని యాంగ్లేయ భాషలో ప్రకటితమైన శాసన సంపుటములో2 స్పష్టముగా 'వెల్లకి' వారని కలదు. శాసన ప్రతి బింబములో (53 వ పటము) 9 వ పంక్తి చూచిన నీ విషయము స్పష్టమగును. 54 వపటములో 96-98 పంక్తులలో వెల్లకి యనియే కలదు.

---

1. తెలింగాణా శాసనములు. సంపుటము ౧. లక్ష్మణరాయ పరిశోధక మండలి (1935) సంఖ్య 6 ప్రచురణము హైదరాబాదు. పుటలు 12 నుండి 17 వరకు.

2. A corpus of Inscriptions in the Telingana District of the Nizam's Dominions 56, Karimnagar inscription Pages 169 In 177 of Gangrdhara.

Edited by Dr. P. Sreenivasachari M. A. Ph, D. Director of Archeology, Hyderabad Deccan.

ఈ శాసన కాలము సరిగా శే 18-1-1171 ది యని శాసన సంపాదకులు నిరూపించి యున్నారు. ఇతఁడు క్రీ.శ. 1158 నుండి క్రీ.శ. 1195 వఱకుఁ బరిపాలించిన కాకతీయ రుద్రదేవ చక్రవర్తి కాలములోని వాఁడు. 'నేనే స్వయముగా నీ కార్యములను చేయించితి' నని చెప్పుకొనుటచే శాసన రచయితయు నితఁడే యని నిశ్చయముగ చెప్ప నొప్పును.

ఇతని వంశక్రమము.

వేంగి దేశమున వెల్లకి పురములో ఆత్రేయ గోత్రులు బ్రాహ్మణులు కలరు వారిలో మొదటి వాఁడు.

కొమ్మనార్యుఁడు.
|
నారాయణుఁడు (భార్య అయితమాంబిక)
|
గోవిందుఁడు (భార్య తుంకమాంబ)
|
గంగాధరుఁడు. శాసనకర్త.

ఇతఁడు కాకతిప్రోలరాజుచేఁ దొలుత నగరిలో (రాజప్రాసాదములో) రక్షకుఁడుగా నియమితుఁడై యా వెనుక రుద్రదేవునిచే, మహానియోగ పదవినిఁ బడసెను. ఇత డనేక ధర్మకార్యములు చేసెను.

1. డోంకొండు అను నగ్రహారమును దానము చేసెను.
2. అనుమకొండలో త్రికూట నిర్మాణము గల శివాలయముఁ గట్టించెను. రుద్రేశ్వరునందు స్థాపించెను.
3. ప్రసన్న కేశవ దేవరనందు ప్రతిష్ఠాపించెను.
4. పుష్కరేశ్వర దేవాలయమున శివుని ప్రతిష్ఠించెను.
5. బ్రహ్మవిష్ణు శివులకు మున్నూరకుఁ బూజా స్థానములు కల్పించెను.

6. హిడింబ తీర్థమున భీమనాథ దేవాలయము గట్టించెను),

7. బుద్ధ ప్రతిష్ఠఁ గావించెను.

8. నగుదూరున చతుర్వింశతి మూర్తిని ప్రతిష్ఠించెను.

9. సప్త సంతానము లొనరించెను.

గంగాధరుఁడు మంచి కవి. ఈతని కవితా శైలిని దెలుపుట కీ శాసనమే చాలును. 11, 12, 13, 14 పద్యములలో షష్ఠ్యంతముల వలె నీతఁడు తృతీయాంతములుగా నాలుగు పద్యములు చెప్పి యున్నాఁడు. ఇది యుదాహరణ సంప్రదాయము. ఇచ్చట రుద్ర దేవుని యుత్కర్షకొఱకుఁ దృతీయాంతముల నుపయోగించి యున్నాఁడు. సప్త సంతాన సంప్రదాయ మిందులోఁ గన్పట్టు చున్నది. నన్నెచోడ మహాకవి కుమార సంభవమున దీనిని తొలుత ప్రస్తావించి యున్నాఁడు. గంగాధరుఁడు ప్రాచీన కవులలో కలమును, ఖడ్గమును సరిగాఁ బట్టినవాఁడు.

## అథర్వణాచార్యుఁడు

తెనుగు దేశపుఁ బ్రాచీన జైనకవులలో నథర్వణాచార్యుఁ డొకఁడు. ఈతని పేర భారతమును, నొక ఛందస్సును, నొక వ్యాకరణ గ్రంథమును దెలియు చున్నవి. భారత మందలి కొన్ని పద్యములను, అథర్వణచ్ఛందస్సునుండి కొన్ని పద్యములును లాక్షణికులుదాహరించి యున్నారు. ఇతని వ్యాకరణము వికృతి వివేకమను పేరుగలది. సంస్కృత భాషలో రచిత మైనది, ఇందలి లిపిశ్లోకములలో నుదాహరింపఁబడిన యక్షర విన్యాసమును బట్టి డాక్టరు బర్నెలు (Dr. Burnell) దొర వా రీతని పండ్రెండవ శతాబ్ది నున్నవాఁడని భావించిరి. ఇది సమంజసమే. నన్నయ భట్టారకుని వెనుక తిక్కనకు ముందుగా భారతమును పూరించుటకుఁ బూనుకొనిన యాంధ్రకవి యథర్వణుఁడు. కాని యథర్వణుని కవిత యతి సంస్కృత పద భూయిష్ఠ మగుటచేత వ్యాప్తిలోనికి రాలేదు. శైవ కవితా ప్రభావమువలన తిక్కన తెనుగు

దనము చూపుచు రచించిన భారతము ముందట యథర్వణుని భారతము నిలువ లేదు. కొన్ని పద్యములు మాత్రమే లభ్యము లగు చున్నవి వాని నీ క్రింద పొందు పఱచు చున్నాఁడను. ఈ పద్యములను బట్టి యథర్వణుఁడు విరాట పర్వము నుండి యారంభించి, ముందట సంగ్రహముగా నంతకు ముందు కథ చెప్పి నాఁడని తెలియు చున్నది.

క. పది దినములైదు ప్రొద్దులు
పదపడి రెణ్ణాళ్లు నొక్క పవలున్ రేయిన్
ముదమున రణ మొనరించిరి
పది సుతగురు కర్ణ శల్య నాగపురీశుల్ (సంగ్రహ పర్వము)

తిమ్మకవి సర్వ లక్షణసార సంగ్రహము.

ఆ. వె. ధర్మతనయయుష్మదాజ్ఞానిగళవిని
బద్ధ మగుచుఁ జిక్కువడియెఁ గాక
విజయమత్త గజము విడివడ్డ చోవడ్డ
పాటుగలదె విప్ర వ్రతయమున

క. శ్రీకంఠుఁ డెదురు పడుదు న
నాకధ్వజ మింద్రమకుట మర్దన తురగా
నీకము దివ్య శతాంగము
నాకవ్వడి కల్పియున్న నతఁడే మగునో

కం. ఆకర్ణ దురాలాపము
లాకర్ణింపఁ గనసవ్య-మైద్రోణునితో
నాకనదీసుతుఁడనియెన
నాకోధ్వజ మెఱుఁగవచ్చు నరుఁ జూచితగన్

తే. భాండ మింతి భేరి కాహ్వానముంధు లీని
నాదమును మిన్ను ముట్ట ననారతంబు
పెక్కు గంధర్వనతులు వర్ధిక్కులందు
గాచు సౌగంధికంబుఁ దేఁ గలరె యొరులు

విరాట పర్వము-అప్పకవి. అప్పకవీయము.

## కవిచింతామణి - కాకంభట్టు

శా. కృష్ణాలంకృతనిబద్ధబద్ధు లగుకాధేయాదులం గూడి శ్రీ
కృష్ణుం గేళుల మత్స్యగా వలంచి మర్దింపంగ నుత్సాహవ
ద్ధిష్ణుం డయ్యె మహాయోధనం బకట ధాత్రీనాథ! యాతాంత్రుమా
యుష్ణీషంబులఁ గట్టవచ్చునె మదత్యుగ్రా కుంతాలమున్ ౧

---

మ. వరనానావనినాథయాథమకుటన్యస్తోజ్జ్వలాగోజ్జ్వల
ద్యుతివిభ్రాజితపాదపీఠు లలనాదోర్పామరోద్ధూతచా
మరలోలాలిబిపీలకుంతలుఁ బ్రభాయుద్ధాముఁ గేయూరకో
టితభాభాపరిఘుఁడు సువర్ణధరణీభృద్ధైర్యుఁ డుర్యోధనుఁడు. ౨

మ. ప్రణతాశేషమహమంధరాధిపశిరస్స్రగ్గంధలుబ్ధభ్రమ
త్కృపాణదభ్రభ్రమత్ప్రద్విరేఫగణ ఝుంకారప్రబద్ధం
ప్రణయత్యుత్పధిత ప్రవర్ధితమహా న్తతశ్రీమాయాధ్వర
సింహాసనభాసితుఁడు దృఢసఖ్యానుబంధ ధర్మజుఁ ౩

సీ. రాజమండలపూర్ణ రాజమండలవీథి
రత్నగర్భామలరత్నగర్భ,
గంధర్వగంధర్వ గంధర్వనగరంబు
నాగపున్నాగపున్నాగవనము,
మార్గణ మార్గణ వీథుల
తుంగ భుజంగ భుజంగ భూమి
కాంతకాకారాతి కాంత కుంత స్థలి
వీరకుమారకుమార సరసి

గీ. యనఁ జాగ త్తె కెక్కునల కాపురంబు దే
వేంద్రు పురము దాన వేంద్రు పురము
శ్రేణిపేయు లలిత శోణాంశుమణిబద్ధ
గోపురంబు హస్తినాపురంబు. ప్రబంధరత్నాకరము-జగ్గన

అథర్వణచ్ఛందమ్ము సకలవిధచ్ఛందమ్ములలోఁ జేరినది. అంతియ గాక క్రింది పద్యము కవికంఠపాశము నందలి శ్లోకమునకు భాషాంతరీకరణము. ఇదియును లక్షణ గ్రంథములలో నుదాహృతము.

గీ. పర్వతములందు మేరువు భాతి యగుచు
సర్వసుర లందు శంకరు చందమునను
సరయ మృగముల యందు సింహంబు కరణి
గణము లందెల్ల సగణంబు గరిమఁగాంచు.

## కవిభల్లటుఁడు.

తెలుఁగున ప్రాచీనకవుల నామములను పరిశీలించిన యెడ కొన్ని ప్రసిద్ధ సంస్కృత కవుల నామము లని తెలియఁదగియున్నది. అవి బిరుదము లైనను బిరుదనామములో వ్యవహారముండుట వలన నాయావ్యక్తుల నిజ నామములు మఱుగుపడియున్నవి. హేమేంద్రుఁడు. ఆంధ్రభోజుఁడు, అట్టివారే. వారిలో నీ కవిభల్లటుఁడు నొకఁడు. ఇతఁడు సంస్కృతమున భల్లట శతకమును రచించి కాశ్మీరదేశమున ప్రఖ్యాతి కెక్కిన కవి భల్లటుని పేర వెలసినవాఁడు. తెలుఁగు భల్లటకవి శూద్రకరాజ చరిత్రమును, వేతాళపంచవింశతిని, రచించినట్లు లక్షణ గ్రంథములు చెప్పుచున్నవి. ఇతఁడే రచించిన 'పదమంజరి' యను సంస్కృత గ్రంథమును బట్టి యీతని కాలము1160-70 ప్రాంతమని చెప్పవచ్చును. ఇతఁడు కొండపడమటి బుద్ధరాజు కాలమున నున్నట్లు ద్రాక్షారామ నివాసి యైనట్లు నీ క్రింది యంశములు వ్యక్తము చేయుచున్నవి.

ఇతఁడు ప్రాచీనుఁ డగుటచే నీతని గ్రంథములు మనకు లభ్యము కాలేదు. వేతాళ పంచవింశతి మాత్రలయఁ బెంది, పోతకమూరి చరిత్రగా 14వ శతాబ్దమున వెలసినది. నేఁడు పోతకమూరిచరిత్ర

యని, ఆంధ్ర సాహిత్య పరిషత్తువారిచే ప్రకటితమైన గ్రంథమును బ్ర. శ్రీ. పరవస్తు చిన్నయసూరి బేతాళపంచ వింశతిగాను గ్రహించి తన నిఘంటువున నందలి ప్రయోగములను ప్రమాణీకరించి యున్నాఁడు. ఇందలి పద్యములే క్రీ. శ. 1480 సం. నిలసిల్లిన కూచిరాజు యెఱ్ఱనకవి సకలకథానిధానమున సంగ్రహించి యున్నాఁడు. షోడశకుమారచరిత్ర కర్తయగు అన్నయ యిట్లే తనకు రెండు శతాబ్దములకు ముందటి గ్రంథమగు బేతాళ పంచవింశతినుండి కథలను సంపుటీకరించియుండును. కావుననే కవిభల్లటుని బేతాళ పంచవింశతి యనియే లక్షణ గ్రంథముల కానవచ్చుచున్నవి. గాని, షోడశకుమార చరిత్రమని లేదు. అంత మాత్రముచే అన్నయ కవియుఁగాకపోఁడు. ఇట్టి సంగ్రహణము తెలుఁగున సంప్రదాయముఁగ వచ్చుచున్నది.

కవిభల్లటుని బేతాళపంచవింశతి.

శా. చోరగ్రాహ్య గజాంతకంబు నలినీ కుంభస్మదేభంబు ది
క్స్వారీ మౌక్తిక దర్పణంబు రజనీ కాంతా మనోహారి వి
స్తారాంభోధితరంగ కారి గిరిజాప్రాణేశ భాస్వజ్జటా
శ్రీరమ్యాభరణంబు చంద్రుఁడుదయించెన్ సుప్రభాభాసియై

రంగరాట్ఛందము. తృతీయాశ్వాసము. 197పద్యము.

రంగరాట్ఛందమ్మునందే:—కాల్లూకు. బ్రహ్మాండపురాణమున

మ. సమదేభాళితలంకపై కురికినన్ శంకించిభూపాలుఁడా
లయుఁగన్నన్ గని దాని శూద్రకుఁడు లీల ద్రుంపనే నవ్వాడ
త్యమితోద్యత్ప్రసవార్థియై కుసుమగంధ ఘ్రాణలుబ్ధ భ్రమ
ద్భ్రమర ప్రాజిత పాటలీవిట పమధ్యస్థుండనై జూచితిన్.

ఈపద్యము నితర లక్షణ గ్రంథములలో "శూద్రకరాజ చరిత్రమునందలి" అని యుదహరింపఁబడినది.

# ప్రతాపరుద్రుఁడు

## క్రీ. శ. 1158-1195

ప్రతాపరుద్రుఁడను పేరుగల రుద్రదేవచక్రవర్తి క్రీ. శ. 1158, నుండి 1195 వఱకును కాకతీయ సామ్రాజ్యమును పరిపాలించిన వాఁడు. ఈతఁడు సంస్కృతాంధ్ర భాషలలోఁ గవియు బండితుఁడునై విద్యాభూషణుఁడను బిరుదము నందెను. ఈతఁడు సంస్కృతమునను, తెనుగునను- నీతిసారము. అను రాజనీతి శాస్త్రగ్రంథమును రచియించెను. ఈ గ్రంథము నేఁడు లభ్యమగుటలేదు. కాని సంకలనగ్రంథములఁబట్టి యిందలి పద్యములు కొన్ని సమకూర్పవచ్చును. అట్టివి ప్రబంధ రత్నాకరమునను, సకలనీతిసమ్మతమునను గన్పట్టుచున్నవి. ప్రతాపరుద్రుఁడు సంస్కృత నీతి సారమునకుఁ గర్తయని యీ క్రింది పద్యము వలనఁ దెలియుచున్నది.

చ. పరువడి యాంధ్రభాష గల భద్దెన నీతియు సంస్కృతంబులోఁ
బరఁగఁ బ్రతాపరుద్ర నరపాలునిచేత రచింపబడ్డ యీ
వరవరు నీతి సారము వినం బదువంగడు మంచి దంచుఁ జె
చ్చెరఁగవి నీతి పద్ధతులు చేసె వినోదము బాలబోధకా.

తెలుఁగునీతి సారము కూడ ప్రతాపరుద్ర రచితమగుటకు శ్రీమానవల్లి రామకృష్ణకవిగారి నీతి శాస్త్రముక్తావళి పీఠికలోని వాక్యములే యాధారములు- క్రీ. శ. 1400 లో మడికి సింగన నీతిసారమును పేర్కొన్నాఁడు గాని కర్తపేరుచెప్పలేదు. సంస్కృత నీతిసారము ప్రచారములో నున్నదనుటకు క్రీ. శ. 1560-70 ప్రాంతమున ముద్దరాజు పెదరామభీమకవి తన రాఘవపాండవీయ వ్యాఖ్యానమున దీని నుదాహరించుటయే ప్రమాణము. ప్రతాపరుద్రుఁడు ప్రాచీనరాజకవులలో నొకఁడగుటకు సందేహములేదు.

# ప్రోలమ (గణికావిభూషణి) క్రీ. శ. 1171

పశ్చిమగోదావరి మండలమున పాలకొల్లు గ్రామమందు శ్రీ రామేశ్వరస్వామి యాలయప్రాకారములో స్తంభముపై చెక్కబడినది.
(S. I. I. V No. 162)

శ్లో॥ శ్రీశాకేశ్వరవత్సరే విధినిధివ్యోమేందు సంఖ్యాన్వితే
కార్తిక్యాం త్రిపురాజభీకరశరస్యాయం సరేంద్రాగ్రణీః
శ్రీరారామనివాసినే భగవతే శర్వాయ సర్వాత్మనే
ప్రాదాదాశశితారకం గుణనిధి ర్దీపాఖండోముదా.

క. శ్రీయుతవత్సు శ్రీకవి
గాయకనిధి మందరాంబికాసుతుండును(ను)
శ్రీయుక్తుం డనంగ నెగడిన
రాయపనాయకుని కాన్త రాజాస్య మహిని(క).

సీ. గుణనిధియదిందు గణవశాశాబ్దంబు
లమరంగ నుత్తరాయణ నిమిత్త
మగు పుణ్యదినమున నబ్జాస్య నాచినా
యకునకుం జిన్నమాంబకుం దనూజ
ప్రోలమ గణికావిభూషణి భక్తిం ద
న్నలిన మారున శక్తేందుమౌళి
శశిభూషణునకు శ్రీరారామవరపుర
పతికి నఖండదీపంబు నిలిపె

దీనికై కొని సదవంగ్గ బూని నిందు
వెలసిమొప్పకుం దమ పానివృత్తింగా(ను)
కంటవకు వ్రగజాండు ఇక్కవఘునుండు
కరతరంబులు నాచంద్రతారకముగ.

## కేతనకొమ్మన క్రీ. శ. 1172

ఇది గుంటూరుమండలము, గుంటూరు తాలూకా పాములపాడులో మల్లికార్జున స్వామియాలయమున ఎదుట నందిస్తంభముమీఁద చెక్కఁబడినది. (A. R. 124 of 1917)

ఉ. శ్రీమహిళాభిరాముఁడు విశేషితకీర్తుఁడు కొమ్మఁ డర్థిచిం
తామణి దల్లిదండ్రులకు ధర్మువుగా శివధర్మయుక్తుఁడై
పాములపాట నొప్పఁగ నవద్ధికి సజ్జనసంస్తుతంబు
ధీమణి పెట్టె నాత్మకుల దీపకమైన యఖండదీపమును. ౧

ఉ. చారుతరాబ్ధినందఖ(ని)శాకరసంఖ్య శకాబ్దము ల్చనను
ధీరుఁడు కేతనాత్మజుఁడు ధీనిధి పాములపాటఁ గొమ్మఁ డి
ద్ధారుణి నమ్మృగాంకరవితారకమై చనఁ బెట్టెఁ బెంపున
న్మేరువు యుత్తరాయణనిమిత్తమునందు శశాంకమౌళికిన్. ౨

శా. శ. 2-14.

## వేముఁడు క్రీ. శ. 1173

ఇది గుంటూరుమండలములోని పాములపాడుగ్రామములోని మల్లికార్జునస్వామి యాలయము నెదుట నందివాగ స్తంభముమీఁద చెక్కఁబడియున్నది. (A. R. 113 of 1917).

ఉ. శ్రీజననాలయుండు బుధసేవ్యుఁడు వేముఁడు సద్గుణుండు మా
తాజనకద్వయంబునకు ధర్మువుగా శశిమౌళిధర్మియై
రాజితచంద్రమౌళికిఁ జిరంబుగఁ బాములపాటఁ బెట్టెన
ద్యోతితమై మహిన్నెగడఁ బొల్పగుచున్న యఖండదీపమును. ౧

ఉ. వారక యానిశాకరదివాకరమై చనఁగా శకాబ్దములు
ధారుణి వార్ధినందదివితారకనాథమితంబుగా మహిని
గారవ నుత్తరాయణము గారవమై తొలఁగాంక్షపూర్తుఁడు
ర్వారితదోషపుంజము విచారపరుండు ధరాతలంబునను. ౨

శా. శ. 2-15.

# మందనకొమ్మన శ్రీ. శ. 1172

ఇది గుంటూరుమండలము పాములపాడుగ్రామములో మల్లికార్జునస్వామి దేవా లయముయెదుట నందిగాగ స్తంభముమీద చెక్కంబడియున్నది. (A. R. 122 of 1917.)

ఉ. పాములపాటిమర్ద్దనకుం బంకరుహానన యేచమాంబకుం
గామనిభుండు గొమ్మన సుఖస్థితిం బుట్టి నిజాన్వవాయము
న్రాముండు మల్లినత్రుంలకు ధర్మ్మపురాగాం జనన్ప్రతిష్ఠ గ్రహ
గ్రామణిం బోల దీపక మూర్త్తికత్తె మహిం బవిత్రరూపంగాను.

క. శరధి[1]బడి[2]శశాంకుల[3]కల్ప[4]
శ్రీసంఖ్యలం గార్త్తి(మ)క ధవళిమపూర్ణిమ
స్థిరగురుదినమునం గొమ్మన
యురుతరదీపంబు శివున కొప్పంగ నిల్పెను.

శా. శ. 2.16.

# భీమనకొండన శ్రీ. శ. 1172

ఇది గుంటూరుమండలము పాములపాడులో మల్లికార్జునస్వామి దేవాలయము యెదుట నందిగాగ స్తంభముమీద చెక్కంబడినది. (A. R. 120 of 1917.)

ఉ. కామనిభుండు భీమనకుం గామవసాన్నికింబుట్టి బంధుచిం
తామణి యైనకొండం డుచిత(ం)బుగం బాములపాట మల్లన
స్వామినుతిం బ్రదీపకము ధూర్జటి కర్త్తి నమూర్త్తి కీర్తి యు
ద్దామయశఃప్రకాశి దమకల్లికిం దండ్రుకు ధర్మ్మవేద్యఃకను.

---

1. శరధి- అని యుండవలెను.
2. శశి- ,,
3. పావిల- ,,
4. కల్పతి- ,,

క. జలధినవాంబరశశిసం
ఖ్యలనకు[1]నేండ్లకి నార్తికము పున్నమను
జ్వలగురుదినమునం గొండ్రం
దలఘుండు దీపంబు నిల్పె హారునకు వేడ్కను.

శా. శ. 2-17.

## బొల్లన క్రీ. శ. 1172

ఇది గుంటూరుమండలములో పాములపాడు గ్రామమందు మల్లికార్జునస్వామి యాలయమునెదుట నందినాగ స్తంభముమీఁద చెక్కఁబడియున్నది. (A. R. 121 of 1917)

చ. విరచితకీర్తిలోలుం దగు వెన్నవరడ్డికిం బ్రోలసానికి
న్వరసుతుండైన బొల్లన ధ్రువంబుగం బాములపాటం బార్వతీ
శ్వరున కఖండదీపకము చంద్రుడు సూర్యుడునుం గల్గునంతకా
దరణ వెలుంగ్గం బెట్టెం దనతల్లికి దండ్రికి ధర్ము వేర్పడను.

క. గతినిధిశేంద్దుశకాబ్ద
ప్రతతిం గార్తికము శుక్లపంచాదశి గో
పతిదినమున బొల్ల[3]
ణ్డతులితదీపంబు నిల్పె హారునకు వేడ్కను.

శా. శ. 2-18.

ఈ పాములపాటి శాసనముల రీతిఁ బరిశీలింపఁగా నివి యన్నియు నొక కవిచే విరచితములైనట్లు తెలియుచున్నది. ఇది యఖండదీప దానమును సమర్పించునపుడు రచితములైనవి. కవిపేరు తెలియ రాలేదు. వీనివలన నాకాలమున దానసమయమున దాతలకు శాసనములను పద్యరూపకముగఁ జెక్కించుకొనుటయందు మిక్కిలి మక్కువ యున్నదని స్పష్టమగుచున్నది.

1. శక- అని యుండవలెను.
2. ఇచట గణము తప్పినది.
3. గణము తప్పినది.

# బొల్లన

క్రీ. శ. 1171

మ. ... ... ...

బరదుర్గాద్రిసురావగాంబురజత ప్రఖ్యాకీర్తి ప్రథం
గరఁజొప్పను సహా(ర) వల్లభుని పౌత్రు శ్రేష్ఠుఁగాంగ్గపృథ్వీ
శ్వరనామునన్ వెలనాంటిచోడి(వ)వపుసామ్యాన్యముపేర్గొ(నవను)

* * * * * *

సీ. రామనిధివ్యోమరాజవత్సరములు
వర్తిల్లంగా ఖరవత్సరమున
బరగిన(యుట్ట యా) గిరివత్సరంబులోఁ
బూండ్లు1వంద్రడం ద(పూ)వ్యాశా(తి)
శ్రీకరంబై యొప్పు సిరిపురంబున నుత్త
రాయణంబునయందు రమణతోడ
వెలలంగ్గ నెఱియున వరతనూజుండగు
బొల్లన కేతెందు భూమనునకు

వరమత్తిం దాండిపాలగోత్రుండు వ
నోజనిధుండు గడుమహోత్సవముగ
మణ్డితంబుగా నఖణ్డదీపము పెట్టె
వారిజాప్తచంద్ర తారకముగ,

E. P, No 48 of 1909.

1. [illegible]

## రాజరాజదేవర

క్రీ. శ. 1178

క. ... ... ... ... ...
...త మెసగుచుండం (గ)...వరశాం(త్రి)దీపకా
యతిశరశాండకశాబ్దముల విలసిల్లు చుండం(గా)
నతినయశీలంతో విపు(భువ)ంద్దునినిమ్మ గాలధమ్మ గాముా త్రీశక్తి.

(కొంతటిపాదము రెండవపాదములో గొంతభాగము నుకలసై పోయినవి.)

S. I. I. Vol VI. No. 626.

## సోమనప్రెగ్గడ

క్రీ. శ. 1178

శా. శారద్యాజనమిత్రగోత్రుండు జగత్ప్రఖ్యాతిగాం జెట్టెం భూ
(సారా)క్షుం ద్వారగాండివల్లభుండు సత్యామాత్యసోముండు శా
కారామ్రవనభోల్లసత్ప్రకటవంచారామతీర్థాంబులను
సారాశ్యత్ప్రవశా త్రదీపకము లాచంద్రార్క భారంబుగాన్. ౧

క. శాసదధీచి సోముం డవదాతయశః ప్రసారుండుర్వ్యుర్వర నం
శాస(న)న్యమ్మధ్ధుంతై చెయ్యెధమ్మ నివాసుము శేమనెనం(మ)
...వద్మమేత్ప్రబంధము నిధాన మునంజనుచున్న వ త్రమం
శాసనములు ప్రసిద్ధముగ ఖారెనెపై నిలిపెం గ్రమంబున. ౨

S. I. Vol. iv. No. 1180.

---

1. శకశాలివాహ్యశ. అని యుండవలెను.
2. నతిజయశీల. అని యుండవలెను.
3. ప్రఖ్యాతు. అని యుండవలెను.
4. శాఖ ,,
5. యుగావ్యయము

## ప్రోలఁడు క్రీ. శ. 1182

సీ. ......ంచ్చి ప్రథనాబ్ధి పెగ్గ......
నిమ్మగాల భూటికీర్తి
యాత్రేయ(గోత్ర)పవిత్రుండు శ్రీకోటి
పురవల్లభుండు గణాకరుండు ఘనుండు
ధనకులస్వామి సుద్ధతరాజగజరాజ
మృగరాజవరు జగమెచ్చుగండ
భూపాలు వబ్బ్యంబకావు తు దన్నద
కేతవల్లభు జగద్గీతకీర్తిం
బ్రీతిం గొలిచి తననునీతివాచాలతం
గాంగ ఖడ్గములం బ్రగల్భతరని
రూంగరూంగుండై సమున్నతసంపదలు(ల్)
దాల్చెనగడ బుధులు దన్నుంబొగడ.

మ.వృ. అనిశంబుం దనబుద్ధి పెమ్మిగం బతిందంత్రావాప్తిం బట్టించుచుం
దనవిక్రాంతి నరాతివర్గము భుజాదర్పంబు భంజించుచుం
దనదాక్షిణ్యవిశేషత(ను)(న్) బుధులు మిత్రశ్రేణి రక్షించుచుం
దనరెం గేతధరాతలేశు సచివోత్తంముండు ప్రోలండిలను.

A. R. 588 of 1925.

## అయితన క్రీ. శ. 1190

ఇది పశ్చిమగోదావరీమండలములో ఏలూరులో నుండు స్తంభముమీఁద చెక్కఁ బడినది. (South Indian Inscriptions Vol. V No. 184.)

క. తరణిశివశకసమంబుల
న)రసి[1]సోమేశ్వరునకు సంధ్యాదీప[2]
విరుసంధ్యలం జనం గ్గాటయ
పొర్ప్రత్తుం దమాత్యయ్యె(పర)ంగం బెట్టెను.

శా. శ. 3.20.

1. సరసి. అని యుండవలెను. 2. సంధ్యాదీపం- అని యుండవలెను.

## కావన క్రీ. శ. 1198

ఇది కర్నూలుజిల్లా [illegible] శాసనము. (South Indian Inscriptions Vol. V No. 194.)

సీ. శ్రీశుభశకదంబదికవత్సరములు
నేత్రతి(తో)వసరంధ్రవసు
వెలయంగ చైత్ర విమలప్రతిపదమున
సోమవాసరమున సుస్థిరముంగ
కొలని కేశవదే(వు)(కొ)లని సుఖకంఠ(ప)న
పోలి కేశవల్ప్రతిష్ఠను
దివ్యలోకమున సుఖ విరిచుకునలు నా
మృని తల్లిదండ్రిని నర్తంపలంచి
మదనస్రదిశుంకు (కా)వన దివిచ్చుపోలం
డ మురపురమున కలిగిలో సరుగుచుండి
కొలనిసోమేశ్వరునకును సలలితముంగ.

## కొమరడు క్రీ. శ. 1193

ఇది కర్నూలుజిల్లా [illegible] శ్రీసోమేశ్వరస్వామిదేవాలయమున గల శాసనము. S. I. I. Vol. V No. 173.

క. మనిశివ(వత్సర)సంఖ్యం బటా[1]
జని శ్రీసోమేశ్వరునకు శ్రీదుగ్గిశం చే
కొని రెడ్డిసంధ్యాదీపము
తానరంగ ధగ్గరుపుకొమరం డొగి పెట్టె దగను. గా. శ. 2-28.

## భీమన క్రీ. శ. 1199

ఇది కర్నూలుజిల్లా [illegible] శాసనము. (S. I. I. Vol. V No. 189.)

గురుమతిమంత్రి శ్రీధరునకుం గొవనాంబకును నందనుండు ఘ
సిరుండగు భీమకోరి సరసీపుర(నా)థుని సోమనాథదే
వరకు నఖండదీపము ధ్రువంబుగ సెవ్వైదం బెట్టె [illegible]
[illegible] సంఖ్య [illegible] గాను.
గా. శ. 2.21.

1. [illegible]

# గొట్టిపఱ్ఱి యెఱ్ఱమనాయఁడు

## క్రీ. శ. 1300

— మొదటి శాసనము —

ఉ. శ్రీపరమేష్ఠి పాదజలజాతమునాయుగ్మమునందు సంభవం
బై పరగెం బ్రసిద్ధకులమందులంబుట్టెర భూరికీర్తుల
(ద్దీపిత)ధర్మచిత్తు లిరవోలెఁ బొసఁగల సద్గు(ణ).. ం
డీభువనిం బ్రసిద్ధముగ నెఱ్ఱమనాయకుం డున్నతస్థితిన్. ౧

ఉ. భూమిందు మదియుం చెన్నాళనికిం గంబదశేషగ రేవమూలంకుం
దనయులు బుద్ధి రిద్ధగుణభూషణులు నొమక పెన్నలలు యశో
ధనులన నందు నామకుం దమ్ము ... ... వనాయకుండు న
ప్ప(రవి)న్నుం జాలనికిం ఐం ... ... ... కనాదిక. ౨

(దీనిమీఁద నీశాసనము గొన్ని పంక్తులున్నవి. అవి నీటివల్ల భాగ ములుగాఁ జెడియున్నవి. పాదవిభాగము చేయుటకుఁ గూడ వను కూలముగా లేక గాఢమగ విరువఁబడినవి. ఎఱ్ఱమనాయకుం డొకానొక ఘంటిలో దటాకము త్రవ్వించిన ట్లున్నది.)

—రెండవశాసనము—

క. కరుణాకరశేఖరశ్రీ
వరిగణనం బొంది శకవృత్తాంతము
వ్యరగంగ నవశరదిదము
ధరణీమంత దివసమునందు వార్ధ్యత్యాగమునొసఁగు. ౩

స్వస్తి శ్రీ మను గొట్టిపఱ్ఱి ఎఱ్ఱనాయకుండు శకవర్షంబులు ౧౨౨౨ గు నేంటి నై శాఖశుద్ధ త్రయోదశీ సోమవారమునాఁడు పదతల్లి (కేసూరి భాగము అంతమైనది.)

S. I. I. Vol. VI No. [illegible].

---

1. [illegible]

# రాయూరి అప్పన

## క్రీ. శ. 1200

శా. శ్రీరమ్యంబగు శారదాంబ......మట్టమ్మార్ధ
మారంభుం డిల నప్పనా......ద్యన్మూర్తిగా వానికిం
దారాశిల్పవధూ...... గుబిద్దాపానికిం బుత్రకుం
డారంగా......ట్టబుధు లక్ష్యం త్రంబు మన్నింపంగాన్. ౧

చ. గుణనిధి స(జ్జ)న ప్రభుండు గొంటెనపెద్దికి నర్వతి ప్రణా
(మణియ)గు మాంకమాంబికకు మానుమపౌరుషగౌరవ ద్వి(జా
గ్రణి) నిజభక్తి తోషిత విరాజిత చంద్రధరుండు సర్వ(శా
స్త్ర)ములందుదయించె నమాశ్రితలసన్మతియప్పనపెద్ది యుద్ధ(రన్) ౨

శా. ప్రస్తుత్యంబగు నిట్లు దా నువయము[1]శాబ్దద శా...ండై
వ్యాప్తి శ్రీవిభుం గేతభూవిభు నిజస్వామిని సదాను......
తస్తోత్రశ్రవణీయ్యం[2]చేయుచును మిత్రశ్రేణి రక్షించుచో
న (ప్రోకు)ండై యప్ప దేవండునముద్యత్కీర్తినవ్యోన్నహిని.

క. విద్వత్సభం (జె)ప్పందగును
సద్విజ రాయూరి పూర్వజాతను శ్రీభా
రద్వా(జ)గోత్రు శివుచర
ణాద్వయపూజకుని నప్పనం బ్రథిత(య)శున్. ౪

చ. అమలశకాబ్దములు గరసహస్రశరక్షితిసంఖ్య(గా)ంగం బ
ద్యము సితపక్షకై వతిథి నారు దినంబున నుత్తరాయనం
బమరిన సంక్రమాణమున నప్పన శెట్టె నఖండదీప ము
త్తమం దమ రేకువ్రాలకశికారు మొప్పి వెలుంగుచుండంగాన్.

S. I. I. Vol. VI. No. 225.

1. హై- అని చదువవలయును.
2. రవణీయం- ,,

# మంత్రి భాస్కరుఁడు

మంత్రిభాస్కరుఁడు మహాప్రసిద్ధుఁడగు తిక్కన సోమయాజికి పితామహుఁడు. తిక్కన నిర్వచనోత్తర రామాయణమున, నితనిఁ గూర్చి యిట్లు చెప్పియున్నాఁడు :

గీ. సారకవితాభిరాము గుంటూరి విభుని
మంత్రిభాస్కరుఁ మత్పితామహునిఁ దలఁచి
నైన మన్నన నెయ్యి లోక మాదరించు
నేఁటి నాకృతి గుణములు వేయుచేల

తిక్కన కృతి పొందిన దశకుమారచరిత్రమున కృతికర్త యగు కేతన నితని నిట్లు ప్రశంసించినాఁడు :

శా. శాపానుగ్రహశక్తియుక్తుఁ డమలాచారుండు సాహిత్యవి
ద్యాపారీణుఁడు ధర్మమార్గపథికుం డర్థార్థిలోకావన
వ్యాపారవ్రతుఁ డంచుఁ జెప్ప సుజనవ్రాతంబు గౌరీపతి
శ్రీపాద ప్రవణాంతరంగు విబుధశ్రేయస్కరున్ భాస్కరున్.

ప్రస్తుతము భాస్కరరామాయణ మను పేరఁ బరగుచున్న గ్రంథములో, ఆరణ్యకాండ మీతని కృతి. తాళపత్రప్రతుల పరిశీలనము వలన అయోధ్యాకాండమును, బాలకాండమును గూడ నీతని కృతములే యని నిశ్చయింపవచ్చును. ఏగ్రంథమైన నేకకవికృతమైనచో, నాశ్వాసాద్యంత పద్యము లొకరీతిగా నుండును గాని యొకచోట, సంబోధనలును, వేఱొకచోట విభక్త్యంతములుగాను నుండుట యసంభవము. నేటి ముద్రితభాస్కరరామాయణప్రతులలో, నరణ్యకాండము, విభక్త్యంతములతోను తక్కినకాండలు, సంబోధనలతోడ నుండుటయే, యందలి రచయితలు వేఱని నిర్ధారితమగుచున్నది. అయోధ్యాకాండాంతమున నేఁడు ముద్రితప్రతిలో గల సంబోధనలకు మాఱుగా, విభక్త్యంతము లున్నపద్యములు తాళపత్రప్రతులలో లభించుటయు,

యా కాండాంతము మంత్రిభాస్కరునిదే యనుటకు సాధకము. ఇట్లే బాలకాండాంత పద్యములుమూడునుఁ బోయినవి. మరియు నారణ్య కాండాంత విశ్వక్త్యంత పద్యములును, తిక్కన నిర్వచనోత్తరరామా యణము నందలి యష్టమాశ్వాసాంత విశ్వక్త్యంతపద్యములును నొక్క రీతిగ నుండుటయు పై మంత్రిభాస్కర కర్తృత్వమునకు సాధకము లగు చున్నవి.

మంత్రిభాస్కరుఁడు క్రీ. శ. 1190-1220 ప్రాంతముల నుండిన వాఁడు. ఇతఁడు రచియించిన రామాయణభాగము, మూలానుసరణముగ లేదు, కథావిషయము పర్వములు స్వీకరింపఁబడినవి. కాఁబట్టియే మరి నూతేండ్లకు వెనుక యనఁగా క్రీ. శ. 1310 ప్రాంతములో నెఱ్ఱాప్రెగడ "వాల్మీకిభవ్య వచోవైఖరిని" రామాయణము తెనుఁగున రచింప వలసిన యావశ్యకత యేర్పడినది. ఎఱ్ఱాప్రెగడ రచనకును మంత్రిభాస్కరుని రచనకును భేదమున్నది. భాస్కరుని రచనము సంస్కృతపద ప్రాయికము, ఎఱ్ఱన రచన సంస్కృతాంధ్ర సమానపద విశ్రుతము. ఎఱ్ఱన రామాయణమునకు వెనుక, అసంపూర్ణముగ నున్న మంత్రిభాస్కరుని రామాయణమును, హుళక్కి భాస్కరాదులు పూరించిరి. ఈ మంత్రిభాస్కరునిఁగూర్చి సవిమర్శముగఁ జర్చించి యాంధ్రకవితరంగిణి రచయితలు పై భాస్కరుని కర్తృత్వమును, భాస్కరాదుల పూరణ మును సోపపత్తికముగ సమర్థించిరి. చూ. ఆంధ్రకవితరంగిణి. నాలుగవ సంపుటము. మంత్రిభాస్కరుఁడు. 128పుట, (67-140పుటలు.)

భాస్కరరామాయణ మేక కర్తృకము కాదు. ప్రారంభించిన కవి పేరును, పూరించినవారి పేరు నొకటియగుటచే యీ కలవరమునకుఁ గారణము. హుళక్కిభాస్కరుఁడే గాని మంత్రిభాస్కరుఁడు రామాయణ రచయిత కాఁడనుట యాకాలకావ్యమును నిర్మించుట సందియము. ఉప లబ్ధ శాసనచరిత్రగ్రంథ పరిశోధనలవలన, మంత్రిభాస్కరుని కర్తృత్వము నిరూపితమైనదియు, వాఁడు ప్రాచీనకవులలో నొక ప్రసిద్ధకవి యని స్థిరపడు నదియే నాయాశయము.

## అయితమసెట్టి క్రీ. శ. 1201

ఇది ద్రాక్షారామమందలి భీమేశ్వరాలయములోని ఒక స్తంభముమీద చెక్కఁబడినది. (S. I. I. Vol. V No. 179.)

చ. సురగంగమ్ము1పై శ్యనిధి భట్టిపురోత్తము ప్రోలిసెట్టి కం
బురుహాననా ప్రోలమసుపుత్రుఁడు యాయితమసెట్టి సెట్టి శ్రీ
పురిపురంబు క్రిష్ణనకు సంద్ధియ3దీపము శాశ్వతంబుగాం
బురశరశైరవాత్రశశిభూరిశకద్వయముల్ ఉవ్విగాపవర్షాంగానా.

దీని చేకొని కన్నమపండితు సనుసపండి(తు)లు కొనసంగ్గలవారు.

## వాసమ క్రీ. శ. 1201

ఇది ద్రాక్షారామమందలి భీమేశ్వరాలయములోని ఒక స్తంభముపై చెక్కఁబడినది. (S. I. I. Vol. V No. 165.)

చ. పురశరశైరవాత్రశశిభూరి శకాబ్దములొప్ప శాంద్ర్యమాసి(న్)
పురిపురంబులో నిలిపెసంధియదీపము పున్నిపెట్టికిం
వరుణియఘుంట పాలపురి దారమకును(న్)ఫలమొంద ఏరిటిని(న్)
వరుసతయైన వాసమ్మధువంబుగ శాశశితారకంబుగాను(న్).

ఈ సంధ్యాదీపము చేకొని కన్నపండితులు నామవయు రెండు సంవత్సల వదసంగ్గలవారు.

శా. శ. 2.24.

---

1. ఇంగ్లీషుగ్రంథమున లేదు.
2. 'శ'కు బదులుగా 'స' ఉండిన బాగుగానుండును.
3. సంధ్య—అని యుండవలెను. దీపదాన సంబంధమైన పద్యము గ్రహింపవలెను.
4. శకాబ్దము— అని యుండవలెను.

## వాసమ క్రీ. శ. 1202

ఇది పశ్చిమగోదావరీమండలములో ఏలూరుమసీదులో నొక స్తంభముమీఁద చెక్కఁబడియున్నది. S. I. I. Vol. N No. 163.)

చ. చిరముగ ఘంటసాల తొలిసెట్లపుగోత్రము పెన్నిసెట్టికిని
సరసిజనేత్రి దారమకు సత్పుత్ర వాసమ పెట్టెం బద్మిని
పురమున సోమనాథున కపూర్వముగా నిరుసంధ్యదీప మా
సరసిజగర్భవక్త్రశరచంద్రశశాంకశకాబ్దసంఖ్యలను.

## చంద్రదేవుఁడు క్రీ. శ. 1209

ఇది పశ్చిమగోదావరీ మండలములో ఏలూరు మసీదులో నొక స్తంభముమీఁద చెక్కఁబడియున్నది. (South Indian Inscriptions Vol. V No. 177.)

సీ. శశిరామరుద్రశకసమములం గేశవ
మం(డ్ర)లేశ్వరుబంటు మహిమ వెలయ
చం(ది)రు[1]దేవుండు దండ్డమాంబికకును
శ్రీయుతు గెడ్డిమనాయకునికిం
గాం[2]పుత్రుండు గోమరుగాం దనభార్య
మువ్వమకును ధర్మువొవ్వచుండ
సం[3]ధ్యయదీపంబు శాశ్వతంబుగం బెట్టెం
గొలనిసోమేశున కెలమి వెలుంగం

చెలువుగాంగ దీనిం జేకొని కన్నన
పండితుండు నడపుచుండువారు
పెడంగుగా నాచంద్ర[4]
తారకముగ నెల్లవారుం బొగడ.

---

1. చందిరు అన్నచో ఛందోభంగ మగుచున్నది- సరియైన పేరు తెలియదు.
2. గూరిమి- అని యుండవచ్చు.
3. సంధ్దియ " ఇది సంధ్యాశబ్దభవము.
4. ఈపాదములోఁ గొంతభాగము లుప్తమైనది.

# రేవన శ్రీ. శ. 1209

ఇది గంజాముమండలము శ్రీకాకుళముతాలూకా శ్రీకూర్మములో కూర్మేశ్వర స్వామియాలయము ఉత్తరగోపురగది కుడిప్రక్క స్తంభముమీఁద చెక్కఁబడియున్నది. (South Indian Inscriptions Vol. V No. 1256)

సీ. గగనగుణాత్మేందుగణనశకాబ్దము
లు1 నసం చైత్ర2సితషష్ఠిశశిదినమున
సకలసురాసురేంద్రానమ్ర(ము)కుటాగ్ర
సద్రత్నరంజిత(చ)రణుండైన
కూర్మనాథునకు సద్గుణి మాపగాము
శాసనుం డుపమ(న్యు)సన్మునివరేణ్య
గోత్రుం డేతమనాయకునకుం గంగెమకునుం
దనయుండు వంశవర్ధనుండు ధర్మ

విదుండు రేవన ఒంబర వెల్లినాగ
బంద్దమున విల్చి పెంట్టెండు నం(ట్టి)3పాలకు
దెలుపు మిగుల నఖణ్డప్రదీపమునకుం
నరంగాం బెట్టె నాచంద్రతారకముగ.

# కోటముమ్మడి దేవుఁడు శ్రీ. శ. 1212

ఇది గుంటూరుజిల్లా గుంటూరుతాలూకాలోని ఇప్పటము గ్రామములోని మల్లేశ్వరస్వామియాలయము యెదుటనున్న యొకరాతిమీఁద నున్నది. (A. R. 88 of 1917,

సీ. శ్రీశకరాజాబ్ధిశేకనత్సరములు
పురరామచంద్రభూపరిమితముగ

1. లే. అని యుండవలయును.
2. సనంచైత్ర- ,,
3. ఈశబ్దము రూపము సందేహాస్పదముగా నున్నది.

సమరంగ్గం బొమ్మ్య మాతంగముల వంచ్చ్యతేం
గములా త్తదియమున విమలధమ్మ్మ
మతి గ్రివచారిత్ర మతి కెన్క గండ్డభా
వతిమతుం డ్డాదాయమతి దలంచి
సమ్మ్రతుండై కోట మున్మ్రదిదేవ
రేంద్రుండ్డు విభవమున రేంద్రవ్రతుం

దళితమార్త్థధమ్మ్మవిభవశౌర్య్యాన్నతిం
జనరి తెలుంగ నిచ్చ మనుచరిత్రుం
డనని దేవతతిక్కి భువి దాన మెవ్వ్రడం
దరణిరజనికరమతారకముగ.

## కోమ్మన శ్రీ. శ. 1278

ఇది పశ్చిమ గోదావరిమండలములో ఏలూరితాలూకాలో ఒక స్తంభముమీఁద చెక్కఁబడియున్నది. (S. I. I. Vol V No 178)

క. నరసిమ్హరి వ(రా)ర్వ్యత్రంబై
శరవార్ధిశశాంక భూమిశకమెయినీను
స్థిరుండగు వయవకోము(మ్మ)న......

(అసంపూర్ణి).

శా. శ. 2.30.

## కసది సూరమదేవి క్రీ. శ. 1209

క. శకవత్సరములు మహీగుణమ్ముధన్యాగం చైత్ర కృష్ణప
క్షకరథిం సంక్రాంతిని సంక్రమణంబున చెల్వుమారిచే
నికి వరరామనాముకు నెమ్మిం బ్రబీనము గేరవల్లభో
త్సవమతిం బెట్టె దాం గసది సూరమదేవి లభింద్ద మున్నతిని.

శ్రీ మన్మహామండలేశ్వర కోట కేతరాజుల భోగ స్త్రీ గసది సూరమదేవులు శకవర్షంబులు ౧౧౩౧ గు నేంటి చైత్ర బహుళ బుధ వారమున విషువసంక్రాంతియందు దమతల్లి యమరసానికి ధర్మార్థముగా చెల్వ- (అసంపూర్తి.)

E. P. 554 of 1926.

## బచ్చనార్యుడు.

క్రీ. శ. 1218 ప్రాంతము

శా. శ్రీమంతుండగు బచ్చనార్యుడు ప్రభా శ్రీరమ్య శ్రీరాముం దే
రోమ్యత్వం దగు నన్నపోతి దయుం గాంచుం గాక నిత్యంబు మ
ప్రాకారాధిత పాదపంకజ సముద్యత్పుందరుం డైన శ్రీ
భూమాధిపుం దక్షిణ సత్ఫలము లావ్యం ప్రీతితో నిచ్చెదున్. ౧

దీనితరువాత సీసపద్య మున్నది, గాని, శిథిలమైనది. దానియంత మునగల యెత్తుగీతి—

ప్రస్తుతంబుగా విలిచి గోపాలదేవు
నకు హితమునకు నాచంద్రతారకముగాంగ
చెరపోగంబుగా నిచ్చె శ్రీయుతుండు
బచ్చనార్యుండు ముద్దు గోరాంధభూపు.

E. P. [illegible] of 1926

## ఓపిలిసిద్ధి క్రీ. శ. 1234

శా. శ్రీమత్కౌస్తుభరత్న భూషణరుచి శ్రీరమ్యవక్షస్థలుం
డామందారలతాంతదామనవదివ్యామోదపాదాబ్జజా
తామేయామరసింధువారిశ్రితపూతాసేవ[1]లోకుండు నాం
గా ముల్లోకవిభుండు సక్రికలం జైక్యవ్యాప్తి దా నాద్యుండై.

ఉ. ఆతరిదాల్పునాభిదళితాబ్జమునం దుదయించె బ్రహ్మ సం
ప్రీతిగ నావిరించికి మరీచి జనించె మరీచి కశ్యపా
ఖ్యాతుండు పుట్టెం గశ్యపుండు గశ్యపుండు[2] దనుమునికుద్భవించె లో
కాతతరమ్యమూర్తిగ మలాప్తుం డనూయ్యంశు
వంశకర్తయై.

మ. ఘనుఁ డాసూర్యునకవ్వయాది)జుండనంగారాజధర్మాంబరా(ం)
వనుపై శాశ్వతరాజయోగమున నొందం బుట్టె వైవశ్వతుం[3]
డనఘుం డాతని కుద్భవించె మను వుద్యద్వేదశాస్త్రార్థసం
తతనిజాచారసమస్తధర్మనియశాస్త్రప్రౌఢిశాచార్యుండై. 3

గద్య. ఇట్టి మనువంశంబున నిక్ష్వాకు పుట్టె నిక్ష్వాకువంశంబునం గకుత్స్థుండు పుట్టె నాతనికిం బృథివి దనపేరం జేసినం బృథుండు[4] పుట్టెం బృథువంశంబున మాంధాతృండు పుట్టె మాంధాతవంశంబునం బురుకుత్సుండు పుట్టెం బురుకుత్సువంశంబున సాగరంబు దనపేరం జేసిన సగరుండు పుట్టె సగరవంశంబున దిలీపుండు పుట్టె దిలీపవంశంబున భాగీరథి దనపేరుగాం దెచ్చిన భగీరథుండు పుట్టె భగీరథవంశంబున నతీతానాగతవంశకర్తయైన రఘువు పుట్టె రఘువంశంబున నారాయణావతారుండైన శ్రీరాముండు పుట్టె శ్రీరాము

1. సేవ-అని యుండవలయును.
2. కశ్యపుండు- ,,
3. వైవస్వతుం- ,,
4. చేసిన పృథుండు-అని [illegible]

వంశంబున నలుచక్రవర్తి[5] పుట్టె నలునికిం బుండరీకుండు పుట్టె పుండరీకవంశానుక్రమంబున నాతిరాజులకంట్టెం బ్రసిద్ధుడై కరికాలచోడచక్రవర్తి పుట్టె[6] నాతనివంశంబు కరికాలవంశంబునాం బేరుగొని చతుస్సాగరపరియంత్రమహీచక్రంబు నిర్వక్రంబుగా వాలివాతం బాలించ్చి-

క. కరికాలచోడనరపతి
వరగంగా నిజలాంఛనములు బలువిడి హిమవ
ద్గిరితటముల వేతుమహీ
ధరతటములు నిలిపెం జక్రధరతుల్యుండై. ౪

క. కావేరిదరులు గట్టంగ
వేవేవల్లవుండు దనదు పెట్టికి రామిని[7]
దావాని నుదిటికను వోం
గావడిం గరికాలవిభుండు గాలం దుడిచెను. ౫

క. ఇనుపాదము లర్చింపంగం
జనుచో(ం)జని అర్ఘ్యమంత్రజలపాత్రలు దా
వినువీధి నాంగం బంచ్చెను
ఘనముగం దనయాన వొడిచి కరికాలుం డిలను. ౬

క. అట్టి కరికాల్యనిపతికిం
బుట్టెను మహిమానచోడు భువినతనికిం దాం
బుట్టెని గరికాలుండు సిరి
కట్ట ననుగులుం దొండమా(నఘు)నదశవమ్మగాలు. ౭

క. ఆకరికాలనరేంద్ర
ప్రాకటవంశమునం బుట్టె భాస్కరకులర
త్నాకరచంద్రుండు రిపునిప
భీకరుం డధికుండు చోడబిజ్జన బిరుదై. ౮

5. నలచక్రవర్తి అనియుండవలయును 7. రామిగా అని యుండవలయును
6. చతురాంత్ర- ,,

క. రూపిగ విజ్జన మహారం
జాపితభూవరుల శిరము లసియుధయుం జెం
దాడుచుం గదశ్యము లిరువది
పదున్నంగం జాపిచ జయమహావల్లభుం డై ౯

క. బల్లహాలో భువవిజ్జన
క్ష్మాటకమునకు వచ్చు పాయుం బట్టినం గని యా
బల్లహాలుం డిచ్చ్చె గుణాంకము
గొల్లభిగాని జనులు గండగోపాలుం డనను. ౧౦

క. దండి (జగ)దొబ్బ గండండు
గండరగండండు వీరభుని విజ్జన యు
ద్దండుండు దాం బదుమువ్వుర
గండం దనుధార నిలిపెం గటకములోనను. ౧౧

చ. త్రిబిరుదనం జన్నయా కలుంగు విజ్జనమునుమంతు[9]మల్లి దేవం డ
చ్చెరు వగుచున్న పాత్రపియ చెన్న గుపీడుగ వాలి పాకనాం
డిరువదిరెండుకా వేయిం జననేలుదు బల్లహాలుదండ్లు గల్చిత
శ్క రివరకుంభమా త్రి కలరాజతిం బూచ నిజాసిపుత్రికను. ౧౨

చ. అతనికిం బుట్టి రొప్ప మధురాంత్రి పాత్రపిచోడసిద్ధిభూ
పతియును మల్లి దేవండును కాపాలవరా క్రమ విక్రమక్రములు
నతనరనాథ భా[10]రవణస్థిర పాదనరో జవై భవులు
వితతసముద్రకాంచి పరివేష్టితభూపరిరక్షణక్షములు. ౧౩

క. ఆ ధరం బాత్రపి[11]సిద్ధినరే
శ్వరునికి నుదియించ్చి భూమి జన నేలిరి స
చ్చరితులు పాత్రపిసోమే
శ్వర[12]దేవండు మల్లి దేవవసుధాధిపుండను. ౧౪

---

8. క్షల్లటమున-అని యొండొకవలయును.
9. మన్నంతు. "
10. భూ- "
11. బా త్రపి-అని యొండొకవలయును.
12. సోమేశ్వర- "

ఉ. శ్రీ భూవధూటిక్రొం దై మరుగుపా ర్థకసుద్ధి దమ్మ్యాముల్లిలా
శ్రీవరితిని నడు న్నియగతీవతిని నడు బుధ్యుబివ్వి కా
కావరివృక్ష్య 13 త్రోటలు భూజాలంపు తైలు నైన గొంట్లకు
తెల్కపలిసిద్ధియను గుంటసముద్ధరణం దగువల్లి క్షేమంబగున్. ౧౩

క. క॥ అహా ర్తకపోమూర్త్యెర14
భూర్థతికిం దమ్మ్య వల్లి భూపాలక క
తెల్కపలిసిద్ధికి దమ్మ్యందు
దీపితకీర్తి వల్లి దేవుండు వెలిగెను. ౧౪

చ. శ్రీ వరగిన వల్లి దేవజసపాలుండు పా ర్తకిచోదనంక శ్రీ
ధరుం డివవంశక ర్తా యనంగాం గడు వాలి విరోధరాజసం
హారుఁడు దొంటరారల శ్రీయం దగుపా ర్తవిరాజధాత్రిగా
ధర వెలయించె విదితంబగు తావువరాక్రమంబునను. ౧౫

క. ఆవల్లి దేవునిం గుం
భామారికంబు పుణ్యభాగిని గౌరీ
శ్రీమహాదేవిం బుట్టిం ద
పోమహిమ ఫలమ్ము దాన పొడ నైవగతిని. ౧౬

క. ఇనుం డుదయ మైన యట్ల
మ్మను వుదయం బై వయట్లు మేటి రఘురాములు
జనియించ్చినట్లు గులవ
ర్ధనుం డోలిసిద్ధివిభుండు దానుదయించెన్. ౧౭

మ. శ్రీ కరిశాలో త్తమరాజవంశముసం దా గౌరీమహాదేవికిం
సురభులు కల్పకుజాతముల రజనదితో(యంబు)15నం త్తముజాలు
ధరసేనా శ్రీకిం బుట్టెన్ యన జగదాంక్షుం డై 16యంతద్ధ దీ
నుర తెల్కపలిసిద్ధివల్లభుండు గమ్మాంతమ్ము మన్మాగర్వంగా17ను

13. భూవధూ అని యుండవలయును 16. జగద్దానావిద్యుత్రై అని యుండవలెను
14. హోమీశ్వర " 17. గమ్మాంతమ్ము " "
15. ............ యుండ వలెను.

ఉ. ఓపిలిసిద్ధివల్లభు నయోన్నతుం [illegible] చక్రవర్తి కా
ర్యాపరిరక్ష రాజులని [illegible] భువనా [illegible] శ్రీ
లావరిపూర్ణ18 [illegible] మూర్తి [illegible]
కా19 [illegible]

## ముసునూరి శాసనము

క్రీ. శ. 1230-31.

సీ. స్వస్తి శ్రీశక సంవత్సరంబులు
శరశరరవిరసంఖ్య బరగ ...
... ఫల్గుని గమలారి దినమున
గండగోపాలుం డఖండకీర్తి
తిరుకాళ్తిదేవ భూవరుని రాజ్యంబున
మురణపురాంగనావరుఁడు సకల
శిష్ట రక్షణ—గలట్టికరారు మన్మ
రాముండు సద్గుణరంజితుండు
నేత యీమునుండు గ్రామందాటి చెరువునందు
భాగములు రెండు గండగోపాలునకును
మంత్రి కేతను దొశపాలు మానుగా
దశసమర్పణగా నిచ్చె దదయకుండ.

శ. శ. 1152. క్రీ. శ. 1230-31. ఇది తిరుకాళత్తి రాజ్యము
చేయుకాలమున కోదండరాముడు మురణపురాధిపతి ముసునూరి గోపాల
స్వామికి దీపదానము చేసెను.

N. D. I. Vol. II. (Kavali) 45. Page 745-746

18. [illegible] యుండగలయును.
19. [illegible]

# అయితాంబ

క్రీ. శ. 1228

ఇది [illegible] స్తంభముమీద చెక్కబడియున్నది. (S. I. I. Vol. V No. 192)

సీ. శ్రీరమ్యమగుపరసీపురి సోమేశ్వ
రునకును విష్ణుదేవునకు భక్తి
యమరంగ్గ నిరుసంధ్యలయందు నెంతయు
వెలుగంగ్గ ధారుణి వ(ల)యనాయం
దగు గోకర్ణాధీశు నరిద శ్రీగు(ణ)పూండి
గోకర్ణదేవునకును ముదమునం
బ్రాసాద మెత్తించి బహుధర్మకార్యములయందు
వరగిన మల్లా(ంబ) పరమపు(త్రి)

శాకవసాయకక్షమాధరా(మ)సంఖ్యం
గార్తికము శుద్ధశివతిథిం గాంత్రిపురాంతకం
దగుగదాధరదేవు మైతమాంబ
(స)ంధ్యాదీపంబు లోగిం బెట్టె సాశ్వతముగ.

క. అంబరశరశివసంఖ్యం బ్రి
యంబకవ...లకు దయామతితో నై
తాంబ పరసీపుర...
దం బమరంగ సంధ్యాదీప తతిపెట్టె.

40.

# రేచర్ల కాటండు

## క్రీ. శ. 1285

ఉ. శ్రీమదమానదానజలసేవకుం బాయక ప్రేమయుమట్పద
స్తోమవినాదము న్విమచు నూరెల నెప్పుడుం బ్రస్తుతించు సి
ద్ధామరకోటికి న్వరదుండైన గణేశుండు మస్థిరస్థితిం
గామనమానమూర్తి యగుకాటయ కీవుత దిష్టసంపదల్. ౧

క. చరణసరోరుహరాగ
స్ఫురణన్మహిమనిశిరంబు వొలువుగ సంధ్యా
భ్రరుచి నెనయ నొట్టిన స
త్కరుణాన్విత దుర్గి వరము గాటయ కొస(o)గు౯. ౨

క. ఉరగేంద్రదిగ్గజములకుం
బరమాశ్చర్యముగ నాతపత్రమువోలె
న్ధర నెత్తిన కిటివరుం డగు
హరి గాటయ కీవుతను దయామతి శుభముల్. ౩

క. దేవాదిదేవుం డమిత
స్థావరజంగమమయుండు సర్వేశుండు గౌ
రీ(వ)రుం డనవరతంబును
నీవుతం గాటయకు దయ నభీష్టఫలంబుల్. ౪

క. హరిదశ్వుం డచ్యుతశం
కరమూర్తి త్రయీమయుండు కమలాప్తుండు భా
స్కరుండు ద(యం గాచుచుండెడం)
గరుణారసపూర్ణ్ణహృదయుం గాటయుం బ్రీతిని. ౫

స్వస్తి శ్రీమదపారపారావారపరివృత మహీతలంబున సకలజన
వినుతం బగునంధ్రదేశంబునకు (వి)భూషణం బైన [illegible]

యనుపురవరంబు నిజరాజధానిగా నొప్పుచున్న కాకతి భూపాల క్రమంబున జనవినుతయశోవిలాసుండును జయలక్ష్మీనివాసుండును నై యదుద్భవరేంద్రసుపుత్రుండును సదారాధితశ్రీ స్తుతుండును విబుధ జనవనవసంతుండును రమణీయ్యాపీమంతినీజయంతుండును సకలజన మనోరంజనుండును పరాతిరాజమదభంజనుండును శరణాగతరాజ శరణ్యుండును వినతాఖిలరాజవరేణ్యుండును ధైర్యామరసానుమం తుండును దు(రం)గమరేవంతుండును సత్యహరిశ్చంద్రుండును విశ వామరేంద్రుండును నైన గణపతిదేవమహీనాథునకుం బ్రధానియై-

క. కవనావలధీరుండు జన
వినుతచరిత్రుండు గార్యవిదుం డినతేజుం
డనఘుండు గుణనిధి బెజ్జయ
తనయుండు బుధదీనభానుతనయుం డనంగాన్. ౬

మ. ప్రతిపక్షక్షితిపాలకుంజరమదప్రారంభసంరంభ ము
ద్ధతబాహానిహితప్రచండనిశితోద్యత్ఖడ్గధారానఖా
హతి భేదించి యఖర్వబలశౌర్యస్ఫూర్తిం గంఠీరవా
కృతియై (నన్నుత)కీర్తి దాల్చి వెలసెను రే(చెర్ల)రుద్రుండిలన్. ౭

సకలజనవినుతయశుండును గుణగణాలంకారుండును నైన కా మిడ్డితి(ం) సౌభాగ్యసౌందర్యచాతుర్యంబులు గలిగి పరగిన పరమపతివ్రతయైన బెజ్జమాంబకుం బ్రియనందనుండును ననవరత ధర్మానమేతుండును పతిహితాచరణుండునుం గాకతిరాజ్యభార ధౌరేయుండును సద్గుణప్రఖ్యాతుండును నతులబలపరాక్రమసము న్వితుండునునైన రేచెర్లరుద్రనకుం బ్రధాని.

క. కులతిలకుండు వసుధామర
జలధిసుధాకరుం డశేషజననుతచరితుం
డలఘుండు రిపుతరుదావా
నలుం డనంగా బరగె రాజనాయకుం డుర్విని. ౮

లాక్కొరలోని పిరళటావలి వధించి గోధుమకూరి తలకొంచి ఉప గిరి సాధించి వడిరాయనిం దొలి బాహుబాహుభీమేశ్వరదేవర కప యదీపంబు లునిచి ధర్మసమేతుం డైనరాచినాయకుని ధర్మ (పత్నియు)నుచార్లియు వనితాలలామయు నైన రవ్వ(మాంబయు) సుపుత్రుండు.

క. హరునిధిగంభీరుండు సు
స్థిరతేజుండు వంశశేఖరుండు దయా
కరుండు బుధాంబుజదళకర
కరుం డని వన్నెంపనొప్పుం గాటయధాత్రిని. ౯

పిల్లలమఱ్ఱి శాసనములందు. Hyderabad Archaeological Series No. 3, పు. శ. 1-59.

## ప్రోలినాయకుఁడు క్రీ. శ. 1244

ఇది గుంటూరుమండలము బాపట్లతాలూకా కొమ్మూరు కోటికాశేశ్వరస్వామి ఆలయమున గలదు.

సీ. శ్రీయుతవరాగ్రోమ్ముటియగ స్త్రీశ్వర
విభువకుదీపంబు వి స్తరిల్ల
నొరగుదీపావళి వసుధలో...ంచ
నగరీశ్వరస్వామి క త్రిచేతోడ
పురుషనిదానుండు సురరాజసద్విశుండు
ము త్తియనాయుంక్కు పౌత్రుండ...
బలుంధరివీరుల ఖండించి (పే)ర్కొన్న
నాగినాయకు ప్రియనందనుండు
అతులధర్మమూర్తి అనుపమ(సి)తకీర్తి
కొండమాంబసుతుండు కో(టి)తోడ
ప్రోలినాయకుండు వాల్చు(గా)దీపగం
బంబునిలిపె భువినింబ స్తుతింప.

A. R. 326 of 1922. పు. శ. 233.

## గండవర శాసనము. క్రీ. శ. 1280-81

సీ. తనమదశాత్రవ దానవమురారి పల్లవ
వంశశేఖరుఁ డవనితనల్లు
తిరుకాళ్తివనుదతీశ్వరతిలకంబుచే
ప్రాభవశక్తి పేర్పడగ గొండ
వాడ నాగ్రామంబు వడసి యందొనరం ద
టాకంబు గట్టించి లోకమెఱుంగ
తమతండ్రి పేరిట దామవరంబను
పేరిడ యాయూరు ప్రీతినుదయ
కలవతీశ్వరదేవునకు చంద్రజలార్కతారకం
గా నిచ్చిన ధన్యాగన్న
తల్లి పెర మండపము రోధమ్మంగాను
ననంగ కట్టడి ప్రోలము వినుతి సేయు

Vol. ii. Nellore (15) Gandavaram 774-775

## దండనాయక మల్లినాయకుఁడు

క్రీ. శ. 1287

స్వస్తి సమధిగతపంచమహాశబ్ద మహాసామంత మహాసామంతాధిపతి మహాప్రచండదండనాయక పదవిరాజమానులైన శ్రీ మహా(దం)డనాయక మల్లినాయకుంగు తమతల్లి కొమరమ దేవులకు ధమ్మ్రవుంగాం గ్రాంక ఐతీశ్వరమహాదేవరకు అఖండదీపానకుం బెట్టిన మేంకలు ౨౪।

(దీని తరువాతఁ గొన్నియక్షరములు భూమిలోఁ గప్పబడి పోయినవి.)

సీ. శకనిధిశరరుద్రమితశకసమభుమ్య
సితవసుతిధి సూర్యసుతదినమున
మకరసంక్రమవేల సకలధరాధినా
ధుండగుచోడని దండనాథుం
డనఘుండు మల్లన దనమాతగౌమరమాం
బికకు ధర్మ్మకవృగాంగం బ్రీతితోడ
కనకాద్రిధైర్యుండు (ద)ఖండవర్తిక సప్త[1]
వింశతిగారుల[2] వెలయనిచ్చి

గీ. అచల(పుత్రి)పతికి నైతీశ్వరాంకున
కమరగణసమర్చ్యదాంబు(జు)నకు
వరదునకుం ద్రిలోకవంద్యున కెత్తించె
దీప మఖిలలోక దీపకముగ.

## పాల్కురికి సోమనాథుడు

పాల్కురికి సోమన నివాసస్థలమునుగూర్చి, కులగోత్రములను గూర్చి, కాలనిర్ణయమునుగూర్చి చెలరేగిన వివాదము లన్నింటిని వివరించుట కిది యదనుగాదు. సంగ్రహముగా వానినిగూర్చి వివరింతుము.

### నివాసస్థలము

బ్రౌనుదొరవారి కాలమునుండియు పరిశోధకు లందఱును సోమనాథుని నివాసస్థానము నేటి తెలంగాణా ప్రాంతమునందలి పాల్కురికి యని నిరూపింపగా, నొక్క నారాయణరావుగారు మాత్రమే, సోమనాథుడు మైసూరురాష్ట్రములోని, తుముకూరు తాలూకాలో

1. పంచ- అని యుండవలెను.
2. గొర్లె- అని యుండవలెను.

పాల్కురికి అని ప్రతిపాదించినారు. దీనిపై పూర్వపక్ష ప్రతిపక్షము లేర్పడినవి. ఈ వాదమును పరిశీలించిన పూర్వము పోతన నివాసమును గూర్చిన ఓరంగలు—ఒంటిమిట్టవాదము స్మరణకు వచ్చు చున్నది. అన్యు లొంటిమిట్టవాదము నెవ్వ రంగీకరింపనట్లే, యీనాడు పాల్కురికి వాదము నెవ్వ రంగీకరింపలేదు. ఇంతకు సోమనాథుఁడు కన్నడదేశమున తెనుఁగుదేశమునకంటె విశేషప్రసిద్ధి గడించినవాఁడుగదా! అతని నెందఱో కన్నడకవులు స్తుతియించి యున్నారు. అతఁడు నిజముగా కన్నడదేశస్థమైన పాల్కురికి గ్రామనివాసియగుచో నొక్క కవియైన యాతని పాల్కురికి సోమనాథుఁడని పేర్కొనలేదు. ఇదియొకటియే యతఁ డా ప్రాంతమువాఁడు కాఁడని నిర్ణయించుచున్నది. నేటి తెలంగానా ప్రాంతమున పాలకుర్తియే గాని పాల్కురికి లేదు. కురికి, కుర్తి పర్యాయపదములుగా వ్యవహృతములగుట తెలంగానా ప్రాంతమునం దంతట గలదు. మఱియు సోమనాథుఁడు తొలుత గోదావరీ మండలమున దాక్షారామ నివాసియగు మల్లికార్జున పండితుని సంప్రదాయము వాఁడు. కన్నడదేశమున ప్రసిద్ధినొందిన బసవని వృత్తాంతమే తెలియనివాఁడు. సోమనాథుఁడు కన్నడదేశమున పాల్కురికి వాస్తవ్యుఁడైనచో, బసవని చరిత్ర నాతఁ డితరులవలన తెలిసికొన నగత్యము లేదు. అతఁడు కన్నడభాషలోనే బసవపురాణము వ్రాసియుండును గాని, తెనుఁగుభాషలో మొదట వ్రాసియుండఁడు. బసవపురాణాది గ్రంథములు ప్రజాసామాన్యమున మత ప్రచారమునకై రచితములైనవి గదా! సోమనాథుఁడు తెనుఁగుదేశమువాఁడు కావున, తెనుఁగుభాషలోనే మొదట నా గ్రంథము రచించియున్నాఁడు. ఆ వెనుక కన్నడభాషలోనికి ననువదింపబడుటయు గూడ పాల్కురికి వాదమునే బలపఱచు చున్నది. సోమనాథుని నివాసస్థలము—నేటి తెలంగాణాలో. ఓరంగలు పట్టణమునకు పంధ్రెండు కోసుల దూరమున నల్లగొండజిల్లా, జనగామతాలూకాలోనున్న పాలకుర్తియను పేర నొప్పు పాలకురికే గాని వేఱుకాదని సిద్ధాంతము.

## కులగోత్రములు

సోమనాథుఁడు, జంగమశాఖీయుఁడా, ! ఆరాధ్య బ్రాహ్మణుఁడా, ? అను వాదమును పరిశీలింతము. కులగోత్రములు చెప్పుకొనిన కవులగూర్చియే, యీతఁడు నియోగియా ? వైదికియా ? అని చర్చలు తెగకుండ నున్నప్పుడు, తన కులగోత్రములే చెప్పుకొనక, విలక్షణముగ, వీరశైవ సంప్రదాయా నుసారముగ వ్యవహరించిన సోమనాథునిగూర్చి, వివాదములు విస్తరిల్లుటలో వింత యేమున్నది ? సోమన తాను మాత్రము భృంగిరిటిగోత్రుఁడనని చెప్పియున్నాఁడుగాని, బసవన పండితారాధ్యులకు నే గోత్రమును చెప్పలేదు. జన్మముచే బ్రాహ్మణులైనప్పుడు వారి కేదో గోత్రవ్యవహారము తప్పదు. సోమనాథుఁడు చెప్పకపోయినను, పండితుఁడు గౌతమ గోత్రుఁడని తరువాతి గ్రంథములు చెప్పుచున్నవి. పండితారాధ్యచరిత్రశ్రోత పాల్కురికి మారనామాత్యుడు హారితసగోత్రుఁడని సోమనాథుఁడే చెప్పియున్నాఁడు. అట్లే సోమనాథునికి గూడ ఆత్రేయమగు గోత్రముండియే తీరవలయును. అతఁడు జన్మముచే బ్రాహ్మణుఁడని యందఱంగీకరించినదే గదా ! ఇక, పరంపరాయాతమగు జనశ్రుతినిబట్టి యీతఁడు కౌండిన్య గోత్రజుఁడని తెలియవచ్చుచున్నది. మఱియు నా కాలమున జంగమ శబ్దము జాతివాచకముగాదు. శివభక్తులే జాతివారైనను జంగములే—నన్నె చోడకవి గురువు "జంగమమల్లికార్జునుఁడు", "భూసురకులతిలకుఁడు". "పాల్కుఱికి సోమనాథుని గురువగు తెలిదేవ వేమనారాధ్యుఁడు జంగముఁడే" యని పండితారాధ్య చరిత్రమున గలదు. కావున బసవన, పండితారాధ్య, వేమనారాధ్యులవలె, సోమనాథుఁడును 'భూసురకుల తిలకుఁడైన జంగముఁడే కాని వేఱుకాదు. కులగోత్రముల ప్రసక్తి లేని వీరమాహేశ్వరాచారము స్వీకరించిన వెనుక సోమనాథుఁడు, తత్సంప్రదాయము ననుసరించి తా నీశ్వరకులజుఁడననియు, భక్తిగోత్రుఁడనియు, పార్వతీపరమేశ్వరులు తల్లిదండ్రులనియు చెప్పుకొన్నాఁడు, మఱియు భృంగిరిటి గోత్రుఁడనియు గురులింగతనూజుఁ

దనియు ననుభవసారమునం జెప్పినాఁడు—తన తలిదండ్రులపేర్లు; విష్ణురామదేవుఁడని, శ్రియాదేవియనియు, బసవపురాణమున చెప్పియున్నాఁడు. ప్రథమగ్రంథమగు ననుభవసారమున గురులింగతనూజుఁడనని చెప్పిన సోమనాథుఁడు బసవ పురాణమున తండ్రి విష్ణురామదేవుఁడని యేల చెప్పెనో, యోచింపదగినది. ఇది ప్రజాసామాన్యమున ప్రచారము గావలసినది. సోమనాథుఁడిందు శైవమత దీక్షగొని వెనుకధరించిన నామమును చెప్పక, తన జన్మమునకు హేతుభూతులగు తలిదండ్రులపేర్లు చెప్పుట యాతని లోకజ్ఞతయేగాక, తలిదండ్రులయందలి యాతని పూజ్యభావముగూడ సూచించుచున్నది. భక్తితన్మయత్వము చేతనైన పండితారాధ్యచరిత్రమున, "మును బసవపురాణమున నెన్నఁబడిన పెనుపారు భక్తుల పెంపుదుకొంటుక" అని వారిని స్మరించియే యున్నాఁడు. కాఁబట్టి సోమనాథుఁడారాధ్య బ్రాహ్మణుఁడని యంగీకరించుటయే సమంజసము.

సోమనాథుఁడు తన గ్రంథములలో తన వృత్తాంతమేమియు విపులముగాఁ దెలుపలేదు. ఈతని దీక్షా గురువు గురులింగార్యుఁడనియు, విద్యాగురువులు, విశ్వనాథ వేమనారాధ్యులని మనకుఁ దెలియుచున్నది. వీరుగాక, కట్టకూరి పోతదేవర యను గురువునొద్ద నీతఁడు శాస్త్రతత్త్వము నెఱిఁగినట్లు "ఖ్యాతిచే సద్భక్తిగల కట్టకూరి పోతిదేవుని పదాంబుజ షట్పదుండ" అను బసవపురాణ పంక్తులవలనఁ దెలియుచున్నది. ఈతనికి చతుర్ముఖ బసవేశ్వరుఁడను కుమారుఁడు గలఁడని గ్రంథాంతరమువలనఁ దెలియుచున్నది.

## సోమనాథుని కృతులు

1. అనుభవసారము[1] :—సోమనాథుని ప్రథమ పద్యకృతియగు ననుభవసారము గోడగి త్రిపురారియను శివభక్తుని కంకితముగా రచిత

1. ముద్రితము. శ్రీ కంగపట్టణపు సుబ్రహ్మణ్యదేవర రాజపురంధ్రవరపు విద్యావిలాస ముద్రాక్షరశాల. 1916.
వ్రతము. ప్రా. లి. పు. భా. తి. 2044. తం. పు. 8.

మైనది. ఇందు కవితాగురువగు కరస్థలము విశ్వనాథునిగూర్చి ప్రశంస కలదు. శివభక్తిని వేదోక్తముగాను, శైవసంప్రదాయికముగను, సోమనాథుడించు నిరూపించినాడు. గురులింగ జంగమ శరణప్రసాద భక్తస్థలములు వివరింపఁబడినవి. గ్రంథము శ్రీ తో ప్రారంభించి మంగళమహా శ్రీ తో సంతరించుచున్నది. ఇందు సోమనాథుని వృత్తరచనావైశద్య మెఱుకబడుచున్నది. త్రిభంగి, క్రౌంచపదము, తరువోజ, వనమయూరము, మొదలగు విశేషవృత్తము లుపయుక్తమైనవి. చతుర్విధ కందమును పేర చిత్ర కవిత్వమును సోమనాథుడిందు పొందుపఱచియున్నాఁడు. ఇది నన్నెచోడుని యనుసరణమే. కందములలో ద్వంద్వప్రాస, త్రిప్రాసగలవి యిందు గలవు. ముద్రిత ప్రతికంటె నెక్కువగా పద్యములు నేడు లభ్యము లగుచున్నవి. ఈ రచనకాలమునకు సోమనాథుడింకను చతుర్వేదపారగుఁడు కాఁడు. తన కులగోత్రములు వీరశైవ సంప్రదాయము ననుసరించియే చెప్పియున్నాఁడు (శివకులీనుఁడు, గురులింగ తనూజుఁడు, భృంగిరిటగోత్రుఁడు) ప్రసన్నమైన యిందలి పద్యరచన సన్నయను తలపునకు దెచ్చుచుండును.

2. బసవపురాణముగూర్చి ముందు తెలుపఁబడును.

3. వృషాధిపశతకము[2]:—మల్లికార్జున పండితునిచే రచితమైన "శ్రీగిరి మల్లికార్జునా" యను శతకము ననుసరించి రచింపఁబడినది. 'బసవా, బసవా, వృషాధిపా' యనుమకుటముగలది. ఇందు బసవపురాణ వర్ణితమైన బసవచరిత్రము, మఱికొందఱి భక్తులచరిత్రము, సంగ్రహముగా తెలుపఁబడినవి. సోమనాథునకుగల బహుభాషా

2. భారతి—2 సం. 3 వ సంచికలో వ్యాఖ్యానము, శతకత్రయచరిత్రయందలి శ్రీ. శే. వంగూరి సుబ్బారావుగారి వ్యాఖ్యానము.

వృషాధిపశతకము—ఏడునూతుల ముత్తయ్య గారిచే 1884 లో ముద్రితము.
గం. సుబ్రహ్మణ్యశేఖర ,, 1914
శతక సంపుటము—ఆంధ్ర గ్రంథమాల 1926
[illegible], మద్రాసు. 1926

పాండిత్యము తెలియజేయుటకు సంస్కృతమున, అరవమున, కన్నడమున, మహారాష్ట్రమున (ఆర్యభాష) మణిప్రవాళమున, జాను తెనుఁగున పద్యములు గలవు. కొన్ని పద్యములలో శబ్దాలంకారాడంబరము హెచ్చుగా గలదు. ఏకైక మకుటము కలిగియుండి 108 చంపకోత్పలములతో రచింపబడుటచే మకుటనియమము, సంఖ్యానియమము గలిగిన శతకములలో, మనకులభ్యమైన వానిలో మొదటిదిగ నెన్నవచ్చును.

4. అక్షరాంక గద్య[3]:—

“ ‘అ’ కారము మొదలు ‘క్ష’ కారము వఱకు వర్ణసమామ్నాయమునఁగల యేఁబది యక్షరములతోను వరుసగా నీ గద్యపాద ప్రథమాక్షరములు గూర్పబడుటచే దీనికీ పే రొసంగబడినట్లు తోఁచుచున్నది ” ఇందు 52 పాదములు గలవు. ఇదిమాత్రా గణబద్ధమై యున్నది. అనుప్రాసనియతి పాటింపఁబడినది.

ప్రారంభము. శ్లో. జయజయ బసవాఖ్య
స్వామభూత్యైక సౌఖ్యః
... ... ... ...
అపిచ శివశృంగార ఓం
ఆదిపద విస్తార ఓం
ఇహపర సుఖాధార ఓం
... ... ... ...

సమాప్తి: హారగణ సితచ్ఛత్ర ఓం
ళళితకీర్తి కలత్ర ఓం
క్షరవిముఖ చారిత్ర ఓం
అక్షర స్తుతిపాత్ర ఓం

---

3. అక్షరాంక గద్య (ముద్రితము) ఆంధ్రపత్రిక. ఉగాది. శ్రీ విమర్శకాగ్రేసర బండారు తమ్మయ్యగారు.

శ్లో. అక్షరాది క్షకారాంత మక్షరో దక్షమాలికాం
ప్రసాదీ సోమనాథాఖ్యో బసవస్య కృపానిధిః.

౬. అక్షరాంక పద్యములు[1] :—

పద్య బసవపురాణకర్త పేర్కొనిన "అక్షరాంక గద్యపద్యములు[2]" అను పద్యపాదమందు 'అక్షరాంక గద్య' అక్షరాంక పద్యములును సూచింపబడినవి. అక్షరాంక గద్యమును చూచితిమి గదా! ఇది అక్షరాంక పద్యములను శీర్షిక క్రింద వచ్చును. ఇవన్నియు ఉత్పల, చంపక, మాలికావృత్తములు. ఇందు యతినియమము పాటింపబడక ఒక్క ప్రాసనియమమే పాటింపబడినది. అక్షరాంక పద్యములు సంస్కృత భాషలో రచింపఁబడినవి. సంస్కృతమున బహుళ ప్రచారములేని చంపకోత్పల మాలికాదివృత్తమున సంస్కృత భాష పొదిగింపఁబడు విలక్షణమైన సంప్రదాయమునకు దారితీసిన వాఁడు సోమనాథుఁడు.

ప్రారంభము: చ. అమితయశస్క అద్వయద ఇంద్రముఖ ఈశ్వర ఉగ్ర ఊర్జిత
క్రమఋణభంగ ౠచాహార ఌస్థిత ౡస్థిత ఏకరుద్రవం
ద్రమహితరూప ఓమితివదద్యుతి ఔర్వ్యలలాట అంబికా
సమరసభావ అఃకలిత వర్ణనుతం బసవేశ పాహిమాం.

సమాప్తము: చ. క్షరదురితక్రమా క్షయజనిస్థిత కారణ కారణా (క్షకా)
ధ్వరగణనాయకా క్షయభవక్షయరోగచిక్షమా, క్షపా
కరకకలాంధ్రజూటక్షవిత ప్రతిపక్షమరాసురాక్షమాం
క్షరితకటాక్షవీక్షణ, క్షకారనుతంబసవేశ! పాహిమాం

---

1. అక్షరాంక పద్యములు (ముద్రితము) [illegible] [illegible] యుగాది. [illegible] [illegible] శ్రీ [illegible] [illegible]. పుటలు. 107-114.

2. బసవపురాణము [illegible] [illegible]. [illegible].

6. నమస్కారగద్య[1]— నమోవాకములతో నంతమగుచు, ప్రతిపాదము సంస్కృత చతుర్థీవిభక్తి ప్రత్యయములతోఁ గూర్పఁబడి, కేవల సంస్కృత కృతివలెఁ గానబడు గద్యకృతి. ద్విపదలు రగడల వలె నిందుగూడ ద్విపాద ప్రాసనియతి పాటింపఁబడినది.

ప్రారంభము—అసిచ శ్రీ ప్రమథేంద్రాయనమో
వృషగత హృద్గత సంద్రాయనమః

సమాప్తి—మంగళ మహిమోత్తుంగాయ నమో
సంగమనాథ గురులింగాయనమో
మంగళ ప్రసంగ సంగతబసవ
లింగాయతే. నమస్తే నమస్తే నమః.

7. పంచప్రకార గద్య[2]—ఇదియును బసవన్నను గురించిన గద్యస్తోత్రమే. ఇది యైదు విధములగు నడకలు గలది యగుటచే పంచ ప్రకార గద్య యను పేరుతో వెలయుచున్నది. ఇందు మొదట నొక శ్లోకమును నైదు రగడభేదములును గలవు. 3, వ రగడయందు ముక్తపదగ్రస్తాలంకారము గలదు. 2 వ రగడయందు, [illegible] శబ్దములతో నే పాదమున కా పాదము విడివడి అంత్యానుప్రాస కలిగి యుండును. 4, 5, రగడలయందు నిట్లే. గద్యచివర "శ్రీ బసవదండనాథ నమస్తే, నమస్తే, నమస్తే, నమః" అని కలదు.

ప్రారంభశ్లోకం: స్వస్తిశ్రీప్రమథాన్వవాయోత్తమశిలాదశ్రీమునీంద్రాన్వయ
శ్రీకంఠః ప్రతిబింబమూర్తి రనగ శ్రీనందినాథో విభుః
తస్యాం శోద్భవ దండనాథ బసవ శ్రీనామధేయప్రభో
ర్వ్యక్త కారుణ్య తరంగితం [illegible]

1. నమస్కారగద్య (అముద్రితము) [illegible] పుటలు. 71-72.

2. పంచప్రకారగద్య (అముద్రితము) [illegible] పుటలు 75-76.

జయజయ బసవ
శ్రీమన్మహా వృషభేంద్రావతార
సమంచిత వీరమాహేశ్వరాచారసార
ప్రమథ గణాలంకార
జగత్త్రయాధార
దేవ బసవ.

అసిత మహామహిమోన్నత విభవా
భవపాశోద్భవ తాపలవిత్రా......విత్రాసిత.

సమాప్తము: జయ శివరంజన, జయ భవ భంజన

8. శరణుబసవ గద్య[1]—

ఈ గద్యయందు నాద్యంతములు కన్నడభాషలో నుండుటచే దీనిని కన్నడగద్య క్రింద పరిశోధకులు పరిగణించిరి. కాని యంతలి ఈ క్రిందిపంక్తులబట్టి యిది తెనుఁగుభాషయందు తురగవల్గన రగడ. ఇందు యతి నియతిపాటింపఁబడినది.

ప్రారంభము: అఖిలశైవ ధర్మనిర్ణయావతార శరణుబసవ
వికటభవ సమిత్సమూహావీతిహోత్ర శరణ బసవ

సమాప్తము: కం. శరణు స్తవ కల్పకుజాం
తరుపదశాఖాభజాతనవ కుసుమాష్టో
త్తర శతనామంగళ లస
తర సంగ్రథిత పాల్కురికి సోమాంకం

9. అష్టోత్తర శతనామగద్య—ఇదియును బసవస్తుతి ప్రతిపాదితమై సమాసాగమములతో అంతమగుచు 108 పాదములుగల రచన.

1. కర్ణాటకవి చరిత్ర ప్రథమభాగం. పుట. 296.

ప్రారంభము—శ్రీమద్గురు బసవేశ నమస్తే
సామయభవనిర్ణాశన నమస్తే

అంతము—ఆద్య నమస్తే వేద్యనమస్తే
తత్త్వనమస్తే చిత్త్వనమస్తే
భావనమస్తే భావి నమస్తే
సద్గురు బసవస్వామి నమస్తే

పంచరత్నములు[1] —

ప్రారంభము—ప్రియతమ శివభక్తా బిందునాదానురక్తా
మయిభవ శివయుక్తా హారహార ప్రభాక్తా.
నియమిత సకలాంగా నీలకంఠ ప్రసంగా
నయతు బసవలింగాధీశభక్తి. ప్రియాంగా.

అంతము—శ్రీమతే ఋషభేంద్రాయ సోమనాథేన ధీమతా
పంచరత్న కృతంస్తోత్రం జ్ఞానవైరాగ్య భక్తిదం.

బసవాష్టకము[2]—

ప్రారంభము—పరసుర వరధీరానందికేశావతారా
విషమవిషయదూరా విశ్వలోకైకసారా
గతకవిమలసంగా ఖ్యాత గోష్ఠి ప్రసంగా
శరణుబసవలింగా సజ్జనాంభోజభృంగా

అంతము: బసవాష్టక మిదం పుణ్యం సర్వపాప ప్రణాశనం
యఃపఠేచ్ఛ్రిణుయా ద్వాపి శివలోకే మహీయతే.

10. సద్గురురగడ[3]—పద్య బసవ పురాణమున చెప్పిన సద్గురు రగడ కన్నడభాషలో రచితమైనది. ఛందస్సు తెలుఁగే. భాష కన్నడము.

1. బసవపురాణ టీక
2. కర్ణాట కవిచరితె. ప్ర. భా. పుట. [illegible]
3. డిటో ,,

భవ తిమిరహరదీపికావ్యక్తి సద్గురుని
శ్రీమదక్షరమును బాలమంత్ర సద్గురుని.

పై గ్రంథమునందు పేర్కొనబడని పేరొక చెన్నబసవ రగడ సోమనాథకృతముగా కర్ణాటకవి చరితె[1] పేర్కొనుచున్నది.

బసవగురు వచోమృతగత వృజినవంశ చెన్న బసవ
బసవపాదకమలకర్ణికా నివాస చెన్న బసవ.

11. గంగోత్పత్తి రగడ:—ఈ రగడను పాల్కురికి సోమనాథుడు తన సంగీతశాస్త్ర నైపుణ్యమంతటిని చూపి రచించినట్లు గలదు.

"శం. సంగీతశాస్త్ర పారగ గంగోత్పత్తి ప్రకాశకరణ నిదానా".
పద్య బసవ పురాణము :—

ఈ గద్య తెచ్చుటను లభించుటలేదు.

సోమనాథుడు పై గద్యతే గాక 'శీలసంపాదనము' 'శివగణ సహస్రనామ' అను రెండు కన్నడ కృతులుగూడ రచించెను.

12, 13 బసవోదాహరణములు (సంస్కృతము, తెలుగు):— పద్య బసవపురాణమున "ఉదాహరణయుగము" అని పేర్కొనబడిన కృతులు "సంస్కృత బసవోదాహరణము, తెలుగు బసవోదాహరణము" అనునవి. ఇవి పద్యము, 'కళిక, ఉత్కళిక' అను భాగములు గలిగి సప్తవిధ విభక్తులను నుదాహరించుచు, సార్వవిభక్తికముగ నొక శ్లోకము (పద్యము) తోడను, అంకితాంక పద్యముతోడను నాయకగుణకీర్తనము గావించుచు రచించిన లఘుకృతులు. ఇవియ పూర్వియేగాక సంస్కృతాంధ్ర వాఙ్మయములయందుదాహరణ రచనలకే ప్రథమోదాహరణములు. సుప్రసిద్ధాలంకారికుడు విద్యానాథుడు ప్రతాపరుద్రీయమున వివరించిన యుదాహరణలక్షణమునకు సోమనాథుని సంస్కృతోదాహరణమే లక్ష్యము. తెలుగుకృతియును ప్రాచీ

1. కర్ణాటకవి చరితె. పుట 205. ప్ర. భా.

నాంధ్ర భాషావిశేషములు, ఛందోవిభక్తి సంప్రదాయములు తెలియఁ నగును. తెలుఁగుకృతియందు సంకేతాంకపద్యము లేకపోవుటచే తరువాత యుదాహరణమున నిది ప్రయుక్తము కాలేదు. అయినను సంస్కృత కృతిలో నుండుటచే తరువాత యుదాహరణ రచయితలీ యంకితాంక పద్యము నియతముగ రచించుచు వచ్చిరి. దీని నొక విశిష్టవాఙ్మయశాఖగా పరణమింపజేసినవి పాల్కురికి సోమనాథుని కృతులే.*

14. చతుర్వేదసారము1—సంస్కృతమున హరదత్తాచార్యుల చతుర్వేద తాత్పర్య సంగ్రహమువలె తెనుఁగున సోమనాథుఁడు వీర శైవమత విషయికమై, ప్రామాణికమైన స్తోత్రగ్రంథమును రచించి యున్నాఁడు. ఈ గ్రంథమును గూర్చి సోమనాథుఁడే పండితారాధ్య చరిత్రమున "వరవీరభక్తి సవైదికంబుగను—

విరచించితివి చతుర్వేదసారమున" (అవతారిక) అని చెప్పుకొన్నాఁడు. ఇది 'బసవలింగా' యను మకుటముగల్గి 357 సీస పద్యములతో నొప్పుచున్నది. దీనికి బసవలింగశతకమని కూడ పేరు. ఇందు సీసపద్యములు చాలవఱకు ఆటవెలఁదులతో కూడుకొని యున్నవి. పద్యములయందొక విధమగు తూగు, నడక, కలిగి శ్రీనాథ, పోతనాది మహాకవులకు మార్గదర్శకములైనవి. పోతనగారి 'మందార మకరంద' యను పద్యభావము, పోలిక యిందుండి గ్రహించినదియే. ఇది సోమనాథ భాష్యమునకు తెనుఁగని చెప్పవచ్చును. శివపారమ్యమిందు దృష్టాంతపూర్వకముగా ప్రతిపాదింపఁబడినది. ఇది 'సోమ

---

* పై యుదాహరణ వాఙ్మయవిశేషముల సంపూర్ణముగ తెలియఁగ గోరువారు నా 'ఉదాహరణ వాఙ్మయ చరిత్ర' పుటలు 74 మొదలు 82 వఱకుఁ జూచికొనునది.

1. ముద్రితము శ్రీ గంగవట్టన సుబ్రహ్మణ్య దేవరచే క్రీ. శ. 1914 వ సం॥ న బందరు శైరవముద్రాక్షరశాలలో ముద్రింపఁబడినది. తిరిగి అధిక పద్యములతో ముద్రింపఁగలిసినది.

(ప్రా. లి. పు. భా. సం. 1545-49 ది 308 [illegible] (ఇందు 357 పద్యములున్నవి)

నాథుని కడపటి కృతియగు పండితారాధ్య చరిత్రమునకు ముందుగా రచింపఁబడినది.

కేవల సంస్కృతకృతులు:—

15. (1) సోమనాథ భాష్యము[1]:—ఇది సంస్కృతమున శైవ మతోత్కర్షను నిరూపించు నిర్వదియైదు ప్రకరణములుగల మహాగ్రంథము. శ్రుతి స్మృతి పురాణాగమాదులనుండి పెక్కు శ్లోకము లిందు దాహృతములు. హరదత్తాచార్యుల చతుర్వేద తాత్పర్య సంగ్రహము నుండి చాల శ్లోకములు గ్రహింపఁబడినవి. దీనికి వీరమాహేశ్వర సారోద్ధారమని పేరు. [2] మనోహరుఁడను నొక శైవాగమవేత్త దీని కాంధ్రభాషలో వివరణమును వ్రాసియున్నాఁడు. పదియవ ప్రకరణము వఱకు గ్రంథము మనకు లభ్యమగుచున్నది. దీని టీకారచన ప్రాచీన టీకలకై లివలె సరళమైన వ్యవహారభాషలో గలదు.

16. (2) రుద్రభాష్యము:—ఇది యజుర్వేదమందలి రుద్రాధ్యాయమునకు భాష్యము. నేఁడు లభ్యమగుటలేదు.

17. (3) వృషభాష్టకము[3]:—

ప్రారంభము: పక్షీంద్రవాహన తపోబలసాధనీయ
సర్వేశ్వరోల్లసిత వాహనలాల్యమాన
కాపాలిరూప సముపేత పునీతదృష్టే
శ్రీవజ్రశృంగ వృషభాధిపతే నమస్తే.

అంతము: పాల్కుర్కి సోమరచితం వృషభాష్టకం యః
స్తోత్రం శృణోతి పఠతే హరినిశ్చితార్థం

---

1. సోమనాథభాష్యము. శ్రీ గంగబట్టుల సుబ్రహ్మణ్య దేవరచే బందరు శారదా ముద్రాక్షరశాలయందు 1914 లో ముద్రితమైనది.

2. ప్రా. లి. పు. భా. ని. 2649.

3. బ్ర. మా. బి, పుట, 20.

18. చెన్నమల్లు సీసములు[1]:—ఇవి ౩౨ సీసపద్యములు. ఇందు షట్స్థల వివరణము గలదు. గ్రంథాంతమున పాల్కురికి సోమన రచితముగా నొక పద్యముగలదు. పిడుపర్తి సోమనాథుఁడీ కృతిని పేర్కొనెను.

19. సోమనాథ స్తవము[2]:—ఇది పాల్కురికి సోమనాథుని ప్రథమకృతి. ఇందులోని పంక్తులు పండితారాధ్యచరిత్రమున గూడ నుదాహృతములైనవి. ఈనాఁటి పరిశోధకులీ కృతి సోమనాథుని రచితము కాదనుట అప్రమాణికము. సోమనకృతులలో చిరకాలము క్రిందట ముద్రణభాగ్యము నొందిన కృతి యిది.

20. మల్లమదేవీ పురాణము. ఇదియు ద్విపదకృతి. పరిపరిశోధకులకు గూడ లభ్యముకాలేదు. దీని యునికిని కీర్తిశేషులగు మా నాయనగారు నిడుదవోలు సుందరంపంతులవారు నాకు దెల్పిరి. నావలననే నీ గ్రంథము నెఱింగి "పాల్కురికి సోమనాథుఁడు" అను గ్రంథమునందు శ్రీ బండారు తమ్మయ్యగా రుదాహరించిరి. బ్రహ్మశ్రీయుత పెండ్యాల వేంకటసుబ్రహ్మణ్యశాస్త్రిగారు దాము గ్రంథమును చూచినట్లు "నా కర్నూలమండల సంచార" మను వ్యాసమున బ్రకటించిరి. ఆ వ్యాసము 'సారస్వత సర్వస్వము'ను పత్రికయందుఁ బ్రకటితమైనది.

21. పండితారాధ్యచరిత్రము—పాల్కురికి సోమనాథుని గ్రంథములలోకెల్ల కడపటిది, కవితా ప్రకర్షయందద్వితీయమైనది, పండితారాధ్యచరిత్రమే. ఇది పండిత సంప్రదాయ ప్రవర్తకుఁడగు మల్లికార్జున

1. చూడుఁడు "భక్తిరస శతక సంపుటము"

2. సోమనాథ స్తవము. 1897 లో సత్తిరాజు సీతారామయ్యగారిచే దేశోపకారి ముద్రాక్షరశాల, ఏలూరునందు ముద్రితమైనది.

చూడుఁడు. శ్రీ బండారు తమ్మయ్యగారి 'సోమనాథ స్తవము' అను వ్యాసము. ఆ. సా. ప. ప, 1980

పండితారాధ్యుల చరిత్రను తెల్పునది. ఇందలి ప్రధాన విషయము పండితారాధ్యుఁడు వెలనాటిచోడుని సభలో జైన బౌద్ధ చార్వాకాది మతముల నన్నిటిని జయించి శుద్ధవైదికమగు వీరశైవమును ప్రతిష్ఠించిన వృత్తాంతము. పండితుని సమకాలికుఁడగు బసవని చరిత్రమే గాక బసవపురాణములోఁ జెప్పఁబడని కొందఱు భక్తుల చరిత్రము చెప్పబడినవి. ఇందు దీక్షా, పురాతన, వాద, మహిమ, పర్వత " మను పంచ ప్రకరణములు గలవు. (11, 111) ద్విపదలు గలవు. సోమనాథుని కవితాకళయిందు సంపూర్ణముగా పండబారినది. మహాకావ్య లక్షణములు కేవల ద్విపదచ్ఛందస్సులో నుండు రచనకు పట్టించి కావ్యకళాగౌరవమును, దేశీయ రచనకు మొదట నాపాదించినవాఁడు సోమనాథుఁడే. ఇందు మల్లికార్జున పండితుఁడు చెప్పిన కృతులలోని భాగములు యథామాతృకముగ గలవు. శివతత్త్వసారము, స్తుతిశ్లోకపంచకము, గణసహస్రమాలిక, పండితుని యంత్యస్తుతి, (కన్నడ గాళపదము) మున్నగునవి యిందుల కుదాహరణములు. ఇందు శ్రుతిస్మృతిపురాణేతిహాసములనుం బెక్కు పంక్తు లుదాహరింపఁబడి యున్నవి.

సంస్కృత సాహిత్యమున ప్రసిద్ధులైన, బాణ, మయూర, కాళిదాసాదుల కృతులు కొన్ని పేర్కొనబడినవి. ఇందలి కాళిదాస గద్య, బాణగద్య, మయూరస్తవము[1] మున్నగునవి నేటి సంస్కృత వాఙ్మయ పరిశోధకులకు, చరిత్రకారులకు తెలియరానివి. పర్వత ప్రకరణమున తమిళ, కన్నడ, మహారాష్ట్రాంధ్ర దేశీయుల భాష, ఆచారవ్యవహారములు, వినోదములు వర్ణితములైనవి. జూదము, సంగీతము, నాట్యము, రసవాదము, వైద్యము, మున్నగు శాస్త్రవిషయములు విపులముగ ప్రపంచితములైనవి. ద్విపద వాఙ్మయమున

1. Mayurastava, a forgotten work of Mayura. K. V. Rangaswami Iyyangar Commeration Volume. By N. Venkata Rao M. A.

కెల్ల మకుటాయమానమగు నీ గ్రంథమునందలి లోకోత్తర రచన యనన్య సామాన్యమైనది. కావుననే దిగ్గజము వంటి శ్రీనాథ మహాకవి దీనిని పద్యకావ్యముగా ననువర్తించి యిందలి భావములను వేఱు మాటలచే విస్తరింపలేక, సోమనాథుని ద్విపదలనే యథాతథముగా పద్యములయందు కూర్చినాఁడు. పర్వత ప్రకరణమునకు పద్యానువాదము గూర్చిన[1] నాగులూటి శేషనారాధ్యుఁడును నీ పద్ధతినే యనుసరించినాఁడు. ఇది యొకటియే సోమనాథుని కవితాప్రతిభను ప్రకటింపగలదు. దీనిగుఱించి విపులీకరించి వ్రాసిన యొక ప్రత్యేక గ్రంథమగును.

## సోమనాథుని గ్రంథముల పౌర్వాపర్యము

సోమనాథుని కాలమును నిర్ణయించుటకు నాతని గ్రంథముల పౌర్వాపర్య విమర్శనము ముఖ్యమైనది. సోమనాథుఁడు మల్లికార్జున పండితుని సంప్రదాయమునకు జెందినవాఁడు. అతని విద్యాగురువు కరస్థలి విశ్వనాథ దేశికులు. ఈతఁడే ఇనటూరి సోమనాథయ్యగారి పుత్రులలో రెండవవాఁడు. సోమనాథయ్య పండితారాధ్యుని తనయుఁడగు కేదారపండితుని శిష్యుఁడు. ఈ వివరములు దెలియుటకు పండితారాధ్యచరిత్ర కడపట సోమనాథుఁడొసగిన పండితునివంశ వివరణమును నిచ్చుచున్నాఁడను.

భీమన (గౌరాంబ)

|

మల్లికార్జున పండితారాధ్య

|

---

1. నాగులూటి శేషనారాధ్యుఁడు, భారతి 1938

(1) పండితారాధ్య చరిత్ర సహస్రగణనామభాగము, 1897. ఏలూరు.

(2) ,, శైవధర్మవర్ధనీ గ్రంథమాల వరంగల్లు. 1912.

(3) ,, విజయరామచంద్ర ముద్రాక్షరశాల విశాఖపట్టణము. పసుపుల నాగయసోమయాజి, నిడుదవోలు సుందరంపంతులవారలు వ్యాఖ్యాకర్తలు } 1914

(4) ,, ఆంధ్రగ్రంథమాల 30. కళాప్రపూర్ణ మహోపాధ్యాయ డా. చిలుకూరి నారాయణరావుగారు. } 1939

కేదారయ్య

| | | | |
|---|---|---|---|
| మనుపండిత | భీమపండిత | మహాదేవపండిత | చెన్నపండిత |

వీరు పండితుని పౌత్రసంతానము. శిష్యసంతానము చెప్పఁబడలేదు. పండితుని కుమారుఁడగు కేదారయ్య శిష్యుఁడు ఇవటూరి సోమనాథయ్యగారి సంతతి యిట్లు ప. చ. యందు చెప్పఁబడినది.

ఇవటూరి సోమనాథయ్య
(భూమమ్మ)

| | | |
|---|---|---|
| సూరీశ్వరుండు | విశ్వనాథప్పయ్య | సింగనమంచి |

ఇది కేదారపండితుని శిష్యసంతానము. పై రెండు వంశములను తనయ పరంపరోత్తరులుగా చిరకాలము వెలయవలెనని యాశీర్వదించుచు సోమనాథుఁడు గ్రంథము ముగించినాఁడు.

పై వారిలో ఇవటూరి సోమనాథయ్యగారే బసవపురాణమున

"పండితారాధ్య కృపా సముద్గతుఁడు
మండిత సద్భక్తి మార్గప్రచారి
విలసిత పరమ సంవిత్సుఖాంభోధి
వలి కరస్థలి సోమనాథయ్యగారు." (అవతారిక)

ఇచట పండితారాధ్యు లనఁగా మల్లికార్జున పండితుడని ప్రథమ ముద్రణ పీఠిక యందు కలదు. కాని యిచట పండితారాధ్యుఁడు కేదార పండితారాధ్యుఁడు గాని మల్లికార్జున పండితారాధ్యుఁడు గాఁడు. పండితారాధ్య శబ్దము తద్వంశీయు లందఱికిని నామముల చివఱ చేర్పబడుటచే నీ పొరబాటు జరిగినది. తెలింగాణా శాసనములలో (86) పిల్లల మఱ్ఱి శాసనమున ఇవటూరి సోమనాథయ్యగారు

పేర్కొనఁబడియున్నారు. ఈ శాసనము పిల్లలమఱ్ఱి బేతిరెడ్డి పెండ్లము ఎఱుకసానమ్మ క్రీ. శ. 1215 వ సంవత్సరమున తన పేరను ఎఱు కేశ్వరదేవుని ప్రతిష్ఠసందర్భమున వేయించినది. ("మూలస్థాన దేవరకు, అందలి ఇవటూరి సోమయ ప్రతిష్ఠచేసిన శ్రీ బేతేశ్వరదేవర శ్రీ ఎఱుకేశ్వర దేవరలకు కొంకులకుంటనుమత్తులు ఆ చంద్రార్కము నిచ్చెను") దీనినిఁబట్టి బసవపురాణ రచనాకాలము క్రీ. శ. 1215 కు తరువాతనని నిశ్చయింపవచ్చును. దీనినిఁ బట్టి క్రీ. శ. 1190 బసవ పురాణ రచనాకాలమని నిర్ణయించిన ప్రథమ ముద్రణ పీఠికాకారుల వాదమును, నితరవాదములు పరాస్తములని చెప్పవచ్చును.

సోమనాథుని గ్రంథములలో మొదటిది 'యనుభవసారము. ఇందు పండితుని ప్రశంసయే కాని బసవన పేరైనను లేదు. పండితుని మూఁడు సీసపద్యములలో స్తుతించుటయేఁ గాక తత్పుత్రుని శిష్యసం తతిలోని వాఁడును, తనకు కవితావిద్య నేర్పిన గురువునగు విశ్వనాథ దేశికునిఁ బ్రత్యేకముగా నొక పద్యములోను స్తుతించియున్నాఁడు.

"విమల చిత్ప్రవృత్తి విశ్వేశవరమూర్తి
వినయవర్తి భువన వినుతకీర్తి
విభు కరస్థలంబు విశ్వేశు కారుణ్య
జనిత వినుతి కావ్యశక్తియుతుఁడ."

కవితా గురువును ప్రాథమిక కృతిలోఁ బేర్కొనుట సమంజసమైయున్నది.

సోమనాథుఁడు తొలుత నన్నయభట్టారకుని మార్గము ననుసరించి కవితారచన కావించినట్లుగ ననుభవ సారమునుబట్టి తెలియుచున్నది. ఈతని తరువాతి కృతులందు గోచరమగుచున్న శివకవి కవితాలక్షణ ములు (పూర్ణబిందు ప్రాసలు. వైరిసమాసములు, యతులు మొద లైనవి) కనఁబట్టవు. అప్పటికి బసవ సంప్రదాయమును, నన్నెచోడుని కవితా రీతులును సోమనాథుఁ డింకను గ్రహింపలేదని తెలియుచున్నది.

పండితుని శివతత్త్వసారము చక్కఁగా చదివినట్లుగ నతఁ డా గ్రంథమును పేర్కొనుట వలననే తెలియనగుచున్నది.

కవిత్వ ప్రారంభ రచన గావున తనకు వృత్తరచనయందుగల సామర్థ్యమును నిరూపించుటకు క్రౌంచపదము, త్రిభంగి మున్నగు నపూర్వ వృత్తములు రచించినాఁడు. త్రిభంగి వృత్తమునకు ప్రాచీన గ్రంథములలో చెప్పబడిన లక్షణమునకు మొదటి లక్ష్యమిదియే. నేటి యనుభవసారముద్రిత ప్రతులలో నిది కానరాదు.

దీనికి గోడగి త్రిపురారిని ముఖ్యశ్రోతగా సోమనాథుఁ డెన్నుకొన్నాఁడు. ఇతఁడు మున్నయ యోగీంద్రుని శిష్యుఁడు. గొప్ప శివభక్తుఁడు. చెన్న నీలకంఠయ శిష్యుఁడు. ఈతని బసవపురాణమున సోమనాథుఁడు తిరిగి పేర్కొనెను.

అనుభవసారము తరువాతి కృతి బసవపురాణము. ఇది శ్రీశైలమున మల్లికార్జున దేవాలయ మంటపస్థలిని భక్తుల గోష్ఠిలో ప్రారంభము కావించినట్లుగా నవతారికలో కలదు. ఈ గ్రంథమున కూడ ప్రతి యాశ్వాసాంతమున గద్యలో "విశ్వనాథగురు" ప్రశంస కలదు.

"చరలింగ ఘనకరస్థలి విశ్వనాథ
వరకృపాంచిత కవిత్వస్ఫూర్తి చేర్చి
చను బసవపురాణమను కథయందు." (అవతారిక)

అనుభవసారకృతి యిందుఁ బేర్కొనకపోయినను కృతి శ్రోత యగు త్రిపురారిని గోష్ఠియందుఁ బేర్కొనినాఁడు. విశ్వనాథదేశికుని తండ్రియగు ఇవటూరి సోమనాథుని నిందుఁ బేర్కొన్నాఁడని మున్నే తెలిపితిని. ఇచ్చట కూడ కవితాగురు ప్రశంస యావశ్యకము. ఏల యనఁగా బసవపురాణము దేశి యగు ద్విపదలో రచింపఁబూనినాఁడు. ద్విపద కావ్యరచన యనెడి నూతన పథకమును త్రొక్కుచున్నాఁడు

కావున గురు ప్రశంస గద్యయందు చేయుట యాతని గురుభక్తిని నిరూపించుచున్నది.

మఱియు యిందలి కథావస్తువగు బసవని చరిత్రము సోమనాథు నకు పూర్తిగ నపరిచితమని

"వరకథామాత్రంబు వెరవెఱిగించి
చరితార్థు జేయరే కరుణతో ననుచు" (అవతారిక)

అను వాక్యములు,

"చెప్పితి భక్తులచే విన్నమాడ్కి
యేయెడ నన్యథా యెఱుఁగనే ననెడి."

అనువాక్యములు తెలియఁబఱచుచున్నవి. దీనిని బట్టి గ్రంథము స్వతంత్రమనియు, బసవనియొక్క చరిత్రమును నానుపూర్వికముగ దెలుపు గ్రంథమనియు, సంస్కృతాంధ్ర కర్ణాటక మహారాష్ట్రాది భాషలయందు బసవని చరిత్రము దెల్పు మూలప్రామాణిక గ్రంథ మిదియే యనియు, దీనినిఁబట్టియే యా యా భాషలయందు బసవనను గూర్చిన వాఙ్మయము బయలు దేరినదనియు చెప్పవచ్చును. అను వాదములతో ప్రారంభమైన ఆంధ్రవాఙ్మయమున స్వతంత్ర రచన, కథావస్తువు, దేశిఛందస్సులతో రచింపఁబడిన ప్రథమ గ్రంథ మిదియే యని చెప్పవచ్చును. ఈ రచన నాటికింకను పండితుని రచనములయందు గౌరవ మున్నదనుటకు యీ క్రింది శివ తత్త్వసారానుకరణములు వ్యక్తపఱచుచున్నవి.

శివతత్త్వ సారము - బసవ పురాణము

(1) కం." శ్వపచుండైనను శివ భ
క్తిపరుం డగునేని నతఁడ ద్విజునన్యుండా
శ్వపచునకుఁ గీడు శివభ
క్తిపరాఙ్ముఖుఁడైనయట్టి ద్విజుఁడు మహేశా!" (శివ. సా. 194)

ద్వి. "శ్వపచుఁడైనను లింగ సహితుఁడై యున్న
నుపమింప సద్బ్రాహ్మణోత్తమోత్తముఁడు
త్రిపురారిఁ గొల్వని ద్విజముఖ్యుఁడైన
శ్వపచాధములకంటెఁ జాలంగఁ గీడు."
(బస. పు. 189, పంక్తి 7, 8. 7 ఆ.)

(2) కం. మొల్లలవైచిన లక్ష్మీ
వల్లభసుతుఁ గాల్చవే యవారితవృత్తిఁ
మొల్లముగ జాలవైచిన
యల్లగణాధిపునకె యపవర్గముజా!" (శివ. సా. 449)

" మల్లెమొగ్గలవైన మదనుని వేఁడి
చల్లఁగాఁ జేసితి చెల్లంబుగాద
జాలవైచిన కరుణాలోకనమునఁ
బాలించితివి భక్తపరునిగా నన్ను."
(బసవ. షష్ఠా 157 పుట. పం. 4, 5)

సోమనాథుని గ్రంథములలో రెండవది యగు నీ బసవపురాణము సులభశైలిలో నుండుటచే గ్రంథము పూర్తియైన నాటనుండి తెలుపు తీగవలె ప్రజాసామాన్యమును నాకర్షించి సోమనాథుని వైదుష్యమ్మును, కవితా శక్తిని ప్రకటించి బసవయందలి భక్తిని ప్రబోధించినది. సోమనాథుఁడు శివకవిగా పేరెక్కుటకు నీ గ్రంథమే కారణము. ఈ గ్రంథరచన యాతనికి మహోత్సాహము గొల్పినది. దీని తరువాత రచనలయం దన్నింటను దీనిని పేర్కొనియే యున్నాఁడు. తన కుమారునకు కూడ తనకు త్రిభువన ప్రఖ్యాతి దెచ్చిన నీ గ్రంథమందలి యభిమానముచే బసవపురాణమని పేరు పెట్టినాఁడు.

" బసవపురాణ ప్రబంధమన్ పేరి
బసవపురాణముఁ బట్టిగలాఁడ " (ప. చ. దీ. ప్ర.)

ఇందు ' వీరశైవ ' యను పదము ప్రయుక్తము గాక ' వీరమహేశ్వరా ' యను పదమే గ్రంథ మెల్లెడల ప్రయుక్తమైనది. జంగములకే గాక సమస్త సాహితీ వేత్తలకు నీ గ్రంథము పాదేయమైనది.

దీని తరువాతి కృతి వృషాధిప శతకము. ఈ శతకమున నీ క్రింది పద్యమున " బసవపురాణము " పేర్కొనఁబడినది.

> " బసవఁడు ప్రీతిగైకొనఁగ భక్తిమెయిఁ రచించినాఁడ నుత్
> బసవపురాణమంచు నను ప్రస్తుతిచేయుదు రట్లు గాన. "
> (వృషాధిప శతకము)

అని చెప్పియున్నాఁడు. మఱియు బసవపురాణ మందలి కథలను సంగ్రహముగఁ దెల్పియున్నాఁడు.

ఈ శతకము వెనుక, ముందు వివరించిన గద్యకృతులును పద్యస్తుతులును రచించినాఁడు. తరువాత కృతిచతుర్వేదసారము. ఈ కృతిలో తన స్వవిషయమును నంతకుముందు రచించిన కృతులను నిట్లు దెల్పియున్నాఁడు.

> " బసవన్న శ్రీపాదపద్మ పుష్పంధయ
> స్థేముండు పాల్కుఱికి సోముఁ డనఁగ
> బసవ పురస్థావ్య పర్వతోత్తరముఖ
> సీముండు పాల్కుఱికి సోముఁ డనఁగ
> బసపురాణ ప్రబంధ సంఘటనాభి
> రాముండు పాల్కుఱికి సోముఁ డనఁగ
> బసవ శతక, గద్య, పద్యాది సంస్కృతి
> ధాముండు పాల్కుఱికి సోముఁ డనఁగ
>
> వరగ ప్రస్తుతించి భావించి భజియించి
> బసవ విభుని కరుణ యొసగఁబడసి
> నిర్వికల్పరతి చతుర్వేదసారము
> పద్యముల రచింతు బసవలింగ, "

ముద్రిత ప్రతులయం దీ పద్యము లోపించుటచే నిందలి విషయములు పరిశోధకుల కంటఁ బడలేదు. ఇంత వఱకు సోమనాథుని యాంధ్ర కవితా వైశద్యమే కాని యాతని సంస్కృత పాండిత్యమును శ్రుతి స్మృతి పురాణాగమాదుల విజ్ఞానమును మనకు తెలియదు. ఈ గ్రంథరచనమున హారదత్తాచార్యులవారి చతుర్వేద తాత్పర్య సంగ్రహమే గాక, అష్టాదశపురాణములు, ఆగమ గ్రంథములు, ఉపనిషత్తులు, వేదములుట్టంకింపఁబడినవి. ఇందు పండిత ప్రశంసయే కన్పట్టదు. సోమనాథుఁడు నన్నయ భట్టారకుని రచనము పుడికపుచ్చుకొన్నట్లీ క్రింది పద్యసంవాదమున తెలియగలదు.

"ధర్మతత్త్వజ్ఞులు ధర్మశాస్త్రంబని
యధ్యాత్మవిదులు వేదాంతమనియు
నీతివిచక్షణుల్ నీతిశాస్త్రంబని
కవివృషభులు మహాకావ్యమనియు
లాక్షణికులు సర్వలక్ష్య సంగ్రహ మని
యైతిహాసికు లితిహాస మనియుఁ
బరమ పౌరాణికుల్ బహుపురాణసముచ్చ
యంబని మహిఁ గొనియాడుచుండ

వివిధ వేద తత్త్వవేది వేదవ్యాసుఁ
డాది ముని పరాశరాత్మజుండు
విష్ణుసన్నిభుండు విశ్వజనీనమై
బరగుచుండఁ జేసె భారతంబు."

(ఆదిపర్వము 1 ఆ—31 పద్యము)

"వైదికు లిది శుద్ధవైదికంబని యన
శాస్త్రజ్ఞు లిది ధర్మశాస్త్ర మనఁగ
తార్కికు లిది మహాతర్కంబనంగఁ బౌ
రాణికు లిదియోఁ బురాణ మనఁగ

ఆగమవిదులు దివ్యాగమంబిది యన్నఁ
దంత్రజ్ఞు లిది వీరతంత్ర మనఁగ
భక్తవారం బిది భక్తిమార్గం బన
ముక్తర్థు లిది మహాముక్తి యనఁగ

కవులు భువిని నిదియె కావ్యం బనంగ స
జ్జనులకెల్ల మిగుల సంతసమున
నిర్వికల్పరతి చతుర్వేద సారమున్
పద్యముల్ రచింతు బసవలింగ."

—చతుర్వేదసారము. (ముద్రిత ప్రతి. 28 పద్యము)

దీని వెనుక రుద్రభాష్యము, సోమనాథ భాష్యము, మున్నగు భాష్య గ్రంథములును సంస్కృత స్తుతులును సోమనాథుఁడు రచించెను. ఈ వైదిక విజ్ఞాన వాఙ్మయమంతయును నాతని కడపటి గ్రంథమగు పండి తారాధ్య చరిత్ర రచనమునకు హెచ్చుగా నుపకరించినది. వీని తరువాతది సోమనాథుని గ్రంథములలో కడపటిది పండితారాధ్యచరిత్రము. భక్తిపరతయం దేమి, పాండిత్య ప్రకర్షయందేమి, కావ్యకళా గౌరవమం దేమి, లోకవృత్త పరిశీలనయం దేమి, యీ మహాగ్రంథము సోమనాథుని రచనా విశిష్టతకు పరమావధి యైనది. తెనుఁగున గల ద్విపద కావ్యములలో దీనిని బోలిన కృతి 'నభూతో నభవిష్యతి.' ఈ కృతిని రచించునాటికి సోమనాథుఁడు చతుర్వేద పారగుఁడు.

"పలిపాల్కురికి సోమనాథుఁ డనంగ
వెలయువాఁడను చతుర్వేదపారఁగుడ"—యని చెప్పుకొన్నాఁడు.

ఇందు చతుర్వేదసారము బసవపురాణము మాత్రమే పేర్కొనబడినవి. ఈ కృతియే సోమనాథుని కడపటి కృతియని యీ క్రింది కారణములచే నిరూపించవచ్చును.

(1) సోమన కాలమునందే బసవభక్తి ప్రధానమగు జంగమ సంప్రదాయమును, పండితుని నద్వైదిక మగు ఆరాధ్య సంప్రదాయము ప్రతిపాదింపబడినవి. ఈ రెండింటిని కన్నడాంధ్ర దేశములయందు ప్రచారము లోనికిఁ దెచ్చినవాఁడు సోమనాథుఁడే. తొలుత బసవ పురాణ రచనముచే బసవ సంప్రదాయము పండితారాధ్య చరిత్ర రచనచే ఆరాధ్యసంప్రదాయము దేశమున ప్రవర్తిల్ల జేసినవాఁడు. కావుననే యీ రెంటను ప్రజాసామాన్యమునందును పండితులందును వ్యాప్తిని గాంచినవి.

పండితారాధ్య చరిత్ర రచనతో నాతని గ్రంథరచన సమాప్త మయ్యెను. అనాటినుండి తన గ్రంథముల యందు నిరూపించిన మత సిద్ధాంతములు, తా ననుష్ఠించుటయే గాక శిష్యులకు బోధించుచు సంచారమును చేయుచుండెడివాఁడు. తాను ప్రతిపాదించిన విషయమును తాను స్వయముగా నాచరణలోనికి దెచ్చి చూపినచో నది సర్వజనాదరణీయమగును. సోమనాథుఁడు దట్టే శైవమతశీలమును ప్రబోధముచేయుచు గాక నాచరణలో కూడఁ జూపి చరితార్థుఁ డయ్యెను. దేశము ముమ్మందు తురుష్కాక్రాంతము కాఁగలదనియు తన మతాచారము, నిష్ఠ కొనసాగదనియు, సోమనాథుఁడు చెప్పిన వాక్యములే పై నాతని మతజీవితపరిసమాప్తి స్పష్టము చేయుచున్నవి.

### పాల్కుఱికి సోమనాథుని కాలము

పెక్కు తెనుఁగు కవుల కాలమువలె సోమనాథుని కాలము కూడ తగవులకుఁ దావళమైనది. దీనికి కారణము సోమనాథుఁడు గ్రంథములలోఁ జెప్పిన విషయమును సరిగా చరిత్రతో సమన్వయింపక పోవుటయు, భాషాంతర పరివర్తనముల నాధారముగా గొని చేసిన కాల నిర్ణయము ననుసరించుటయుం బట్టియు నిట్టి వివాదము లేర్పడినవి.

క్రీ. శ. 1924 లో నప్పటికల సాధనసామగ్రిని పరిశీలించి నీతని కాలము క్రీ. శ. 1190 నుండి క్రీ. శ. 1260-70 ప్రాంతమువఱకు నుండునని నిర్ణయించితిని, !

1926 లో బసవపురాణ ప్రథమముద్రణ పీఠికలో క్రీ. శ. 1190కి సోమనాథుఁడు ప్రసిద్ధ గ్రంథకర్తయనియు, బసవపురాణ రచనము తత్ప్రాంతమే యనియుఁ దెలుపఁబడినది. క్రీ. శ. 1935 లో శ్రీ బండారు తమ్మయ్యగారు సోమనాథునికాలము క్రీ. శ. 1160-1230 ప్రాంతమని నిర్ధారణచేసిరి.[1]

క్రీ. శ. 1939 లో పండితారాధ్యచరిత్ర పీఠిక[2] యందు సోమనాథుఁడు క్రీ. శ. 1247-1280 సం॥ల మధ్యకాలమున ప్రసిద్ధికెక్కిన వాఁడని, బసవపురాణ రచనా కాలము క్రీ. శ. 1167 అని, పండితారాధ్యచరిత్ర రచన క్రీ. శ. 1300 సం॥ ప్రాంతమని నిశ్చయింపఁబడినది.

క్రీ. శ. 1945 లో శ్రీ మల్లంపల్లి సోమశేఖరశర్మగారు[3] బసవపురాణ పండితారాధ్యచరిత్రములు క్రీ. శ. 1290 కిని క్రీ. శ. 1320 కిని నడిమికాలమున పుట్టినగ్రంథములనియు, నదియే సోమనాథుని కాలమని శాసన ప్రమాణముతో నిర్ణయించియున్నారు. దీనిని ఖండించుచు శ్రీ బండారు తమ్మయ్యగారు పూర్వోక్తమైన క్రీ. శ. 1190-1230 ప్రాంతమునే స్థిరపఱచిరి.[4]

ఇందు శ్రీ తమ్మయ్యగా రనేకములగు నుపపత్తులను సాధనాంతరములను చూపి తమ వాదమును బలపఱచిరి. ఆ వెనుక వారు ప్రకటించిన 'సోమనాథ చరిత్రము' నఁ గూడ నిట్లే ప్రకటించిరి.

ఆ సంవత్సరపు భారతియందే ఆ మరుచటి నెలయందే శ్రీ డా. చిలుకూరి నారాయణరావుగారు శర్మగారు చేసిన కాలనిర్ణయము, తాము పండితారాధ్యచరిత్ర పీఠికయందు చేసిన కాలనిర్ణయము స్థిర

1. కాకతీయ సంచిక—పాల్కురికి సోమనాథకవి. పుటలు 206-226
2. ఆంధ్రగ్రంథమాల ప్రచురణ. కర్త. డా. చిలుకూరి నారాయణరావుగారు,
3. భారతి సం 22, సంచిక 2 పుటలు 102-108 (1945)
4. భారతి సం 23, సంచిక 8. పుటలు 107-117 (1945)

మంచుచున్నను, "ఇక నీ విషయమై యితర ప్రామాణికాధారములు దొరికేవఱకూ యిప్పుడున్న ఆధారములతోనే చర్విత చర్వణముగా వాదములు పెంచుకొనుటవల్ల లాభములేదని మనవిచేస్తూ విరమిస్తు న్నాను" విరమించినారు. ఇంచు మించుగ నా కాలముననే ఆంధ్ర కవితరంగిణిలో శ్రీ చాగంటి శేషయ్యగారు సోమనాథుని కాలము క్రీ. శ. 1240-1320 యని నిర్ణయించినారు.

ఈ నడుమ నూతనముగ వెలువడిన 'నన్నెచోడ కవిచరిత్ర'[1] యందు బసవపురాణరచనా కాలము క్రీ. శ. 1178 యని స్థిరపఱచుచు సోమనాథుఁ డాకాలమును వ్యంగ్యముగాఁ దన కృతి బసవపురాణము (3 అ. 83 పుట) నందుఁ దెలిపెనని, వ్రాసియున్నారు.

పై వాదములయందలి పూర్వాపరదోషముల నెత్తిచూపి విమర్శించుటకు నొక ప్రత్యేక గ్రంథమే వ్రాయవలసియుండును. స్థాలీపులాకన్యాయముగఁ బై వాదము లెంత నిరాధారములో చూపుట కొక యుదాహరణము:—బసవపురాణ రచనా కాలము క్రీ. శ. 1178 యైనచో, నన్నెచోడకవి చరిత్రకారుల వాదము ప్రకారము సోమనాథునికి కనీసము బసవపురాణ రచనా సమయమునకు సుమారు యిర్వదైదేండ్లయిన నుండి తీరవలయును. అట్లయినచో క్రీ. శ. 1158 ప్రాంతమునుండి 1168 వఱకు నుండిన బసవన సమకాలికుఁ డగును. ఆ నాటికి గొంచెము వెనుక నే లింగైక్యముచెందిన పండితారాధ్యునకు సమకాలికుఁడగును. బసవపురాణమునఁ దనకు బసవన కథయే తెలియు దని చెప్పుటయు, పండితుని మనుమనికాలమున నాతఁడు వర్తిల్లినట్లు పండితారాధ్యచరిత్రమున వ్రాయుటచేతను సోమనాథుఁడు వారియుభ యెంతమాత్రము సమకాలికుఁడు కాఁడని, కంఠోక్తిగా కానె చెప్పు కొనుచున్నాఁడు. అట్టియెడ బసవపురాణరచనము క్రీ. శ. 1178 యనుట యెంత యుసమంజసమో యూహింపుఁడు.

---

1. నన్నెచోడకవి చరిత్ర. శ్రీ దేవరపల్లి వెంకటకృష్ణారెడ్డిగారు. పుటలు 73-100-101

నేను నిర్ణయించిన సోమనాథుని కాలమును అనఁగా క్రీ. శ. 1190 నుండి 1260 ప్రాంత మనుటకు నీ క్రింది యుపపత్తులను చూపు చున్నాను.

(1) సోమనాథుఁడు పండితుని సమకాలికుఁడగు బెలిదేవి వేమనారాధ్యుని మనుమని శిష్యుఁడు. కావున పండితుని వెనుక 50, 60 సంవత్సరములకు నుండుట సమంజసము. పండితారాధ్యులు క్రీ. శ. 1061 ప్రాంతమువాఁడు.

(2) కన్నడ సోమరాజకవి క్రీ. శ. 1222 లో తన యుద్భట కావ్యమున "సముదంచత్ వృషభ స్త వామర మహీజారామనం సోమనం" అని, వృషాధిపశతరకచన పేర్కొనియుండుటచే, అంతకు ముందే బసవపురాణము రచింపఁబడినది.

(3) క్రీ. శ. 1242 లో యథావాక్కుల అన్నమయ్య సర్వేశ్వర స్తవమున నీతని స్తుతియించి యాతని గ్రంథములనుండి భావములను సంస్కరించిన తన గ్రంథమునఁ జేర్చియున్నాఁడు. ఇదియు పై కాలమే స్థిరపఱచుచున్నది.

(4) నాగనారాధ్యుని బసవ విజయమునను, దాని ననుసరించిన తుమ్మలపల్లి నాగభూషణకవి పద్య బసవవిజయమునను, బసవన్న కథ శివదేవయ్య, ప్రతాపరుద్రునకు చెప్పినట్లుఁగా కలదు. బసవన్న కథ మొదట తెలుఁగున రచించినవాఁడు సోమనాథుఁడే కదా! ఆ తెనుఁగు కథనే శివదేవయ్య ప్రతాపరుద్రుని పేరితో రాజ్యము చేయుచున్న రుద్రమదేవికి చెప్పెను. ఈ యంశము క్రీ. శ. 1260కి ముందే బసవ పురాణము మిక్కిలి వ్యాప్తిలోనున్నట్లు తెలియుచున్నది. అప్పటికి సోమనాథుని గ్రంథరచన సమాప్తమై కొంత కాలము గడిచినది. ఈ రుద్రమదేవి యల్లుడగు ఇందులూరి అన్నయ మంత్రియే పిడుపర్తి వారి వంశములో పూర్వుఁడును సోమనాథుని శిష్యుఁడు నగు శివరాత్రి కొప్పయ్యకు డోకిపఱ్ఱు అగ్రహారము దాన మొసఁగినవాఁడు. ఈ కాలము 1260-70 ప్రాంతము కావచ్చును.

(6) సోమనాథుని గ్రంథములు గాను తెనుగున రచితములై ప్రజాసామాన్యము నాకర్షించిన విధానమును గమనించియే తిక్కన తన భారతమును మూఁడువంతులు తెలుఁగుపదములలోఁ గూర్చినాఁడు. తిక్కన హరిహరాద్వైతభావము నెంపొందుటకు సోమనాథుని కేవల వీరశైవభక్తి ప్రతిపాదకములగు కృతులే కారణము. ఒకవైపున వీరశైవము, ఒకవైపున వైష్ణవము వ్యాపించి సంఘములో విభిన్నత యేర్పడి కలహములకు కారణమగుటచేత నా రెండు తత్త్వములను సమన్వయించి సంఘములో నేకీభావమును కలుగజేయుటకు తిక్కన హరిహరాద్వైతమును మొదట ప్రతిపాదించినాఁడు. వాఙ్మయపరిణామదృష్టితో పరిశీలించిన సోమనాథుఁడు తిక్కనకు తప్పక పూర్వుఁడు కావలసినవాఁడే కాని, సమకాలమువాఁడు కాని, అర్వాచీనుఁడు గాని కాఁడు. సోమనాథునికి ముందుగల శివకవుల రచనల యనుకరణములు తిక్కనయందే కలవు. నన్నయ మార్గకవితా ప్రవంతియు, శివకవుల దేశిరచనా ప్రవంతియు తిక్కన భారత రచనలో నేకమైనవి. కావున సోమనాథుఁడు క్రీ. శ. 1190 నుండి 1260 వఱకు విలసిల్లియుండెనని నా సిద్ధాంతము.

## శివకవి యథావాక్కుల అన్నమయ్య

ప్రాచీనాంధ్రవాఙ్మయమున శివకవులలో నన్నెచోడఁడు, మల్లికార్జున పండితుఁడు, పాల్కురికి సోమనాథుఁడు నను కవిత్రయముతోఁ జేర్పఁదగిన శివకవి యథావాక్కుల అన్నమయ్య. ఇతని కృతి సర్వేశ్వర శతకము క్రీ. శ. 1243 లో రచిత మగుటచే నుపలబ్ధము లగు ప్రాచీన శివకవుల కృతులలో నిదియు నొకటి యని చెప్పనగును.[1] భాష

1. బసవపురాణ టీక (గ్రా.ఆ.) [illegible] లో 'శివకవుల గ్రంథములు' అను శీర్షికలో నిట్లు కలదు. "మల్లికార్జున పండితారాధ్యుని శివతత్త్వసారమును, నన్నెచోడుని కుమార సంభవమును, మన సోమనాథుని కృతులును [illegible] ప్రాచీనములైన శివకవుల గ్రంథములలోఁ బ్రాచీనములు." ఈ గ్రంథముల పట్టికలో సర్వేశ్వర శతకముగూడ చేర్పఁదగినది. కృతి ప్రాచీనతకు [illegible] ముద్రణము [illegible] సర్వేశ్వర శతకము [illegible] తెప్పు. [illegible] కృత్యంతరము [illegible] సర్వేశ్వరశతకము [illegible]

యందును, భావములయందును, కావ్య వస్తువునందును నీ కృతి శివకవి కృతి యనియు, నితఁడు శివకవియే యనియు నిరూపింప నగును. ఈ నిరూపణమున నీతఁడు శివకవి యగుటయే కాక ప్రాచీనాంధ్ర గ్రంథముద్రణపరిష్కరణవిధాన మేలీదున నున్నదియుఁగూడ తెలియనగును.

గ్రంథరచనాకాలము 'శాకాబ్దంబులు వార్ధిషట్క పురజిత్సంఖ్యం బ్రవర్తించు' శుభకృత్తు వర్షమని కవి పద్యరూపమునఁ దెలిపియుండుట చేతను, నా పద్య మన్ని ప్రతులం దుండుటచేతను, ప్రక్షిప్తము కాక పోవుటచేతను నిది ప్రమాణముగఁ గొనవచ్చును. వార్ధి (౪) షట్క (౬) పురజిత్ (౧౧) అనఁగా ౧౧౬౪. ఇవి శాకాబ్దములు; అనఁగా శాలివాహన శకాబ్దములు. దీనికి ౭౮ చేర్చిన (౧౧౬౪ × ౭౮) క్రీ. శ. ౧.౨౪౨ గా నేర్పడుచున్నది. కావున నితఁ డా కాలమున నున్న వాఁ డనుటకు మనిశ్చితమే.

అన్నమయ్య వంశముకూడ అవిచ్ఛిన్నమై వెలయుచున్న దనుటకు పల్నాటిసీమయందు నేటికి నీ వంశీయులు సోమరాజనా రను నింటిపేరుతో నుండుటయే ప్రమాణము. ఆ వంశవృక్ష మిది.

యథావాక్కుల అన్నమయ్య (క్రీ. శ. ౧౨౪౨)
|
వీరమరాజు
|
నాగరాజు
|
చిట్టిమరాజు (క్రీ. శ. ౧౪౨౨)
|
గోపరాజు
|
సోమరాజు

పై వారిలో చిట్టిమరాజు సాగరాబ్ధియు పావక చంద్రసంఖ్య (౪౪౩౧)=౧౩౪౪ శా. శ.= క్రీ. శ. ౧౪౨౨ లో పల్నాటి సీములో నాల్గుగ్రామముల కరణీకమును సంపాదించెను. సోమరాజు తరువాత

చాల ప్రసిద్ధుఁ డగుటచే నాఁటినుండి యీ వంశమువారు సోమరాజు వారైరి. నేఁడు సోమరాజు వేంకటశివుఁడుగారి వంశజులే. (సర్వేశ్వర శతకము, ఆంధ్ర సాహిత్య పరిషత్ప్రకటితము, పీఠిక 3 పుట.

క్రీ. శ. ౧౫౯౦-౧౬౨౦ ప్రాంతమున నుండిన చింగళి యెల్లకవి తన లోభ్యచరిత్రమున నన్నమయ్య నిట్లు స్తుతించినాఁడు.

"భక్తిమై రేణుక ప్రమథోత్తము నతించి
మాయిదేవాహ్వయు మహిమఁ బొగడి
చెలఁగి యథావాక్యముల నన్నమయగారి
భజియించి మ్రొక్కిడి పాలకురికి
సోమనగారిఁ బ్రస్తుతిఁ జేసి..."

కావున అన్నమయ్య యాంధ్రవాఙ్మయమున కపరిచితుఁడు కాఁడు.

అన్నమయ్య సర్వేశ్వర శతకము బహుప్రాచీనమైన దగుటచే నిప్పుడు మనకు లభ్యమగుచున్న గ్రంథములో నింకను కొన్ని పద్యము లుండఁదగునేమో యని తోఁచుచున్నది. ఇది శతకమని పేర్కొనఁ బడినను నిందు మకుటనియమమే కాని సంఖ్యానియమము లేదు. దీనిని స్తోత్ర మని కవి పేర్కొనినాఁడు. నేఁటి ముద్రిత ప్రతులలోనే పద్య సంఖ్య వ్యత్యస్తమై యున్నది. ప్రస్తుతమున లబ్ధములగు ముద్రిత ప్రతు లివి.

౧. శ్రీ శైవసిద్ధాంతముద్రాక్షరశాల, మదరాసు — ౧౮౮౪
౨. శ్రీ రామలింగేశ్వర శివధర్మవర్ధనీ ముద్రాక్షరశాల, ఒరంగలు. — ౧౯౧౦
3. ఆంధ్రసాహిత్య పరిషత్, మదరాసు — ౧౯౧౯
౪. భక్తిరసశతక సంపుటము, వావిళ్లవారు — ౧౯౨౬
౫. ఆంధ్ర గ్రంథమాల శతకమంజరి. — ౧౯౨౬

వీని యన్నింటిలో నాంధ్రగ్రంథమాల ముద్రణము ప్రశస్త మనుటలో సందియము లేదు.

ఈ సర్వేశ్వరశతకపు వ్రాతప్రతులు నాలుగు ప్రాచ్యలిఖిత పుస్తక భాండారమునఁ గలవు. అందు ౧౨౩, ౧౨౩, ౧౩౩, పద్యములు గలవు. పై ముద్రితములలో పరిషత్ప్రతిలో ౧౨౭, తక్కిన వానిలో ౧౮౨ పద్యములు గలవు. పరిషన్ముద్రణమున రెండు వ్రాతప్రతులను, పూర్వముద్రణప్రతి (ఒరంగలు)ని' నాధారము చేసికొని ముద్రింపఁబడిన ట్లాపీఠికవలనఁ దెలియుచున్నది. కావున పద్యసంఖ్యలో వ్యత్యాస మున్నదనుట నిశ్చితము. పెక్కు ప్రాచీనాంధ్రకృతులవలె నిందును కొన్ని మార్పులు, చేర్పులు జరిగినవి.

పరిషత్ప్రకటిత పీఠికలో నన్నయయ్య వంశీయులగు సోమరాజు వేంకటశివుఁడుగారు వ్రాసిపంపిన వంశావళి పద్యములలో చివర నీ క్రింది పద్యము కలదు.

" అజరుద్రాదులు మిమ్మెఱింగి నుతిసేయన్లేరటే నెంతవా
డ జగద్రక్షణదక్ష నిన్ను గొనియాడ న్నీ స్వభావంబు దా
సజనానుగ్రహ నిశ్చితం బగుట నా జన్మంబు సాఫల్యమం
ద జయుం డందు నిరాకరింపకఁ బ్రసన్నుండౌట సర్వేశ్వరా! "

ఈ పద్యము కనుపర్తి యబ్బయామాత్యరచితమైన కవిరాజ మనోరంజనము చతుర్థాశ్వాసాంతమున నాశ్వాసాంతపద్యములకు ముందు కథాభాగమున కలదు. (చింతామణీ ముద్రాక్షరశాలలో రాజమహేంద్రవరమున 1918 లో ముద్రితమైన ప్రతి. పుట 106) ఈ పద్యము సర్వేశ్వరశతకములోనిదే యగును. కవిరాజమనోరంజనమున నీ పద్యమున కంతగఁ బ్రసక్తి లేదు.

" తరధక్కారవవాద్య మింపొదవ గంగాతుంగరంగత్తరం
గరవప్రస్ఫుటతాళ సమ్మిళితత త్కంజాతపుంజస్ఫుర
ద్వరపుష్పంధయ మంజరధ్వనులు గీతంబొప్ప తౌర్యత్రికం
బిరవై యుండఁగ నీవు తాండవముఁ జేసెదు సర్వేశ్వరా! "

ఈ పద్యము ప్రబంధరత్నావళి (112వ పుట) లోఁ గలదు. అందీపద్యము ముమ్మడి చైత్రరాజు (విష్ణుకథానిధానములోని) దిగా నుదాహృతమైనది. కాని యీ పద్య మందు ప్రసక్తమైనట్లు తోఁపదు. ఆకృతిలోనివిగా 165 నుండి 406 వఱకు పద్యము లున్నవి. అవి యన్నియు విష్ణుకథానిధానములోనివే యని చెప్పఁదగదు. తక్కిన గ్రంథములనుండి పద్యము లం దున్నవి. వివరణ కిది చోటుకాదు. అయిన రెం డుదాహరణములు. (1)371-'ఆడెఁ దాండవ మూర్జటీ' అను పద్యము భీమఖండము (4-148) లోనిది. (2) 376-'ఊరక గొట్టక యుబ్బసంబందక' ఈ సీసము 'ఊరక మురియక యుబ్బసంబందక' అను మొదలుగా (తక్కిన చరణములు, నెత్తుగీతియు సమానమే) సకలనీతిసమ్మతములో పురుషార్థసారములోని పద్యముగా నుదాహరింపఁబడియున్నది (సకలనీతి సమ్మతము, ౩౯ పుట, ౧౦౭ పద్యము.) ఇట్లే 'వెనుకఁ గుంబోక యీ యనక' యను ౩౯౯-వ పద్యము పై నుదాహరించిన పురుషార్థసారములోనే యుదాహృతము. కావున పై పద్యమును సర్వేశ్వరశతకములోనిదై యుండు నని నాతలంపు. ఇట్టిదియే తాండవనృత్యమును వర్ణించు పద్యము సర్వేశ్వరశతకమున గలదు.

"జగతీచక్రము పాదఘట్టన నధఃకృత్యాంబై ప్రవర్తింపఁగా
గగనం బంతయు బాహుమండలసమగ్రవ్యాప్తిలం దద్భుతం
బుగ ఘూర్ణిల్ల నజాంత్యవేళల సముద్భ్రాంతాంగహారావళిన్"
నెగడం బొంగి నటింతు తాండవమహానృత్యంబు సర్వేశ్వరా!

ప్రాచీనకృతులలోని పద్యము లిట్లు విడిగా సంధాన గ్రంథములలోను, చాటుపద్యము లను పేరఁ గూర్చిన సంకలనములలోను గానవచ్చుచునే యుండును. నన్నిచోడని కుమారసంభవము, ఆంధ్రభోజుని నీతిభూషణము (ఇది యిపు డలభ్యము)లోని పద్యము లిట్లే చాటుపద్యమణిమంజరిలో నుదాహృతములుగా నా గ్రంథమునఁ జూచిన తెలియవగును.

మఱియు—

"జయశక్తి ప్రవిచంద్రతారకముగాఁ జెల్వార యథావాక్కులా
న్వయసంజాతుఁడు అన్నమార్యుఁ డవనిన్ వర్ణించి నీ సత్కథా
ప్రియసంబోధన నీదు భక్తిని మహాభివర్ణితసత్క్రాంతిగా
భయవిభ్రాంతులు లేక యీ శతకముం బ్రఖ్యాతి సర్వేశ్వరా!"

కవి తన కృతిరచనాకాలమును, తన గురువును, తన పేరును ప్రత్యేకపద్యములలోఁ జెప్పికొని తిరిగి యిట్లు వ్రాయ నావశ్యకత లేదు. మఱియు నిందు మూఁడవపాదమున యతిభంగము. ఈ పద్యము ప్రథమ ముద్రణప్రతియందు లేదు. ప్రాతవ్రాఁతలలోఁ గొన్నింట లేదు. ఈ పద్యము నడక యన్నమయ్య యితర పద్యములతోఁ బోలిన నాతనిది కా దనిపించును. దీనిని తరువాతివారు చేర్చి యుందురు. ఇట్లే ౧౩౨ పద్యమును చేర్చిన ట్లగుపడుచున్నది (ఆంధ్ర గ్రంథ మాలముద్రణము, ౨౫వ పుట).

సర్వేశ్వర శతకము భాషయందును, భావములందును, కవితావస్తువందును శివకవుల కృతులనే యనుసరించినది.

భాష:—శివకవులు ప్రత్యేకముగ నుపయోగించిన పదముల నీకవి యుపయోగించినాఁడు. అవి నేఁటి ముద్రణములలో మాఱినవి. ఈ క్రింది పదము లట్టివి.

౧. సమూహి—

'సమూహము' అను రూపమును 'సమూహి' గా శివకవులు వాడిరి. ఆ ప్రయోగము లిందు చూపెదను.

నన్నెచోడ మహాకవి[1] కుమారసంభవము నందలివి: సురసమూహి పదపద్మలు (౨-౨౨౫) ఘనసమూహి (౮-౧౯౧) శారద నీరద సమూహి చాడ్పున (౧౦-౩౮) నీరచ్ఛద సమూహి (౧౦-౩౮)

1. కుమారసంభవము-ప్రథమ భాగము, ముద్రణము ౧౯౦౯. ద్వితీయ భాగము ౧౯౧౪.

కేతన: బకసమూహి (౧౧-౭౦).

పాల్కురికి సోమనాథుఁడు[1] బసవపురాణము నందు భక్త సమూహి (పుటలు ౫౨, ౧౧౪, ౧౨౯); చతుర్వేదసారమున, ప్రమథగణ సమూహి, రుద్రగణ సమూహి, భక్తగణ సమూహి[2] వ్రతగణసమూహి యనియు నీ శబ్దమును వాడియున్నాఁడు.

అన్నమయ్య సర్వేశ్వర శతకమున[3] 'సురలన్మర్త్య సమూహిగా మనుజులఁ శోభిల్ల బృందారకోత్కరముంగా...' అని యీ పదమును ప్రయోగించి యున్నాఁడు (౧౨ పద్యము).

సర్వేశ్వరశతకపు ముద్రితప్రతులలో[4] నెక్కంట నీ 'సమూహి'కి బదులుగా 'సమంబుగా' అని కలదు. శతకమంజరియం దిట్టి పాఠమే కలదు. పుట యడుగున వ్రాఁత ప్రతి పాఠము 'సమూహి' యని చూపఁబడినది. కాని పై ప్రయోగముల ననుసరించి శివకవి యగు యథావాక్కుల యన్నమయ్య 'సమూహి' యనియే యుపయోగించె నని గ్రహింపనగును. మఱియును 'సురలన్మర్త్యసమంబుగా' నని యనుటకంటె 'సమూహి' యనుటయే లెస్స, ఇచట దేవతలను మర్త్యసమూహముగను, మర్త్యులను బృందారకోత్కరము (దేవతా సమూహము) గాను నని ఉత్కరశబ్దమే తెలుపుచున్నది. పద్యమిది.

> "సురల న్మర్త్యసమూహిగా మనుజులఁ శోభిల్ల బృందారకో
> త్కరముంగా, ఘను నల్పు, నల్పుని ఘనుం గాఁ బుణ్యపాపాలిచేఁ
> దిరుగన్సేయుచు నీ మహామహిమ ప్రీతిం బ్రహ్మాండంబునం
> దరయఁ జీవుల నింద్రజాలములుగానాడింతు సర్వేశ్వరా."

1. బసవపురాణము - ఆంధ్ర గ్రంథమాల, ౧౯౨౬.
2. చతుర్వేదసారము - శైరవ ముద్రాక్షరశాల, బందరు, ౧౯౦౪.
3. సర్వేశ్వర శతకము - ఆంధ్ర గ్రంథమాల శతకమంజరి, ౧౯౨౫.
4. వావిళ్ల వారు ముద్రించిన ప్రతిలో 'సమూహి' యని పాఠమే మూలమునఁ గలదు.

కావున 'సమూహి' యనునది సరియగు పాఠము.

ప్రాచీన పద్యమయ శాసనములలో నొకచోట నీ పదము కాన వచ్చు చున్నది.

సీ. " శ్రీమంతులైన యుద్దామభుజోద్దర్పు
లన్వయవార్ధి నీహారకరులు
రమణీయ మగుచున్న రాంకిపురాధీశు
లుగ్రనిగ్రహులు భూపాగ్రగణ్యు
లంగజాకారు లుత్తుంగగభీరులు
మిత్రవంశ జలజపత్రహితులు
గొండపశ్చిమము భూమండలాధీశులు
పాదసరోజషట్పద (స) మూహి (సమూహి)"

(Journal of Andhra History and Culture Vol. 1 No. 2. Page 67. Some un-published Inscriptions No. 4. of Nadur-padu Pillar Inscriptions.)

౨. విగుర్వించు—

సర్వేశ్వర శతకమున ముద్రిత మూలపాఠములలో 'విగుర్వించు' నకు బదులుగా 'విజృంభించి' అను పాఠ మీయఁబడి 'విగుర్వించి' అని పాఠాంతరముగా నీ క్రిందిపద్యమున నీయఁబడినది. శివకవి ప్రయోగ సరణిచే నిదియే సరియగు పాఠము. శాసనములఁగూడ నీపదము ప్రయుక్తము.

" సుమశాస్త్రద్మభవాండ పంక్తుల లయక్షోభప్రకారంబులో
నిమిషార్ధంబునఁ గాఁచి పెంపెసగు నీనేత్రానలజ్యోతి య
య్యుమ మీనాంక పురందర త్రిపురదైత్యాళి విజృంభించి భ
స్మముగాఁ జేయుట నిశ్చయింపనిది దాక్షిణ్యంబె సర్వేశ్వరా!"

ఈ పదమునకుఁ బ్రయోగములు:—నన్నిచోడని కుమార సంభవమున వచనము: గణముఖ్యాలు తలతలమని వెడలి విగుర్వించి

(౨-౧౮౯), చతుర్దోర్బల గర్వ విసర్పణంబులన్ (౧౦-౮౨౯). పద్మ నాయకు మగు నా దిండ్ల శాసనములో[1] (క్రీ. శ. ౧౧౩౯) "గౌరి కళాంక కాళిక విసర్పణతో గుడి నిల్పె భక్తునన్." అని విసర్పణ ప్రయోగము కలదు. బసవపురాణము (పుట ౮౫) కన్నప్ప కథలో 'సర్వాంగ సుందర శంకర యా విసర (?) ర్పణం బెటు దొరకొనెనయ్యా నీకు భారతము ఆదిపర్వమున (౭-౨౭౪) "నీ పర్వత వివరం బెత్తి విసర్పింపు చూత మనిన గోత్రభిదుండున్-" అనియు, ద్విపదభారతము[2] సభాపర్వములో ప్రథమాశ్వాసమున "కుటిలసద్భ్రుకుటీ విసర్పణ ఘటిత- నిటలుఁడై చటుకార్య నిర్భరత్వమున" అనియు నీ పదమునకు సమాపక క్రియకు, నసమాపక క్రియకును సమానగతమై యుండుటకుఁ ప్రయోగములు చూపఁబడినవి.

3. సురంగము—

ఈ పదమును 'మనోహరము, ఒప్పిదము' అను అర్థములలో శివకవులే కాక వారి ననుసరించిన భవికవులును వాడిరి. కొలఁది నాయా ప్రయోగములఁ జూపి యా పెనుక పదముఁగూర్చి తెలిపెదను.

నన్నిచోడ కవికుమార సంభవమునఁ ప్రయోగములు:—

చ. ఒండొకభంగి సురంగమయ్యెఁ జూపులు (౩-౩౧౯)

వ. అహంగావలోకనంబులు సురంగంబై పొలయ (౫-౫౯౯)

గీ. చిత్రవర్ణాతిశయరత్న చిత్రితాంగ
రంగవల్లీ ఖచాల సురంగాంగణముల(౭-౯౮౭)

("చిత్రవర్ణాతిశయ మూర్త్నరత్న చిత్రితాంగవల్లీ సురంగాంగణముల" అని వ్రాఁతప్రతి[3])

---

1. శాసన పద్యమంజరి ౧౯ పుట
2. ఆంధ్రవిశ్వవిద్యాలయ ప్రకటితము, పుట ౫౭.
3. మద్రాసు విశ్వవిద్యాలయ హస్తలిఖిత భాండాగార ప్రతి.

వ. వసించియాయుగము నలరారు సురంగంబుగాఁ దొంగలివట్టియుం గట్టి చెన్నుమిగులం గై సేసిన (౯-౨౨౪)

వ. ఆస్థానంబు సురంగంబుగా (౯-౨౩౬)

సీ. కామసుఖములతోఁ బూర్వకామకేళి
కామచిహ్నాలు మెయిసురంగంబుఁగాఁగ (౯-౨౪౬)
సురంగంబగు సంగరరంగంబు (౧౧-౭౬౪)

పై ప్రయోగములలో మూఁడవదానియం దిది సమాసగతమై యున్నది.

పాల్కురికి సోమనాథుఁడు పండితారాధ్యచరిత్రమున[1]:—

ద్వి. ఉరుతరగంగాతరంగోత్తమాంగ
విమలకీర్తిసురంగ! వేదాంతశృంగ![2]
ప్రమథాంతరంగ! యభంగ! యోలింగ! పుట (౨౧౯)

అని యీ పదము ప్రయోగించెను. ఇదియు సమాసగతమే.

యథావాక్కుల అన్నమయ్య సర్వేశ్వరశతకమున—మ. కడు చిత్రంబుగఁ జేయఁగా నొంటి సురంగం బయ్యె నేఖడ్గమందిడకున్నన్ (౭౮ పద్యము) అని ప్రయోగము కలదు.

ఇవి శివకవిప్రయోగములు. ఇఁక తిక్కన ప్రయోగములు:

తిక్కన సోమయాజి నిర్వచనోత్తరరామాయణములో:—

---

ఈ విసుర్వణముఁ గూర్చి 'విసుర్వణము' అను నా వ్యాసము విజయనగర కళాశాలా పత్రిక 3-వ సంపుటమునఁ జూడనగును. మఱియు సారస్వత సర్వస్వము (రక్తాక్షి భాద్రపదము) ఆంధ్ర సాహిత్యపరిషత్పత్రిక ౯-సం., బసవపురాణ టీక ౧౧౭ పుట చూడనగును. వీనియం దీ పదముం గూర్చిన సంపూర్ణ చర్చకలదు.

1. ఆంధ్ర గ్రంథమాలా ప్రచురణము, ద హేతు ప్రకరణము.
2. 'సురుచిరంగ' యని పాఠము.

చ. రవియుదయంబుగంబె మునిరాజికిభాసుర తెలుగాంచి యా
నవకులమర్దనాంక మునినాథము లైన సురంగగీతముల్
వివిధగతిప్రవర్తన నవీనము లై సొగయింప..:(౭-౧౩౯)
పోతనభాగవతదశమస్కంధోత్తరభాగమున(౧౦౭పద్యము):—

ఉ. ................చని కాంచి రంత నా
రంగలవంగలుంగవిచరన్మద భృంగసురంగనాదనం
సంగతరంగిణీకలిత సంతతనిర్మలనాకుశస్థలిన్.
జక్కన విక్రమార్క చరిత్రమున:—

ఉ. ముందటఁ గాంచె నాశుభ సముజ్జ్వలమూర్తి పురందరుండు ని
ష్యంద కృపాతరంగముఁ బిశంగ కపర్దసురంగము న్నవని
ష్యందితభక్తలోకహృద యాంగము మందరరత్నకందరా
మందిరమల్లికార్జున సమాహ్వయ జృంభితసిద్ధలింగమున్.
(౬-౨౦౦)

పై పదమును సమాసమున వాడియుంచుటచే నిది సంస్కృతపద మని యెన్నవగును. కన్నడమున సురంగ, సురంగిత అను రూపము లున్నట్లు కన్నడనిఘంటువున కలదు.

ಸುರಂಗ - A good colour, bright colour, brilliance Bp 457; 2. Great love. Fine stage or arena. ಸುರಂಗಿತ- Well coloured or tinted bright. ಸುರಂಗಿಸು-to shine.

(Kittel's Canarese Dictionary Page 1674)

పై నిఘంటువున కన్నడదేశ్యమున నీపదము భిన్నముగాఁ బరిగణింపఁబడుటచే నిది సంస్కృత పదమని చెప్పనొప్పను. సంస్కృతాంధ్రనిఘంటువుల నీ శబ్ద మీ యర్థమునఁ గానరాకున్నది. పై యర్థములలో సురంగము అనఁగా మందిరంగము (Fine stage or arena) అనునది పొసఁగుటలేదు. కాని తక్కినవి లాక్షణికముగ సరిపోవు చున్నవి.

౪. ఆరోగిణము సేయు-భోజనము సేయు—

"వేడ్కంగోరి యారోగిణం బమరం జేసి"

(సర్వేశ్వరశతకము ప. ౫౩)

ద్వి. చేరిపులగము చెచ్చెర బుచ్చుకొనుచు
ఆరోగిణము చేసి యుండలుచూడు (బసవపురాణము పుట ౫)

౫. బహురూపమాడు = వేషములు వేయు, నాటకములాడు—

మ. అమరంగా స్ఫుటభక్తినాటకము భాషాంగక్రియాంగాభిర
మ్యముగాఁ జూపిన మెచ్చి నీవిలబలేయన్నంతకున్ యోనిగే
హములన్ రూపులు వన్నెకొంచును నటుండై వచ్చి సంసారరం
గములోనం బహురూపమాడు వెలయుంగా జీవి సర్వేశ్వరా!
(సర్వేశ్వరశతకము ప. ౨౦)

సోమనాథుఁడు పండితారాధ్యచరిత్రమునః—

బహురూపమాడుచోఁ బాటి వెండీఁడు
సహజంబుఁ జూపకే జాడవచ్చినను
సరయు నేరంగమధ్యంబున నున్న
తరుణిమెఱుంగదే తన మగఁడగుట(దీక్షాప్రకరణము ౧౧౪ పుట)

బసవపురాణమున:—

శైవంబనఁగ లేదు లాబహురూపు (పుట ౨౭)

మఱియు భవి, లింగారాధన, జంగమార్చన మున్నగు పద
ప్రయోగములు శివకవులకుఁ బ్రత్యేకములు గాని భవికవులకుఁ గావు.

కర్మధారయమున మహచ్ఛబ్దము—

సుమహత్పద్మభవాండపంక్తులు (సర్వేశ్వర. ౧౬)
భక్తమహాదాక్షాపంబు (ప. ౧౬౦)

సోమనాథుఁడు బసవపురాణమున:—

ఇది సమహామహత్త్వము (పుట ౧౨)

ప్రోత్తుఙ్గసూత్రమహాద్గురువృత్త (౨౨౫)

ప్రమథమండలిలో భవ్యమహాదాక్షుఁడైన (పండితారాధ్య చరిత్రము, పర్వతప్రకరణము, ౫౫౪ పుట)

నన్నెచోడని కుమారసంభవమున నిట్టిరూపములు గలవు. "సుమహాకాళనాథుంబు" (౬ అ)

దుష్టసంహారంగా-శిష్టరక్షింప (సర్వేశ్వర. ౧౩)

దుష్టశిక్షింప - శిష్టరక్షింప (పండితారాధ్యచరిత్ర, దీక్షా ప్ర. ౨౫౧ పుట)

మది నుత్సాహించి (స. శ. ౨౬)

శౌర్యాతిశయసముత్సాహించి (పండిత. వాద. ౫౧౭ పుట)

ఇక భావములు చూచిన నీ విషయ మింకను స్పష్టము.

అన్నమయ్య కృతియందు పండ్రెండవ, పదమూఁడవ శతాబ్దముల నాంధ్రదేశమున వెలసిన వీరశైవమతము ప్రతిపాద్యమైనది. అన్నమయ్య యాంధ్ర వీరశైవమతమున పండితసంప్రదాయమని పేర్వడసిన యారాధ్యసంప్రదాయమునకుఁ జెందినవాఁడు. కావుననే తత్సంప్రదాయ ప్రవర్తలగు మల్లికార్జునపండిత పాల్కురికి సోమనాథుల గ్రంథములనుండి భావముల నేర్చి వారివాక్యములనే యథాతథముగ ననుసరించుచు, వలసినచోట విపులీకరించుచు నీలఘుకృతిని రచించినాఁడు.

అన్నమయ్య పండితారాధ్యుల పాల్కురికి సోమనాథుల గ్రంథములనే గాక, శైవులకుఁ బారాయణగ్రంథములగు శివపంచస్తవముల (మహిమ్నము, మల్హణము, ఖలయకాలీయము, అనామయము

హాలాయుధము) నుండియు భావముల నేర్చినాఁడు. ఈ స్తవములు పండితారాధ్యులు లింగార్చనా సమయమునను, శివరాత్రియందు శ్రీశైలమున భక్తులును పఠించుచున్నట్లు సోమనాథుఁడు పండితారాధ్యచరిత్రములోఁ జెప్పియున్నాఁడు. కావున నీ శివస్తవములును నన్నమయ్య కృతికి మూలములని చెప్పనొప్పును.

అన్నమయ్య యీ కృతియందు నిరూపించినది యారాధ్యసంప్రదాయికమగు సద్వైదిక వీర శైవమే యైనను, నిందుముక్తికి పరిశుద్ధమైన భక్తియోగము సాధనమనియు, భూతసేవాపరమైనజంగమభక్తియోగము మూలసాధన మనియు నిరూపింపఁబడినది. విధ్యుక్తకర్మల నాచరించుచు గురులింగజంగమజ్ఞాన సంపత్తిఁబడసి, తత్సేవాధర్మముల నిర్వర్తింపుచు, నిశ్చలభక్తియోగమున ధ్యానమార్గమున శివానందము భక్తుఁ డనుభవించు నని యన్నమయ్య యిందు వివరించినాఁడు. మఱియు కర్మ, భక్తి, జ్ఞాన, ధ్యానమార్గములను నాల్గుయోగములలో భక్తియోగమే దక్కినవానికిఁ బ్రాణమని భక్తియోగప్రకృష్టతను నిర్వచించినాఁడు.

సహజైకభక్తినిష్ఠాపరతంత్రుఁడగు భక్తునకు బాహ్యాంగములగు కేవలప్రకృతి విషయములఁ గూర్చిగాని యన్యదేవతావిషయముగాని యవసరమే యుండదు. కావుననే యన్నమయ్యకృతియందు, పండితారాధ్యులు శివతత్త్వసారమున వివరించిన "శివాపచారులను జంపవచ్చును, శివభక్తునకు పరలోకవిధులు వలదు, శివభక్తు లేవిధముగ ప్రవర్తించినను పూజ్యులు" మున్నగు శివభక్తియోగమునకు సంబంధించిన లౌకికవిషయములు కన్పట్టవు. మఱియు పాల్కురికి సోమనాథుని గ్రంథములయందు శివభక్త్యుద్రేకమున నచ్చటచ్చట కన్పట్టు నన్యదేవతాదూషణము, బ్రాహ్మణనింద మున్నగు విషయము లిం దేమాత్రమును కన్పట్టవు. అన్నమయ్య కృతియం దెచ్చట చూచినను, శివమహత్త్వము, భక్తినిశ్చలత, శాంత, సాత్త్విక, వైరాగ్యప్రవృత్తి యుద్దీపించుచున్నది.

ఇట్టి భక్తియోగనిర్వచనము ననుసరించి యన్నమయ్య తనకు ముందు గల శైవగ్రంథముల ననుసరించె ననియు, తన్నిర్వచనమునకు వలయు భావము లందుండి గ్రహించెననియు, తాను ప్రత్యేకముగఁ జెప్పఁదలఁచిన విషయముగూర్చి యా యా గ్రంథములోని భావములను విపులీకరించె ననియు, ముందు చూపఁబోవు నుదాహృతులఁబట్టి తెలియనగు. తా ననేక గ్రంథములు శోధించియే యీ కృతినిరచియించితి నన్నమయ్య యిట్లు చెప్పి యున్నాఁడు.

" ధాత్రిం భక్తజనానురంజకముగాఁ దత్త్వప్రకాశంబుగా
చిత్రార్థాంచితశబ్దబంధురముగా సేవ్యంబుగా, సజ్జన
శ్రోత్రానందముగా శుభాన్వితముగా శోధించి సర్వేశ్వర
స్తోత్రం బన్నయ చెప్పె యిజ్జగములో శోభిల్లసర్వేశ్వరా!
(౧౩౩ ప.)

అన్నమయ్య సర్వేశ్వర శతకమునకుఁ బూర్వము చూపిన మూలములలో సంస్కృతమున మహిమ్నము, మల్హణము, అనామయము, హలాయుధమునను స్తవములు, మల్లికార్జునుని శివతత్త్వసారము, పాల్కురికి సోమనాథుని గ్రంథములు (అనుభవసారము, పండితారాధ్యచరిత్రము నని చెప్పనగును.)

అన్నమయ్య స్తోత్రములలో ముఖ్యముగ మహిమ్నము నుండి పెక్కు భావముల నిందు కూర్చినాఁడు: వానిఁ గూర్చి తొలుత తెలిపెదను.

మహిమ్నమునుండి (సంస్కృతమున పుష్పదంత రచితము.)

" బహుళరజసే విశ్వోత్పత్తౌ భవాయ నమోనమః
జనసుఖకృతే సత్త్వోత్పత్తౌ మృడాయ నమోనమః
ప్రబలతమసే తత్సంహారే హరాయ నమోనమః
ప్రమహసిపదే నిస్త్రైగుణ్యే శివాయ నమోనమః (౩౧)

" భువనోత్పత్తి విధింతువో భవుఁడవై పాల్పొందఁగా దాని స
త్త్వవిలీలం బ్రభవింతువో మృడుఁడవై సర్వంబు గల్పాంతకా
రవసంక్షోభ వటించువో హరుఁడవై త్రైగుణ్యకర్తృం డదిః
శివనామాంకముఁదాల్చు నీమహిమ దాఁ జిత్రంబు సర్వేశ్వరా!"
(౧౦౦)

" హరిస్తే సాహస్రం కమలబలి మాధాయ పదయో
ర్యదేకోనే తస్మిన్ నిజ ముదహరన్ నేత్రకమలం
గతో భక్త్యుద్రేకః పరిణతి మసౌ చక్రవపుషా
త్రయాణాం రక్షాయై త్రిపురహర జాగర్తి జగతాం. " (౧౯).

" సమదోద్దిష్టసహస్రపంకరుహ పూజాపూరణార్థంబు నే
త్రము విష్ణుండు సుభక్తి యేర్పడ భవత్పాదంబు లర్చించి చ
క్రము నీచేఁ గొని దైత్యకోటి వనిలోఁ ఖండించె దానివద
తమతానేవ సమస్తదేవతలకు న్స్వత్వంబు సర్వేశ్వరా. "
(౧౩౭)

ఇవియు సర్వేశ్వరశతకమున ౩, ౧౩, ౧౪, ౧౭, ౧౫, ౯౬, ౯౭, పద్యము లన్నియు మహిమ్నస్తవానుసరణములు. విస్తర భీతి నుదాహరింపనైతిని.

మల్హణము (మల్హణకవిరచితము.)

శ్లో. " బాలోఽపి సంస్మరణమాత్ర మచేతన స్తే
లింగం కరోతి హరపాంసుమయం వినోదాత్
అత్యంతదేశధనధాన్య సమృద్ధిభాజ
రాజ్యం కరోతి హతకంటక మున్నతంచ " (౩౪)

" క్రీడాప్రపంచనిరత శ్శివ హో భవంత
మారాధయంతి......" (౧౭)

అను శ్లోకభావములను మూఁడు. నాల్గు పాదములలో కూర్చి యీ క్రిందిపద్యము రచింపఁబడినది.

“ అడంబోయిన చోట బాలురు వినోదార్థంబు పాషాణముల్
గూడంబెట్టి శివాలయం బనుచు పేర్కొన్నంతటం జేసి నా
కాడంబోయి సురాంగనాకలితదివ్యారామచింతామణి
క్రీడాశైలవిహారులై వెలయుటల్ గీర్తింతు సర్వేశ్వరా!”(౧౨౭)

అనామయము - దండిమహాకవిరచితము.

శ్లో. “ యోగీ భోగీ విషభుగమృతశ్ఛత్రపాణి స్తపస్వీ
శాంతః క్రూర శ్శమితవిషయ శ్శైలకన్యాసహాయః
భిక్షావృత్తిః భువనపతిః శుద్ధిమా నస్థిమాలీ
శక్యో జ్ఞాతుం కథమివ శివ త్వం విరుద్ధస్వభావః ”

“ సకలాధీశ్వర పట్టభద్రుఁడవు భిక్షాగామి నత్యంతశాం
తకళాత్ముండవు, రౌద్రమూర్తి, వతిసౌందర్యాంబికా సంగమా
ధికలోలుండవు దివ్యయోగివి మదిం దెల్లంబుగా నెట్టివా
రికి దా శక్యమె నీ నిజం బరసి చర్చింపంగ సర్వేశ్వరా!”

హాలాయుధము - హాలాయుధ విరచితము

శ్లో. “ యత్ప్రీత్యర్థం సకలభువ నాశ్చర్యభూతం విభాతి
జ్యోతిర్లింగం కనక కపిశం శ్రీగిరౌ వ్యోమ్ని దివ్యం
తత్పశ్యంతః శివసుకృతిన స్త్యక్తసంసారబంధా
స్త్వత్కారుణ్యా చ్చిరగణపదప్రాప్తిభాజో భవంతి. ”

“ ధరణిం బ్రాక్తనభక్తనిర్మితమహాస్థానంబులై యొప్పు శ్రీ
గిరిముఖ్యంబగు దివ్యతీర్థముల భక్తిం జూచితే వారి దు
స్తరదోషంబులు వాయు నన్న మఱి సాక్షాద్భక్తులం జూచినం
బరమార్థంబుగఁ బాయదే నరుల పాపంబెల్ల సర్వేశ్వరా!”
(౮౮)

మరియు నిందు ౮౭, ౮౮, ౧౩౪ పద్యముల భావములును
శాలాయుధ స్తవమునుండి గైకొనఁబడినవి.

మల్లికార్జునపండితుని శివతత్త్వసారమునుండి భావములకు నివు
లీకరణములు.

శివతత్త్వసారము

క. "ఏ దేశంబున నెవ్వరి
నేదెస వసియించియుండు నిల శివభక్తుం
డా దేశంబున నావురి
నాదెస వసియించియుండు పుణ్యతీర్థంబుల్" (౨౦౭)

సర్వేశ్వరశతకము

"ఏ దేశంబున నెదిశాముఖమునం దెయ్యూర నేవాడ నీ
పాదాభ్యర్చన సేయు నిర్మలుఁడు సద్భక్తుం డొకండుండు నా
యా దేశంబును నాదిశాముఖమునున్నా యూరు నావాడ గం
గాదిస్నానవనదీప్రవాహఫలదంబై యొప్పు సర్వేశ్వరా! (౧౧౯)

క. "వేదవిదులైన కోటిమ
హీదేవోత్తములు గుడిచియిచ్చు ఫలం బా
హ్లాదంబుగ శివయోగికి
నాదట బిక్షంబు పెట్టినంతన పొందున్" (౨౪౩)

"సుముఖుండై శివయోగిసాదము మదిన్ శోభిల్లఁ జేకొన్న భి
క్షము విప్రోత్తమకోటిభోజన సదృశంబన్న సౌభాగ్యయో
గమునం దారయ సమ్మహామహుఁడు వేడ్కం గోరి యారోగింం
బమరం జేసిన పుణ్యమెట్లుగురి సేయన్వచ్చు సర్వేశ్వరా!"

"ఎచ్చో నీ పదభక్తుఁ డుండు మదినిం పెక్కం బ్రయత్నంబుతో
నచ్చో నీ వనిశంబు నుండుదు త్వదీయధ్యానచిన్మూర్తులై
అచ్చో సన్మునులెల్ల నుండుదురు మంత్రాంగాతురాయుక్తులై
అచ్చో తీర్థములెల్ల నుండునిది వేదార్థంబు సర్వేశ్వరా!"

క. " జలజాత నాభ్యుత్పాద్యులు
కులకును [నిదియట్టిదని] నిరూపింప (లగ) ని
గ్గలమగు నీ నిజరూపము
దొలఁగక నీభక్తు లెఱుఁగుదురు సర్వజ్ఞా ! "

" జలజాత ప్రభ వాచ్యుతాదులుమదిం జర్చించి చర్చించి నీ
కలరూపాలయలేక చిక్కులబడంగా నిన్ను శాస్త్రార్చితా
మలశవ్యాప్తికిఁ దెచ్చి యేర్పఱచి సంబంధించి చేకొన్న భ
క్తుల శౌర్యం బుపమింపనెవ్వఁడు సమర్థుం డింక సర్వేశ్వరా ! "

శివతత్త్వసారమునందలి ౧౫౯, ౧౬౧, ౧౬౨, ౪౬౭, ౪౬౮, ౪౬౯, ౪౭౦, పద్యముల ననుసరించి సర్వేశ్వర శతకమున ౨౧, ౧౦౧, ౧౨౨, ౧౨౩, పద్యము లనుసృతులు.

శివతత్త్వసారములోని పద్యములు సోమనాథుని పండితారాధ్య చరిత్రమున ద్విపదరూపము దాల్చెనను, అన్నమయ్య యా యాపద్య భావములను సోమనాథుని గ్రంథములనుండియే గ్రహించె ననియు, శివ తత్త్వ సారానుకరణముకంటె పాల్కురికి సోమనాథుని గ్రంథములకును, నన్నమయ్యకృతికిని స్పష్టముగను నధికతరముగను శబ్దభావసాదృశ్యము లనుకరణములున్నట్లీ క్రింది యుదాహృతులనుబట్టి యెఱుఁగ నగును.

విపులీకరణములు

సోమనాథుఁడు:—

ద్వి. " సృష్టంబు మఱియును దేవాళ్ళ పశవ
స్సృష్టా యనఁగ శ్రుతిసృష్టంబులుగను
కాన యీశుండు జగత్ సృష్టికర్త
.........శివుడు గర్భాంబుధిలోన
జనియించు బుద్బుదజాలంబులట్ల
నొనయుంగ లింగమధ్య జగత్సర్వ
మనఁగ తన్మధ్యంబునందు శాసించు: "

(పండితవాదప్రకరణము, ౫౩౦ పుట.)

అన్నమయ్య:—

" జలజాతప్రభవాండ బుద్బుదముల గ్రాంతంబునం బుట్టుచుం
గలయం గ్రాఁగుచునుండు నీ పృథుల లింగస్ఫారగర్భాబ్ధిలోఁ
బలెఁ దద్బుద్బుదగర్భవాసులు హరి బ్రహ్మాదిదేవాళియుం
గలదే వారికి నీ మహత్త్వ మెఱుఁగంగా శక్తి సర్వేశ్వరా. "
(౭ పద్యము.)

సోమనాథుఁడు:—

ద్వి. "కాలగళుం డుండ కాలంబునకును
హాయనిచ్ఛాజ్ఞాశక్తి యనుటయుగాక
పరమకర్తృక పొద్ది పరికించిచూడ."
(పండిత వాదప్రకరణము ౫౫౧ పుట.)

అన్నమయ్య:—

భువనాండంబులు రథాంగములుగాఁ బుట్టించు సత్యద్భుతో
త్సవలీలావిభవంబుతోడ భవదాజ్ఞాశక్తి సర్వేశ్వరా!

(ఈయిచ్ఛాజ్ఞాశక్తి విషయము ప్రత్యేక శీర్షికగా గ్రంథమున గలదు.)

సోమనాథుఁడు:—

ద్వి. ఏచి విష్ణుండు దధీచిపై నలిగి
వైచుడు బడివిగ్గె వరచక్ర మపుడు
తుత్తుము రగుడు దైత్యులు విజృంభింప.
(పండి. మహిమ ౧౦౩ పుట.)

అన్నమయ్య:—

కింకన్ దన్ను నదల్చి చక్రమున దాఁగృష్ణుం డని న్వైచినం
జంకం బొవ్వఁగ దానిఁ దుత్తుమురుగాఁ జేఁపట్టి యుప్పొంగ వి
శ్వంకాత్ముండు దధీచి శాశ్వతులు నీ సద్భక్తు లూహింపఁగా
సంకల్ప ప్రభవ ప్రతాప వనధావ్యద్దావ సర్వేశ్వరా !
(౮౩ పద్యము.)

సోమనాథుఁడు:—

ద్వి. తలఁప "వేదాశ్చ శాస్త్రాణి" యనంగ
నిల నుపమంత్రై రనేకధా యనఁగ
తఱితఱి శ్రుతులు శాస్త్రములు మంత్రములు
నెఱి పురస్తత్రైవ నిర్గతా యనఁగ
బరగుచు సకలశబ్ద ప్రపంచంబు
వరుస నట్ల యథా శివస్తథా యనఁగ
నడఁగు జనించు పంచాక్షరియందు. (మహిమ ౧౪౭ పుట.)

అన్నమయ్య:—

అమితోద్యద్భవదీయ తత్త్వము మహీయస్తోత్ర వాణీవిలా
సములై యొప్పు సమస్తవేదములు శాస్త్ర శ్రేణియుఁ దివ్య వి
భ్రమనాదంబులు నెన్నిచూడనివి నీ పంచాక్షరీ మంత్ర భా
వములై యుండు సమస్త లక్షణముల వర్ణింప సర్వేశ్వరా!

సోమనాథుఁడు:—

ద్వి. అటుగాక యీ పుష్పమంతయు నొకఁడు
పటుభక్తి మీ పదాబ్జములపైఁ బూన్ప
మఱి పూర్వజన్మసమాధులు లేని
నెఱిముక్తి గలిగింపు నిజమట్లుగాక. (పర్వత ౪౯౦ పుట.)

అన్నమయ్య:—

ఒక పుష్పంబు భవత్పదద్వయము పై నొప్పంగ సద్భక్తి రం
జకుఁడై పెట్టిన పుణ్యమూర్తికి పునర్జన్మంబు లేదన్నఁ గా
యక కాలత్రితయోపచారముల నిన్నర్చించుచోఁ బెద్దనై
ష్ఠికుఁడై యుండెడువాఁడు నీవగుటఁ దా చిత్రంబె సర్వేశ్వరా!

సోమనాథుఁడు:—

ద్వి. ...............పరివార
దేవతలును వాసుదేవవిరించి
రవిగణాధ్యగుహభైరవమాతృ కాది
దివిజగణంబునందియు నట్లయుండ. (పండి. మహిమ. ౧౧౩ పుట)

అన్నమయ్య:—

శివవిఘ్నేశ్వర మాతృకాద్రుహిణ బ్రాహ్మీస్కందదుర్గారమా
వనితాధీశ్వరభైరవుల్ బలసి భాస్వద్భక్తి సంయుక్తినీ
కనిశంబుం బరివారభృత్యనికరంబై రన్న నిన్నింకఁ గొ
ల్వనివా రెవ్వ రజాండభాండములలో వర్ణింప సర్వేశ్వరా!

సోమనాథుఁడు:—

ద్వి. సకలేశు భక్తుల చరణోదకంబు
సకలతీర్థములకు జనయిత్రి యనియు
పలుతీర్థములఁ గ్రుంకఁబఱచుటకంటె
నిల భక్తపాదాంబువులు గొను టుఱవు
నెట్లన్న తీర్థంబు లేగుట భార
మట్లును గాక స్వర్గాదిఫలంబు
లార్చుదభక్తపాదాంబువుల్ ద్రావ
భార మేమియు లేదు ప్రాపించు ముక్తి.
(పండి. పురాతన ప్రకరణము, ౨౭౮ పుట)

అన్నమయ్య:—

పలుతీర్థంబులఁ గ్రుంగుకంటె మహిలో భక్తాంఘ్రిపానీయముల్
తలమీఁదం జిలికించుకోఁదగును తీర్థంబాడ భారంబు త
త్ఫల మత్యల్పము భక్తపాదయుగళాంభస్స్పర్శనిర్భారమై
యలరుఁ శాశ్వతభుక్తిముక్తిఫలదంబై యుంట సర్వేశ్వరా!

సోమనాథుఁడు:—

ద్వి. మాతయై కొనియాడు మహిఁ గురుభక్తి
భ్రాతయై ప్రోవఁగు పటుగురుభక్తి
తాతయై శిక్షించుఁ దా గురుభక్తి
దాతయై రక్షించుఁ దగ గురుభక్తి
వైద్యుఁడై రుజ బాపు వరగురుభక్తి
ఆద్యుఁడై బోధించునది గురుభక్తి.

(పురాతనప్రకరణము, ౩౨౦ పుట)

అన్నమయ్య:—

పెంపం దల్లి యగున్ రుజాపటలదుష్పీడావిధిన్ బోవ వా
రింపన్ వైద్యుఁడగున్ కుమార్గవిధులం గ్రీడింపఁ బోకుండ శి
క్షింపం బెల్లిదుఁడైన తండ్రియగుచున్ శ్రీమంతుఁగా నెంతయున్
సంపద్వృద్ధియొనర్పదాతయగు నీ సద్భక్తి సర్వేశ్వరా !

సోమనాథుఁడు :—

ఉ. జంగమభక్తిలింగపరిచర్యల మీఱుట యుత్తమంబు త
జ్జంగమలింగపూజ లవి సామ్యమునల్పుట మధ్యమంబు మున్
జంగమలింగపూజ యెడ నల్పత లింగము గొల్చు చున్కి య
ధ్వంగఁ గనిష్ఠమాట తర తమ్యప్రతిపత్తియొకుక్క చెప్పియున్.

(అనుభవసారము, ౨౧౭ పద్యము)

అన్నమయ్య:—

తను లింగార్చనకంటె జంగముఁడు సౌందర్యంబుగాఁ గొల్చు టు
త్తమభక్తిస్థితి, లింగజంగములను సామ్యంబుగాఁ జేర మ
ధ్యమభక్తిస్థితి లింగపూజ నధికుండై జంగమోపాసనా
ధముఁడై యుండుట భక్తియందధమని తత్వంబు సర్వేశ్వరా !

సోమనాథుఁడు:—

కం. జంగమపదాబ్జభృంగుండై
లింగార్చన సేయునట్టి లీలఁ దలిర్పన్
వెంగలిదై శవమునకును
శృంగారము చేసినట్లు శివభక్తనిధీ! (అ. సా. ౨౧౯)

అన్నమయ్య:—

లింగారాధన జంగమార్చనము లో లింభక్తికంగంబు ప్రా
ణాంగవ్యాప్తియునై స్ఫురించు నిది తత్త్వార్థంబగుంగాక నా
యంగాభ్యర్చనజంగమాహితకరుండై చేసినం దా శవ
శృంగారంబగువానిభక్తుఁ డిఁ జర్చింపంగ సర్వేశ్వరా!

పై భావము పండితారాధ్యచరిత్రమున నున్నను, శబ్దసాదృశ్యమును బట్టి యనుభవసారమునుండి గ్రహింపఁబడినది. ఇందు చివర పాదమున 'శవశృంగారము' అనుచో గణభంగ మైనను, కవి పూర్వగ్రంథములో ఆవాక్యములు యథాక్రమముగ ననుసరింపవలెను గావున నీవిషయము పాటింపలేదు. ఇది యన్నమయ్యకుఁ గల సోమనాథ కృత్యనుకరణాభిమానమే గాక శైవకవి సంప్రదాయాభిజ్ఞతయుఁ దెలుపుచున్నది.

సోమనాథుని వాక్యములనే యుపయోగించి శ్రీనాథుఁడు పండితారాధ్యచరిత్రమును రచించినాఁడు. పిడుపర్తి సోమనాథుఁ డీవిషయమై సాక్ష్యమొసగుటయేగాక తాను ద్విపదబసవపురాణములోని సోమనాథుని వాక్యములనే తన పద్యబసవపురాణమున పొదిగించి యున్నాఁడు. శైవకవి నాగులూటి శేషనారాధ్యుఁడు శ్రీశైలఖండ మను పేరఁ బర్వతపురాణమును రచించి యందు పండితారాధ్యచరిత్రమునఁ గల పర్వతప్రకరణము ద్విపదలనే పద్యములం దిముడ్చియున్నాఁడు.[1] వేయేల,

1. భారతి ౧౫ సం. ౧ సంచిక–'ప్రాచీనాంధ్ర కవులు: నాగులూటి శేషనారాధ్యుఁడు'—ఈ వ్యాసమున పండితారాధ్యచరిత్రద్విపదలను, శేషనారాధ్యుని పద్యములను చూపియున్నాఁరు. విస్తరభీతిచే నిందు విడచితిని.

పాల్కురికి సోమనాథుడే తనకు ముందు వెలసిన ప్రశస్తశైవకవి నన్నిచోడని కుమార సంభవమునుండి యథావాక్యములుగా నెన్నియో గ్రహించినాఁడు. అన్నమయ్యయు శివకవిపద్ధతిని తనకు ముందు గల గ్రంథములలోని పదపద్యభావములను గ్రహించినాఁడని చెప్పవగును.

ఈ పట్టున పాల్కురికి సోమనాథుని కాల విషయముగూడ ప్రసక్తమగుచున్నది. పై యుద్ధృతాంశముల ననుసరించి పాల్కురికి సోమనాథుని యన్నమయ్య యనుసరించినట్లు స్పష్టమగుచున్నది. మఱియు నన్నమయ్య క్రీ. శ. ౧౨౪౨ లో కృతిని రచించుట నిర్వివాదమగుటచే సోమనాథుఁ డంతకుముందుగాని, లేక యన్నమయ్యయు, సోమనాథుఁడును సమకాలీను లగుటగాని తటస్థించుచున్నది. అన్నమయ్య కృతియందుల చివఱిపద్యములలో

"అభిరమ్యంబుగ దూదికొండమహానీయారాధ్యసోమేశ్వర
ప్రభుకారుణ్యవసంత సంజనితమత్పద్య ప్రసూనావళిన్
విభవంబొప్పఁగ గూర్చి యెంతయు లసద్విఖ్యాతి సంపత్సుఖ
ప్రభవంబైన భవత్పదద్వయము నారాధింతు సర్వేశ్వరా.
(౧౩౧ ప.)

అని యొక సోమేశ్వరారాధ్యుని పేర్కొనినాఁడు.

పై పద్యమున నారాధ్యసోమేశ్వరుఁ డన్నమయ్య గురువని యీవఱకు విమర్శకులు నిర్ణయించియున్నారు.[1] ఈతఁడు పాల్కురికి సోమనాథుఁడే కాఁదగునని నే నూహింతును. సోమనాథుని సోమనారాధ్యులని యాంధ్ర వీరశైవకవులును, సోమేశ్వరుఁ డని కర్ణాటక

1. 'దూదికొండ సోమేశ్వరారాధ్యు లితని గురువు' (తెలుగు కవుల చరిత్ర. వంగూరి సుబ్బారావుగారు (౧౯౨౮) ౫౩ పుట)

'ఇతఁడు వీరశైవుఁడు. దూదికొండ సోమేశ్వరారాధ్యులవారి శిష్యుఁడు' (వావిళ్ల ముద్రణపీఠిక. భక్తిరస శతక సంపుటము 1. ౫౩ పుట)

'దూదికొండనివాసియగు సోమేశ్వరారాధ్యుని శిష్యుఁడు' (శతకమంజరి, ఆంధ్రగ్రంథమాల, పీఠిక ౧౦ పుట).

కవులును పేర్కొనిరి. అయిన నీ యైక్యనిరూపణమున కొక యాక్షేపణ. సోమనాథుడే పండితారాధ్య చరిత్రమున శివతత్త్వసారమున కందములను ద్విపదలుగా ననువదించిన ట్లన్నమయ్య కృతినుండి గ్రహించి యనువదింపకూడదా యని యనవచ్చును. దానికి సమాధానము మొదటనే కలదు. వీరశైవమతమును, బసవపండిత సంప్రదాయములను సర్వతోముఖముగ దొలుత ప్రపంచించినవాడు సోమనాథుడు. అన్నమయ్య కృతియందు సమగ్రముగ తనకు ముందున్నవానిలో గొన్నిటి మాత్రమే గ్రహించినట్లు స్పష్టము. మఱి విషయ మట్లుండ సోమనాథుని కాలముకూడ నీ యాక్షేపణమునకు సమాధానమే. పాల్కురికి సోమనాథుడు క్రీ. శ. ౧౨౮౨ ప్రాంతముల ప్రసిద్ధుడై పండితారాధ్యచరిత్రాది గ్రంథముల నానాటికే రచియించియుండు ననుటకు సాధనములు గలవు. వానినిగూర్చి ప్రత్యేకము స్థలాంతరమున జర్చించెదను.

అన్నమయ్య పేర్కొనిన దూదికొండ కర్నూలు మండలములో ప్రత్తికొండ తాలూకాయందు గలదు. కర్నూలు మండమున ప్రసిద్ధశైవ క్షేత్రమగు శ్రీశైలమున కవితాప్రాభవమును వెలయించిన సోమనాథుడామండలమున కొంతకాలము సంచరించిన యైతిహ్యము గలదు.[1] అన్నమయ్య తొలుత గోదావరీ మండలమున పట్టిసక్షేత్రవాసి యనియు, నాతడు శ్రీశైలయాత్రకుబోయి యా వెనుక పల్నాడులో స్థిరపడెననియు తద్వంశీయులు చెప్పుచున్నారు. అన్నమయ్య సోమనాథుని శిష్యుడగుట దేశకాలపాత్రానుగుణ్యముగనే యున్నదని చెప్పనగును.

---

1. పాల్కురికి సోమనాథుడీ ప్రాంతమునందే 'మల్లమదేవీపురాణ' మను కృతి రచియించె నని యిప్పటికి ముప్పదేండ్లకుముందు శ్రీ పసపుల నాగయ యోగిగారును, కీ. శే. మా నాయనగారును చెప్పగా వింటిని. ఇరువదేండ్ల క్రిందట కర్నూలు మండలమున సంచారము గావించి, 'నా కర్నూలుమండల యాత్ర' అను వ్యాసమున బ్రహ్మశ్రీ వెంబాకం సుబ్రహ్మణ్యశాస్త్రిగారి గ్రంథమునుగూర్చి వ్రాసితి. శ్రీ సుబ్రహ్మణ్యశాస్త్రిగారి వ్యాసము 'సారస్వత సర్వస్వము' అను పత్రికయందు ప్రకటిత మైనది. ప్రస్తుత మీ పత్రిక వ్యాప్తిలో లేదు.

ఈకృతిని శతక మనుటకంటె స్తోత్ర మని చెప్పుటయే చెప్ప దగిన దని ముందు నుడివితిని. సర్వేశ్వర స్తోత్ర మనియు, సర్వేశ్వర స్తవ మనియుఁ గవి దీనిఁ బేర్కొనినాఁడు. 'శతక' మని యున్న పద్యము నీకవిది కాదనియు నివలనే తెల్పినాఁడను. ఇందు మకుటనియమము మున్నను, నిందు కేవలశతకములలోవలె ముక్తకములుగాక కొన్ని శీర్షికలతో నున్నది.

ఆజ్ఞాశక్తి, భక్తశీర్ష ప్రభావము, భక్తమహిమ, పూజామాహాత్మ్యము, శివయోగానందము, భక్తి ప్రభావము, భక్తియోగము, చిత్తవశీకరణము, భక్తిసంస్కార ఫలము, పంచాక్షరీమహిమ మున్నగు శీర్షికలచే నీకృతి సోమనాథుని యనుభవసారమువలె చిన్న కావ్య మని యొప్పఁ దగియున్నది. నేఁటి ముద్రితప్రతులయందీ శీర్షికలలో పద్యములు తారుమారై యున్నవి. ప్రత్యేకముగఁ గొన్ని విషయములఁ గూర్చి కవి చెప్పఁదలఁచిన ట్లీ శీర్షికలయందలి విషయములు తెల్పుచున్నవి. ఇట్లే శివతత్త్వసారమును శతకములోఁ జేర్పఁబడినది. అది పండితారాధ్యచరిత్రమున 'శతకంబు శివతత్త్వసారము' అను పాదమున శతకంబు అనునది శివతత్త్వసారమునకు విశేషణముగఁ జేయుటచే గలిగిన పొరపాటు.[1] ఈ పట్టున సంస్కృతాంధ్రశైవ స్తోత్రములు పెక్కులు పేర్కొనఁబడినవి. ఇందు శతకము, శివతత్త్వసారము వేఱు వేఱు గ్రంథములు. శతకము మల్లికార్జునపండితుని శ్రీగిరిమల్లికార్జున శతకము[2] కావచ్చును. శివతత్త్వసారపీఠిక ననుసరించి శతకకర్తల చరిత్రమునను, నింకను రెండుమూఁడు వ్యాసములందును శివతత్త్వసారము శతకమను పొరపాటు దొరలినది.

1. శివతత్త్వసారపీఠిక, 3 వ పుట.

2. ఈ శతకమును బ్రహ్మశ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రులవారు గుర్తించి యున్నారు.

ఈ శతకమున వారు గుర్తించిన పద్యము మదరాసు విశ్వవిద్యాలయము వారి ప్రాచ్యలిఖిత గ్రంథసంచయమున సంకలనచంద్రో గ్రంథములో (సం 330) కొక దానియందుఁ గలదు.

సర్వేశ్వరస్తోత్రము వలెగా పూర్వముద్రణము నందె కలదు యిది శతకము కాదని శీర్షికలు విభజించి చూడవలెను.

అన్నమయ్య కృత్యంతరము లీలానంద సర్వేశ్వర శతకమునం దేఁబదిపద్యములు లభించినవి. ఆద్యంతపద్యంబుల నిం దుదాహరించు చున్నాఁడను.

శ్రీసర్వేశ్వరుఁ గా సదాశివునిఁ గా శ్రీరూపునింగా నిరా
భాసాఖ్యాతునిఁ గా నిరంజనపర బ్రహ్మంబుగా బ్రహ్మవి
ద్యాసారాంగునిఁ గా నిరంతరము నే ధ్యానింతు హృత్పద్మ వి
కాసీనస్థిరుఁ గా గురుప్రభుని లీలానందసర్వేశ్వరా !
అంతర్మధ్యసబాహ్యలక్ష్యత్రివిధా కారంబులన్ ఖేచరీ
ప్రాంతంబై విలసిల్లు నందునను మధ్యాగ్రబాహ్యముల్ రెండన
త్యంతం బెన్న నిరర్థకంబగును నంతఃఖేచరీముద్ర స
ర్వాంతర్యామి యనం బ్రసిద్ధియగు లీలానంద సర్వేశ్వరా !

ఈ పద్యములు నముద్రితములు.[1] సర్వేశ్వర స్తోత్రముతోడ వీనిని ముద్రించి, మూలమునఁ జూపుచు ప్రాచీన భాషాసంప్రదాయాను సారముగ పరిష్కరణము గావించిన ప్రాచీనశైవవాఙ్మయమునకు, ప్రాచీనాంధ్రభాషా వాఙ్మయ వికాసమునకు నిది బహూపకారక మగు ననుటలో సందియము లేదు.

సూచిక:—ఈ సర్వేశ్వర శతకమున సర్వేశ్వరా! అను మకుటముమార్చి "చండికాత్యాయనీ" అను మకుటమును పెట్టి, అన్నమయ్య పద్యములనే యుంచి, వేములకామేశ్వరరాయకవి "చండికాత్యాయనీ శతకమును" తన పేర ప్రకటించినాఁడు. అది 1918 లో పెద్దాపురము (తూర్పు గోదావరీమండలము) లో జగపతిముద్రాక్షరశాలలో ముద్రితమైనది.

1. 'ప్రాచ్యలిఖిత పుస్తకభాండాగార సూచిక. (Descriptive Catalogue of Telugu Manuscripts. VII—Satakas. No. 1694 Page 1953.)

ఈ లీలానంద సర్వేశ్వరశతకము అన్నమయ్యశతకము కాదని యాంధ్రకవి తరంగిణి. కాని ప్రాచీన భాషాసంప్రదాయము ననుసరించి యిది యన్నమయకృతమని చెప్ప నొప్పును. సర్వేశ్వరశతకములోవలె నిందును తద్యంతియములు పద్యములలో యుండవచ్చును.

# పెద్దయామాత్యుఁడు

ఈతఁడు విక్రమార్కచరిత్రము రచియించిన జక్కనకవికి పితామహుఁడు. నెల్లూరి తిరుకాళ మనుజవిభుని సభలో పెద్దయామాత్యుఁ డీక్రిందిరీతిని సాహిత్యవిద్యా విశేషములను ప్రదర్శించినవాఁడని విక్రమార్క చరిత్రావతారిక విశదము చేయుచున్నది.

సీ. సంస్కృత ప్రాకృత శౌరసేన్యాదుల
 గడియలో నొక శతకంబుఁ జెప్పఁ
ప్రహసన ప్రకరణ భాణాది బహువిధ
 రూపకంబుల యందు రూఢి మెఱయఁ
జక్ర చతుర్భద్ర చతురుత్తరాధిక
 క్షుద్రకావ్యములు పెక్కులు రచింప
నాంధ్రకవిత్వంబు నందుఁ బ్రబంధంబు
 లెలుగా తజ్ఞులు మెచ్చఁ జెప్ప
నిర్మల నేరీతి నేధాతువున నేమి
 నవరసముల సువర్ణనలు సేయ
సరి నేకసంథా ద్విసంథా త్రిసంథలఁ
 దొడరినఁ బోరి పోరిఁ గడవఁ జదువ
నెవ్వఁడే యవధాన మెఱుఁగు నయ్యవధాన
 మున వాని కించుక ముల్లుసూవ
వృత్తకందము కందవృత్తంబులును చతు
 ష్కందంబు మొదలుగాఁ గలుగ గర్భ
కావ్యవర్గముఁ జెప్ప క్రమప్రబంధముల్
 శ్రోత్రలు పుట్టించుకొని లిఖింపఁ
గా నక్షరచ్యుతకంబు మాత్రాచ్యుత
 కంబు బంధచ్యుతకంబు నామ
గోప్యంబులును క్రియాగోప్యంబులును భావ
 గోప్యంబులును చెప్ప గోష్ఠియందు
పద్యంబు గీతి నార్భటమునఁ జదువంగ
 నెల్లవిద్యల నంచు నెఱుఁగ నేర్చు

గీ. వసుధ నెల్లూరి తిరుకాళ మనుజవిభుని
సమ్ముఖమ్మున సాహిత్యసరణి మెఱసి
మహిమఁ గాంచిన పెద్దయామాత్యసుకవి
మనుమఁడవు నీవు నీవంశ మహిమ యొప్ప.

పై నుదాహరించిన పద్యమునుబట్టి పెద్దయకవి, ఆశుమధురచిత్ర విస్తరములను చతుర్విధకవితలను నెఱింగినవాఁడని తెలియుచున్నది. చిత్రకవిత్వమున నేఁటి గర్భకవిత్వమని యెఱుంగునది. పెద్దయకవి గ్రంథములేవియు లభింపలేదు. ఈతఁడు. క్రీ. శ. 1208 నుండి 1289 వఱకు నెల్లూరును పరిపాలించిన చోడతిక్కరాజు (తిరుకాళత్తి) కాలములో నున్న వాఁడు. ఈ చోడతిక్కరాజే మనుమసిద్ధి తండ్రి. పెద్దయకవి క్రీ. శ. 1240 ప్రాంతము వాఁడని పై కాలము నిర్ధరింపఁ గలదు.

## వెన్నెలకంటి అన్నయ

ఈతఁడు షోడశకుమారచరిత్రను రచించెను. ఈ కృతికే భేతాళ పంచవింశతి" యను నామాంతరము గలదు. భేతాళ పంచవింశతి, కవిభల్లటకృతముగా లాక్షణికు లుదాహరించిరి. ప్రస్తుతము ముద్రితమైన షోడశకుమార చరిత్రము లోని భాగములను, నముద్రితమగు భేతాళపంచవింశతి లోని భాగములను నొకటిగానే యున్నవి. ఇప్పటి కొకశతాబ్దిక్రింద పరవస్తు చిన్నయసూరిగారు నేటి షోడశకుమార చరిత్రలో గల పద్యముల నుదాహరించి దానికి భేతాళపంచవింశతి అని నామకరణము చేసి యున్నారు. సీతారామాచార్యుల వారిందలి ప్రయోగములను షోడశకుమార చరిత్రగానే యుదాహరించి యున్నారు.

మొత్తము మీఁద రెండు గ్రంథములకు నవతారికా భాగము లేదు. షోడశకుమార చరిత్రలో నాశ్వాసాద్యంత పద్యములున్నను, నన్ని యాశ్వాసములు లభింపలేదు. భేతాళపంచవింశతి యందును

గ్రంథైకదేశభాగమే లభించినది. షోడశకుమార చరిత్రమున లక్ష్య మగు పద్యముల ననుసరించి అన్నయ్య, తమ్మమంత్రియగు సూరామాత్యునికిఁ గృతి నిచ్చెననియు నాతఁడు మంత్రిసత్తముఁడనియు, కావ్యపురాణ వేత్త యనియుఁ దెలియుచున్నది. సూరనామాత్యుని తండ్రి అన్నయ యనియుండే తెలుపబడినది. ఈ సూరనామాత్యుని పశ్చిమచాళుక్య చక్రవర్తియగు సర్వజ్ఞసోమేశ్వరుని (1126-1138) తోడను, జగదేక మల్లునితోడను, (క్రీ. శ. 1148) కృష్ణకంధారుఁడను యాదవరాజు తోడను (క్రీ. శ. 1250) పోల్చియుండుటచే కృతికర్తయగు వన్నయ క్రీ. శ. 1250 ప్రాంతము వాఁడు గాని సమకాలికుఁడు కాని కాఁదగును. మఱియు నిందలి యాశ్వాసాంత పద్యముల గొన్నింటిని జక్కనవిక్ర మార్కచరిత్ర యందనుసరించుటయు పై యూహకు సాధకమగు చున్నది. ఉపలబ్ధమైన షోడశకుమారచరిత్ర రచనము, మనోహరమై నిర్దుష్టమై వెలయుచున్నది.

## క్షేమేంద్రుఁడు

సంస్కృత వాఙ్మయప్రపంచమున నత్యంత ప్రసిద్ధుఁడైన క్షేమేంద్రుని పేరుతో ప్రాచీనాంధ్రవాఙ్మయమున వెలసినకవి. ఈతని నిజనామము లక్కాభట్టనియు, క్షేమేంద్రుఁ డితని బిరుదమనియు నీతఁడు* శూద్రకరాజ చరిత్రము, శతపత్రీసంవాదము, ముద్రా మాత్యము ననుకృతులు రచించెననియు మడికిసింగన సకలనీతిసమ్మత గ్రంథపీఠిక 8-వ పుటలో వ్రాయఁబడియున్నది. సంకలన లక్షణ గ్రంథములయందు క్షేమేంద్రుని పేర గ్రంథనామములతో పద్యము లుండుటవలన నీకవియు గ్రంథములు విలసిల్లియుండుట నిస్సంశయము. ఈకవి కాలముఁ గూడ నొకవిధముగా నిశ్చయింపవచ్చును. సంస్కృ తమున క్షేమేంద్రకవి క్రీ. శ. 1060 ప్రాంతమున కాశ్మీరదేశమున విలసిల్లియుండెను. అనగా నాతఁడు నన్నయభట్టారకునకు సమకాలి

---

* శూద్రకరాజచరిత్రము కవిభల్లటుండని లక్షణగ్రంథములు చాటుచున్నవి. ప్రాచీనాంధ్రకవులు. (2) క్షేమేంద్రుఁడు. కావున నీగ్రంథకర్తృత్వము క్షేమేంద్రుని కీయఁదగదు. చూ. కవిభల్లటుఁడు. (యువభారతి. 1936 [illegible] పుట. 42.)

కుఁడు. క్షేమేంద్రుని పేరును బిరుదముగా ధరించియుండుటచే నితఁడు 1060-కి తరువాత వాఁడని చెప్పవలెను. క్రీ. శ. 1360 ప్రాంతమున ప్రసిద్ధికెక్కిన తిక్కన తన కవివాగ్బంధమున నితనిని, నితని గ్రంథమును పేర్కొనియుండుటచే నంతకంటె ముందువాఁడు. కనుక క్షేమేంద్రుఁడు 13-వ శతాబ్దమువాఁడని నిశ్చయింపవచ్చును. కావుననే యీతఁడు శివకవియుగమున చేర్పబడినవాఁడు

కవివాగ్బంధము:—

వ॥ ఇందులో వృద్ధియతికి క్షేమేంద్రులు చెప్పిన శతపక్షిసం వాదములో బద్యము.

సీ. అమలినాకురరూపి యాద్యంతసకలలో కైకసంస్తుత్యసురాతువంద్య
కమలాసనాభ్యర్క కాంతాబ్దవరదేహ కాశీశ్వరయరవి కైరవాప్త.

క.— తనరగ కవివాగ్బంధనమను ఛందం బవని వెలయ హర్షముతో ది
క్కన సోమయాజి చెప్పెను జనులెల్లనుతింప శాస్త్రసమ్మతిగాగా

తంజావూరి పుస్తకభాండాగారపట్టిక. సంఖ్య 703. పుట 294. పదునైదవ శతాబ్దియందుండిన ప్రసిద్ధలాక్షణికుఁడు వెల్లంకితాతంభట్టు తన కవిచింతామణిలో శతపక్షిసంవాదమునుండి యీ క్రింది పద్యము నుదాహరించియున్నాఁడు.

శా. నీవీబంధముపీడ వీడ మోవియు వర స్నేత్రంబులల్లాడ చన్
ద్రోవల్ గానఁగ విచ్చు ద్రుమ్ముడి విరుల్ వ్యత్యస్తలింబెంద ని
ద్రావాగారము లోన చెమ్మగిల చిత్రంబు త్రేలంబొంద నా
నావిభ్రాంతులు పుట్టు నింతులకుఁ బెంతన్వింత వారుండినన్.

## ఆంధ్రభోజుఁడు

క్షేమేంద్రుఁడను సంస్కృతకవి వలెనే యాంధ్రభోజుఁడను తెలుఁగుకవి సుప్రసిద్ధుఁడగు భోజరాజు పేర వెలసినవాఁడు. ఈతఁడు పేరుఁబట్టి రాజకవియేమో తెలియరాదు. ఈతఁడు నీతిభూషణమను నొక రాజనీతి గ్రంథమును రచించినట్లు మడికిసింగన సకలనీతిసమ్మత

గ్రంథకర్తృక తెల్పుచున్నది. ఈ గ్రంథమునుండి పదునాలుగవ శతాబ్దాంతముననున్న మడికిసింగన పద్యముల నుదాహరించుటచే నాతనికి పూర్వుఁడు వాఁడని నిశ్చయముగా చెప్పవచ్చును. కవికాలచరిత్రము బట్టి చూడగా నీతఁడు క్షేమేంద్రునితో సమకాలికుఁడుగా కన్పట్టుచున్నాఁడు. కావుననే యీతఁడు క్రీ. శ. 1100-1350 వఱకు గల శివకవియుగమున చేర్పబడినవాఁడు. పదునాఱవ శతాబ్దమున ప్రసిద్ధలాక్షణికుఁడగు లింగమగుంట తిమ్మన తన బాలబోధచ్ఛందమున గూడ నీతిభూషణమునుండి పద్యముల నుదాహరించియున్నాఁడు. నీతిభూషణములోని యొకపద్యమును కూచిమంచితిమ్మకవి తనసర్వలక్షణసార సంగ్రహమున భైరవుని శ్రీరంగమహాత్మ్యములోనిదిగా నుదాహరించియున్నాఁడు. ఈపద్యము సకలనీతిసమ్మతమున నీతిభూషణములోనిది యని యుండుటచే తిమ్మకవియుదాహృతి పొరపాటని గ్రహింపనగును. పైయిరువురు లాక్షణికులచే నీగ్రంథ ముదాహృతమగుటచే నిది మిక్కిలి వ్యాప్తిలోనున్న గ్రంథమని గ్రహింపవచ్చును.

సకలనీతిసమ్మతమున 'నీతిభూషణము'నుండి యుదాహరింపబడిన పద్యములలోఁ గొన్నింటి నిందు దుద్ధరించుచున్నాఁడను.

ఉ. అకులవృత్తి రాఘవుశరాగ్రమునందుఁ దృణాగ్నలగ్ననీ
రాకృతి వార్ధి యింకుట దశాస్యునిఁ జంపుట మిథ్యగాదె వా
ల్మీకులు సెప్పకున్న కృతిలేని నరేశ్వరువర్తనంబు ర
త్నాకరవేష్టితావని వినంబడ దాతఁడు మేరువెత్తినన్. పుట 4.

ఉ. మందర సర్వలక్షణ విశుద్ధకవిత్వముఁ గన్నచోఁ రస
స్యంది నిజస్వభావుఁడనఁ జాలిన యట్ల నిజస్వభావుఁ డా
నందముఁ బొందునట్లు కుజనప్రకరంబు నెఱుంగఁజేర్చునే
చందురుఁ జూచి మోదమున సాగరముబ్బిన మాతులుబ్బునే. పు.6

కం. ఏనతనికి మాన్యుఁడనని
భూనాథుని కరుణ నమ్మి పొంగిరటుఁ ము నే
నానియతి వదలుటొప్పదు
నానాటికిఁ గ్రొత్తమున్నవలు నృపతులకున్. పుట. 56

# ప్రథమ పంచతంత్ర కవి

మడికిసింగన సకలనీతిసమ్మతములో నుదాహరించిన పంచతంత్రము, తెనుఁగున వెలసిన పంచతంత్ర భాషాంతరీకరణములలో మొదటిది. ఆకవి పేరు తెలియరాలేదు. కావున పంచతంత్రకవి యని పేర్కొంటిని. ఉదాహృతపద్యములను బట్టి చూడ నీ కవి క్రీ. శ. 1350 ప్రాంతము వాఁడని తోఁచినది. క్రీ. శ. 1400 ప్రాంతము వఱకు ముందువాఁడనుట నిశ్చితము. ఈ పంచతంత్రము నుండి కొన్నిపద్యముల నుదాహరించుచున్నాను.

ఉ. శ్రీగలవానిఁ జేరయుఁ బ్రసిద్ధపతివ్రతఁ జెడ్డయింతియున్
జాగిని వ్రజలోభియు సుజాతి విజాతియు ధర్మనిర్మలో
ద్యోగినిఁ బాపకర్ముఁడును నొప్పడు వానిఁ గుమార్గుఁ డన్ విశే
షాగమవేది మూర్ఖుఁ జెడనాడుచు నుండుట నీతినైజముల్.

ఉ. కొందఱు చెప్పినంతయును గూర్చ వచింతురు చిల్క పోలికన్
కొందఱు మూగభంగి నొకఁగూడఁ దలంచి వచింప నేరరిం
పొందఁ దలంచినట్ల పలనొవ్వ వచింతురు కొంద ఱుర్విలో
నెందును సత్కవీంద్రుగతి నీక్రియ మర్త్యులు మూఁడుచందముల్.

కం. దుష్టనృపతి పరిజన
శిష్టతచే నేర్పుఁడవుడు శిష్టుండయ్యున్
దుష్టపరిజనముఁ గూడినఁ
గష్టుండగు సర్పకలిత ఘనశాఖగతిన్.

కం. పోఁడిమి పౌరోహిత్యం
బేఁడును మాసాదివత్య మింపెసగంగా
మూఁడుదినంబులు చేసిన
వాఁడు సుమీ ఘోరనరకవాసుఁడు మీఁదన్.

చ. అలిమి రణంబునం బడిన యాతని సంతతిఁ బ్రోవఁ డేని చే
కులనట జీవితంబుఁ గొని ఘోరరణంబున నోడి వచ్చినన్
బలవక యుండెనేని జనపాలుని దిక్కన నంతవేడ్కయున్
జెలువున జెడ్డప్రాణములు వెళ్లిరి యావని లోన సేవకున్. పృ. 48

# ప్రథమ కామందక కవి

పంచతంత్రము నుండి పద్యములు ఉదాహృతమైనట్లుగా కామందకము నుండి పెక్కుపద్యములు ఉదాహృతమైనవి. ఈరచయిత పేరును తెలియరాలేదు. ఈతరువాత క్రీ. శ. 1684 లో జక్కరాజు వెంకటరాజు కామందకము పద్యకావ్యముగా రచించి యున్నాఁడు. కావుననే ప్రథమకామందక కవియని పేర్కొంటిని. ఈతఁడు క్రీ. శ. 1400 ప్రాంతమునకుఁ బూర్వుఁడు. రచనను బట్టి శివకవియుగమునకుఁ జేరఁదగినవాఁడని యూహించితిని. భావిపరిశోధనమున నిట్టికవులఁగూర్చి విశేషములు బయలుపడునేమో? ప్రస్తుతము సకలనీతిసమ్మతమునుండి యీగ్రంథమున నుదాహృతములైన వాని రెండు పద్యములను పొందుపఱచుచున్నాఁడను.

ఉ. స్నానవిలేపనాభరణ చారుసముజ్జ్వలగాత్రుఁడై శుభ
స్నానము నాత్మదత్తవసనస్ఫుటమూర్తియు నైన దేవులన్
స్థానము వేర్చి వారిసదనంబుల కేఁగక చేయుచున్నిజా
ధీనమనస్కుఁడై సతుల కీవులునమ్మక యుక్కిరొప్పగున్. పు. 82

సీ. భద్రసేనుఁడు నిజపత్ని యింటికిఁ జన
వరనితోఁ బుట్టువ యతనిఁదునిమె
తల్లిమంచముక్రింద యల్లనయడఁగి కాఁ
బుత్రుండు కారూషుఁ బొడవడంచె
లాజలువిషమున నోజించి కేనియ
యని కాశిరాజుఁ దద్వనితవధఁ చె
గరళార్త మేఖలా ఘనమణి సౌవీర
భూపుపై రంత్యు నూపురముచేత

జాతుషీశస్త్రంబు మిసుకొని జదలయందు
రమణి యొక్కర్తుకయ విదూరథునిఁ జంపు
వెలఁగి నమ్మక పతియింటి కేఁగఁజనదు
కెరలి శత్రులవయి ప్రయోగింపవలయు. పుట 82.

# అనుబంధము

పుట  విషయము

15 అశోక్‌జ్ఞాపిక. బ్రౌనుదొరవారి గ్రంథసూచికలు గ్రంథవిస్తరభీతిచే ప్రత్యేకముగాఁ జూపలేదు.

21 ఆంధ్రకవితరంగిణి నేటికి తొమ్మిదిసంపుటములైనది.

37 తటినాఁడు - తఱినాఁడు అద్దంకిసీసము. E. P. I. Vol IV.

58 పేరఁడు - ప్రహారీశబ్దభవమని ఆంధ్రభాషాచరిత్ర.

పేరటు - మహాస్థానము.

67 యుద్ధమల్లశాసనము పెక్కువిశేషముల కాస్పదమైనది గాన విపులముగాఁ దెల్పుట యావశ్యకమైనది.

69-70 'కొంగున నగ్నిఁ దాఁచినట్లు' అను నానుడి శ్రీపతిపండితుఁడు బెజవాడలో నీయద్భుతప్రదర్శనము చేసిననాటనుండియు కలిసినది. కొంగున నిప్పుముడుచుట మిక్కిలి దుష్కరకార్యము. తిక్కన భారతము స్త్రీపర్వము 2-178 లో "అట్టికర్ణునిఁ గొంగున నగ్నిఁ దాఁచినట్టు లెఱ్ఱయిజూచితో యున్మ్మచెవుమ" అని దీనిని తొలుత వాడియున్నాఁడు.

80-81 80-వ పుటలోని యాంగ్లేయభాషలో "alias Nripadhamandu" అనుమాటలతో 81 పుటలో "not to the epic hero Arjuna" అనుమాటలతో కలిపి చదువవలయును. అటెనుక 80-వ పుటలోని "కావంయారవి కృతులేమియు" అను భాగమును చేర్చి చదువవలయును.

| పుట | విషయము |
|---|---|
| 108 | శాసనప్రతిబింబము నిందుతో ప్రకటించుచున్నాను. కాని శాసన ప్రతిబింబము స్పష్టముగా లేకపోవుటచే నిందులోఁ జేర్చుటకు వీలు లేకపోయినది. |
| 111 | కోరుమిల్లి శాసనము ఇండియన్ అంటిక్వేరీ 14-వ సంపుటము 63-వ పుటలో ప్రకటితమైనది. సోమదేవసూరి యశస్తిలక చంపువున 'రగడ' త్రిపురాంతకోదాహరణము 81-వ పుటలోను, ఉదాహరణ వాఙ్మయము 71-వ పుటలోను నిచ్చియున్నాఁడను. |
| 153 | నన్నయభట్టారక చరిత్రను ప్రత్యేకముగా నివ్వటికిఁ బదిరెండేండ్ల క్రిందట శ్రీ. శ. కాశీభట్ట బ్రహ్మయ్య శాస్త్రిగారు రచియించి యున్నారు. |
| 157 | సంస్కృత మహాభారతమును సర్వాంగసమముగ పరిశోధించి ప్రకటించుచున్న భండార్కరు పరిశోధనాలయము వారి యాది పర్వపీఠికఁగాని దాక్షిణాత్యసంహితాపాఠములతో ప్రత్యేకముగఁ బ్రకటితమైన భారతము యొక్క యుపోద్ఘాతమును గాని చూచిన నన్నయభారతమున కెంతటి ప్రాముఖ్యమీయఁ దగునో తెలియఁగలదు. దేశభాషలలో పరివర్తనమైన భారతములలో నన్నయభారతభాగమే మొదటిది. నేటికిని నన్నయభారతమునకు స్వప్రమాణమగు ముద్రణము వెలువడ లేదు. ఉన్నవానిలో 'ఆనంద' వారి ముద్రణములు పేర్కొనఁ దగినవి; అవియే వ్యాప్తిలో నున్నవి. దీనికి నూరేండ్ల క్రిందట భారతము లక్ష్మపతిసోమయాజి 'కూలంకష' వ్యాఖ్య రచియించినాఁడు. అందు సభాపర్వము మాత్రమే ముద్రితము. ఉత్తరువాత, ఆది, విరాట, ఉద్యోగ శాంతిత్రయములకు వ్యాఖ్యలు వెలసినవి. కాని యివి పాఠభేదనిర్ణ |

| పుట | విషయము |
|---|---|

యము కాకుండ, లక్ష్యములైన పాఠములనుండి రచితము లైనవి. ఆంధ్రభాషాచరిత్ర ద్వితీయసంపుటమున, నన్నయ భారతభాగమునందలి సౌపర్ణోపాఖ్యానము, తాళపత్రప్రతుల ననుసరించి ముద్రితమైనది. సంశోధితమై, సప్రమాణమై, శాస్త్రీయ పద్ధతులపైని ప్రామాణికముగ నన్నయభారత భాగము ముద్రితమైనచో, ప్రాచీనభాషా వాఙ్మయ సాహిత్య సంప్రదాయపరిజ్ఞానమున కొక దివ్యజ్యోతి కాఁగలదు.

191 గోకర్ణదేవచోడుని శిలాశాసనము శ్రీకారస్వరూపము గమనింపఁ దగినది. ఇది నేటి 'శ్రీ'వలెగాక 'శ్రి' అనురీతిగ చెవియొక్క ఆకారమువలె నుండును. కాబట్టియే చెవులు శ్రీవర్ణాకారంబులని నన్నెచోడమహాకవి వ్రాసియున్నాడు. తరువాతి కవులు దాని ననుసరించిరి. ఈయక్షరము 9 సంఖ్యవలె నుండుటచే నధునాతనకవులు నవసంఖ్యతో చెవులనుపోల్చి నారు. 198 పుటలోని యథసూచిక నిచ్చట చేర్చి చదువవలెను.

198 అథసూచిక లేదు.

280 నన్నెచోడ మహాకవి కుమారసంభవమును మదరాసు విశ్వవిద్యాలయమువారు క్రీ. శ. 1949 లోఁ బ్రకటించినారు. ఈ మహాకవి కాలనిర్ణయమునుగూర్చి ప్రశస్తపరిశోధనచేసిన పరిశోధకశిఖామణులు శ్రీదేవరపల్లి వేంకటకృష్ణారెడ్డిగారు, 'నన్నెచోడకవి చరిత్ర'యను సుద్గ్రంథముఁ బ్రకటించిరి. 1941 తరువాత వెడలిన నన్నెచోడకవి వాఙ్మయమును గూర్చి నా 'ఆంధ్రవీరశైవవాఙ్మయము' అను గ్రంథముఁ జూడుఁడు.

పుట విషయము

286 ఇటీవల మల్లికార్జునపండితుని కన్నడశివతత్త్వసారము లభ్యమైనది. అదియు నసమగ్రమే. తెనుగునందువలె కందపద్యములతో నున్నది. 184-491 వరకు, 736-740 వరకు సంఖ్యగల పద్యములు లభించుచున్నవి. ఈ పద్యములు తెలుఁగు పద్యములతో సరిపోవుచున్నవి. దీనినిఁబట్టి తెలుగుశివ తత్త్వసారమున రమారమి వేయి పద్యములుండునని యూహింపఁబడినది. మల్లికార్జున పండితుఁడు, కన్నడమునను, తెనుగునను చంపకోత్పలమాలికలతో 'శ్రీగిరి(పర్వత) మల్లికార్జునా' యను మకుటముగల శతకములను రచియించి యున్నాఁడు. కన్నడ శతకము, వేఱొక కవికృతముగా లభ్యమగుచున్నది. తెనుగు శతకము దొరకలేదు. దానిలో నీక్రిందిపద్యము లక్షణగ్రంథముల లభించినది.

ఉ. లోకములన్ని నీతనువులోనివ; నీవట యెంతకల్గుదో
నాకిపపద్మసంభవజలార్దను లాదిగ నెల్లపెద్దలున్
నీకొలదింతయంతయని నేరరు త్రొక్కుడొందంగిరన్న ని
న్నేకరణిన్నుతింతు పరమేశ్వర పర్వతమల్లికార్జునా.

ఇదియే పాల్కురికిసోమనాథుఁడు, 'శతకంబుశివతత్త్వసారము' అను ద్విపదయందు పేర్కొనిన శతకమని తోఁచుచున్నది. ఇంక మల్లికే శ్వరగద్య మొదలగు పంచగద్యలఁ గూర్చిన వివరములు నాయాంధ్ర వీరశైవవాఙ్మయమునఁ జూడవగును.

287 గొమ్మన. ఈతఁడు తెలుఁగుదేశమున ప్రాచీనకాలమున ప్రసిద్ధికెక్కిన మంత్రిశిఖామణులలో నొకఁడు. మహాశూరుఁడు రెండవ వెలనాటిచోడుని (క్రీ. శ. 1168-1181) యాజ్ఞ ప్రకారము పాకనాటిని జయించి కళింగమున నగరికటకము మొదలు నెల్లూరివఱకు, చందవోలు రాజధానిగా నేలిన

కొఱకు. కేయూరబాహుచరిత్ర కృతిపతి గుండనమంత్రి
యీ కొమ్మనకు మనుమని కొమారుడు. ఈ శాసనము
భారతి ప్రభవ - ఆశ్వయుజమాసపత్రికలో శ్రీ మల్లంపల్లి
సోమశేఖరశర్మగారు - 'వెలనాటి చోడవంశావళి కేయూర
బాహు చరిత్రము' అను వ్యాసమునఁ బ్రకటించిరి. (పుటలు
115-122)

389 భీమకవి నృసింహపురాణమునందలివని లక్షణగ్రంథములయందీ
క్రిందిపద్యము లుదాహృతములైనవి.

క. ఈక్షితికి వచ్చి ముందుగ
దాక్షారామమున వారతరుణుల నృత్యం
బీక్షించి యంతకాలెను
తత్క్షణమున నేర్చి రంభతగవేర్పడగన్.

క. కెంజిగురువకుం గతినత
వంజకుఁబాల్ పిచ్చుకుంటువానికిఁ బరువున్
నంజాఁడుకుఁ గమ్మతావియు
లంజెకు మేలెందులేదురా! విటరాయా!

చాటుపద్యమణిమంజరి పుట 111 ప్రథమభాగము.

చోడగంగనిపైఁ జెప్పిన పద్యము.

చ. అనిఁ గొనిన చోడగంగఁడు మురారి బకారి నరుండు మాద్రిజుం
డన ఘనచక్రతోమరశరాసన కుంతములల్కఁ బూని ప్రే
యను వడిరాయ నేయఁ బొడువన్ గళమస్తక వక్త్రమర్మముల్
తునియఁబె, దుగ్గగాబె, యొదఁదూఱబె నాఁటబె వైరివీరులన్.
పుట 116.

వేములవాడ భీమకవిచరిత్ర సందర్భమున 'చాళుక్యభీముని చాళుక్యరాజదేశి సర్వమి' అను శ్రీదేవరపల్లి వేంకటకృష్ణారెడ్డిగారి వ్యాసము చూడుడు. (ఆంధ్రి 1939)

పుట విషయము

206 అథర్వణాచార్యుల గ్రంథములనుండి యీ క్రిందిపద్యములు ఆంధ్రకౌముదియను త్రిలింగశబ్దానుశాసనమున నుదాహృత ములై యున్నవి. ఈ గ్రంథమున నథర్వణాచార్యుఁడు 'చతుష్షష్టి కళాధుర్యాథర్వణాచార్యస్తుయదాహ' అని పేర్కొనఁబడినాఁడు.

రేఫఱకారయోరుదాహరణాని (పుట 7, 8.)

అథర్వణభారతి

క. కురుపతి రవిసుతుని సువ
ర్ణరత్నభూషణతతులను రకబహుమతిచే
సిరభసమునిరాఱ సేసల
కురాజుఁగావించె సమరకుశలుండగుటన్

అఱారుష్య

క. తఱచైన కురుబలంబుల
ముఱికింపుచు కడిమి తొఱయ మాఱిమసఁగిన
ట్లఱిముఱి పెడంగుగదగాని
కఱువలికొడుకండుఱుము గావించెవడిన్.

క. గురుభీష్మకర్ణగాంధా
రరాజధార్త్రకవులు దొరఱ తోడ్పడి గ్ర
చ్చర కవ్వడి మార్కొని ని
బ్బరముంగ నటుగురిసి రంపవానలు కడిమిన్.

అథర్వణభారతె పుట 9.

కీచకవాక్యం.

చ. ఇకనొకపాటిబల్కిన ఘటిలని చిందునా నోటిముత్యముల్
వికచసరోరుహాక్షి! వినవే నను మన్ననుచేసికావుమా
అకట! మనోభవాశుగచయంబుల నాతనువెల్ల నొచ్చిపో
డె కరుణమూచితేలుకొనుడె కినుకివ్వడు సేయనేటికే.

పునశ్చఅథర్వణభారతె అరణ్యపర్వణి పుట 31.

క. వరధౌమ్యాచార్యపుర
స్సరులై స్వాధ్యాయహోమజపతత్పరులై
యిరువదివేలనవులు ధ
ర్మరాజు మఖములతనిరి రాజ్యంబునకున్.

అథర్వణభారతె ఆదిపర్వణి పుట 32. అజగరసర్పాలాపవాక్యం.

గీ. సేవిదిగా మత్కులోద్భవుండైన జముని
పట్టిపాముని శాపంబుఁ బాసితింక
స్వర్గమున కేగదను మీరు సుఖముఁ జెంది
యుండుఁడనుచు విమానము నెక్కెండనెగయు.

అథర్వణభారతె ద్రౌపదీవివాహోత్సవప్రత్యర్జునవాక్యం పుట 45

క. అతరిని చెలికినిచ్చిన
కోతొడవులు తొడిగ నాసరోజదళాక్షీ
కౌతుకమునఁ జెవ్వమని వినఁ
బ్రీతిజనించెడిని తనదు హృదయంబునకున్.

అథర్వణభారతి. అరణ్యపర్వణి.

క. నయమార రాఘవుఁడు నా
నయొక్కవడిఁ దాఁకె జాహ్నవీశైవలినిన్
జయజయ యనియెను వీథుల
వియచ్చరులు సన్నుతింప వేడుకతోడన్.

అథర్వణభారతి సంజయధృతరాష్ట్రసంవాదే.

క. అరయఁగ వారెల్లరుఁ బ్రబ
లురు గావున వారితో విరోధమ్మునకే
లరవయిద సంధికిం బం
పు రాచబెబ్బులియుతేని పోయిమఱలెదన్.

పై పద్యములన్నియు మదరాసు ప్రాచ్యలిఖిత పుస్తకభాండార మునగల ౧౪౪౪ సంఖ్యగల యముద్రిత గ్రంథమునుండి గైకొనఁబడినవి. నన్నయతిక్కనలచేఁ జేర్కొని వారిభారతభాగములనుండి స్పష్టముగా గ్రంథకర్త యుదాహరణముల నిచ్చియుండుటచేత పైయథర్వణభారతో దాహృతులు సరియైనవియని గ్రహింపనగును.

# తప్పొప్పుల పట్టిక

| పుట | తప్పు | ఒప్పు |
|---|---|---|
| 2 | క్రీ. శ. 1109 | క్రీ. శ. 1199 |
| 23 | విద్వద్ద్వండో | విద్వద్బృందో |
| 25 | మహోగ్రథ | మహోగ్రథ |
| 27 | ప్రబంధములను | ప్రబంధములని |
| 31 | సీస | సీస |
| 32 | వాద్యత్తో | వాధ్యత్తో |
| 33 | వాంఛిమూల్ | వాంచియార్ |
| 35 | బంక | బింక |
| 36 | మడిసింగన | మడికిసింగన |
| 43 | శాసనపు | శాసనపు |
| 45 | డ, డలకు | ద, డలకు |
| 50 | శాసనముప | శాసనమున |
| 69 | నుపయోగించు | నుపయోగించు |
| 77 | A. D. 1927 | A. D. 1127 |
| ,, | శరణములు | కరణములు |
| 79 | సామదేదులు | సామవేదులు |
| 80 | వ్రాసిసి | వ్రాసిన |
| 81 | Mllsa | Malla |
| 84 | పంపనవి | పంపకవి |
| ,, | మహావి | మహాకవి |
| 90 | కన్నడ | కన్నడ |
| ,, | తెలుపుచున్నవి | తెలుపుచున్నవి |
| 91 | ఉదాహణ | ఉదాహరణ |
| 93 | నుదాత్తం | నుదాత్తం |

| పుట | తప్పు | ఒప్పు |
|---|---|---|
| 93 | ‹దిరొుక | ఇదిరొుక |
| 94 | grato | lato |
| 97 | పైంవను | పైంవతు |
| ,, | తెలుంగుఁపద్య | తెలుఁగుపద్య |
| 103 | గారుని | గారునీ |
| 137 | గ్రహింవ | గ్రహింప |
| 138 | జయమును | జయమును |
| 139 | శ్రీనాధా | శ్రీనాథా |
| ,, | చెవ్వనవ్వ | చెప్పునవ్వు |
| 146 | గాఱిక్య | గాఁరిక్య |
| 154 | బండితాధ్యతు | తాధ్యతు |
| 158 | కాఁని | కాని |
| 161 | పట్టాఫికేక | పట్టాభిషేక |
| ,, | బడినపై | బడినది. పై |
| 163 | కూఁతురు | కూఁతురు |
| 167 | గోందులు | గోందులు |
| 168 | త్రోణి + వళ | త్రోణి + యివళ |
| 176 | శోధించు | శోధింపఁదగి |
| 177 | ఇవ్పటి | అప్పటి |
| ,, | డినదని, | డును. |
| ,, | బడినదని | బడునని |
| 205 | మపుకేధా | సుపుశేదా |
| ,, | బిరాదు | బిరాది |
| 234 | South | South |
| 235 | మూాడఁవ | మూఁడవ |
| 256 | క్రీ. శ. 1351 | క్రీ. శ. 1151 |
| 264 | ఏరావతి | లీలావతి |
| 271 | తెనాంట్టి | తెలనాంట్టి |

**UNIVERSITY OF HYDERABAD**
**INDIRA GANDHI MEMORIAL LIBRARY**
**Hyderabad (A.P.)**

Cl. No. T 808 : 81092 Acc. No. 220139
Y55T

**DATE DUE**

DURATION OF LOAN - Not later than the last date stamped below, failing which fine as per Library Rules will be charged.

| | | |
|---|---|---|
| | | |
| | | |
| | | |
| | | |
| | | |
| | | |
| | | |
| | | |
| | | |
| | | |
| | | |
| | | |

Indira Gandhi Memorial Library ★ University of Hyd-46 ★

University of Hyderabad
I.G.M. Library
220139

INDIRA GANDHI MEMORIAL LIBRARY
UNIVERSITY OF HYDERABAD
Acc. No. 20179
Call No. T 808.81092 N55T

UNIVERSITY OF HYDERABAD
INDIRA GANDHI MEMORIAL LIBRARY
HYDERABAD - 500 046.

1. Books/should be returned on or before the due date.

2. Borrowers are responsible for every book taken by them and will be expected to pay for any book damaged, defaced or lost.

Help to keep the book fresh and clean